RNI No. APTEL/2003/12253

భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

ज्ञान-विज्ञान विमुक्तये
UGC
University Grants Commission
UGC Care List Group - 1
Journal Sl. No 34 under
Arts and Humanities
Category

Vol : 18 Issue No. 2 Monthly February 2021 ISSN No. : 2456-4702 Rs. : 15/-



తిక్కవరపు పరిభరామిరెడ్డి

మాతెలుగు తల్లికి మల్లెపూదండ - మాకన్న తల్లికి మంగళారతులు



BHAVA VEENA (భావ వీణ)

Journal of Arts, Literary, Culture & Language Study

(కళలు - సాహిత్య-సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక)

Editor : Kolla Sri Krishnarao
E-mail : parisodhanatelugu@gmail.com

7989781963,
9490847482.
Rohini Towers,
2/11 Brodipet,
GUNTUR-2.

Vol. 18 - Issue. 2 - February 2021 - ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 - Rs. : 15/-

EDITORIAL BOARD

Chief Editor

PITTA SANTHI

M.A.(Tel), M.Sc(Psy).,M.Ed.,M.Phil(Edu),(Ph.D).,

C/o. Dr. Busi Venkataswamy

Holy Homes Apartment, Postal colony ,
4 Th Line,- 522 002, Guntur Dist., A.P. Cell no : 7386529274, 7989781963.

ADVISORY COMMITTEE

1. **Prof. G. Yohan Babu,** M.A., PhD.
Dept. of Telugu,
Andhra University, Visakhapatnam.
2. **Prof. K. Madhu Jyothi,** M.A., PhD.
Dept. of Telugu,
Sri Padmavathi Mahila University,
Tirupathi.
3. **Prof. C. Srirama Chandra Murthy,** M.A., PhD.
Dept. of Telugu, Faculty of Arts,
Benaras Hindu University, Varanasi, Utter Pradesh.
4. **Dr. Busi Venkataswamy,** M.A. (Tel)., M.A (San)., M.A (Ling)., PhD.
HOD & Research Guide, Dept. of Telugu
PAS College, Pedanandipadu.
5. **Thottempudi Sree Ganesh,** M.A., M.Phil (Computational Linguistics) (Ph.D)
Research Scientist, Centre for Applied Linguistics and Transalation Studies, Universityof Heidelberg, Germany.
6. **Dr. Ponnama Reddy Kumari Neeraja** M.A., Ph.D.
HOD, Dept. of Telugu,
Govt. Degree College, Puttur, Chittor Dist.

ASSOCIATE EDITORS

1. **Dr.N. R. SADASIVA REDDY**, M.A.,M.Phil,PhD.
Asst. Professor,
Dept. of Telugu & Comparative Literature,
Sri Krishna Deva Raya University,
Ananthapuram, Andhra Pradesh.
2. **Prof. V.SANKARA RAO**, M.A.,M.A.,M.Phil,PhD.
HOD, Dept. of Telugu,
Madras University,
CHENNAI, Tamilnadu.
3. **Dr. D. SESHUBABU**, M.A.,M.Phil,PhD.
Asst. Professor, Dept.of Hindi,
Moulana Azad National Urdu University,
HYDERABAD, Telangana.
4. **Dr. K. Lavanya,** M.A., M.Phil., PhD.
Board of Studies Chairman,
Telangana University, Dichpally,
Nizamabad, Telangana.
5. Prof. **N.V. KRISHNA RAO,** M.A.,M.Phil,PhD.
Dept. of Telugu & O.L.,
Acharya Nagarjuna University,
Nagarjuna Nagar, Guntur District.
6. **Dr. A. JYOTHI,** M.A.,M.Phil,PhD.
Associate Professor, Dept. of Telugu,
Kakatiya University, Warangal District.
Telangana.

7. **Dr. J. VENKATA RAMANA,** M.A.,M.Phil,PhD.
Asst.Professor, Dept.of Modern Indian Languages,
Madhurai Kamaraj University, Madhurai,
Tamilnadu.

8. **Dr. N. Eswar Reddy,** M.A., PhD.
Associate Professor, Dept. of Telugu,
Yogi Vemana University, Kadapa.

9. **Prof. P.R. Harinadh,** M.A., M.Ed., M.Phil,PhD.
Dept. of Telugu,
Regional Institute of Education (NCRT)
Manasa Gangothri, Mysore, Karnataka.

10. **Dr. B. Tirupathi,** M.A., PhD.
Associate Professor, Dept. of Telugu,
Dravidian University, Kuppam, Chittor Dist.

11. **Dr. T.SATYANARAYANA,** M.A.,M.Phil,PhD.
Asst.Professor, Dept. of Telugu,
Adikavi Nannaya University,
RAJAMUNDRY, East Godavari, A.P.

12. **Mr. D.ESWARA RAO,** M.A.,
Principal,
P.A.S.College, PEDANANDIPADU-522 235,
Guntur, A.P.

13. **Dr. P. VIJAYA KUMAR**, M.A.,M.Phil,PhD.
Asst. Professor, Dept. of Telugu,
Central University of Andhra Pradesh,
Ananthapuram District. A.P.

14. **Dr. K. RAVI**, M.A., M.Phil,PhD.
HOD, Dept. of Telugu, C.R. Reddy College,
West Godavari District. A.P.

15. **Dr. G. Swarnalatha,** M.A., PhD.
Asst. Proffesor, Dept. of Telugu,
Govt. Women's College (A), Guntur.

16. **Dr. V. Naga Rajyalakshmi,** M.A., PhD.
Rt Principal,Govt .Degree College,
Chebrole , Guntur, A.P.

17. **Dr. Guntupalli Gowri,** M.A., PhD.
Dept. of Telugu,
Govt. College for Women, Guntur - 522 002.

18. **Dr. Kakani Sudhakar,** M.A., M.Phil., PhD.
Dept. of Telugu,
S.S.N. College, Narasaraopet - 522 601.

19. **Dr. K. Pushpamma,** M.A., PhD.
HOD, Dept. of Telugu,
SVRM College,
Nagaram - 522 035.

20. **Dr. P. Srinivasa Rao,** M.A., M.Phil., PhD.
PDF Scholar, Dept. of Telugu,
Andhra University, Visakhapathan.

21. **Dr. Ch. Praveen Kumar,** M.A., M.Phil., PhD.
PDF Scholar, Dept. of Telugu,
Kakatiya University, Warangal.

22. **Dr. N. Rambabu,** M.A., M.Phil., PhD.
Project Senior Fellow, Dept. of Classical
Literature, Nellore.

23. **Dr. G. Sailamma,** M.A., M.Phil., PhD.
Editorial Assistat,
Centre for Publications Dravidian University,
Kuppam, Chittor Dist.

24. **Dr. M. Sangeetha Rao,** M.A., M.Phil., PhD.
Guest Faculty, Dept. of Telugu,
Central University of Andhra Pradesh,
Ananthapuram District. A.P.

25. **Dr. M. Prasad,** M.A., M.A.(San)., PhD. Diploma in Maliyalam.
School Assistant (Telugu)
Govt. High School,
Rapuru, SPSR Nellore.

26. **Dr. V. Triveni**
Head & Assistant Professor,
Dept. of Telugu Studies,
Telangana University, Dichpally, Nizamabad.

27. **Dr. Mark Poloneyes,** M.A., M.Phil., PhD.
Principal & HOD,
P.G. Centre, Gadwal,
Palamuru University, Mahabobnagar, Telangana.

LEGALADVISER

Dr. A. GURAVAIAH, ***M.A., L.L.M., PhD.,***
Principal & Research Guide, Dept., of Law, A. C. Law College, GUNTUR - 522 002, A.P.

DTP & PRINTING

TENALI PRAKASH, G.L.S. GRAPHICS, LEMALLE, Guntur. 94 94 660 509.

గమనిక : రచయితల అభిప్రాయములతో సంపాదక వర్గమునకు సంబంధం లేదు - **ఎడిటర్.**

Edited, Printed, Published and owned by Kolla Srikrishna Rao, Rohini Towers, 2/11 Brodipet,
GUNTUR - 522 002. Andhra Pradesh. Cell : 7386529274, 7989781963.
E-mail : parisodhanatelugu@gmail.com.Printed at : GLS Enterprises, Kavitha Nagar, Guntur - 522 002. Ph. 94 94 660 509.

తిక్కవరపు పఠాభి రామిరెడ్డి

తిక్కవరపు పఠాభి రామిరెడ్డి ప్రముఖ తెలుగు కవి, తెలుగు, కన్నడ సినిమా నిర్మాత, దర్శకుడు. పూర్తి పేరుతో కంటే పఠాభి గానే ప్రసిద్ధి చెందాడు. 'ఫిడేలు రాగాల డజన్', 'పఠాభి పంచాంగం' వంటి రచనలతో ప్రసిద్ధిగాంచిన పఠాభి కేవలం కవి గానే కాకుండా తెలుగులో 'పెళ్ళినాటి ప్రమాణాలు', 'శ్రీకృష్ణార్జున యుద్ధం', 'భాగ్యచక్రం' వంటి సినిమాలతో నిర్మాతగా కూడా తన అభిరుచిని చాటాడు. తెలుగులోనే కాకుండా కన్నడంలో తొలి స్వర్ణకమలం సాధించిన 'సంస్కార' చిత్రాన్ని నిర్మించి, దర్శకత్వం కూడా వహించారు. పఠాభి గారిలో సాహిత్యం, సినిమాలేగాక రాజకీయ, సామాజిక కోణం కూడా దాగి ఉంది. ఆ రంగాల్లో కూడా పఠాభి తనదైన ముద్ర వేశారు.

"నాయీ వచన పద్యాలనే దుడ్డు కర్రల్తో పద్యాల నడుముల్ విరగ దంతాను, చిన్నయసూరి బాల వ్యాకరణాన్ని చాలా దండిస్తాను... అనుసరిస్తాను నవీన పంథా, కానీ భావ కవినే మాత్రము కాను నే నహంభావకవిని" అని చాటుకున్న పఠాభి భావ కవిత్వం మీద పనిగట్టుకొని దండయాత్ర చేశాడు. ఫిడేలు రాగాల దజన్ భావ కవిత్వ హేళన ప్రతిభావంతంగా చేసిన కావ్యం. తెలుగులో ముద్రింపబడ్డ తొలి తెలుగు వచనల సంపుటి "ఫిడేలు రాగాల డజన్" కావడం విశేషం. తెలుగు ఆధునిక కవిత్వంలో ఇది కొత్త పుంతలు తొక్కింది.

1919 ఫిబ్రవరి 19న నెల్లూరులో జన్మించిన పఠాభి దేశ, విదేశాల్లో ఉన్నత చదువులు చదువుకొని విజ్ఞాన సముపార్జన చేశారు. 1947లో స్నేహలతా పావెల్ అనే మహిళను ప్రేమించి పెళ్ళిచేసుకున్నారు. ఆమె నటి, సామాజిక కార్యకర్త కూడా. 1925లో హెడెన్లో జన్మించిన స్నేహలతా పావెల్ పూర్తి పేరు స్నేహలతా జాయిస్ పాట్రిషియా పావెల్. ఈ పేర్లతో కంటే స్నేహలతా రెడ్డి గానే అందరికీ సుపరిచితురాలైనది.

భావ కవిత్వం మీద పనిగట్టుకుని దండయాత్ర చేసినవాడు పఠాభి. ఫిడేలు రాగాల డజన్ భావ కవిత్వ హేళన ప్రతిభావంతంగా చేసిన కావ్యం. శుక్లపక్షంలో జడ దృక్పథంతో భావకవిత్వం వల్ల ఏర్పడిన జడత్వాన్ని తొలగించే దృక్పథంతో చేసిన ప్రాణవంతమైన హేళన ఇది.

- సంపాదకవర్గం

Contents (విషయ సూచిక)

1. భాగవతంలో అష్టమ స్కందం వైశిష్ట్యం	- బాలమణి	6
2. జానపద వాఙ్మయ బ్రహ్మ -బిరుదురాజు రామరాజు	- కళ్యాణం అన్నపూర్ణ	10
3. పత్రికల్లో వ్యవహారిక భాష ప్రాధాన్యత	- మమతా కురెళ్ల	14
4. భారతేతిహాసంలో గిరిజనుల సంస్కృతి - సంప్రదాయాలు	- పి. రమేష్	20
5. సబ్బండ వర్ణాల పాటలు - వైవిధ్యం	- కిరణ్మాయి	24
6. ఓ దళితుడి అశ్రు సందేశమే జాషువా గబ్బిలం	- ఆగపాటి రాజ్‌కుమార్	29
7. మెదక్ జిల్లా కవుల సంస్కృతి సాహిత్యాల విశిష్టత	- బి.చంద్రశేఖర శర్మ	33
8. భారతీయ సంస్కృతికి ఆదర్శం - భారత రామాయణాలు	- సి.హెచ్. నాగలక్ష్మి	40
9. ఉత్తరాంధ్ర జీవన ప్రతిబింబాలు - అట్టాడ అప్పల్నాయుడి కథలు	- డా॥. చౌదరి తారకేశ్వరరావు	45
10. వే'మన కవి'	- డా॥. వై. విజయానందరాజు	48
11. కులతత్వాన్ని కుళ్ళబొడిచిన వేమన	- కె. పుల్లారెడ్డి	53
12. కూచిపూడి నాట్యం-నవశకానికి నాంది-చింతా వెంకటరామయ్య పాత్ర	- కాజా వెంకట సుబ్రహ్మణ్యం	56
13. తెలుగు కథానిక వికాసం (1972-2010)	- రాసుకచ్చుల రమాదేవి	58
14. గత చరిత్రకు దర్పణం అలంపూర్ దేవాలయం	- వి. వింధ్యవాసినీ దేవి	63
15. స్త్రీల పాటల్లో భక్తి	- బి. శ్రీదేవి	67
16. జాషువాను ఆకట్టుకొన్న పిరదౌసి	- డా॥. డి. యువశ్రీ	70
17. దళిత చైతన్యాన్ని చిత్రించిన "కొత్తచెప్పులు"	- గజ్జెల ప్రమీల	73
18. బంజారాల దార్శనికుడు - సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్	- భూక్యా రాజారాం నాయక్	77
19. సామెతల్లో వ్యవసాయక సంస్కృతి	- డా॥. కొప్పు సుభాష్ చంద్రబోస్	80
20. జాషువా కవిత్వం - ప్రకృతి చిత్రణ	- డా॥. వెల్దండి శ్రీధర్	83
21. చిత్తూరు జిల్లా జానపదుల దైవ సంబంధ నమ్మకాలు	- కె. మహేష్	89
22. ఉత్తరాంధ్ర కథా సాహిత్యం-అట్టాడ కథలలో మానవీయ సంబంధాలు	- మునకాల ధనలక్ష్మి	93
23. నామిని సుబ్రహ్మణ్యం నాయుడు కథలు - బాల్యచిత్రణ	- ఉషారాణి పిల్లి	96
24. అగ్నివసంతం - ఒక విశ్లేషణ	- పోల్కం రాములు	100
25. నేను - నా సాహితీ జీవితం	- ప్రొ. వెలమల సిమ్మన్న	102
26. తెలుగులో సాంత్వన కావ్యాలు : సమాజం	- ప్రొ॥. పమ్మి పవన్ కుమార్ & - వై. శివకుమార్	112

27. కొట్టి రామారావు - కంచికి చేరిన కథ పరిశీలన	- తమ్మన నాగవెంకట హరిబాబు & - డా॥. కె. బలరామ్	117
28. కొండ పొలం	- డా॥. పొన్నంరెడ్డి కుమారి నీరజ	120
29. "జానపదసామెతలు - ప్రపంచీకరణ నేపథ్యం అధ్యాయనావశ్యకత"	- డా॥. పెరుగుపల్లి బలరామ్	124
30. చర్లపల్లి కట్టమైసమ్మ పండుగ - వైశిష్టత	- ఏర్పుల నరసింహ	128
31. తెలుగులో బ్లాగులు - ప్రాముఖ్యత	- జి. స్వామి	133
32. కావ్యేతిహాసాలు - ఉపదేశం	- కె. వసంతరాజు	138
33. నమస్తే తెలంగాణ పత్రిక వైవిధ్యం	- పి. సిద్ధయ్య	144
34. తెలుగు కథా వికాసంలో తెలంగాణ ప్రాంత కథకులు	- డా॥. పడాల జగన్నాథరావు	149
35. యశోదారెడ్డి ధర్మశాల కథలు - ఇదివృత్త వైవిధ్యం	- కాపర్తి నవీనారాణి	153
36. వేమన - మానవతా వాదం	- డా॥. పెండ్యాల లావణ్య & - డా॥. పి. శాంతి	159
37.Perspectives on Dravidian Language Family	- Dr. M. K. Rajeev	164

BHAVAVEENA
Vol. 18, Issue. 2, February 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

భాగవతంలో అష్టమ స్కంధం వైశిష్ట్యం

- బొలమణి

భగవాతాన్ని వేదాల సారం అంటారు. సంస్కృత మూలం వ్యాసుడు రచింపగా దాన్ని తెలుగులో పోతన, గంగన్న, సింగన్న, నారయ్యలు అనువదించారు. అయితే ఇది పోతన్న కృతిగానే ప్రసిద్ధి చెందింది. అష్టమస్కందం భగవాతానికి ప్రాణం వంటింది. ఇందులో అష్టమ స్కందంలో గజేంద్ర మోక్షం, క్షీరసాగర మధనం, మోహిని అవతార వర్ణన, వామన చరిత్ర, బలిచక్రవర్తి కథ, దేవాసుర సంగ్రామం మొదలైన కథలు రసరమ్యంగా చెప్పబడ్డాయి. వాటిని గురించి వివరించే వ్యాసమిది.

గజేంద్ర మోక్షం :

గజరాజు ఒకనాడు దాహర్తి అయి తన పరివారముతో ఒక సరస్సులోకి దిగెను. అందులో ఆనందంగా జలక్రీడ లాడుతుండగా సరస్సు నందలి జలము కలుషితమైనం దున, ఆ ఆలజడికి సరస్సులో నివసిస్తున్న మకరరాజు గజరాజు పాదములను బట్టి లాగుతూ పోరు సాగించెను. తన్ను రక్షించువారు ఎవ్వరూ లేరను విషయము గ్రహించి గజరాజు భగవదనుగ్రహం కోసం శ్రీహరిని ప్రార్థించెను. శ్రీమహావిష్ణువు తన అనుగ్రహముచే మకరమును సంహరించి గజరాజును రక్షించెను. గజేంద్ర మోక్షం కథను అష్టమ స్కంధంలో చూడవచ్చును

'ఏ రూపంబున దీనిగెల్తు? నిటి మీఁదే
వేల్పుఁజింతింతు? నె
వ్వారిం జీరుదు? నెవ్వరడ్డ ? మిఁక ని వ్వారి
ప్రచారోత్తమున్

ఈ మొసలిని ఏ రీతిగా గెలువగలను? ఇకపై ఏ దేవుని ప్రార్థించేది? ఎవరిని పిలిచేది? ఎవరు నన్ను కాపాడుతారు? దొడ్డదైన ఈ మొసలిని అడ్డగించే వా రెవ్వరు? అన్ని కార్యాలలోనూ దిట్టలూ, గొప్ప పుణ్యాత్ములూ దిక్కులేని నా మొర వినేవారు లేక పోతారా? అటువంటి వారికి నమస్కారం చేస్తాను.

'ఎవ్వనిచే జనించు జగ; మెవ్వని లోపల నుండు లీనమై;
యెవ్వని యందు డిందుఁ; బరమేశ్వరుఁడెవ్వఁడు;
మూల కారణం
బెవ్వఁ; డనాదిమధ్యలయుఁడెవ్వఁడు; సర్వముఁ
దానయైన వాఁ
డెవ్వఁడు వాని నాత్మభవు నీశ్వరు నే శరణంబు
వేఁడెదన్'

ఈ లోకం ఎవనివల్ల పుట్టుతుందో, ఎవనితో కలిసి ఉంటుందో, ఎవని లోపల లయం పొందుతుందో, ఎవడు పరమాత్ముడో, ఎవడు ఈ విశ్వానికి మూల కారణమో, ఎవడు పుట్టడము, గిట్టడము, పెరగడమూ లెకుండా ఉంటాడో, ఎవడు అన్నీ తానేయై ఉంటాడో అటువంటి ప్రభువైన భగవంతుణ్ణి నేను శరణు కోరు తాను. ఏదీ కాకుండానే అన్నీ తానే అవుతాడు. అటువంటి ప్రభువును నేను ధ్యానం చేస్తాను.

'కలఁడందురు దీనుల యెడఁ
గలఁడందురు పరమయోగి గణములపాలం
గలఁడందు రన్నిదిశలను
గలఁడు కలం డనెడు వాఁడు గలఁడో లేఁడో !.'

దేవుడు ఆర్తులైనవారివెంట ఉంటాడంటారు. ఉత్తములైన యోగుల చెంత ఉంటాడంటారు. అన్ని దిక్కులలోనూ ఉంటాడని అంటారు. 'ఉన్నాడు ఉన్నాడు' అనే అటువంటి దేవుడు మరి ఉన్నాడో ! లేడో !

ఈ విధంగా తలంచి తన మనస్సులో భగవంతుని నెలకొల్పుకొని గజరాజు ఈ విధంగా ప్రార్థించినాడు.

'లా వొక్కింతయు లేదు; ధైర్యము విలోలంబయ్యెఁ;
బ్రాణంబులున్
తావుల్ దప్పెను; మూర్ఛ వచ్చెఁ; దనువున్ డస్సెన్;
శ్రమం బయ్యెడిన్;

నీవే తప్ప నితఃపరం బెఱుఁగ; మన్నింపం దగున్ దీనునిన్;
రావే యీశ్వర ! కావవే వరద; నంరక్షింపు భద్రాత్మతా !.'

భగవంతుడా! నాలో కొంచెం కూడా శక్తిలేదు. ధైర్యం తగ్గిపోయింది. ప్రాణాలు కూడా కదలుతున్నాయి. మూర్ఛ వస్తూ ఉంది. శరీరం స్రుక్కిపోయింది. అలసట కలిగింది. నాకు నీవు తప్ప వేరే దిక్కు లేదు. ఆర్తితో కూడిన నన్ను ఆదుకోవడం న్యాయం దేవాధిదేవా! రావయ్యా! వరాలిచ్చే దొరా! కరుణించవయ్యా. పుణ్యాత్ముడా! కాపాడవయ్యా!

'అలవైకుంఠ పురంబులో నగరిలో నా మూల సౌధంబు దా
పల మందారవనాంతరామృత సరః ప్రాంతేందు కాంతోపలో
త్పల పర్యంకరమావినోది యగు నా పన్న ప్రసన్నుండు వి
హ్వల నాగేంద్రము 'పాహి పాహి' యనఁగుయ్యా లించి సంరంభియై.'

కష్టాలలో చిక్కుకొన్న వారిని కాపాడే భగవంతుడు ఆ సమయంలో వైకుంఠంలో ఉన్నాడు. అందులో అంతఃపురంలో ఉన్నాడు. అందులో ఒక ప్రక్కనుండే మేడకు సమీపంలోని అమృత సరస్సుకు దగ్గర చంద్ర కాంత శిలల అరుగుపై కలువ పూల పాన్పుమీద లక్ష్మీదేవితో వినోదిస్తున్నాడు. భయంతో స్వాధీనం తప్పి 'కాపాడు కాపాడు' మన్న గజేంద్రుని మొరవిన్నాడు. అతనిని కాపాడడానికి వేగిరపడినాడు.

'సిరికిం జెప్పఁడు; శంఖచక్ర యుగముం జేదోయి సంధింపఁడే
పరివారంబును జీరఁడభ్రగవతిం బన్నింపఁ డాకర్ణికాం
తర ధమ్మిల్లముఁ జక్క నొత్తఁడు వివాదప్రోత్థిత శ్రీకుచో
పరిచేలాంచలమైన వీడఁడు గజప్రాణావనోత్సాహియై.'

గజరాజు ప్రాణాలను కాపాడాలనే ఉత్సాహంతో నిండిపోయిన విష్ణువు లక్ష్మీదేవికి చెప్పలేదు. శంఖ చక్రాలను చేతులలోనికి తీసుకోలేదు. సేవకుల నెవరినీ పిలువలేదు. గరుడవాహనం సిద్ధపరచుకోలేదు. చెవిలోని తామర దుద్దువరకూ జారిన జుట్టుముడిని కూడా చక్కదిద్దుకోలేదు. ప్రణయ కోపంతో లేచిపోతున్న లక్ష్మీదేవి పైటకొంగును కూడా వదలి పెట్టలేదు.

'మకర మొకటి రవిఁజొచ్చెను
మకరము మఱియొకటి ధనదు మాటున డాఁగెన్;
మకరాలయమునఁ దిరిగెడు
మకరంబులు కూర్మరాజు మఱువున్ కరిగెన్.'

ఈ విధంగా సుదర్శన చక్రం రెప్పపాటు కాలంలో మకరం శిరస్సును ఖండించింది. ఆ సమయంలో ద్వాదశ రాసులలో ఉండే మకరం సూర్యుని చాటున నక్కింది. నవనిధులలోని మకరం కుబేరుని చాటు చేసుకొని రక్షణ పొందింది. సముద్రంలో తిరుగాడే మకరాలు అది కూర్మం చాటుకు వెళ్ళి దాగుకొన్నాయి.

బలిచక్రవర్తి :

అష్టమ స్కంధంలోని మరో భగవదనుగ్రహం పొందిన కథ బలి చక్రవర్తి. బలిచక్రవర్తి ప్రహ్లాదునికి మనుమడు. ఇతడు దైత్యరాజు. దేవతలచే సహజ వైరం కారణంగా వారినోడించి రాజ్య భ్రష్టుని చేసి స్వర్గలోకాధిపత్యమును పొందెను. దేవతామూర్తి అయిన అతిధి తన బిడ్డల దుస్థితికి చింతించి నారాయణుని స్తుతించి అతనిని ప్రత్యక్షము చేసుకొంటాడు. శ్రీమన్నారాయణుడు దేవమాత ప్రార్థనను మన్నించి ఆమెకు తనయుడుగా దేవతల రక్షణార్థము వామనమూర్తిగా అవతరించి బలి చక్రవర్తి చేయు యజ్ఞములందు ప్రవేశిస్తాడు. బలి చక్రవర్తి చేత ఆతిథ్యము స్వీకరించి అతని వద్ద నుండి మూడు అడుగుల భూదానమును పుచ్చుకొంటాడు. మొదటి పాదమును ఊర్ధ్వ లోకమునందు, మరొక పాదము భూలోకము నందు పెట్టి, మూడవ పాదమును బలి చక్రవర్తి శిరస్సుపై మోపి శ్రీహరి తన భక్త పరాధీనతను

చాటి దేవతలకు స్వర్గాధిపత్యము ఇస్తాడు. అటు తర్వాత బలిని అనుగ్రహించదలిచి, ప్రహ్లాదుడికిచ్చిన మాటకు కట్టుబడి, బలి సంరక్షణా భారమును తానే స్వయంగా స్వీకరించి అతడిని పాతాళమునకు అధిపతిగా చేసి, ఆ నగరమునకు తానే రక్షకుడై ఉంటాడు.

ఈ కథ వలన బలిని అనుగ్రహించిన విధానములో సకలైశ్వర్య సంపన్నుడు, సర్వసృష్టి ప్రదాత అయిన శ్రీమన్నారాయణుడు చిన్నపిల్లవాడై యాచకునిగా అవతరించి భక్తుడైన బలి చక్రవర్తిని దాతగా చరిత్రలో చిరస్థాయిగా నిలిపెను.

దేవాసుర సంగ్రామం :

ఒకనాడు ఐరావతముపై తిరుగాడుతున్న ఇంద్రునికి మార్గమధ్యమున దుర్వాసమహర్షి కనిపించెను. అతడు ఇంద్రుని మెచ్చుకొని తన కంఠాన ఉన్న పుష్పమాలను అతనికి ప్రసాదముగా ఇచ్చెను. ఇంద్రుడు ఆ మాలను ఐరావతపు శిరస్సుపై వేయగా అది ఆ మాలను తొండముతో క్రిందికి విసిరి కాళ్ళతో నలిపివేసెను. తన ప్రసాదమును అలా అవమానించుట చూచిన దుర్వాసుడు ఇంద్రుణ్ణి - శ్రీ భ్రష్టునిగా మారిపొమ్మని శపించెను. ఆ శాపఫలితముగా బలితో చేసిన యుద్ధములో ఇంద్రుడు ఓడిపోయెను. బలి త్రిలోకాధిపతి అయ్యెను. ఓడిపోయిన దేవతలందరూ బ్రహ్మతో కలిసి విష్ణువును శరణుజొచ్చి ఈ విపత్తు నుండి కాపాడుమని కోరిరి. విష్ణువు 'మీరందరూ దైత్యులతో సంధి చేసికొని వారి సహాయముతో మందరాచలమును కవ్వముగా వాసుకి అనే పామును త్రాడుగను చేసి క్షీరసాగరమును మధించిన అమృతము పుట్టును. దానిని త్రాగించి మిమ్ములను అమరులను చేయుదును. ఆ బలముతో మీరు దైత్యులను జయింపవచ్చు' అని చెప్పెను. ఇంద్రుడు బలివద్దకు వెళ్ళి ఈ విషయములను చెప్పగా అమృతమును పొందవచ్చునన్న ఆశతో సంధికి ఒప్పుకొనెను. దేవతలూ, దైత్యులూ కలిసి మందరాచలమును సముద్రపు ఒడ్డుకు తెచ్చుటకు ప్రయత్నించిరి.

సముద్ర మథనం :

సముద్ర మథనంలో దేవహితంగా జనార్ధనుడు కూర్మ రూపం ధరించి మందర పర్వతాన్ని భరిస్తాడు. దేవతలు, నారదాది ఋషులు కూర్మరూపం ధరించిన విష్ణువును ఆయన అవ్యాయుడు, సాక్షి-అట్లాంటి విష్ణువును స్తుతించారు. సముద్ర మథనం నుంచి ఉద్భవించిన నారాయణ వల్లభ అయిన శ్రీదేవి ఉదయించింది. పురుషోత్తముడయిన విష్ణువు ఆమెను పరిగ్రహించాడు. శ్రీదేవి తేజస్సుతో మోమితులయిన ఇంద్రాది దేవతలు, నారదాది ఋషులు విష్ణువును - ఓ జగన్మయుడవయిన దేవదేవుడవయిన నారాయణా! ఈమె ఎవరు? అని అడిగారు. అప్పుడాయన ఆమె వైపు ఒకసారి చూచి వారితో ఇట్లా అన్నాడు.

> 'ఇయంసా పరమాశకి। మన్మయీ బ్రహ్మరూపిణీ
> మాయామయ ప్రియానుతి। యయేదం మోమితం జగత్ ॥

అమృతాన్ని త్రాగడం కోసం ప్రయత్నించి సముద్రాన్ని చిలికి రాక్షసులు దుఃఖానికి గురియైనారు. విష్ణుభక్తిలేని వివేక హీనులు తాము కోరిన సంపదలను పొందలేరు. విష్ణువు సముద్రాన్ని చిలికి అమృతాన్ని సంపాదించి రాక్షసుల కనుగప్పి దానిని దేవతలకే పంచిపెట్టినాడు. అటుపిమ్మట దేవతలను హెచ్చరించి గరుడునిపై కూర్చొని వెళ్ళి పోయినాడు.

మోహినీ అవతారం :

'ఈ అన్నుల మిన్న ఎవ్వరిదో కదా! ఏ కల్పంలోనూ నేను ఇటువంటి అందమైన ఆడదానిని చూడలేదు. ఈమెను బ్రహ్మ సృష్టించ లేదనడం తథ్యం. ఈ ఒయ్యారిని ఇల్లాలుగా పొందగలిగే అదృష్టవంతుడెవడో! ఈ లావణ్యవతి నా లీలావిహారాలకు లభిస్తుందా ?' అనుకొన్నాడు శివుడు.

అంతలో మన్మథుని జయించిన పరమశివుని నిబ్బరం నీరైపోయేటట్లు మోహిని ముడుచుకున్న కొప్పుముడి

వీడింది. వెండ్రుకలు భుజాలపైన, మెడపైనా చెదరి కదలాడినాయి. మోహిని ఎఱ్ఱ తామరలవంటి తన పాదాల అరుణ కాంతులతో తూర్పుకొండపైని సూర్య బింబాన్ని స్ఫురింపజేస్తున్నది. అందమైన ఆ వగలాడి వాడి చూపుల వల్ల శివుడు నిగ్రహాన్నీ, నిబ్బరాన్నీ పూర్తిగా గోల్పోయినాడు. తన్ను తాను మరచిపోయినాడు. తన ఇల్లాలినీ, ప్రమథగణాలనూ విస్మరించినాడు.

ఆ సమయంలో మోహిని బంతిని ఎగుర వేసింది. పట్టుకోవడానికి వీలుపడకుండా అది జారిపడిపోయింది. దానిని తీసుకోవడానికి వస్తుండగా గాలి తాకిడికి ఆమె చీరముడి ఊడిపోయింది. అప్పుడు శివుని మనస్సు కంపించి పోయింది.

మోహిని కడగంటి కాంతులు తళుక్కుమని మెరసినాయి. చీర కట్టుకోవడానికి ఆమె ప్రయత్నించింది. ఆమె మేను పులకించింది. స్తనభారంతో ఆమె వంగింది .రెండు చేతులతో ఆమె వక్షఃస్థలాన్ని కప్పుకొన్నది. ఆమె కొప్పుముడి వీడి వ్రేలాడుతున్నది. ఆ స్థితిలో ఆమెను చూచి కామావేశంతో శివుడు చలించిపోయినాడు. అతడు సిగ్గు పడేటట్లు సతీదేవి చూస్తున్నది. అయినా ఆయన మోహిని చేయిపట్టుకోవడానికి వెళ్ళినాడు.

వామనుడు :

ఈ భువనంలో బలి అంతటి దాతలేడు, ఆయన దగ్గర దొరకనిది లేదు. నూరు యాగాలు చేసి చేతికెముక లేకుండా దానం చేసిన మహనీయుడాయన. ఆ మాటలు విని తల్లిదండ్రులకు అభివాదాలర్పించి, ఆశీర్వాదాలందుకుని భిక్షకు బయలుదేరాడు వామనుడు.

ఆ మాటలు వింటూనే వానిని చూసిన బ్రహ్మవేత్తలతో, బలిచక్రవర్తి కూడా లేచి కుశల ప్రశ్నలు వేసి, ఆసనం చూపారు. బలిచక్రవర్తి భార్య బంగారు కలశంతో పావన జలాలు తెచ్చిపోయగా దానవేశ్వరుడు పాదాలు కడిగి ఉత్తరీయంతో ఒత్తి, పాదోదకం తలపై జల్లుకొని- ఓ బ్రహ్మచారీ! ఎవరి బిడ్డవు, ఎక్కడ నుంచి వచ్చావు? ఏం కోరుకోవాలని వున్నది? బంగారు కాసులా, చీనాంబరాలా, గోవులా, స్వాదుఫలాలా, రథాలా, గుర్రాలా, రత్నరాసులా, యువతీమణులా, అగ్రహారాలా నీకు కావలసింది కోరుకో, ఈ భూమండలము అంతా కోరినా ధారపోస్తాను అన్నాడు.

దానవేశ్వరా ! ప్రపంచమంతా వాసస్థానమే, నీ అంత వాడిని నేను. ఎవరివాడనని చెప్పను? ఏం చదివానని చెప్పను? చదవనిదేదీ లేదు, నా కెవరూలేరు. కాని అందరికీ నేనున్నాను. ఆదినుంచీ శ్రీకలవాడినే,

దానశీలీ ! ఏకాకిని, బ్రహ్మచారిని నాకు గుర్రాలు, ఏనుగులు, సుందరీమణులు దేనికయ్యా? మూడడుగుల నేల చాలు, అదే నాకు బ్రహ్మాండం. మరొక్కమాట, ఆశ వున్నదే దానికి అంతులేదు, ఆశాపాశానికి బుద్ధులై ఎందరో వెళ్ళిపోయారు. భూమండలము అంతా స్వాధీనమైనా ఆశ చల్లారదు. దొరికిన దానితో తృప్తిపడి సంతోషంతో బ్రతికే వాడిని మించిన వాడులేడు. వాని ఆరోగ్యం, తేజస్సు దినం దినం పెరుగుతాయి. అసంతృప్తితో బ్రతికే వాడున్నాడే వాడు నీటిచుక్కతో చల్లారే అగ్నిలా అయిపోతాడు. మీరు మహారాజులు కదా అని నా శక్తి తెలియకుండా కోరుకోమంటారా, మూడడుగులు చాలు, యిప్పించు అన్నాడు. అలా దానం పొందిన వామనుడు ఇంతింతగా పెరగడం ప్రారంభించాడు. భూమి ఆకాశాలకు రెండు అడుగులు నిండిపోయాయి. మూడు అడుగు మాటేమిటి అని వామనుడు అడుగగా అప్పుడు బలి నా నెత్తిన పెట్టు అన్నాడు. వెంటనే వామనుడు బలిని పాతల లోకానికి అణచివేశాడు. నా జన్మ ధన్యమయిందని బలి పరమాత్మను స్తుతించాడు. ఆ తరువాత ఇంద్రునికి మళ్ళీ స్వర్గాధిపత్యం లభించింది. శ్రీమన్నారాయణుడు తనను నమ్మిన భక్తులను లోకాన్ని కాపాడుతానని ఈ కథల ద్వారా తెలుస్తుంది.

BHAVAVEENA
Vol. 18, Issue. 2, February 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

జానపద వాఙ్మయ బ్రహ్మ - బిరుదురాజు రామరాజు

- కళ్యాణం అన్నపూర్ణ

బిరుదురాజు రామరాజు తెలుగు, సంస్కృతం, హిందీ, ఉర్దూ, ఇంగ్లీషు భాషల్లో అనర్ఘలంగా ఉపన్యశించగల నేర్పును సాధించారు. ఆయన 30 వరకు గ్రంథాలను రచించి ప్రచురించారు. తెలుగు వీరుడు (చారిత్రక నవల)ను 1952లో ప్రచురించినది మొదలుగా చివర వరకు రచనా వ్యాసంగాన్ని కొనసాగించారు. పరిశోధకునిగా అపార కీర్తిని పొందిన రామరాజు జానపద గేయ సాహిత్యంపై పరిశోధన గావించి 1956లో పి.హెచ్.డి. పొందారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి తెలుగులో పి.హెచ్.డి. పొందిన తొలివ్యక్తి ఆయనే. తెలుగు వీరుడు (చారిత్రక నవల)ను 1952లో ప్రచురించినది మొదలుగా చివరవరకు రచనా వ్యాసం గాన్ని కొనసాగించారు. దాశరథి, సి.నారాయణ రెడ్డిలతో కలసి తెలంగాణ రచయిత సంఘంలో చురుకుగా పాల్గొ న్నారు. బిరుదురాజు రామరాజు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నుండి డాక్టర్ ఆఫ్ లెటర్స్ డిగ్రీ పొందారు. జీవితమంతా పరిశోధనతోనూ, రచనలతోనూ గడిపిన బిరుదు రాజు రామరాజు 8-2-2010న కన్ను మూశారు.

రచనలు :

1. ఆంధ్రయోగులు (నాలుగు సంపుటాలు)
2. సంస్కృత సాహిత్యానికి తెలుగువారి సేవ
3. చరిత్రకెక్కని చరితార్థులు
4. మరుగున పడిన మాణిక్యాలు
5. తెలుగువీరుడు
6. తెలుగు జానపదరామాయణం
7. వీరగాథలు
8. యక్షగాన వాఙ్మయము
9. తెలుగు సాహిత్యోద్ధారకులు
10. ఉర్దూ తెలుగు నిఘంటువు
11. విన్నపాలు
12. గురు గోవిందుసింగు చరిత్ర
13. పల్లెపట్టు (నాటకం)
14. తెలంగాణా పిల్లల పాటలు
15. తెలంగాణా పల్లెపాటలు
16. త్రివేణి

జానపద బ్రహ్మలు, ఉస్మానియా విశ్వవిద్యా లయంలోనే కాదు, భారతీయ విశ్వవిద్యాలయాలలోనే జానపద వాఙ్మయం మీద పరిశోధన చేసి తొలి పిహెచ్.డి. పొందిన ఆచార్య బిరుదురాజు గారు రాయప్రోలు సుబ్బారావు, ఖండవల్లి, దివాకర్ల వేంకటావధాని తర్వాత తెలుగు శాఖ అధ్యక్ష పీఠాన్ని అలంకరించిన వారు రామరాజు గారు. వారికి తర్వాతి కాలంలో జాతీయా చార్యులుగా గుర్తింపు లభించింది. వీరి మూలంగానే విస్మృతికి గురైన జానపద వాఙ్మయం తెలుగు నాట వెలుగులోకి వచ్చింది. ఉస్మానియా విశ్వవిద్యాలయం ఎంతో మందిని ప్రగతిపథలంఓ నిలిపింది. మంచి విద్యార్థులుగా, మంచి పరిశోధకులుగా రాణించడానికి ఈ విశ్వవిద్యాలయ ఆచార్యులు చేసిన కృషి అద్భుత మైంది. ప్రపంచ విశ్వవిద్యాలయాలలో పేరెన్నికగన్నది. ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రపంచంలోనే ఒక అపూర్వ విద్యా సంస్థ. విద్యకు, పరిశోధనకు, సాంఘిక స్పృహకు, విశ్వ మానవ నిర్మాణానికి పునాదులు వేసింది ఈ విశ్వవిద్యాలయమే.

తెలుగునాట నవ్యకవిత్వానికి నాంది పలికిన మహాకవి రాయప్రోలు సుబ్బారావు తెలుగుశాఖలో మొదట అధ్యా పకులుగా చేరారు. 'నా పదవీ నియామకంలో మాత్రం డిగ్రీని లేకుండా సాహిత్య వ్యక్తిత్వాన్ని బట్టి ఎంపిక చేయడం జరిగింది' అని ఆచార్య సి.నారాయణరెడ్డికి

ఇచ్చిన ఇంటర్వ్యూలో రాయప్రోలు నాటి పరిణామాన్ని వెల్లడించారు. రాయప్రోలు గుంటూరు జిల్లాకు చెందిన వారు. వీరు రవీంద్రుని శాంతినికేతనంలో చదువుకున్నారు. 1921-22 ప్రాంతాలలో ఆయన ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. 1922 నుంచి తెలుగు తరగతులు లాంఛనంగా ఆరంభమయ్యాయి. రాయప్రోలు తొలుత ఉపన్యాసకులు (లెక్చరర్)గా అటు తర్వాత రీడర్ (1934) స్థాయి నుంచి ఆచార్య పీఠం వరకు (1942-43) ఎదిగారు. ఆయనే యూనివర్సిటీ తెలుగుశాఖకు తొలి అధ్యక్షులు. ప్రసిద్ధ సాహిత్య చరిత్రకారులు, విమర్శకులు కురుగంటి సీతారామయ్య తొలిరోజుల్లో నిజాం కాలేజీ నుంచి వచ్చి ఇక్కడ కొన్ని తరగతులు బోధించి వెళ్ళేవారు.

ఆయన పనిచేసిన కాలంలో తెలుగుకు ఆదరణ అసలు లేదు. విద్యార్థుల చేరిక నామమాత్రం. ఉర్దూ తదితర భాషల ఆచార్యులు తెలుగును వ్యంగ్యంగా వెక్కిరించేవారని రాయప్రోలు తమ జ్ఞాపకాలలో తెలియచేశారు. అప్పటికి ఆర్ట్స్ కాలేజీ భవన నిర్మాణం ఇంకా పూర్తి కాలేదు. అందువల్ల తాత్కాలికంగా నిర్మించిన కొన్ని షెడ్డుల్లో తరగతులు జరిగేవి. రాయప్రోలు వారి హయంలో తెలుగు విభాగం ఆశించిన స్థాయిలో విస్తరించలేదనే అభిప్రాయం బలంగా ఉంది. ఇది వాస్తవం కూడా. ఈ సత్యాన్ని ఖండవల్లి వారి మాటల్లోనే వివరిస్తే, 'కాలము అనుకూలించక పోవుటచే పెద్ద ఎత్తున తెలుగు భాషాధ్యయనమును విశ్వవిద్యాలయము వారు సమకూర్ప లేకపోయారు'. ఈ అభిప్రాయాన్ని సమర్థించే అంశం ఒకటి ఆచార్య నాయని కృష్ణకుమారి వ్యాసంలో దొరుకుతోంది. 1938వ సంవత్సరంలో ఉస్మానియాలో పెద్ద ఎత్తున వందేమాతరం ఉద్యమం జరిగింది. ఇది

చారిత్రాత్మకమైన ఉద్యమం. నిజాం ప్రభుత్వపు పద్ధతులపట్ల చదువుకున్న యువతరంలో పెల్లుబుకుతున్న నిరసనకు బలమైన ప్రతీక ఆనాటి వందేమాతర ఉద్యమం. వందేమాతర ఉద్యమకాలంలో ఎంతోమంది విద్యార్థులు విశ్వవిద్యాలయం నుంచి బహిష్కరించబడ్డారు. అట్లా బహిష్కరించబడిన విద్యార్థులు నాగపూర్, జబల్‌పూర్ వంటి సుదూర ప్రాంతాలకు ఉన్నత చదువుల కొనసాగింపు కోసం తరలివెళ్ళారు. ఈ దశలో యూనివర్సిటీ తెలుగుశాఖ నామమాత్రా విశిష్టంగా మారింది. తెలుగు విభాగంలో చేరేందుకు విద్యార్థులే కరువైన పరిస్థితి! ఈ వాతావరణంలో విద్యార్థులు లేకపోవడంతో బోధనా బాధ్యతలు కరువై రాయప్రోలువారు లైబ్రరీ కార్డులు రాస్తూ ఉండేవారని కృష్ణకుమారి పేర్కొన్నారు. ఇదంతా పరిస్థితుల ప్రభావమే!

పది మందితో పరిచయాలు పెంచుకొని వాటిని తెలుగు విభాగం అభివృద్ధి కోసం వినియోగించారు కురుగంటి సీతారామయ్య రాయప్రోలు వారికి సన్నిహితులు. విశ్వవిద్యాలయంలో స్నాతకోత్తరస్థాయి విద్యార్థుల సంఖ్యను పెంపొందించేందుకు పరిశోధనా విభాగాన్ని ఏర్పరచేందుకు రాయప్రోలు ప్రయత్నించలేదు. ఆయన హయాంలో చాలా తక్కువమంది ఉస్మానియా విశ్వవిద్యాలయంలో తెలుగు చదివారని ఒక అంచనా. నాటి విద్యార్థుల్లో పల్లా దుర్గయ్య అత్యంత ప్రముఖులు. ఈ వాస్తవాలన్నీ తెలుగుశాఖ చరిత్రను పరిశీలించినపుడు అవగతమవుతాయి.

రాయప్రోలువారు నవ్యాంధ్రకవులకు ఎట్లా ఆద్యులో, నవ్యాంధ్ర కవిత్వ లక్షణ గ్రంథకర్తలకు అట్లె ఆద్యులు. వీరి రమ్యాలోకము, మాధురీదర్శనము కవితాసంబంధమైన లక్షణములను ప్రధానముగా చర్చించవల్సిన గ్రంధములు. ఈ రెండు గ్రంథములు రసవత్తరమైన పద్యములలో ప్రాయబడి కావ్యస్థాయి అందుకొన్నవి. రమ్యాలోకములో భాష, ప్రకృతి, ప్రేమ మున్నగు వానిని గూర్చి, మాధురీదర్శనములో సృష్టిరహస్యము, స్త్రీ పురుషయోగము, రతి, భావము, రసము మున్నగు వానిని గూర్చి సిద్ధాంతములు చేయబడినవి. వీనిలో కొన్ని పద్యములు ప్రాచీనుల లక్షణ శ్లోకముల అనుకరణములు అనుసరణములు అయి యున్నవి.

విశ్వవిద్యాలయ స్థాయిలో "జానపద సాహిత్యానికి" తగిన గుర్తింపు తెచ్చిన తొలితరం పరిశోధకుడు-శ్రీ బిరుదురాజు రామరాజు. భారతదేశ జానపద సాహిత్యంలో శ్రీ బిరుదురాజుని ఎరుగనివారుండరు. దక్షిణాదిన జానపద సాహిత్యాన్ని విశ్వవిద్యాలయ స్థాయిలో బోధనాంశంగా, పరిశోధనాంశంగా ప్రారంభించింది శ్రీ బిరుదు రాజువారే!! జానపద సాహిత్యంలో జాతి సంస్కృతి దాగి వుందన్నది ఆయన అభిప్రాయం. శ్రీ బిరుదురాజు "తెలుగు జానపద గేయ వాఙ్మయం" పేరిట వెయ్యి పేజీల పరిశోధనా గ్రంథాన్ని ఉస్మానియా విశ్వవిద్యాలయానికి సమర్పించి 1960 ప్రాంతంలో పిహెచ్.డి. డాక్టరేట్ పట్టా పొందారు. ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనం గారి పర్యవేక్షణలో వీరు పిహెచ్.డి. చేశారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయ తెలుగు శాఖలో తొలి పిహెచ్.డి. పట్టా తీసుకున్నది రామరాజు గారే. శ్రీ రామ రాజు గారి ఈ పరిశోధనా గ్రంథం నేటికీ దక్షిణాదిన పలువురికి ఆదర్శం, ఆధార గ్రంథం, గొప్ప ప్రామాణిక మూను. శ్రీ రామరాజు తెలుగు, సంస్కృతం, ఇంగ్లీషు, ఉర్దూ భాషల్లో అనేక అంశాలపై 200 పైగా పరి శోధనాత్మక వ్యాసాలు ప్రచురించారు.

తెలుగు శాఖలో లెక్చరర్‌గా చేరి తెలుగు శాఖాధ్య క్షులుగా సుమారు మూడు దశాబ్దాలు పైగా వివిధ హోదాలలో పనిచేసి పదవీ విరమణ చేశారు. అనంతరం శ్రీ బిరుదురాజు గారి ప్రతిభకు గుర్తింపుగా భారత ప్రభుత్వం యు.జి.సి. జాతీయ ఆచార్యులుగా నియమిం చింది. అరుదైన ఈ గౌరవాన్ని అందుకున్న తొలి తెలుగు ఆచార్యులు శ్రీ బిరుదురాజు అని ఆయన అభిమానులు కొనియాడతారు.

శ్రీ రామరాజు సుమారు 30 గ్రంథాలు పైగా రచిం చారు. మరో 200 పరిశోధనాత్మక వ్యాసాలు సమర్పిం చారు. తెలుగు సాహిత్యంపై రష్యా, కెనడా, మలేషియా దేశాలలో పర్యటించి ఉపన్యాసాలు ఇచ్చారు. "శ్రీ రామ రాజు గారి పర్యవేక్షణలో పేరెన్నికగన్న ఎందరో కవి పండితులు సుమారు 37 మంది తెలుగు భాషా సాహిత్యంపై పరిశోధనలు చేసి పిహెచ్.డి.లు పొందారు. అన్నింటికంటే మిన్నగా వీరు గ్రంథస్తం చేసిన ఉర్దూ-తెలుగు నిఘంటువు, జానపద గీతాల ఆంగ్లానువాదాలు, ఆంధ్ర యోగులు పేరుతో వెలువడ్డ నాలుగు సంపుటాలు, సంస్కృత సాహిత్యానికి తెలుగు వారి సేవ, చరిత్ర కెక్కని చరితార్థులు, మరుగున పడిన మాణిక్యాలు- వంటి విశ్లేషణాత్మక రచనలను నేటి యువత వీలు చిక్కితే తప్పక చదివి తీరాలి.

జానపద సాహిత్య స్రష్టగా, సాహితీ తపస్వినిగా కీర్తి గడించిన శ్రీ బిరుదురాజు గారిని సి.పి.బ్రౌన్ అకాడమి, తెలుగు విశ్వవిద్యాలయం తదితరులు ఉచిత రీతిన సత్కరించి గౌరవించినారు.

సృజనాత్మక సాహిత్య రంగంలో రాణింపు రాదని మంచి గుర్తింపు కోసం లోకానికి కొత్త విషయాలు చెప్ప వలెననే ఉద్దేశంతో పరిశోధన రంగంలోనికి దిగానాను. జానపద విజ్ఞానరంగంలో పరిశోధన ప్రారంభించి కృతకృత్యుడనైనాను. విశ్వవిద్యాలయ స్థాయిలో జానపద విజ్ఞానంలో సాహిత్యభాషల్లో పరిశోధన చేసిన వారిలో నేను ప్రథముణ్ణి. నేను చేసిన కృషి వల్ల సత్ఫలితాలు లభించాయి. నాకు గుర్తింపు వచ్చింది. ఇవాళ జానపద సాహిత్యరంగంలో కృషి చూస్తూ ఉంటే మహదానందంగా ఉంది అని అన్నారు.

జానపద సాహిత్యంలో నాకు అభినివేశం కలిగించిన వారు జానపదులే. మాది వ్యవసాయ కుటుంబం. వెయ్యి ఎకరాల పొలం. వ్యవసాయం నేను చూసుకొనే వాణ్ణి. పాలేరులతో బాగా పరిచయం. అందువల్ల వారి మాటలు, పాటలు తెలిసేవి. మా ఊరు (వరంగల్లు తాలుకా దేవనూరు)లో పొలం నాటేటప్పుడు, వరికోతలప్పుడు, మోట తోలేటప్పుడు, పిండి విసురుతున్నప్పుడు పల్లీయులు పాడిన పాటలు, తెల్లవారు జామున మా నాయనమ్మ గారు నన్ను ఒడిలో కూర్చోబెట్టుకొని మేలుకొలుపులు పాడిన పాటలు నా చెవుల గింగుర

మనేవి, నన్ను బాగా ఆకర్షించేవి. పెద్దవాడనైన పిమ్మట సురవరం ప్రతాపరెడ్డి గారి ప్రోత్సాహం ఇంకా దోహదం చేసింది. ఆ రోజుల్లో జానపదంపై పరిశోధన అంటే చాలా తక్కువ చూపు. ఈసడింపు. ఖండవల్లి లక్ష్మీరంజనం గారు, సురవరం ప్రతాపరెడ్డిగారు నాకు గురువులై నన్ను ఈ పరిశోధనకి ప్రోత్సహించారు. అధికారికంగా ఖండవల్లి లక్ష్మీరంజనం గారు పరిశోధక గురువులు. కానీ ప్రెసిడెన్సీ కళాశాల, చెన్నైలో ఫిజిక్స్ శాఖాధిపతిగా ఉన్న శ్రీపాద గోపాలకృష్ణమూర్తి గారు నాకు అనధికార గురువులు. అప్పటికే జానపద పాటలు గురించి ఆయన 'భారతి'లో రాశారు. ఆయన సహకారం ఎంతో ఉంది.

నా పరిశోధనకు అప్పట్లో అంటే 1958కి పూర్వం నాలుగువేల రూపాయలు ఖర్చు అయింది. పడిన ప్రయాస అంతా యింతా కాదు. విశాఖపట్నం మొదలు కొని మద్రాసు చాకలిపేట వరకు పుస్తకాల దుకాణాలన్నిటినీ గాలించాను. కొన్నిటిని రేడియోసెట్ దగ్గర కూర్చొని తొందర తొందరగా రాసుకొన్నాను. ఇందులో నా అర్ధాంగి సూర్యాదేవి కూడా కొంత భారం వహించింది. తెలంగాణలో ఎనిమిది మండలాలు ప్రతి మండలానికి ఒక తాలుకా చొప్పున తిరిగి అముద్రిత గేయాలు అనేకం సేకరించాను. పడరాని పాట్లు పడ్డాను. చాలామార్లు పాదయాత్ర తప్పలేదు. గేయాల సేకరణలో ఎన్నో అనుభవాలు కొన్ని చోట్ల భయం వల్ల, సిగ్గు వల్ల పల్లీయులు పాట పాడేవారు కారు. అందువల్ల వాళ్లు పనిపాటల్లో ఉండి పాడుకునేటప్పుడు వారి కంట పడకుండా దాగుకొని రాసుకొనేవాణ్ణి. ఒక గ్రామంలో సేకరించిన పాటల్ని మరొక గ్రామంలో గల పల్లీయులకి పాడి వినిపించి ఉత్సాహాన్ని కలిగించేవాణ్ణి. కొందరికి కొత్త బట్టలు ఇచ్చి, ఇంకొందరికి కల్లు పోయించి, పైసలు ఇచ్చి కూడా పాడించి రాసుకొన్నాను.

చేసిన పాపం చెపితే పోతుందంటారు. కొన్నిచోట్ల ఎంతగా ప్రయత్నించినా పాటలు పాడేవారు కాదు, చెప్పేవారు కాదు, అప్పుడు వాళ్లని గ్రామాధికారుల చేత, పోలీసుల చేత బలవంతంగా పట్టి తెప్పించి పాడించేవాణ్ణి. ఒక్కొక్కసారి కొట్టించి కూడా పాటలు పాడించాను. అన్యాయమనిపించింది కానీ పాటల సేకరణలో అది నాపట్టుదల. తర్వాత వాళ్ల ఇళ్లకు వెళ్లి క్షమాపణలు వేడుకొనే వాణ్ణి. కొందరికి తగిన సహాయం చేశాను. అలాగే పల్లీయులు ఫోటోలు తీయడానికి అంగీకరించేవారు కాదు. ఫోటోలో పడితే శరీరం చిక్కిపోతుందనీ కంఠమాధుర్యం చెడిపోతుందనీ వాళ్ల నమ్మకం. అయినా పడరాని పాట్లు పడి ఫోటోలు తీయించి నా సిద్ధాంత గ్రంథంలో కొన్ని పొందుపరిచాను అని స్వయంగా చెప్పుకున్నారు.

పురస్కారాలు :

1994 - పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వారిచే గౌరవ డాక్టరేట్ ప్రదానం

- 1995 - భారత ప్రభుత్వం నుండి నేషనల్ ప్రొఫెషనల్‌షిప్
- 2001 - సనాతన ధర్మ ఛారిటబుల్ ట్రస్ట్ వారి శివానంద ఎమినెంట్ సిటిజన్ అవార్డ్
- 2003 - రాజాలక్ష్మి ఫౌండేషన్ అవార్డు
- 2007 - పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వారి 'విశిష్ట పురస్కారం'
- 2009 - సి.పి.బ్రౌన్ అకాడెమీ వారి తెలుగు భారతి పురస్కారం

BHAVAVEENA
Vol. 18, Issue. 2, February 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

పత్రికల్లో వ్యవహారిక భాష ప్రాధాన్యత

- మమత కురెళ్ల

వ్యవహారిక భాష అనగానే మనకు గుర్తుకు వచ్చేది గిడుగు రామమూర్తిగారు. సాహితీ వ్యాసంగంలోనూ, నూతన విద్యారంగంలోనూ, గ్రాంథిక భాషను వాడకుండా వ్యావహారిక భాషను వాడాలన్న మహోద్యమానికి తమ జీవితాన్ని అంకితం చేసిన ధన్యజీవి గిడుగువారు. వాడుక భాషోద్యమానికి సారథ్యం వహించిన మహానుభావుడు ఆయన. ప్రారంభంలో రామమూర్తి గారు సంప్రదాయ పండితులతో, గ్రాంథిక భాషావాదులతో ఎన్నో తగాదాలు పడ్డారు. అవమానాలు భరించారు. వాడుక భాషలోనే ప్రజల వ్యవహారాలన్నీ జరగాలనేది గిడుగువారి లక్ష్యం. చివరకు రామమూర్తిగారు తాను అనుకున్న పని చేసి విజయం సాధించారు. ప్రముఖుల మన్ననల్ని ప్రశంసల్ని అందుకున్నారు. అందరితో శభాష్ అనిపించుకున్నారు. గిడుగువారు 'పిడుగు' అయ్యారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించిన పింగళి లక్ష్మీకాంతం కమిటీ వల్ల, ఆంధ్ర విశ్వకళాపరిషత్ నియమించిన ఎమ్.ఆర్.అప్పారావు కమిటీ వల్ల, వేంకటేశ్వర విశ్వవిద్యాలయంవారి విద్యా విషయక మండలివల్ల, ఉస్మానియా విశ్వవిద్యాలయం వారి ప్రాచ్య భాషా పండిత పరిషత్వల్ల, తెలుగు పత్రికలవల్ల, ఆకాశవాణి వల్ల, సినిమా రంగంవల్ల, అనేక అభ్యుదయ సంఘాలవల్ల, నేడు అన్ని రంగా ల్లోనూ, అన్ని విశ్వవిద్యాలయాల్లోనూ, చివరకు చిన్న పిల్లల వాచకాల రచనల్లోనూ వ్యావహారిక భాష బాగా చోటు చేసుకుంది. ఇంతటి విజయానికి మూల స్తంభమైన వ్యావహారిక భాషోద్యమకర్త మహా మేధావి గిడుగు రామమూర్తి పంతులుగారు చిరస్మరణీయులు. పత్రికల్లో పాక్షికంగానైనా వ్యావహారిక భాషకు అవకాశం లభించింది. అంటే పత్రికారచన దీని ప్రభావానికి లోనైంది. 'తెలుగు' పత్రిక చదివి ఉత్సాహవంతులైన యువకులు 'సాహితీ సమితి' నెలకొల్పి 'సాహితి' పత్రికను 1919లోనే వెలువరించారు. 'నీతి' వ్యావహారిక రచనలకు స్థానమిచ్చింది. యువ రచయితల కంఠాల్లోని గడియలు విడిపోయాయి. పాండిత్యం ఉంటేగాని రచనకు దిగకూడదనే బెదురుపోయింది. వ్యావహారిక భాషావాదం రూఢమై మాతృభాషలో స్వేచ్ఛగా రాయవచ్చుననే ప్రత్యయం కలిగింది. దాంతో వ్యాకరణ భయం లేకుండా గద్య రచన ప్రబలింది.

మూడో దశాబ్దిలో అనేక పత్రికలు పాక్షికంగా వ్యావహారిక భాషకు చోటిచ్చాయి. ఈ దశలో ఆంధ్ర పత్రిక, కృష్ణా పత్రికలలో సంపాదకీయాలు గ్రాంథికం లోనే కొనసాగాయి. అయితే ఈ రెండు పత్రికల్లోనూ 'స్వకీయ విలేఖకులు', 'ఉప విలేఖకులు' మొదలైనవారు వ్యాసాలు, జాబులు, వాఖ్యలు, వార్తలు, కథలు మొదలైన వాటిని తరచుగా వ్యావహారికంలో రచించటం ప్రారంభించారు.

ఈ దశలో సాహిత్య ప్రాధాన్యంతో వెలువడ్డ భారతి, శారద, ప్రబుద్ధాంధ్ర, కళ, సఖి, ఆంధ్రభారతి, లలిత, సుధ, విద్యార్థి, గృహలక్ష్మి మొదలైన పత్రికలు వ్యావహారిక రచనలకు కూడా గౌరవమిచ్చి ఆదరించాయి. ఉదాహరణకు 'కళ'లో 'ఇకయికలు-పకపకలు' అనే శీర్షిక వ్యావహారికంలో కొనసాగింది. ఈ పత్రిక (సం2 సం5)లో నోరి నరసింహశాస్త్రిగారి "తద్దినము' అనే కథ వ్యావహారికంలో ఉంది. ఆంధ్రభారతి (1926 అక్టోబరు, సం1, సం 7)లో 'రైవతుడు' రచించిన పెళ్లాన్ని పిలవడం ఎల్లాగ' అనే వ్యాసం వ్యావహారికంలో ఉంది. 'లలిత' (1926 నవంబరు) ప్రథమ సంచికలో భోగరాజు నారాయణమూర్తి గారు రచించిన "వొడియాలు" అనే ఫీచర్ వ్యాసం వ్యావహారికంలో ఉంది. సుభాషి' (1927 అక్టోబరు) ప్రారంభ సంచిక సంపాదకీయం కూడా వ్యావహారికంలో ఉంది. ఇందులోనే శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారి "వట్టి పట్టుదల తప్ప యేమి లేదు' అనే కథ వ్యావహారికంలో

ఉంది. 1927 నవంబరు సంచికలో గుడిపాటి వెంకట చలం గారి 'బోధన' అనే కథ వ్యావహారికంలో ఉంది. 'సుధ' (1930 ఏప్రిల్, సం1 సం1) లో "మా విషయం' అనే సంపాదకీయం వ్యావహారికంలో ఉంది. 12వ సంచికలో విశ్వనాథ వేంకటేశ్వర్లుగారి 'అభిరుచి' వ్యాసం వ్యావహారికంలో ఉంది. గుడిపాటి వెంకటచలంగారి "అమీనా' కథ వ్యావహారికంలో ఉంది. ఈ విధంగా ఎన్నిటినైనా ఉదాహరించవచ్చు. గుంటూరు నుంచి ఉన్నవ లక్ష్మీనారాయణగారు వెలువరించిన 'గుంటూరు పత్రిక', రాజమండ్రి నుంచి భమిడిపాటి సత్యనారాయణగారి సంపాదకత్వాన వెలువడ్డ 'స్వతంత్ర' వ్యావహారికం మీదనే నడిచాయి.

1925 జనవరిలో శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగారి సంపాదకత్వాన 'వజ్రాయుధము' వెలువడి పత్రికలు - ముఖ్యంగా సాహిత్య పత్రికలు - వ్యావహారిక భాషకు స్థానమివ్వటాన్ని నిరసించింది. ప్రథమ సంపుటం రెండో సంచిక (1925 ఫిబ్రవరి)లో 'పత్రికాధిపతులకు బ్రబోధము' - అనే శీర్షిక కింద ఇలా రాశారు

రెండు మన దేశమందిపుడనేకాంధ్ర పత్రికలు పుట్టినవి. ఈ పత్రికలలో గొన్నితక్క దక్కినవన్నియును గ్రామ్య భాషను భూషణముగా శిరసావహించుచున్నవి. వృత్తాంత పత్రికలెట్లున్న నుండవచ్చుననుకొందము. భాషా పోషణము చేయగల మానపత్రికలు గూడ నీచాతి నీచమయిన గ్రామ్యమున భాషించుచుండుటకరము విచారకరము. వృత్తాంతపత్రికయైనను, ఆంధ్రపత్రిక తక్కిన పత్రికలవలె దఱుచుగా గ్రామ్యముపయోగింప కుండుటకు గొంత సంతసింపనై యున్నది. ఏమియిట్టి యపవిత్ర భాషను వాడుతున్నారేమని పత్రికాధిపతుల నడిగినచో వారు "సర్వజన ప్రబోధముం గోరి విషయ మందలి భావము సుబోధకంబగునట్టి మార్గమనియు, వ్యవహార భాష గావున జనసామాన్యమునకు సులభ గ్రాహ్యమనియు, సమాధానము చెప్పుచున్నారు. అస్మదాదులీ సమాధానమున సంతుష్టులుగారు. 1927లో ద్వైవార పత్రికగా నడిచిన సమదర్శిని భాషను గురించి 1928 ఫిబ్రవరి, వజ్రాయుధం ఇలా రాసింది ముఖపత్ర మందలి మొదటికాలంలో గ్రామ్యముపయోగించు చున్నారు. అదియేమియని సెట్టిగారి నడుగగా విలాసము నిమిత్తమని వారు సమాధానము చెప్పిరిగాని యది యంత సమంజసముగా లేదు. ఆ వ్రాత వలన గ్రామ్య వాదులకు సందిచ్చిన వారమగుదుము. కావున నింతటి నుండి అట్లు వ్రాయకుందురు గాకయని కోరుచున్నాము.

అయితే ప్రబుద్ధాంధ్ర, సుజనరంజని పత్రికలు "వజ్రాయుధము"ను ఎదుర్కొన్నాయి. ఈ దశలో జయంతిలాంటి సాహిత్య పత్రికలు కూడా వ్యావహారిక వాదానికి అండగా నిలిచాయి. జయంతి (సం1 సం 2)లో, విశ్వనాథ సత్యనారాయణ గారు 'గ్రామ్యమా? వాడుక భాషా?' అనే వ్యాసం రాసి వ్యావహారికాన్ని సమర్థించారు. ఆ వ్యాసాన్ని వ్యావహారికంలోనే రాశారు.

తెలుగులో 'పాప్యులర్ జర్నలిజానికి' పునాది వేసిన ఎస్.జె.ఆచార్య ఈ దశాబ్దిలో రైతాంగము, ఆనందభారతి, సుధ, చిత్రగుప్త మొదలైన పత్రికల నిర్వహణలో పాల్గొన్నారు. ఈయన సాహితీ సౌధాలలో నివసిస్తున్న పత్రికా రచనా సుందరిని ప్రజల మధ్యకు తీసుకు రావటానికి ప్రయత్నించారు. పత్రికా రచనను వ్యావహారికంలో తేవటానికి తీవ్రంగా కృషిచేసిన వారిలో ఎస్.జి.ఆచార్య ముఖ్యులు. వ్యావహారికంలో రచితమైన చలం' కథలను పత్రికలు వేయటానికి జంకుతున్న రోజులలో 'చిత్రగుప్త ద్వారా వాటిని తెలుగు పాఠకులకు అందించిన ఘనత ఎస్.జి.ఆచార్యది. 1930 జనవరిలో వెలువడ్డ 'ఆనందవాహిని', "తెలుగుదేశంలోని, కూలినాలి వ్యవసాయం మొదలయిన పనిపాట్లు జరుపుకొనే వారికి కూడా, ఉపయోగపడవలెననే తలంపుతో" వాడుక భాషను చేపట్టింది. నాలుగో దశకంలో నవ్యసాహిత్య పరిషత్తు వారి ప్రతిభ' వ్యావహారిక భాషా ప్రచారానికి అంకితమైంది. అలాగే ఈ దశాబ్దిలో వ్యావహారిక భాషా వ్యాప్తికి కృషిచేసిన పత్రికలలో ప్రబుద్ధాంధ్ర, వీణ కూడా పేర్కొనదగ్గవి. 1934 ఏప్రిల్ ప్రబుద్ధాంధ్ర'లో 'తెనుగు పత్రికల సంపాదకులకు' అనే గిడుగు వారి వ్యాసం

ప్రచురించారు. అందులో గిడుగువారు పత్రికా సంపాదకులు శిష్టవ్యవహారమందున్న భాష వాడవలసినదని విజ్ఞప్తి చేస్తూ ఇలా అన్నారు.

ఇంగ్లీషువారు ఇంగ్లీషు వార్తాపత్రికలు చదివినట్టు ఆంధ్రపత్రిక, కృష్ణా పత్రిక మొదలయిన వార్తాపత్రికలలోని సంపాదకీయ వ్యాసములున్ను, గ్రాంధి కాంధ్రమున రచించిన ఇతర వ్యాసములుకు జాబులకు తెలుగువారు చదవ లేరు. ఈ విషయము అనేకసార్లు పరీక్షించి చూచినాను. ఇంగ్లీషు నేర్చిన తెలుగువారయినా ఇంగ్లీషు పత్రిలు చదివినట్లు సుళువుగా తెలుగు వార్తా పత్రికలు చదవలేరు. అందుకు కారణము తెలుగు అక్షరములు చదవడము వారికి అలవాటు లేకపోవడము కాదు; గ్రాంథికాంధ్రము సుపరిచితము కాకపోవడము. తెలుగు పత్రికలన్నీ తెలుగు దేశమందున్న తెలుగు వారికందరికీ తెలియవలసిన విషయములు తెలియజేసి వారిని ఉద్ధరించడమునకు పుట్టినవి; గాని పండితులకోసము పుట్టలేదు. పత్రికా సంపాదకులు ప్రాచీనాంధ్ర భాషా పాండిత్యము గలవారయినా వారి పాండిత్యము వార్తా పత్రికలలో ప్రకటించడము వ్యర్ధ ప్రయాసము. ప్రజాస్వామిక పరపాలనము ఏర్పడ్డ దేశములలో ప్రఖ్యాతి పొందిన వార్తా పత్రికల సంపాదకులు అట్టి పాండిత్య ప్రకటనము వట్టిదంభమని నిందించినారు; వాస్తవమయిన పాండిత్యము తక్కువయిన కొలదీ పండితమానులు వ్రాతలో దంభము అధికముగా ప్రకటిస్తారని ఆక్షేపించినారు. తెలుగువారిలో నూటికి పదిమందైనా సంతకము చేయగల వారు లేనప్పుడు, వార్తాపత్రికలలోని సంపాదకీయ వ్యాసములు చదవగలవారు ఎందరుంటారు? పత్రికలలోని వార్తలు వినడమునకు తెలుగు దేశమందు ప్రజలకు అభిలాష ఈ పదియేళ్లలో ఎక్కువయినది. పట్టణములలోనేకాక, పల్లెలలో కూడా పురాణము చదివించి విన్నట్టు ప్రజలు ఆంధ్రపత్రిక చదివించి వినడము నేను స్వయంగా చూచి సంతోషించినాను. అయితే వారి శ్రమకు అనురూపమయిన ఫలము కలుగలేదు. భాష సుపరిచితము కానప్పుడు ఉత్సాహభంగము అనివార్యము గదా ? భినవాంధ్ర భారతిని ఆంధ్ర సారస్వత పీఠము మీద కూర్చుండబెట్టి ఆ దేవికి పట్టాభిషేకము చేసే గౌరవము ఆంధ్రపత్రికాధిపతులు పొందుదురు గాక అని కోరుతున్నాను.

ఆ విధంగానే 1935 సెప్టెంబరు ప్రబుద్ధాంధ్రలో గ్రాంథిక భాషాభిమానులైన మారేపల్లి రామచంద్రశాస్త్రి (కవిగారు) గారు "మన తెలుగు వార్తా పత్రికలలో వాడే భాష' అనే వ్యాసంలో ఇలా మనవి చేశారు. వార్తా పత్రికలు ఎందుకు పుట్టినవి ? తెలియని సంగతులు తెలిపి ప్రజలకు జ్ఞానము కలిగించుటకు కదా? అయితే ఇప్పుడు మన వార్తా పత్రికలవల్ల ఆ పని సరిగా జరుగుతూ ఉన్నదా? ఏదో కొంత జరుగుచున్నప్పటికీ, సరిగా జరుగుతూ ఉన్నది -అని చెప్పడానికి వీలులేదు. ఎందుచేత? పత్రికలలో వాడే భాష ప్రజలకు బాగా బోధపడితే కదా అందులో ఉన్న సంగతులు వారికి తెలియడానికి? అందువల్ల వారికి జ్ఞానము కలగడానికి? పత్రికాధిపతులు-అనగా-పత్రికలలో ముఖ్య విషయములను గూర్చి ఎప్పుడూ వ్రాస్తూ ఉండేవారు - తాము స్వయముగా వ్రాసే భాష చదువు కొన్నవారికే ఒక్కొకప్పుడు ఇనుప గుగ్గిళ్ల లాగున ఉంటుందని చెప్పవలసి వచ్చేటప్పుడు తక్కిన వారి మాట చెప్పనవసరమే లేదు. పండితుల కొఱకే తాము వ్రాయడములేదన్న సంగతి స్పష్టముగా తెలిసినప్పటికీ వారు ఆలాగు వ్రాయడానికి ఏదో కారణము ఉండాలి. ఒకటే కాదు; కారణాలు చాలా ఉన్నవి. తమ పాండిత్యము చూపెట్టవలెననే కోరిక ఒకటి; తమరిని పండితులు కారనుకుంటారేమో అనే భయము ఒకటి; తాము వ్రాసేది పైకి గంభీరముగా కనపడవలెననే తలంపు ఒకటి, తరువాత గ్రాంధికములో వ్రాసే అభ్యస్త బలము ఒకటి; వ్రాసే విషయములను గూర్చి బాగా ఆలోచించని లోపము ఒకటి. తమ అభిప్రాయములు మణుగుగా ఉండవలెననే సంకల్పము ఒకటి ఇదంతా తెలుగుభాష అని వ్రాయగల వారమనుకొనేవారు అందరూ అందుకు సంతృప్తి చెంది సంతోషిస్తూ కూడా ఉన్నారేమో ! ఏమో అననక్క లేదు. అలా కాకపోతే తాము

వ్రాసే మోస్తరు మార్చుకోరా ? వాడుక భాషలో వ్రాయరా? ఆలాగు మార్చుకోలేదు; ప్రజల భాషలో వ్రాయడములేదు. కాబట్టి తమవ్రాతలు గొప్పగాచూచుకొని ఎప్పుడూ వ్రాసేవారూ, అప్పుడప్పుడు వ్రాసే వారిలో చాలా మంది కూడా - వాడుక భాషలో వ్రాసే వారు కొందఱున్నారు గాన అందఱూ అని చెప్పవలసిన దురవస్థ దైవాను గ్రహమువల్ల తప్పినది - సంతోషిస్తూ ఉన్నారనే అనుకోవ లసి ఉంటుంది. సంతోషింపనూ వచ్చును. అది తప్పూ కాదు. కాని, ప్రజలకోసమని ప్రచురించే పత్రికలలో అది ఎక్కువలసిన అవసరముమాత్రము లేదని నొక్కి చెప్పక తప్పదు. ఎందుకెకకూడదు? అని ఎవరైనా తొందరపడి అడగవచ్చును. ఈ ప్రశ్న వేసేవారు పై వారిని అడగడానికి బదులుతమరిని తామే అడుగుకొంటే బాగా ఉంటుంది. కాబట్టి వార్తా పత్రికలు ఎందుకు పుట్టినవో గుర్తుంచుకొని దానికి తగిన భాషే - తెనుగు తనమునకు ఎట్టి లోటూ కలుగకుండా-వ్రాస్తే, ఎంతో బాగా ఉంటుందనీ, అందు వల్ల తెనుగు వారికి - తెనుగు నాటికి ఎంతో మేలు కలుగు తుందనీ, తెనుగు వార్తా పత్రికలలో వ్రాసే వారికందరికీ మనవి చేస్తున్నాను.

తెలుగు పత్రికారచనను వ్యావహారికంలోకి తేవటానికి తీవ్రంగా కృషి చేసిన వారిలో ఎన్.జి.ఆచార్య, తాపీ ధర్మా రావు, నార్ల ముఖ్యులు. ఈ దశాబ్దిలో ఎన్.జి. ఆచార్య ప్రజాబంధు, జన్మభూమి, చిత్రాంగి మొదలైన పత్రికల ద్వారా వ్యావహారిక భాషను ప్రాచుర్యానికి తెచ్చారు. ఆంధ్ర విశారద తాపీ ధర్మారావురు ప్రజామిత్రలో కొత్తపాళీ' తో వ్యావహారిక భాషకు రూపకల్పన చేశారు. తెలుగులో 'పాప్యులర్ జర్నలిజానికి ఆచార్య పునాదులు వేస్తే, దానిపై భర్మ్యహర్మ్యాలు నిర్మించిన 'తాపీ' ధర్మారావుగారు. వీర గ్రాంథిక వాదులైన పిఠాపురం మహారాజావారు 1936లో స్థాపించిన 'జనవాణి' దినపత్రికను కేవలం వ్యావహారికం మీదనే నడిపించారు తాపీ ధర్మారావుగారు. తర్వాతి కాలంలో కాగడా, జనవాణి (వారపత్రిక) మొదలైన పత్రికల ద్వారా వీరు వ్యావహారికభాషకు ఒక స్థాయి కల్పించారు. తెలుగు దినపత్రికలో వ్యావహారికానికి సంపూర్ణ ప్రవేశం కల్పించిన ఘనత ధర్మారావు గారిదే. 1938లో ఆంధ్రప్రభ ప్రారంభమైంది. ఆంధ్రప్రభ దినపత్రికలో నార్లవారు వీరగ్రాంథిక భాషావాదుల హృదయాలను సైతం చూర గొనగలిగిన వ్యావహారిక భాషను మలచి సరికొత్త రచనా శైలికి మార్గదర్శకులయ్యారు. శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగారే "మీ భాష గ్రాంథికము గాకున్నను, పాఠక మనోహరమై యుండును. వార్తా పత్రికలలోనట్టి భాషయే సమం జసము" - అని ప్రశంసించారు. పై పేర్కొన్న పత్రికలేకాక ఈ దశాబ్దిలో వెలువడ్డ పత్రికల్లో కేసరి, కళ్యాణి, భారతీయ వైశ్య, పూలదండ, నవ్యభారతి, చంద్రిక, ఉదయలక్ష్మి మొదలైన పత్రికలు పాక్షికంగా వ్యావహారిక భాషకు స్థానమిచ్చాయి. విజ్ఞానం, ఢంకా, వినోదిని, ప్రభ, జయలక్ష్మి, జ్వాల, సేద్యపువిద్య, మాతృసేవ (విజయ నగరం), నవ్వులరాడి, ఉదయిని, వీణ, ఆంధ్రభూమి, సరస్వతి (విశాఖ) మొదలైన పత్రికలు వ్యావహారిక భాషకు పరిపూర్ణ స్థానమిచ్చి ఆదరించాయి.

ఆ నాటికి నాలుగు వందల పైచిలుకు రచయితలు తెలుగు పత్రికల్లో వ్యావహారికంలో రచనలు చేస్తున్నట్లు ఆ రచయితల పేర్ల జాబితాను వెలికిచర్ల వెంకటరత్నం గారు ప్రబుద్ధాంధ్ర' 1936 ఫిబ్రవరి (సం 7 సం 2) సంచికలో ప్రచురించారు. ఆ జాబితాలో అక్కిరాజు ఉమాకాన్తం, పంచాగ్నుల ఆదినారాయణశాస్త్రి, టేకుమళ్ల కామేశ్వరరావు, భమిడిపాటి కామేశ్వరరావు, కొడవటిగంటి కుటుంబరావు, దేవులపల్లి కృష్ణశాస్త్రి, కొంపెల్ల జనార్ధనరావు, చింతా దీక్షితులు, చిలుకూరి నారాయణ రావు, భోగరాజు నారాయణమూర్తి, మండపాక పార్వ తీశ్వరశాస్త్రి, వేటూరి ప్రభాకరశాస్త్రి, టంగుటూరి ప్రకాశం, అడవి బాపిరాజు, పందిరి మల్లికార్జునరావు, మారేపల్లి రామచంద్రశాస్త్రి, చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రి, వెంకటచలం, బుర్రా శేషగిరిరావు, విశ్వనాథ సత్యనారాయణ, శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి, గాడిచర్ల హరిసర్వోత్తమరావులాంటి హేమాహేమీలెందరో ఉన్నారు.

ఈ విధంగా 1910 ప్రాంతంలో ప్రారంభమైన వ్యావహారిక భాషా పునఃప్రతిష్టాపన కృషి ఈ దశాబ్దాంతా

నికి ఒక కొలికికి వచ్చింది. ఈ మహోద్యమం విజృంభించి ఈ శతాబ్ది పాత్రికేయులందరిమీద ప్రభావం చూపింది. వారి మార్గం మార్చివేసింది. పాత్రికేయులకు కొత్త ఉపకరణం తెచ్చి ఇచ్చింది. పత్రికల అభివృద్ధికి పాటు పడింది. 15-1-40 తేదీన 'ప్రజామిత్ర' కార్యాలయంలో గిడుగు వారు పాత్రికేయులను ఉద్దేశించి చేసిన తుది విన్నపంలో ఇలా అన్నారు. ఇప్పుడు లోకంలో పత్రికలు చేస్తూ ఉండే పని సామాన్యమైనదికాదు. పత్రికా సంపాదకులు సామాన్యులు కారు. ప్రభుత్వ పరాన్ని, మంత్రిసరాసి. పరిపాలనా విధానాన్ని మార్చివేయగల శక్తి పత్రికలకును, పత్రికా సంపాదకులకును ఉన్నది. పత్రికలకు అదీ ఇదీ అని కాదు, అన్ని విషయాలతో సంబంధముంటుంది, పత్రికా సంపాదకులు అన్ని విషయాల గురించిన్నీ వ్రాయగల సమర్థత, ప్రజ్ఞగలవారు కాకపోయినా ఆయా విషయాలలో అనుభపముగల ప్రజాపంతులచేత సకల విషయాల గురించిన్నీ వ్రాయించి దేశంలో విద్యవ్యాపింప జేయగలరు, ప్రజలలో విద్య ఎక్కువగా వ్యాపింపజేయడానికీ, నవీనాశములకు అనుకూలంగా అందరిలోను హృదయ పరివర్తనం కలుగజేయడానికి ఎక్కువగా తోడుపడేవి పత్రికలే కనుక పత్రికా సంపాదకులకు నా విన్నపము తెలియజేస్తున్నాను,

స్వరాజ్యం కావలెనంటున్నాము. ప్రత్యేకాంధ్ర రాష్ట్రము కోసం చిక్కుపడు తున్నాము. ప్రజాస్వామిక పరిపాలన కోరుచున్నాము. ఇటువంటి పరిస్థితులలో మన ప్రజలకు, సామాన్య జనులకు ఏ భాష ద్వారా జ్ఞానం కలుగచేయవలసి ఉంటుందో, ఏ భాషలో గ్రంథ రచన సాగించవలసి ఉంటుందో ఆలోచించండి. మీ చేతులలో పత్రికలున్నవి. పత్రికల ద్వారా మీరు ఎంతైనా చేయగలరు. అయిదో దశకంలో పత్రికాభాష విషయంగా మరొక కృషి జరిగింది. గత దశాబ్ద్యంతానికి శిష్టవ్యావహారికభాష ప్రతిష్టాపిత మైందిగాని కొందరి వ్యావహారికం సంస్కృత పద భూయిష్ఠంగా తయారైంది. తేట తెనుగుమాటలతో, చిన్న చిన్న వాక్యాలతో సులభ గ్రాహ్యమైన వ్యావహారిక భాషను రూపొందించవలసిన అవసరం ఈ దశాబ్దిలో గుర్తించ బడింది. మాండలిక భాషా విశిష్టత కూడా గుర్తించ బడింది. 'ప్రతిభ' ప్రారంభ సంచిక సంపాదకీయం మాండలిక భాషా విషయంగా ఆ పత్రికకు వ్యాసాలు రాసే వారికి ఒక సూచన చేస్తూ "భాష ఏ యే మండలాలలో ఏ యే భేదములతో వాడుకలో ఉన్నదో తెలుసుకొనడము అభినవాంధ్ర భాషా పాండిత్య లక్షణములలో ఒకటి" - అని పేర్కొని "అందువల్ల రచయితలు తమ మండలములలో వ్యవహారములో ఉన్న రూపములు తమ వ్యాసములలో ప్రయోగించవలెనని" కోరింది.

తెలుగు గ్రామీణ భాషకున్న శక్తినీ, పదనును నిరూపించింది 'జమిన్ రైతు'. ఆ పత్రిక మాండలిక భాషకు పట్టం గట్టింది. అలాంటి మాండలికాల ద్వారానే మన భాష బహుధా పరిపుష్టమైంది. నెల్లూరు మాండలికాలతో నూతన భాషను సృష్టించింది జమీన్ రైతు. పటిష్టమైన వ్యావహారిక శైలిని రూపొందించింది. మచ్చుకు 1943 సంవత్సరం నెల్లూరులో జరిగిన తిక్కన జయంతి సందర్భం పురస్కరించుకుని 9-4-1943 నాటి "జమీన్ రైతు" ప్రచురించిన వార్తా ఖండిక భాగాలు చూడండి

ఆంధ్రదేశంలో 40 ఏండ్లనాడు గురజాడ అప్పారావు, గిడుగు రామమూర్తి గారలు లేవదీసిన సారస్వత పితూరి వ్యాపించి వున్నది. ఆంగ్ల వంగ వాఙ్మయ నవ్యతేజస్సులు దేశంలో రూపరాహిత్యంగా గాలిలో దూగాడు చుండినవి. కాని, యీ భావోద్వేగాన్ని, జాగరణాన్ని వాక్కులో సంధించి, ఆంధ్ర ప్రజానీకాన్ని రేచి నవ్య చైతన్య శోభితం చేయను తగిన వ్యక్తి గాయకుడు లేకుండే సమయంలో బాపట్ల దగ్గర వెదుళ్లపల్లెలో రాయప్రోలు కవి కుమారుడు పుట్టి నవ్యభావాల, నవ్య తేజాల, నవ్యరుచులతో గానం చేసి దేశాన్ని పులకితం చేశాడు. అప్పారావు కార్యధోరణిని రూపొందించగలిగిన కావ్య ధోరణి వెలసింది. ఇతడే నేటి కొంగొత్త తెలుగు పోకడలకు పురోగామి.

అటు తర్వాత ఆంధ్రోద్యమం రేగింది. ఆంధ్రులు నిద్రలో మునిగి తమ పూర్వపుటౌన్నత్యాన్ని విస్మరించి పరజాతుల పాద సేవకు కడంగినారు. ఆ సమయంలో మరల సుబ్బారావు ఆంధ్ర ప్రతిభను, ఔన్నతిని మరపురాని

విధాన నెల్లూరు ఆంధ్ర సభలో గానం చేసి, ఆంధ్రుల పులకితంచేసి, దేశారాధన లౌల్యులజేసి, కార్యకంకణ హస్తుల చేశారు. నాడు దుగ్గిరాల గోపాలకృష్ణయ్య చదివిన ప్రబోధ గీతాలు ఆంధ్ర రోదసిలో యింకా ముఖరిత మౌతూనే వున్నవి. ఈ ప్రబోధమే నానా ముఖాలై 1920లో జాతీయ గీతాలకు పునాది అయింది. నేడు దేశంలో ఉన్న దేశాభిమాన వాఙ్మయ ప్రపంచానికి సుబ్బారావే బ్రహ్మ, అయితే ఈ విషయంగా ఈ దశాబ్దిలో వామపక్ష పత్రికలు చేసిన కృషి ప్రశంసనీయమైంది. సామాన్య విద్యావంతులకు కూడా అర్థమయ్యే శైలిని ఈ పత్రికలు రూపొందించాయి. అలాంటి శైలికి వరవడి పెట్టిన కీర్తి కూడా వామపక్ష పత్రికలకే దక్కుతుంది. సువిశాలమైన తెలుగుదేశంలోని మాండలిక పదాలు ఉపయోగించి, యావదాంధ్ర దేశానికి సంబంధించిన ఒక చక్కని వ్యావహారిక భాషా శైలిని రూపొందించటంలో ఈ పత్రికలు చాలా వరకు కృతకృత్యమయ్యాయి. మొదట్లో దీన్ని ప్రజాశక్తి భాష అని హేళన చేసినవారు సైతం, తర్వాత దీని విశిష్ఠత ఒప్పుకోక తప్పలేదు. కమ్యూనిస్టు పత్రికలన్నిటికి సంపాదకుడుగా పనిచేసిన మద్దుకూరి చంద్రశేఖరరావుగారు ఇలాంటి శైలిని రూపొందించటంలో ప్రముఖుడు. ఈ దశాబ్దిలో కృష్ణాపత్రిక, ఆంధ్ర ప్రతికలు కూడా సంపాదకీయ వ్యాసాలను శిష్ట వ్యావహారికంలో ప్రచురించటం ప్రారంభించాయి. ఆంధ్రపత్రిక వార్తారచన తీరులో కూడా ఎంతో మార్పు వచ్చింది. ఈ శతాబ్ది రెండో దశాబ్దికి సంబంధించిన చర్చ సందర్భంలో ఆంధ్రపత్రికలో 22-10-1915 నాడు ప్రచురితమైన నెల్లూరులో జరిగిన తిక్కన జయంతి సభకు సంబంధించిన వార్తా ఖండిక ఉదాహరించటం జరిగింది. అది 'పక్కా గ్రాంథికంలో ఉంది. 1944లో నెల్లూరులో జరిగిన తిక్కన జయంతి సభాసందర్భాన్ని పురస్కరించుకుని 23-3-1944లో ఆంధ్ర పత్రికలో ప్రచురితమైన వార్తా ఖండికలోని భాగాలు చూడండి.

తిక్కనను గురించి శ్రీ శివశంకరశాస్త్రి గారిలా ప్రసంగించారు. తిక్కన అందరి వాడూనూ, గుంటూరు మండలములో పుట్టడం, సింహపురిలో తన ప్రతిభను వెల్లడించడం, అతనిని యావదాంధ్రమునకు సంబంధించిన వానినిగా చేస్తున్నది .. మన కావ్యాలు సామాన్యముగా చంపూ ప్రాయములు. కాని పద్యం మధ్య వచనం పనికి రాదని నిర్వచనముగా వ్రాసినాడు. మనుమ సిద్ధి తిక్కనను 'మామా' అనేవాడు. కావున కన్యనివ్వమని కోరాడు

పై పేర్కొన్న రెండు ఖండికల తారతమ్య పరిశీలనవల్ల 1915 - 1944ల మధ్య కాలంలో తెలుగు వచన రచన పొందిన పరిణామం గ్రహించవచ్చు. పై సమీక్షనుబట్టి ఆధునిక భాషకు గురజాడ, గిడుగులు పట్టుగొమ్మలయ్యారని తేలింది. గత శతాబ్ది నాలుగో దశకానికి ఆధునిక భాషకు మేధావులైన రచయితలు తమ రచనలతో ఆలంబనగా నిలిచారు. నవల, కథానిక, నాటిక మొదలైన కాల్పనిక సాహిత్య ప్రక్రియలలో మధ్య కోస్తా మండలాల్లో చదువుకున్న వాళ్లు వాడే భాష ఆధునిక ప్రామాణిక భాషగా రూపుదిద్దుకుంది. ఆ ఆధునిక ప్రామాణిక భాష మాండలికాలను కలుపుకుంటూ, శక్తివంతమైన రచనా సాధనమై మాండలికాతీతమైన ప్రామాణ్యాన్ని, సర్వజన సమ్మతిని సంపాదించుకుంది. అయితే ప్రభుత్వం వారూ, విశ్వవిద్యాలయాలు నిర్ణయించే పాఠ్య పుస్తకాల్లో మాత్రం కావ్య భాష సరళ గ్రాంథిక రూపంలో నిలిచింది. 1969లో తెలుగులో ఉన్నత విద్యాభ్యాసం మొదలైంది. ఆ సందర్భంలోనే తెలుగు అకాడమీ పుస్తకాలలో ఆధునిక ప్రామాణిక భాష చోటు చేసుకుంది. కాని 'చూడాలి'కి బదులు 'చూడవలె' అనీ, 'పుస్తకం' బదులు 'పుస్తకము' లాంటి రూపాలు ఆ పుస్తకాల్లో కన్పిస్తాయి. 1973లో ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆధునిక భాషలో పరీక్షా పత్రాల్లో సమాధానాలు రాయవచ్చునని తీర్మానించింది. తర్వాతి కాలంలో ప్రభుత్వం వారు ప్రచురించే పాఠ్య పుస్తకాలలో కూడా ఆధునిక భాష ప్రవేశించింది.

BHAVAVEENA
Vol. 18, Issue. 2, February 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

భారతేతిహాసంలో గిరిజనుల సంస్కృతి – సంప్రదాయాలు

- పి. రమేష్

సాహిత్యము నిరంతరము ప్రవహించు స్రవంతి. అది విశ్వజనీన మైనది. మానవహృదయము ఏ శుభముహూర్త మున రసార్ద్రమయ్యెనో ఆ క్షణమున సాహితీలత చిగు రించినది. ఆ సాహిత్యలత "అనాది కాలము నుండియు, నవనవోన్మేషవికాసములో వెలుగొందుచు, నిత్య నూతన పరిమళభరితమైన కావ్యపుష్పముల నొసంగుచు సహృదయు లకు సర్వేంద్రియ సంతర్పణ మాచరించు చున్నది. బ్రహ్మపదార్థము ఎట్లు అనిర్వచనీయమో అట్లే సాహిత్యముగూర్చి నిర్వచింపబూనుట అసాధ్యము. నిర్వహింపబూనినను, నసాకల్యముగ వివరింప నెవ్వరికిని తరము కాదు. ఆర్యమహర్షులుబిమధుమయ ఫణితులతో రామాయణ భారతాది కావ్యములు రచించి భారతీయు లకు తఱుగని పెన్నిధులుగా ప్రసాదించిరి. భారత రామాయణల్లో గిరిజనుల సంస్కృతిని వివరించడమే ఈ వ్యాస ముఖ్య ఉద్దేశం.

రామాయణ, భారతాల్లో గిరిజనులు పురాణాల్లో ఇతి హాసాల్లో గిరిజనుల ప్రస్తావన కోకొల్లలుగా వున్నాయి. దీనిని బట్టి భారతదేశంలో అతి ప్రాచీనమైన జాతులుగా గిరిజనులను పేర్కొనవలసి వుంది. భారతదేశ చరిత్రకు సాహితీ సంస్కృతులకు ఆటవిక తెగలే పట్టుగొమ్మలుగా వున్నట్లు అనే సంఘటనల ద్వారా తెలియవస్తోంది. అత్యంత ప్రాచీనమైన రామాయణ కావ్యం వాల్మీకి మహర్షిచే రచించబడింది. భారతీయ సాహిత్యంలో తొలి ఇతిహాస కావ్యం ఇది. రామాయణ గాథ భారతీయులకు పరమ పవిత్రమైనది. రామాయణ పఠనం సర్వ సాధా రణంగా ఇంటింటా పఠించబడుతోంది. రామ మందిరం లేని గ్రామం భారతదేశంలో లేదంటే అతిశయోక్తికాదు. శ్రీరాముడు భారతీయులకు ఆరాధ్యదైవం. ఒక బోయ వాడైన వాల్మీకి భారతేతిహాసంలో అత్యంత ప్రాధాన్యతను సంతరించుకొన్న రామాయణ సంఘటనల్లో ప్రధానపాత్ర వహించాడు. ఉత్తర రామాయణానికి వాల్మీకి ప్రత్యక్ష సాక్షి. శ్రీ మహావిష్ణువే స్వయంగా అవతారాలెత్తిన దశావతారాల్లో ప్రధాన పాత్ర వహించిన రామావతారంలో నిషాదుడైన వాల్మీకి భాగస్వామిగా వున్న ఉదంతంవల్ల నిషాదుల ప్రాచీనత మనకు తెలియవస్తోంది.

లవ, కుశులు ఆటవిక కవి, మహర్షి అయిన వాల్మీకి వద్ద పెరిగి పెద్దవారైనందున, ఆటవికులుగానే పరిగణింప బడినారు. ఆటవిక లక్షణాలు, సాంప్రదాయాలు అబ్బి నవి, ఈ కారణంగా ఇప్పటికీ మేము లవ, కుశుల వారసు లమని ఆటవిక జాతులలో ఒక తెగవారు వాల్మీకి రామా యణ గాథను జానపద రూపంలో గ్రామాల్లో పాడుతూ, భిక్షాటన చేయడం జరుగుతూ వుంది. రామాయణ గాథలోని ఘటనలన్నీ దాదాపు ఆటవికులతోనే ముడిపడి వున్నాయి. పదునాలుగేళ్ళ వనవాసం దండకారణ్యంలో జరిగింది. రామ, రావణ యుద్ధంలో శ్రీరామునికి సహకరిం చిన వానరులు ఆటవికులే, కిష్కింధ పర్వతవాసులు, సుగ్రీవ, జాంబవంత, హనుమంతులు ఆటవికులు. వానర సహాయమే లేకపోతే రామాయణమే లేదు. రామా యణ గాథలో హనుమంతుని ఉదంతం పెనవేసుకొని పోయింది. హనుమంతుడు నేటికీ భారతీయుల ఆరాధనామూర్తులలో ప్రధానపాత్ర వహిస్తూనే వున్నాడు.

తొలి ఇతిహాస కావ్యమైన రామాయణ కావ్యాన్ని రచిం చిన ఆదికవి వాల్మీకి ఆటవికుల చరిత్రకు కీర్తికిరీటంలా భాసిస్తున్నాడు. భారతదేశానికి నేపాల్‌కూ సరిహద్దుల్లో నేపాల్‌లో వున్న నేటి 'వాల్మీకినగర్' ఆనాటి వాల్మీకి ఆశ్రమంగా ప్రసిద్ధి చెందింది. నేపాల్ కిరాతదేశంగా వర్ణించబడుతోంది. కిరాతులు ఎన్నో ఏండ్లు నేపాల్ దేశాన్ని పరిపాలించినట్లు నేపాల్ చరిత్రవల్ల తెలుస్తోంది. బోయ తెగ విశిష్టత వాల్మీకి వల్ల భారతీయ చరిత్రలో

దిగ్దిగంతాలకు వ్యాపించింది. కొన్నివేల సంవత్సరాలుగా వాల్మీకి కవి భారతీయులకు ఆరాధనామూర్తిగా వెలుగొంది, పూజలందుకుంటున్నాడు. ఆటవిక తెగలలో ఒకడైన బోయతెగ ప్రాచీనత మన వాల్మీకి మహర్షి ద్వారా తెలియవస్తోంది. ఆటవికుల కీర్తి ప్రతిష్టలు వాల్మీకి కవి జీవిత ఘట్టంతో చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయి. భారతీయ సాహిత్యానికి ఆదికవి వాల్మీకి ఎనలేని కీర్తిని సంతరించి పెట్టాడు. నిషాధిపతియైన గుహుడు రామాయణ కాలానికే నిషాదులు రాజ్యపాలకులుగా వున్నట్లు చరిత్రకు సాక్షిగా నిలిచాడు. బోయరాజ్యం నేటి ఉత్తర ప్రదేశ్‌లోని కాశీ, అయోధ్య, అలహాబాద్‌లకు దిగువన, దక్షిణంగా గంగానది ఒడ్డున వున్నట్టు చారిత్రక ఆధారాల వల్ల తెలుస్తోంది. శృంగభేరీపురం బోయరాజ్యానికి రాజధానిగా విలసిల్లింది. తరతరాలుగా భారతేతిహాసంలో ప్రజల మనో ప్రపంచంలో చిరస్థాయిగా నిలిచివున్న రామాయణ కథాకావ్యంలో గుహుని చరిత్ర సుమధుర ఘట్టంగా భాసించింది.

రామాయణ కావ్య రచనాకర్త వాల్మీకి బోయ. శ్రీరాముని వనవాస ప్రారంభంలో కోసల రాజ్యాన్ని సరిహద్దుల్లో గంగను దాటించి, వనవాసానికి శ్రీకారం చుట్టింది నిషాదరాజు గుహుడు. చిత్రకూట పరిసర అటవీ ప్రాంతాల్లో ఎంగిలిపండ్లు తినిపించి, పరవశింప జేసిన శబరి ఆటవిక స్త్రీ. సీతాపహరణం తరువాత, అడవులుపట్టి దిక్కుతోచక తిరుగాడుతున్న రామలక్ష్మణులకు చేయూతనిచ్చి, లంకను జయించి, రావణుని చంపి, సీతను తిరిగి పొందడానికి కారకులైన వానరులు ఆటవికులు. ఉత్తర రామాయణంలో, అయోధ్యలో శ్రీరాముడు పట్టాభిషిక్తుడై, ప్రజల మనోభిప్రాయం తెలుసుకొని, సీతను ఆశ్రమ ప్రాంతాల్లో వదిలివేయగా, ఆమెకు ఆశ్రయం ఇచ్చి, కాపాడింది తిరిగి వాల్మీకియే. అక్కడే సీత ప్రసవించి, లవకుశులను ప్రసవించింది. లవకుశులకు పదహారేళ్ళ ప్రాయం వచ్చిందాకా, సీతా లవకుశులు వాల్మీకి ఆశ్రమంలోనే నివసించారు. తదుపరి సీత ఆత్మత్యాగంతో రామాయణమే ముగిసింది. రామాయణ కావ్యంలో ఆటవికురాలైన శబరిగాథ భక్తిదాయకమూ, వాత్సల్యపూరితమూ అయింది. శబరి చిత్రకూట పర్వత ప్రాంతంలో నెలకొని వున్న అటవికతెగ నాయకురాలు, వయోవృద్ధురాలు. కోసల రాకుమారుడైన శ్రీరామచంద్రుడు లక్ష్మణునితో వనవాసదీక్షలో చిత్రకూట పరిసర ప్రాంతంలో వున్నాడని తెలుసుకొని, అక్కడికివచ్చి 'శ్రీరామచంద్రా! ఈ శబరి ఆతిథ్యం స్వీకరించు' అంది.

శ్రీరాముడు శబరి యిచ్చిన ఆతిథ్యానికి ముగ్ధుడైనాడు. కానీ శబరి ఆతిథ్యం లక్ష్మణునికి వింతగా తోచింది. శ్రీరామా! నీకు ఇంతకంటే నేనేమి ఆతిథ్యమివ్వగలను. ఈ అడవిలో దొరికే యీ పండ్లు కడుపారా ఆరగించి నన్ను ధన్యురాలిని చేయవలసింది అంటూ తల్లిలా వాత్సల్యపూరితంగా. అడవిలో దొరికే రకరకాల పండ్లు సేకరించి తెచ్చి, ముందుగా తాను కొరికి రుచిచూసి, బాగా పండిన పండ్లను, మధురమైన వాటిని శ్రీరాముని నోటికి స్వయంగా అందించింది. ముందుగా తాను కొరికిన ఎంగిలి పండ్లను శ్రీరాముని నోటికి అందించడం చూసి లక్ష్మణుడు వారించబోవగా, తమ్ముని మనోభావం గమనించిన శ్రీరాముడు కనుసైగతోనే లక్ష్మణుని వారించాడు.

'శబరి తల్లివంటిది. కొడుక్కి ఎలా పెట్టాలో తల్లికి తెలియదా?' అని అన్యాపదేశంగా లక్ష్మణునితో శ్రీరాముడు అంటాడు. శబరి యివేమీ పట్టించుకోకుండా రుచిగల పండ్లను కడుపారా శ్రీరామునికి పెడుతుంది. నిష్కల్మషమైన మనస్సు, వాత్సల్యపూరితమైన హృదయం, ఆప్యాయత నిండిన కళ్ళతో, శబరి యిచ్చిన ఎంగిలి పండ్లను శ్రీరాముడు నిరభ్యంతరంగా ఆరగించాడు. ఆ చిత్రకూట పర్వత ప్రాంతంలో, ఆటవీప్రదేశంలో, నిండు మనస్సుతో, ఆప్యాయతతో శబరి యిచ్చిన ఆతిథ్యం శ్రీరామునికి వనవాసంలోని కష్టాల్ని మరిపించింది. కన్నతల్లి కౌసల్య జ్ఞప్తికి వచ్చింది. ఆటవిక తెగకు చెందిన శబరి యీ సంఘటనతో చరిత్రలో చిరస్మరణీయురాలైంది. ఆటవికుల నిష్కల్మషతకూ, నిర్మలమైనవారి అతిథి సేవలకు శబరి చక్కని తార్కాణంగా నిలిచింది. శబరి ఉదంతం ఆటవికుల నిరాడంబరతకూ, అతిథి

మర్యాదలకు సాక్షిగా, నేటి తరాలవారికి ఆదర్శప్రాయంగా నిలుస్తుంది.

గుహుడు, శబరి ఆటవికుల ఆచార వ్యవహారాలకు వారి జీవన సాంప్రదాయాలకూ, ప్రతీకలుగా మనకు గోచరిస్తున్నారు. రామాయణ కథాకావ్యంలో చోటుచేసుకున్న శబరి, గుహుని ఉదంతాలవల్ల ప్రాచీనకాలంలో ఆటవికుల వైభవ సంస్కృతులు మనకు తెలుస్తున్నవి. ధనుర్విద్యాచార్యుడిగా ద్రోణుడు ప్రసిద్ధిచెందినాడు. విలువిద్యలో అర్జునుడు మేటిగా వానికెక్కాడు. ఈ సందర్భంలో ఆటవిక తెగకు చెందిన ఏకలవ్యుడి ఉదంతం చెప్పదగింది. హిరణ్యధన్యుడనే ఎరుకరాజు యొక్క కుమారుడే ఏకలవ్యుడు. ఆటవికరాజు కుమారుడైన ఏకలవ్యుడు ధనుర్విద్యను సాంగోపాంగంగా నేర్చుకొనే కోర్కెతో, ద్రోణాచార్యుని వద్ద కేగి, తనకు కూడా అస్త్రవిద్య నేర్పమని అడుగుతాడు. రాజకుమారులకు సాటిగా ఒక ఆటవికునికి ధనుర్విద్య నేర్పడం తన గౌరవానికి భంగకరంగా ఎంచి, ఏకలవ్యునికి ధనుర్విద్య నేర్పడానికి ద్రోణుడు అంగీకరించలేదు.

అయినప్పటికీ ఏకలవ్యుడు నిరాశ చెందకుండా, పట్టుదలతో ద్రోణుని ప్రతిమను బెట్టుకొని, స్వయంగా విలువిద్యలో ఆరితేరాడు. ఒకరోజు కౌరవ, పాండవ రాజకుమారులతో ద్రోణాచార్యుడు వేటార్థ సమీపంలోని అటవీ ప్రాంతానికి బయలుదేరాడు. జంతువులను వేటాడే సందర్భంలో రాజకుమారుల ధనుర్విద్యా పాటవంకూడా పెరుగుతుందని ద్రోణుని ఉద్దేశంగా, వేటకుక్కలను వెంటబెట్టుకొని, తగిన పరివారంతో అటవీ ప్రాంతం చేరారు. ఈ దశలో స్థానిక అటవీతెగ నాయకుని కుమారుడైన ఏకలవ్యుడు రాజకుమారుల పరివారానికి తటస్థ పడడం జరిగింది. అతన్నిచూచి వేటకుక్క ఒకటి ఏకలవ్యుని వైపు మొరుగుతూ మీదికి దుమికింది. వెంటనే ఏకలవ్యుడు ఒకేసారి ఏడు బాణాలను, వేటకుక్క నోటిలోకి సంధించగా ఏకలవ్యుని విలువిద్యా నైపుణ్యాన్ని గమనించి అర్జునుడు ఆశ్చర్యంతో పాటు ఈర్ష్య చెంది తనకు సాటిగావున్న ఏకలవ్యుని గురించి ద్రోణుని ప్రశ్నిస్తాడు.

ద్రోణుడుకూడా ఈ సంఘటన చూసి ఆశ్చర్యంతో ఏకలవ్యుని సమీపించి 'నీ గురువు ఎవరు?' అని అడుగుతాడు. 'మీరే నా గురువు' అంటూ తనకు విలు విద్య నేర్పనని ద్రోణుడు తృణీకరించడం గుర్తుచేసి, తదుపరి ద్రోణుని ప్రతిమను బెట్టుకొని, తాను విలువిద్య నేర్చుకొన్న వైనాన్ని తెలియపరిచాడు. ఏకలవ్యుని లక్ష్యసాధనకు ద్రోణుడు మనస్సులో ఆనందించి కూడా, రాజ కుమారుడైన అర్జునుని సంతృప్తిపరచడానికి 'అయితే నా గురు దక్షిణ ఏది.' అని అడుగుతాడు.

'మీరేది కోరితే దాన్ని సమర్పించుకుంటానని' ఏకలవ్యుడు వినయంగా సమాధానమిచ్చి, ద్రోణుని పాదాలను స్పృశించి వినమ్రుడవుతాడు. నీ కుడిచేతి బొటనవ్రేలు నాకు కానుకగా ఇవ్వమని ద్రోణుడు కోరగా, ఏమాత్రం సందేహించకుండా ఏకలవ్యుడు తన అంగుష్టాన్ని కోసి ద్రోణునికి గురుదక్షిణగా సమర్పించాడు. కుడిచేతి బొటనవ్రేలు కోల్పోయినందున, ఏకలవ్యుని విలువిద్యా నైపుణ్యం వ్యర్థమై పోయినందుకు అర్జునుడు సంతుష్టి చెందాడు. క్రూరమైన రాజరిక దౌష్ట్యానికి ఏకలవ్యుని శక్తియుక్తులు బలి అయ్యాయి. అయినప్పటికీ ఏకలవ్యుని గురుభక్తి, నిజాయితీ, ప్రతిభాపాటవాలు లోకానికి వెల్లడయ్యాయి. అంతేగాదు అప్పట్లో భరత ఖండంలో మహావీరుడిగా, సవ్యసాచిగా, విలువిద్యా దురంధరుడిగా గణుతికెక్కిన అర్జునుడితో సమానంగా, విలువిద్యలో ఆరితేరిన యోధుడిగా ఏకలవ్యుడు భారత చరిత్రలో విఖ్యాతుడైనాడు.

ఒక ఆటవికతెగ యువకుడు, ఆనాటి సమాజంలో గుర్తింపుకు నోచుకోని ఎరుకజాతికి చెందినందున, విలువిద్యా యోధుడిగా సాంఘిక ప్రతిపత్తికి దూరమైనాడు. ఏకలవ్యుని ఉదంతం భారతేతిహాసంలో ధృవతారలా నిలిచిపోయింది. ఆటవిక వీరులకు ఏకలవ్యుడు తిరుగులేని ప్రతినిధి. ఆదిమతెగల ప్రతిభాపాటవాలకు నిలువుటద్దంలా ఏకలవ్యుడు భాసించాడు. ద్రోణాచార్యుని కుటిలత్వానికి బలి కాకపోతే భారత వీరాధివీరుడైన

అర్జునునికి ప్రతిద్వందిగా నిలిచేవాడు. ఏకలవ్యుడు, కిరాతుడు వంటి సాహస ఆటవిక తెగలకు చెందిన వీరులు అప్పట్లో ఎందరో వున్నట్టు భారత యుద్ధకావ్యం నిరూపిస్తోంది. ఆటవికజాతి. అన్ని రంగాల్లో నాగరిక జాతికేమాత్రం తీసిపోకుండా బలోపేతమైన జాతిగా నెలకొని వున్నట్టు అర్థమవుతోంది.

జూదక్రీడకు ముందే పాండవులను లక్కయింటిలో విడిదిచేయించి, నివాసం చేయడానికి కౌరవ నాయకుడు చేసిన ప్రయత్నం విఫలంచెంది, ఆ యింటి నుండి తప్పించుకొని, పాండవులు కొన్నాళ్లు సంచార జీవులుగా వుండిపోయారు. ఈ దశలో పాండవులు, తల్లి కుంతితో సహా హిమాచల ప్రదేశాల్లో తిరుగుతూ, మనాలి ప్రాంతానికి వచ్చి రాత్రి సమయం అయినందున భీముడు మాత్రం మేల్కొని వుండి, మిగిలిన పాండవులు, కుంతి నిద్ర కుపక్రమించారు. ఆ సమయంలో అక్కడకు హిడింబ అనే ఆటవిక రక్కసి స్త్రీ వచ్చి, భీమునిచూసి మోహించింది. తన అన్న, హిడింబాసురుడనీ, తాను తన అన్నతో కలిసి యీ ప్రాంతంలోనే నివసిస్తున్నామనీ, యీ ప్రాంతం అంతా మా సోదరుని ఏలుబడిలో వున్నదనీ, మా అన్న మిమ్మల్ని చూడడం జరిగితే ప్రాణాలతో వదలడనీ చెబుతుంది. మీరు రక్షింపబడాలంటే, ముందే నీవు మా అన్నను చంపగలిగితే మీకు ఏ ఆపదా వుండదు. నిన్ను నేను ప్రేమిస్తున్నాను. నీ పైన నాకేర్పడిన మమకారంవల్ల నేను మీకు ముందుగానే రానున్న ఆపదను గురించి హెచ్చరిస్తున్నానని హిడింబ చెప్పిన సూచనల ప్రకారం, భీముడు ముందుగానే సమాయత్తమై హిడింబాసురుని చంపుతాడు. హిడింబాసుర, భీమసేనుని యుద్ధం జరుగుతూ వుండగా, పాండవులు, కుంతి మేల్కొంటారు. హిడింబాసురుడు నశించిన తదుపరి హిడింబ వృత్తాంతం భీముడు తన తల్లి కుంతికి, అన్న ధర్మరాజుకు వివరించి చెబుతాడు. హిడింబ విలపిస్తూ వచ్చి కుంతివద్దకు వచ్చి నిలుస్తుంది. ధర్మరాజు, కుంతి అంగీకారం మేరకు భీముడు, హిడింబను గాంధర్వ వివాహం చేసుకుంటాడు. ఆ ప్రాంతంలోనే హిడింబ సహాయ, సహకారాలతో పాండవులు కొంతకాలం నివసిస్తారు. పాండవులు ఆ ప్రాంతం నుండి నిష్క్రమించే నాటికి హిడింబ గర్భిణిగావుంది. తదుపరి హిడింబ ఆ ప్రాంతంలోనే సర్వాధికారిణిగా వుంటూ ఘటోత్కచుడనే కుమారుని ప్రసవించింది. కౌరవ పాండవ యుద్ధంలో ఘటోత్కచుడు పాండవుల పక్షాన పోరాడినట్లు మహాభారతం వల్ల తెలుస్తుంది.

నేటికీ 'మనాలి'లో హిడింబ దేవాలయం స్థానిక ప్రజలచేత పూజలందుకుంటోంది. దీన్ని 'ధూంగ్రి' దేవాలయం అంటారు. దసరాకు యిక్కడ పెద్ద సంత జరుగుతుంది. ఆటవిక దేవతగా హిడింబ తరతరాలుగా నిలిచి వుంది. హిడింబ దేవాలయం నాలుగు అంతస్తులుగా నిర్మితమైవుంది. పగోడా ఆకారంలో వుంది. దవేదారు చెక్కలతో అతి దిన్నాణంగా స్థానికులు ఎప్పటికప్పుడు దేవాలయాన్ని అందంగా అలంకరించుకుంటారు. సౌర సంవత్సరాదికి ధూగ్రి దేవాలయంలో గొప్పగా వేడుకలు జరుగుతాయి. కులు లోయలోని ఆటవిక ప్రజలు ఉత్సాహభరితంగా హిడింబ దేవతను కొలుస్తారు. ఆర్య గణాలు అపారమైన బలగంతో భారతదేశంలో అనార్య తెగల్ని ఓడించి, రాజ్యాలను స్థాపించినప్పటికీ స్థానికులైన ఆదిమ తెగలు కొండలు, అడవులలో తమ స్థావరాల నేర్పరచుకొని, స్థానికంగా చిన్నచిన్న రాజ్యాలను స్థాపించుకోవడం జరిగింది. ఆదిమ తెగలు స్వేచ్ఛా, స్వాతంత్ర్య ప్రియులు. ఒకరికి తలవొగ్గి జీవించరు.

ప్రకృతిని నమ్మి, అడవుల్ని ఆశ్రయించుకొని, ప్రకృతి బిడ్డలుగా ఆదిమ తెగలు నేలతల్లి ఒడిలో జీవిస్తూ, తమదైన జీవన సరళిని అనుసరిస్తూనే వచ్చారు. భారతీయ సమాజంలో వేలాది సంవత్సరాల కాలగమనంలో అనేక తెగలు తమ స్వరూపాన్నే కోల్పోయాయి. నూతన సమాజాలు ఏర్పడ్డాయి. తిరిగి యీ సమాజంలోనే మరికొన్ని మార్పులు చేర్పులు చోటుచేసుకున్నాయి. ఇంత పరిణామం జరిగి పోతున్నప్పటికీ, ఆదిమ తెగలు తమ సాంప్రదాయక విలువలను కాపాడుకుంటూనే వస్తున్నాయి. భారతీయ సామాజిక ప్రాచీనతకు, ఈ ఆదిమ తెగలే ప్రతిబింబాలుగా వున్నాయనడంలో సందేహం లేదు.

BHAVAVEENA
Vol. 18, Issue. 2, February 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

సీబ్బండే వర్ణాల పాటలు – వైవిధ్యం

- కిరణ్మయి

వర్ణవ్యవస్థ సహజ సిద్ధంగా లేకపోవడం వల్ల, వర్ణ నిర్ణయం చేసే అధికారం, ఎవ్వరికీ లేకపోవడం, స్వార్థ పరుల చేతులలో పడడం, ప్రతిభకు, గుణకర్మ స్వభావములననుసరించి గాక, జన్మ ఆధారంగా కుల నిర్ణయం జరగడం, వర్ణ పరివర్తనకు వీలు గల్గజేయబడకపోవడం వల్ల వ్యవస్థ చిన్నాభిన్నమై జాతి పతనోన్ముఖమైంది నాలుగు వర్ణములు నాల్గువేలకు మించి కులాలుగా మారి సమాజ అనైక్యతకు చివరకు మత మార్పిడులకు కారణమై, భారతదేశ విభజనకు కూడా ఒక విధముగ కారణభూతమైంది. ఈనాటికి ఈ కులతత్వపిశాచం సామాజికంగాను రాజకీయంగాను నైతికంగాను దేశ సమైక్యతను పటిష్ఠతను దెబ్బతీస్తున్నదన్న విషయము నిర్వివాదాంశం. అంతేగాక దీనిని నిర్మూలనం చేసి సమసమాజ నిర్మాణం చేయాలనే మన సంకల్పం విజయవంతం కావడము లేదు. ఈ మతం, కులం, వీటికి అతీతంగా ఉండాలంటూ తమ పదునైన గంటంతో గేయాలు వ్రాసిన కవి శ్రీ కృష్ణశాస్త్రి.

'కులం దాటి, మతం దాటి, కొద్ది గొప్పదాటి
సమభోగం, సమభాగ్యం, సమసంస్కృతి నాటాలనీ
మతమన్నది నా కంటికి మసకైతే
మతమన్నది నీ మనసుకు మచ్చైతే
మతం వద్దు, గీతం వద్దు మాయామర్మం వద్దు, అనీ
'గుణములేని వాని 'దే
కులమైతే నేమి
తృణమైతే నేమి శ్రీ
చరణమంటూ లేని
మాలలమేమో పనికి
మాలిన వారమొ ఏమో
శ్రీ లలితేశ్వర గళ నవ
మాలా కుసుమాలమేమొ॥'

- అంటూ మాలశబ్దాన్ని ఇంతటి మహితంగా భావించి గాంధీమార్గాన్ని అనుసరించిన కవి కృష్ణశాస్త్రి.

విద్వాన్ విశ్వం 'విరికన్నె' అనే ఖండికలో

హృదయము గల్గు వారలెవరేని నిటుల్ వొనరింతురయ్య ! ఏ
విధమునగాని యన్యులకు లేదురు సేయన, యేవనానో
సదమల వృత్తి జీవనము సల్పుచు నొద్దిక నున్న మమ్ము నో
రొదవని వారి నాపదల నొందగ జేయుట దొడ్డ కార్యమా?

నోరులేని వారినీ, ఎవ్వరికీ ఎట్టి హానీ చేయక సదమల వృత్తిలో జీవించే వారిని ఆపదలు పాలు చేయడం భావ్యమా - అంటూ నోరు లేని జీవాలపై జాలి చూపలంటారు. సమాజాన్ని రూపొందించేది వ్యక్తులే. ప్రతి వ్యక్తీ తన కర్తవ్యాన్ని చిత్త శుద్ధితో నిర్వహించి ధర్మ బద్ధంగా వ్యవహరించినపుడు జీవితం ఒక కళ్యాణ కారకమవుతుంది. వారి ప్రభావంలో ఎందరో ఆధునిక తమతమ వృత్తుల గొప్ప తనాన్ని కీర్తించారు వృత్తులవారి జీవితంలో అభ్యుదయాన్ని ఆకాంక్షించారో ఆత్మగౌవరంతో జీవించారో హక్కుని ఎలుగెత్తి చాటతు ఇందుకు విరుద్ధంగా ప్రవర్తించే వారిని తీవ్రంగా హెచ్చరించారు.

పూలే, అంబేద్కర్, పెరియార్‌లు చూపిన వెలుగులో భారతీయ చరిత్రలో శూద్రుల మహోన్నతపాత్ర గురించి అధ్యయనం చేయకుండా దాన్ని కథా వస్తువుగా, శిల్పంగా మలచకుండా రాసేది బహుజన జీవితమైనప్పటికీ అది బహుజన దృక్పథాన్ని ప్రతిఫలించకపోవచ్చు. అలాంటి

కథలు అంతిమంగా కుల వ్యవస్థలో అణిగి మణిగి వుంటూ కాస్త జీవితాన్ని కావాలని కోరుకోవడానికి పరిమిత మైన కథలే అవుతాయి. అందువల్ల అవి బహుజనులను స్వేచ్ఛా సమానత్వం, సౌభాదృత్వం అందరికీ ఒకే విలువ, అందరికీ సమాన అవకాశాలు అనే రాజ్యాంగ పరమైన, సామాజిక పరమైన అంశాలను పట్టించుకోకుండా, నొక్కి చెప్పకుండా మిగిలిపోయిన కథలు మాత్రమే అవుతాయి. రచయితలు సమాజానికి ఎన్నుకోబడని శాసనకర్తలు అని ప్రసిద్ధిని అనుభవిస్తున్నారు. కనీసం రాజకీయ నాయకుల వలెనైనా తమ చుట్టూ గల ప్రజలను, సమాజాన్ని, కులా లను, తమకు రకరకాల సేవలు, ఉత్పత్తులు అందిస్తున్న దళిత, బహుజన జీవితాల గురించి వారి కష్టాలు, కడగండ్ల గురించి, వారి ఎదుగుదల గురించి, వారి ఉదాత్త వ్యక్తిత్వాల గురించి తెలుసుకొని రాయలేకపోవడం, కేవలం తాము పుట్టి పెరిగిన కులం గురించి మాత్రమే మధ్య తరగతి జీవితాల పేరిట, పీడిత వర్గాల పేరిట రాయడం దురదృష్టకరం. రచయితలు మొత్తం సమాజాన్ని పరిశీలించాలి. పట్టించుకోవాలి. ప్రజలకు బాసటగా నిల వాలి. రాజకీయ నాయకుల కన్నా ఎన్నో రెట్లు ప్రజలను పట్టించుకొని సాహిత్యీకరించడం రచయితల కర్తవ్యం. అప్పుడే నిజమైన విశాల హృదయం గల రచయితలవు తారు. ఈ మార్గంలో అనేక మంది రచయితలు వృత్తి జీవనానికి సంబంధించిన పాటలు రచించారు. ఇపుడు వాటిని పరిశీలిద్దాం.

శూద్రులను శూద్రులు, అతిశూద్రులు, అస్పృస్యులుగా 'Caste division' రూపొందించి వారికిచ్చిన వృత్తులను బట్టి ఉపకులాలుగా అనగా Sub-Caste లుగా విభజిం చటం జరిగినది. ఈ విధంగా అనార్యులు కుల వ్యవస్థ పాలబడి తమ దేశంలోనే అస్వతంత్రులై, స్వేచ్ఛాయుత మైన జీవితం నుండి కఠినతరమైన కట్టడి జీవితానికి బలియై ఆర్యులకు దాసులై హేయము, దుర్భరమైన బ్రతుకులు ఈడ్వవలసి వచ్చినది. ఇక్కడ చెప్పుకొనవలసిన చారిత్రిక ఘట్టమేదన పీష్వాల కాలమున మరాఠ రాజ్యంలో వృత్తి పనివారికై 'గ్రామపోషణ' మాదిగలకు లభించుట. వృత్తి పనివారలకు లబ్ధిని చేకూర్చుచూ, వారి పోషణ భారము గ్రామమే పోషించుటకు పీష్వాలు ప్రవేశపెట్టిన పద్ధతియే 'బారా బలూతిదార్' పద్ధతి. వీరినే గ్రామమునకు సేవలందించు వృత్తి పనివారలుగా '12 గురు అయ్యవార్లు' అనిరి. వారే: 1) పూజారి, 2) వడ్రంగి, 3) కమ్మరి, 4) కుమ్మరి, 5) ఛంభార్ (మాదిగ), 6) మంగలి, 7) కంసాలి, 8) చాకలి, 9) సాలి, 10) రామోషి, 11) మాతంగ్, 12) కంచరి.

సాంఘికంగా అంటరాని వారైనను ఆర్థికంగా జరుగు బాటు లభించిన కాలంలోనే క్రీ.శ. 18వ శతాబ్దంలో మెరుపువలె వచ్చిన పారిశ్రామిక విప్లవం యూరప్‌నే గాక మొత్తం బ్రిటీషు సామ్రాజ్యములోని వలస రాజ్యము లన్నింటితో పలుమార్పులు తెచ్చినది. పారిశ్రామికీకరణ వలన ఘోరంగా దెబ్బతినినవారు చేతివృత్తులవారు. ఈ చేతివృత్తుల కులాలలో కూడా ఉపాధి కోల్పోయినవారు ముఖ్యంగా పాలీలు (చేనేత పనివారు). మాదిగలు తయారు చేస్తున్న చెప్పలు (పాదరక్షలు), తోలు దట్టీలు, మొదలగు వాటిస్థానే పరిశ్రమలలో తయారైన పాదరక్షలు, బూట్లు, బెల్టులు, తోలు నంచులు, మార్కెట్ కావించబడటంతో మాదిగలు వృత్తిని క్రమంగా కోల్పో వలసి వచ్చింది. అదే విధంగా నీటి పారుదల సౌకర్యములు పెరగగానే రైతు కుటుంబాలు కూడా మాదిగల ఈనాం భూములను, వారి స్వంత భూములను కబళించిరి. చేతి వృత్తి నైపుణ్యము మీద ఉన్న పట్టును బట్టి మాదిగలు వ్యవసాయమును నిర్లక్ష్యము చేయుటయు భూములు కోల్పోవుటకు ఇంకొక కార ణము. 19వ శతాబ్దం నాటికి మాదిగలు తమ వృత్తిని కోల్పోయి, భూములను కోల్పోయి నిస్సహాయ స్థితిలో పడిరి. అప్పటి నుండి మాదిగలలో చర్మకార వృత్తిపై ఆధారపడువారి సంఖ్య వారి జనాభాలో 10% వరకు తగ్గిపోయి మిగిలిన 90% వారు వ్యవసాయ కూలీలుగా మారిరి. వారిపై రచయితలు అనేక పాటలు కట్టారు. చేతివృత్తి నైపుణ్యాన్ని తమ పాటలో చక్కగా వివరించారు.

గేయ ప్రక్రియ జానపదుల సృష్టించుకొన్నది. పని నుండి పాట పుట్టింది. చేతులాడుతున్నట్లే నోరాడు తుండేది. మనిషి అంతరంగంలో ఉద్భవించిన లయ శబ్దజాలమే గతిగా మారి పాటగా పల్లవించింది. సమకాలీన సమాజంలో ఆయా వృత్తుల గురించి అనేక మాసపత్రికలు వెలువడుతున్నాయి, నేత, గౌడ, కుమ్మరి, కమ్మరి, విశ్వ బ్రాహ్మణ, యాదవ, మత్స్యకారులు, గంగపుత్ర ఇలా తదితర వృత్తిదారుల గురించి ప్రత్యేకంగా వెలువడుతున్న పత్రికల్లో వారికి సంబంధించిన పాటలు ప్రచురించ బడుతున్నాయి.

పల్లె కన్నీరు పెడుతుందో - కనిపించని కుట్రల
తల్లీ బందీయై పోతుందో కనిపించని కుట్రల
కుమ్మరి వామిల తుమ్మలు మొలిసెను
కమ్మరి కొలిమిల దుమ్ము లేసెను
పెద్ద బాడిష మొద్దు బారినది
సాలెల మగ్గం సడుగులిరిగినవి
చేతివృత్తులు చేతులిరిగినాయే - నా పల్లెల్లోనా
గ్రామ స్వరాజ్యం గంగల గలిసిందో - నా పల్లెల్లోనా
మడుగులన్నీ అడుగంటి పోయినవి
బావులు సావుకు దగ్గరయినవి
వాగులు వంకలు ఎండిపోయినవి
సాకలి పాయ్యిల కూలీ పోయినవి
పెద్దబోరు పొద్దంతా నడుస్తుందో - బలిసిన దొరలది
పేదరైతుల బావులెండినాయో - నా పల్లెల్లోనా

సమాజాభివృద్ధిలో వ్యవసాయం తర్వాత చేతివృత్తులు కీలకపాత్ర పోషించాయి. ఒక విధంగా వ్యవసాయాభివృద్ధికి ప్రధాన పాత్ర పోషించటంతో పాటు పారిశ్రామికాభివృద్ధికి చేతి వృత్తులే ఒక నమూనాగా ఉపయోగపడ్డవి. సమాజం పురోభివృద్ధికి సైన్స్ టెక్నాలజీ కీలకపాత్ర పోషించినవి. పెట్టుబడిదారి వ్యవస్థ పెరిగి సైన్స్ టెక్నాలజీని ఉప యోగిస్తూ చేతి వృత్తులను నేటి పరిస్థితులకు అను కూలంగా అభివృద్ధి చేయటానికి బదులు తన స్వార్థంతో చేతి వృత్తులను ప్రభుత్వం విచ్ఛిన్నం చేస్తున్నది. ఈ వృత్తి దారులకు ప్రత్యామ్నాయ ఉపాధి చూపెట్టడంలో పాలక వర్గాలు విఫలం అవుతున్నారు. ఈ విధంగా పల్లెల్లో అన్నీ గ్రామీణ చేతివృత్తులు ఆదరణలేక నిర్లక్ష్యానికి గురవు తున్నాయని, దీనిని చూచి పల్లె కన్నీరు పెడుతుందని గోరేటి వెంకన్న ఈ పాటలో వివరించారు.

ఏళ్లనుండి ఊళ్లల్లో - వృత్తి చేసి బ్రతికినోళ్లం
మాయదారి పాలనొచ్చి - మంటగలిసి పోతున్నం
వృత్తులు బతకాలంటే - ఉద్యమంగ మారాలి
వృత్తిసంఘాలన్ని - ఒక్కటై సాగాలి
పట్టుచీర ముట్టుగుడ్డ - పిల్లజెల్ల గుడ్డలన్నీ
బండకేసి తెల్లజీసి - ఇల్లుఇల్లు తిరిగి ఇస్తే
బలిసిన దొరసాని నోట - బండబూతుల వాసానాయై

ఈ చాకి(రేవు)బండ బగల రజకసంఘంలో జేరా
గొల్లకురమ బతుకులకు గొర్రెలే ఆధారమయ్యే
గొర్లకు రోగాలొచ్చి మందంతా మాయమాయె
ఆదుకునే దిక్కులేదు, సర్కారుకు జాలిలేదు
గొర్రె మేకల సంఘంతో మన గోడు చెప్పుకుందాము

గ్రామీణ భారతం ఒకప్పుడు అభివృద్ధి చెందిన దేశాల కంటే ఎంతో ముందు ఉండేది. ఆయా గ్రామాల ప్రజల అవసరాల కనుగుణంగా, ప్రతి గ్రామంలో వస్తువుల ఉత్పత్తి వ్యవస్థ స్వతంత్రంగా ఉండేది. వ్యవసాయం తరువాత చేతి వృత్తులు మంచి ఆదాయ మార్గంగా ఉండేది. ఒకవేళ గ్రామంలో, అన్ని వస్తువుల ఉత్పత్తి జరగకున్నా, సమీప వారం బజార్లో, లేదా సంతలో, ఆయా వస్తువుల అందుబాటు ఉండేది. అన్ని గ్రామీణ వస్తువులు ఆయా ప్రాంతాన్ని బట్టి వ్యవసాయం లేదా సమీప ప్రకృతి వనరుల నుంచి సేకరించిన ముడి సరుకుల మీద ఆధారపడి తయారు అయ్యేవి.

ఈ పరిస్థితి క్రమేణ మారుతూ వచ్చింది. ఆ మార్పును కొందరు అభివృద్ధిగా, మరి కొందరు పతనంగా, ఇంకొం దరు సామాజిక మార్పుగా నిర్వచించటం జరుగుతుంది. అభిప్రాయాలు, సిద్ధాంతాలు ఎలా ఉన్నా, ఈనాడు చేతి

వృత్తిదారులు అందరు అత్యంత దయనీయ స్థితిలో ఉన్నారు. సమాజంలో జరుగుతున్న మార్పులను అందు కోలేక, అందుకోవడానికి సహకారము లేక, ప్రభుత్వ నిర్లక్ష్యంతో, ఇంకా ఇంకా పేదరికంలోకి నెట్టబడుతున్నారు. వీరి ప్రస్తుత పరిస్థితికి ప్రధాన కారణం మారుతున్న ప్రభుత్వ విధానాలు కాగ, దీనికి తోడు, అసహజ మాన వీయ ఉత్పత్తుల నుంచి పోటీ, మారుతున్న వినియోగ దారుల ఆలోచనలు మరియు అవసరాలు, తరుగుతున్న ప్రకృతి వనరులు, పెరుగుతున్న జీవన ఖర్చులు మరియు ఉత్పత్తి ఖర్చులు కూడా వీరిని క్రుంగదీస్తున్నాయి. అంటూ వృత్తి సంఘాలన్నీ ఒక్కటై సాగాలని ఈ పాటలో రౌతురవి చక్కగా రాశారు. ఈ పాటలో ముద్దాని సింహాచలం గ్రామీణ చేతివృత్తి వారి కష్టాలను వారి బాధలను కళ్ళకు కట్టించారు ఆవరి సుఖజీవనానికి చేతివృత్తి కార్మికులంతా చేయిచేయి కలిపి ఒక్కటై సాగాలని వివరించారు.

కుమ్మరి, కమ్మరి, మంగలి, చాకలి, సాలె, కంసాలి
మేదర, మాదిగ, మత్స్యకార్మికా! అన్నా! వినుమన్నా!!

చేతివృత్తి పనివారు చేయూత మాదంటు!
ఆదరణపథకమంటు ఆశలెన్నో చూపారు
పాలకుల ఆర్భాటం అరచేతిలో వైకుంఠం
అధికధరల ఆహ్వానం, అందుకొనే మన భాగ్యం

బట్టలుతక చెరువులేక కమ్ముపిడి సెబానలేక
వృత్తిచేయమదుపులేక వూరిబట్టలుతకలేక
కాలమంతకన్నీరై అర్ధాకలి రజకన్నా
అలమటించని పిల్లల ఆకలితీరేదెప్పుడు..
రోడ్డుపక్క పనివాడా రోజుగడువకష్టమాయె!
ఎదురుబద్దపేడుతీసి బుట్టలెన్ను అల్లేటోడ
వెదురుగొన మదుపులేక చేద్దమంటే పనిలేక
బానిసగా బ్రతుకంతా బరువుబండిలాగుటాయె

అడుసుతొక్కి మట్టి పిసికి సారె తిప్పెకుమ్మరన్న
కుండలెన్నో చేసెటోడ కూడు లేకమాడెటోడ
మట్టికొనగమదుపులేక కుండలామి తేయలేక
నిరుద్యోగివైనీవు బసిబారిన బ్రతుకాయె
ఏటిపైన వేటగాడు ధీట్తెన ఈతగాడ
చేపలు పట్టగపోతే వలకట్టులేకపోయె
ప్రభుత దారి మదుపుకొరకు ఎదురుచూచి దాహాయి
చేతివృత్తిమారిపోయి కూడులేక మాడుటాయె

చేతివృత్తిపనివాడా ఏయి కలుపుమాయన్న
చేతివృత్తుల సంఘం సంఘశక్తినీకున్నది
పోరుబాట పయనించు మదుపుకోరి ధ్వనియించు
ఐక్యతయేనీ శక్తి సాధించుము శ్రమఫలితం

కలవండోయ్ కలవండోయ్
కలవండోయ్ కదలండోయ్, కలసికట్టుగా నిలవండోయ్
చేతివృత్తికార్మికులంతా చేయికలిపి కదలండోయ్
ఐక్యశక్తికి ఎదురేదండోయి అందరొకటిగ నిలవండో
మేదరన్న కమ్మరన్న సారెతిప్పె కుమ్మరన్న!
బట్టలల్లె నేతగాడా, రూపుదిద్దెస్వర్ణకారుడా
క్షౌరరజక, చర్మకారుడా చేతివృత్తి కూలిపోయే
తిందమంటే తిండిలేక బక్కబ్రతుక ఎండదేరే

బల్లకట్టి చెట్టులెక్కి కల్లుగీసె గీతగాడా?
పొట్టకోసం బందమేసుక చెట్టుపైకెగబాకెటోడా
పట్టుతప్పికిందపడితే రక్షణేది గీగాడా
కల్లుతీసి అమ్ముకొనగ చీప్‌లిక్కరెదురునీకు

మన రాష్ట్రంలో చేతివృత్తిదారులు ప్రధానంగా వెనుక బడిన తరగతుల వారే, 1986లో బి.సి. వెల్ఫేర్ డిపార్ట్ మెంట్ జరిపిన సర్వే ప్రకారం వెనుకబడిన తరగతులవారు 2 కోట్ల 80 లక్షల మంది ఉంటే వారిలో 1 కోటి 87 లక్షల మంది 63 రకాల వృత్తిపనులు చేస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ మైనార్టీలకు చెందిన వృత్తులు చేస్తున్నవారితో కలిపి మొత్తం 2 కోట్ల మంది ఉన్నారు. రాష్ట్ర జనాభాలో 4వవంతు ఉన్నారు. ప్రధానంగా చేనేత, కల్లుగీత, మత్స్య, గొర్రెలు మేకల పెంపకం, రజక, క్షౌర, వాయిద్య, కమ్మరి, వడ్రంగి, బంగారం పని, ఇత్తడి శిల్పాలు, వడ్డెర, కుండలు చేయుట, దూదేకుల, గానుగ, మాంసం అమ్మకం,

బుట్టల తయారి, టైలర్స్, పూసల, రంగులు వేయుటతో పాటు మొదలగు వృత్తులు వున్నాయి. వీరితోపాటు ఒగ్గుకథ, తప్పెటగుళ్ళు, గొరవయ్యలు, మందహెచ్చులు, పడపోత్ర, గంగిరెద్దులు మొదలగు కళాకారులు ఉన్నారు. తరతరాల నుండి ఈ వృత్తులు చేస్తూ జీవిస్తున్న వీరు పాలకులనుసరిస్తున్న విధానాల వలన వృత్తిలో బ్రతకలేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ పాటలో ముద్దాని సింహాచలం గ్రామీణ చేతివృత్తి వారి కష్టాలను కళ్ళకు కట్టించారు. ఇంకా చేతివృత్తి కార్మికులంతా చేయిచేయి కలిపి ఒక్కటై సాగాలని వివరించారు.

చేతివృత్తికి విలువేదీ.. అన్నో - ఓరన్నా!
మన-చేతినిండా పని ఏదీ.. అన్నో-మాయన్నా!
కుమ్మరి కుండకు - పాత్రలపోటీ
వెదురుబుట్టలకు - ప్లాస్టిక్ పోటీ
నూలుగుడ్డకు - నైలాన్ పోటీ
మనిషి పనికీ - యంత్రాలే పోటీ
పెట్టుబడికి మరి - డబ్బులు లేక
పిల్లాపాపతో - ఇల్లుగడవక
దినదినగండం - బతుకుభారమై
అప్పులు, రాయితీ - అందని పండుర!
చేతివృత్తుల - రక్షకొరకై
అందరమొకటై - నిలదియ్యాలలి
కష్టజీవుల - కడుపులు కొట్టే
దోపిడి మూకల - నెదిరించాలీ!
అప్పుడే...
చేతివృత్తికీ విలువొచ్చు - అన్నో - ఓరన్నా!
మన చేతినిండా పనిదొరకూ - అన్నో - మాయన్నా!.

రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల వృత్తుల్లో ఉపాధి కరువౌవుతుంది. దీనితోపాటు ప్రభుత్వం వివిధ రకాల వృత్తి పన్నులు విధిస్తుంది. పన్నులు విధించడం వల్ల వుత్పత్తి నిర్వహణ భారంగా మారుతుంది. టి.ఎఫ్.టి.లు ప్రతి ఒక్కటి సంవత్సరానికి రూ.750లు, టి.సి.ఎస్.లు సంవత్సరానికి రూ.150లు చొప్పున గత మూడు సంవత్సరాలనుండి పన్ను చెల్లించాలని ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడంతో గీత కార్మికులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ప్రపంచ బ్యాంకు నుండి అప్పులు తెచ్చి పట్టణాలు అభివృద్ధి చేస్తున్నామని చెపుతూ క్షౌరశాలలపై సైన్‌బోర్డ్ పన్ను విధిస్తున్నారు. నూలు ధరలు పెరగడంతో చేనేత పరిశ్రమ మూల పడుతుంది. కరెంట్ కోత, వాడే నూలు ధర పెరగడంతో పవర్‌లూమ్స్ పని కుంటుపడింది. నేత కార్మికుల ఆత్మహత్యల పరంపర కొనసాగుతూనే వుంది. 5 రోజుల్లో నల్గొండ జిల్లాలో 5 గురు చనిపోయారు. రాష్ట్రంలో ఏర్పడిన కరువు వలన చాకిరేవులు ఎండి పోయాయి. ప్రతి సంవత్సరం చెల్లించే చెరువుల లీజులకు సంబంధించిన బకాయిలు వెంటనే చెల్లించాలని మత్స్య కారులపై వత్తిడి తెస్తుంది. సముద్రతీర ప్రాంతాల్లో వేట నిషేధం సందర్భంగా ఇవ్వాల్సిన బియ్యం, భృతి చెల్లించడం లేదు. గొర్రెలకు, మేకలకు నీరులేక సుదీర్ఘ ప్రాంతాలకు వలస పోతున్నారు. వృత్తి కళాకారులు బిక్షాటనతోనే జీవిస్తున్నారు. కుమ్మరి, కమ్మరి లాంటి వృత్తులకు ఆదరణ కరువైంది. ఈ నేపథ్యంలో వృత్తులను రక్షించాల్సిన ప్రభుత్వం భక్షించే విధానాలు ప్రోత్సహిస్తుంది. బహుళ జాతి సంస్థలను ఆహ్వానిస్తుంది. బడ్జెట్‌లలో నిధులు పెంచకుండా కోత విధిస్తున్నది. సంక్షేమ కార్యక్రమాలు కోత పెడుతుంది. వృత్తిదారులను మభ్యపెట్టే పాలకుల విధానాలను అర్థం చేసుకొని ఉపాధి కొరకు, వృత్తుల రక్షణ కొరకు ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావడానికి వృత్తుదారులందరూ సమైఖ్యంగా ఉద్యమబాట పట్టినప్పుడు ప్రభుత్వాలు దిగివస్తాయని చారిత్రక అనుభవం చెపుతుంది. చేతివృత్తుల రక్షణకై అందరము ఒక్కటై పోరాడాలని అప్పుడే చేతివృత్తులకు విలువ వస్తుందని చైతన్య ప్రసాద్ అన్నారు.

BHAVAVEENA
Vol. 18, Issue. 2, February 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

ఓ దళితుడి అశ్రు సందేశమే జాషువా గబ్బిలం

– ఆగపాటి రాజకుమార్, పరిశోధక విద్యార్థి, తెలుగు విభాగం, కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్.

విశ్వనరుడైన కవి కలం నుండి వెలువడిన ఆధునిక తెలుగుకావ్యం గబ్బిలం. తెలుగు సమాజం,భారతదేశం పారతంత్ర్య పంకంలో పడి కొట్టుమిట్టాడుతున్న సమయంలో స్వాతంత్ర్యోద్యమ,సంస్కరణోద్యమ గాలులు తెలుగునాట ఉధృతంగా వీస్తున్న వేళలో ఇరవయ్యవ శతాబ్ది పూర్వార్ధంలో జాషువా కలం నుండి జాలువారిన దళిత సంవేదనా దేశభక్తియుత పద్య కావ్యం గబ్బిలం. తెలుగు సాహిత్యంలో ఆధునిక భావాలు అప్పుడప్పుడే ప్రవేశించి అటు భావకవిత్వం,ఇటు అభ్యుదయ కవిత్వం గాలులు వీస్తున్న సమయంలో తనదైన మధ్యేమార్గన్నెను కొని పద్యాలలో ఆధునిక దళితేతిహాసాన్ని రాశాడు జాషువా. ఈ కావ్యంలో కవి స్వీకరించిన వస్తువు ఎంతో ప్రగతిశీలమైనది. తెలుగు సాహిత్యంలో బహుశ భారతీయ సాహిత్యంలోనే అప్పటి వరకు ఎవరు తీసుకోని అటు పక్షి, ఇటు జంతువు కాని గబ్బిలాన్ని తీసుకోని కావ్య రచన చేశాడు జాషువా.మన ప్రాచీన కవులు హంసల ద్వారా, చిలుకల ద్వారా, మేఘుల ద్వారా, ప్రేమ సందేశాలు పంపితే జాషువా గబ్బిలం ద్వారా ఓ దళితుడి అశ్రు సందేశాన్ని, అనల సందేశాన్ని, ఆకలి సందేశాన్ని పంపాడు.జాషువా తన గబ్బిలం కావ్యాన్ని మేఘసందేశం కావ్యంతో పొల్చుకున్నాడు.అయితే మేఘసందేశంలో నాయకుడు కామాగ్ని పీడితుడైతే గబ్బిలంలో నాయకుడు క్షుదాగ్ని పీడితుడు. అది కడుపు నిండిన వాడి సోద. ఇది కడుపు కాలుతున్న వాడి వ్యధ. ఈ కావ్యంలో దళితుడి వ్యధార్థ భరిత జీవితంతో పాటు, రాష్ట్రభక్తి, దేశభక్తి మన నాయకుల పై అపార గౌరవాభిమానాలు, గాంధీ నెహ్రు పటేల్ అంబేడ్కర్‌ల ప్రసక్తి ప్రశంస ఉన్నాయి. గాంధీగారి హరిజనోద్ధరణ గౌతమ బుద్ధుడి అహింసా సిద్ధాంతమన్నా జాషువాకు ఎనలేని గౌరవాభిమానాలు. పందొమ్మిదవ శతాబ్ది చివరి దశాబ్దిలో పుట్టి ఇరవయ్యవ శతాబ్ది పూర్వార్ధంలో జీవించి పీడిత ప్రజల కోసం తన రచనలను అంకితం చేసిన ప్రజాకవి గుర్రం జాషువా.అంటరాని కులంలో పుట్టి, కులపీడనను నిరసించిన ప్రగతీశీల కవి జాషువా. బాధ నుండి కష్టాల నుంచి వేదన నుంచి గొప్ప కవిత్వం వస్తుందనడానికి జాషువా గబ్బిలమే నిదర్శనం అని చెప్పవచ్చు. వాల్మీకి శ్లోకంలోంచి శ్లోకం ఉదయించినట్టు జాషువా గాయపడ్డ కుల పీడన లోంచి అవమానాల నుంచి గబ్బిలం కావ్యం పుట్టింది. ఇందులో ఈ దేశంలో దళితుల పరిస్థితి అంటరాని వాడుగా దళితుడు పడుతున్న అవమానాలు మాల మాదిగ వైరుద్యాలు దళితులు ఈ స్థితికి కారణమైన వ్యవస్థ ఈ దేశంలో కులమతాలు పోషిస్తున్న పాత్ర ఓ బాధితుడి దృష్టి కోణంలో వర్ణింపబడింది. కుల,మత, వర్గ, ప్రసక్తి లేని సమాజ స్థాపన కావాలని కోరుకున్నాడు కవి.

భారతీయ సమాజం కుల సమాజం తరతరాలుగా యుగయుగాలుగా ఇక్కడ కులం రాజ్యమేలుతుంది. స్వార్థపరులైన కొందరిచే కల్పించబడిన కులాలు మనుషులను విడదీస్తున్నాయి. చాతుర్వర్ణ వ్యవస్థ ఈ దేశాన్ని పట్టి పీడిస్తుంది. ఈ దేశంలో దళితుడు పడుతున్న బాధలను, అవమానాలను తన దేశంలోనే తాను పరాయివాడు అవుతున్న క్రమాన్ని ఓ దళిత పాత్ర ద్వారా గబ్బిలానికి విన్నవిస్తాడు కవి. తన బాధలను శివునికి చెప్పమని వేడుకుంటాడు. తమ వాటా తమకు వచ్చి తీరాలని స్వతంత్రం వస్తే అది సాధ్యమేనని ఊహిస్తాడు కవి.

కాళిదాసు మేఘం ద్వారా పంపిన ప్రేమ సందేశం మేఘసందేశ కావ్యమై భారతీయ సాహిత్యంలో అనర్ఘ రత్నంగా ప్రసద్ధి పొందితే జాషువా గబ్బిలం ద్వారా పంపిన ఆకలి సందేశం, దళిత సందేశం గబ్బిలం కావ్యంగా ప్రసిద్ధి చెందింది. కాళిదాసు మేఘ సందేశం

కావ్యం కంటే కూడా ఎక్కువ ప్రయోజనకరమైన, ప్రజా స్వామికమైన సందేశం ఇందులో ఉంది. అది ఓ రాజు పంపిన సందేశమైతే ఇది ఓ సామన్యమైన దళితుడు పంపిన సందేశం ...ఆ సందేశాన్ని ప్రేయసికి పంపితే ఈ సందేశాన్ని ఈశ్వరునికి పంపుతాడు. కాళిదాసు సందేశం వ్యక్తి నిష్ఠమైనదైతే జాషువా సందేశం సమాజనిష్ఠమైనది. కాళిదాసు తన కావ్యంలో ఉత్తర భారతం నుండి దక్షిణాన ఉన్న రామగిరి కొండల వరకు తన సందేశ వార్తను వినిపిస్తే జాషువా దక్షిణాదిలోని ఆంధ్రప్రదేశ్ నుండి ఉత్తరాదిలోని హిమలయాల్లో ఉన్న కైలాసగిరి వరకు సందేశాన్ని వినిపిస్తాడు. కులం తక్కువని కర్ణుడు ఎలా నిరాదరణకు గురయ్యాడో ఈ దేశంలో దళితులు కూడ కర్ణుని వలె కుల దూషణకు గురువుతున్నారు.దళితుల బతుకులు కూడా కర్ణునిలాంటి కులం తక్కువ బతుకు లని వాపోతున్నాడు కవి. పరోక్షంగా దళితులు కర్ణుని లాంటి పరాక్రమవంతులని ధ్వనింప జేస్తున్నాడు. కులముంచుకొని నన్ను పూజించమనే దేవుడు నా కన్నీరు తుడవలేడు. మానవదాస్యానికి అలవాటుపడ్డ లోకం నా స్నేహితాన్ని కోరదు. అనత్యాలను పలికే ఈ జాతి చచ్చుపడిపోయింది. దళితశక్తి కర్ణుడి శక్తిలా అజేయమైన దని దళితులకు మనోనిబ్బరాన్ని కలిగిస్తున్నాడు కవి. పేదరికం, కుల మత బేదం తనకు గురువులంటాడు జాషువా. దళితున్ని ఈ రెండు ఏ విధంగా బాధించాయో చాలా వేదన భరితంగా చేప్పాడు కవి.

ఆ యభాగ్యుని రక్తంబు నాహరించి
యినుప గజ్జెలతల్లి జీవనము సేయు
గసరి బుసకొట్టు నాతని గాలిసోక
నాల్గు పడగల హైందవ నాగరాజు

ముప్పయి మూడుకోట్ల దేవతలున్న దేశంలో రాయి రప్పలకు పెండ్లిల్లు చేయడానికి వేలు, లక్షలు ఖర్చుపెట్టెవాడు ఆకలితో అలమటిస్తున్న వారికి ఒక్క పైస కూడా ఇవ్వరని ఆవేదన చెందుతాడు. ఈ దేశంలో అందరు దేవతలెనని కాని దళితుడి శ్రమశక్తిని దోచే వాళ్ళు చాలామంది పుట్టారని వాపోతాడు కవి. హైందవ నాగరాజు పడగనీడలో దళితులు అంటరాని వాళ్ళుగా, దేవాలయ ప్రవేశం లేనివారుగా ఉన్నారు. దళి తుడు చేసుకున్న పాపమేంటో కాని అతన్ని ఉద్ధరించే భగవంతుడే లేడని ధర్మగ్రహాన్ని వెళ్ళగక్కుతాడు. కులమత భేదాలు వేళ్ళూనుకొని ఉన్న దేశంలో అతని గురించే అలోచించే మనిషే లేడంటూ హిందుమతం వల్ల దళితుడు పుట్టకతోనే బానిసగా బతకాల్సిన దుర్మార్గాన్ని తీవ్రంగా నిరసిస్తాడు కవి.

ద్వారము లేని నాదు కుటీరలక్ష్మి
స్వాగతంబిచ్చి నీకు మర్యాద చేయు
నా యనుజ్ఞకు వేచి యుండగ నీకు
వలదు వలదమ్మ రాత్రిందివంబులందు

గబ్బిలంలాంటి జంతువు, పక్షికాని పక్షికి కూడా నా కుటీరం స్వాగతం పలుకుతుందంటాడు దళితుడు. నా ఆజ్ఞకోసం వేచి చూడకుండ నీ ఇష్టమున్నట్టు వచ్చి పొమ్మంటాడు. దళితులకు కూడ ఆలయ ప్రవేశం ఎక్కడి కైన పోయే హక్కు ఉండి తీరాలని నర్మగర్భితంగా చెబు తున్నాడు కవి. జాషువా శూద్ర, దళిత కులాల్లోంచి అని వార్యంగా వచ్చిన దళిత కవి అతడు కేవలం దళిత కవి మాత్రమే కాదు విశ్వనరుడనని చెప్పుకున్నాడు.అయితే అతడు పుట్టి పెరిగిన వాతవరణం అనుభవించిన జీవన వేదన, హైందవ నాగరాజు పడగనీడలో పడ్డ బాధలు, కులవమానాలు, అతన్ని పీడిత పక్షపాత కవిగా మార్చాయి. చిన్నతనంలో ఎన్ని అవమానాలు పడ్డాడో కవిగా పేరు ప్రతిష్ఠలు సంపాదించిన తరువాత అంతకంటేక్కువ గౌరవాలను పొందిన కులపీడన, వేదన అతన్ని జీవితాంతం వదలలేదు.

పుట్టుక పూర్వమే తలను బుంపిన జాతి మత ప్రచండ సం
ఘట్టనచేసి నా సహజకౌశలమున నశియించిపోయె
కట్టిన కట్లు విప్పు నధికారములేని గురుండెవండోయి
యుట్టికి నెక్కలేని నను నూ చెడినంట వికుంఠ డోలికన్

పుట్టకముందే కులాన్నిచ్చి, ఆ కులం పేరుమీద వివక్షనిచ్చి మతంతో సహజ కౌశలాన్ని నశింపజేసింది. దళితున్ని బంధనాల్లో బంధించింది. జాతి ఆ కట్లను విప్పే గురుడే లేడు ఉట్టికి కూడా ఎక్కలేనంత అబలతాన్నిచ్చిన జాతి,మతం,దళితునికి మేలు చేయ జాలదని కవి అభిప్రాయం. జాషువాకు అహింస అంటే ప్రాణం.గబ్బిలం ద్వారా కుల రహిత,వర్గరహిత సమాజాన్ని మాత్రమే కాకుండ హింసలేని సమాజన్ని కోరుకున్నాడు. అహింసను సమర్థిస్తున్నాడు ప్రపంచానికి శాంతి, అహింసా మంత్రాలను ప్రసాదించిన బుద్ధడన్నా అహింసామూర్తి, సత్యవాది గాంధీ అన్నా జాషువాకు ఎనలేని గౌరవాభిమానాలు. గబ్బిలం దక్షిణాది నుండి ఉత్తరాదికి ప్రయాణం చేస్తూ మార్గ మధ్యలో వచ్చే బౌద్ధక్షేత్రాలను స్వతంత్రపోరాటంలో మునిగి తేలుతున్న మహత్మ గాంధీని చూస్తూ పొమ్మంటాడు.

సుజనస్తుత్యుడు బోధిసత్వ ధరణీ శుండర్ధరాత్రియినను
నిజవాసంబు బరిత్యజించి యతిశాంతి స్థాపనోచ్చా మనోం
బుజుడై బిచ్చపుగిన్నె దాచిన మహపుణ్య ప్రదేశంబునన్
మజలి సేయము రెండునాళ్లు ఖగభామ జన్మసిద్ధించెడున్.

సర్వసౌఖ్యాలు అనుభవించే అవకాశాలుండి కూడా గౌతముడు ప్రపంచంలో శాంతి స్థాపించడానికి అర్ధరాత్రి భార్య పిల్లలను, రాజ్యన్ని వదిలి వెళ్ళిపోయాడు దు:ఖోపశమన మార్గాన్ని కనుగొన్నాడు. అంతటివాడు బిచ్చపుగిన్నె పట్టుకొని తిరిగాడు అలాంటి బుద్ధుడు తిరిగిన పుణ్య స్థలాలను దర్శించుకోవాలంటాడు కవి.

గబ్బిలం ద్వారా జాషువా కోరుకున్న సమాజ స్వరూప స్వభావాలను అతని తాత్విక స్వప్న స్వభావాన్ని పరిశీలిద్దాం

కులము లేని నేను కొడుకుల బుట్టించి
యి యభా తమందె త్రోయవలెనె
భార్యయేల బుట్టబానిస కని వాడు
జరుపసాగే బ్రహ్మచర్య దీక్ష

ఈ పద్యంతో గబ్బిలం ద్వారా జాషువా ఏం చెప్పదలుచుకున్నాడో స్పష్టమవుతుంది. కులం లేని తాను కొడుకుల పుట్టించడం అంటే సముద్రంలో తోయడం లాంటిదే. అందుకే ఆ దళితుడు పెళ్ళికూడ చేసుకోలేదు. దీంతో కుల తీవ్రత ఎంత ఉందో స్పష్టమవుతుంది. ఈ దేశం బాగుపడాలంటే కుల నిర్మూలన జరిగి తీరాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతున్నాడు కవి.

కులముంచుకొని నన్ను గొలుచుకొండను వేల్పు
కడిగిన కన్నీరు తుడువ గలడె
మానవ దాస్యంబు మరిగిన లోకంబు
నెనరూని నా చెల్మి నెఱపగలదు

ఈ దేశంలో సర్వసంపదలకు సృష్టి కర్తలుగా ఉన్నవారు శూద్రలని వాళ్ళు బ్రహ్మపాదాల నుండి పుట్టారని కథలు కల్పించారు వాళ్ళకు చదువులను నిరాకరించారు. పనులు చేయడమే వీళ్ళ పని ఫలితం ఆశించకూడదని శాసించారు. ఆస్తులు, అధికారాలన్ని విశ్రాంతి వర్గాల వారి చేతుల్లోనే ఉంటే పని, శ్రమ,సేవలు మాత్రం వీళ్ళ చేతుల్లో ఉంటాయి. ఈ విభజన మాత్రమే కాకుండ మరి కొందరిని పంచములని, చండాలురని, అంటరానివారని, చమార్ లని ముద్రవేసి ముట్టుకోకూడదన్నారు. వీళ్ళు అన్ని పనులు చేయాలి కాని వీళ్ళను ముట్టుకుంటే ముట్టుడు. డప్పులు కొట్టేది, చెప్పులు కుట్టేది,పశు కళేబరాలు మోసేది, కొల్లు గుంటలు తవ్వేది, శవాలు కాల్చేది, తాళ్ళు పేనేది, అన్ని రకాల వెట్టి పనులు చేసేది వీదులూడ్చేది, పాయభానాలు కడిగేది, వీళ్ళ సామాజికావసరాలు తీర్చే అన్ని పనులు చేసేది వీళ్ళే కాని వాళ్ళు అంటరాని వాళ్ళు.

ఈ దుర్మార్గాన్ని దళితులు తరతరాలుగా అనుభవిస్తున్నారు. అమెరికాలో నీగ్రొల కంటే హీనమైన స్థితిలో భారతదేశంలోని దళితులున్నారు. ఈ అస్పృశ్యత జాడ్యం దేశానికి చీడపురుగులాంటిది. ఈ దుర్మార్గాన్ని అంబేద్కర్ లాంటి భారత రాజ్యధికార నిర్మాతలే అనుభవించారు. జాషువా కూడ దీనికి మినహాయింపు కాదు. గబ్బిలంలో చాలా చోట్ల అస్పృశ్యత ప్రసక్తి కనబడుతుంది. పనిని ప్రేమించిన కవి జాషువా పని కులాల్లోంచి వచ్చి పని

సంస్కృతిని ఉన్నతీకరించిన కవి జాషువా. కుల సమస్య తీవ్రతకు గురై పని కులాల పక్షం వహించిన వేమన, వీరబ్రహ్మం, పూలే, అంబేద్కర్ లాంటి తాత్వికుల సరసన నిలబెట్టిన యోగ్యత గల కవి జాషువా.సప్తరుషుల్లో ఒకడయిన వశిష్టుడి భార్యగా అరుంధతికి మన పురాణ సాహిత్యంలో ప్రముఖ స్థానముంది. ఆమెను దళితు కుల స్త్రీ గా చెప్పి ఆ కులం యొక్క ఔన్నత్యాన్ని ఇలా చెబుతున్నాడు కవి.

వాని నైవేద్యమున నంటువడిననాడు
మూడు మూర్తులకును గూడ గూడలేదు
అంటరానితనము నంటి భరతజాతి
భువన సభ్యత కోలుపోయె

అంటరాని తనం యొక్క విశ్వరూపాన్ని కళ్ళకు కట్టిస్తున్న జాషువా మట్టిలోంచి వచ్చిన మాణిక్యం. అంటరాని వాడుగా లెక్కింపబడే మాలమాదిగలు పనిచేయకుంటే త్రిమూర్తులకు కూడా కూడే ఉండదని అంటరానితనం పాటించడం వల్లనే భారతజాతి ఐక్యరాజ్య సమితి సభ్యత్వాన్ని కోల్పోయిందటాడు జాషువా.

జాషువాది విశ్వమానవ ద్రుష్టి, కుల, మతాలతో పీడితుడైన ధర్మాగ్రహాన్ని మాత్రమే వెలిబుచ్చాడు. గబ్బిలం ద్వారా ఓ దళితుడు పరిస్థితిని ఈశ్వరునికి నివేదించుకున్నాడు. అయితే ఈ కావ్యములో కేవలం దళిత సంవేదన మాత్రమే లేదు దేశారాధన ఉంది, మానవ రాధన ఉంది, స్వాతంత్ర కాంక్ష ఉంది. ఈ స్వతంత్రం హీన దీన మానవులైన మాల మాదిగల బతుకుల్లో మర్పు తేవాలన్న ఆకాంక్ష ఉంది.

BHAVAVEENA
Vol. 18, Issue. 2, February 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

మెదక్ జిల్లా కవుల సంస్కృతి సాహిత్యాల విశిష్టత

- ఐ.చంద్రశేఖర శర్మ

'కోటి రతనాలవీణ'గా పేరొందిన తెలంగాణములోని జిల్లాలలో మెదకు జిల్లాకు సాంఘిక, సాంస్కృతిక, చారిత్రక, రాజకీయ, విద్యారంగాలలో విశిష్ట స్థానముంది. ఇతరమైన జిల్లాలతో ప్రత్యక్షసామీప్య సంబంధము కలిగి, భౌగోళికంగా తెలంగాణా నేలనొకటిగా కలుపుతున్న జిల్లా 'మెదక్' మాత్రమే తప్ప మరొకటి లేదు. అన్ని జాతుల వారికి, విభిన్న మతసంస్కృతులకు, భాషా సంప్రదాయాలకు, ఆటపట్టై మేటికలయికగా రూపుదిద్దుకొన్నది. ఈనాటికి మెదకు జిల్లా పొలిమేరలలో త్రిభాషా సమ్మిళిత మగు భాష వాడుక భాషగానున్నది. సహజసిద్ధమగు ప్రకృతి వనరులతో స్వయంసమృద్ధి, గలిగి నాలుగు జిల్లాల వారికి త్రాగు నీటిని, తినుతిండిని సమకూరుస్తూ 'మెతుకు సీమగా' పేరుగాంచింది.

గతము లేకుంటే వర్తమానానికి చోటుండదు. భవిష్యత్తును భూతంగా మార్చేశక్తి వర్తమానానికే వుంది. అదే శాశ్వత భవిష్యత్తుకు మూల బీజమౌతుంది. అంటే గత చరిత్రకు ఎంత ప్రాముఖ్యతగలదో తెలుస్తోంది. మెదక్ జిల్లాకు ఉత్తరాన నిజామాబాద్, కరీంనగర్ జిల్లాలు, తూర్పున వరంగల్, నల్లగొండ జిల్లాలు, దక్షిణాన హైదరాబాద్, పశ్చిమంలో కర్ణాటక రాష్ట్రంలోనే బీదర్ జిల్లా సరిహద్దులుగా ఉన్నాయి. జిల్లా వైశాల్యం 9699 చదరపు కిలో మీటర్లు. ఇవి రాష్ట్ర వైశాల్యంలో 3.48 శాతం. మెదక్ జిల్లా జనాభా రాష్ట్ర జనాభాలో 2.16 శాతం ఉంటుంది. ఈనాటి మెదక్ జిల్లా ఆకృతి వెనుక ఎన్నో మలుపులు ఉన్నాయి. 1901 లో జిల్లాలో ఆరు తాలూకాలే ఉండేవి. అవి మెదక్, రామాయం పేట, భగట్, కలబ్ గర్, ఆందోలు, బేకుమాల. అటు తర్వాత మార్పు చేర్పుల్లో సిద్ధిపేట కొత్తగా చేరింది. హైదరాబాద్ జిల్లాను ఏర్పరచడంతో ఆ మార్పుల ప్రభావం మెదక్ జిల్లా పై కూడా పడి నర్సాపూర్, గజ్వేల్ తాలూకాలేర్పడ్డాయి. 1956లో రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ జరిగినపడు జహీరాబాద్, నారాయణ ఖేడ్ తాలూకాలను కర్ణాటక నుండి కలిపారు. దీని వల్ల సంగారెడ్డి కేంద్రంగా మెదక్, గజ్వేల్, నర్సాపూర్. సిద్ధిపేట, ఆందోల్, నారాయణ్ ఖేడ్, జహీరాబాద్ తాలుకాలతో మెదక్ జిల్లాకు ఒక రూపం ఏర్పడింది. తాలూకాలను రద్దు చేసి మండలాల వ్యవస్థను ప్రవేశపెట్టడంతో అంతో ఇంతో పెద్ద ఊళ్ళన్నీ మండలాలుగా ఎదిగి పోయారు. ప్రస్తుతం జిల్లాలో 45 మండల కేంద్రాలు పాలనా యంత్రాంగంతో ముడిపడి ఉన్నాయి. అవి కంగ్టి, కల్హేర్, నారాయణ ఖేడ్, మనూర్, రేగోడ్, శంకరం పేట, వెల్దుర్తి, చేగుంట, మిడిదొడ్డి, దుబ్బాక, సిద్ధిపేట, చిన్నకోడూరు, నంగునూరు, కొండపాక, జగదేవ్ పూర్, గజ్వేల్, దౌల్తాబాద్, వర్గల్, ములుగు, తూఫ్రాన్, శివంపేట, జిన్నారం, నర్సాపూర్ కౌడిపల్లి, హత్నూర, రామచంద్రాపురం, సంగారెడ్డి, కొండాపూర్, సదాశివపేట, మునిపల్లి, కోహీర్, జహీరాబాద్, రాయికోడ్, న్యాలకల్ మొదలైనవి.

ప్రధానిని పార్లమెంట్‌కు పంపిన ఘనత మెదక్ జిల్లాదే. 1980 లోక్‌సభ సార్వత్రిక ఎన్నికల్లో స్వర్గీయ ఇందిరా గాంధీ మెదక్ నియోజకవర్గం నుండి ఎన్ని కయ్యారు. కేవల్ కిషన్ వంటి కమ్యూనిష్టు నాయకులు మెదక్ జిల్లాలోనే గతంలో ఎదిగారు. 'అపరచాణిక్య' అని ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కీర్తి సాధించిన బి.వి రాజు సిద్ధిపేట నుండి శాసనసభకు ఎన్నికయ్యారు. వరుసగా శాసన సభకు ఎన్నికకావడంలో మెదక్ ఎం.పి శ్రీ బాగారెడ్డి గత రికార్డుల్ని బద్ధలు కొట్టారు. టంగుటూరు అంజయ్య రామాయం పేట, నుండి ఎన్నికై ముఖ్యమంత్రి పదవి నిర్వహించారు. ఇంకా శ్రీ నంది ఎల్లయ్య, ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు, రామచంద్రారెడ్డి, విఠల్ రెడ్డి వంటి వారే ఈనాడు రాష్ట్ర రాజకీయాల్లో వివిధ పార్టీల్లో ప్రముఖంగా ఉన్నారు.

వర్తమానం ఎలా ఉన్నప్పటికి మెతుకు సీమ గతంలోకి వెళితే ఎంతో ఉంటుంది. కాళిదాసు రచనకు కరదీపిక వంటి మల్లినాథసూరి మహా పండితులు ఈ జిల్లా వాడేనంటే ఎంతో ఆనందం కలుగుతుంది. అతనికి తగ్గ వారసులు కుమార స్వామి సోమపీఠి ఆనాడే శాతవాహన కాలంలో అద్భుతమైన కథా సాగరాన్ని సృష్టించిన గుణాఢ్య పండితుడు తన బృహత్కథ కొండాపురంలో సృజించాడంటే ఆ వారసత్వ అనుభూతుల్ని వర్ణించలేం. తెలుగు శాసనం పుట్టిన వెయ్యేళ్ళకైనా అచ్చ తెలుగు కావ్యాన్ని రచించిన పొన్నగంటి తెలగన్న మెతుకు సీమ వాడేనంటే గర్వం కలుగుతుంది. అలాగే పట్టమెట్ట సోమనాథకవి, మల్లారెడ్డిలాంటి తెనుగు పండిత కవులు, మగ్దూం మొహియుద్దీన్ వంటి కవులు, కె. రాజయ్య తదితర విశ్వ విఖ్యాత చిత్రకారులు మెదక్ జిల్లా వారసత్వానికి సమున్నత ప్రతీకలు. అలాగే సంప్రదాయాన్ని గౌరవిస్తూ ప్రయోగాల్ని పరిశీలిస్తూ వచ్చిన ఘనత మెదకు సాహితీ మూర్తులకూ సంస్థలకూ దక్కుతుంది.

మంజీరా నది ప్రవహించు మన మెతుకు సీమలో వెలసిన మనోహర చారిత్రాత్మక నిర్మాణాలు దర్శనీయ స్థలాల ఔన్నత్యం గురించి విశిష్ట దేవాలయాల గురించి మనసును కదిలించే అక్షరాల స్వరఝురులల్లిన కవుల గురించి మహోన్నత కళాకారుల గురించి ఈ నేలను తడిమే నదుల గురించి మన భాష, సంస్కృతి, శిల్పం, కవిత్వం, వ్యాసం, కథ తదితర అంశాలకు కళలకు నిలయమైన కళాకారులకు పుట్టినిల్లయిన మన మెతుకు సీమ సంస్కృతి సాహితీ స్వర్ణ చరిత్రను గుర్తు చేసే విధంగా ఈ పరిశోధన చేయడం జరిగింది. తెలుగుజాతి పౌరుషం తెలుగు భాషా వైభవాన్ని తెలుగు సంస్కృతి సాంప్రదాయాలను రాబోయే తరాలకి పదిలంగా అందించాలని మెతుకుసీమ కవుల కళాకారుల సేవలను ప్రాచీన కళా ఖండాల సత్యాన్ని దర్శనీయ స్థలాల మొదలగు అంశాలతో రూపొందిన ఈ వ్యాసం సాహితీ జగత్తుకు సజీవ దృశ్యం కావాలని ఆశిస్తున్నాను.

మెతుకు నేల కొన్ని ఉద్యమాలకు శ్రీకారం చుట్టింది. తొలి కథకు ఆద్యుడు గుణాఢ్యుడు అయినాడు. అలాగే అచ్చమైన తెలుగులో తొలి కావ్యం రాశారు సంస్కృత అక్షరాల వాసన లేకుండా యయాతి చరిత్ర వ్రాసాడు పొన్నగంటి తెలగనార్యుడు. ఇతను పటాన్ చెరువు ప్రాంతం లోని వారు. సంస్కృత కావ్యాలు అర్థంకాని రీతిలో ఉన్నాయని వాటికి వ్యాఖ్యానం వ్రాసి ప్రపంచానికి వాటి శక్తిని అందించిన కోలాచల మల్లినాథ సూరి కొలిచెలిమ (కొల్చారం) గ్రామం వారు.

ఆ ముగ్గురు మహనీయులు సాహిత్యం ఉన్నంత వరకు చిరస్మరణీయులు అజరామరులు. మెదక్ జిల్లాలో మంజీరా నది గలగలలో ఏడుపాయల దుర్గామాత వెలిచిన పరిసర ప్రాంతాల్లోని ఒక చిన్న కుగ్రామం కొలిచెలిమె (కొల్చారం). మహామనిషి , విద్యా తపస్వి , సంస్కృత పండితుడు మహా వ్యాఖ్యాన కర్త అయిన శ్రీ కోలాచల మల్లినాథసూరి మహాకవి గా జన్మించారు. ఈ గ్రామంలోనే వైదిక బ్రాహ్మణ కుటుంబంలో జన్మించిన శ్రీ సూరి వంశం అంతయును పండిత వంశమే. వీరి తాతగారు మహా శతావధాని. మల్లినాథ శతాధాని బిరుదాంకితుడు. వీరు కాకతీయ రాజుల ద్వారా అనేక సన్మానాలు పొందారు. ఇక వీరి తండ్రి కపర్ధి సోమయాజి వైదిక సంస్కృతాంధ్రాలలో పండితులు మహా ఉపాసకుడు. ఈశ్వరారాధనా తత్పరుడు.

తెలంగాణలోని అలనాటి మెతుకు సీమనే నేటి మెదక్ జిల్లా. పుష్కలంగా వర్షాలు కురిసినా ఆనాడు వరి పంట బాగా పండేది. ఇతర ప్రాంతాలకు మెతుకును ఎగుమతి చేశారు. అందుకే మెతుకు సీమ అంటారు. రానురాను వర్షాలు కరువై భూగర్భ జలాలను నమ్ముకున్న రైతన్నలు కండబలానికి గుండెబలం జోడించి చెమటతో పొలాలను తడిపి పంటలు పండిస్తున్నారు. మరోవైపు సాహితీ కృషీవలులు కలాల హారాలతో సాహిత్య క్షేత్రాన్ని దున్ని, చైతన్య కాంతుల్ని విత్తనాలు చల్లి, బుద్ధి బలం అనే నీరు పారించి అన్ని ప్రక్రియలతో పాటు కథానిక ప్రక్రియ ను

సుసంపన్నం చేస్తున్నారు. సాహిత్యమనగా స-హితః హితముతో కూడినది. సమాజ హితము కోరునది. ఎందరో శతకకర్తలు నీతి, ధర్మము, సామాజిక న్యాయము గురించి తమ తమ అభిప్రాయములను వారు రచించిన శతకాలలో వెలబుచ్చి యున్నారు. ప్రస్తుత కాలములో కూడా తెలుగు భాషలో శతక రచన జరగుచునే వున్నది. భక్తి, ప్రేమ, గౌరవం, మర్యాద, ధర్మము, నీతి గురించి తెలుపడము శతక ప్రక్రియలలోనే సుసాధ్యము అగుననుటకు తెలుగు సాహిత్యంలో కొకొల్లలుగా శతక రచనలు వెలువడడమే ప్రబల తార్కాణము.

'ధర్మో రక్షతి రక్షితః అని ఆర్యోక్తి. వ్యక్తి ధర్మము, కుల ధర్మము, మత ధర్మము. అని ధర్మము అనేక విధములు. ముఖ్యమైనది వ్యక్తి ధర్మము అనగా జీవి పుట్టినది మొదలు గిట్టు వరకు అనేక పాత్రలు పోషిస్తూ వాటి కనుగుణమైన ధర్మానుష్టానము చేయవలసి యున్నది. వ్యక్తి ధర్మం లోపము వలన కుటుంబం, సహజమే కాక మానవ మనుగడ కుంటువడుటకు అవకాశము ఉన్నది. ధర్మము నిత్యమైనది. నీతి, న్యాయములు కాలానుగుణముగా మారు తుంటవి. మానవుడు ధర్మానుష్టానము చేసి న్యాయానుగుణముగా నడిచినపుడు మానవలోక మనుగడ మూడు పువ్వులు, ఆరు కాయలగుననుటలో సందేహం లేదు.

మానవుడు సంఘజీవి. వ్యక్తుల సమూహమే సంఘము లేదా సమాజము. సమాజము అవసరంలేని వ్యక్తి జంతువైన అవుతాడు లేదా దేవుడైన అవుతాడని అరిస్టాటిల్ భావించినట్లుగా మానవుడు పుట్టింది, మొదలుకొని మరణించే వరకు సమాజంపైన ఆధారపడి జీవిస్తాడు. వ్యక్తి తన కష్ట- సుఖాలకు, విద్యా బుద్ధులకు, రక్షణకు, ప్రాథమిక అవసరాలకు సమాజంపైనే ఆధార పడుతాడు. సమాజంలో నెలకొన్న ప్రమాణాలు, ఆచార వ్యవహారాలు, ధర్మాలు, విధి విధానాలు మానవులు పాటిస్తూ తమ యొక్క ప్రవర్తనను, స్వేచ్ఛను నియంత్రణలో ఉంచుకో గలుగుతారు.

సమాజం నిరంతరం పరివర్తన చెందే స్వభావం కలది. కనుకనే భిన్న వైరుధ్యాలు గల సమాజాలు కాలక్రమంలో ఆవిర్భవించాయి. ఆదిమ, భానిస, భూస్వామ్య -జమిందారీ, పెట్టుబడిదారి, సామ్రాజ్య సమాజాలుగా మానవ సమాజం రూపాంతరం చెందుతూ వచ్చింది. మానవ సమాజంలో నెలకొన్న సామాజిక, ఆర్థిక, రాజకీయాంశాల వైరుధ్యాలతోనే ఉన్నత, మధ్య తరగతి, అట్టడుగు వర్గ భావన అంకురించింది. ఇక మతం, సంప్రదాయాలు అనాదిగా వర్ణ-కుల వ్యవస్థ మనుగడకు ఊతమిస్తూనే ఉన్నాయి. సమాజంలో ఎన్నో వైరుధ్యాలున్నప్పటికీ వాని మధ్య సమన్వయం ఉన్న ప్పుడే ఆ సమాజం ముందుకెళ్ళగలుగుతుంది. సమాజం నుండే సాహిత్యం పుడుతుంది. సాహిత్య సృష్టి చేసే వాడుకూడా సమాజంలోని ఒక వ్యక్తే సాహిత్యం యొక్క మనుగడ సమాజంపై ఆధారపడి ఉంటుంది. సాహిత్యం సమాజం కోసమే కారణం లోకవృత్తం అందులో ప్రతిబింబించటమే. సాహిత్య ప్రక్రియ ఏదైనప్పటికీ అది మనిషి జీవితానికి మానవతా విలువలకు సుఖదుఃఖాలకు ఆచారాలకు, అలవాట్లకు సామాజిక పరిస్థితులకు అద్దం పడుతుందని చెప్పక తప్పదు. ఆ విధమైన సామాజిక పరిస్థితులు ఈ భక్తి శతకాలలో కనిపిస్తాయి.

శతక కవుల రచనలు సమకాలీన సామాజిక స్థితిని తెలియజేసేవిగా ఉన్నప్పుడే ఆ సాహిత్యం చిరకాలం మనగలుగుతుంది. సామాజిక ప్రతిఫలనం శతకాలలో కనిపిస్తుందనడానికి ఇదే నిదర్శనం. ఇంకా అనేక పద్యాలలో జాతి జీవన విధానాన్ని అక్షరబద్ధం చేశారు. మెదక్ భక్తి శతక సాహిత్యాన్ని సుసంపన్నం చేస్తూ తెలుగు భాష పరిమళ సువాసలను దిగ్దగతంతాలకు వెదజల్లిన శతక కవులు ఈ ప్రాంతంలో ఎందరో ఉన్నారు. మానవునికి మేలును కలిగించి, నీతిని బోధించి ధర్మ ప్రతిపాదన చేసేవి ఈ శతకాలు. ఈ శతకాలు మానవుని ఆలోచనకు పదును పెట్టి సంస్కారాన్ని పెంచేవిగా ఉన్నాయి. రచయిత ఒక రచన చేస్తే ఆ రచనని ప్రజలముందు

ఆవిష్కరిస్తే ఆ రచననూ చదివిన పాఠకుడు ఒక నిర్ధిష్ట వైఖరిని అలవరుచుకుంటాడు. అప్పుడే ఆ రచనకు ప్రయోజనం సిద్ధిస్తుంది. మానవ జీవితంలోని అంతర బాహ్య రూపాన్ని విభిన్న కోణాలలో చూపించని సాహిత్యం నిజంగా మనజాలదు.

ఒక వ్యక్తి మీద సమాజం రాజకీయాలు, ఆర్థిక జీవన విధానం తప్పనిసరిగా ఎంతో కొంత ప్రభావాన్ని చూపు తాయి. ఈ మార్గంలో మెదక్‌జిల్లా భక్తి శతకకర్తలు సమకాలీన పరిస్థితులను, సంఘటనలను తీసుకుని శతక సాహిత్యాన్ని వెలువరించారు.

సహజ పరిణామ క్రమాన్ని అక్షర బద్ధం చేసుకుంటూ వచ్చింది సాహిత్యమే. అందువల్లే సామాజం - సాహిత్యం అవినాభావ సంబంధం కలిగి ఉంటాయి. ప్రాచీన రాచరిక యుగాల నుండి ప్రజాస్వామిక యుగాల వరకు సామాజిక చరిత్రలో వచ్చిన పరిణామ క్రమాల్ని అర్థం చేసుకోవా లంటే సాహిత్యమే ఆధారం. ఆనాటి శతక కవులు తమ శతకాలలో నాటి సామాజిక జీవనాన్ని చిత్రించడంలో నేర్పును ప్రదర్శించారు. పాల్కురికి సోమనాథుని రచన మొదటిసారిగా తెలంగాణ సామాజిక జీవనాన్ని ప్రతి బింబింపజేసింది. శ్రీ కృష్ణదేవరాయలు ఆముక్త మాల్యద కావ్యంలో ఆనాటి రాజకీయ, మత పరిస్థితులను చిత్రిం చాడు. ప్రాచీన సాహిత్యాధారాలతోనే శ్రీ సురవంర ప్రతాపరెడ్డి గారు సమగ్ర ఆంధ్రుల సాంఘిక చరిత్రను రాసారు. ఇదే మార్గంలో తెలుగు శతక కవులు పలు సామాజిక విషయాలను ఏకీభావంతో కలిపి నిలబెట్టే బాధ్యత తమ శతకాలలో ఆవిష్కరించారు.

భారతీయ సంస్కృతి ఎన్నో వైవిధ్యాలున్నప్పటికీ దానికున్న గతిశీలత, నవ్యతలే దాని మనుగడకు జీవం పోశాయి. వేదాలు, ఉపనిషత్తులు, రామాయణం, భారతం, భాగవతం ఇవన్నీ భారతీయ ఉమ్మడి సంస్కృతిగా రూపొంది, జాతీయ సంస్కృతిని సుసంపన్నం చేశాయి. వాల్మీకి వ్యాసమహర్షులు మానవజాతికి అందిం చిన భారతీయ సంస్కృతిని శతక కవులు మార్గదర్శకంగా ఉన్నందునే నేటి వరకు ఆర్షధర్మము ఎక్కువై సజీవమై వర్ధిల్లుచున్నది. భారతీయ సంస్కృతికి మూలభూతాలైన వేదాల్ని, వేదధర్మాన్ని లోకంలో సుప్రతిష్ఠితం చేయడం కోసం ఏర్పడ్డ సులభ సాధనాలు శతకాలు. శతకాలు జ్ఞానభాండాగారం. దీనిలో అనేక నీతి, ధర్మ, న్యాయ మార్గానికి చెందిన కథలున్నాయి. ఈ కథలన్నియు మానవాళికి ఉన్నతమైన జ్ఞానసంపదని అందించాయి. మెదక్ జిల్లా శతక కవులు మరో విధంగా చెప్పాలంటే వివిధ దేవాలయాల గురించి తాను చెప్పదలచుకున్న భావాలను స్పష్టంగా తెలియజేశారు.

కవి అన్నవాడు నీతులు చెప్పడం కాదు. తాను నీతిగా నడుచుకోవాలి. భాగవతాన్ని నరాంకితం చేయనని నిర్భయంగా చెప్పుకున్నాడు. శ్రీనాథులు చేసిన పనిని చేయకపోవడమే మహాపురుషుడిగా పోతన్నను మన ముంద సాక్షాత్కరింప చేస్తుంది. కవులు సర్వజ్ఞులు కాక పోవచ్చును. కాని లోకజ్ఞులు మాత్రం కావాలి. పోతన లోకానుభవం, శాస్త్రానుభవంతో మిళితమై ఆయనొక దార్శనికునిగా మనముందు నిలబెడుతుంది. భాగవత కథలను పరిశీలిస్తే ఈ సత్యం ధ్రువపడుతుంది. పోతన భక్తి, జ్ఞాన, కర్మ యోగాలను తన కాలం నాటి ప్రజలచేత ఆచరింపచేయడానికి భాగవతం రచించాడు అనిపిస్తుంది. దీని ఆదర్శంగా తీసుకుని మెదక్ జిల్లా కవులు తమ శతకాల ద్వారా మాన సమాజానికి ధర్మ సూత్రాలను ఆధ్యాత్మికతను అందించారు.

శతకాలలోని కొన్ని పాత్రలు సంఘర్షణలు నేటికీ మన సమాజంలో ప్రతీ మనిషి జీవితానికి ప్రతీకలుగా ఉండడం మనం గమనిస్తాము. ఈ విధంగా ఈ శతకాలు సమాజా నికి ప్రతిబింబంగా నిలుస్తుందనడంలో అతియోక్తి లేదు. అందులోని పాత్రల ద్వారా మానవ సంబంధాలను చాటి చెప్పాయి. సమాజంలో సంస్కృతి కూడా ఒక భాగమే. సంస్కృతి మానవుని జీవన సరళని నిర్దేశిస్తుంది. తన బ్రతుకును శోభాయమానం చేసేదే సంస్కృతి. ఈ సంస్కృతిలో ఆచార వ్యవహారాలు, నియమ నిబంధనలు

అన్నీ ఉన్నాయి. వీటికి భాష సాహిత్యాలు అంతర భాగంగా వుంటాయి. ఇవన్నీ ఆదర్శమైన సమాజం కోసం పని చేస్తుంటాయి. సాహిత్యం ప్రజలను చైతన్యవంతులను చేయడానికి మానవీయులకు తీర్చిదిద్దడానికి ప్రయత్నిస్తుంది. మెదక్ జిల్లా శతక కవులు సమాజహితం కోసం, సమాజ శ్రేయస్సు కోరి రచనలు చేశారు.

భారతీయ సమాజ సంస్కృతుల యొక్క ఉదాత్త రూపము మనకు ఈ శతకాలలో కనిపిస్తుంది. ఇవి ప్రపంచంలో ఎలా నడుచుకుంటే లోకంలో సుఖము, శాంతి వర్ధిల్లుతాయో తెలియజేస్తాయి. ప్రపంచంలో ధర్మాన్ని కాపాడేందుకు విష్ణుమూర్తి అనేకసార్లు ఈ భూమీద అవతరించాడు. సంస్కృతి పరిరక్షణ కోసం ప్రతియుగంలో శ్రీహరి సమరభేరి మ్రోగించాడు. సనాతన సమాజ సంఘటికుడైన కృష్ణుడు ఎందరో దుర్మార్గులను అణచివేశాడు. నేటి సమాజంలో ఆర్థిక సంబంధాల ప్రాధాన్యం పెరిగిపోయి హార్థిక సంబంధాలు సన్నగిల్లాయి. కుటుంబ వ్యవస్థలోనూ మార్పులు వచ్చాయి. సమాజంతో మనం మనతో సమాజము అనుకున్నప్పుడే మానవ సంబంధాలు సంపూర్ణంగా కనిపిస్తాయి. మెదక్ జిల్లాలో భక్తిశతకాలు ఈ సమాజానికి ప్రతిబింబంగా నిలుస్తాయి అని చెప్పడంలో అతిశయోక్తి కాదు. ఇందులోని ప్రతివిషయంలో మన చుట్టూ తిరుగుతున్నట్టే ఉంటాయి. మహాభారతంలో 'యదిహాస్తి తదన్యత్ర-యన్నేహాస్తి నతత్ క్వచిత్' (మహాభారతంలో ఏదైనా ఉందంటే అది విశ్వ మంతటా ఉంటుంది. ఏది ఉండదో ప్రపంచంలో ఎక్కడా ఉండదు) అని విస్తృత ప్రశస్తి గాంచింది ఇదే సూక్తి శతక వాఙ్మయానికి కూడా వర్తిస్తుంది.

ఈ ఆధునిక కాలంలో చూసినట్లయితే మన పాలకులలో స్వార్థమన్నది విపరీతంగా పెరిగిపోయింది. నా పిల్లలు, నా భార్య, నా కుటుంబం, నావాళ్ళు, నా మిత్రులు, నా పార్టీ ఇలా నా అన్నదే తప్ప మన అన్నది ఎక్కడా మనకు గోచరించదు. వయసులో వుండగా అజామిళుడు వ్యామోహంలో పడిపోయాడు. వ్యామోహం అనేది ఒక అంధకూపం లాంటిది. వృద్ధాప్యం సంభవించింది, మరణానికి చేరువయ్యాడు అప్పుడు వ్యామోహాన్ని విడనాడాడు. వెలుగు చూసాడు. కాని, ఆ వెలుగు అన్నది కొన్ని క్షణాలు మాత్రమే. ఆ కొన్ని క్షణాలు ఏమి చేయగలడు. కాబట్టి అజామిళునిలా జీవితం ఉండకూడదు అన్న విషయం ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలి. ఎవరైనా తన సొంత తల్లిదండ్రులను, భార్య పిల్లలను వదిలి వేశ్యాలోలురు ఐనట్లయితే, దాని వలన నిండునూరేళ్ళు జీవితం వ్యర్థమవుతుంది. మనం ఆ మైకం నుండి బయటపడనంత వరకు జీవితమనేదే అర్థం కాకుండా పోతుంది. ఆలోచనలు తగ్గిపోతాయి. ఇది భాగవతంలో ఒక కథ.

పోతన ప్రహ్లాదుని లాంటి విష్ణుభక్తుడి కథను తీసుకుని ఒక మంచి వ్యక్తిత్వ నిర్మాణం చేశాడు. మన సమాజానికి ఆయన ఇచ్చిన సందేశం భక్తుడని చెప్పుకుంటే చాలదు. నిజమైన భక్తుడు భగవంతునితో సమానమని ఆయనతో ఉంటూ ఆయన కల్యాణ గుణాలను భక్తుడు కూడా పొందుతాడు. ప్రహ్లాదునికున్న సర్వ సమత వినయ విధేయతలు, సేవాభక్తి, పరస్త్రీలో మాతృమూర్తిని దర్శించే సుగుణం, దీనుల విషయంలో ధర్మవాత్సల్యం, స్నేహితులను సోదరులుగా భావించి మన్నించడం, సమయ సందర్భాలు తెలిసి ఎలా మెలగాలో ధర్మయుక్తి తెలిసి మాట్లాడడం ఇవన్నీ ప్రహ్లాదుని ద్వారా నేటి సమాజానికి ఉత్తమ వ్యక్తి లక్షణాలుగా భాగవతం వివరించింది. బలిచక్రవర్తి పేరు వినగానే దానానికి పెట్టింది పేరు. తన రాజ్యంలో ఎవరు ఏది అడిగినా లేదనకుండా ఇచ్చేవాడు. రాక్షసజాతిలో ఇలాంటి లక్షణం ఉండటమనేది చాలా అరుదైనటువంటి విషయం. బలిచక్రవర్తిలో ఇలాంటి ఎన్నో ఉత్తమ గుణాలు ఉన్నప్పటికీ గురువైన శుక్రాచార్యుల వారి మాట వినకపోవడమే రాజ్యభ్రష్టుడు కావడానికి ప్రధాన కారణం. కాబట్టి గురువు మాటను ఎవరు శ్రద్ధతో విని ఆచరిస్తారో వారే ప్రయోజకులవుతారు. ఎవరైతే వినరో వారు అధోగతిపాలవుతారు, అన్న విషయాన్ని ఎవ్వరూ మరచిపోరాదు.

దానగుణం కలిగిన వానికి సర్వప్రాణులు సమానమే. ఏ ప్రాణి అయితే ఆకలి బాధతో ఉందో, ఏ ప్రాణి అయితే ప్రాణ సంకటముచే బాధపడుతుందో ఆ ప్రాణిని చూడగానే వాడి కళ్ళలో ఆర్ద్రత కనిపించాలి. అలాంటివాడే ఆపదలో ఉన్నవాడికి సహాయ పడగలడు. ఆ కోవకు చెందినవాడు రంతి దేవుడు. తన కళ్ళ ముందు మానవుడే కాదు ఏ ప్రాణి ఆకలితో ఉన్నా, తన ఆకలిని తీర్చుకోవడం మానుకొని యెదుటి ప్రాణి ఆకలి బాధను తీర్చేటటువంటి వాడు రంతిదేవుడు.

కుచేలుడు తన దుర్భర జీవితం అభవిస్తున్న సమయంలో తన భార్య వామాక్షి సహజమైన, సామాన్య మైన స్త్రీ ఆలోచన విధానముతో నీ స్నేహితుడైన, యాదవ వంశ ప్రభువైన శ్రీ కృష్ణుని దగ్గరకు వెళ్ళి కొంత ధనమును అడగమని చెప్పిన సందర్భాన ఆనాటి సమాజంలో పేదరికం మధ్య కొట్టుమిట్టాడుతున్న జనజీవన విధానం బయటపడుతుంది. తాము ఎంత కష్టం ఉన్నప్పటికి పిల్లలకు ఆ కష్టాన్ని తెలియనీయక తమకు సాహిత్యము యొక్క ప్రధానోద్ధేశ్యము సమజ సంస్కరణమే సంఘ సంస్కరణ సమాజ సంస్కరణ కావించుట కొరకు సాహిత్య మేర్పడినది. విశ్వశ్రేయః కావ్యమ్ ప్రపంచానికి శ్రేయస్సును కలిగించటమే కావ్యము యొక్క ప్రధానోద్దే శము శతకములకు కూడా ఇదే కోవకు చెందినవి నార సింహ శతకం, శ్రీనివాస శతకం, రంగనాథ శతకం, శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర శతకం శ్రీచదువులమ్మ శతకం, శ్రీ మహాలక్ష్మి శతకం, సత్యసాయి శతకం మొదలైన శతకాలు సమాజ హితముతో పాటు నీతి, భక్తి సత్ప్రవర్తన, నైతిక విలువలు, మానవ సంబంధాలు అవినీతి నిర్మూలన మొదలగు అనేక విషయాలన్ని తెలియజేసాయి.

మంజీరా నది ప్రవహించు మన మెతుకు సీమలో వెలసిన మనోహర చారిత్రాత్మక నిర్మాణాలు దర్శనీయ స్థలాల ఔనత్యం గురించి విశిష్ట దేవాలయాల గురించి మనసును కదిలించే అక్షరాల స్వరఝురులల్లిన కవుల గురించి మహోన్నత కళాఖండాలు గురించి, ప్రసిద్ధ నదుల గురించి మన భాష సంస్కృతి చిత్రం శిల్పం కవిత్వం వ్యాసం కథ తదితర అంశాలకు కళలకు నిలయమైన కళాకారులకు పుట్టినిల్లయిన మన మెతుకు సీమ సంస్కృతి సాహితీ స్వర్ణ చరిత్రను గుర్తు చేసే విధంగా ఈ వ్యాసం రాయడం జరిగింది.

తెలుగు భాషా సౌభాగ్యమునకు మెదక్ జిల్లా ప్రాచీన ఆధునిక శతక కవులు చేసిన కృషి అనన్య సామాన్యమైంది. శతక ప్రక్రియతో పాటు ఎన్నో ప్రక్రియలు ఈ జిల్లా సాహిత్యంలో ఎన్నో ప్రక్రియలు అలరారు చున్నాయి. ఎన్నో భావాలను తనలో కలుపుకుని మహోత్తరమైన పద్య సాహి త్యాన్ని వచన సాహిత్యాన్ని వెలువరించడం ఒక అపూర్వ ఘట్టము.

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు క్షేత్ర చరిత్రను జాతి గుండెలో పదిల పరిచారు. పద్య సాహిత్యంలో రసరమ్యమైన అలంకారాలు, సామెతలు, పదబంధాలు మొదలైనవి కనబడుచున్నాయి. కొంతమంది కవులు వైవిధ్యమైన అలంకారాలతో, ఛందస్సుతో కావ్య రచనలు చేసిన కొన్ని శతకాలలో భాష ప్రౌడమై ఉన్న ప్రతీ పద్యం శబ్ద చమత్కృలతో తెలంగాణ సమాజానికి విలువైన సాహితీ సంపదగా అందించారు. జాతి జీవన విధానాన్ని ప్రత్యేక అస్థిత్వాన్ని నిలబెట్టేదే సంస్కృతి. తెలంగాణ ప్రాంతం వివిధ పాలకుల కాలంలో వివక్షతకు ఉపేక్షకు గురై చరిత్ర, సాహిత్యము, సంస్కృతి లేదనే స్థితికి చేరు కుంది. అయితే మెదక్ జిల్లా భౌగోళికంగా, చారిత్రకంగా, రాజకీయంగా, సామాజికంగా, సాంస్కృతికంగా , సాహిత్య పరంగా ఒక ప్రత్యేకతను కలిగిన ప్రాంతంగా గుర్తింపు పొందింది. ఆనాటి మెదక్ జిల్లా వాస్తవ స్థితిని కవులు, రచయితలు తమతమ రచనలు ద్వారా చిత్రించారు. ఇదే తెలంగాణ ప్రాంతానికి ఒక ప్రత్యేక భూమికను నిల బెట్టింది. సాహిత్య, సాంఘిక, మత, కళారంగాలలో తెలుగు సంస్కృతి వైభవాన్ని ముఖ్యంగా తెలంగాణ వైభవాన్ని వెలిగింప చేసేందుకు మెదక్ జిల్లా క్షేత్ర కవులు

ఉత్కృష్టమైన సంస్కృతి సాహిత్యాలను అందించారు. వీరి అందించిన స్ఫూర్తి నేటికి తెలంగాణ ప్రాంతంలో అవిచ్ఛి నంగా ప్రవహిస్తునే ఉంది. ప్రతి వ్యక్తి తన కుటుంబం, తన ప్రాంతం, తన భాష, తన సంస్కృతిపట్ల అభిమానం ఉంటుంది. దీని నుండి స్ఫూర్తి పొందే లక్షణం లేకపోతే ఎవ్వరు ఏమి సాధించలేరు. సంస్కృతి సంప్రదాయాల పట్ల, ఆచార వ్యవహారలపట్ల ఆరోగ్యకరమైన ప్రాంతీయాభిమానం ఎంతగానో అవసరం దీనిని గుర్తించిన మెదక్ జిల్లా క్షేత్రకవులు తమతమ రచనల్లో తన జాతిగొప్పతనం పట్ల ప్రజల్లో ఆత్మవిశ్వాసాన్ని కలిగించారు.

BHAVAVEENA
Vol. 18, Issue. 2, February 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253

భావవీణ

UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

భారతీయ సంస్కృతికి ఆదర్శం – భారత రామాయణాలు

- సి.హెచ్. నాగలక్ష్మి, తెలుగు అధ్యాపకురాలు, బద్రూకా కళాశాల, కాచిగూడ.

విశ్వసాహితిలో మహాభారతము వలె మానవ స్వభావమును మధించి, వివిధ రీతుల విస్తృతముగ చిత్రించిన మహాకావ్య మింకొకటి లేదు. అంతే కాదు. ధర్మతత్వము ఇంత సమగ్రముగ దర్శించి, మానవ జీవితమున ఇంత సరసముగ సమన్వయించి, జీవిత పరమార్థమును ప్రబోధించిన మహాగ్రంథము గూడ మరొకటి లేదు. ఒక విధముగ మహాభారతము మానవుని విశ్వరూప ప్రదర్శనమే.

మహాభారత కథ అడుగడుగున సమాజమున మానవుని ఎదుర్కొను పంపకపు సమస్యయే. మహాభారత పాత్రలు నిత్యము లోకమున మనకు కన్పించు మనుష్యులే. మహాభారత సన్నివేశములు మానవ జీవిత సహజ భాగములే. మహాభారత ధర్మములు మానవజాతికి శాశ్వత సందేశములే. అందుచేతనే ప్రాంతీయ పరిధులు గాని, జాతిమత వివక్షలు గాని, కడకు క్రొత్త పాతలు గాని, ఆ మహాగ్రంథమునకు పట్టవు. నేల మీద ఏ మానవుడు - ఎక్కడ నిలబడి - ఎప్పుడు చూచుకొన్నను అతని అంశ ఏదో ఒక ఘట్టమున, పాత్రలో కొంతకు కొంతైన ఆ గ్రంథమున కన్పించకపోదు. తన అంశ చూచుకొని ఒక వ్యక్తి చిరునవ్వు నవ్వుకొనవచ్చు. మరొకవ్యక్తి సిగ్గుతో తలవంచుకొనవచ్చు. వేరొక కంట తడి పెట్టవచ్చు. మొత్తము మీద మానవుడు మానవుడుగా ఉన్నంత కాలము, అతడు పరిపూర్ణతను సాధించుటకు పరిశ్రమించినంత కాలము మహాభారతము మాన అవశ్య పఠనీయ గ్రంథమే ఆసక్తిజనకమే; ఆలోచనామృతమే; ఆర్షధర్మ ప్రబోధక మార్గదర్శకమే. ఆంధ్రమున కవిత్రయము చేతిలో మహాభారత కావ్యత్వము రమణీయ తరాకవి. దాల్చినది. ఆంధ్రమహాభారతము వ్యాసమహాభారతమునకు అనదృశరసమయ క్లుప్తీకరణగా స్వతంత్ర కావ్యమా అనిపించు అపూర్వాంధీకరణగా రూపొందినది.

రామాయణభారతాలు భారతజాతి సంస్కృతికి అమృత కలశాలు. భారతీయ సాహితికి సువర్ణశిరోభూషణాలు. రామాయణము వాల్మీకి మహర్షి అపూర్వసృష్టి అరకవితా మధురసవృష్టి; మహాభారతము వ్యాసమహర్షి విశిష్ట సృష్టి; భారతీయ ధర్మతత్వ సమగ్రదృష్టి. జీవకోటిలో శ్రేష్ఠజీవి మానవుడు. ప్రపంచమందలి వింతలలో వింత మానవ స్వభావము. మానవ స్వభావగతులు బహువిధాలు; సంకీర్ణాలు. దాని మలుపులు అనేకాలు ఆశ్చర్యకరాలు. దాని శిఖరాలు మహోన్నతాలు; గౌరవారాలు. దాని లోతులు అగాధాలు; అతి భయంకరాలు.

ధర్మతత్వజ్ఞుడుగ, వేదాంతిగ, పౌరాణికుడుగ, నీతి శాస్త్రజ్ఞుడుగ, కవిగ కాక - ఒక సామాన్య మానవుడుగా మహాభారతమును దర్శించి - ఆ మహాకావ్యమున చిత్రితమైన మానవ స్వభావములోని శిఖరములను, లోయలను, మలుపులను మహాభారతం వివరించింది.

మహాబారతం మనిషికథ, వ్యక్తి జీవితాన్ని కుటుంబ జీవితాన్ని సమాజ జీవితాన్ని ప్రభావితంచేసే మనిషి మనస్సులోని ఉన్నతోన్నత శిఖరాలను మలుపులను మనకు చిత్రించి చూపేకథ. మానవ జీవితానికి అద్దం పట్టేకథ. ఈ జగత్తులో సంఘర్షణను నివారించి సమాజ శాంతికి ఆధార భూతమైన ధర్మాన్ని గూర్చి మానవుడికి తెలియచెప్పేకథ. భారతీయ సంస్కృతికి భాండాగారంగా నిలిచిన కథ. ఈనేల మీద జరిగినకథ. ఒకనాటి సామాజిక వాస్తవికతాకథ వ్యాసమహర్షి కూడా ఒక పాత్ర నిర్వహించిన కథ. మితిమీరిన మానవ స్వార్థంతో పరిష్కార సాధ్యం కాని పెను సమస్యగామారి ప్రళయ భయంకర మరణహోమానికి దారితీసిన కథ.

మానవుడు ధర్మబద్ధంగా అర్థకామాలు అనుభవిస్తే ఏ విధంగా ఉన్నతస్థితిని అందుకొంటుడో, ధర్మ

విరుద్ధంగా అనుభవిస్తే ఎంతదారుణమైన పతనాన్ని పొందుతాడో ప్రపంచానికి తెలిపింది. భారతకథ. మహాభారత కథలు, వ్యక్తిత్వ వికాసం ఉన్న మహాశిల్పి చెక్కిన సజీవ శిల్పాలు. రకరకాల మనస్తత్వాలతో మనతోపాటు సమాజంలో జీవించే మనుషులు, బకాసురులు అన్ని యుగాల్లో అన్ని జాతుల్లో, అన్ని మతాల్లో, అన్నిదేశాల్లో అగుపించేవ్యక్తులు.

మహాభారత సందేశం అదొక ఊకదంపుడు ఉపన్యాసంకాదు. నేలవిడిచిన సాము అంతకంటే కాదు. మనిషిలో పశుత్వాన్ని ప్రాతద్రోలి, రాక్షసత్వాన్ని రూపుమాపి, మానవత్వాన్ని పండించి నేలనుండి స్వర్గానికి చేర్చే దివ్యమార్గం ధర్మమార్గం ఇంకా ఒక్క మాటలో చెప్పాలంటే మహాభారత ధర్మతత్వానికీ మానవ జీవితానికే జీవిత పరమార్థానికి నిలువెత్తు అద్దం అందులో మనల్ని మనం ఏదో ఒక పాత్రలో ఎప్పుడైన చూచుకోవచ్చు. అనంతవిశ్వంలో భూగోళానికి ఏ మాత్రం ప్రాధాన్యం ఉన్నా అది మనిషివల్లనే. మహాభయంకరమైన మానవ స్వార్థం మనిషిని పతనం చేస్తుంది. దీనికి దుర్యోధనుడే ఉదాహరణ. మనిషిలో ఉన్న దివ్యత్వాన్ని కప్పివేసి, మానవత్వాన్ని అణచివేసి పశుత్వాన్ని, రాక్షసత్వాన్ని పెంపుచేసి మనిషిని మనిషిని విడదీసి మనుష్యుల మధ్య విద్వేషాన్ని ఎగద్రోసి హింసకు త్రోవతీసి, వ్యక్తి జీవితాన్ని - కుటుంబ జీవితాన్ని సమాజ జీవితాన్ని పంక్షుభితం చేసి, సోదరభావాన్ని సహజీవన సంస్కృతిని చెరిపివేసి, వ్యక్తి ముక్తికి, సమాజశాంతికి పెద్ద ప్రతిబంధకంగా నిలిచే మానవస్వార్థం.

తాత్వికంగా చూస్తే స్వార్థం అంటే అహంకార మనుకారాలు సమాహారం. నేను 'నాది' అన్న భావన, దేహమే ఆత్మ అన్నభ్రమ, అవిద్య, మాయ, అనేకత్వంలోని ఏకత్వాన్ని దర్శించలేని అజ్ఞానం సామాజికంగా సామాన్య మానవదృష్టితో చూస్తే స్వార్థం అంటే స్వ సుఖాభిలాష, స్వాతిశయకాంక్ష, ఎదుటి వాడిదిలాక్కొని తానెక్కువగా అనుభవించాలన్న ఆరాటం. ప్రక్కవాడి తలనరికి తానెత్తుగా ఉండాలన్న ఉబలాటం. ఆత్మస్వరూపుడైన మానవుడు తన ఆత్మకు తాను దర్శించాలంటే ఈ స్వార్థాన్ని పూర్తిగా త్యజించాలి. స్వార్థత్యాగంతోనే మనిషికి మోక్ష ప్రాప్తి ఆత్మ దర్శనంలో మానవుని అహంకార మమకారాలు. మాయమవుతాయి. ద్వంద భావన తొలగిపోతుంది. ఏకత్వభావన ఏర్పడుతుంది. స్వార్థం పూర్తిగా లయమౌవుతుంది. అఖండానందం లభిస్తుంది. ఇదే మానవ జీవిత చరమలక్ష్యం. ఇదే మానవజన్మకు సార్థకత ఇక్కడ ఒక చిన్న విషయం తెలిపాలి. మోక్షం అంటే చాలామంది ఎక్కడో వుందనుకుంటారు. ఆకాశం వెనుకనో పాతాళంలోపలో, భూగోళం మీదనో ఉన్న ఒక స్థాన విశేషం కాదని కోరకలతో కూడుకున్న చిత్తవృత్తి నశించుటయే అంటే స్వర్థం పూర్తిగా తొలగిపోవటమే మోక్షం అని వేదం తెలుపుతుంది.

ద్వాపరంలో వ్యాసమహర్షి అపార కరుణతో మానవ జాతి గురించి ఆలోచించాడు. వీళ్ళు స్వార్థాన్ని అర్థ కామాలను వాహిక జీవితాన్ని ధర్మబద్ధం చేసి వీళ్ళను ఉద్ధరించాలని అనకున్నారు. అందుకు వ్యాసుడు ముందు చేసిన వేదవిభాగం గాని బ్రహ్మ సూత్రాలుగాని, అష్టాదశ పూరాణాలుగాని అట్టే ఉపయోగపడవనుకొన్నారు. వీళ్ళ దృష్టిని ఆకర్షించడానికి వీళ్ళు జీవితాలను ధర్మబద్ధంచేసి ఉద్ధరించడానికి ఒక రచనను రూపొందించవలసిన అవసరాన్ని దర్శించాడు. అంతేకాదు అది ఎవరిదో ఎవరికో అన్నట్లుండరాదు. మనది మనకొరకు అన్నట్లుండాలి. ముఖ్యంగా మానవజీవితానికి తప్పని

సరి అయిన ధర్మాన్ని గూర్చి, ధర్మవిరుద్ధమైన జీవితం పొందే పతనాన్ని గూర్చి చెప్పవలసిన అవసరం వుందని మహాభారత రచన చేశాడు.

లోకంలో మానవునికి సమస్య మానవుడే అ సమస్య ఒక నాటిదికాదు. ఒకచోటుది కాదు. ఇది స్వార్థకాలికం, సార్వజనీనం లోకంలో జనసంఖ్య పెరిగే కొద్దీ నాగరికత పేర ఐహిక వాంఛలు అధికమయ్యే కొద్ది ఈ సమస్య ఇంకా పెరుగుతుంది. పరపీడన పరాయణత్వానికి

సమాజంలో సహజీవన సంస్కృతి దెబ్బతింటుంది. సంఘ ర్షణలు, హింసలు చోటు చేసుకుంటాడు. వ్యక్తి జీవిత వికాసంలో కుటుంబ జీవనంలో, సమాజ జీవనంలో సుఖశాంతులు లోపిస్తాయి. బలవంతుని స్వార్థం బలహీనుని భాధిస్తుంది. ఈ సమయంలో సమాజంలో వివిధ వ్యక్తుల మధ్య సమన్వయాన్ని సాధించవలసిన అవసరాన్ని గురించి సమాజ శ్రేయస్సుకోసం మహాభారత రచనకు పూనుకున్నాడు.

ధర్మం వలనే ఈ జగత్తు జగత్తుగా ఉంది. ధర్మాన్ని హతమారిస్తే అది మనిషిని హతమారుస్తుందని, ధర్మాన్ని రక్షిస్తే అదిమనిషిని రక్షిస్తుందని చెప్పటం జరిగింది.

మానవజీవితంలో అతి ప్రధాన పాత్ర వహించేది అతని మనస్సు, ఒక విధంగా చెప్పాలంటే మనస్సే మనిషి, మనః ప్రవృతి మానవజీవితం మొత్తం మానవ స్వార్థానికి కేంద్రం కూడా మనస్సే అందువల్ల వ్యక్తి సుఖశాంతుల దృష్ట్యా, శ్రేయస్సు దృష్ట్యా మనిషి మనస్సు ధర్మ బద్ధంకావాలి. మనిషి మనసు ధర్మబద్ధమైతే అతని అర్థకామాలు ధర్మబద్ధము అవుతాయి. తద్వారా ధర్మ బద్ధమైన మనస్సు పరిశుద్ధ మౌవుతుంది. అయితే నేలమీద మానవసంఖ్య పెరిగేకొద్ది నాగరిక ప్రేరణఐహిక వాంఛలు అదికమయ్యే కొద్ది సమాజంలో వైవిధ్యం పెరుగుతుంది. స్వార్థం మితిమీరుతుంది. ధర్మ పరులబాధలకు గురి అవుతారు. సమాజంలో సుఖశాంతులు లోపిస్తాయి అల్లకల్లోల స్థితి ఏర్పడుతుంది. ఈ పరిస్థితులను చక్కదిద్దటానికే అవతార పురుషుడు జన్మించాడు.

ద్వాపరం నాటి జనసంఖ్య పెరిగింది. నాగరికతవృద్ధి చెందింది. అర్థకామాల వ్యామోహం పెరిగింది. వ్యసనాలు ఎక్కువయ్యాయి. శల్యుని మీద ఆగ్రహించిన కర్ణుడు "వానిలేక యెల్ల వనితలు పురుషులు కలయమీకకు నెగ్గగాక యుండు" అని పలువురకు బుట్టినిచ్చలు గలుద్రావుచు బెరిగి యెట్లు గుఱుతరు శీలంబులు" అని అనటంలో అనాటి మద్రదేశ ప్రజల కామోప భోగ ప్రవృత్తి ప్రస్ఫుటమౌవుతుంది. ఆనాడు ఆదేశంలో యాదవజాతి వినాశాన్ని చూస్తే మద్యపానం ఏస్థాయిలో ఉన్నదో అర్థ మవుతుంది. ద్యూత వ్యసనం సంగతి అందరికి తెలిసిందే. ధర్మరాజును అడిగితే పూర్తి వివరాలు తెలుస్తాయి. తద్వారా సమాజంలో సహజీవన సంస్క్ృతి దెబ్బతిన్నది. బలవంతుడే రాజ్యమన్నట్లు జరాసంధుడు పెక్కుమంది రాజులను బంధించటం బలి పశువులుగా చెయ్యటం శిశుపాల సాల్వహంసడి భకాదులంతా అధర్మపరులై ఆ జరాసంధునికి హితులు కావటం విశేషించి శిశుపాలుడు బభ్రుడనే తపిస్వీ భార్యను అపహరించటం తనమేనమామ భార్యనే బలాత్కరించటం, సైంధవుడు కామాంధుడై చెల్లెలని కూడా చూడకుండా ద్రౌపదిని చెయ్యిపట్టు కొవటం అనాటి పాలకుల ప్రవృత్తులను ప్రతిఫలింపచేసే అంశాలు పైగా దుష్టమానవశక్తులతో పాటు దుష్టరాక్షసుల శక్తులు కూడా అనాడు విజృంభించాయి. నరకాసుర బాణాసురులు ఈ కోవలోని వారే ఈ తరుణంలో దుష్టులను శిక్షించడానికి, శిష్టులను రక్షించడానికి అనాడు శ్రీకృష్ణుడు అవతరించాడు. కరుపాండవ రాజ్య భాగ సమస్యను పురస్కరించుకొని శ్రీకృష్ణుడు ధర్మ సంస్థాపన కార్యక్రమాన్ని అద్భుతంగా పూర్తిచేశాడు. కాని ఆయన చేసిన పని ఎంత గొప్పదైనా దాని ఫలితం వ్యక్తి జీవితంలో, సమాజ జీవితంలో కొన్ని తరాల వరకే ఉంటుంది.

అది అన్ని తరాలకు అన్ని యుగాలకు శాశ్వత సందేశంగా మానవ జాతికి మార్గదర్శకంగా ఉండాలంటే అది అక్షరరూపాన్ని పొందాలి. శ్రీకృష్ణుడు జరిపిన ఈ దుష్టశిక్షణ, శిష్టరక్షణ ధర్మ సంస్థాపన మహాకార్యక్రమాన్ని అక్షరరూపంలో మానవ జాతికి శాశ్వత సందేశంగా అందివ్వాలన్నా అది సామాన్య వాజ్మయకర్తలకు సాధ్య మయ్యే పనికాదు. ఒక మహాద్రష్ట మహాస్రష్ట మాత్రమే ఈ వాజ్మయ మహాయజ్ఞాన్ని నిర్వహించగలడు. బహు పురాణకర్త అయిన వేదవ్యాసమహర్షి ఈపనికి పూను కోవటం మానవజాతి చేసుకున్న అదృష్టం అందుకే లోకం శ్రీకృష్ణునితోపాటు వ్యాసమునీంద్రుని కూడా విష్ణుమూర్తి

అవతారంగా వినుతించింది. నన్నయకూడా విష్ణు సన్నిభుడు, హరిమూర్తి అని వ్యాసుడ్ని స్తుతించాడు.

వేద పద్ధతిలో 'సత్యం వద, ధర్మంచర' అని ఆదేశక మంత్ర పద్ధతిలో చెప్పిన సందేశంకంటే పూరాణపద్ధతిలో వివరణాత్మకంగా చెప్పిన సందేశం కంటే కావ్య పద్ధతిలో రసాత్మకంగా చెప్పిన సందేశమే మానవ హృదయాన్ని విశేషంగా ఆకర్షిస్తుందని, మనిషి మనస్సుమీద మానిపోని ముద్రవేస్తుందని అప్పటికే ఆదికావ్యంగా అవతరించిన రామాయణం మహాకావ్యం అలా చెయ్యగలిగిందని వ్యాస మహర్షి గ్రహించాడు. ఈ సారి ధర్మ ప్రబోధానికి ఒక కావ్యేతిహాస వృత్తాన్ని స్వీకరించి మానవజీవితాన్ని చిత్రించి ధర్మాన్ని సమన్వయించి రసాత్మక, కావ్యపద్ధతిలో ఒక మహా గ్రంధాన్ని లోకానికి అందివ్వాలనుకున్నాడు. అయితే సూక్ష్మము అయిన ధర్మాన్ని సమన్వయించి శాశ్వత సందేశాన్ని ఇవ్వాలని కురుపాండవ కథను కావ్యేతి హాసంగా రచించాడు.

మహాభారతంలో రాజ్యం పంపకమే ప్రధానకథ. ధర్మ రాజు, ధుర్యోధనులిద్దరు అర్ధకామాలు అనుభవించాలను కొన్నవారే. స్వార్ధం కొరకు యుద్ధం చేసినవారే అయితే ధర్మరాజుది ధర్మబద్ధమైన స్వార్ధం ధర్మరాజు వ్యక్తిత్వం ఉన్న ధర్మత్తుడిగా పేరు తెచ్చుకున్నాడు. స్వర్గాన్ని అధిరోహించాడు. దుర్యోధనుడు దుర్మార్గుడన్న దూషణకు గురిఅయ్యాడు. పరమ దారుణంగా పతనమయ్యాడు. చిత్రమేమంటే ఇద్దరు కురురాజ్యం కొరకే జీవితమంతా పోరాడినా, అంతుభయంకరమైన యుద్ధం చేసినా చివరకు మహాప్రస్థానానికి బయలుదేరిన ధర్మారాజుగాని, మడుగుచెంత ప్రాణాలు విడిచిన దుర్యోధనుడుగాని ఆకురు రాజ్యంలో ఒక అంగుళం భూమినిగాని వెంట తీసుకొని పోలేదు. ఇది మానవ స్వార్ధం తెలుసుకోవలసిన మొదటి సత్యం, మహాభారత యుద్ధం కురుపాండవ పక్షాల రెండింటికి గొప్ప గుణపాటం చెప్పింది. అయితే ఒక్కొవైపు వారికి ఒక్కొవిధంగా చెప్పింది.

మానవజీవతానకి సామరస్యం, సహజీవన సంస్కృతి, సుఖశాంతులు ఎంత అవసరమో, మానవ స్వార్ధం మితి మీరి సంఘర్షణ సంభవిస్తే ఫలితాలు ఎంత భయంకరంగా ఉంటాయో కురుపాండవ యుద్ధం మొత్తం మానవజాతికి తెలియచెప్పిన మరో గొప్పసత్యం 'అందుకే వ్యాస, కవిత్రయ భారతాలు ఒక అపూర్వ సృష్టి అని చెప్పవచ్చు.

రామాయణ, భారత ఇతివృత్తాల్లో రెండు కూడా రాజవంశ సంబంధులే అయినా రామయణం ధర్మ స్వరూపుడు శ్రీ రాముడు అయిన త్రేతాయుగ రాకుమారుని జీవితమార్గం. మూడు రాజ్యాలతో అయెధ్య కిష్కిందా, లంకారాజ్యలతో ముడిపడి రాముని మహా నీయ వ్యక్తిత్వ వికాసాన్ని ఆవిష్కరించే కథ. మహాభారత కురువంశ రాకుమారుల కథ. కురురాజ్యంతో పాటు యాదవ పాంచాల మత్స్యమద్రి గాంధారాది అనేక రాజ్యాలలో, ఎందరెందరో రాజులతో సంబంధమున్న కథ, ఒక విధంగా మహాభారతం ద్వాపరయుగం రాజకీయ సాంఘిక చరిత్ర.రామాయణం, భారతాల్లో యుద్ధమే ప్రముఖ బాగమైనా రామాయణ యుద్ధానికి ప్రధాన కారణం రావణుని ధర్మవిరుద్ధమైన దుర్యోధనుని ఆర్ధిక స్వార్ధం. రామాయణ యుద్ధం ఒక భర్త తన భార్యను ఒక దుర్మార్గుని చెరనుండి విడిపించడానికి, భర్తగా తన ధర్మాన్ని తాను నిర్వర్తించడానికి, మహాభారత యుద్ధం ధర్మబద్ధంగా తనకు రావలసిన రాజ్యాన్ని ఒక పొందటానికి మహాభారత యుద్ధం మానవుల మధ్య జరిగితే రామా యణ యుద్ధం ప్రధానంగా వానర రాక్షస సైన్యాల మధ్య. ఇందులో పాల్కొన మానవ ప్రముఖులుఇద్దరే- రామ లక్ష్మణులు అయితే భారతయుద్ధంలో ఉన్న రాక్షసులు నలుగురు ఇద్దరు అలంబసులు, అలాయుదుడు, ఘటోత్కచుడు, ఘటోత్కచుడు రాక్షసక్షేత్రంలో పుట్టిన భీముని కుమారుడు.

రామాయణ బారతలలో రామకృష్ణులిద్దరు ధర్మ సంస్థాపనార్ధం అవతరించిన మహాపురుషులే త్రేతా

యుగంలో, శ్రీరాముడు స్వయంగా ధనస్సును చేపట్టి దుష్టసంహారం చేసి శిష్టులను రక్షించి ధర్మాన్ని పునరుద్ధించాడు. ద్వాపర యుగంలో శ్రీకృష్ణుడు ఆనాటి దేశరాజకీయాలలో ప్రముఖపాత్ర వహించింది. తన రాజనీతి చతురతతో వ్యక్తులను, పరిస్థితులను తన సంకల్పానికి అనుగుణంగా వినియోగించుకొని మహా భారత యుద్ధంలో ఆయుధం పట్టకుండా విజయసారథ్యం వహించి దుష్టశిక్షణ, శిష్టరక్షణ ధర్మసంస్థాపన జరిపాడు.

రాముడు ధర్మస్వరూపుడు. బ్రహ్మస్వరూపుడు అయినా రామాయణంలో ఆయన తత్వఉపదేశాలు చెప్పలేదు. విశ్వరూప ప్రదర్శనలు ఏమిలేవు. మహా భారతంలో శ్రీకృష్ణుడు గొప్ప తత్వవేత్తగా తన విశ్వరూపాన్ని ఒకటికి మూడు సార్లు ప్రదర్శించిన అవతారపురుషుడు మహాభారతంలో ఆయన ఏం చెపితే అది ధర్మమైంది ఏది చేస్తే అది ధర్మమైంది అందుకే వ్యాసమహర్షి "యతో ధర్మస్తతో

కష్ణో॥ యతో కృష్ణస్తతో జయః అని అనటమేకాక
యతః కృష్ణస్తతో ధర్మో యతోధర్మస్తతో జయః

అని కూడా అన్నాడు. రామాయణంలో శ్రీరాముడు తాను చేయదలచుకున్నది స్వయంగా చేస్తే మహా భారతంలో తాను చేయదలచుకొన్నది సమాజంలో కొందరు వ్యక్తులకు చెప్పిచేయించాడు. వాళ్ళకు చేయూత నిచ్చాడు. ఇందులో విశేషమేటంటే రామాయణ భారత కర్త లిద్దరూ మహార్షులు. వీంరి మహాకవులుమాత్రమే కాక ఆయా కథల్లో వాళ్ళు పాత్రలు. వాల్మీకి మహార్షి రామకథలో చివరి భాగంలో ప్రవేశిస్తే, వ్యాసమహార్షి మహాభారంతో మొదటి నుండి ముఖ్యపాత్ర వహించాడు. ఒక విధంగా మహాభారతం వ్యాసమహార్షి కూడా మనుమల కథ. ఆకథతో ఆయనకు బాంధవ్య వుంది. రచనాపరంగా చూస్తే రామాయణంలో సాగింది. ఆదర్శ చిత్రణ మహాబారతంతో జరిగింది. వాస్వవిచిత్రణ అందుకే రామాయణం అంటే ప్రజల్లో అంతభక్తి, మహా భారతం అంటే మళ్ళీమళ్ళీ వినాలన్న ఆసక్తి.

BHAVAVEENA
Vol. 18, Issue. 2, February 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

ఉత్తరాంధ్ర జీవన ప్రతిబింబాలు – అట్టాడ అప్పల్నాయుడి కథలు

– డా॥. చౌదరి తారకేశ్వరరావు, తెలుగు అధ్యాపకులు

ఆదిమకాలంనాటి మనిషికి ఆహారాన్వేషణ ఒక్కటే సమస్య. కూడు, గూడు, ప్రకృతితో మమేకమై సమకూర్చుకునేవాడు. ఆధునిక మానవుడికి ఆహారాన్వేషణతోపాటు మిగిలినవన్నీ సమస్యలే. ప్రకృతితో ఘర్షించి తన ఆధిపత్యాన్ని చెలాయిస్తున్నాడు. ఈ ఘర్షణ ప్రకృతికే పరమితం కాక అన్ని రంగాలకు విస్తరించింది. ఫలితంగా అనేక మార్పులు జరుగుతున్నాయి. వీటన్నింటిని రికార్డు చేసిన ఏకైక సాధనం సాహిత్యమే. కాలానుగుణమైన మార్పుల కనుగుణంగా మనిషి ఆలోచనా ధోరణి మారింది. ఈ ప్రభావం సాహిత్యం మీదా ప్రసరించింది. సమాజ హితం కోసం సృజించబడిందే సాహిత్యమనీ, అలాకానిది నేల విడిచి సాము చేయడమేనని కవులు, రచయితలు గ్రహించారు. ఈ పరంపరలో వచ్చిన సాహిత్య ప్రక్రియలన్నింటిలో కథా ప్రక్రియ ఎక్కువశాతం విజయవంతమయ్యింది.

ఉత్తరాంధ్రలో పుట్టిన కథ తెలుగు సాహిత్యంలో అగ్రపీఠాన్ని అధిరోహించింది. ఉత్తరాంధ్ర కథకులు అనగానే గురజాడ, రావిశాస్త్రి, చాసో, కా.రా.లు మాత్రమే కాదు. వారి అడుగుజాడల్లో నడుస్తూ తమదైన మార్గం ఏర్పర్చుకున్న కథకులు చాలామంది ఉన్నారు. ఈ కోవలో 'భూషణం' తర్వాత ప్రారంభించి, నేటికీ తన కృషిని కొనసాగిస్తున్న వారిలో అట్టాడ అప్పల్నాయుడు గారు ప్రసిద్ధులు. 'శ్రీకాకుళ సాయుధ గిరిజన రైతాంగ పోరాట ఉద్యమం ప్రేరణగా, రైతు జీవితం వస్తువుగా, వెనుక బాటుతనం నేపథ్యంగా గతాన్ని వర్తమానాన్ని విశ్లేషిస్తూ 80కి పైగా కథలు రాశారు.

ఆగస్టు 23, 1953న శ్రీకాకుళం జిల్లా 'గుమడ' గ్రామంలో జన్మించిన అప్పల్నాయుడు 1979లో 'పువ్వుల కొరడా' కథతో సాహిత్యరంగ ప్రవేశం చేశారు. "శ్రీకాకుళం గడ్డమీద జన్మించి అభ్యుదయ సాహిత్యం వైపు దృష్టి సారించిన అప్పల్నాయుడుకి కూడా శ్రీకాకుళ ఉద్యమమే కథావస్తువు అయ్యింది. అప్పల్నాయుడు కలం పట్టే నాటికి శ్రీకాకుళం గడ్డమీద గిరిజనోద్యమ నెత్తుటి ఆనవాళ్ళు ఇంకా చెరిగిపోలేదు".

అప్పల్నాయుడుకి ఉద్యమాలతో ప్రత్యక్ష సంబంధాలు లేకపోయినా, ప్రక్క గ్రామాల్లోనే ఉద్యమాలు జరగటం, ప్రజలు ఆ పోరాటాల్లో పాల్గోవటం పరోక్షంగా ప్రేరణ నిచ్చాయి. ఆయన వ్రాసిన కథలు 'పోడు-పోరు', 'ప్రత్యామ్నాయం', 'ఒక పొట్టివాడు కొందరు పొడవు వాళ్ళ కథ', 'క్షతగాత్రగానం' పేరుతో 4 సంపుటాలుగా వెలువడ్డాయి.

సేవక కులాలు తిరగబడితే తప్ప మనుగడ కష్టమనే ఎరుక చాకలి అసిరి సెట్టికి కలగటం 'పువ్వుల కొరడా' కథలో కన్పిస్తుంది. పువ్వుల కొరడాని సాధనంగా చేసుకుని పశువులని అదిలిస్తారు. నాయుడు దృష్టిలో పశువులు, అసిరిసెట్టి ఒక్కటే. పశువులు మాట్లాడలేవు, పేదవాడైన అసిరిసెట్టి ఎదిరించి మాట్లాడలేడు. ఇక అడ్డులేదన్నట్లు అసిరిసెట్టి శరీరం మీద పువ్వులకొరడా నాట్యం చేసింది. నాయుడు వియ్యాలవారికి పంపిన అరిసెలలో నాలుగు అరిసెలు తగ్గటమే అసిరిసెట్టి చేసిన నేరం. కనికరించమని వేడుకున్నా నాయుడు మనసు కరగలేదు. పువ్వలకొరడా అందుకుని అసిరిసెట్టి విరిచేయటంతో కథ ముగుస్తుంది. చైతన్యం మొదలైందనే సందేశమిస్తుంది.

స్వాతంత్ర్యం సిద్ధించే నాటికే ఈ ప్రాంతం వెనుకబడి ఉంది. అనంతర కాలంలోను ఈ వివక్ష కొనసాగింది. ప్రజలలో ఉన్న మూఢ నమ్మకాలు, నిరక్షరాస్యతను తొలగించడానికి మేధావులు ప్రయత్నం చేశారు. గిరిజన ప్రాంతాలలో కూడా చైతన్యం కలిగించారు. తత్ఫలితంగా

ప్రజలు కూలిరేట్ల కోసం, ఉపాధికోసం, భూమికోసం ఉద్యమించారు. భూస్వాములు, వలసవచ్చిన వడ్డీ వ్యాపారుల మోసాలను ప్రతిఘటించారు. అప్పల్నాయుడు కథలు ఈ ఉద్యమం అనే అంతస్సూత్రంతో ముడి పెట్టబడి ఉంటాయి. భూస్వాముల కుట్రలను కూలీలు సామూహికంగా ఎదుర్కోవటం 'ఊర చెరువు' కథలో కన్పిస్తుంది. పనుల్లేక, భత్యంలేక కూలిపేట జనాలు ఊరచెరువులో చేపలు పట్టడానికి వెళితే భూస్వాములు ఆ చెరువు తమ హక్కుగా భావిస్తూ అడ్డుపడతారు. కూలీలంతా ఏకమై పంచాయితీ పెద్దలపై కర్ర లెత్తటంతో భూస్వాముల పన్నాగాలు కూలీల ఐక్యతముందు చెల్లవని తేలిపోతుంది.

కమీషన్లు ఎరజూపి కూలీ కాజేయాలనున్న ఛైర్మన్ సత్యంనాయుడుకి ఓ ఆడ కూలీ బుద్ధి చెప్పటం 'గయి రమ్మ కథ'. న్యాయమైన కూలిగింజలు సక్రమంగా కొలవ మన్నందుకు ఆదెమ్మ మీద చేయి చేసుకున్న లక్ష్మున్నాయుడు క్షమాపణ చెప్పేదాకా అతని మడిలో నాట్లు పడవని తెగేసి చెప్పిన ఆడకూలీల కథ 'యజ్ఞం తర్వాత' కథలో చూడవచ్చు.

భూ పంపిణీ కోసం ఆంధ్రేశంలో ఉద్యమాలు జరిగాయి. అనంతరకాలంలో తమ భూమిని లాక్కోవద్దని రైతులు ఉద్యమాలు చేసే పరిస్థితులు ఎదురయ్యాయి. బంజరు భూములను సాగుయోగ్యం చేశాక భూస్వాములు ఆక్రమించుకోవటం 'పంట', 'వెదుకులాట', 'తల్లీ కూతుళ్లు', 'జీవన స్రవంతి', 'కొలతలు' కథల్లో కన్పిస్తుంది. కూలీరేట్లకోసం ప్రారంభమై, భూమి కోసం ఉద్యమించి, సాయుధ దశకు చేరిన శ్రీకాకుళోద్యమ పరిణామాలన్నీ అప్పల్నాయుడు కథల్లో కన్పిస్తాయి.

తొంబయ్యో దశకంలో ప్రారంభమైన సరళీకృత ఆర్థిక విధానాల ప్రభావం ఉత్తరాంధ్రపైనా ప్రసరించింది. రైతు కుటుంబాలపై వాటి ప్రభావాలను అక్షరీకరించటంలో అప్పల్నాయుడు ప్రతిభ కనబడుతుంది. దేశానికి బువ్వ పెట్టే రైతు సబ్సిడీ బియ్యం కోసం ఎదురు చూసే పరిస్థితికి కారణమైన పరిస్థితులను విశ్లేషణకు పెట్టే గొప్ప కథ 'ప్రత్యామ్నాయం'. ఊరి రాజకీయాల కారణంగా చంద్రమ్మ కౌలు చేసే దేవాలయ మాన్యం భూమి గ్రామ సర్పంచి సొంతమవుతుంది. ఉన్న భూములు ఆడపిల్లల పెళ్ళిళ్ళకు, వ్యవసాయ అప్పులకు అమ్మేయవలసి వస్తుంది. ఆదుకోవాల్సిన కొడుకు ఉపాధి లేక బాధ పడుతుంటే చంద్రమ్మ ప్రత్యామ్నాయం కోసం ఎదురు చూస్తుంది. ప్రభుత్వం మారింది. ఇక కేజీ రెండ్రూపాయలకి బియ్యం దొరుకుతాయని విన్న అయ్యవారు "భూమికి ప్రత్యామ్నాయంగా... బియ్యం చవగ్గా దొరుకుతాయా? చిక్కుముడి విడిపోయినట్లేనా? నిజంగానా? భూమికి ప్రత్యామ్నాయం బియ్యమా? ఏదో ఎరుకలోకి వచ్చింది" అని తర్కించుకునేలోగా చంద్రమ్మ మరణిస్తుంది.

ఉమ్మడి కుటుంబంతో, పాడి పంటలతో కళ కళ లాడిన చంద్రమ్మ కుటుంబం చివరికి సబ్సిడీ బియ్యం వైపు ఎదురు చూడటం కలచివేస్తుంది. శాశ్వత పరిష్కారం చూపని తాత్కాలిక పథకాలు ప్రజల్ని మోసగించేవే తప్ప ప్రత్యామ్నాయాలు కాజాలవని అర్థమవుతుంది.

భూమినే నమ్ముకుని చివరకు పిచ్చివాడయిపోయిన శిమ్మన్న కథే 'మమకారం'. రాజులమ్మ కొడుకు తన భూమిని చేపల చెరువుకి అమ్మకానికి పెడితే, ఆ భూమిని కౌలుకి తీసుకున్న శిమ్మయ్య భూమిపై మమకారం చావక పిచ్చివాడైపోవటం నిశ్చేష్టులని చేస్తుంది.

గ్రామీణ జీవన విధ్వాంసాన్ని కళ్ళకు కట్టినట్లు చూపే మరో గొప్ప కథ 'క్షతగాత్ర గానం' ఆహారపు గొలుసులో చిన్న చేపను పెద్ద చేప, పెద్ద చేపను తిమింగిలం మింగినట్లు గ్లోబలైజేషన్ ప్రభావం పేద, మధ్య తరగతి కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తుంది. ఈ క్రమంలో జరిగే విధ్వంసంలో ప్రతి ఒక్కరూ క్షతగాత్రులవుతున్నారు.

ఉద్యమ నిబద్ధత, వర్తమానంలో ఎలా ఉందీ, సాగిస్తున్న పంథా సరియైనదేనా అనే ప్రశ్నలతో సాగే 'వాళ్ళు', కాళీపట్నం రామారావు గారు రాసిన ప్రసిద్ధమైన

'యజ్ఞం' కథకు కొనసాగింపుగా సాగే 'యజ్ఞం... తర్వాతా', భూస్వామ్య వర్గాల గత, వర్తమాన రాజకీయాలు విశ్లేషించే 'ఒక పొట్టివాడూ కొందరు పొడవు వాళ్ళ కథ' అప్పల్నాయుడి కథా నైపుణ్యానికి మచ్చు తునకలు.

కుల వివక్ష, అంటరానితనం ఉత్తరాంధ్ర ప్రాంతం లోనూ కన్పిస్తుంది. భూస్వాములు, ఉన్నత కులాలు చేసే అణచివేతను గుర్తించి ఎదురు నిల్చే ప్రయత్నం దళితులు చేస్తున్నారు. సామాజిక కట్టుబాట్లు చాటున దళితులపై జరుగుతున్న దాడులు, వారిని నిచ్చెన మెట్లుగ ఉప యోగించుకుని వారిలో వారికే కలహాలు సృష్టిస్తున్న నాయకుల దుర్బుద్ధిని అప్పల్నాయుడి కథలు ప్రశ్నిస్తాయి. దళితులు మరింత ఐక్యతగా ముందుకు సాగాల్సిన ఆవశ్యకతగా కొన్ని కథలు కన్పిస్తాయి. బారికోడు, తల్లీ కూతుళ్ళు, వల్మీకం, పరిశినాయుడు వొంశం, మిసెస్ పార్వతీ ఈశ్వర్రావ్ కథల్లో ఈ అంశాలను చూడవచ్చు.

ఈ ప్రాంతంలో పుట్టి, బ్రటీషువారి చట్టాలను, జమీందార్ల పెత్తందారీతనాన్ని ఎదిరించిన వీరవనిత 'సాసుబిల్లి గున్నమ్మ' సాహసం మహిళా పాత్రలకు స్ఫూర్తిగా తీసుకుని రాసిన 'ఆకాశంలో సగం', 'అయినా యిల్లు నాదే', నేను నేనే, ఏటి ఒడ్డున, భూదేవి తోడు, వేళ్ళుతెగిన, యానగాలి, పుట్ట కథల్లో కొన్ని పాత్రలు కన్పిస్తాయి. అప్పల్నాయుడి కథలు స్త్రీవాద ప్రమాణాలకి లొంగవు. అంతమాత్రాన ఈ కథల్ని తోసిపుచ్చడానికి వీలులేదు. పారమ్మ, చెంద్రి, గయిరమ్మ, బాహుదా, చంద్రమ్మ, నవత, గంగమ్మ, నరస, శృతి, శాంతి, అపూర్వ, పార్వతి, నూతన, భ్రమరాంబ, సీతారత్నం, సూర్యకుమారి, ఆదెమ్మ, సౌందర్య, సరస్వతి, గవిరి, శాంతామణి, సరళమ్మ, మాధవి, లచ్చుమమ్మ, భూలోక... ఇలా ఒక్కొక్క పాత్ర ఒక్కో కథలో ఎదుర్కొన్న అంతరంగ సంఘర్షణ, వివక్ష, అణచివేతను ఎదిరించే క్రియాశీలత పై కథల్లో గమనించవచ్చు.

పేదరికం, కుటుంబ నియంత్రణ, పాదువు అవశ్యకత, సారా నిషేధం, కార్పోరేట్ విద్య, వైద్యం వంటి సమ్యల పైనా కొన్ని కథలు రాశారు. ఉత్తరాంధ్ర ప్రజల జీవితంలోని విషాదాన్ని, ప్రశ్నకు ప్రశ్నద్వారానే సమాధానం చెప్పే మాటతీరుని, వ్యంగ్యాన్ని కథనం చేయటంలో అప్పల్నాయుడుది ప్రత్యేకమైన శైలి. ఉత్తరాంధ్ర మాండలిక యాస, సొగసులు ఈ కథల్లో కన్పిస్తాయి. తెలుగు కథా సాహిత్యంలో ప్రముఖులనదగ్గర కథకుల సరసన చేర్చదగ్గ వారిలో అప్పల్నాయుడు కూడా నిలుస్తారని నిస్సందేహంగా చెప్పవచ్చు. 'ఒకప్పుడు సాహితీ వైభవంతో వెలిగిన ఉత్తరాంధ్ర ఈ రోజు మళ్ళీ పూర్వ వైభవ ప్రాభవంలోకి ప్రవేశించగలదన్న గొప్ప నమ్మకాన్ని అట్టాడ అప్పల్నాయుడు వర్తమాన ఉత్తరాంధ్ర కథకుల పక్షాన అందిస్తున్నారు' అన్న డా॥ కిన్నెర శ్రీదేవి గారి మాటలు అక్షర సత్యాలు.

ఆధార గ్రంథాలు :

1. అట్టాడ అప్పల్నాయుడు సాహిత్యం - కథలు
2. ఉత్తరాంధ్ర కథా వెలుగు

BHAVAVEENA
Vol. 18, Issue. 2, February 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

వే'మన కవి'

– డా॥. వై. విజయానందరాజు, తెలుగు శాఖాధ్యక్షులు, పి.బి. సిద్ధార్థ స్వయం ప్రతిపత్తి కళాశాల, విజయవాడ.

కావ్యాలు రాయని కవి, పండితులు గుర్తించని మహాకవి, సాంప్రదాయ వాదులచే తిరస్కరించబడిన ఉత్తమ కవి, కల్పనారచనలు చేయని అభ్యుదయవాది, మూఢాచారాలపై తిరగబడిన విప్లవశక్తి మన వేమన. నిఘంటు జ్ఞానం లేని వీరికి నిగూఢ జ్ఞానం ఉంది. పాదరసం లాంటి ప్రతిభ ఉంది. అందుకే వీరు విష యాన్ని తర్కిస్తారు, విశ్లేషిస్తారు, విప్పి చెపుతారు.

తెలుగు సాహిత్య లోకంలో వేమనకు చాల కాలం 'కవి'గా గుర్తింపు రాలేదు. కారణం కథా ప్రధానమైన కావ్యాలు రాయకపోవడమే. వీరు రచించింది విడివిడి పద్యాలు మాత్రమే. వేమనకు ముందు కవులు, వీరి సమకాలీనులు రాజులను కీర్తిస్తూ కథాకావ్యాలు రాసారు. వీరు రాజుల మన్ననలు పొందడానికి వారి రసికతను వర్ణించడానికి శృంగార కావ్యాలు రాసారు. కల్పితకథలతో, అంగాంగ వర్ణనలతో, శృంగార భావనలతో ఊహాలోకా లను నిర్మించి శృంగార రంగస్థలంపై గారడీలు చేసారు. సమకాలీన కవులంతా ప్రభువుల రాసలీలల చుట్టూ తిరుగుతుంటే వేమన మాత్రం విడి విడి పద్యాలతో అనాటి సమాజంలో ఉన్న కులమత భేదాలు, మూఢా చారాలు సాంప్రదాయలను నిరసిస్తూ నూతన సమాజం కోసం కవిత్వాన్ని రాసాడు.

వేమన పుట్టిన చోటు, చదువు సంధ్యలు, కులం, కాలం మొదలైనవాటి గురించి వాదవివాదాలు అనేకం. వేమన పద్యాలుగా ప్రచారమైన అనేక పద్యాలపై 'ఇవి వేమనవేనా?' అనే అనుమానం వ్యక్తమౌతుంది. అయినప్పటికీ వేమనను ప్రజలు ఎందుకు ఆదరించారు? ఎందుకు గుండెకు హత్తుకున్నారు? ఎందుకు వే'మన'గా భావించారు అంటే వీరు వ్యవహారభాషనే తన సాహిత్య భాషగా చేసుకున్నారు, పామరులకు కూడ అర్థమయ్యే రీతిలో పద్యాలు రాసాడు. అంతే కాకుండా ప్రజలు ఏవిధంగా రాస్తే ప్రభావితమౌతారో ఆవిధంగా పద్యాలు చెప్పాడు.

శతకాలన్నీ ఒక త్రోవలో నడిస్తే వేమన శతకం సొంత బాటలో సాగిపోయింది. నిజానికి వేమన శతకం అంటూ ప్రత్యేకంగా ఏదీలేదు. చాల పద్యాలు వేమన పద్యాలుగా ప్రచారంలో ఉన్నాయి. వాటికన్నింటికీ ఒకే మకుటం ఉండటం వల్ల 'వేమనశతకం'గా భావిస్తున్నాం. 'శతకం' అనేది ఒక కవి కావాలని 108 పద్యాలలో రాసే రచన. ఈ నిబంధన వేమన శతకానికి వర్తించదు. ఇది మిగతా శతకాలకంటే భిన్నమైంది. ఎందుకనగా ఇది నీతిశతకం కాదు ఇతరులకు పిలిచి చెప్పే శతకం కాదు. 'వినురవేమ' అని తనను తానే సంబోధించుకుంటూ ఆత్మ ప్రబోధంగా చెప్పుకొనేది. కవి తనకు తాను చెప్పుకొనే పద్యాలను మనం మనకు అన్వయించుకొని అనుభూతి పొందుతాం. ఇదే వేమనశతకం యొక్క ప్రత్యేకత.

వేమన సమాజ దార్శినికుడు. అతని కలమూ కన్నూ చూడని ప్రదేశం లేదు, దర్శించని వస్తువు లేదు. సమాజంలో మార్పు అవసరమని భావించాడు. అందుకే సమాజాన్ని అన్ని కోణాల్లోంచి తాను చూచి, మనకు చూపించి తెలుగు సాహిత్యంలో తనదైన ముద్రను వేసు కున్నాడు. అందువల్ల వీరు సాహితీమూర్తిగా, సంఘ నంస్కర్తగా, అభ్యుదయవాదిగా, తత్వవేత్తగా, సత్యాన్వేషిగా, మానవతావాదిగా కన్పిస్తాడు. కొందరు వీరిని త్యాగి అని, మరికొందరు భోగి అని, అనేకులు యోగి అని కీర్తిస్తారు. సాహిత్య లోకం మాత్రం అతనిని విశ్వకవిగా విప్లవకవిగా ప్రజాకవిగా సంబోధించింది.

వీరేశలింగం, గురజాడ మొదలగు వారిక కన్నా వందల సంవత్సరాల ముందే వేమన సమాజంలో ఉన్న కుల

వ్యవస్థ గురించి పద్యాలు రాసాడు. వీరు కులవ్యవస్థ నిర్మించిన నిచ్చెన మెట్ల సమాజాన్ని క్షుణ్ణంగా అవగాహన చేసుకుని సమాజాన్ని పైనుంచి క్రిందికి కాకుండా కింది నుంచి పైకి చూసే ప్రయత్నం చేసాడు. అందుకే పైస్థాయిలో ఉన్న అగ్రవర్ణాల పట్ల ఎగతాళి, అల్పవర్ణాల పట్ల ప్రేమ, ఆదరణ చూపించాడు. మచ్చుకు క్రింది పద్యాల్ని చూడండి-

"కులము హెచ్చు తగ్గు కొదవలు పనిలేదు /
సానుజాతమయ్యె సకల కులము
హెచ్చు తగ్గుమాట లెట్లెరుంగగ వచ్చు"

అంటూ కులం పేరుతో మనుషులను పశువులుగా చూస్తూ మానవత్వాన్ని మంటకలిపే అగ్రవర్ణాలను తీవ్రంగా గర్హించాడు.

"కులము గల్గువారు గోత్రము గలవారు / విద్య
చేత విర్రవీగువారు
పసిడిగల్గువాని బానిసకొడుకులు"

అంటూ వేమన మనుషులంతా సమానమని నమ్మి కులం హెచ్చుతగ్గులను నిరసించాడు. కులవ్యవస్థను, దాని చుట్టూ ఉన్న కర్మ సిద్ధాంతాన్ని తీవ్రంగా వ్యతిరేకించాడు. పురాణాలలో ఉన్న రహస్యాలను విడమరచి చెప్పాడు.

"మాదిగ యనగానే మరి తక్కువందురు /
మాదిగెయిల సురల మామగాదె
మాడదిగెకును బిడ్డ మన యరుంధతి గదా"

అంటూ పురోహితుడు పెళ్లైన కొత్త జంటకు ఆకాశంలో అరుంధతిని చూపిస్తాడు. అరుంధతి మాదిగ జాతిస్త్రీ. ఆమెను నక్షత్రంగాను, దేవతగాను చూపిస్తున్నారు. ప్రక్కనే మాదిగ గూడెంలో జీవిస్తున్న మాదిగలను అంటరానివారని దూరంగా పెడుతున్నారు. ఈ వైరుధ్యాలను వేమన ఖండించాడు.

ఆ రోజుల్లో అంటరానితనం ఒక ఆచారంగా ఉండేది. వారిని అస్పృశ్యులుగా చూడటం, ఊరికి దూరంగా ఉంచి మూతికి ముంత, మొలకు తాటాకు కట్టి వీధుల్లో తిప్పేవారు. వీరు మానవ సమాజంలో తిరస్కృతులు, బహిష్కృతులు. అందుకే వేమన ఇలా అంటాడు చూడండి-

"మాల వానినేల మహిమీద నిందింప / నొడల
రక్తమాంస మొకటి గాదె
వానిలోన మెలగు కులంబేది?"

అంటూ రూపాలు వేరైన ప్రతిమనిషిలోనూ రక్త మాంసాలున్నాయి. మాల మాల అని మాల వాడిని నిందించడం దేనికి? మాలవాడిలోని మాంసం ఇతర కులస్థుల మాంసంలో తేడా ఏముంది? వాళ్లనే అస్పృశ్యులుగా పరిగణించటం అవివేకమనే చెప్పాలి.

"మాల మాలగాడు మహిమీద నేప్రొద్దు / మాట
తిరుగువాడు మాలగాక
వాని మాలయన్న వాడెపో పెనుమాల"

అంటూ మాలకులంలో పుట్టినవాడు మాల కాదు. మాట తప్పేవాడే మాల అని స్పష్టం చేశాడు కవి వేమన. మాలవాడిని అంటరానివాడిగా చూసేవాడే వాస్తవానికి పెద్దమాల, ఇలాంటివాడిని అస్పృశ్యుడిగా పరిగణించాలి. మాట మీద నిలబడటం, నిలబడక పోవటం అన్న రెండు అంశాలు ఇందులో వివరించబడ్డాయి. మాటమీద నిలబడకపోవటం మాల అవుతుంది. అంటే కులాని కంటే గుణం ప్రధానమైందని వేమన ఉద్దేశమని చెప్పవచ్చు.

వేమన స్త్రీ గురించి కొన్ని పద్యాలు అసభ్య పద జాలంతో కటువుగా, కసిరినట్లు చెప్పాడు. ఆయా పద్యాలను బట్టి వేమన స్త్రీ ద్వేషి అని ప్రచారంలో ఉంది. కానీ అన్ని పద్యాలు వీరు రాసినట్లుగా ఆధారాలు కన్పించవు. కొందరు పండితులు స్త్రీని కించపరచే పద్యాలు రాసి, వేమన పద్య మకుటం దానికి తగిలించి ప్రచారం చేసారు. అవి వీరి పద్యాలుగా చలామణి అవుతున్నాయి. అవి స్త్రీలను బాధించేవిగా ఉన్నాయి. కానీ వీరికి స్త్రీల మీద ఎంత గౌరవమో ఈ క్రింది పద్యాలను బట్టి మనకు అర్థమౌతుంది. చూడండి-

"తల్లి గర్భమందు తా జనియించియు / తనదు
ప్రేమ సతికి తానె పుట్టు
తల్లు లిరువురయ్య తనువొక్కటయ్యెర"

అంటూ ఈ పద్యములో వేమన స్త్రీని ఎంత గొప్పగా చిత్రించాడో తెలుస్తుంది. పురుషుని మనుగడకు, ఎదుగదలకు స్త్రీ రెండు పాత్రలు పోషిస్తుంది. 1) తల్లిపాత్ర 2) భార్యపాత్ర. జన్మనిచ్చినది తల్లైతే, బతుకు పంచుకునేది భార్య. ఇద్దరూ ముఖ్యులేనని అంటాడు మన వే'మన' కవీంద్రుడు. ఇంకా

"తల్లి నెరుగువాడు, దైవంబు నెరుగును / మన్ను
నెరుగువాడు మిన్ను నెరుగు
మన్ను మిన్నెరిగిన తన్ను తానెరుగురా"

అంటూనే ఇంకో పద్యాన్ని చూడండి-

"వెలయ భూమితల్లి, విత్తనంబటు తండ్రి /
పంటలరయ సుతులు, పాడిపరము
ధర్మమే తనపాలి దైవంబు తలపోయ"

అంటూ తల్లికి కీడు తలపెట్టిన వాణ్ణి ఎంతవాడైనను నిలదీశాడు. పరశురాముడు తండ్రి మాటలు పాటించి ఏమి సాధించాడని ప్రశ్నించాడు ప్రజా కవి వేమన. ఇంకా క్రింది పద్యంలో చూడండి-

"తండ్రి మాటలు విని తల్లిని దెగటార్చి / పరశు
రాముడేమి ఫలముగనియె
నిలువనీడ లేక మలయాద్రి నుండడా?"

అంటూ స్త్రీని అధోగతి పాలు చేసిన సాంఘిక పరిస్థితులు, వేశ్యావృత్తిని దుయ్యపట్టాడు కవి. ఇంకా ఈ పద్యాన్ని చూడండి-

"ఇంటి యాల విడిచి ఇలజారకాంతల
వెంట దిరుగువాడు వెర్రివాడు
పంట చేను విడిచి పరిగయేరినయట్లు"

మొదలగు పద్యాల్లో విటులుగా మారిన కొంతమంది పురుషుల మూతి మీద కొట్టాడు కవి. ఓర్పు లేని స్త్రీలు ఏదో కారణంతో కుటుంబాన్ని వేరు చేయడానికి ప్రయత్నిస్తాడు. ఇది ఈనాడు సమాజంలో కన్పిస్తున్న వాస్తవం దీన్ని ఎత్తి చూపుతూ,

"ఆలు మాటలు విని అన్నదమ్ములబాసి / వేరు
పడు వాడు వెర్రివాడు
కుక్క తోక చుట్టి గోదారీదునా?"

అనడంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థను కవి సమర్థించే మాటని చెప్పవచ్చు. ఇంకా

"ఆల వంకవారు ఆత్మబంధువులైరి / తల్లి
వంకవారు తగిన పాటి
తండ్రి వంకవారు దాయాది పగవారు"

మొదలైన పద్యాల్లో భార్యమాట విని, భార్య పక్షంలోని బంధువులతో ఆత్మీయంగా ఉండే పురుష స్వభావాన్ని కవి వ్యాఖ్యానించాడు. ఇవి అన్ని కాలాల్లో జరిగేవిగా వేమన భావించాడని చెప్పవచ్చు. ఇంకా

"పనస తొనలకన్న పంచదారలకన్న / జుంటి
తేనెకన్న జున్ను కన్న
చెరకు రసముకన్న చెలిమాట తీపురా"

ఈ పద్యంలో ప్రేయసిని, దాని మాటలలోని తీపిని, ఉపమానాలతో జిలేబి పాకం కంటే అద్భుతంగా కవి చిత్రీకరించాడు. ఇంకా

"వెర్రివానికైన వేషధారికినైన
రోగికైన పరమయోగికైన
స్త్రీల జూచినపుడు చిత్తంబు రంజిల్లు"

మొదలగు పద్యాలలో ఆడవాళ్లు అతి జాగ్రత్తగా ఉండటం కోసం మగవారి పరువు తీసిన పద్యాలు కూడ కొన్ని కన్పిస్తాయి.

వేమన సాంఘిక పరిస్థితుల నుండి, ప్రజాజీవితం నుండి తన కవితా వస్తువులను తీసుకున్నాడు. అందుకే వీరు చెప్పిన ప్రతి నీతి పద్యానికి ఒక ఉపమానం ఉంటుంది. ఆ ఉపమానాలు మలయమారుతాలు, చకోర పక్షులు, హిమవత్పర్వతా లాంటి ఎఱవు తెచ్చుకున్న పోలికలు కాదు. వేమన తన జీవితంలో కన్నవి, విన్నవి,

అనుభవించినవే. అందుకే వాటికి అంత సొగసు. వాటిని అందమైన ఆలువెలదులలో, తేటతెలుగు పదాలతో సమకూర్చిపెట్టాడు. ఉదాహరణకు చూడండి-

"ఉప్పు కప్పురంబు నొక్కపోలికనుండు
చూడ చూడ రుచుల జాడవేరు"

"గంగిగోవు పాలు గంటెడైననుచాలు
కడవెడైన నేమి ఖరముపాలు"

"నిక్కమైన మంచినీల మొక్కటి చాలు
తళుకు బెళుకు రాళ్లు తట్టెడేల"

ఇలాంటి పద్యాలెన్నో నైతిక జీవనానికి దారి చూపే మంచి గుణాలను కలిగించడానికి ఉపయోగపడతాయి.

సమాజంలో కొంతమంది సామాన్య ప్రజలు కనీస అవసరాలైన తింటానికి తిండి, కట్టుకోవడానికి బట్ట, ఉండటానికి ఇల్లు లేక నానా బాధలు పడుతుంటే మరికొంత మంది విగ్రహాల మీద డబ్బు ఖర్చు పెట్టడాన్ని కవి నిరసించాడు. మచ్చుకు చూడండి-

"రాతి బొమ్మల కేల రంగైన వలువలు / గుళ్లు
గోపురాలు కుంభములును
కూడు గుడ్డ తాను గోరునా దేవుడు"

అంటూ రాళ్లు తెచ్చి బొమ్మ చేస్తున్నారు. ఆ బొమ్మకు రంగురంగుల వస్త్రాలు కడుతున్నారు. దానికి గుడి కడుతున్నారు. గోపురాలు కడుతున్నారు. కానీ కూడు, గుడ్డ, దేవుడు కోరతాడా? అని ప్రశ్నించాడు. అంతే గాకుండా క్రీస్తు, బుద్ధుడు, గాంధీమహాత్ముల మార్గాలైన అహింసామార్గాన్ని వేమన ఎప్పుడో చెప్పాడు. ఉదాహరణకు

"చంపదగిన యట్టి శత్రువు తనచేత / చిక్కెనేని కీడు చేయరాదు
పొసగి మేలు జేసి - పొమ్మనుటే చాలు"

అనడం వల్ల వేమన మానవతావాదానికి పరాకాష్ఠ. భారతీయత అంటే ఇదే. శత్రువుకు కూడ హాని చేయ కూడదన్న మానవనీతి. వాడు శత్రువే, చంపదగినవాడే, చేతికి కూడ చిక్కినా వాడిని చంపితే వాడు మారేది ఉండదు. వాడిని వదిలేసి మేలు చేస్తే వాని మనసులో ఎంతో మధనం జరిగి అతనిలో మార్పు వస్తుంది. అతనిలో అంతర్గతంగా దాగి ఉన్న మంచిగుణాలు మేల్కొంటాయని వేమన ఆలోచనని చెప్పవచ్చు. ఇంకా కొన్నింటిని చూడండి-

"ఇనుము విరిగెనేని ఇనుమారు ముమ్మారు / కాచి యతుక నేర్చు కమ్మరీడు
మనసు విరిగెనేని మరియంట నేర్చునా?"

అంటూ ఎదుటి వారితో మనము మాట్లాడేటప్పుడు ఎంతో జాగ్రత్తగా ఆలోచించి మాట్లాడాలి. వారిని రెచ్చగొట్టే మాటలు, అవమానపరచే మాటలు, వ్యంగ్యమైన మాటలు, తూటాలాంటి మాటలు మాట్లాడరాదు. అలా మాట్లాడితే ఎదుటి వారి మనసు కష్టపెట్టి, వారిలో బాధను పెంచి, వారి మనసును శాశ్వతంగా విరిచేస్తామని కవి హెచ్చరించాడు.

"పిండములను జేసి పితరుల దలపోసి / కాకులకును బెట్టు గాడ్దెలారా
పియ్యి దినెడు కాకి పితరుడెట్లాయెరా?"

అనీ మొదలగు పద్యాలలో వేమన కర్మకాండల్ని నిరసించి మూఢ నమ్మకాలను హేతువాద దృక్పథంతో ప్రశ్నించాడు. ఇంకా మనకు పనికి వచ్చే ఎన్నో నగ్న సత్యాల్ని చూడండి-

"చెప్పులోని రాయి, చెవిలోని జోరీగ
కంటిలోని నలుసు, కాలిముల్లు
ఇంటిలోని పోరు ఇంతింతకాదయా"

అంటూ కుటుంబ కలహాలు భరించలేనివి. ఇతరులకు చెప్పుకోలేనివి. ఎంత ధనమున్నా, ఎంత అధికారమున్నా మనశ్శాంతి ఉండదు. ఇంటి వారందరూ అర్థం చేసుకుని సర్దుకుపోవాలి. ఒకరి మనోభావాలను మరొకరు

గౌరవించాలి. ఈ సత్యాన్ని వేమన ఎంతో సులభంగా, అర్థవంతంగా ఎప్పుడో వేమన తెల్పాడు. వేమన సాంఘిక జీవనంలోని అన్ని అంశాలను తన సాహిత్యంలో వస్తువులుగా స్వీకరించాడు. వాటితోపాటు వేమన కవిత్వంలో నిర్భీతి, నిర్మొహమాటం, హేతువాదం, వేదాంత, దళిత స్పృహ, వ్యంగ్య, హాస్య ధోరణులు కన్పిస్తాయి. మొత్తం మీద వీరు చెప్పిన పద్యాలు కటువుగా చెప్పినా కమ్మగా చెప్పినా మృదువుగా చెప్పినా మొత్తినట్లు చెప్పినా అవి మనకు ప్రామాణికంగా ఉన్నాయి. కాబట్టి ప్రజల నాలుకల మీద నిలువగలిగాడు. "సుకవి జీవించే ప్రజల నాలుకల యందు" అన్న కవి కోకిల జాషువా మాటలు వేమన విషయంలో అక్షర సత్యాలు. వేమన గురించి ఒక్క మాటలో చెప్పాలంటే సూర్య చంద్రులను చూడని వారు, వేమన పద్యం నోటికి రానివారు తెలుగునేలపై కన్పించరనడం అతిశయోక్తి కాదని చెప్పవచ్చు.

BHAVAVEENA
Vol. 18, Issue. 2, February 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

కులతత్వాన్ని కుర్చీబాడిచిన వేమన

– డా॥ కె. పుల్లారెడ్డి , తెలుగు శాఖ, యోగి వేమన విశ్వవిద్యాలయం, కడప.

ఉర్వివారికెల్ల నొక్క కంచము బెట్టి
కులము పాలయ జేసి పొత్తుగుడిపి
తలను చెయ్యి బెట్టి తగనమ్మజెప్పరా
విశ్వదాభిరామ! వినుర వేమ!

వేమన ప్రాచీన తెలుగుకవులలో ప్రజాకవిగా ఆధునిక కాలంలో ప్రసిద్ధుడయ్యాడు. ఆయన భారతదేశ చరిత్రలో మధ్యయుగం చివరి దశలో క్రీ.శ. 17వ శతాబ్దిలో తెలుగు నాట పుట్టాడు. నన్నయాది పూర్వకవుల కంటే భిన్నంగా ఆయన మౌలికమైన కవిగా నిలిచాడు. పురాణాలను అనువదించే పనికి పూనుకోకుండా తన సమకాలీన సామాజిక వాస్తవికతను, విమర్శనాత్మకంగా పద్యాలలో ప్రతిబింబించాడు. ఈనాటి పరిభాషలో చెప్పాలంటే వేమన క్రిటికల్ రియలిస్ట్. విమర్శనాత్మక వాస్తవిక కవి. సమాజంలో ప్రజల మధ్య తిరుగుతూ తన దృష్టికి వచ్చిన ప్రతి సామాజికాంశాన్ని ఆయన ప్రజల భాషలో, సులభశైలిలో ఆటవెలది ఛందస్సులో విమర్శిస్తూ పద్యాలల్లాడు.

వేమన తన కవిత్వంలో ఘాటుగా విమర్శించిన సామాజికాంశాలలో 'కులతత్వం' ప్రధానమైనది. వేమన సమాజంలో కనిపించే అహంకార, ఆధిపత్య శక్తులను కఠినంగా విమర్శించారు. కులతత్వాన్ని చీల్చిచెండాడాడు. అందులో భాగంగా అస్పృశ్యతా జాడ్యాన్ని తీవ్రంగా విమర్శించాడు. కులరహిత సమాజాన్ని ఆయన కోరుకున్నాడు. కులాన్ని సమాజంలోంచి తరిమికొట్టమని పిలుపునిచ్చాడు. 'ఉర్వివారికెల్ల' అనే పద్యంలో వేమన ఒక సౌభ్రాతృత్వంతో కూడిన మానవీయ, ప్రజాస్వామ్య సమాజ నిర్మాణం కోసం తాపత్రయపడ్డాడు. భారతీయ సమాజంలో కులం చాలా ప్రధానమైనది. దానిని నిర్మూలించడానికి చరిత్రలో చాలా ప్రయత్నాలు జరిగాయి. అలా ప్రయత్నించినవాళ్ళలో వేమన ఒకడు.

వేమనకు కులం పుట్టుక పట్ల సరైన అవగాహన ఉంది. కులాలన్నీ ఒకేసారి పుట్టాయనీ, వాటిలో ఎక్కువ తక్కువలు లేవనీ వేమన అభిప్రాయపడ్డాడు. కులాల ఎక్కువ తక్కువల పేరు మీద గొడవలు పడవద్దని ప్రజలకు ప్రబోధించాడు.

పరగ బొమ్మగుడ్డు పరికించి చూచిన
కులములన్ని యందు గూడబుట్టె
అందరొకటి గలయ నన్నదమ్ములె గదా
విశ్వదాభిరామ! వినుర వేమ!

జాగ్రత్తగా ఆలోచిస్తే, బ్రహ్మాండం అనే గుడ్డు నుండి కులాలన్నీ ఒకేసారి పుట్టాయి. అందువల్ల ప్రజలంతా అన్నదమ్ముల వంటివారు కదా! అని ఒక శాస్త్రీయమైన, ఆరోగ్యకరమైన ప్రతిపాదన చేశాడు వేమన. శ్రమవిభజన కోసం ఏర్పడిన కులాలు, తర్వాతి కాలంలో వంశపారంపర్య వ్యవస్థ ఏర్పడి, ఉచ్చనీచ భేదాలేర్పడి సమాజాన్ని నిచ్చెనమెట్ల సమాజంగా మార్చేశాయి. ఆ నిచ్చెనను కూల్చడానికి వేమన ఆధిపత్యవాదులకు బుద్ధి చెప్పాడు. ఆధునిక కాలంలో గురజాడ, గుర్రం జాషువ వంటి వాళ్ళు విశ్వజనీన సిద్ధాంతాలు చెప్పడంలో వేమన ప్రభావముంది. పనివిభజన కోసం ఏర్పడిన కులం, చివరికి పనివాళ్ళ విభజనగా మారిపోయిన తీరుపట్ల వేమన బాధపడ్డాడు. శ్రామికులను ఆధిపత్యవాదులు హీనంగా చూడటాన్ని నిరసించాడు.

కులము హెచ్చు తగ్గు గొడవలు పనిలేదు
సానుజాతమయ్యె సకల కులము
హెచ్చు తగ్గుమాట లెట్లెరుంగ గవచ్చు?
విశ్వదాభిరామ! వినుర వేమ!

కుల అహంభావంతో విర్రవీగే ఆధిపత్య కులాలవారికి వేమన వేసిన ప్రశ్న ఇది. ఈ ప్రశ్నకు ఇప్పటికీ ఎంతో

ప్రాసంగికత ఉంది. ఇవాళ జరుగుతున్న 'పరువు' హత్యలు, దళితులపైన జరిగే దాడులు చూస్తుంటే వేమన జనం మధ్య తిరుగుతూ ఈ ప్రబోధం చేస్తూనే ఉన్నాడని పిస్తుంది. వృత్తులలో ఎక్కువ తక్కువలు లేవు, వృత్తుల చుట్టూ అల్లుకున్న కులాలలో ఎక్కువ తక్కువలు లేవు అన్న వేమన సిద్ధాంతం శాస్త్రీయమైనది.

మన సమాజంలో కుల అసమానతే కాదు, ఆర్థిక అసమానత కూడా ఉంది. ఈ రెండే మన సమాజాన్ని నిరంతరం పిండి పొడిగా చేస్తున్నాయి. వేమన కులానికి, ధనానికి మధ్య ఉండే విడదీయరాని సంబంధాన్ని గమనించాడు. ఆధిపత్య కులాల వారి చేతిలో సంపద ఉంది. శ్రామిక కులాలచేతిలో శ్రమ మాత్రమే ఉంది. సంపద ఎవరి చేతిలో ఉంటే కులాలకు అతీతంగా, పెత్తనం వాళ్ళదేననే వాస్తవం కూడా వేమన గుర్తించాడు.

కులములేనివాడు కలిమిచే వెలయును
కలిమిలేని వాని కులము దిగును
కులముకన్న మిగుల కలిమి ప్రధానంబు
విశ్వదాభిరామ! వినుర వేమ!

గ్రామీణ భారతాన్ని లోతుగా అధ్యయనం చేసి వేమన చెప్పిన ఇలాంటి పద్యాలు, నేటి భారతాన్ని అర్థం చేసుకోడానికి కూడా పనికొస్తాయి. సంపద, ఉత్పత్తి, దాని ఫలితం అందరికీ అనీ, ఇందులో కుల అసమానతలు ఉండరాదని వేమన ప్రబోధించాడు.

వేమన గుణప్రాధాన్యవాది. కులాలకు అతీతంగా మనుషులు గుణసంపన్నులు, గుణ దరిద్రులుగా ఉన్నారని వేమన గుర్తించాడు. అన్ని కులాలలోనూ మంచి వాళ్ళు, చెడ్డవాళ్ళు ఉన్నారని గమనించిన వేమన మంచి వాళ్ళవైపు మొగ్గాడు.

గుణము గల్గువారి కులమెంచగా నేల?
గుణము గలిగెనేని కోటిసేయు
గుణము లేకయున్న గవ్వయు లేదు
విశ్వదాభిరామ! వినుర వేమ!

దుర్మార్గులు కానివారు ఏ కులంవారైనా సమాజానికి హాని జరుగదు. సన్మార్గులు కాని వారు ఏ కులం వారైనా సమాజానికి హానేనని వేమన ప్రబోధించాడు. ఒక కులం వాళ్ళంతా పవిత్రులు, గొప్పవాళ్ళు, ఇంకో కులంవాళ్ళంతా అపవిత్రులు, దుర్మార్గులు అనే యాంత్రిక అవగాహనను వేమన తిరస్కరించాడు. "మంచి చెడ్డలు మనుజు లందున" అన్న గురజాడకు మూలం వేమనలో ఉంది.

కుల అహంకారాన్ని, కుల అసమానతను నిర్ద్వంద్వంగా తిరస్కరించి కులనిర్మూలనకు పిలుపునిచ్చిన వేమన, కులవ్యవస్థలో బాగా అవమానింపబడిన, చితికిపోయిన దళితుల పక్షం వహించి, అస్పృశ్యతను చీల్చి చెండాడాడు. దళితులను అంటరానివారుగా చూచేవాళ్ళకు వేమన చాలా ప్రశ్నలు వేశారు.

మాలవాని నేల మహిమీద నిందింప
ఒడల రక్తమాంసమొకటి గాదె
వానిలోన మెలగు వానికులంబేది?
విశ్వదాభిరామ! వినురవేమ!

మాలలు, మాదిగలు, డక్కలి, మాష్టీలు మొదలైన పదులకొలది కులాల ఉపకులాలవారిని అంటరాని వారుగా ముద్రవేసి, ఊరికి దూరంగా పెట్టి, అన్ని పనులలో వాళ్ళ శ్రమను ఉపయోగించుకుంటూ, వాళ్ళను మాత్రం హీనంగా, నీచంగా చూచే అనాగరికత మీద వేమన వేసిన ప్రశ్న "ఒడల రక్తమాంస మొకటి గాదె?" అన్నది. ఇది వజ్రాయుధం వంటి ప్రశ్న. ఈ ప్రశ్నకు ఇంకా ప్రాసంగికత ఉంది. వేమన శాస్త్రీయమైన ప్రశ్నలే కాదు. మానవ శరీరంలోని రక్తమాంసాలకు కులం ఉన్నదా? అన్నది తార్కికమైన ప్రశ్న. కరోనా కాలంలో శారీరక దూరం పాటించమంటే, చూశారా! మేము చెప్పిన అస్పృశ్యతా సిద్ధాంతం ఇవాళ ప్రపంచానికి ఆదర్శమైంది అని ఒక కవి పద్యం రాసి చదివాడు. ఎంత అజ్ఞానంలో ఉన్నామో అనిపించింది. శారీరక దూరానికి అస్పృశ్యతకు తేడా తెలియని వారికి వేమన కళ్ళు తెరిపించే పద్యాలు చెప్పారు. అంతే కాదు, "వాని మాలయన్నవాడెపో

పెనుమాల" అని న్యాయమూర్తి లాగా తీర్పునిచ్చాడు వేమన. "బుద్ధి చెప్పువాడు గుద్దితేనేమయా?" అని వేమన అన్నట్లు, వేమన కులాధిపత్యం మీద సమ్మెట దెబ్బ కొట్టాడు.

వేమన అస్పృశ్యత మీద యుద్ధంలో పురాణ కథలను కూడా ఆయుధాలుగా ఉపయోగించుకున్నాడు.

మాదిగయ గానె మరితక్కువందురు
మాదిగ యిలసురుల మామగాదె
మాదిగకును బిడ్డ యన యరుంధతి గాదె
విశ్వదాభిరామ! వినుర వేమ!

దళితులలో ఒక భాగమైన మాదిగవాళ్ళను దళితే తరులు తక్కువగా చూస్తారు, ఒక మాదిగ దేవతలకు మామకాదా? మాదిగ బిడ్డ అరుంధతి కాదా? అన్నాడు వేమన. అరుంధతి మాతంగ అమ్మాయి అని, ఆమె బ్రాహ్మణుడైన వశిష్టుని భార్య అని పురాణం చెబుతున్నది. హిందూ వివాహాలలో తాళికట్టిన తర్వాత వేళపాళ లేకుండా అరుంధతీ నక్షత్రాన్ని చూపిస్తారు. అంత గౌరవం ఒక మాదిగమ్మాయికి ఇచ్చిన చోటనే, మాదిగలను తక్కువగా చూచి అవమానించడంలోని అసంబద్ధతను వేమన ప్రశ్నించాడు. నిజానికి ఇదొక కామన్‌సెన్స్ ప్రశ్న...

మనుషులను కులాల ఆధారంగా గౌరవించే, అవ మానించే దుర్మార్గం మీద వేమన కవిత్వ యుద్ధం చేశాడు. మనుషులు మానవ గుణాలు కోల్పోయి కులాల కుమ్ము లాటలలో కూరుకుపోవడాన్ని వేమన విమర్శించాడు. గుణం ముందు మనిషి కులం ఎందుకూ పనికిరాదని చెప్పాడు.

"మాదిగ యనవద్దు మారిగుణమొనరిన"

అని జాతికి బుద్ధి చెప్పాడు వేమన. అంతే కాదు అయన మంచిగుణములేక మరి ద్విజుడెట్లగు? అని కూడా ప్రశ్నించాడు. వర్ణవ్యవస్థను సృష్టించి, దానికి దైవ కర్తృత్వాన్ని అంటగట్టి అత్యధికులైన శ్రామికులను అవమానించే దుర్మార్గాన్ని వేమన భూస్వామ్య, రాచరిక యుగంలోనే తీవ్రమైన చర్చకు పెట్టాడు. అనేక ప్రశ్నలు సంధించాడు. అయినా మన సమాజంలో ఇంకా కుల తత్వం కొనసాగుతూనే ఉంది. కులవ్యవస్థలోని కుళ్ళునంతా వేమన తన పద్యాలతో శస్త్రచికిత్స చేసి వెలికితీసి సమాజగర్భాన్ని శుభ్రం చేయడానికి కృషి చేశాడు. నేటి కుల నిర్మూలనోద్యమకారులకు, కులవివక్ష వ్యతిరేక పోరాట కారులకు వేమన బాగా సహకరిస్తాడు. అందుకే వేమన ఈ నాటికీ అవసరం.

జాతులందు నెట్టి జాతి ముఖ్యము జూడ
ఎరుకలేక తిరుగనేమి గలదు?
ఎరుక గలుగు మనుజుడే జాతిగలవాడు
విశ్వదాభిరామ! వినుర వేమ!

ఆధార గ్రంథాలు

1. వేమన పద్యరత్నావళి - తాడంకి వెంకటలక్ష్మీ - నరశింహారావు (2005) - జె.పి. పబ్లికేషన్స్, అరండల్‌పేట, విజయవాడ.
2. విశ్వదాభిరామం - స॥ కట్టా నరసింహులు (2020) - రెడ్డి సేవాసమితి, ఎర్రముక్కపల్లి, కడప.
3. మన వేమన - అరుద్ర - వేమన ఫౌండేషన్స్, దోమలగూడ, హైదరాబాద్.
4. ప్రజాకవి వేమన - డా॥ ఎన్. గోపి - ఎన్. అరుణ, రాంనగర్, హైదరాబాద్.
5. లోకకవి వేమన - మరుపూరు కోదండరామిరెడ్డి - వేమన ఫౌండేషన్స్, దోమలగూడ, హైదరాబాద్.

BHAVAVEENA
Vol. 18, Issue. 2, February 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

కూచిపూడి నాట్యం – నవశకానికి నాంది – చింతా వెంకటరామయ్య పాత్ర

– కాజా వెంకట సుబ్రహ్మణ్యం, తెలుగు & ప్రాచ్య భాషా విభాగం, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నాగార్జుననగర్, గుంటూరు.

భూమిక :

సంగీతం, సాహిత్యం, నృత్యం వంటి సంప్రదాయ బద్ధమైన, పరంపరానుగతం ఐన ఏకళనైనా అందమైన మలుపు తిప్పినవాళ్ళు యుగకర్తలుగా చరిత్రలో నిలిచిపోతారు. ప్రపంచ వ్యాప్తంగా చూస్తే 19వ శతాబ్దం ఎన్నో నూతన ఆవిష్కరణలను చూసింది. ఎన్నో పరిశోధనలు జరిగాయి. కొత్త విషయాలు వెలుగు చూశాయి. ఎందరో మహానుభావులు ఉద్భవించి దేశ చరిత్రలను తిరగరాశారు. ప్రపంచం నూతన విషయాల వైపు ఆసక్తిగా ఎదురు చూసింది. దీనిని సాంస్కృతిక పునరజ్జీవనంగా, పారిశ్రామిక విప్లవంగా పెద్దలు పేర్కొన్నారు.రవీంద్రనాథ్ ఠాకూర్ చెప్పినట్లు జ్ఞానం అనేది ఇరుకు సందుల నుండి సార్వజనీనంగా మారింది. అన్ని విద్యలు అందరూ నేర్చుకోవటానికి అవకాశం లభించింది. సంఘ సంస్కర్తలు ఉద్భవించారు. తద్వారా అప్పటి దాకా ఉన్న సామాజిక పరిమితులు కొంతవరకు తగ్గుముఖం పట్టాయి.

ఈ ప్రభావం కళలపైన కూడ పడింది. కళాకారులు ప్రజలకు చేరువ కావటానికి కొత్త మార్గాలను అన్వేషించడం మొదలుపెట్టారు. ఆ పరిక్రమణలో భాగంగానే కూచిపూడి నాట్యప్రస్థానంలో కూడా మార్పులు వచ్చాయి. ఈ మార్పులకు మూల కారణమైన ముగ్గురు కూచిపూడి నాట్యత్రిమూర్తులుగా ప్రసిద్ధికెక్కారు. వారు చింతా వెంకటరామయ్యగారు, వెంపటి వెంకటనారాయణ గారు, వేదాంతం లక్ష్మీ నారాయణ శాస్త్రిగారు. వీరు ముగ్గురు మూడు భిన్న నాట్య ప్రక్రియలతో కూచిపూడి నాట్యం బహుళ ప్రచారం పొందటానికి పునాదులు వేశారు.

ఒక జానపదకళగా తక్కువ చూపు చూడబడిన ఈ కూచిపూడి నాట్యం శాస్త్రీయ సంప్రదాయకళగా స్వాతంత్ర్యానంతరం కేంద్ర సంగీత నాటక అకాడమీ చేత గుర్తింపు పొందింది. కూచిపూడి నాట్యాభివృద్ధికి 19వ శతాబ్ది పుర్వార్ధంలో పడిన పునాది కేంద్ర సంగీత నాటక అకాడమీ గుర్తింపుతో పరిపుష్టమైంది.

కూచిపూడి నాట్య త్రిమూర్తులు :

కూచిపూడి నాట్యం ప్రదర్శనలతో తాము బ్రతకటమే కాకుండా, తమ జీవితాధారమైన, పరంపరానుగతమైన కళను బ్రతికించడానికి కృషిచేసిన చింతా వెంకట రామయ్య, వెంపటి వెంకటనారాయణ, వేదాంతం లక్ష్మీ నరసింహశాస్త్రి గార్లను కూచిపూడి నాట్య త్రిమూర్తులుగా కళాజగత్తు గౌరవించింది. యక్షగాన ప్రక్రియకు నూతనత్వాన్ని కలిగించటం ద్వారా చింతా వెంకట రామయ్య కృతకృత్యులైతే, కలాప విద్యకు జన ప్రియత్వాన్ని కూర్చటం ద్వారా వెంపటి వెంకట రామయ్య గారు ప్రేక్షక హృదయ రంజకులైనారు. వ్యష్టినృత్యాంశ ప్రక్రియ ద్వారా వేదాంతం లక్ష్మీనారాయణశాస్త్రిగారు కూచిపూడి నాట్యాన్ని పెద్ద మలుపు తిప్పారని చెప్పవచ్చు. కూచిపూడి నాట్యం నేటి స్థితికి వీరు వేసిన తొలి అడుగే మార్గదర్శకమైంది. ఒక రకంగా చెప్పాలంటే కూచిపూడి నాట్యం లక్ష్మీనారాయణ శాస్త్రిగారి ముందు, శాస్త్రిగారి తరువాత అనే విధంగా మార్పు చెందింది. ఈ నాట్య త్రయంలో చింతా వెంకట రామయ్య కృషిని వివరించుకుందాం.

చింతా వెంకటరామయ్య :

వీరు 1860వ సంవత్సరంలో కూచిపూడి గ్రామంలో జన్మించారు. వీరి తల్లిదండ్రులు అరుంధతి, శివరామయ్య గార్లు. చిన్నతనంలోనే వీరి తండ్రిగారు చనిపోయారు. పెద్దన్నగారైన చింతా రత్తయ్య (చింతా వేంకటరత్నం)గారి వద్ద, యేలేశ్వరపు నారాయణప్పగార్ల వద్ద వీరు కూచిపూడి నాట్యాన్ని నేర్చుకున్నారు. తమ ఎనిమిదవ ఏటనే నాట్య ప్రదర్శనలిచ్చాడు.

అన్నగారి తరువాత చింతావారి మేళాన్ని నిర్వహించే

బాధ్యత వీరిపై పడింది. తాను నేర్చుకున్న భామ, గొల్ల కలాపాలను తన దగ్గర నేర్చుకునే శిష్యులకు కూలం కషంగా సులువైన రీతిలో నేర్పించేవారు. అన్నగారితో పలు ప్రదర్శనలు ఇవ్వటంతో మేళ నిర్వహణలో మెలకువలను నేర్చుకున్నారు.

పెక్కు సార్లు కలాపములు చూసిన ప్రేక్షకులకు వినోదార్థం. నూతనమైన ప్రక్రియను ప్రవేశపెట్టాలని వీరు నిరంతరం ఆలోచిస్తూ వుండేవారు. ఆ సందర్భంలో వీరు శ్రీ వేదాల తిరునారాయణాచార్యులు, శ్రీ రామానుజా చార్యులు రచించిన ప్రహ్లాద యక్షగానమునకు నాట్య పరికల్పన చేశారు. సంప్రదాయ పద్ధతిలో శ్రవణా నందకరమైన రక్తి రాగములను ఆయా రసములకు, పాత్రలకు తగిన విధంగా సంగీతాన్ని కూర్చుకున్నారు. హరి మాధవయ్యగారు సహాయ సహకారాలందించారు. శ్రీహరి చలపతి (హిరణ్యకశ్యప) వేదాంతం చలపతి (లీలా వతి) వెంపటి పరదేశి (ప్రహ్లాదుడు) ప్రధాన పాత్రలుగా అనేక ప్రదర్శనలిచ్చారు. ఆ రోజుల్లో ప్రహ్లాద యక్షగానము బహుళ ప్రజాదరణ పొందింది. అంతేకాక సమకాలీన కవులు తమ నవలల్లో కూచిపూడి వారి ప్రహ్లాద నాటకం గురించి రాశారు.

తరువాత వీరు రెండు చింతల చిదంబర కవి రచిం చిన "ఉషా పరిణయము", శ్రీ వల్లభనేని రామకృష్ణ కవి రచించిన "శశిరేఖా పరిణయము, గయ నాటకము", ఎనుగులూరి పాపరాజు రచించిన రుక్మాంగద చరిత్ర మొదలైన యక్షగానములను రంగప్రయోగం కోసం రూపొందించారు. ఆ రోజుల్లో వీరి రామనాటకం బహుళ ప్రచారం పొందింది.

వెంకట రామయ్యగారు చింతా వారి మేళానికి 1875లో తన పేరు మీదుగా "శ్రీ వెంకటరామ నాట్య మండలి" అని పేరు పెట్టారు. ఈ నాట్య మండలి ద్వారా ఎందరికో ఉచితముగా భరత విద్యను నేర్పారు. కూచిపూడిలో కాలికి గజ్జె కట్టిన వారిలో పలువురు వీరి వద్ద శిష్యరికం చేసినవారే. వీరిలో ప్రముఖులు వేదాంతం చలపతి, హరి చలపతి, బొక్కా సీతారామయ్య, మహంకాళి శ్రీరాములు, చింతా ఆదినారాయణ, చింతా కృష్ణమూర్తి, వేదాంతం రాఘవయ్య, పసుమర్తి కృష్ణమూర్తి, వెంపటి పెద సత్యం, మహంకాళి వెంకయ్య, వేదాంతం పార్వ తీశం, వెంపటి పరదేశి, పసుమర్తి సీతారామయ్య మొదలైనవారు ఎందరో ఉన్నారు.

వీరు అనేక సంస్థానాలలో తమ నృత్య విద్యను ప్రదర్శించారు. వీరు మూడు రాత్రులు పాటు ప్రదర్శించిన ప్రహల్లాద నాటకానికి ముగ్ధులై, నెల్లూరు పురప్రముఖులు వీరికి "కూచిపూడి యక్షగాన పితామహ" అనే బిరుదును, సువర్ణ ఘంటా కంకణాన్ని బహుకరించారు.

చింతా వెంకటరామయ్యగారు తనదైన ఒక ప్రత్యేక శైలిని కూర్చుకున్నారు. ప్రతి పాత్ర నర్తించే సమయంలో చరణములు అన్నీ అభినయించిన తరువాత ఆఖరి చరణము ముగింపులో స్వరములతోను జతులతోను నర్తించేలా రూపొందించేవారు. అంతేకాక చరణముల ముందు జతులను కూర్చి నర్తించేలా చేశారు. కీర్తన లేదా దరువు పూర్తయిన తరువాత స్వరములను కూర్చి తిశ్ర, మిశ్ర, ఖండ గతులలో ఆడించేవారు. ఈ విధంగా ప్రతి పాత్ర ప్రవేశ దరువు, వేద పఠనము, శ్లోకము, సూత్రధారి సంధివచనము తరవాత కూడా చేసేవారు.

యక్షగానములలో రెండు దృశ్యాల మధ్య విరామం కోసం యక్షగాన పాత్రధారికాని, సహాయ పాత్రలుగాని తప్పనిసరిగా ఒక వ్యస్త నృత్యాన్ని ప్రదర్శించటం వీరి ప్రదర్శనలో ప్రత్యేకత. వీరి సమయంలోనే "జ్యోతిర్నా ట్యము" అనే పేరుతో కాళ్ళ క్రింద పళ్ళెము, తలమీద కలశం (చెంబు)తో నర్తించటం మొదలైంది అని చెబు తారు. అంతేగాక వీరి యక్షగానాల్లో అందరూ పురుషులే పాల్గొనేవారు. 1932లో కూచిపూడి గ్రామంలో చింతా వెంకటరామయ్యగారి వద్ద విదేశాల నుండి వచ్చిన రాగిణిదేవి నాట్యం నేర్చుకున్నారు. కూచిపూడి నాట్యం నేర్చుకున్న తొలి మహిళా వీరేనని పలువురి అభిప్రాయం.

వీరి వృద్ధాప్యంలో "శ్రీ వెంకటరామ నాట్యమండలి" నిర్వహణ బాధ్యతను వీరి కుమారుడైన చింతా కృష్ణమూర్తిగారికి అప్పగించారు. వీరు 1949వ సంవత్సరం జనవరి ఆరవ తేదీన మరణించారు. (6-1-1949)

BHAVAVEENA
Vol. 18, Issue. 2, February 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

తెలుగు కథానికే వికాసం (1972-2010)

- రొసుకచ్చుల రమాదేవి, అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగు విభాగం, డా.బి.ఆర్.ఆర్. ప్రభుత్వ కళాశాల, జడ్చర్ల.

షార్ట్ స్టోరీ కూడా వివిధ సాహిత్య రూపాల్లో ఒకటి. పరిమాణంలో చిన్నదిగా ఉండే వచన రచన అది. పాఠకులకు రసానందాన్ని కలిగిస్తూ స్వయం సంపూర్ణతా, సమగ్రతా, సౌష్ఠవమూ మొదలైన లక్షణాలతో కనిపించే కథానిక గురించి పాశ్చాత్య రచయితలు ఎటువంటి అభిప్రాయాలు వెలిబుచ్చారో గమనించవచ్చు. హెచ్.జి.వెల్స్ అభిప్రాయం ప్రకారం "ఈ అభద్రతా భావమే కథానిక పుట్టుకకు ముఖ్యకారణం. సుప్రసిద్ధ కథా రచయిత హెచ్.ఇ.బేట్స్ "ఈ ఆందోళననూ, విశ్వాస రాహిత్యాన్నీ చిత్రించటానికి నవల కంటే, కవిత కంటే కథానిక చాలా మెరుగైన సాహిత్య ప్రక్రియ అని భావించాడు. అందుకే అతడు కథానికను "The form of the Present Moment" అని అభివర్ణించాడు. నవల సాధించలేని కొన్ని ప్రత్యేక కార్యాలను సాధించటానికి ఒక నిర్దిష్ట చారిత్రక దశలో పుట్టిన ప్రత్యామ్నాయ ప్రక్రియ (Alternate Genre) కథ. దీని పుట్టుకకు సాహిత్యేతరమైన సాంకేతిక, భౌతిక కారణాలు కూడా లేకపోలేదు.

జీవితంలోని ఒక ముక్కను తీసుకొని దానికి "వ్యక్తిత్వం" ఇవ్వాలన్న ఆకాంక్షలోంచి కథకు రూపం వచ్చింది. అందుకే కాబోలు వేలరీ షా అన్న విమర్శకురాలు "Short Story is a vision rather than a feeling". అన్నారు. ప్రసిద్ధ బ్రిటిష్ చిత్రకారుడు వాల్టర్ సికెర్ట్ చిత్రాలను చూసిన తరువాత వర్జీనియా ఉల్ఫ్ ఇలా అంది, "ఈ చిత్రాలను చూశాక కథలు అల్లకుండా ఉండటం కష్టం. కథ పుట్టుకకూ, స్వభావానికి సంబంధించిన ఈ చర్చను మనం హెచ్.జి.వెల్స్ అభిప్రాయంతో ముగించవచ్చు. The short story is not an accident-form it is a sign of the real sense of fleetingness and fragility. It means that existence is only an impression and perhaps, only an illusion. We have no instinct of anything ultimate and enduring beyond the episode.వెల్స్ అభిప్రాయంతో అందరూ ఏకీభవించనవసరం లేదు. అది సాధ్యం కాదు కూడా. అతని అభిప్రాయాన్ని గురించి లోతుగా ఆలోచించాల్సిన అవసరం మాత్రం ఉంది

Short Story deals with a single character, or a single event, or a single emotion. -Brande Matthews. కథానిక దీర్ఘంగా సాగిపోకుండా పొందికగా ఉండాలనీ అందులో దీర్ఘ సమాసాలు, వర్ణనలు అవసరం లేదని, పఠితకు సంభ్రమాశ్చర్యాదులు కలిగించే విచిత్ర సంఘటనలుండాలని, కథా గర్భంలో కరుణ రసోత్పాదకమైన సన్నివేశాలుండాలని, పాఠకుడు ఊహించని అద్భుతమైన మలుపుతో కథ ముగియాలని అగ్నిపురాణంలో ఉన్న ఒక శ్లోకాన్ని బట్టి తెలుస్తుంది. ఏది ఏమైనప్పటికి ఆధునిక తెలుగు సాహిత్యంలో కథానిక అనే పదాన్ని ఆంగ్లంలోని 'Short Story' అనే పదానికి సమానార్థకంగా వాడుచున్నారు. కథ అనేది కథానికకు పర్యాయపదం.

మధ్యతరం (లేదా) ఉజ్జ్వల దశ 1972-1990 :

1972-1990 మధ్య కాలంలోనే ప్రతిభావంతులైన కొత్తతరం రచయితలు ఎందరో వచ్చారు. వారిలో భూషణం, అల్లం శేషగిరిరావు, ఎన్.ఎస్. ప్రకాశరావు, సంగమనేని నారాయణ, కవకశర్మ, అల్లం రాజయ్య, బి.యన్.రాములు, పతంజలి, వివినమూర్తి, అర్నాద్, పాపినేని శివశంకర్, స్వామి, తుమ్మేటి రఘోత్తమరెడ్డి, జగన్నాధశర్మ, చక్రవేణు, చంద్రశేఖరరావు, పతంజలిశాస్త్రి, ఉమామహేశ్వరరావు, గంటేడ గౌరునాయుడు, జి.ఆర్. మహర్షి, నరేంద్ర, మహేంద్ర, ఓల్గా, సత్యవతి నిలదొక్కుకొని మంచి కథలు రాస్తూ ఉన్నారు. వాస్తవానికి వీరు రెండు తరాలకు చెందినవారు. వీరిలో కొందరు 1970కి ముందుగానే రచన ప్రారంభించినా 1970 తరువాతే

ఉత్తమరచనలు వచ్చాయి. కానీ విరమించినవారు విర మించగా మిగిలిన సీనియర్ రచయితలు ఈ కాలంలో (1970-90) చాలా కొద్దిసంఖ్యలో మాత్రమే మంచి కథల్ని రాయగలిగారు. ఈ విషయాన్ని స్పష్టంగా అర్థం చేసుకోవ టానికి నవీన్ సంపాదకత్వంలో వచ్చిన "తెలుగుకథ - 1960 - 85" (హైదరాబాద్ బుక్‌ట్రస్టు ప్రచురణ, 1991) మనకు ఎంతో దోహదం చేస్తుంది. 1985-90 మధ్య కాలంలో వచ్చిన కథలకు కూడా ఇలాంటి ప్రాతినిధ్య సంకలనం రావలసిన అవసరం ఉంది.

సమకాలీన కథా రచయితల్ని మన సౌలభ్యం కోసం మూడు తరాలుగా విభజించవచ్చు. మొదటితరం "సీని యర్ రచయితలు" 1950-60 దశకాలలో రచన ప్రారంభించారు. వీరిలో ముళ్ళపూడి, త్రిపుర, ఇచ్ఛాపురపు జగన్నాధరావు, సి. రామచంద్ర రావు, కల్యాణసుందరీ జగన్నాథ, అచంట శారదాదేవి లాంటివారు మునిపల్లె రాజు, భరాగో, మధురాంతకం రాజారాం, ఆర్.ఎస్. సుద ర్శనం, అబ్బూరి ఛాయాదేవి, భానుమతీ రామకృష్ణ, ఆర్. వసుంధరాదేవి ఈనాటికీ కథలు రాస్తున్నారు. 1972 నుండి 1993 వరకూ ఇరవై ఒక్క సంవత్సరాల పాటు కథలు రాయటం మానేసిన కాళీపట్నం రామారావు మళ్ళీ రచన ప్రారంభించాడు. ముళ్ళపూడి రాసిన "భగ్న వీణలూ-బాష్పకణాలూ" లాంటి హాస్యకథలూ, "జనతా ఎక్స్‌ప్రెస్" వంటి విషాద వ్యంగ్య రచనలూ ఈలోగా తెలుగులో కరువైపోయాయి. త్రిపుర అరుదైన మేధావి, రచయిత. అస్తిత్వవాదాన్ని సామాజిక వాస్తవికతతో అన్వయించటం, కథావస్తువును కథగా మలుచు కోవటంలో ప్రత్యేకశ్రద్ధ తీసుకోవటం, పాత్ర అంతరంగ బహిరంగ జీవితాలను చిత్రించటంతో ఆగిపోక - వాటి మధ్య ఉన్న సంబంధాన్ని సూచించటం కథా రచయితగా త్రిపుర ప్రత్యేకతలు. అతడు రాసిన "పాము", "చీకటి గదులు", "జర్కన్" వస్తువులో, రూపంలో తెలుగుకథ పరిధిని విస్తరింపచేసిన కథలు. కథనంలో నాజూకుతనా నికి ప్రాధాన్యం ఇచ్చిన రచయిత ఇచ్ఛాపురపు జగన్నాధ రావు. అతని సుజాతకథలు, వాతావరణ చిత్రణకూ, పాత్ర చిత్రణకూ ప్రాధాన్యతనిచ్చిన సి. రామచంద్రరావు "నల్ల తోలు", "వేలుపిళ్ళై"లాంటికథలూ యువతరం రచ యితలు తప్పకుండా శ్రద్ధగా చదవతగినవి. ఇల్లిందల సరస్వతీదేవిలో అక్కడక్కడ లీలగా తళుక్కుమన్న స్త్రీ పరివేదనను బలమైన కథావస్తువులుగా రూపొందించిన రచయిత్రి కల్యాణసుందరీ జగన్నాథ. ఆమె రాసిన "మాడంత డబ్బు", "చిరు చెమటలూ-చందనం", "అల రాస పుట్టిల్లు", "సాయంకాలే వనాంతే.." అన్న కథల్లో వస్తురూపాల సమన్వయం, అచ్చమైన తెలుగుతనం కనిపిస్తాయి. ఇలాంటి హృదయ సౌకుమార్యమే అచంట శారదాదేవి కథల్లో కూడా కనిపిస్తుంది.

మునిపల్లెరాజు రాసిన ''బిచ్చగాళ్ళజండా'', "అరణ్యంలో మానవయంత్రం"; భరాగో రాసిన "మీకూ కథలే ఇష్టం", "అశీర్షకం"; మధురాంతకం రాజారాం రాసిన "సర్కస్ డేరా", "కూనలమ్మ కోన", "స్వస్థానం"; ఆర్.ఎస్. సుదర్శనం రాసిన "కాలం తెచ్చినమార్పు", "మధుర మీనాక్షి"; బీనాదేవి రాసిన "రాధమ్మపెళ్ళి ఆగిపోయింది", "పెట్టుబడి"; అబ్బూరి ఛాయాదేవి రాసిన "సుఖాంతం", "ఆఖరికి ఐదు నక్షత్రాలు"; భానుమతీ రామకృష్ణ రచించిన "అత్తగారి కథలు", వసుంధరాదేవి "పెంజీకటి కవ్వల", "బ్రిడ్జికింద"-మనం పెద్దతరంగా భావిస్తున్న సీనియర్ రచయితల తెలుకుకథా సాహిత్యానికిచ్చిన విలువైన కానుకలు. ఎంతోకాలం తరువాత కా.రా. మళ్ళీ కథారచన ప్రారంభించినట్టే అరుదైన దృక్పథాలున్న త్రిపుర, సి.రామ చంద్రరావు, ముళ్ళపూడి వెంకటరమణ మళ్ళీ కథలు రాయటం ప్రారంభించాలని తెలుగు కథాభిమానులు ఆశించటంలో తప్పులేదు.

రెండవ తరానికి చెందిన రచయితల్లో శ్రీపతి - మంచుపల్లకి, అంత ర్వాహిని'; పెద్దిభొట్ల సుబ్బ రామయ్య-నీళ్ళు, ఏస్‌రన్నర్, కళ్ళజోడు; కేతు విశ్వనాథరెడ్డి - పీర్ల చావిడి, కూలిన బురుజు, గడి; భూషణం - కొండగాలి, పులుసు; అల్లం శేషగిరిరావు-వరుడు,

నరమేధం; పులికంటి కృష్ణారెడ్డి-కోటిగాడు, స్వతంత్రుడు, గొడు; కలువకొలను సదానంద-తాత దిగిపోయినబండి, రామదాసు చెర, ఇస్ ఝుండే కే నీచ; కవనశర్మ-దుష్టశిక్షణ, అమెఇల్లు; రాజా రాంమోహన రావు - అలవాటైపోతున్న, వరద, రాబందులనీడ; సింగమనేని నారాయణ - విముక్తి, అడుసు; డి. వెంకటరామయ్య - ఒక మరణం-ఒక చావు; సి.యస్.రావు -గుమ్మడి గింజలు, భస్మ సింహాసనం; సత్యవతి - గ్లాసు పగిలింది, మాఘ సూర్యకాంతి, టు హిమ్ విత్ లవ్ ప్రసిద్ధులు. వీరిలో రాంమోహనరావు, డి.వెంకటరామయ్య, సి.ఎస్.రావు జీవితం తెలిసినవారు. తెలుగు కథకు పునర్వికాసం ఉన్న ఈనాడు వీరు రచనను పునఃప్రారంభించటానికి తగిన సమయం.

"మూడవ తరానికి చెందిన రచయితల్లో ఎక్కువ మంది 1970 దశకంలో రచన ప్రారంభించారు. వీరిలో అల్లం రాజయ్య - మధ్యవర్తులు, నీల, మహాదేవునికల; పాపినేని శివశంకర్- మట్టిగుండె, లోయలూ శిఖరాలూ; వివనమూర్తి - పయనం-పలాయనం; స్వామి - నీడల ముడులు, సావుకూడు, వానరాలె; బి.యస్.రాములు - అడవిలో విన్నపాలు; పతంజలి-చూపున్నపాట, గాండేరం; వాడ్రేవు చిన వీరభద్రుడు -సుజాత; స్మైల్ -ఖాళీ సీసాలు, సముద్రం; ఓల్గా-రాజకీయకథలు ప్రముఖులు. వీరందరూ కూడా సమకాలీన జీవిత మూలాలలోకి వెళ్ళాలనీ, తమ తాత్వికదృక్పథం వెలుగులో- వాటిని వ్యాఖ్యానించాలనీ ప్రయత్నించారు.

ప్రస్తుతం (లేదా) మిశ్రదశ (1990-2010) వరకు: ఈనాటి యువతరాన్ని నాలుగవ తరంగా చెప్పుకోవచ్చు. వీరిలో చాలామంది 1980 దశకంలో రచన ప్రారంభించినవారు, లేదా రచనలో స్థిరపడ్డవారు. ఈ తరంలోని దిగ్గజాలు తుమ్మేటి రఘోత్తమరెడ్డి-ఉరి, జాడ, చావు విందు; బమ్మిడి జగదీశ్వరరావు- గతుకులు, వెలుగుదారి, వెతుకుదారి; ఎ.ఎన్.జగన్నాధశర్మ-పేగు కాలిన వాసన; వి.చంద్రశేఖరరావు-జీవని, గోర్కీపాత్ర, సరీసృపాలు; నరేంద్ర-కాకులూ-గద్దలూ, నాలుగుకాళ్ళ మండపం; మహేంద్ర - జర్తె, ఇంధనం; గంటేడ గౌరునాయుడు - ఏటిపాట, గెంజి మెతుకులు; జి.ఆర్. మహర్షి - వర్షం వచ్చింది, విధ్వంస దృశ్యం; దాదా హయాత్ - రెండణాల గుగ్గిళ్ళు. ఈ తరానికి చెందిన అత్యంత విషాద సంఘటన చక్రవేణు చనిపోవటం. చక్రవేణు గొప్ప జీవిత పరిశీలనా శక్తితో, నిశ్చితమైన సామాజిక భావజాల దృక్పథంతో రచన ప్రారంభించిన రచయిత. చాలా తక్కువగా రాసి చాలా ఎక్కువగా జిజ్ఞాసువుల దృష్టిని ఆకర్షించిన రచయిత.

కసాయికరువు, కువైట్ సావిత్రమ్మ, కన్నీటిధార' లాంటి గొప్ప కథల్ని రాసిన చక్రవేణు ముప్పైమూడు ఏళ్ళ వయసులోనే కనుమరుగై పోవటం తెలుగుకథకు లోపమే. నాలుగైదు దశకాలలో రచన ప్రారంభించిన నాలుగైదు తరాల రచయితలు ఇప్పుడు మన కథాసాహిత్య రంగంలో కలిసి మెలిసి కృషి చేస్తున్నారు. పైతరాల నుంచి కింది తరాలు మాత్రమే కాక, కింది తరాల నుంచి పైతరాలు కూడా నేర్చుకుంటున్నాయి. సీనియర్ రచయితల నుండి జూనియర్ రచయితలు శిల్పానికి సంబంధించిన మెలకువల్ని నేర్చుకుంటుంటే, జూనియర్ రచయితల నుంచి సీనియర్ రచయితలు కొత్త వస్తువుల్ని స్వీకరించటం నేర్చుకుంటున్నారు.

తొలితరం కథకులకు సాహిత్య పత్రికలే వేదికలు. అవి కూడా ఒకటో రెండో వుండేవి. పదికాలాలు నిలవకుండా కనుమరుగై పోతుండేవి. వాటిని ప్రారంభించినవారూ, పెట్టుబడి పెట్టి నడిపినవారూ స్వయంగా సాహితీవేత్తలు. వారికి వ్యాపార దృష్టి లేదు. ఆ రోజుల్లో వెయ్యి కాపీలు అచ్చేస్తే ఎక్కువ. పాఠకులు కూడా తక్కువే. అయితేనేం వారు మేధావి వర్గాని చెందినవారు. వారి ఆలోచనా పరిధికి, అభిరుచులకు ధీటుగా రాసారు, సెభాష్ అనిపించుకున్నారు, అవి ఇప్పటికీ నిలిచాయి. రెండోతరం కథకులు వచ్చేసరికే వ్యాపార పత్రికలు ప్రారంభమయ్యాయి. అయినా వాటి సంపాదకులు ఉత్తమాభిరుచిగల సాహితీవేత్తలు కావడం వలన, ఇంకా ఇప్పటికి సాహిత్య పత్రికలు కనుమరుగు కాకపోవడం

వలన, ప్రచురణ కర్తలు నవలలతోపాటు కథాసంకలనాలు ప్రచురిస్తూ వుండడం వలన అచ్చవుతోన్న వంద కథల్లో ఒకటైనా మంచికథ వుంటూ వచ్చింది. మూడోతరం కథకులు వచ్చేసరికి అక్షరాస్యత పెరిగి, పత్రికల సంఖ్య, పాఠకుల సంఖ్య, రచయితల సంఖ్య ఎక్కువైనమాట నిజమేకాని వెయ్యి కథల్లో ఓ మంచికథని వెతుక్కోవలసి వస్తోంది. ప్రేక్షకుల అభిరుచిని సొమ్ము చేసుకోవడానికి ఇప్పటి సినిమాలు పోటీ పడుతున్నట్టు పాఠకుల అభిరుచిని సొమ్ము చేసుకోవడానికి పత్రికలు పోటీపడుతున్నాయి. కొత్తగా అక్షరాస్యులైన పాఠకుల మానసిక స్థితిని తేలికగా లోబరచుకొనే హింస, సెక్సు ఒకవైపు; అంధ విశ్వాసాలు, అశాస్త్రీయ ఆలోచనా ధోరణుల అబద్ధాలు మరోవైపు తెలుగు నవలతోపాటు తెలుగు కథనీ చుట్టు ముట్టేశాయి. కథలనిండా అర్థం పర్థంలేని హత్యలు, అకారణ హింసలు, రేప్‌లు, అశాస్త్రీయ పునర్జన్మలు, విభూతి బాబాల అబద్ధాల మహత్యాలు యివే.

సంఘంలో యివన్నీ వున్నప్పుడు ఆ సంఘానికి ప్రతిబింబంగా సాహిత్యం వుండటంలో తప్పేమిటని ప్రశ్నించే వాళ్ళు లేకపోలేదు. సంఘంలో కనిపిస్తున్న వాటికి కార్య కారణ సంబంధాలు వుంటాయి, ముందు వెనుకలు వుంటాయి. కేవలం కథ కోసమే యిప్పుడు రచయిత హత్య చేయిస్తున్నాడు, రేప్ చేయిస్తున్నాడు, మితిమీరిన శృంగారాన్ని వొలకబోస్తున్నాడు, వైవాహిక జీవితాన్ని బూతు చేస్తున్నాడు. అలాగే అశాస్త్రీయ అసంబద్ధ మంత్ర తంత్రాల్నీ, హేతుబద్ధంకాని జన్మబంధాల్నీ సాహిత్యంగా చలామణి చేస్తున్నాడు.

ఇది యిప్పటి తెలుగు కథని ఆవరించుకుని వున్న చీకటి కోణం. నిజానికి వెనుకటి తరం రచయితల్లో చాలా మంది ఆర్థిక సూత్రాల జోలికి పోకుండా, సమాజంలోకి తొంగిచూడకుండా, వ్యక్తిగత ప్రేమలు, అనుబంధాలు చుట్టూరా పరిభ్రమించినా వారి కథలవల్ల సమాజానికి పెద్దగా జరిగిన కీడేమీ లేదు. పైపెచ్చు అత్యద్భుతమైన ప్రతిభని ప్రదర్శించి, ఉత్తమ సాహితీ విలువలను ప్రతిష్ఠించి, ఆణిముత్యాలవంటి కథల్ని అందించినవారు ఎందరో వున్నారు. శిల్పానికి, శైలికి ప్రాధాన్యమిచ్చి కొత్త పోకడలు పోయారు. కథనంలో వర్ణనల్లో కొత్తకొత్త ప్రయోగాలుచేశారు. వట్టి సాహిత్య విలువలతోనే తెలుగు కథని ముందుకు తీసుకుపోయారు. అందువల్ల వారికి వర్గదృక్పథంలేదని చెప్పి, వారి ప్రతిభని విస్మరించడం జరగలేదు.

అప్పట్లో కథకుల్ని శుద్ధ కథకులు, సామాజిక కథకులు అని రెండుగా వర్గీకరించారు. ఇప్పుడు యింకో వర్గం వచ్చి చేరింది, పతన కథకులు అని. ఈ మూడో కథక వర్గమే యిప్పుడు తెలుగు సాహితీ క్షేత్రాన్ని ఏలుతోంది. పత్రికలు వీరికి పాపులర్ కథకులని గౌరవప్రదమైన లేబిల్‌ని అతికించాయి.

''ఈనాడు వెల్లువలా ముంచెత్తుతోన్న యీ కథా సాహితీ స్రవంతిలో మునుగీతలు కొట్టే పాఠకుడ్ని వొడ్డుకు చేర్చే బాధ్యత ప్రగతిశీల ఆలోచనలు గల సాహితీ సంస్థల మీదా, రచయితలమీదా వుంది. ఆ పని యిప్పుడిప్పుడే మొదలయ్యిందనడానికి దాఖలాలు కనిపిస్తున్నాయి. ఇటీవలికాలంలో ఉత్తమాభిరుచులు గల పాఠకుల సమావేశాలు, గోష్ఠులు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున జరగడం ఏ యేడాదికాయేడాది పత్రికల్లో వెలువడుతున్న అనేకానేక కథల్లోంచి ఉత్తమమైనది ఎంపికచేసి అద్భుతంగా అచ్చువేసి, ఏ మాత్రం వ్యాపార దృక్పథం లేకుండా సరసమైన ధరలకు, పాఠకులకు సంకలనాలుగా అందించడం ప్రచురణకర్తలు ముందుకు రాకపోయినా కథకులే తమ కథల్ని బృహత్సం పుటాలుగా వెలువరించడం, విశ్వవిద్యాలయాలలో ముందు తరాల కథకుల మీద పరిశోధనలు జరపడానికి అనుమతించడం-యివన్నీ తెలుగు కథకు మంచిరోజులు వస్తున్నాయనడానికి నిదర్శనాలు అని శీలా వీర్రాజు అన్నారు''.

ఇది స్థూలంగా తెలుగుకథా పరిణామం. తెలుగు కథా సాహిత్యంలో చాలామంది కథలు రాస్తున్నారు. వారి

నందర్నీ పరామర్శించటం ఇక్కడ వీలుకాదు. ఈ అధ్యాయంలో ప్రసిద్ధ కథకులను, వారి దృక్పథాన్ని వ్యాఖ్యానించడమైంది. అయితే మూడు, నాలుగు తరం కథకులను తరువాత అధ్యాయాలలో పరిశీలించడం జరుగుతుంది. నాలుగు దశల్లో కథల్ని, కథకుల్ని వివరించడమైంది. ఇది ఇటీవల కాలంలో తెలుకు కథా సాహిత్యంలో తెరుచుకున్న నూతన ద్వారాలు, కథా వస్తువుల్లో వైవిధ్యం పెరగటం, రచయితల్లో కథాశిల్పంపట్ల శ్రద్ధ కలగటం, గోప్యత ఒక ప్రధాన శిల్ప పద్ధతిగా రూపొందించటం, శక్తి కలిగిన పది పదిహేనుమంది రచయితలు రంగంలో ఉండటం తెలుగు కథకు గొప్ప భవిష్యత్తునే సూచిస్తున్నాయి. లేదంటే లబ్ధ ప్రతిష్టలు తమను తామే అనుకరించుకోవటమూ, యువతరం రచయితలు తమ రచననూ, చదువునూ చూసి సంతృప్తి పడటమూ, మానుకోవటం అవసరం. రచయిత జీవితానికే కాదు, సాహిత్యానికి కూడా నిత్య విద్యార్థిగా ఉండకపోతే అతనిలో ఎదుగుదల ఆగిపోతుంది. అతడు ఊబిలాంటి ఆత్మ సంతృప్తిలో కూరుకుపోతాడు. ఈ రెండు ప్రమాదాలనుంచీ తప్పించుకొని తెలుగుకథ ఉజ్జ్వలంగా ముందుకు సాగుతున్నది.

BHAVAVEENA
Vol. 18, Issue. 2, February 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

గత చరిత్రకు దర్పణం అలంపూర్ దేవాలయం

– ఐ. విందవ్రోసిని దేవి, తెలుగు అధ్యాపకురాలు, కె.వి.ఆర్.ప్రభుత్వ మహిళా కళాశాల(స్వ.ప్ర), కర్నూలు.

భారతదేశ ఔన్నత్యానికి కీర్తిపతాకలుగా నిలిచేవి దేవాలయాలు. భారతీయ సంస్కృతీ సంప్రదాయాలను తరాతరాలుగా,అవిచ్చిన్నంగా ఒకతరం నుంచి మరొక తరానికి అందిస్తూ,దేశ సంస్కృతి విచ్చిన్నం కాకుండా కాపాడే శక్తి దేవాలయాలదేననడం అత్యుక్తి కాదు. భారతీయ శిల్పకళా వైభవాన్ని నలుదిశలా పరివ్యాప్తం చేయడంలో దేవాలయాలదే ప్రధాన పాత్ర. దేవాలయాల నేపథ్యంలోనే సనాతన ఆచారాలు, సంప్రదాయాలు నిరాటంకంగా కొనసాగుతున్నాయనడం సత్యదూరం కాదు. ఒక్కమాటలో చెప్పాలంటే భారతీయ చరిత్రా, సంస్కృతుల ప్రతిబింబాలు దేవాలయాలు. సాంస్కృతిక కేంద్రాలు దేవాలయాలు. నాగరికతకు పట్టుగొమ్మలు దేవాలయాలు. భారతీయ సనాతన ధర్మానికి ప్రతి రూపంగా నిలిచే దేవాలయాలే భారతీయఆత్మ కు ప్రాణ భూతాలు.

దేశంలో అన్ని రాష్ట్రాల్లో దేవాలయాలు దర్శనమిస్తాయి. తెలంగాణ రాష్ట్రంలో చారిత్రిక ప్రాధాన్యం కలిగిన అనేక దేవాలయాలను చూడవచ్చు. పూర్వం తెలంగాణ ప్రాంతాన్ని తెలంగాణా, త్రిలింగము మొదలైన పేర్లతో పిలిచేవారు. తెలంగాణ అనే పదం మధ్యయుగాల నుండే సాహిత్యంలో కనిపిస్తుంది.తెలంగాణ లేక తెలంగాణము అనే పదాలు తెలుగు ఆంగ్లము అనే పదాల కలయిక వల్ల ఏర్పడినవి. అనగా తెలుగు వారి దేశము అని అర్థం. త్రిలింగ అనే పదాన్ని ముస్లిం చరిత్రకారులు వ్యాప్తిలోనికి తెచ్చారు. ప్రాచీనకాలము నాటి ఇక్కడి ఆలయాలపై బాదామీ చాళుక్యులు, కళ్యాణీ చాళుక్యులు వాస్తుశైలి ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. పై రాజులు కర్ణాటక కేంద్రంగా పరి పాలన చేసినందున తెలంగాణ ప్రాంతము వారి రాజ్యాలకు తూర్పున పొడిగించబడిన భూభాగం. అందు వల్ల వారి వారి నిర్మాణ శైలి కూడా పూర్తిగా ప్రతిఫలించ లేదు. కొన్ని ఆలయాల నిర్మాణంలో బాదామీ, కళ్యాణీ చాళుక్యుల వాస్తుశైలితో పాటూ తెలంగాణా ప్రాంతంలోని ప్రాంతీయ శైలి కూడా కలగలసి కనిపిస్తుంది. తర్వాత కాలంలో హనుమకొండ రాజధానిగా తెలంగాణ ప్రాంతాన్ని పాలించిన కాకతీయ రాజులు నిర్మించిన ఆలయాలు పై శైలికి భిన్నంగా నిర్మించబడ్డాయి.. రాష్ట్రకూట రాజులకాలంలో ఇక్కడ కొన్ని ఆలయాలు నిర్మించారు. వారి నిర్మించిన ఆలయాలలో అజంతా, ఎల్లోరాల శైలి కూడా కనిపిస్తుంది.

బాదామీ చాళుక్యుల కాలంలో ఆలయాలను ఒకే చోట సమూహంగా, ఆలయాల సమాహారంగా నిర్మించే వారు. ఇందుకు అలంపూరు దేవాలయమే నిదర్శనం. చాళుక్యుల,కాకతీయుల నిర్మాణ శైలి క్రీ.శ.7వ శతాబ్ధం నుండి క్రీ.శ 1726 వరకు(కాకతీయ రాజ్యపతనం) ఒకే విధంగా ఉన్నది.

తెలంగాణలోని దేవాలయాలు ప్రధానంగా శిలా నిర్మితాలు. ఇక్కడి ప్రాంతం కొండ, గుట్టలతో, నిండి ఉన్నందున, విస్తారంగా శిలలు లభిస్తున్నందున, భారత దేశంలో చాలా ప్రాంతాలలో ఇటుక, సున్నపు రాయితో ఆలయాలు నిర్మించారు. కానీ ఇక్కడ శిలలకే ప్రాధాన్యం ఇవ్వడాన్ని గమనించవచ్చు. స్థానికంగా లభించే శిలలతోనే ఆలయాలు నిర్మించారు. వరంగల్లు, పాలంపేట, నలండ ప్రాంతాలలో కఠినమైన గ్రానైట్ శిలలను ఆలయాల నిర్మాణాలకు ఉపయోగించారు. అలంపూర్, కరీంనగర్, నగునూరు ప్రాంతాలలో ఎర్రని ఇసుక రాయిని ఉప యోగించారు. ఆయా ప్రాంతాలలో స్థానికంగా లభించే శిలలనే ఉపయోగించి నిర్మించుట సులభము. శలా ఖండాలను దూర ప్రాంతాలకు తరలించే పని ఉండదు.

కాబట్టి ఖర్చు తక్కువ. కఠిన శిలలతో నిర్మించాలంటే శిల్పులు ఎక్కువ శ్రమ పడాల్సివాస్తుంది.ఎక్కువ సమయాన్ని వినియోగించాలి. అదే మెత్తని శిలలైతే శిల్పులు శిల్పులు ఆలయాలకు కావలసిన ఆకృతులను శిల్పాలను సులభంగా నిర్మించగలరు. మౌర్య, శాతవాహన, ఇక్ష్వాకుల కాలంలో మృదువైన, మెత్తని శిలలను వినియోగిస్తే పల్లవులు, కాకతీయుల కాలంలో కఠినమైన నల్లరాయి ని ఉపయోగించారు. భారతదేశం లోని ఇతర ప్రాంతాలలో నిర్మించినట్లుగానే తెలంగాణాలో కూడా దేవాలయ నిర్మాణానికి ప్రత్యేక స్థలాలను ఎన్నుకున్నారు. ముఖ్యంగా నదీతీరాలలో, విశాలమైన జలాశయాల సమీపంలో నిర్మించారు. చాలా ఆలయాలను గుట్టలపైన కొండదరులపై నిర్మించారు. దేవాలయ దర్శనానికి వచ్చే భక్తులకు నీటి సౌకర్యం ఉండాలి. అందుకే నీటి వనరులు బాగా ఉన్న నదీతీరాలలో ఆలయాలను నిర్మించారు. జలాశయాల సౌకర్యము లేని చోట ఆ లోటును పూరించాలంటే భక్తులను ఆకర్షించే కొండదరులను ఎన్నుకున్నారు.

అలంపూర్ :

తెలంగాణలో పేర్కొనదగిన ప్రాచీన దేవాలయాలలో అలంపూర్ ను మొదటగా పేర్కొనాలి. అలంపూర్ మహబూబ్‌నగర్ జిల్లాలో ఒక తాలుకా కేంద్రం. ప్రస్తుతమిది మండల కేంద్రంగా అసెంబ్లీ నియోజకవర్గంగా ఉంది. హైదరాబాదు నుండి కర్నూలుకు వెళ్ళే రహ దారిలో రహదారికి ఎడమవైపున సుమారు 15 కిలోమీటర్లల్లోనూ, రైల్వేస్టేషనుకు సుమారు 8 కిలోమీటర్ల దూరంలో అలంపూర్ ఉన్నది.కొంతకాలం కిందటి వరకు పూర్తిగా శిధిలమైన పరిసరాలను ఏ మధ్య కాలంలో శ్రద్ధతీసుకొని బాగుచేస్తున్నారు. బాదామీ చాళుక్యులకాలంలో ఈ పట్టణం మిక్కిలి ప్రాధాన్యత సంతరించుకున్నది. ఇది నవబ్రహ్మ ఆలయాల సముదాయము. జోగులాంబ ఇక్కడ ప్రధాన దైవతము. ఆ దేవత పేరు మీదనే ఈ మధ్య జోగులాంబ గద్వాల జిల్లా ఏర్పడి కొంత ప్రాముఖ్యత సంతరించుకున్నది.ఒకప్పుడు చారిత్రకంగా మిక్కిలి ప్రసిద్ధి చెందింది. అనేక దేవాలయాలు, ఆయా దేవాలయాల పరిసరాలలో అనేక శిధిల శాసనాలు కనిపిస్తున్నవి. ఇవి నాటి ప్రాచీనతను చెప్పకనే చెపుతున్నవి. ఒకప్పుడు సువిశాలమైన, సుసంపన్నమైన ఆలంపూర్ పరిసరాలు చాలావరకు శ్రీశైల జలాశయాల్లో మునిగి పోయినవి. శ్రీశైల జలాశయం నిండితే ఆలంపూర్ ప్రాంతం పూర్తిగా మునిగపోతుంది.ఆ ప్రమాదం నుండి ఈ ప్రాంతాన్ని రక్షించుట కొరకు శ్రీశైలజలాశయం పట్టణంలోనికి రాకుండునట్లు బలమైన ,విశాలమైన గోడను రాయి, సిమెంటుతో నిర్మించారు.

నవబ్రహ్మ ఆలయాలను విశాలమైన ప్రహరీ గోడల మధ్య నిర్మించారు.అలంపూరుకు దక్షిణదిశలో సుమారు కిలోమీటరు దూరంలో "పాపవినాశిని" తీర్థమున్నది. ఇక్కడ నవ బ్రహ్మ దేవాలయాలకంటే భిన్నమైన రీతిలో నిర్మింబడిన దేవాలయ నముదాయము ఉన్నది. అలంపూర్ తుంగభద్రానదికి పశ్చిమదిశలో ఉన్నది. ఈ ప్రాంతాన్ని దక్షిణకాశిగా దక్షిణవారనాశిగా పిలుస్తారు. కాశీ నగరం గంగానది ఒడ్డున ఉంటే అలంపూర్ తుంగభద్రా నది ఒడ్డున ఉన్నది. రెండు నదులతీరాలలో కూడా 64 స్నానఘట్టాలున్నవి. (ప్రస్తుతం తుంగభద్ర) శ్రీశైల జలాంతర్భాగమైన స్నానఘట్టాలు చాలావరకు కనుమరుగైనవి. కాశీలో శ్రీవిశ్వేశ్వరుడు ప్రధాన దైవమైతమైతే, అలంపూర్‌లో బాలాబ్రహ్మేశ్వరుడు ప్రధాన దైవం.అక్కడ శ్రీ విశాలాక్షి ప్రధాన దేవతైతే ఇక్కడ జోగులాంబ ప్రధాన దేవత. ఈ విధంగా రెండు తీర్థరాజములకు సమానమైన పోలికలు చాలా ఉన్నందున దీనిని దక్షిణకాశిగా పిలవడము సమంజసమే. దీనిని శ్రీశైక్షేత్రానికి పశ్చిమ ద్వారంగా భావిస్తారు.

అలంపూరును వివిధ కాలాలలో భిన్నమైన పేర్లతో పిలిచినట్లుగా శాసనాల వల్ల తెలుస్తుంది. అవి అలంపుర, హతమపుర, అలంపూర్, ఆణమ్‌పూర, అలంపురి మొదలైనవి. స్థలపురాణాలలో అలంపూర్ ను హేమలా

పురిగా పేర్కొన్నారు. అలంపూర్ ప్రాంతాన్ని వివిధకాలాలో బాదామీ చాళుక్యులు,కళ్యాణి చాళుక్యులు, రాష్ట్ర కూటులు, కాకతీయులు ,విజయనగర రాజులు వరుసగా పాలించి ఇక్కడి దేవాలయాలను అభివృద్ధి చేశారు. నవ బ్రహ్మ ఆలయాలను బాదామీ చాళుక్యుల కాలంలో నిర్మించారు. అలంపూర్ సమీపంలోని పాపవినాశిని క్షేత్రము తదితర ప్రాంతాల ఆలయాలను రాష్ట్రకూట రాజుల, కళ్యాణి చాళుక్యుల పరిపాలనా కాలంలో నిర్మించారు. ఇక్కడ లభించిన ప్రాచీన శాసనాలలో చాలావరకు బాదామీ చాళుక్యుల కాలంలోనివి. తుంగభద్రా నదికి పశ్చినదిశలో విశాలమైన కుడ్యపరివేష్టితమైన స్థలములో నవ బ్రహ్మ ఆలయాలు నిర్మింబడ్డాయి. ముఖ్యమైన బాలబ్రహ్మేశ్వర ఆలయం ఈ స్థలం మధ్యలో ఉన్నది. దీనిని బ్రహ్మేశ్వర క్షేత్రమనీ , పరుశరామ క్షేత్రమని కూడా పిలుస్తారు.

అలంపురం అష్టాదశ శక్తిపీఠాలలో ఐదవ శక్తిపీఠంగా పేరుగాంచింది.పూర్వకాలంలో శ్రీ జోగులాంబ దేవి కొరకు ప్రత్యేక ఆలయముండేదని, కాలక్రమంలో అది భూమట్టమైనదనీ తెలుస్తుంది. అందువలన బాల బ్రహ్మేశ్వర స్థామివారి ఆలయంలోనే క్రీ.శ.2005 లో జోగులాంబాదేవి విగ్రహాన్ని ప్రతిష్టించారు. 6వ శతాబ్ధం నుండి 12 వ శతాబ్ధం వరకు భారతీయ వాస్తు శిల్పాలలో కలిగిన పరిణామాలను ఇక్కడ గమనించవచ్చు.వైదికములును అన్ని ప్రధాన మత శాఖలకు, అంతశ్శాఖలకు సంబంధించిన దేవీ, దేవతామూర్తులను ఇక్కడ చూడవచ్చు. నవబ్రహ్మ ఆలయాలు బాదామీ చాళుక్యులకాలంలో నిర్మించబడినప్పటికీ, అంతకు పూర్వమే అక్కడ కొన్ని నిర్మాణాలు ఉన్నట్టుగా తెలుస్తుంది. శాతవాహనుల కాలం నాటి నాణెములు,ఇటుకలు లభించడం వలన ఈ ఊహ బల పడుతుంది.

కొంతకాలం కిందట కంచికామకోటి పీఠాధిపతి ఇక్కడకు వచ్చి జోగులాంబ అమ్మవారిని మంత్రపూరిత జలంతో అభిషేకించారని అప్పటి నుండి ఈ దేవత మహిమ మరింత పెరిగిందనీ ప్రజలు చెప్పుకుంటారు.

నవబ్రహ్మ ఆలయాలు :

1) బ్రహ్మాలయం :

ఈ ఆలయనిర్మాణం వినయాదిత్యుని కాలంలో 7వ శతాబ్ధి చివరలో నిర్మించబడినట్లు శాసనాల ద్వారా తెలుస్తుంది. ఆలంపుర్‌లోని ఆలయాలన్నింటిలో కళాత్మక మైనదని దీని ప్రాధాన్యతను తెలుపుతుంది. దీని ముఖ ద్వారం తూర్పువైపున ఉన్నది. ఈ ఆలయం గోడలు తదితర భాగాలలో అనేక పురాణ గాథలకు చెందిన మూర్తులు చెక్కబడినవి.

2) తారక బ్రహ్మాలయం :

దీని ముఖ ద్వారం తూర్పువైపున తెరుచుకుంటుంది. మిగితా ఆలయాలకు భిన్నంగా ఈ ఆలయం దక్షిణాది వాస్తు శైలిలో నిర్మించబడింది.ఇది నేడు నామరూపాలు లేకుండా అదృశ్యమైంది.

3) బాల బ్రహ్మాలయం :

ఇక్కడి దేవాలయాల సముదాయంలో దీనికి ఎంతో ప్రాముఖ్యత ఉన్నది. ఈ ఆలయాన్ని జోగులాంబ ఆలయంగా పిలుస్తున్నారు. ఇక్కడి శ్రీ జోగులాంబ దేవికి నిత్య పూజలు జరుగుతున్నాయి. ఈ ఆలయంలో గోడలు మున్నగువాటిపై అనేకమంది శైవ దేవీ దేవతల విగ్రహాలు చెక్కబడినవి. ఈ ఆలయమునకు ఎదురుగా ఉన్న మండపంలో 4 శిరస్సులతో ఉన్న బ్రహ్మ దర్శనమిస్తాడు. ఇటువంటి విగ్రహాలు ఇక్కడ తప్ప మరెక్కడా లేవు.

4) పద్మ బ్రహ్మ ఆలయం :

ఇది స్వర్గ బ్రహ్మాలయంతో సాటి వచ్చే శిల్ప సుశోభితమై ఉన్నది.

5) కుమార బ్రహ్మాలయం :

ఈ ఆలయం యొక్క గోడలు, ద్వారబంధాలపై చక్కని శిల్పం చెక్కబడి ఉన్నది.

6) గరుడ బ్రహ్మాలయం :

దీని నిర్మాణాన్ని పద్మబ్రహ్మాలయంతో పోల్చవచ్చు.

7) అర్క బ్రహ్మాలయం :

ఈ శివాలయం దాదాపు శిధిలావస్థలో ఉన్నది.దీని పైకప్పును నిర్మించిన దాఖలాలు లేవు.

8) విశ్వ బ్రహ్మాలయం :

దీని గోడలు స్వర్గ బ్రహ్మ ఆలయము గోడల వలెనే ఉన్నవి. అనేక పురాణ గాథలకు సంబంధించిన పాత్ర లను ఈ ఆలయ గోడలపై చెక్కబడిన వరహావతార ఘట్టం, నరసిమహావతారమ, దక్షిణామూర్తి, గంగా వతరణము మొదలైనవి వాటిలో కొన్ని.

9) వీర బ్రహ్మ ఆలయం :

ఈ ఆలయ నిర్మాణంలో చెప్పుకోదగిన ప్రత్యేకతలు ఏమీ లేవు. ఇతర ఆలయాల వలెనే ఉన్నది. ఇవే కాకుండా ఆలంపూర్‌లో మరిన్ని ఆలయాలను చూడవచ్చు. అవి. నృసింహాలయం, సూర్యనారాయణ మూర్తి ఆలయం, ఇవేకాకుండా పాపవినాశి తీర్థంలో కూడా 20 ఆలయాలు ఒకేచోట ఉన్నాయి. కాలక్రమంలో వాటిని ఆదరించేవారు కానీ, దర్శించేవారు కానీ లేక శిధిలస్థితికి చేరుకొంటున్నవి.

అలంపూర్‌లో ఉన్న మరో ప్రత్యేకత మ్యూజియం. ఇందులో విలువైన శిల్పాలతో పాటూ శిధిల విగ్రహాలు, భిన్నమైన శాసన శిలలు లెక్కకు మిక్కిలిగా ఉండి యాత్రికులకు ఆనందాన్ని కలిగిస్తున్నాయి.

ఆధార గ్రంథాలు :

1. భారతీయ వాస్తు శిల్పం - డా. వి. కామేశ్వరరావు.
2. ఆంధ్రదేశ చరిత్ర సంస్కృతిబి.ఎన్.శాస్త్రి.
3. తెలంగాణ చరిత్ర - సంస్కృతి - రాష్ట్ర అవతరణ ఉద్యమాలు - అడపా సత్యనారాయణ, ద్యావనపల్లి సత్య నారాయణ.
4. పాలమూరు జిల్లా దేవాలయాలు - కపిలవాయి లింగమూర్తి.
5. మన ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు - శ్యామలాదేవి, నాగేశ్వరరావు.
6. Temples of South india

BHAVAVEENA
Vol. 18, Issue. 2, February 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

స్త్రీల పాటల్లో భక్తి

– ఖి. శ్రీదేవి, పరిశోధక విద్యార్థి, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, తిరుపతి.

జగత్తునే జగన్మాతగా భావించిన సమాజం మనది. తొలి గ్రంథమైన వేదాన్ని వేద మాతగా పిలుచుకొన్నాం. భూమిని భూమాత అన్నాం. నీటిని గంగా మాత అన్నాం. గోవును గోమాత అంటున్నాం. మాతృరూపి సమాజం మనది. ఈ మాతృభావనే కుటుంబ వ్యవస్థకు మూలధార మయింది. కుటుంబం అనేది ఒక శరీరం. ఈ శరీరంలోని సర్వాంగాలు తమ తమ బాధ్యత నిర్వర్తిస్తాయి. దాని వల్ల శరీరమనే కుటుంబం వికసిస్తుంది. ఈ కుటుంబంలో స్త్రీ పురుషులకు సమాన బాధ్యతలుంటాయి. పైగా స్త్రీకి అపూర్వ గౌరవ స్థాన మిచ్చింది ఈ దేశం.

సంస్కార పరిమళ పునీత. భారతీయ మహిళ. ఈ దేశం కొరకు, ధర్మం కొరకు, జాతి కొరకు చైతన్య శీలురై శ్రమించిన మహిళలను ఎవ్వరూ మరువలేరు. ఇక కుటుంబ వికాసానికి, వ్యక్తిలో సంస్కారాలు నాటడానికి తమ బాధ్యతగా ధర్మంగా భావించిన వారు కోట్లానుకోట్ల మంది ఉన్నారు.

భారతీయ జీవన విధానంలో ఏ ఆచారం పాటించినా, ఏ సంప్రదాయం అనుసరించినా, ఏ పండుగ జరుపు కున్నా, అందులో భౌతిక ప్రయోజనం, మానసిక అనుభూతి, ఆధ్యాత్మికతత్వం అనే మూడు కోణాలుం టాయి.

ఆధ్యాత్మిక జీవనం, ధృక్పథం, శైలి ఆలోచనా సరళీ బహుముఖీనం. అది కళలు, సాహిత్యం, సంగీతం వంటి స్వరూపంగా అభివ్యక్తమౌతుంది.

భారతదేశం వేదాలకు, పురాణాతిసాసాలకు పుట్టినిల్లు, దీనిలో మన మహర్షులు ప్రతి పర్వదినానికి ఒక ప్రాశస్త్యాన్ని సూచించారు. అందులో భాగంగా గృహస్థ ధర్మంలో ఆధ్యాత్మిక ఉన్నత భావనకోసం పురుషులకు, స్త్రీలకు కాలానుగుణంగా వ్రతాలు, నోములు, పూజలు నిర్దేశించబడ్డాయి. అందులో ప్రత్యేకించి ఇష్టా కామ్యాల కోసం శ్రావణ, కార్తీక, మాఘ మాసాల్లో పలు వ్రతాలు చెప్పబడ్డాయి.

ఆయా వ్రతాలు, ఆయా సందర్భాల్లో ఆ సంబంధిత దేవతలను పూజించే విధానంతోపాటు వ్రత మహిమలను తెలుపు కథలను గేయ రూపాల్లో పద్యాలు, పాటలను మహర్షులు తెలియపరచారు. ప్రతి పాటలో అర్థవంతమైన మన జీవన విధానం ఏ విధంగా పూజించాలి? ఏ విధంగా జీవించాలి అని మహర్షులు చెప్పారు.

అమ్మవారి పాట :

పల్లవి : పొద్దు పొద్దున్న తేచే - నా అమ్మవారు
పొద్దున్న లేచేనే - నా అమ్మవారు
తొలికోడి కూయంగ - నా అమ్మవారు
తొలిజామున లేచి - నా అమ్మవారు

అంటూ సాగే ఈ భక్తి పాటలో అమ్మ ఒడిని పూజించు టకు ఉదయాన్నే మనం లేస్తూ అమ్మవారిని కూడా మేల్కొలుపుచున్నాము అని అర్థం అవుతుంది.

గౌరమ్మ పాట :

శ్రీలక్ష్మి నీ మహిమలు ॥గౌరమ్మ॥
చిత్రమై తోచునమ్మ ॥గౌరమ్మ॥

భారతీదేవిలై బ్రహ్మ కిల్లాలివై
పార్వతి దేవివై పరమేశురాణివై
పరగ శ్రీలక్ష్మి వయిన గౌరమ్మ
భార్యవైతివి హరికిని ॥శ్రీలక్ష్మి॥

అమ్మవారిని వివిధ రూపాల్లో భక్తితో కొల్వటం కనబడుతుంది.

ఈ పాటల్లో మన భారతీయ సంస్కృతి, సంప్రదాయం తెలియజేస్తుంది. ఈ పాటల్లోనే అత్తవారింటికి వెళ్తున్న

నూతన వధువు, అత్తగారింట్లో ఎలా మసలుకోవాలి? భర్త, అత్త మామలను ఎలా చూసుకోవాలి? ఎలా ఇల్లును చక్క బెట్టుకోవాలి? వచ్చిన వ్యక్తులతో ఎలా మెలగాలి అని పాటల్లోని సారాంశం తెలుపుతుంది.

చతుర్విధ ఆశ్రమ ధర్మాల్లో గృహస్థాశ్రమం ఉత్తమోత్త మైనది. గృహస్థాశ్రమానికి కేంద్ర బిందువు గృహి, అందుకే మన భారతీయ ధర్మశాస్త్రాలు, గృహస్తులు ఆచరించాల్సిన ఆచార ధర్మాలను గృహస్థాశ్రమ ధర్మాలలో స్త్రీ, పురుషు లకు పూజలు, నోములు, వ్రతాలుగా మన పూర్వీకులు నిర్దేశించారు.

అందరూ ప్రత్యేకంగా గృహిణులకోసం నోములని వ్రతాలు చేయాలని గృహస్థు ధర్మాలు చెబుతున్నాయి. స్త్రీ సౌభాగ్యం కోసం, సత్సాంతనం కోసం, ఆయుర్ధాయం కోసం, ఐశ్వర్యం కోసం ఎన్నో రకాల ధర్మాలను సూచిం చారు. అందులో ఎన్నో రకాల పాటలను, పద్యాలను వారి వారి మాండలిక భాషల్లో పాడుకొంటూ ఆ దేవుడిని పూజిస్తుంటారు.

ముగింపు :

సాహిత్యంలో పాటది ప్రత్యేకమైన స్థానం. మనిషి యొక్క సుఖదుఃఖాలను ఆసరాగా చేసుకొని నీడలాగా వెన్నంటి వచ్చేదే పాట. ఈ పాటకు చదువు సంధ్యలతో పని లేదు. స్పందించే హృదయం, బిడియపడని మనస్థత్వం ఉంటే చాలు. మనం పనిలో నిమగ్నమై ఉన్నపుడు నోటి వెంట పాట వస్తుంది. పాట సంకల్పి తంగా ఉంటుంది. కాలక్రమంలో వాటి ప్రసిద్ధి, నాణ్యతను బట్ట వాటికి లిఖిత సాహిత్యంలో స్థానం లభిస్తుంది.

ఆధార గ్రంధాలు :

1. క్షేత్ర సందర్శన
2. భారతీయ మహిళ - కసిరెడ్డి వెంకట రెడ్డి
3. జానపద గేయాలు -శ్రీమతి వి. అరుణ సుబ్బారావు.

BHAVAVEENA
Vol. 18, Issue. 2, February 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

జాషువాను ఆకట్టుకొన్న పిరదౌసి

– డా॥ డి. యువశ్రీ, సహాయాచార్యులు, తెలుగు అధ్యయన శాఖ, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, తిరుపతి.

"కవినిఁకన్న తల్లి గర్భంబు ధన్యంబుబీ
కృతినిఁ జెందువాఁడు మృతుఁడు గాఁడుబీ
పెరుగుఁ దోటకూర విఖ్యాత పురుషులుబీ
కవిని వ్యర్థజీవిగాఁ దలంత్రు".

తమ్మిచూలి కేలుఁదమ్మిని గలనేర్పు
కవి కలంబునందుఁ గలదు గాన
నీశ్వరత్వ మతనికే చలామణి యయ్యెబీ
నిక్కువముగఁ బూజనీయుఁడతఁడు.

ఈ పద్యాలు రెండూ గజనీమహమ్మద్ చేత జాషువా చెప్పించాడు. ఇది కవిని గురించి చక్రవర్తి వెలిబుచ్చిన అభిప్రాయం మాత్రమే కాదు, ఒక కవిపట్ల జాషువా ఏర్పరచుకొన్న అభిప్రాయం కూడా. ఈ నమూనా పిరదౌసికి, జాషువాకూ కూడా వర్తించడం గమనార్హం.

॥శ్లోకం॥ "విద్వానేవ విజానాతి
విద్వజ్జన పరిశ్రమం
నహివంధ్యా విజానాతి
కుర్వీం ప్రసవ వేదనామ్"

అన్నట్లు ఒక కవి మాత్రమే కవిని గుర్తించగలడు. అతని అంతరంగాన్ని కూలంకషంగా అవగతం చేసుకోగలడు. ఈ నేపథ్యంలోనే జాషువా పిరదౌసిని గుర్తించాడు. అర్థం చేసుకొన్నాడు. అతని చేత ఆకర్షితుడయ్యాడు. ఎక్కడో ఎప్పుడో చదివిన పిరదౌసి కథ జాషువాను కదిలించింది. అంతరంగ తరంగాలను పైకుబక జేసింది. పర్యవసానంగా 'పిరదౌసి' కావ్యం రూపుదిద్దుకొంది.

'పిరదౌసి' కావ్యంలో 3 ఆశ్వాసాలున్నాయి. ఇందులో పద్యాలు ఎంతో హృద్యంగా వున్నాయి. కావ్యమంతటా పిరదౌసి వృత్తాంతమే పరివ్యాప్తమై వుంది. దగాపడిన కవులకు ప్రతినిధిగా పిరదౌసి ఈ కావ్యంలో కనిపిస్తాడు. కవిలోక కంఠస్వరం మొత్తం పిరదౌసి గొంతులో ప్రతిధ్వనిస్తుంది. కనకాభిషేకం చేయించుకొన్న కవిసార్వభౌముడు పుట్టిన గడ్డలోనే నవయుగ కవి చక్రవర్తి కూడా ప్రభవించాడు. శ్రీనాథ కవి వైభవానికంటే పిరదౌసి కవి దైన్యం జాషువాను ఆకర్షించింది. గుండెను పిండివేసింది. చిన్నప్పటి నుంచి ఇడుములు పడుతున్న అతని అనుభవాలు కూడా అక్షర రూపాన్ని ఆశించినట్టున్నాయి. అందువల్ల పిరదౌసిలో సైతం తనలో చూసుకోవడానికి ప్రయత్నించాడు. కృతకృత్యుడయ్యాడు. బాధలో లభించే ఆనందం ఈ కావ్యంలో జాషువాకు లభించి వుంటుంది. జాషువా దర్శించిన పిరదౌసిని మనం కూడా దర్శించి సహానుభూతిని పొందడం ఎంతయినా అవసరం.

గజనీమహమ్మద్ భారతదేశం మీద 18 సార్లు దండయాత్ర చేశాడు. సోమనాథ దేవాలయం వంటి దేవాలయాలను కొల్లగొట్టాడు. భారతదేశంలోని రత్నరాశులను, ధనాన్ని కొల్లగొట్టించుకొని వెళ్ళాడు. భారతీయులు పవిత్రంగా భావించే గంగానదిలోనే తన నెత్తుటి కత్తిని కడిగించాడు. భారతీయుల పవిత్ర దేవాలయాలు గజనీలోని మసీదుల గోడలుగా రూపాంతరం చెందాయి. ఈ అంశాలను జాషువా చక్కగా పూనగుచ్చినట్టు తెలియజేశాడు.

॥సీ॥ బంగారు నాణెముల్ బస్తాల కెత్తించి
మదపుటేన్గుల మీఁదఁబదిలపరచి
లేఖితపచ్చల నేరి గోతాలఁగుట్టించి
లొట్టిపిట్టల మీద దిట్టపఱచి
కురువిందమణులను కుంచాలఁ గొలిపించి
పరువుడెద్దుల బండ్లపై నమర్చి
మొలక వజ్రముల జాలెలఁబోసి కూర్పించి
గుఱ్ఱాల మూఁపులఁ గుస్తరించి
పదియు నెనిమిది విజయరంభల వరించి
గాంగజలమున నెత్తుటి కత్తి గడిగి

సర్వము హరించి హిందు దేశంబు విడిచి
గజనీమామూదు గజనీకి గదలిపోయె.

దీని ద్వారా గజనీమహమ్మద్ వ్యక్తిత్వాన్ని ఆవిష్కరించేందుకు ప్రయత్నించాడు జాషువా. ఇటువంటి క్రూరుడు పిరదౌసికి ఏవిధంగానూ ఉపయోగపడడనే అంశాన్ని ముందుగానే ధ్వనింపజేసినట్టయ్యింది.

గజనీమహమ్మద్ తన విజయానంతరం ఒకరోజు కొలువు చేశాడు. భారత విజేతగా తాను సాధించిన ఘనతకు తానే మురిసిపోయాడు. తన కీర్తిని అక్షరం చేయాలనుకొన్నాడు. అక్షర బద్ధం చేసేందుకు తగిన కవిని అన్వేషించాడు. సుప్రసిద్ధ పారశీక కవి పిరదౌసి అతని దృష్టికి వచ్చాడు. వెంటనే పిలిపించాడు. ప్రశంసించాడు. తన వంశ చరిత్రను, తన చరిత్రను కావ్యంగా మలచమని కోరాడు. దానికి ప్రతిఫలంగా పద్యానికొక బంగారు నాణెం ఇస్తానని బరోసా ఇచ్చాడు. అల్లా మీద ఒట్టుపెట్టాడు. జరిగిపోయిన కాలాన్ని, చరిత్రను పదికాలాలపాటు నిలపగలిగే శక్తి కవికి మాత్రమే వుంటుందన్నాడు.

క్షణము గడచిన దాని వెన్కకు మఱల్ప
సాధ్యమే మానవునకిలా చక్రమందు?
దాఁటిపోయిన యుగముల నాఁటి చరిత
మరలఁ బుట్టింపఁ గవియ సమర్థుఁడగును.

ఇలా చెప్పడం ద్వారా చక్రవర్తి కవిని ఉబ్బింప జూశాడు. తన పబ్బం గడుపుకోజూశాడు.

చక్రవర్తి తనపట్ల జూపిన ఆదరణకు పిరదౌసి పరవశించాడు. నూతనోత్తేజాన్ని, ఉత్సాహాన్ని పుంజుకొన్నాడు. కవులకు గానీ, రచయితలకు గానీ ప్రోత్సహించే వాళ్ళు కావాలి. ఆలంబనగా నిలిచేవారు కావాలి. అప్పుడే వాళ్ళకి నూతనోత్సాహం కలుగుతుంది. కృషి శోభిస్తుంది. ఇదే పిరదౌసి విషయంలో కూడా జరిగింది.

జాషువా తన నివాసాన్ని తూసు పట్టణం నుంచి గజనీకి మార్చాడు. చరిత్రను తెలియజేసే శాసనాలను పరిశీలించాడు. ప్రాచీన గ్రంథాలను తిరగవేశాడు. విషయ సేకరణలో తలమునకలయ్యాడు. ఆ తర్వాతనే కావ్య రచనకు ఉపక్రమించాడు.

॥సీ॥ పారసీక గ్రంథభండారముల నెల్ల
గదలించి తీయని పదములేరి
వ్యంగ్యవాచ్యార్థ మహాంబోనిధానంబుఁ
దరచి ముత్యములు రత్నములుఁ గూర్చి
లలితంబులైన యలంకారముల నెల్లఁ
బొరలించి మేలైన సరకు లెత్తి
దిరసెనపుంబూవు కరణి ముద్దులుగారు
శయ్యావిలాసంబు సంతరించి

శాసనములన్ని పరికించి సకల రాజ
చరితలం దింత సత్యంబు జాఱనీక
ఆర్య సన్నుత షాహనామాభిధాన
భాసుర గ్రంథరచన కుపక్రమించె.

చారిత్రక కావ్యాలను గానీ, నవలలను గానీ రాసేటప్పుడు ఎంతో శ్రద్ధతో విషయ సేకరణ చేయాలని జాషువా ఇక్కడ ధ్వనింపజేశాడు. విషయ సేకరణలోని మెలకువలను కూడా పరోక్షంగా ప్రస్తావించాడు.

పిరదౌసి మిక్కిలి శ్రద్ధతో కఠిన పరిశ్రమ చేసి పగలనక రాత్రనక 30 సంవత్సరాలు తీవ్ర కృషి చేశాడు. ఈ కాలంలోనే పిరదౌసి మూడేళ్ళ కుమారుడు మరణించాడు. ఆ బాలుడి మరణం కూడా ఆ మహాకవి కృషిని ఆటంక పరుపలేకపోయింది. ఎట్టకేలకు 60 వేల పద్యాలతో 'షానామా' గ్రంథం తయారయ్యింది. పిరదౌసి గజనీ మహమ్మద్ కొలువులో ఆ పద్యాలను మూడు మాసాల పాటు చదివి వినిపించాడు. తన కవిత్వ సౌందర్యాన్ని చక్కగా ఆవిష్కరించాడు. సభలో వున్న సాటి కవులు దాన్ని మెచ్చుకొన్నారు. పిరదౌసి, రాజు ప్రసన్నుడయినట్టే భావించి ఇంటికి వెళ్ళిపోయాడు.

గజనీ మహమ్మద్ చెప్పిన మాట ప్రకారం 60వేల బంగారు నాణెలను పిరదౌసికి ముట్టజెప్పవలసి వుంది. అయితే సుల్తాను మాట తప్పాడు. బంగారు నాణెలకు బదులు వెండి నాణెలు పంపాడు. తనకు లభించే

బంగారు నాణెలతో జీవితాన్ని హాయిగా వెళ్ళదీయాలను కొన్న పిరదౌసికి గట్టి ఎదురు దెబ్బే తగిలింది. మనసు విలవిలలాడింది. రాజు చేసిన మోసాన్ని జీర్ణించుకోలేక పోయాడు. రాజును అధిక్షేపించాడు. రాజుపట్ల తన కేర్పడిన క్రోదాన్ని వెళ్ళగక్కాడు.

॥సీ॥ ఓ సుల్తాను మహమ్మదూ! కృతక వి
ద్యుద్దీపముల్ నమ్మి యా
శాసౌధంబును గట్టికొంటి నది ని
స్సారంపుటాకాసమై
నా సర్వస్వము దొంగిలించి నరకా
నం గూల్చిపోయెన్ వృథా
యాస ప్రాప్తిగ నిల్చినాఁడ నొక దు:
ఖాక్రాంత లోకంబునన్.

కవి తనపట్ల క్రోదాన్ని ప్రదర్శించాడని తెలుసుకొన్న సుల్తాను ఆగ్రహోదగ్రుడయ్యాడు. అతన్ని అంతం చేసి రమ్మని రాజభటులను ఆదేశించాడు. రాజభటులు అశ్వారూఢులై పిరదౌసి పనిపట్టేందుకు బయలుదేరారు. సుల్తాను కొలువులోని వారు రాజు దుర్నయాన్ని దుయ్య బట్టారు. కీడు మూడిందని సంశయించారు.

॥సీ॥ పాపము పండెనో కవిని
బట్టి వధింపఁదలించినాడు భూ
మీపతి బాసఁదప్పి యుప
మింపఁగరాని కృతఘ్నుఁడౌర! యా
శోపహతిన్గరం బుడుకు
చున్న కవీంద్రుని వేఁడి రక్త ధా
రాపతనం బమంగళ క
రం బనుచుండిరి ధర్మతత్పరుల్.

ఆ సమయంలో కొలువులో వున్న ఒక వ్యక్తికి జాలి కలిగింది. రాజు దుర్మార్గాన్ని ఓర్చుకోలేకపోయాడు. కవికి ముప్పు తప్పించాలనుకొన్నాడు. హుటాహుటిని వెళ్ళి పిర దౌసికి రాజు దురాలోచనను తెలియజేశాడు. ఈ వార్త విన్న వెంటనే పిరదౌసికి భయం కలుగలేదు. బాధా కలుగలేదు. చిరునవ్వే పొటమరించింది. తన స్పందనను మసీదు గోడ మీద రాశాడు.

॥సీ॥ "కృతి యొక బెబ్బులింబలె శ
రీర పటుత్వము నాహరింప, శే
షితమగు నస్థిపంజరము
జీవలవంబున నూఁగులాడఁగా,
బ్రతికియుఁజచ్చియున్న ముది
వగ్గు మహమ్మదు గారి ఖడ్గదే
వతకు రుచించునా? పరిభ
వ వ్యధ యింతట నంతరించునా?
మృత్యముల కిక్కయైన సముద్రమునను
బెక్కుమాఱులు మున్కలు వేసినాఁడ:
భాగ్యహీనుఁడ మృత్యమ్ము వడయనయితి
వనధిబీ నను మ్రింగ నోరు విచ్చినది తుదకు."

నమాజుకు వచ్చే నాగరికులు రాజు వైఖరిని అర్థం చేసుకోగలరని విశ్వసించాడు. అభద్రతా భావం అతన్ని వెంటాడింది. గజనీ నగరంలో తనకు భద్రత లేదని పించింది. తన స్వస్థలమైన తూసు పట్టణానికి వెళ్ళడం శ్రేయస్కరమనిపించింది.

భార్యతోనూ, కుమార్తెతోనూ కలిసి పిరదౌసి గజనీ నగరం విడిచాడు. దుర్గమ మార్గంలో ప్రయాణం సాగిం చాడు. ఒకవైపు రాజభటులు వస్తారేమో అన్న భయం. మరోవైపు అడవి జంతువులు ఆహారిస్తాయేమో అన్న అనుమానం. రాత్రంతా ప్రయాణం. కంటికి కునుకు లేదు. గాఢాంధకారం అలుముకొన్న అడవిలో ప్రయాణం.

ఎట్టకేలకు పిరదౌసి తన స్వస్థలం తూసుపట్టణం చేరుకొన్నాడు. ముదిఒగ్గుగా కాలం గడపసాగాడు. రాజు చేసిన వంచన అతని హృదయాన్ని కెలుకుతూనే వుంది. "చింతా సమంనాస్తి శరీర శోషణం" అన్నట్లు చింత అతని ఆరోగ్యాన్ని దహించి వేసింది. మృత్యువు అతనికి నిరంతర విశ్రాంతి ప్రాయమైంది.

రాజుకు సామంతులో, మరెవరో తన అకృత్యాన్ని అవగతమయ్యేట్టు చెప్పారు. గజనీ మహమ్మద్ తన తప్పు

తెలుసుకొన్నాడు. పశ్చాత్తాపడ్డాడు. 60 వేల బంగారు దీనారాలు ఒంటెలకెత్తించి పంపించాడు. తూర్పు దిక్కు నుంచి ధనం తూసు పట్టణంలో ప్రవేశించింది. పిరదౌసి పార్థివదేహం పడమటి గవినిగుండా స్మశాన భూమికి వెళ్ళింది. రాజభటులు ఆ ధనాన్నంతా పిరదౌసి ఇంటికి చేర్చారు. దాన్ని స్వీకరించమని పిరదౌసి కుమార్తెను ప్రార్థించారు. తన తండ్రి మరణానికి కారణమైన ఆ ధనం తీసుకోవడానికి పిరదౌసి కుమార్తె నిరాకరించింది. భటులు ఈ సంగతి రాజుకు చెప్పారు. పిరదౌసి మరణం రాజు మనసును బాగా కలచి వేసింది. పిరదౌసి కుమార్తె వైఖరి అతన్ని హతాసుణ్ణి చేసింది. ఆ ధనంతో పిరదౌసి పేరుతో తూసుపట్టణంలో ఒక సత్రశాల నిర్మించాడు. దాని శిథిలాలు ఇప్పటికీ వున్నాయి.

తెలుగు కవి తనను ఆకర్షించినా పారశీక కవికి కూడా తెలుగు రంగునే పులిమాడు. ఈ కావ్యం చదువుతున్నంత సేపూ పిరదౌసి అన్యుడుగా మనకు గోచరించడు. మన వాడు గానే మనసులో చరిస్తాడు. స్వభావమూ, సుఖమూ, దు:ఖమూ, మానవీయ సంబంధాలు, మానవతా విలువలు ఎక్కడైనా ఒకటేనని ఈ కావ్యం నిరూపిస్తుంది. అవి సార్వత్రికమని బోధపరుస్తుంది. ఆడి తప్పడం హాస్యాస్పదమనే సందేశాన్ని మానవజాతికంతా ఈ కావ్యం అందిస్తుంది. "సూది బెజ్జంలో ఒంటె ప్రవేశించవచ్చేమో గానీ ఈశ్వర సామ్రాజ్యంలో ధనికుడు ప్రవేశించలేడనే" బైబిల్ సూక్తిని తలపించే విధంగా గజనీమహమ్మద్‌ను జాషువా చిత్రించాడు. అతని క్రూరత్వానికి అద్దం పట్టాడు. అంతటి క్రూరుడిలోనూ, దురహంకారిలోనూ అవగాహన కలగడం విశేషం. పశ్చాత్తాపం పరిమళించడం గమనార్హం. మానవులలో సహజంగా మంచివారని, చెడ్డవారని వుండరని పరిస్థితులను బట్టి కూడా ఆ మంచీ చెడులు ఏర్పడే అవకాశం వుందని 'పిరదౌసి' కావ్యం తెలియజేస్తుంది. ఇంత చిన్న కావ్యంలో అంతపెద్ద కథను ఇమడ్చి గలిగిన జాషువా చరితార్థుడు. ప్రశంసనీయుడు.

BHAVAVEENA
Vol. 18, Issue. 2, February 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

దళిత చైతన్యాన్ని చిత్రించిన "కొత్తచెప్పులు"

– గజ్జెల ప్రమీల, తెలుగు అధ్యాపకులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బనగానపల్లె, కర్నూలు జిల్లా.

పాశ్చాత్య సాహిత్య ప్రభావంతో తెలుగు సాహిత్యంలో ఉద్భవించిన సాహిత్య ప్రక్రియ తెలుగు కథానిక. కాలాను గుణంగా అభివృద్ధి చెంది ఆధునికాంధ్ర సాహిత్యంలో విస్తృత పాత్రను సంతరించుకొని నేడు ఒక ఉన్నతస్థానాన్ని పొందింది.

ప్రపంచంలో ఏ సాహిత్యమైనా, ఆయాపరిస్థితుల్ని బట్టి అనేక ప్రభావాలకు లోను కావాల్సిందే. వివిధ కాలాల్లో వచ్చిన ప్రముఖ సాంఘీక సిద్ధాంతాలు, దృక్పథాలు. ఉద్యమాలు సాహిత్యంలో చోటు చేసు కోవడం సర్వసాధారణం. అదే విధంగా ఉద్యమకారులైన వ్యక్తుల ప్రభావం కూడా సాహిత్యంపై అమితంగా ఉంటుందనేది అక్షరసత్యం.

'దళిత' అన్న పదం మరాఠి నుండి తెలుగులోకి వచ్చిన అన్యదేశీయ పదం. ఈ పదానికి ఖండించబడిన, చీల్చ బడిన, ఓడించబడిన అనే అర్థాలున్నాయి. సమాజంలోని నిమ్నజాతులకు 'దళిత' అనే పదాన్ని మొట్ట మొదటగా ప్రయోగించిన వారు జ్యోతిబాపూలే. 'మనసులు మనసు లుగా పుట్టక మనుపులై పుడితేనే ప్రమాదం' అని దళిత కవిత్వం చెబుతుంది.

భాష విషయంలోగానీ, భావ విషయంలోగానీ, తెలుగు సంపూర్ణ లక్షణాలను సంతరించుకున్న తొలి కథానిక గురజాడ అప్పారావుగారి దిద్దుబాటు. ఈ కథలో సమాజంలో సంతరించుకున్న కొన్ని సమస్యలను చిత్రిం చడంలో ఏకాగ్రత నిలిపింది. అందులో భాగంగానే అనేక విధాలుగా దళితలెదుర్కొంటున్న సమస్యలను, వారి జీవన స్థితిగతులను చిత్రించడం మొదలుపెట్టింది.

ఇందులో తరతరాలుగా హరిజనులు సమానతకు, సంపదకు దూరమై మర్యాదకు మన్ననకూ కడుదూరమై, కటిక దారిద్ర్యాన్ని అనుభవిస్తూ, సవర్ణుల దౌర్జన్యానికి దోపిడికి బలవుతూ వాళ్ళేకే ఊడిగం చేస్తూ, ఊరి బయట తలదాచుకొనే స్థితికి నెట్టబడ్డారు.

ఇలాంటి సంఘటనలు ముందుగా గురజాడ రాసిన కథతో మొదలై అనంతరం ఎందరో రచయితలు దళి తుల జీవితాన్ని వస్తువుగా తీసుకొని కథలు రాయడం జరిగింది.

దళితుల్లో చైతన్యాన్ని నింపే ఒకే ఒక కథను మీముందు ఉంచుతున్నాను. ఈ కథను ఆధారంగా చేసుకుని అనేక మంది రచనలు చేశారు. అ కథే "కొత్తచెప్పులు". ఈ కొత్తచెప్పులు కథను 'కరుణ కుమార గారు' రాశారు. వీరి అసలు పేరు కందుకూరి అనంతం.

కందుకూరి అనంతంగారు 1901లో పశ్చిమగోదావరి జిల్లాలో పుట్టారు. ఇంటర్మీడియట్‌కు సమానమైన ఎఫ్.ఎ చదువుతూ ఆర్థిక స్థోమత లేక స్వస్థి చెప్పారు చదువుకు. ఉద్యోగాన్వేషణలో నెల్లూరుకు చేరుకుని అక్కడ వీరు కొంతకాలం బన్‌కండెక్టర్‌గా పనిచేసి, అనంతరం గుమస్తాగా చేరారు. గుమస్తా నుండి క్రమంగా ఎదిగి తహసిల్దారు అయ్యారు. రెవెన్యూ ఉద్యోగం వీరిని ఊరు ఊరు తిప్పింది. అలా తిరుగుతూ వారు నెల్లూరు జిల్లా గ్రామాల స్వభావాన్ని, నెల్లూరు ప్రాంత మాండలిక భాష లోని నుడికారాన్ని బాగా పట్టుకున్నారు. సన్నజీవుల బతుకులోని చీకటిని, దళిత జీవితంలోని దైన్యాన్ని గొప్ప సహానుభూతితో చిత్రిస్తూ మంచి కథలు రాశారు.

అలా వీరు రాసిన 'కయ్యకాలువ, బిళ్ళల మొలతాడు, పశువులకొట్టం, పోలయ్య' లాంటి మంచి కథలు కొన్ని. 'కొత్తచెప్పులు' వీరు రాసిన అత్యుత్తమ కథగా చెప్పుకోవచ్చు.

ఇక ఈ కథను గమనించినట్లైతే ఆదిగాడు ఆ గ్రామ మాదిగ వాళ్ళందరికి కులపెద్ద. అది అనాదిగా వారి వంశానికి వచ్చిన గౌరవం. ఇతను ఆ ఊరిలోని పది

ఆసాముల ఇళ్ళలో ఉద్యోగం చేస్తూ ఓ సందుం గింజలు కళ్ళచూస్తుండేవాడు. పైగా వారి ఇళ్ళలో పసరం చచ్చినపుడల్లా వాడికి తోలు మిగులుతూ వుండేది. తోలు కొంత భాగం ఆసాములు చెప్పుల కిందా, తోలు బొక్కెనల కిందా, ఎద్దుల మెడవారుల కిందా, ముప్పల పట్టెళ్ళకిందా ఖర్చు అవుతూ ఉన్నప్పటికీ కొంత మిగిలి అతనికి దాని నుండి కొంత ఆదాయం వచ్చేది. ఈ విధంగా ఆదిగాడు తన కుటుంబాన్ని పోషించుకునేవాడు. అయితే అనుకోకుండా నిరుడు వచ్చిన శ్రావణమాసంలో వచ్చిన కలరా సోకి అతడు అర్ధాంతరంగా చనిపోతాడు.

అతని భార్య నరసి కూలికి పోయి జీవితాన్ని గడిపేది. ఇద్దరు పిల్లలు. పన్నెండేళ్ళ కొడుకు, ఓ ఎనిమిదేళ్ళ కూతురు ఉంది. అయితే భర్త చనిపోవడం వల్ల, తన భర్త చేస్తున్న మాదిగపని ఉద్యోగం తన మీద పడింది. అయితే ఆమె అన్ని యిళ్ళు చేయలేక కేవలం నాలుగైదు ఇళ్ళల్లో మాత్రం చేసేది. ఈ నాలుగైదు యిళ్ళవారికి ఏ లోటు లేకుండా చేసేది.

ఆ గ్రామంలో చిన్నపరెడ్డి మోతుబరి ఆసాములలో ఒకరు. ఆ కులపువారందరు వారికి బంధువులే. వీరే అందరూ ఉద్యోగాల్లో కూడా ఉండేవారు. సుమారుగా మాగాణి, మెట్టపొలం, పాడి వుండి, వ్యవసాయం లాభసాటిగా వుండి, ధనము వుండి, పేరు వుండేది. ఊరిలో ఏ పంచాయితీ జరిగినా అది చిన్నపరెడ్డి దగ్గరకి వచ్చేది. కాబట్టి ఆ గ్రామంలో అతను పెద్దగా ఉండేవాడు. గ్రామ మనసబూ, కర్ణమూ వీరి బంధువులే అయినందువల్ల గ్రామంలో సివిల్, క్రిమినల్ అధికారాలన్నీ ఇతనివే. అతను పందీ అంటే పంది, నంది అంటే నందీ అనేవారు.

నరసి మాదిగ పనిచేస్తున్న ఉద్యోగంతో యిళ్ళల్లో చిన్నపరెడ్డి యిళ్ళు ఒకటి. రెడ్డి నరసితో ఒక కొత్త చెప్పులు జత తయారు చేసి తీసుకరమ్మన్నాడు. వారం గడువు అడిగి వెళ్ళింది. కాని గడువు అయిపోవచ్చినా నరసి తన దగ్గర డబ్బులు లేక ఆముదం కోసం తిరిగి తిరిగి గడువు ముగిసిన మరసటి దినం మధ్యాహ్నానికి తీసుకవచ్చింది. రెడ్డికి కోపం వచ్చింది. చుట్ట అంటించుకున్నాడు. పొగ వస్తూన్నది. ఆ పొగమాదిరే అతని కోపం పెట్రేగింది తనకు యింటిలో చెప్పులు చేప్పులు చేసేవారు లేరు. వేరే అతనితో చేయించుకొని, ఆముదం కోసం వెళ్ళటంతో లేటయ్యిందని నరిసి మొరపెట్టుకుంది. రెడ్డి వినలేదు. నరిసి గుమ్మం బయట వుంది. చెప్పులు అతనికి ఎదురుగా పెట్టింది. రెడ్డికి కోపం వచ్చి నరిసిని అతని చేతిలోని కర్రతో బలంగా మెడపై కొట్టాడు. అంతే నరిసి విలవిల కొట్టుకుంటూ చచ్చి గుమ్మం మధ్యలో పడిపోయింది. రెడ్డి తన భార్య, తల్లి సహాయంతో శవాన్ని వాముదొడ్లో దాచిపెట్టారు. ఈ విషయంలో యింట్లో పనిచేసే యానాది లక్ష్మీకి తెలిసింది. "నోరు విప్పితే గొంతుక పిసుకుతా" అని రెడ్డి తల్లిని బెదిరించాడు. అందరూ మైల అని స్నానాలు చేశారు. రెడ్డి ఏమి జరగనట్టు చుట్ట వెలిగించి బయటకు వస్తాడు. యింతలో రేపటీకగా వెళ్ళిన తన తల్లి రాలేదని పిల్లలు చిన్నపరెడ్డి యింటికి రాగా ఆమె చెప్పులు యిచ్చి వెళ్ళిపోయిందని చెప్పాడు రెడ్డి. పిల్లలు పొద్దున్నుండి తిండీ తిప్పలు లేక తల్లికోసం చూడసాగారు. రాత్రి పొద్దు గూకింది. జీతగాళ్ళ సహాయంతో వారికి కొంత డబ్బు యిచ్చి జరిగిన విషయం చెప్పినాడు. పది రూపాయలకు మొగంవాసినవారు, రెడ్డి ఏమి చెబితే దానికి సిద్ధం అయ్యిం శవాన్ని చాపలో చుట్టి 'పొగడదొర్వు'లో వేసి వేసి వచ్చారు.

ఊరుగమిడి పొగడ దొర్వులో శవంపైకి తేలిందని అందరూ గుమికూడారు. గ్రామ మునసబు శవాన్ని పోలీసు వారి సహాయంతో బయటికి తీశారు. అది నరిసిదని గుర్తించారు. పిల్లలు ఏడ్వసాగారు. చిన్న పిల్లలు అనాథలవుతారు అని మాదిగలంతా దు:ఖించారు. ఏమి జరిగిందో అని జనాలు ఆరా తీయసాగారు. ఊరికి ఇనస్పెక్టరూ, ఒక సార్జెంటూ, ఇద్దరు కానిస్టేబులూ వచ్చారు. ప్రజలు పసిగట్టారు. పాములకు చెవులుంటాయి అన్నట్టు అందరికి తెలిసిపోయింది. నరిసిని రెడ్డి కర్రతో కొట్టి చంపాడు అని. కాని రెడ్డి మూడవ కంట కనపడ

నీయక పదవుల్లో వున్న వారి బంధువల సహాయంతో చివరికి 'నరిసికి కడుపు నొప్పి అని, అది భరించలేక ఆమే ఆత్మహత్య చేసుకుందని' అనుమానాలేవి లేవని తీర్పిచ్చి సంతకాలు పెట్టారు పంచాయితీదార్లు. చిన్నపరెడ్డి మీద మాదిగలకు కోపం వచ్చింది. మీటింగులు పెట్టుకున్నారు. అప్పట్లో బహిరంగం చేయకుండా సమయం వచ్చినప్పుడు రెడ్డిని ముప్పతిప్పలు పెట్టాలనుకున్నారు.

వ్యవహారం అంతా సద్దుగమనింది. యథాప్రకారం తన కార్యాలన్నీ చక్కబెట్టుకుంటూ వీధిలోకి రావడం జరిగింది. అంతా హడావిడిలోనూ నరిసి బుట్టలో తెచ్చిన చెప్పులు మరిచిపోకుండా భద్రపరిచాడు. కథంతా తల క్రిందులయ్యే సరికి చెప్పులు గొడవ మరిచాడు. పోలీసు వారు వెళ్ళిన మూడవరోజు నరిసి తెచ్చిన చెప్పులు బయటికి తీశాడు. కాలు చెప్పులో పెట్టాలని చూస్తే నరిసి గుర్తుకు వచ్చింది. కాలు దూరడానికి జంకింది. ఒక నిమిషం ఆగి రెండు చెప్పులు వేసుకున్నారు. చెప్పులు కుట్టింది మగవాడే అయినా ఆముదం పూసింది ఆడది. అందుకే చమురు అంతగా పట్టలేదు. ఎండకాలం కావడం చేత చెప్పులు బిరుసెక్కాయి.

చిన్నపరెడ్డి అలాగే వాటిని వేసుకోగా, అతని కుడి కాలును చెప్ప కొరికి రెండు చోట్ల పుండు అయ్యింది. మొండితో తిరిగి నీళ్ళలో తడిసి బొబ్బలెక్కినది. అయినా చెప్పులు వదలక పోవడంతో కాలు తడుస్తూనే ఉంది. ఆహారం నియమాలు లేకుండా శనగ, కందులు, పెరుగు వగైరా తినడం వలన చీము పట్టి వాపు వచ్చి తిరగడానికి వీలు లేకుండా పోయింది. చికిత్స చేయించినా లాభం లేకపోయింది. శరీరం నీరసించి, బాధ ఎక్కువై మంచం పట్టాడు.

అతని ఇలా ఉన్నప్పుడే పెద్ద ఎద్దుకు ఇపిరి వాపు వల్ల జబ్బు చేసి దొడ్లో చచ్చిపోయింది. చచ్చిపోయింది. చచ్చిన ఎద్దును చూడాలనిపించి, మంచాన్ని సేద్యగాళ్ళ సాయం చేత పట్టించి, ఎద్దును చూసి బావురమని ఏడ్చాడు. ఎద్దు చనిపోయింది. లావుగామదించిన పిల్ల ఏనుగు వలె ఉంది. దాన్ని ఎత్తాలంటే నలభైమంది కావాలి. మాదిగలకు కబురంపాడు. మాదిగలు రాలేదు. నరిసిని చంపిన నిజానిజాలు తెలుసుకున్నారు. ఎలాగైనా బుద్ధి చెప్పాలనుకున్నప్పుడు అందరూ కలిసి కట్టుగా ఉన్నారు. ఎవరు చెప్పినా ఎద్దును తీసేది లేదు అని భీష్మించుకున్నారు. ఆదిగాడి కుటుంబం అంటే అందరికీ గౌరవం. మాదిగల గౌరవంను మొదట నుండి కాపాడుతూ వారి తాత ముత్తాతల నుండి ఆదిగాడి వరకు అలాగే గౌరవంగా వున్నారు. అలాంటి వారికి అన్యాయం జరిగితే తట్టుకోలేక పోయారు. అందరూ శివాలెత్తారు.

ఎందరూ చేత కబురంపినా రాలేదు. పొద్దు గూకింది. రెడ్డికి మగసంతానం లేదు. కాలు రెండు చోట్ల పుండయి శరీరం అంతా వ్యాపిస్తుంది. మనసబుకు కబురు చేస్తే వచ్చి, మాదిగలు సమ్మెకట్టి, లక్షరూపాయలు ఇచ్చినాగాని రెడ్డి గుమ్మం తొక్కం అంటూన్నారు. చిన్నపరెడ్డి బంధువులంతా మాదిగలమీద కసిగా ఉన్నారు. ఈ దెబ్బతో మాదిగలను రూపుమాపుతాం అంటున్నారు. మనసబు తొందరపడకండి. పూర్వపురోజులు కాదన్నాడు. "ఊళ్ళో చచ్చిన గొడ్డును మాదిగోడు తీసుకపోతే మరొకరో, వీళ్ళ తాత ఎవరు వచ్చి తీసుకపోతారనుకున్నారె ఈ మాదిగలు?" నలుగురిలో పిలిచి అడగండి అన్నారు. పెద్ద మాదిగను పిలిచారు. అతను మావాళ్ళు వినేటట్లు లేరు. ఈ పని మాత్రం చేయలేము అన్నాడు.

అప్పటికీ ఎద్దు చచ్చి రెండవరోజు. ఎద్దు చచ్చిన ఇంట్లో సంసారం చేయాలంటే భయంగా ఉంది. తెల్లవార్లు ఇతర ఆవులు, ఎద్దులు దిగులు పడి మేత మేయక చాలించి రాత్రంతా అంబా, అంబా అని అరుస్తూ గుంజ చుట్టూ తిరుగుతున్నట్లు వున్నవి. మాదిగల చుట్టూ రెండ్లు తిరుగుతున్నట్లు ఎద్దు కళేబరం నుండి నీచపు కంపు వస్తుంది. పై అధికార్లు మనసబుకు చీవాట్లు పెట్టారు. చివరకు మాదిగల కర్తవ్యం అర్థమైంది. వీరు వారు పోయినా మాదిగలు ఎవరిమాట వినలేదు. మూడవ రోజు అయ్యింది. మాలవాళ్ళను పిలిచి ఈ పనిచేయమన్నారు.

'మాదిగవాళ్ళ పనిని మమ్మల్ని చేయ్యమంటారేంటి'' అన్నారు. మూడవరోజు ఎద్దును కుక్కలు తినకుండా శాప చుట్టారు. సేద్యగాళ్ళను పిలిచి ఈ పనిని చేసి పెట్టమ న్నారు'' లక్షరూపాయలు ఇచ్చిన ఈ పని చేయమని చెప్పారు''

ఊర్లో గ్రామ సభ పెట్టారు. మనసబు, అవధాని, మాదిగలు మాట్లాడుకుంటున్నారు. అవధాని మాదిగలు తప్పక ఈ పని చేయవలసిందే అన్నారు. మాదిగ పెద్ద కుదరదన్నాడు. మీ పని మీరు చేయాలి కదా అంటే మేము ఏమి చేసినా తప్పులేదని ధర్మశాస్త్రాలు చెబు తున్నాయి అంటాడు అవధాని. అందుకే మీరు ఈ పని తప్పక చేయాలి అన్నాడు. అప్పుడు మాదిగ పెద్ద, పెద్దపెద్ద ఆసాములందరు చేరి మమ్మల్ని ప్రాణాలతో బతక నివ్వకుండా చేశారు. ఒక్కపూట చెప్పులు తేవడం ఆలస్యం అయ్యిందని రెడ్డి ఆడదని చూడకుండా నరిసిని చంపాడు. మాదిగలు అంటే అంత అలుసా? మా మాదిగ భూము లన్నీ లాక్కున్నారు. మాదిగోళ్ళ భూములన్నీ సర్కారుతో కలిసిపోతూ ఉండే మీరందరూ ఏమి చేశారు సామీ. గ్రామానికి మాదిగవాడు పనికిరాడా?చాకలోడికి, మంగ లోడికి, కుమ్మరోడికీ, కమ్మరోడికీ, అందరికి మాన్యాలు వుంచి మాదిగోళ్ళకి మాత్రం ఎందుకు లేకుండా చెయ్యాలిసామీ? అని చెప్పుతూ సభ విడిచి వెళ్ళి పోయాడు.

అవధానికి ఏమి చెయ్యాలో తోచలేదు. శవం నుండి వాసన ఎక్కువై ప్రక్క గ్రామాలకు వ్యాపింపసాగింది. అందుకే రెడ్లూ, అన్నీ కులాల వారు కలిసి ఎద్దును తీసుకపోయి భూస్థాపితం చేస్తారు. మాదిగలందరూ నవ్వుకున్నారు. తమ పంతం నెరవేరిందనుకున్నారు. చిన్నపరెడ్డికి ఎద్దు గండం తప్పినా, కాలుగండం తప్పలేదు. కాలు ఎక్కువై డాక్టరుకు చూపిస్తే చక్కరవ్యాధి బాగా ముదిరిందని అన్నారు. కాలు తెగగొట్టవలసి వచ్చింది. కొత్త చెప్పులింత పని చేస్తాయని అనుకోలేదు. మధు మేహరోగికి క్లోరోఫామ్ ఇవ్వడానికి వీలు లేదన్నాడు డాక్టరు. బాధ భరించలేక ప్రాణం పోయినా మేలు అనుకున్నాడు రెడ్డి. అతని శరీరం అన్యక్రాంతమైపోయి ఉన్నది. కళ్ళు మూసుకుంటే వెర్రి స్వరూపాలు గోచరిస్తూవున్నవి. చచ్చి పోయిన ఎద్దు జ్ఞాపకం వచ్చింది. నరిసి వచ్చి వికారంగా నవ్వినట్టనిపించింది. కళ్ళు మూసుకొని వున్నవో, తెరుసు కొని వున్నవో అతనికే తెలియట్లేదు. దాహం దాహం అన్నాడు. కొన్ని నీళ్ళు గొంతులో పోశారు. రెడ్డికి మళ్ళీ 'కొత్త చెప్పుల'తో నరిసి ప్రత్యక్షమైంది. విషపునవ్వులే, వికారపు నవ్వు, జాలి నవ్వు నవ్వింది. పాదం మీద నరం పరపరమని తెగిపోయింది. ఈ లోకంలో కూడా అతనికి సంబంధం తెగిపోయింది.

కరుణకుమార గారు దళిత జీవితాన్ని కళ్ళకు కట్టేటట్లు చూపారు. గ్రామాల్లో భూస్వాముల ఇనుప పాదాలకింద నలిగిపోతున్న దళితుల జీవితాలను ఈ కథ సహజంగా, అతిశయోక్తులకు పోకుండా చిత్రీకరించింది. ఇందులో వివిధ మతాలకు, కులాలకు చెందిన పాత్రల్ని సహజంగా చిత్రించారు. వివిధ కులాల మధ్య ఉన్న సంక్లిష్ట సంబం ధాలు చూపారు. ఇందులో మాదిగలంతా ఏకమై తమకు జరిగిన అన్యాయాన్ని ఎదిరించాలనుకున్నారు. మాదిగలకి అన్యాయం చేసిన వారికి బుద్ధి చెప్పారనుకొని, చైతన్యంతో వారు తిరుగుబాటు చేయడం, ఊరంతా ఏకమైన, వారంతా ఒకేమాట మీద ఉండడం ఈ కథలో చూడ వచ్చు.

BHAVAVEENA
Vol. 18, Issue. 2, February 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

బంజారాల దార్శనికుడు – సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్

– భూక్యా రాజారాం నాయక్, రీసెర్చ్ స్కాలర్, ఉస్మానియా విశ్వవిద్యాలయం.

భారత దేశ చరిత్రలో మొత్తం భారతీయ సంస్కృతి ఒక భాగమైతే గిరిజనుల చరిత్ర, సంస్కృతీ సంప్రదాయాలు మరో భాగం. గిరిజన తెగల్లో లంబాడీ తెగ జీవనవిధానం, ఆచార వ్యవహారాలు, కట్టుబాట్లు వారి పూర్వీకుల జీవన అనుభవాలతో ముడిపడిన అంశం. లంబాడీల పూర్వికులు ఒక మహోన్నతమైన ఆలోచనతో వీరి సంస్కృతిని కాపాడడం కోసం తండాలను తమ నివాసాలుగా ఏర్పరుచుకున్నారు. లంబాడీలది ప్రాచీన సంస్కృతి. పశు పోషణ వీరి జీవన ఆధారం. తండా ప్రజలు ఒక ప్రత్యేక గౌరవాన్ని, నాయకత్వ లక్షణాలను, పంచాయతీ వ్యవస్థను, ప్రత్యేక సంస్కృతి సంప్రదాయాలను, పండుగలను కలిగి ఉన్నారు. సూర్య భగవానుడిని ఆరాదించే సంప్రదాయం వీరిది.

బంజారాలు రాజపుత్రుల వంశానికి చెందిన వారని ప్రముఖ చరిత్ర కారుడు కల్నల్ టాడ్ పేర్కొన్నారు. బంజారాల సంస్కృతికి ఆధ్యాత్మికతను జోడిస్తూ, దేశమంత సంచరిస్తూ, హితబోధ చేసాడు 'సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్'. యావత్ భారత దేశం అంతా సంచరిస్తూ ఉప్పు అమ్ముకుంటూ ఆవులను మేపుకుంటూ దేశమంతా చిన్నా భిన్నంగా ఉన్న బంజారా సమాజాన్ని సేవాలాల్ మహారాజ్ ఏకంచేసాడు. స్థిర నివాసం ఆవశ్యకతను తెలిపి, బంజారా జాతిని ముఢనమ్మకాల నుండి హింసా, మద్యపానం మొదలగు వ్యసనాలకు బానిస కాకుండా స్వచ్ఛమైన జీవనం కొనసాగించాలని బంజారాలకు హితోపదేశం చేశాడు బంజారాల గొప్ప గురువు, ఆరాధ్య దైవం 'సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్'. ఈయన జయంతిని బంజారాలు ఒక పండుగలా జరుపుకుంటారు. బంజారాలకు దశ-దిశను చూపి, వారి ఆచార వ్యావహారాల గొప్పదనం, విశిష్టతలను తెలియ జేయడానికే సేవాలాల్ మహారాజ్ జన్మించారని చరిత్రకారులు చెబుతారు. బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతానికి పునాదులు వేశాడు.

సేవాలాల్ జీవిత విశేషాలు :

సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 1739 ఫిబ్రవరి 15వ తేదీన అనంతపూర్ జిల్లా గుత్తి మండలంలోని రాంజీనాయక్ తండాలో జన్మించాడు. తండ్రి భీమనాయక్ తల్లి ధర్మిణిబాయి. ఈయనకు ధాళో ఘోడేవాళో, బాపు, మోతివాళో, గాదివాళో, పోరియ తారా, సేవాలాల్, సేవా భాయా అని బంజారాలు సేవాలాల్ ను కొని ఆడుతారు. పెరిగి పెద్దవాడైన సేవాలాల్ ఆవులను కాస్తూ ఆవుల వెంట అడవులలోనికి వెళ్ళేవాడు. అడవిలో దొరికే బంకమట్టితో రొట్టెలు చేసి తినేవాడు. ఈ విచిత్ర ప్రవర్తన తల్లితండ్రులకు తండాలోని ప్రజలకు ఆశ్చర్యం కలిగించేది.

సేవాలాల్ కొంతకాలం తరువాత మేరమ్మగా పిలువబడే జగదాంబ ప్రత్యక్షమై తన వర ప్రసాదమైన సేవాలాల్‌ని తనకు అప్పజెప్పమని తండ్రి భీమనాయక్‌ను అడుగుతుంది. సేవాలాల్ అందుకు వ్యతిరేకిస్తాడు. తల్లిదండ్రులు సేవాలాల్‌ను అమ్మవారికి అప్పగిస్తుంటే 'నేను శాఖాహారిని జగదాంబ మాంసాహారి కనుక ఆమెకు నేను ఎలాంటి జీవాలను బలి చేయదలచుకోలేదని' సేవాలాల్ అంటాడు. అప్పుడు మేరమ్మ సేవాలాల్‌ని తన కుటుంబాన్ని ఎన్నో కష్టాలకు గురి చేస్తుంది. అయిన సేవాలాల్ చలించడు. చివరకు తను ఉండే తండాలను, కష్టాల పాలు చేస్తుంది. ఇదంతా సేవాలాల్ కారణంగా జరుగుతుందని తండావాసులు, తండా రాజ్యం నుంచి ఆయనను బహిష్కరిస్తారు. కానీ అమ్మవారికి మేకలను బలిస్తే అమ్మవారు శాంతిస్తారని ప్రజలు నమ్ముతారు. అలాగే వారి కోరిక మేరకు సాతీ భవానీలకు మేకపోతు

బలి ఇవ్వడానికి నిశ్చయించుకుంటారు. కాని సేవాలాల్ ప్రజల మూఢనమ్మకానికి ఏకీభవించడు. ఇన్నాళ్లు జగదాంబ పెట్టే పరీక్షలో సేవాలాల్ నెగ్గాడు కనుక ''నిజమైన భక్తుడు సమాజానికి సేవకుడు అయిన సేవాలాల్ నాయకత్వంలో ప్రజలందరు ప్రయణించాలని'' జగదాంబ ఆశీర్వదిస్తుంది. అప్పటి నుంచి సేవాలాల్ జగదాంబమాతనే తన మార్గదర్శకురాలిగా, గురువుగా స్వీకరించి అన్ని విద్యలను నేర్చుకొని బంజారాల సేవలో నిమగ్నమయ్యాడు.

సేవాలాల్ బోధనలు :

ఈ సమస్త జీవకోటికి మాతృరూపంగా వెలిసిన "అమ్మ భవానిని దైవంగా పూజించాలని, ఫలితం ఆశించవద్దని" బంజారాలకు బోధించాడు. సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ హింస పాపమని, మత్తు, ధూమ పానం శాపం అని హితవు పలికాడు. సేవాలాల్ అహింసా మార్గంలో నడిచి ఎప్పుడు సత్యమే పలకాలని బంజారాలకు మంచి మాటలను తన తెల్లటి గుర్రం తోళారాంపై తిరుగుతూ ప్రభోదించేవాడు.

'భూకేన్ బాటి కొరావ్ ణో'	-	ఆకలితో ఉన్నవాడికి అన్నం పెట్టాలి.
'తరసేన్ పాణి పరావ్ ణో'	-	దాహంతో ఉన్నవాడికి మంచి నీళ్ళు తాగించాలి.
'భులాడి పడ్గేజేన్ వాట్ వతావ్ ణో'	-	దారి తప్పిపోయి ఆగమవుతున్న వారికి మంచి మార్గం చూపించాలి.
'ఆస్రో మాంగజేన్ సహారో దేణో'	-	సహాయం కోరిన వారికి అండగా ఉండాలి.
'దాస్సేతీ దాడో డుబేని'	-	ఉరికితే పొద్దు బూకదు.
'రోయేతి రాజ్ మళేని'	-	ఏడుస్తూ కూర్చుంటే ఉన్నతుడు కాలేవు.

సేవాలాల్ చెప్పినట్టుగా ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం, దాహంతో ఉన్నవారికి మంచి నీళ్ళు ఇవ్వడం, దారి తప్పిపోయి ఆగమవుతున్న వారికి మంచి మార్గాన్ని చూపించడం, ఇతరులకు సహాయ పాడడం, ఎదో చేసేయాలని తొందరపడితే ఏమీ చేయలేరని, అలా అని ఏడుస్తూ కూర్చుంటే అక్కడే ఉండిపోతారనే జీవిత సత్యాలను సేవాలాల్ మహారాజ్ తెలియచేశాడు. అలాగే భవిష్యత్తులో జరగబోయే అంశాలను పోతులూరి వీర బ్రహమ్మమ్ లాగా కాలజ్ఞానం చెప్పాడు.

'ఏ మలకేర్ వాత్ ఓ మలకేన పూంచ్ జాయ' - ఈ ప్రాంతంలోని మాటలు ఏ ప్రాంతంలోనైనా చేరిపోతాయి.

'రపియాన కొట్రో పాణి వక్జాయ' - నీళ్ళను డబ్బులతో కొనవలసిన రోజు వస్తుంది.

'బన్న బల్దేర్ బండి చాలియ' - ఎడ్లు లేకుండానే బండ్లు నడుస్తాయి.

క్షణంలోనే మన మాటలు ఏ ఖండాంతరాలకైన చేరిపోతాయి అన్నాడు. అదే నేడు మనం ఉపయోగించే సెల్ ఫోన్. నీళ్ళను సహితం డబ్బులతో కొనవల్సివస్తుం దని, ఎడ్లు లేకుండానే బండ్లు నడుస్తాయిని నేడు మన అనుభవంలో ఉన్న నీళ్ల పరిస్థితి, వాహనాలను గురించి సంత్ శ్రీసేవాలాల్ మహారాజ్ మూడు శతాబ్దాల క్రితమే చెప్పాడు.

సేవాలాల్ మహరాజ్ అనాడు బంజార జాతి పరువు ప్రతిష్టల గురించి ముందుగానే ఊహించాడు. అహింస సిద్ధాంతానికి పునాది వేసి బంజారా జాతికే కాదు యావత్తు సమాజానికి ఆదర్శప్రాయుడయ్యాడు. బంజారాలు అనాడు రాజుల కాలం నుంచి బ్రిటిష్ కాలం వరకు ఆయా రాజ్యాలకు అవసరమైన యుద్ధ సామాగ్రిని చేరవేస్తూ సంచార జీవనం కోనసాగిస్తూ ఉం డేవారు. ఆ క్రమంలో బ్రిటిష్, ముస్లిం పాలకుల మత ప్రచారం ద్వారా బంజారా సమాజం అనేక ఇబ్బందులకు గురి అయ్యింది. ఈ పరిస్థితులలో బంజారా జాతిని సన్మార్గంలో నడిపించేం

దుకు సేవాలాల్ మహారాజ్ కదిలారు. సేవాలాల్ మహారాజ్ బోధనల ద్వారా బంజారా జాతి ఎంతో పురోగమిస్తుంది.

సేవాలాల్ మహిమలు :

సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ మహిమలు అద్భుతమైనవి. వీటి మీద అనేక కథనాలు కలవు. వాటిలో ఒక ముంత బియ్యంతో పదివేయిల మందికి భోజనాలు పెట్టడం. చనిపోయిన వ్యక్తిని మూడు దినాల తరువాత బ్రతికించడం. విషం కలిపిన తీపి వంటకాలను నిర్వీర్యం చేయడం. ఉదృతంగా పారే ప్రవాహాన్ని ఆపి తమ తండా ప్రజలను, ఆవులను దాటించడం. వంటి కథనాలు చరిత్ర కారులు చెపుతారు. అలాగే సేవాలాల్ దర్బారులోనికి తల వంచి ప్రవేశించడానికి అతడి ప్రవేశ మార్గంలో చిన్న తలుపును ఏర్పాటు చేయగా సేవాలాల్ తన ఆకారాన్ని కుదించుకుని తలవంచకుండానే ఆ దర్వాజాలో నుండి ప్రవేశిస్తాడు. అలాగే సేవాలాల్ బావిలోనుంచి సన్నని నూలుపోగు ఆధారంతో పైకి వచ్చి తన భక్తిని నిరూపించాడు. ఇటువంటి అద్భుతాలెన్నో సేవాలాల్ జీవితంలో జరిగాయని బంజార సమాజంలో చెప్పుకుంటారు.

సేవాలాల్ మహరాజ్ చేపట్టిన ఉద్యమాలు :

సేవాలాల్ మహరాజ్ ప్రజల మేలు కోసం అనేక ఉద్యమాలు చేశాడు. వీటిలో ఆర్థిక సంస్కరణలు, మత మార్పిడిలు అరికట్టడం, క్షేత్రధర్మాన్ని రక్షించడం మొదలైనవి అన్ని ముఖ్యమైనవి. దేశంలో కబీర్, సంత్ రవిదాస్, మహాత్మ జ్యోతిరావ్ పూలే లాగే లంబాడిల్లో జ్ఞానజ్యోతిని వెలిగించిన మహానుభావుడు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్.

మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా పోహ్రాదేవిగడ్ లో సేవాలాల్ సమాది ఉంది. ఈ సమాది వద్ద సేవాలాల్ పెద్ద మందిరం ఉంది. ఈ మందిరంపైన శాంతిని తెలిపే తెలుపు జెండా ఉంటుంది. ఇక్కడ ప్రతీ దసరా, శ్రీరామ నవమి రోజులలో పెద్దఎత్తున ఉత్సవాలు జరుగుతాయి. ఈ మందిరంలో సేవాలాల్ సోధరుల కుమారులలో ఏడవతరం వాడైన రామ్ రావ్ మహారాజ్ ఈ మందిరంలో పూజారిగా ఉంటూ తన జీవితాంతం సేవాలాల్ నిష్ఠలో కేవలం పాలు, పండ్లను మాత్రమే తింటూ బతికారు. వీరు గత కొద్ది నెలల ముందే పరమపదించారు.

దేశంలో బంజారాల జనాభా సుమారు పది కోట్లు ఉన్నట్లుగా అంచన. వీరి ఆరాధ్యదైవం అయిన సేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్ర ఒక బంజారాలే కాక అందురు తెలుసుకొని ఆదర్శంగా తీసుకోదగ్గది.

పరిశీలన గ్రంధాలు :

1. గోనా నాయక్ ఎం. 2002 సుగాలి సంస్కృతి, భాష మరియు సాహిత్యం.
2. సుర్యధనుంజయ్. 2009, నల్లగొండా జిల్లా బంజారా సాహిత్యం - జీవన చిత్రణ.
3. తిరుపతి భూక్య. 2005, లంబాడీ సాహిత్యాలపై తెలుగు భాష ప్రభావం.
4. www.youtube.com
5. www.online.com

BHAVAVEENA
Vol. 18, Issue. 2, February 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

సామెతల్లో వ్యవసాయక సంస్కృతి

- డా॥. కొప్ప సుభాష్ చంద్రబోస్

"గోస్తు మాత్ర న విద్యతే" - గోవు అమూల్యమైనది, ఇది యజుర్వేదం మాట. పుష్టై గోపాలం, పుష్టి కొరకు గోపాలన చెయ్, ఇది వేదంలోని మాటే, అంటే అతి ప్రాచీన కాలం ఉండి గోవులను పెంచడం వాటిని పోషించడం ఈ దేశం తన కర్తవ్యంగా భావించింది. ఎక్కడ గోవులు పెంచబడతాయో అక్కడ వ్యవసాయం వికసిస్తుంది. భారతదేశం ప్రధానంగా వ్యవసాయక దేశం. అందువల్ల అన్ని సాహిత్య ప్రక్రియల్లో వ్యవసాయక సంస్కృతి కన్పిస్తుంది.

వ్యవసాయమే మానవ జీవన వికాసానికి దోహదం చేస్తుందని అందరి అభిప్రాయం. అటువంటి వ్యవసాయ దారుడు అన్నదాతగా ఉంటాడని కవులు ఆశించారు. శ్రీ దువ్వూరి వారి ఈ క్రింది పద్యం చూడండి

ఉండి తిన్నను లేక వస్తున్న గాని
యాస చేయవు పరుల కష్టార్జితంబు
నాక లెత్తగ నీపంచ కరుగు నతిథి
తినక త్రావకపోయిన దానము లేదు

కృషీవలుడు కావ్యంలో కర్షకుణ్ణి గూర్చి ఈ విధంగా ఎన్నో అంశాలు శ్రీ దువ్వూరి వారు చెప్పారు. తన కష్టార్జితం తప్ప మరొక దానిని ఆశించని కర్షకుని ఉదాత్త జీవనం చిత్రీకరించబడింది. అంతేగాక తన దగ్గరికి వచ్చిన అతిథికి అన్నం పెట్టి అన్నదాతగా కర్షకుడు నిలుస్తాడని శ్రీ దువ్వూరి అన్నారు. ఈ సత్యాన్ని బట్టే యోగి వేమన అన్ని దానములకు అన్న దానము మిన్న అన్నాడు. కర్షకునికి, కర్షక జీవనానికి సంబంధించి, ఎన్నో విషయాలు ప్రతిబింబిస్తున్నాయి. సుమతీ శతకారుడు కూడా వ్యవసాయక జీవనమే శ్రేష్ఠమైనదని అన్నాడు

అడిగిన జీతం బియ్యని
మిడిమేలపు దొరను కాల్చి మిడుకుట కంటెన్
వడిగల ఎద్దుల గట్టుక
మడి దున్నక బ్రదుకవచ్చు మహిలో సుమతీ!

ఇటువంటి పద్యాలన్నీ వ్యవసాయ జీవన ప్రాశస్త్యాన్ని వివరిస్తున్నాయి. ముఖ్యంగా సామెతల్లో ఈ సంస్కృతి కన్పిస్తుంది.

"అందరికి అన్న పెట్టేవాడు రైతే"

ఈ సామెత కర్షకుని ప్రాధాన్యాన్ని తెలియజేస్తుంది. అందరికి పని కల్పించడంతో పాటు ఆ పనికి తగ్గ ప్రతిఫలం అందించే వ్యవస్థ, యాజమాన్యం, ప్రభుత్వం ఉన్నప్పుడు మాత్రమే ఈ దేశంలో శాంతి సుస్థిరత భద్రత ఉంటాయి. అయితే వ్యవసాయానికి అనుకూలమైన వాతావరనాన్ని నిర్మించుకున్నప్పుడే రైతు అందరికి అన్నం పెట్టగల్గుతాడు.

కర్రు, కొండి, నాగలి, బొక్కెన, తొండం, మోట తదితర వ్యవసాయక పరికరాలు రైతుకు ఇతర వృత్తుల వారు అందిస్తారు. కుండలు, పాత్రలు, సొమ్ములు ఇటువంటి వస్తువులు కూడా ఇతర వృత్తుల వారే రైతుకిస్తారు. ఏ వృత్తిలో ఎటువంటి ఉత్పత్తి వచ్చినా అవి వినియోగించుకునే వారికి అందే ఏర్పాటు ఎవరు చేసినా, అందరికి అన్నం అందేది మాత్రం వ్యవసాయదారుని వల్లనే. తాను ధాన్యమిచ్చిన లేదా ఒక వ్యాపార కేంద్రం నుండి పది మందికి అందినా, అది వ్యవసాయదారుని కృషే అని చెప్పాలి. కేవలం మానవులకే కాక పశుపక్ష్యాదులకు కూడా వ్యవసాయదారుని వల్లనే ఆహారం అందడం మనం చూస్తూనే ఉన్నాం. వ్యవసాయక క్షేత్రంలో వరి, జొన్న తదితర ధాన్యాలు చేతికి వచ్చే సమయంలో రకరకాల పక్షులు, భూమిలోని ఎలుకలు ఇతర క్రిమికీటకాదులు ఈ ధాన్యాన్ని ఆహారంగా వినియోగించుకుంటాయి. కాబట్టి అందరికి అన్నం పెట్టేవారు రైతే అన్న సామెత పరమ సత్యం.

వ్యవసాయక జీవనం వదిలి మరొక రంగంలో ప్రవేశించిన రైతు బాధ పడడం వెనుక కూడా ఇంత ఉత్తమ వృత్తిని నేను వదిలిపెట్టాను కదా అన్న వేదననే విన్పిస్తుంది.

హాలికుడగాని పటలేదు హలమునెపుడు
సీత తల్లికి సేవల చేయలేదు
కలము గిరగిరా త్రిప్పితి తెలివి కొలది
వాణి కొలువున గడిచెను ప్రాయమెల్ల

శ్రీ సురవరం వారు నేను రైతునై కూడా హలం పట్ట లేదని కలం గిరగిరా త్రిప్పి సరస్వతీ దేవికి సేవ చేశానని వేదన చెందారు. పూర్వం నుండి వస్తున్న ఒక పవిత్ర వృత్తిని పరిస్థితులు అనుకూలించక వదిలివేసినవారు బాధపడడం సహజమే. అయితే వ్యవసాయక సంస్కృతిని ప్రబోధించిన ఈ క్రింది సామెతను చూడండి

"అన్నం లేకుంటే జొన్న సాగు చెయ్యి"

చైనాలో ఒక మంచి సామెత ఉన్నది, ఒకరికి నీవు దానం చెయ్యకు. అతను పని నేర్చుకొనేట్టు చెయి అని దానర్థం. దానం చెయ్యడం వల్ల మళ్లీ మళ్లీ తనకు ఎవరో ఇస్తారని దానం పొందిన మనిషి అనుకుంటాడు. కాని ఒక పని స్వరూపం తెలిసిన వ్యక్తి ఆ విధంగా భావించదు. తాను పనిచేసి ఆ ఫలసాయాన్ని తన ఆహారంగా మలుచుకుంటాడు. అందుకే అన్నం లేకుంటే జొన్న చేను పెట్టి జొన్నలు పండించి తుష్టిగా పుష్టిగా జీవించు అని ఈ సామెత సందేశం అందిస్తున్నది.

నిరంతరం కర్మ చేస్తూ ఉండు అన్న భగవద్గీత ప్రబోధం కూడా ఇదే. కాడి, కవ్వం, కదురు ఏ ఇంట ఆడితే ఆ ఇంటిలో కరువు లేదు అనే ఒక మంచి సామెత మనము వింటుంటాం. కాడి వ్యవసాయానికి సంబంధించింది అంటే నిరంతరం వ్యవసాయ జీవనం కొనసాగే టట్టుగా వ్యవసాయదారుడు అలాంటి వాతావరణం సృష్టించుకోవాలి సరిగ్గా వ్యవసాయం చేయకున్నా పంట బాగా వస్తుంది అని భావించడం తప్పు. అందుకే దున్నక పెడితే కొయ్య పండుతుంది అన్న సామెత వచ్చింది. అంటే భూమిని సరిగా దున్నకుండా విత్తనం పెడితే అది బాగా ఎదగదనీ, ఆ చేనుకొయ్యవలసిన అవసరమే రాదని దీనర్థం. శ్రద్ధతో వ్యవసాయం చేసినప్పుడే మంచి పంట వస్తుంది. కాడి నిరంతరం ఆడాలి అనే దానివెనక ఇదే భావన ఉంది. అదే విధంగా కవ్వం ఆడాలి అనే పదంలో పాడి పశువులు పెంచబడాలి అనీ, వాటివల్ల వెన్న, నెయ్యి, పాలు, పెరుగు, గృహ జీవితంలో అందరికి అందాలి అన్న ఆలోచన ఉంది.

ఇక కదురు విషయం అంతే. వ్యవసాయదారుడు వేసిన పత్తిపంట ఏకులుగా చేయబడి ఇళ్లల్లోనే దారం తీసే వ్యవస్థ ఒకటి ఉండేది. రాట్నంలో భాగం కదురు, కదురు వాడటం అంటే నిరంతరం దారం తీయడం, రైతుల గృహాలలో కూడా రాట్నంతో దారం తీసే వ్యవస్థ ఉండేది. ఆ దారాన్ని వారు నేత పనివారికి ఇచ్చేవారు. వారు దుప్పట్లను, పంచెలను, చీరలను నేసి దానికి తగిన మూల్యం తీసుకుని రైతులకు ఇచ్చేవారు. పూర్వకాలం గ్రామాలలో కేవలం రైతులే కాక ఇతర వృత్తుల వారు కూడా దారం తీసి నేతపనివారికి అందించేవారు. ఆ తర్వాత చిన్న చిన్న యంత్రాలు వచ్చిన కాలంలో కూడా కదురు మీద తీసిన దారానికి చాలా కాలం గౌరవం ఉండేది.

ఈనాటికీ కొందరు ఆ గౌరవాన్ని కాపాడుతున్నట్లుగా నేత వస్త్రాల్ని ధరించడం మనం చూస్తాం. ఈ ఒక సామెత వెనుక మానవ జీవన సంస్కృతి ఇంత గొప్పగా ముడపడి ఉంది.

అయితే కాలం మారిపోతున్నది. వ్యవసాయ దారుల పిల్లలు వ్యవసాయం మీద శ్రద్ధలేని వారవుతున్నారు. ఆ కారణంగానే రైతు దెబ్బ తింటున్నాడు. ఈ సందర్భంలోనే అబ్బ త్రవ్వితే అబ్బాయి పూడ్పించాడు అనే సామెత పుట్టింది. చేనుకు నీటి కొరకు తండ్రి బావి త్రవ్వించాడు. కాని కొడుకుకు ఆ బావి గొప్పతనం తెలియలేదు. అందువల్ల దానిని మట్టితో నింపి చదును చేశాడు. ఈ సామెత మరో అర్థాన్ని కూడా ఇస్తుంది. తండ్రి సంపాదించి

పెట్టింది కొడుకు కాపాడలేకపోయాడు అనేదే ఆ అర్థం. ఇటువంటి సందర్భంలోనే అన్నీ పండించిన రైతుకు అన్నమే కరువు అనే సామెత పుట్టుకొచ్చింది. ఎవరు శ్రమ చేస్తారో వారికి ఫలితం అందాలని ఎవరమైనా కోరుకుంటాం. రైతుకు అమ్మ బోతే అడవి కొనబోతే కొరివి అన్న విధంగా ఉన్నప్పుడు నిజంగా అతనికి అన్నం దొరకని పరిస్థితే ఏర్పడుతుంది. ఆ కారనంగానే ఆధునిక కాలంలో యాజమాన్య వ్యవస్థ పద్ధతి (మేనేజ్‌మెంట్ పాలసీ) అనే శాస్త్రం ఒకటి పుట్టకొని వచ్చింది. దీని ప్రకారంగా రైతును అధ్యయనం చేయమని కోరుతున్నారు. భూమి, నీరు, విత్తనాలు, వ్యవసాయ పరికరాలు, ఎద్దులు, ఎరువులు, తదితర వినియోగాల విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని రైతులు తెలుసుకొంటున్నారు.అందుకే అప్పచేసి పప్పు కూడు తినరాదని, అబద్ధం చెప్పితే అన్నం పుట్టదని, అభ్యాసం కూసువిద్యని, ఇలా ఎన్నో సామెతలు వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేసేవి కూడా జీవితంలో నిలదొక్కుకునేట్లు చేశాయి. అంతేకాకుండా అయిన వాళ్ళకు ఆకుల్లోను కాని వాళ్ళకు కంచాల్లోను పెట్టరాదని కొన్ని నిషిద్ధ సూత్రాలను సామెతలు నిర్దేశిస్తున్నాయి. పైగా అరవై ఆరు పిండివంటలు, ఆవుచంటిలోనే ఉన్నాయని గోవుల పోషణ అవసరాన్ని తెలియజేస్తున్నాయి.

దేశం, కాలం, వాతావరనం అన్ని తెలిసి ఏ పనికైనా పూనుకోవాలని నేటి యజమాన్యా పద్ధతులు బోధిస్తున్నాయి. సామెతల్లో కూడా ఇటువంటి జీవన సంస్కృతి ప్రతిబింబిస్తుంది. ఆరుద్ర కార్తె విత్తనానికి అన్నం పెట్టిన ఇంటికి సేటు లేదు - అంటే విత్తనం ఆరుద్రలోగానే భూమిలో విత్తాలని అర్థం. ఆరుద్ర తర్వాత విత్తే ధాన్యం సరిగా పంటనివ్వదు అని ఈ సామెత సూచిస్తుంది.

గృహజీవనంలోను వ్యవసాయక జీవనంలోను ఏ విధంగా వ్యవహరించాలో కూడా సామెతల ద్వారా తెలుసుకోవచ్చు. అలు ఏడ్చిన ఇల్లు ఎద్దు ఏడ్చిన సేద్యం ముందుకు రావు.. అంటే ఇంట్లో గాని పొలంలో గాని కష్టాలుండరాదు, కంట తడి పెట్టరాదని గ్రహించాలి. సుమతీ శతకకారుడు కూడా "కలకంఠి కంట కన్నీరొలికిన సిరి ఇంటిసుండనొల్లదు" అన్నాడు. ఇల్లు కళకళలాడాలి, వ్యవసాయ క్షేత్రం అదే విధంగా ఉండాలి.

ఈ విధంగా వ్యవసాయక సామెతలను పరిశీలిస్తే ఎన్నో విషయాలు బహిర్గతమవుతాయి. సామాజిక జీవనానికి మూలాధారమైన వ్యవసాయం, వ్యవసాయక సంస్కృతి వికాసం, పరిరక్షణతో పాటుగా వ్యక్తిగత సంస్కృతి, సమాజ సంఘటన, కుటుంబ శాంతి, జాతి శ్రేయస్సు, ఇలా ఎన్నో అంశాలను వ్యావసాయక సామెతల ద్వారా అనుశీలించే అవకాశం ఉన్నది. అప్పుడు సామెతల ద్వారా వ్యక్తివికాసం, గృహ జీవనం, సమాజ సంఘటనం, జాతి నిర్మాణం, దేశ వికాసం, విశ్వమానవతావాదం తదితర అంశాలెన్నింటినో వెలికి తీయవచ్చు.

సామెతలు సాహిత్యంలో సాంస్కృతిక అమృత బిందువులని నిరూపించవచ్చు.

BHAVAVEENA
Vol. 18, Issue. 2, February 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

జాషువా కవిత్వం – ప్రకృతి చిత్రణ

– డా॥. వెల్దండి శ్రీధర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగు అధ్యయనశాఖ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, హయత్‌నగర్ - రంగారెడ్డి.

గుర్రం జాషువా కవిత్వంలో కుల వివక్ష వ్యతిరేకత ఎంత గాఢంగా ఉంటుందో ప్రకృతి చిత్రణ కూడా అదే స్థాయిలో ఉంటుంది. నల్లమల అటవీ సమీపాన జీవించడం మూలంగా కావచ్చు ప్రకృతితో మమేకమై, ప్రకృతితో తాదాత్మ్యం చెంది ఏ విషయాన్ని వర్ణించినా అందులో ఒకించుక ప్రకృతి ప్రస్థావన రాకుండా ఉండదు. ఈ ప్రపంచంలో ప్రకృతిని అనుకరించని కవి లేడంటే అతిశయోక్తి కాదు. అసలు వస్తుస్వీకరణే ప్రకృతి నుంచి తీసుకున్నవారు కోకొల్లలు. కోమలమైన ప్రకృతి స్వరూపాన్నే కాదు దాని భీకర రూపాన్ని కూడా చిత్రించిన కవులు చాలా మంది ఉన్నారు. జాషువా రాసిన కావ్యాలలోనే కాదు, ఖండ కావ్యాలలో కూడా అద్భుతమైన ప్రకృతి వర్ణన తొంగి చూస్తుంది. గిజిగాడు, సాలీడు, నెలబాలుడు, నెమలినెలత, తుమ్మెద పెండ్లి కొడుకు, శ్మశానవాటి, శిశువు, శిల్పి, గుంటూరు సీమ, సఖీ, హెచ్చరిక, అర్ధరాత్రము, లోకబాంధవుడు, భూకంపము, చీకటి, తుఫాను, జాకీ, గోవు, మేఘుడు, నీలిమబ్బులు, సవతి తల్లి, ప్రకృతి నటన.. ఇట్లా జాషువా రాసిన అనేక ఖండ కావ్యాలలో నేపథ్యంలో ప్రకృతి వర్ణన తప్పకుండా ఉండడం గమనార్హం.

ఫిరదౌసి ఎంత అంకిత భావంతో కవిత్వం రాశాడో చెప్తూ

> "ముదురు కోయిల కంఠమున నివాసము సేయు
> కొసరింపు గూతల గుట్టు దెలిసి
> ప్రతిపుష్ప గంధ గర్భము జీల్చికొని వచ్చు పిల్ల
> గాడ్పుల జన్మవృత్త మరసి
> మేఘుంబు తెరచాటు మెఱుపుబోగము సాని మోస
> గింపుల యర్థమును గ్రహించి
> శరధి నాయకుని క్రొన్నురువు పిల్లల తీఱుబడిలేని
> యాటల భావమెఱిగి
> ముగ్ధమోహన సౌందర్య పూర్ణయైన
> ప్రకృతి రమతోడ స్నేహభావమున మెలగి
> ముప్పదేడులు సర్వాంగ పుష్టిమెఱయ
> గబ్బము రచించె ఫిర్దౌసి కవివరుండు"

-ఫిరదౌసి

ఫిరదౌసి అను పారసీక కవి గజనీ మహ్మద్ కోరిక మేరకు షానామాను కోకిల కంఠములోని కూతలాగా, పుష్పాల పరిమళాన్ని కడుపులో దాచుకొని వచ్చే పిల్ల గాడ్పుల్లాగా, మెరుపు అనే బోగము స్త్రీయొక్క మోసగింపు మాటల అర్థాన్ని అవగతం చేసుకొని, ముగ్ధమోహన సౌందర్యంతో తొణికిసలాడే ప్రకృతితో స్నేహంగా మెలగి ముప్పయేండ్లు ఇష్టపడి సర్వాంగ సుందరంగా కావ్యం రాసి సమర్పించాడని కవి వర్ణన. ఇంతచేసి ఫిరదౌసికి చివరకు ఏగతి పట్టిందో మనకు తెలిసిందే. రాజులు మాట తప్పి ప్రవర్తిస్తారని తెలుపుతూనే ప్రభువులు తమ తప్పును గ్రహించి దిద్దుకుందామనే సరికి జరగాల్సిన నష్టం జరిగిపోతుంది.

స్వప్నకథ కావ్యము మొదలు కావడమే ప్రకృతి వర్ణనతో ప్రారంభమవుతుంది.

> "నేనొకనాడు స్వప్నమున నింగికి రివ్వున లేచి చంద్రబిం
> బానికి దాపునం గనుల పండువు సేయుచునున్న వింత మై
> దానమునందు వ్రాలి ప్రమదంబున దిక్కులు సూచుచుండ నా
> పై నునులేత వెన్నెల తుఫానులు వీచె మనోహరంబుగన్"

- స్వప్నకథ

ఒకానొక రోజు కవి కలలో చంద్రుని మీదికి పోయి ఆనందంగా దిక్కులు చూస్తుంటే అప్పుడు అతనిపై

నునులేత వెన్నెల తుఫానులు వీచాయట. అక్కడ చంద్రుని మీద రాట్నంతో నూలు వడికే ముసలమ్మ కవికి తన కథనంతా విన్నవిస్తుంది. ఓ రోజు ఆ ముసలవ్వ ఊరుములు మెరుపులతో జడివాన కురుస్తుంటే బెదురుతున్న చూపులతో ఒక ఇంటి చావడిలోకి వెళ్లి వానకు తడవకుండా తలదాచుకుంటుంది. ఆ తర్వాత వాన వెలుస్తుంది. ఆ వాన ఎలా వెలిసిందో కవి ఎంతో హృద్యంగా వర్ణిస్తాడు.

"మగడు గొట్టిన రోదించి మానుకొన్న
పెద్దగయ్యాళివలె వాన వెలిసిపోయె
మమతలుడిగిన సన్యాసి మనసువోలె
గగనమండలంబెల్ల నిష్కలుషమయ్యె"

- స్వప్న కథ

మగడు కొడితే ఏడ్చి ఏడ్చి ఊర్కున్న గయ్యాళి భార్యలాగా వాన తెరపినిచ్చిందట. చరాచర వస్తువుల మీద మోహం విడిచిపెట్టిన సన్యాసి మనసులాగా ఆకాశమంతా నిష్కల్మశంగా మారిపోయిందట.

"తేలిక గడ్డిపోచలను దెచ్చి రచించెద వీవు తూగుటు
య్యేల గృహంబు, మానవుల కేరికి సాధ్యముగాదు, దానిలో
జాలరు, లందులో జిలుగు శయ్యలు, నంతి
పురంబులొప్పగా
మేలు భళీ! పులుంగుటెకిమీడవురా! గిజిగాడా
నీడజా!

- గిజిగాడు

శాస్త్ర సాంకేతిక రంగంలో ఇంత అభివృద్ధి సాధించినా ఒక పక్షికి ఉన్నంత శాస్త్ర విజ్ఞానం మనిషికి లేదేమో అనిపిస్తుంది పక్షి గూడు చూసినపుడు. ఆ నిర్మాణం ఎవరికీ సాధ్యం కాదుగదా అంటాడు కవి.

"తూరుపు తెల్లవారినది, తోయజబంధుడు నీదు
చూపుటం
కూరము దొంగిలించు నను కొందును, ముందు
బరిగ్రహించు నా
చారము నాది, మేల్కొనుము చల్లని గాడ్పులు
నిద్రలేచి, సం
చారము సేయుచున్నవి, ప్రసన్నములై, మనకోస
మంగనా!"

- సఖీ

తన ఇష్ట సఖితో ఇంత ఇష్టంగా ప్రకృతితో మాట్లాడినట్టే మాట్లాడుతాడు కవి.

"కారుమేఘాలు నీ మీద గంటగించి
పిడుగు గాయాలు మేన గావించుచున్న
నచలవై, ధైర్యవృత్తి బాయవు గదమ్మ?
అవని! నేడేల? గడగడలాడినావు?"

- భూకంపము

బిడ్డకు ఏ ఆపద వచ్చినా తల్లి కడుపులో చొచ్చి తనను తాను కాపాడుకుంటాడు కదా. ఓ భూమాతా అలాగే సమస్త చరాచరము నీ కడుపులో దాక్కుంటుంది కదా. అలాంటిది నీ కడుపు వక్కలయ్యేంత శక్తి ఎక్కడ పుట్టింది. ఈ భూకంపమెక్కడిది? అని ప్రశ్నిస్తాడు.

"ప్రళయ కాలాన సూర్యబింబము నశించు
జిక్కు చీకటి రాజ్యంబు జేయునపుడు
పతనమును గోరు పగలు శాశ్వతము గాదు
పెంపు నిలుచునె నడుమంతరంపు సిరికి"

- చీకటి

చీకటే శాశ్వతమైన ఈ లోకంలో నడుమంతరపు సిరిలాగా వచ్చే పగలు శాశ్వతము కాదు గదా! అని చీకటిని వర్ణిస్తాడు.

"గాలికి సాగి యుత్తరముగా పయనించెడు నీలిమబ్బులీ
నేలకు డిగ్గలేదనుచు నింద యొనర్చువు కర్షకోత్తమా!
బేలవు, మాయమబ్బులవి భీరుల బాలుర బుగ్గిజేసి బౌ
ద్ధాలయ గర్భముల్ కలచియాడు జపానుల
బాంబు క్రొంబొగల్"

- హెచ్చరిక

అమెరికా జపాను మీద వేసిన బాంబుల ఫలితంగా

ఆకాశంలో పుట్టిన మాయా మేఘాలవి. వర్షాన్నివ్వవు సరికదా, నేలనంతా బుగ్గిపాలు చేస్తుంది అని హెచ్చరిస్తాడు.

"కోయని కూసినం గగన గోళము సర్వము దద్దరిల్ల మా
వాయస జాతి గుంపులయి వచ్చి సహాయ్య మొనర్చి న్యాయ మ
న్యాయము దీర్చిపోవు భువనంబున నోరుగలట్టి వానిదే
యీ యుగమందు రాజ్యము జుమీ గమనింప వివాద మేటికిన్"

- సవతితల్లి

కాకిని ఈసడించుకుంటాము కాని కాకులకున్న ఐక్యత మనుషులకెక్కడిది? మాలో ఒక్కనికి అన్యాయం చేసినా వాని గోరి దగ్గర పిండం తినేదాకా వదిలిపెట్టం. కావు అని కూత పెడితే చాలు మా బలగమంతా వాలిపోయి న్యాయం, అన్యాయం తీర్పు చేప్పేస్తామంటాయి కాకులు. నిజానికి కాకులను చూసి కూడా మనిషి ఇంకా చాల నేర్చుకోవాలి.

"అలరారెన్ దెలిమబ్బులున్నత ధరేంద్రాగ్రంబులన్, బంతి తో
టలు, చేమంతులు గుమ్మడుల్ పసుపు బట్టల్ దాల్చి, లే మొగ్గ న
వ్వులతో స్వాగతమిచ్చు చున్నవి, భవత్పుణ్యాగ మంబెల్ల సీ
మల విశ్రాంతికి కారణంబగు గదమ్మా! పర్వరాజ్ఞీ మణీ!"

- సంక్రాంతి

పండుగలలో రాణిలాంటిది సంక్రాంతి పండుగ. ఆరు గాలం కష్టపడిన రైతుల చెమటలు ధాన్యరూపంలో ఇంటికి చేరే సమయం. నీళ్లు మోసి మోసి మేఘాలు పర్వతాల మీద విశ్రాంతి తీసుకునే కాలం. కాడి బరువును మోసి మోసి ఎడ్లు హాయిగా నెమరు వేసే కాలం. మనుషులకే కాదు సమస్త ప్రకృతికి సెలవు రోజు సంక్రాంతి పండుగ అంటాడు కవి.

"జలదా, యింద్రధనుస్సు వట్టుకొని నీ సాన్నిధ్య మందున్న యా
విలుకాడెవ్వడు? లక్ష్యమేమిటి? భవద్విద్యుల్లతా హాసలీ
లల యొయ్యారము లేమి? కర్షకుల కుల్లాసంబు కల్పించి, నె
మ్మోల నాడించెడు నీ విచిత్ర చరితంబున్ మాకు బోధింపుమా!"

- మేఘము

చేతనా చేతన వస్తువులను తృప్తిదీర అమృత దానంబు చేసే మోహనుడా! భీకరమైన పిడుగులను ఎందుకు కురిపిస్తున్నావు? ఈ స్వభావం మానుమోయి అని మేఘానికి విన్నవించుకుంటాడు. ఇంత దాన గుణమున్న నీకు హింసతో కలహం ఎందుకు వాన కోయిలను రాయబారిగా పంపి సమాధానపడు అని కూడా సలహా ఇస్తాడు కవి.

"వానదడిసిన భూమి దర్పణమునందు
ప్రకృతి రమ తలక్రిందుగా ప్రతిఫలించె
ముసలి సూర్యుని పసలేని మోము జూచి
మూతి ముడియించె బడుచు టంభోజ వనము"

- ప్రకృతి నటన

వానకాలం రాగానే ప్రకృతి ఒక్కసారి ఎంత వింతగా మారిపోతుందో హృద్యంగా వర్ణిస్తాడు. వాన రావడానికి ముందు ప్రకృతి ఎలా తన స్వరూపాన్ని మార్చుకుంటుందో అణువణువు పరిశీలించి వివరిస్తాడు. వానకు తడిసిన భూమి అనే అద్దంలో ప్రకృతి రమ తనను తాను తల కిందులుగా చూసుకున్నదట. ముసలి సూర్యుని కాంతి హీనమైన ముఖం చూసి అంభోజ వనము మూతి ముడిచిందట.

"పక్షి సుందరి నీ చిన్ని కుక్షి నిండ
నిన్ని నీరంబు బలహారమున్న జాలు
నెన్ని దేశాలు తిరిగిన నేమి నీకు
నీవు నా వలె పుట్టు బానిసవు గావు"

- గబ్బిలం

జాషువా పేరు చెప్పగానే గుర్తుకొచ్చే కావ్యం గబ్బిలం. గబ్బిలాన్ని ఈశ్వరుని దగ్గరకు రాయబారిగా పంపి తన గోడునంతా ఆ దేవదేవునికి విన్నవించుకుంటాడు దళితుడు. ఆ సందర్భంలో ప్రకృతిలో సమస్తం ఎంతో స్వేచ్ఛగా సంచరిస్తున్నాయి. నేను మాత్రమే పుట్టు బానిసను. చివరకు చిన్న పక్షి అయిన గబ్బిలం కూడా ఎంతో స్వతంత్రంగా తన ఇష్టానుసారం నడుచు కుంటుంది. ఆ స్వేచ్ఛ నాకు లేదు గదా అని ఆవేదన వ్యక్తం చేస్తాడు ఆ దళితుడు.

"ఎంత కోయిల పాట వృధ యయ్యెనో కదా చిక్కు చీకటి వనసీమలందు
ఎన్ని వెన్నెలవాగు లింకిపోయెనో కదా! కటిక కొండల మీద మిటకరించి
ఎన్ని కస్తురిజింక లీడేరెనో కదా! మురికి తిన్నెల మీద పరిమళించి
ఎన్ని ముత్తెపురాలు భిన్నమయ్యెనో కదా! పండిన వెదురు జొంపముల లోన
ఎంత గంధవహన మెంత తంగెటి జున్ను
యెంత రత్నకాంతి యెంత శాంతి
ప్రకృతి గర్భమందు భగ్నమైపోయెనో
పుట్టరాని చోట పుట్టుకతన"

- గబ్బిలం

పుట్టరాని చోట పుట్టడం వలన ఒక దళితుని జీవితం, ప్రతిభ, కాలం, శ్రమ ఎంత వ్యర్థమైపోయిందో ప్రకృతితో పోల్చి చెప్పడం జాషువా మహాకవికే చెల్లింది. ఈ అన్యాయం అనాదిగా ఇప్పటికీ జరుగుతూనే ఉంది. దళితుని ఏ సృష్టికి విలువ లేదు. అతడు ముట్టుకుంటే ప్రకృతి కూడా మలినమైపోతుందేమోనని యుగాలుగా సవర్ణులు ఆందోళన పడుతూనే ఉన్నారు. ఈ వివక్షను ఎంతో సుతిమెత్తగా ప్రశ్నిస్తాడు కవి.

"ఉదయ సంధ్యాదేవి యొడినిండి దిగజారి కుఱ్ఱగాడుపులాడుకొనెడు వేళ
ప్రియుడు కొండలకెక్క బెదరి యొక్కొక చుక్క వినువీధులను జారుకొనెడు వేళ
తమ్ములో జెరవడ్డ తుమ్మెద ఖయిదీలు ఆలు బిడ్డల జూడ నరుగు వేళ
అంభోజ మిత్రుడు యమున చెక్కిలి మీద పసుపు కుంకుమ సిరుల్ విసరు వేళ
పసిడి పాన్పు డిగ్గి పన్నీటి కోనేట
జలకమాడి, మేలివలువ గట్టి
మహిత భక్తి మీర మజ్జీదునకు బోవు
బాదచారియగుచు బాదుషాహ"

- ముంతాజ్ మహల్

షాజహాను మజీదుకుపోయే సన్నివేశాన్ని ఎంతో రమ్యంగా వర్ణిస్తాడు కవి ఇక్కడ. షాజహాన్, నూర్జహాన్‌ల ప్రేమ జగమెరిగినదే.ఉదయమనే సంధ్యా దేవి ఒడి నుంచి దిగిన పిల్లగాలులు ఆడుకునే సమయంలో, సూర్యుడనే ప్రియుడు కొండల మీదికి ఎక్కుతుంటే ఒక్కొక్క చుక్క బెదిరిపోయి వినువీధిలోకి మాయమయే సందర్భంలో, పద్మమనే జైలులో ఖైదీలుగా ఉండిపోయిన తుమ్మెదలు తమ భార్యా, పిల్లల్ని చూసుకోవడానికి పోతున్నప్పుడు, సూర్యుడు యమునా నది చెక్కిలి మీద పసుపు, కుంకుమలు చల్లుతున్న వేళ, బంగారు పాన్పు దిగి, పన్నీటి కోనేటిలో స్నానమాడి, పట్టు పీతాంబరాలు ధరించి అమితమైన భక్తితో పాదుషా మసీదుకు పోతున్నాడు.

"పయనంబు సాగించు మొయిలు తిన్నెల మీద కనుపింపలేదు నీ కాలిజాడ
అరవిచ్చి మురిపించు మెరుపుల తోటలో మిట్టాడ లేదు నీ మేని కాంతి
కొమరారు నిండు పున్నమ చందమామలో భాసిల్ల లేదు నీ హాస లవము
సచరా చరంబైన సర్వ సర్వంసహ వినిపింపలేదు నీ విమల వాక్కు
ఏ రహస్య సరణి, యే హరిత్తుల జాడ

నీ నిలింపరథము నిర్గమించె
నాదు నేత్ర యుగళి నాట్యమాడెడు నిన్ను
నెట్టు దొంగిలించె నీశ్వరుండు"

- ముంతాజ్ మహల్

ఇంకా కనులలో నాట్యమాడుతున్న ముంతాజ్ బేగంను జ్ఞాపకం చేసుకొని బాధపడుతున్న షాజహాను మనోవైఖరి ఇది. ఆమె అందానికి ఈడైన వస్తువేదీ ఈ భూమి మీద లేదని ఇంతటి ప్రత్యేకమైన నిన్ను ఆ ఈశ్వరుడు అకారణంగా, మధ్యలోనే ఎలా తీసుకెళ్లాడని కుమిలిపోతాడు షాజహాన్.

"కనుగొమ్మా! గిజిగాని గూడొక తృణాగ్రం బెట్టి లంటించి క
ట్టినదో చెట్టు చిటారుకొమ్మలకు బాండిత్యాలచ్చోట ను
ప్పునకుంబోలవు గాలి వానల శతంబున్ దూచి నిర్మించు చ
క్కని కౌశల్యము దాని చంచువునకున్ గల్గున్ యథార్థంబుగన్"

- కాందిశీకుడు

గడ్డితో నిర్మించిన గూడును గిజిగాడు ఎంతో నేర్పుతో చెట్టు చిటారుకొమ్మలకు వేలాడదీశాడు. ఆ నిర్మాణ చాతుర్యం ముందు ఎంతటి పాండిత్యమైనా ఉప్పుకు కూడా సరిపోదు. గాలి, వానలు నూరు రానియ్యిగాక ఆ గూడు చెదిరిపోదు. ఆ నైపుణ్యం ముందు అన్నీ దిగదుడుపేనంటాడు కవి.

"నదులుం గొండలు సింగముల్ బులు లరణ్యం బుల్ శరీరంబునన్
బొదలన్ దెల్లని మంచుకొండ మకుటంబున్ బూని యంభోధిపై
పదముల్ మెట్టి యనంత భాషలు ముఖాబ్జం బందు జన్మింపగా
యెదురన్ నిల్చితి వెవ్వరమ్మ! ఘనవేణీ! నన్నుగన్న మ్మవా!"

- నేతాజీ

నేతాజీ ముందు ప్రత్యక్షమైన భరతమాత సుందర స్వరూపమిది. ఈ నేల మీద ఏయే ప్రకృతి సంపద ఉందో దాని వైభవం వలన భరత మాత ఎలా వెలిగి పోతుందో చెప్తూనే భరతమాత యొక్క దీనగాథను కూడా వివరిస్తాడు ఇక్కడ కవి.

"ఆమని సామికిన్ వలపుటారతులిచ్చుచు కంఠ మెత్తి యా
రామము పల్లవింప మధురంబుగ గానము సేయు కోకిలా
భామను బోలి, నీ భయము వాసిన రాజ్యమునందు సత్కవి
గ్రామణు లాలపించెదరు గాత వినిర్భయ విశ్వగీతికల్"

- స్వయంవరం

దేశంలో భయం భయంగా సంచరిస్తున్న స్వరాజ్య కన్యక యొక్క పరిస్థితి ఇది. తనను పెండ్లి చేసుకోవడానికి నీతిమంతులు, అవినీతిమంతులు, ధనవంతులు, దరిద్రులు, దొంగలు, దొరలు పెండ్లి కొడుకులై వస్తే ఆమె భయపడి పెండ్లి పందిరి విడిచిపోతుంది. ఎక్కడో ఒక పల్లెలో నివసిస్తూ ఒకానొక యువకుడిని పెండ్లాడి స్వరాజ్యమేలుతుంది.

"కమల పుష్పచయము కన్నెత్తి చూడదు
చందమామ మోము చక్కదనము
పేదవాని కళకు పెద్దఱికంబిచ్చి
గౌరవింపదెపుడు కటిక జగము"

- స్వయంవరం

ఆకాశంలో చందమామ ఎంత అందంగా ఉన్నా కమలాలు కన్నెత్తి కూడా చూడవు. అలాగే పేదవాని ప్రతిభను, కళను ఈ లోకం ఎప్పుడూ గుర్తించదని స్వానుభవం నుండి చెప్పుతాడు కవి.

"గరికపాటికులు డఖండుడు నడయాడు
కొండవంటి వాడు, కోపధారి
పిడుగువంటి వాడు విచ్చేసె మా బడి
కయ్యవార్ల కెల్ల నయ్యవారు"

- నా కథ

కొత్తగా వచ్చిన ఉపాధ్యాయుని గుణ గణాలను వివరించిన పద్యమిది. ఒక వ్యక్తి స్వభావాన్ని కూడా

ప్రకృతితో పోల్చి చెప్పడం గమనించవచ్చు. అతడు నడయాడే కొండవంటి వాడు అంటాడు. కోపధారి. పిడుగువంటి వాడు అంటాడు.

"పంచ భూతకంబైన ప్రకృతి సుఖము
ననుభవించెడు హక్కు మర్త్యునకే కాదు
కలదు ప్రతిచ్ని ప్రాణభృత్తులకు గూడ
బలము గలదంచు దోపిడి సలుపదగదు"

- కాందిశీకుడు

పంచభూతాలతో నిర్మితమైన ఈ ప్రకృతి అందించె సర్వసౌఖ్యములను అనుభవించే హక్కు ఈ భూమ్మీది అన్ని జంతువులకు సమానంగా ఉంది. అంతేగాని బలముందని మానవుడొక్కడే ఈ ప్రకృతిని కొల్లగొడితే ఫలితం విపరీతంగా ఉంటుందని హెచ్చరిస్తాడు కవి. దీని ఫలితాన్ని ఇప్పటికే మానవజాతి అనుభవంలోకి రావడాన్ని గత కొన్ని దశాబ్దాలుగా మనం చూస్తూనే ఉన్నాం.

విలక్షణ వస్తువు, సరికొత్త భావనా బలం, నాగు బాములాంటి పద్యపు నడక, అలంకార విశాలతతో పాటు ప్రకృతినాశ్రయించి చెప్పే జాషువా కవిత్వం సహృదయుల మనసులో పదికాలాల పాటు పదిలంగా ఉంటుందనడంలో అతిశయోక్తి లేదు. ప్రబంధ కవుల కంటె కూడా మిన్నగా సామాజిక కవిత్వం చెప్పి సమకాలీన కవుల నెందరినో మెప్పించిన కవి జాషువా. తన సమకాలీన కవులు భావ కవిత్వం పేర ప్రేయసి మెల్లకన్నుల మీద కవిత్వం రాస్తూపోతే హెచ్చరించిన కవి. అంతేకాదు ఏ మార్గంలో కవిత సాగవలెనో ఆచరించి చూపిన మార్గదర్శి. భావకవులు కూడా ప్రకృతి చుట్టు కవిత్వం చెప్పినా జాషువా పద్యాలు సమాజం కోసం సాగడం గమనార్హం.

BHAVAVEENA
Vol. 18, Issue. 2, February 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253

భావ వీణ

UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

చిత్తూరు జిల్లా జానపదుల దైవ సంబంధ నమ్మకాలు

– కె. మహేష్, పరిశోధక విద్యార్థి, తెలుగు అధ్యయన శాఖ, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి.

'చిత్తూరు జిల్లా జానపదుల నమ్మకాలు, మూఢ విశ్వాసాలు, శకునాలు-పరిశీలన' అనే నా పరిశోధనాంశములో భాగంగా జిల్లాలోని జానపదుల దైవ, క్షేత్ర సంబంధ నమ్మకాలను ఈ వ్యాసంలో వివరించే ప్రయత్నం చేస్తున్నాను. మానవుడు అనాది నుండి పంచభూతాలను, ప్రకృతిని, చెట్టు, పుట్ట రాయిని దైవంగా భావించి పూజలు చేస్తున్నారు. శాస్త్రసాంకేతిక రంగాలు ఎంతో అభివృద్ధి చెందిన ఈ రోజుల్లో మానవుడు తనకు వచ్చే శారీరక, మానసిక, సామాజిక సమస్యలకు తన ముందు వుండే డాక్టర్‌లను, ఇంజనీర్లను నమ్మకుండా నేటికి కూడా దైవాన్ని నమ్మి బ్రతుకుతున్నాడంటే దేవతల మీద మనిషికి వున్న అపారమైన భక్తికి ఇది ఒక నిదర్శనం. ఆలయాల కాణాచిగా ప్రసిద్ధి చెందిన చిత్తూరు జిల్లాలో పెద్ద సంఖ్యలో క్షేత్రాలు ఉండటం వలన దైవాలకు సంబంధించిన నమ్మకాలు ఉన్నాయి. గ్రామ దేవతలు, కుల దేవతలు, క్షేత్ర ప్రసిద్ధి చెందిన శ్రీకాళహస్తి, తిరుమల, బోయకొండ గంగమ్మ, శ్రీనివాస మంగాపురం, కాణిపాకం మొదలైన ఆలయాలపై అనేక నమ్మకాలు ఉన్నాయి. ప్రతి దేవాలయానికి తనదైన చారిత్రక విశిష్టత ఉంది. ఫలానా దేవుడ్ని కొలిస్తే ఈ విధమైన కోర్కెలు నెరవేరుతాయని ఇక్కడి ప్రజలు నమ్ముతారు. వాటిలో కొన్నింటిని క్రింది విధంగా పేర్కొంటున్నాను.

ప్రమాణాల వరసిద్ధుడు :

చిత్తూరు సమీపంలో కాణిపాకం వరసిద్ధి వినాయకుడు సత్య ప్రమాణాల స్వామిగా ప్రసిద్ధి. సాధారణంగా తిరుమల వెంకన్న యాత్ర వరసిద్ధుని దర్శనంతో పరిపూర్ణమవుతుందని భక్తులు భావిస్తారు. ఏ దేవుని మీద ఒట్టు వేసిన నమ్మని వాళ్ళు సైతం కాణిపాక ఆలయ ఆవరణలో ప్రమాణం చేస్తే నిజమని నమ్ముతారు. ఎందుకంటే వక్ర దంతుడైన విఘ్నేశ్వరుడు స్వయంభువుగా వెలసిన క్షేత్రంగా కాణిపాకం ప్రతీతి. స్వామివారి ఎదుట తప్పుడు ప్రమాణాలు చేస్తే శిక్ష అనుభవిస్తారని భక్తుల భయం మరియు విశ్వాసం. స్వామివారి ఎదుట సామాన్య భక్తులతో పాటు వ్యసన పీడితులు, దురలవాట్లకు బానిసలైన వారు ప్రమాణాలు చేస్తుంటారు. అలా ప్రమాణం చేయడం వలన వ్యసనానికి బానిస అయిన వారు వ్యసనాల నుంచి విముక్తి పొందినట్లు ఇక్కడ ప్రజలు నమ్ముతున్నారు. రోజు సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి ఇద్దరికి 550 రూపాయల చొప్పున దేవస్థానం టికెట్టు నిర్ణయించింది.

బోయకొండ గంగమ్మ :

చిత్తూరు నుంచి 80 కిలోమీటర్ల దూరంలో బోయకొండ గంగమ్మ ఆలయం ఉంది. కోరిన కోర్కెలు తీర్చే అమ్మగా బోయకొండ గంగమ్మ క్షేత్రంగా ప్రసిద్ధికెక్కింది. అమ్మవారిని దర్శించుకునేందుకు ఆంధ్ర, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుండి నిత్యం వేలాది మంది తరలివస్తుంటారు. మొదటగా భక్తులు అమ్మవారి శిరస్సు పై పువ్వును ఉంచుతారు. అమ్మవారి శిరస్సు పై ఉంచిన పువ్వు కుడివైపు పడితే వెంటనే కోరిక తీరుతుందని నమ్ముతారు. మధ్యలో పడితే ఆలస్యంగా నెరవేరుతుందని, ఎడమవైపు పడితే ఆ పని జరగదని భక్తులు నిశ్చయించుకుంటారు. కోరిక నెరవేరినవారు కుటుంబ సమేతంగా విచ్చేసి మొక్కులు చెల్లించడం ఆనవాయితీగా వస్తుంది. సంతానం లేని దంపతులు అమ్మవారి ఆలయం వద్దకు చేరుకొని సంతానం కలగాలని కోరుతూ పుష్కరిణిలో స్నానం ఆచరించి తడిబట్టలతో పూజలు చేసి గర్భాలయం ఎదుట అమ్మవారిని స్మరిస్తూ నమస్కారం చేస్తారు. ఆలయం వద్దగల చెట్టుకు చిన్న రాయిని బట్టతో

ఉయ్యాలలా కట్టి సంతానం కోసం మొక్కుకుంటారు. కొండ పై అమ్మవారి ఆలయం సమీపాన అతి సహజంగా ఏర్పడిన పుష్కరిణిలోని నీరు పవిత్రమైన తీర్థంగా భక్తులు భావిస్తారు. ఈ తీర్థాన్ని సేవించడం వలన రోగాలు మటు మాయం అవుతాయని, పంటలపై చిలకరిస్తే చీడలు తొలగుతాయని భక్తుల నమ్మకం.

శ్రీకాళహస్తి :

దక్షిణ కైలాసంగా పేరొంది కోట్లాది మంది భక్తులను పునీతులను చేసే దివ్యక్షేత్రం శ్రీకాళహస్తి. శ్రీ కాళహస్తీశ్వరుణ్ణి నిష్టతో పూజించిన మూడు మూగజీవాల సమ్మేళనంతో శ్రీ-కాళ-హస్తి పేరు వచ్చిందని ప్రచారంలో ఉన్న కథలను బట్టి తెలుస్తుంది. దేవస్థానంలో స్వామి, అమ్మవార్లుతో పాటు అనేక ఇతర దేవతామూర్తుల విగ్రహాలు భక్తులను భక్తిపారవశ్యంలోకి తీసుకువెళ్తాయి. శ్రీకాళహస్తి దేవాలయంలోని కంచు గడప సమీపంలో పురుషామృగంను వీక్షిస్తే మోక్షం లభిస్తోందని శాస్త్రం చెబుతుంది. ఇక్కడ సరస్వతి తీర్థాన్ని సేవిస్తే చెవిటి, మూగవారు వ్యాధి విముక్తులవుతారని భక్తుల నమ్మకం, ఇక బంగారు బల్లిని తాకితే శరీరం పై బల్లిపడితే వచ్చే దోషాలు హరించుకు పోతాయని నమ్మకం.

రాహుకేతు పూజలు ఈ క్షేత్రంలో చేయడం తద్వారా వాటి సంబంధమైన దోషాలు కూడా నివారణ జరుగుతుందని భక్తుల నమ్మకం.

మత్తు బానిసలకు విముక్తి ప్రదాయని ఓ సూరమ్మ:

ఏర్పేడు మండలంలోని మూలకండ్రిగ ఓసూరమ్మ మత్తుబానిసల విముక్తి ప్రదాయనిగా వెలుగొందుతుంది. ఇక్కడ అమ్మవారి కృపతో ఆలయ పూజారి మద్యానికి బానిసలైన వారిచేతికి దారాలు కడతారు. అమ్మవారి మహిమ కల్గిన దారాలు ధరిస్తే మళ్ళీ మత్తుజోలికి వెళ్ళరని జానపదులు భావిస్తారు. ప్రతి మంగళ, శుక్రవారాల్లో ఏర్పేడు, రేణిగుంట, వడమాలపేట, శ్రీకాళహస్తి, తిరుపతి తదితర ప్రాంతాల నుండి అశేషంగా భక్తులు ఆలయానికి వస్తుంటారు. అలాగే ఆలయం పక్కన ఉండే నాగమల్లె చెట్టుకు పూజిస్తే కోరిన కోర్కెలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం.

సంతాన వరప్రసాదుడు కలిగిరి శ్రీనివాసుడు :

పెనుమూరు - పూతలపట్టు మండలాల సరిహద్దులోని కలిగిరి కొండపై వెలసిన కలిగిరి శ్రీ వేంకటేశ్వరస్వామి సంతాన వరప్రసాదుడుగా ప్రసిద్ధి. ఇక్కడ వెలసిన స్వామి వారిని సేవిస్తే సంతానంలేని వారికి సంతానం కలుగుతుందని భక్తుల నమ్మకం. ఆలయ ఆవరణలోని వరాల స్వామి వద్ద కోరికలు కోరి వరం పొందుతారని ప్రచారంలో ఉంది. మహావిష్ణువు కలిపురుషుడిని ఇక్కడే తన ఎడమ కాలితో పాతాళలోకానికి తొక్కాడని స్థలపురాణం అందుకు చిహ్నంగా ఆలయానికి ఈశాన్య దిశలో రాతిబండపై స్వామివారి పాదముద్ర ఉంది. ప్రతి ఏడాది తిరుమలలో స్వామివారి బ్రహ్మోత్సవాలు నిర్వహించే సమయంలో అదే మాదిరిగా ఇక్కడ స్వామి వారికి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. దాతలు పశువులను స్వామి వారికి మొక్కుబడిగా సమర్పిస్తుంటారు. వీటి కోసం గోశాలను సైతం నిర్మించారు.

కన్నుల దైవంగా దేశమ్మ :

నగిరి పరిధిలోని టి.ఆర్. కండ్రిగలో దేశమ్మ దేవత ఆలయం ఉంది. ఈ ఆలయంలోని దేవత కంటి నొప్పులు పోగొట్టడంలో ప్రసిద్ధిగాంచినదని భక్తుల నమ్మిక. అమ్మవారి తీర్థం భక్తుల కళ్ళల్లో పోయడం ఇక్కడి ప్రత్యేకత. పొంగళ్ళు పెట్టి మొక్కుకుంటే కోరిన కోర్కెలు దేశమ్మ దేవత ఈడేరుస్తుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ ఆలయానికి జిల్లా నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి భక్తులు అధికంగా తరలివస్తుంటారు. పూజా కార్యక్రమం అయిన తరువాత తీర్థం చేతిలో పోయడం ప్రతి ఆలయంలోనూ జరుగుతుంది. దేశమ్మ ఆలయంలో ఇందుకు భిన్నంగా తీర్థం కంటిలో చల్లుతారు. అలా చేస్తే కంటి రోగాలు నయమవుతాయని నమ్మకం.

సుఖ ప్రసవాన్ని ప్రసాదించే దేవతామూర్తి :

సత్యవేడు పట్టణంలో కళ్యాణవీరభద్రస్వామి ఆలయంలో ఉన్న నందీశ్వరుని విగ్రహం ఎటుతిప్పితే అటు తిరిగే విశిష్టతను కలిగి వుంది. సత్యవేడు పరిసర ప్రాంతాలకు చెందిన మహిళలు గర్భం దాల్చినప్పటి నుండి ప్రసవసమయం వరకు నందీశ్వరుని నిత్యం కొలుస్తారు. ప్రాచీన కాలంలో ప్రసవసమయంలో శిశువు అడ్డం తిరిగితే స్థానిక దేవాలయంలోని నందీశ్వరుడ్ని బిడ్డ అడ్డంగా తిరిగిన దిశవైపు తిప్పేవారట తద్వారా సుఖ ప్రసవం జరిగేదని ఇక్కడి ప్రజల విశ్వాసం. ప్రస్తుతం వైద్యసదుపాయాలు అందుబాటులో వచ్చినప్పటికి ఇక్కడ నందీశ్వరునికి పూజలు నిర్వహించిన తరువాతనే వైద్యశాలకు గర్భవతులను కాన్పుకు తీసుకెళ్ళడం సంప్రదాయంగా ఆచరిస్తున్నారు.

సంతానప్రదాయనిగా ఊడల మర్రి :

వరదయపాళెం మండలం నేల్లటూరు గ్రామంలో వందేళ్ళ పై బడిన ఊడలమర్రి చెట్టు దగ్గర వెలసిన మర్రెమ్మ సంతాన ప్రదాయనిగా కీర్తిగడించింది. దశాబ్దాలుగా ఇక్కడ ఊడలమర్రి ఎంతో చరిత్ర కలిగివుందని స్థానికులు చెబుతున్నారు. మర్రిచెట్టుకు ముడుపులు కట్టి మొక్కుకుంటే సంతానం కలుగుతుందని, కోరిన కోర్కెలు నెరవేరుతాయని ఇక్కడ భక్తుల నమ్మకం. కోర్కెలు నెరవేరినవారు అందుకు గుర్తుగా తమ చిన్నారులకు మర్రెమ్మ, మర్రెయ్య వంటి పేర్లను పెట్టుకుంటారు. నేల్లటూరు చుట్టు పక్కల గ్రామాల్లో చాలా మందికి మర్రెమ్మ, మర్రెయ్య అనే పేర్లు కలిగి వుండడం గమనార్హం.

శ్రీ పల్లి కొండేశ్వరస్వామి :

నాగలాపురం మండలం సురుటుపల్లిలోని శ్రీపల్లి కొండేశ్వర ఆలయం ఒక పుణ్యక్షేత్రం. ఈ దేవాలయం చారిత్రకంగా కొంత విశిష్టతను కలిగి ఉంది. అమృతం కోసం దేవతలు వాసుకీ అనే సర్పం సాయంతో క్షీరసాగర మథనానికి పూనుకున్నారు. పాలసముద్రాన్ని చిలికే సమయంలో భయంకరమైన కాలకూటవిషయం బయటపడింది. మహేశ్వరుడు వారికి అభయం ఇచ్చి ఆ కాలకూటవిషాన్ని చేతబూని అమాంతంగా మింగివేస్తాడు. ఆ హాలాహలం శివుని గర్భంలోకి పోనియ్యకుండా పార్వతిదేవి శివుని కంఠం పట్టుకోగా ఆ విషం కంఠం వద్దే నిలిచిపోయి స్వామిని నీలకంఠుణ్ణి చేసింది. భయంకరమైన ఈ కాలకూటవిషం మహాశక్తివంతుడైన పరమశివున్ని సైతం కాసేపు మత్తెకిస్తుంది. విషప్రభావానికి లోనైన శివుడు మైకంతో కాసేపు ఈ క్షేత్రంలో విశ్రమించాడని, శివుడు శయనించిన క్షేత్రం గనుక దీనిని 'శివశయన క్షేత్రం' అంటారని స్కందపురాణం ద్వారా తెలుస్తుంది. శివుడు హాలాహలం సేవించి విశ్రమించినందున దీనిని 'కాలకుటాసన క్షేత్రం' అని కూడా అంటారు. ఆలయంలో దక్షిణామూర్తి విగ్రహం అరుదైన రీతిలో వృషభ వాహనం పై దర్శనమిస్తుంది. పవిత్ర భారతదేశంలోని ఏ శివాలయంలోను ఇటువంటి మూర్తి కనిపించదు. ఇక్కడ దేవత పేరు గౌరి. కొత్తగా పెళ్ళి చేసుకొన్న దంపతులు మరియు పిల్లలు లేని వారు గౌరిసమేత దక్షిణామూర్తిని దర్శనం చేసుకొని సంతాన కోరిక కోరినట్లయితే వారికి సంతానం కలుగుతుందనే నమ్మకం ఉంది.

దైవాన్ని నమ్మాలి. అనారోగ్య విషయంలో మాత్రము దేవుడు బాగుచేస్తాడు అని దైవంపై భారంవేస్తే కొన్ని సందర్భాలలో ప్రాణానికి ముప్పు వచ్చే ప్రమాదము ఉంది. కావున జాగ్రత్త వహించడం మంచిది. ఒకరు నమ్మిన విషయాన్ని అందరూ నమ్మాల్సిన అవసరం లేదు. ఆయా నమ్మకాలు ఆయా వ్యక్తుల విచక్షణా జ్ఞానం మీద, అనుభవాల మీద ఆధారపడి ఉంటాయి.

ఇలా చిత్తూరు జిల్లాలోని పలు ప్రాంతాలలో ప్రసిద్ధి చెందిన ఆలయాలపై అనేక నమ్మకాలు ఉన్నాయి. వీటిని నా పరిశోధనా పరిధిలోనికి తీసుకొని ఈ పరిశోధన పత్రాన్ని రూపొందించాను.

ఆధార గ్రంథాలు :

1. ఆంధ్రుల జానపద విజ్ఞానం - ఆచార్య. ఆర్వీయస్. సుందరం
2. జానపదుల నమ్మకాలు - ఆచార్య. జి.ఎస్. మోహన్
3. జానపద విజ్ఞానాధ్యయనం - ఆచార్య. జి.ఎస్. మోహన్
4. తిరుపతి గంగజాతర - ఆచార్య. పేట శ్రీనివాసులురెడ్డి

BHAVAVEENA
Vol. 18, Issue. 2, February 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

ఉత్తరాంధ్ర కథా సాహిత్యం – అట్టాడ కథలలో మానవీయ సంబంధాలు

- మునకాల ధనలక్ష్మి, పరిశోధక విద్యార్థిని, తెలుగు అధ్యయనశాఖ, శ్రీపద్మావతి విశ్వవిద్యాలయం, తిరుపతి.

"సహిత్య స్వభావః సాహిత్యమ్"
"హితేన సహితం సాహిత్యమ్"

సమాజం హితం కోరి సమాజ శ్రేయస్సు కొరకు పాటు పడుతూ ప్రజలను సన్మార్గంలో నడిపిస్తూ, వారి జీవితాలను సుఖమయం చేసుకోవడానికి తోడ్పడే సాహిత్యం సమాజంలోనే పుడుతుంది. కాబట్టి సమాజానికి వ్యతిరేకమైనదేదీ కూడా ఈ సమాజం ఆదరించదు. కాబట్టి సాహితీవేత్తలు వివిధ సాహితీ ప్రక్రియల ద్వారా ఎందరో సాహితీవేత్తలు ఎందరో సాహితీ సమాజాన్ని సంస్కరించటానికి ఎంతగానో కృషి చేస్తూనే ఉన్నారు. అలాంటి రచయితలలో ఉత్తరాంధ్రకు చెందిన కథా, నవల, కవిత్వం మొదలగు సాహితీ ప్రక్రియల సృష్టికర్త అట్టాడ అప్పల్నాయుడు గారు విజయనగరం జిల్లా కొమరాడ మండలం గుమడ గ్రామంలో 1953 వ సంవత్సరం ఆగష్టు, 23వ తేదీన జన్మించారు. చిన్నతనంలో ఆయన ఎన్నో కష్టాలు పడ్డాడు. కోటిపాం జిల్లా పరిషత్ హైస్కూల్లో పదవ తరగతి వరకు చదువుకున్నాడు. తరువాత పార్వతీపురంలో ఇంటర్మీడియట్ చదివారు. వారు శ్రీకాకుళ సాయుధ పోరాటం వైపు ఆకర్షితులై కొంతకాలం జన నాట్యమండలిలో పనిచేశారు. రిజర్వాయర్ నిర్మాణంలో రోజువారీ కూలీగాను పనిచేశారు. ఆ తరువాత నాగావళి వార పత్రికలో పనిచేశారు. తరువాత ఆయన అదృష్టం కొద్దీ బ్యాంక్‌లో ఉద్యోగం సంపాదించుకున్నారు.

అట్టాడ అప్పల్నాయుడుకి చిన్నతనం నుంచి సాహిత్యం పట్ల ఆయనకు ఎంతో ఆసక్తి. ఆ ఆసక్తే అతనిని ఒక మంచి రచయితను చేసింది. అప్పల్నాయుడు గారు వరీనియా అనే కలం పేరుతో 100 పైగా కథలు వ్రాశారు. తొలి రోజులలా శ్రీకాకుళం ఉద్యమానికి ఆకర్షితులై విప్లవ కథకుడిగా పేరు తెచ్చుకున్నారు. తరువాత నాలుగు నవలలు, కొన్ని నాటకాలు రచించారు. ఆచన రచనలన్నీ సృజన, అరుణతార, అంకితం, ప్రజా సాహితీ, ఇండియా టుడే, ఆంధ్రజ్యోతి, ఆంధ్రప్రభ, పుస్తకం, యువత మందస, విపుల, ఆహ్వానం, వార్త, మాతన, ప్రజాశక్తి, చినుకు, స్వాతి మొదలైన పత్రికలలో ప్రచురించబడ్డాయి. అట్టాడ అప్పల్నాయుడు కథలలో ఇతివృత్తాలు కేవలం ఊహాజనితాలు కావు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ పట్నం మొదలగు ఉత్తరాంధ్ర. ఈ సమాజంలో ఏదో మూలన జరిగిన జరుగుతున్న చిన్న చిన్న సంఘటనలు, సన్నివేశాలను ఆధారంగా చేసుకొని సామాన్య మధ్య తరగతి, గిరిజనులైన సిక్కోల మొదలగు వారి జీవన విధానంను ఆధారం చేసుకొని వారికి చేరువయ్యే ఎన్నో అద్భుతమైన పాత్రలను సృష్టించారు. ఈ పాత్రల ద్వారానే అట్టాడ అప్పల్నాయుడు ప్రస్తుత సమాజంలో మానవీయ సంబంధాలను గురించి ఎంతో అద్భుతంగా మన కళ్ళకు గట్టినట్లుగా స్పష్టంగా ఆయన మనసులోని ఉద్దేశ్యాన్ని వ్యక్తపర్చాడు. మానవ సంబంధాలను గురించి ఆయన తన కథలలో సృష్టించిన పాత్ర ద్వారా చక్కగా తెలియపర్చారు. "మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలై పోయి, మానవ జీవితం మృగ్యమైపోయిందని" రచయిత తన ఆవేదనను తను సృష్టించిన పాత్రల ద్వారా తెలియపర్చాడు.

సమాజంలో వ్యక్తులతో రచయిత మమేకమై ఉంటారు కాబట్టి సమాజం చుట్టూ ఉన్న పరిసరాలను, పరిస్థితులను సంఘటనలను నిశితంగా పరిశీలిస్తాడు. వాటిని ఆధారం చేసుకొని, తన కథా వస్తువులను సహేతుకరమైన పద్ధతిలో ఎంపిక చేసుకుంటారు. సాహిత్యానికి ప్రాణం మానవ జీవితం. కావున మానవ జీవితాలను సక్రమమైన కోణంలో మరల్చడం రచయిత విధి. అట్టాడ అప్పల్నాయుడు గారు తన ఉత్తరాంధ్ర

కథా సాహిత్యంలో మానవ సంబంధాలను గురించి ఎంతో అద్భుతంగా చిత్రించారు. దానికి కారణం సమకాలీన ప్రపంచాన్ని, దానిలో ఉన్న సమస్యలను విస్మరించిన ఏ రచయిత కూడా మనుగడ సాధించలేదు. సమాజంలో నిత్యం అనేక మార్పులు, పరిణమాలు చోటుచేసు కుంటాయి. మారుతున్న కాలానుగుణంగా రచయిత కూడా మారాలి. మారుతున్న పరిస్థితులను బట్టి కథా వస్తువులను కూడా మార్చుకోవాలి. ఇది ఒక కాలానికి ఒక స్థాయికిగాని, ఒక వర్గంకుగాని, ఒక సమస్యకు గాని పరిమితమైన్పటికీ సమగ్రమైన సామాజిక స్పృహ ఉన్నప్పుడే రచయిత చాలా చక్కగా రాణిస్తాడు.

అట్టాడ వారి ఉత్తరాంధ్ర కథా సాహిత్య మానవ సంబంధాలను గురించి ఎంతో అద్భుతంగా చిత్రించారు. ఎందుకంటే వారు సామాన్య ప్రజలతో మమేకమై వారిలో ఒకరిగా జీవించారు. వారి యొక్క సాధక బాధలన్నీ చాలా దగ్గర నుండి నిశితంగా గమనించారు. అందువల్లే ఆయన రచనలో వాస్తవ పరిస్థితులు దర్శనమిస్తాయి. భారతీయ సమాజంలో ఉండే సంబంధ బాంధవ్యాలు తల్లిదండ్రు లకు, అన్నతమ్ముళ్ళు, అక్కాచెల్లెళ్ల మధ్య ఉండే సంబంధాలను రచయిత ఎంతో బాధ్యతతో రచించడం జరిగింది. మానవ సంబంధాల గొప్పతనం, వాటి విలువ అటు సమాజంతోను, ఇటు వ్యక్తులతో ఏ విధంగా ముడిపడి ఉన్నాయో రచయిత చాలా చక్కగా వివరిం చాడు. మంచి సంబంధాలే వ్యక్తులను మహా ఋషులుగా మార్చి, సమాజ అభ్యున్నతికి ఎంతో చక్కగా తోడ్ప డతాయని, మానవ కళ్యాణానికి నాంది పలుకుతాయని రచయిత ప్రగాఢంగా నమ్మారు. తను నమ్మిన సిద్ధాంతం కోసం ఎన్నో మంచి కథలు వ్రాసి వాటిలో మానవ సంబం ధాల ద్వారా మూర్ఖుల కళ్ళు తెరిపించిన గొప్ప మానవతా వాది మన అట్టాడ వారు. ప్రత్యామ్నాయ కథలో మానవ సంబంధాలు ఇంకా మిగిలే ఉన్నాయని, అవి సమాజం నుండి మాయమైపోలేదని రచయిత చంద్రమ్మ అయ్యవారమ్మ (శాంతమ్మ) పాత్రల ద్వారా ప్రస్తుత సమాజానికి తెలియపరిచారు. గుంపుస్వామినాయుడు అతని భార్య చంద్రమ్మ నీలకంఠేశ్వరస్వామి ఆలయ ధర్మకర్త. ఐదు ఎకరాల దేవుని మాన్యం ఆయన సొంత ఐదు ఎకరాల పల్లపు భూమి ఉంది. చంద్రమ్మకు పసుపు కుంకుమ కింద ఒక ఎకరం ఉంది. గొప్ప సంపన్న కుటుంబం. నీలకంఠేశ్వరస్వామి ఆలయ పూజారిగా బసవలిగం (అయ్యవారు) అతని భార్య శాంతమ్మ (అయ్యవారమ్మ)ను బరంపూర్ నుంచి పిలిపించారు. వారికి కావాల్సిన ఏర్పాట్లు చేసింది చంద్రమ్మ. అయ్యవారమ్మను సొంత చెల్లెలిగా ఆదరించింది. కష్టసుఖాల్లో ఆమెకు తోడుగా నిలిచింది. కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదని చంద్రమ్మ కుటుంబ చూస్తే అర్థమైంది. ప్రభుత్వ విధానాల వల్ల దేవుని మాన్యం దేవాదాయ శాఖ ఆధీనం లోకి వెళ్ళింది. తన ఆరెకరాల భూమి పిల్ల పెళ్ళిళ్ళకు హారతి కర్పూరంలా హరించుకుపోయింది. ఉన్న ఒక్కగా నొక్క కొడుకు సత్యనారాయణ తల్లిని పట్టించుకోవడం లేదు. వృద్యాప్యంలో చంద్రమ్మకు సొంత అక్కలా ఆదరించిందా అయ్యవారమ్మ. మనుషుల మధ్య బంధాలు, అనుబంధాలు, మమకారాలు ఏవిధంగా ఏర్పడతాయో ఎవ్వరికి తెలియదు. చంద్రమ్మ ఋణాన్ని అయ్యవారమ్మ ఈ విధంగా తీర్చుకుంటుంది. వీరికి ఏ జన్మల ఋణబంధమో ఆ నీలకంఠేశ్వరునికే తెలియాలని రచయిత తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచాడు.

అట్టాడ వారి సాహిత్యంలో ఎక్కువగా కుటుంబ వ్యవస్థను వారి మధ్య గల సంబంధ బాంధవ్యాలకు పెద్దపీట వేస్తారు. కుటుంబ సభ్యుల మధ్య గల మానవ సంబంధాలు ప్రాధాన్యతను ''సందిగ్ధాకాశం'' కథలో ఎంతో అద్భుతంగా వ్యక్తపరిచారు. కంచరాన విశ్వనాథం తన చిన్నకూతురు భావనకు టెక్కలి దగ్గర పానపాడు వాస్తవ్యులు కోత భాస్కరరావు కుమారుడు సుందరేశంతో వివాహం నిశ్చయమైంది. అయితే కట్నం క్రింద పొలము ఉన్న ఇల్లు ఇవ్వవలసిందిగా వియ్యపువారు కోరడం జరిగింది. కాని విశ్వనాథం భార్య దేవతమ్మకు ఇష్టం

లేదు. ఉన్న ఒక్క ఇల్లు కట్నం క్రింద వాళ్ళకు ఇస్తే మరి తన కుటుంబం ఎక్కడ తలదాచుకోవాలోనని బాధపడి ఈ సంబంధను ఒప్పుకోలేదు. కాని తల్లిదండ్రులిద్దరూ తన కూతురి భవిష్యత్‌కోసం ఆస్థి మొత్తం ఇవ్వటానికి సిద్ధపడ్డారు. దానికి కారణం కుటుంబ సభ్యుల మధ్య పెనవేసుకుపోయిన మానవ సంబంధాలే అంతేకాకుండా మానవతా దృకప్పథంతో ఆ పెళ్ళి కోసం ఎందరో మంచి వ్యక్తులు వారికి తోచిన మాటసాయం, ఆర్థిక సాయం కూడా చేయటానికి సిద్ధపడ్డారు. భారతీయ సమాజంలో నమాన సంబంధాలను ఉన్న విలువలు ఎంతో అద్భుతంగా సమాజానికి రచయిత తెలియపర్చారు.

ఉత్తరాంధ్ర విప్లవ సాహిత్యంలో అట్టాడ వారు ఎన్నో కథలు వ్రాశారు. గిరిజనులను, బలహీన వర్గాల ప్రజల కష్టాలను షావుకారులు దారుణంగా దోపిడీ చేసి వారిని చిత్రహింసలకు గురిచేస్తున్నారు. ఆ బాధలు చూసి జాలిపడి ఎందరో మానవతా దృక్పథంతో వారికి ఎందరో సాయం చేసి మానవ సంబంధాలు ఇంకా బ్రతికే ఉన్నాయని తెలియపర్చాడు రచయిత. "పోడు - పోరు" కథలో (సవర్రాజుక శ్రీరాములు) గిరిజనుల సంపదలను అతి దారుణంగా దోచుకుంటున్నాడు. తులసి వలసకు చెందిన గిరిజనుడు బడ్డిక మంగయ్యను ఎన్నో చిత్ర హింసలకు గురిచేసి వారి సంపదలను అన్యాయంగా దోచుకుంటే ఎంతో మానవతా దృక్పథంతో కొమరాడకు చెందిన జనార్ధనం మాస్టారు మంగయ్య బిడ్డ కొడుకుకు ఎంతో సాయం చేశారు.

అట్టాడి అప్పల్నాయుడు గారి ఉత్తరాంధ్ర కథా సాహిత్యంలో మానవతా విలువలతో కూడిన కథా వస్తువులను ఎన్నుకుని, వాటికి తగిన పాత్రలను సృష్టించారు. పాత్రలన్నీ జీవం పోసుకుని మన కళ్ళ ముందు సజీవ శిల్పంలా దర్శనమిస్తాయి. కాలాలు మారినా, యుగాలు మారినా మానవ విలువలలో ఎలాంటి మార్పు ఉండదని అప్పుడూ ఇప్పుడూ ఎల్లప్పుడూ మానవ సంబంధాలు సమాజంలో మంచితనంను పెంపొందిస్తాయని రచయిత తన ఉత్తరాంధ్ర కథా సాహిత్యం ద్వారా నిరూపించారు.

మనిషి ఎప్పుడూ ఒంటరివాడు కాదని, మొదట సమాజంతోను తరువాత కుటుంబంలో సభ్యుడు. కాబట్టి బంధాలు, అనుబంధాలు ఆప్యాయతలతో పెనవేసుకు పోయాడు. ఇటీవల కాలంలో కుంచించుకుపోతున్న మానవ సంబంధాలను తన కథా సాహిత్యం ద్వారా మేల్కొలిపిన సమకాలీన సాహితీవేత్త అట్టాడి వారు.

ప్రస్తుత సమాజంలో విపరీతమైన మార్పులు చోటు చేసుకున్నాయి. ప్రపంచీకరణ, నగరీకరణ, పారిశ్రామికీకరణ నేపథ్యంతో యావత్ ప్రపంచం ఓ కుగ్రామంగా మారింది. వ్యక్తుల మధ్య స్వార్థం పెరిగిపోయిన ఈ దశలో మానవ సంబంధాలకు ప్రాధాన్యత యిచ్చి రచనలు ప్రస్తుత పరిస్థితులకు ఎంతగానో తోడ్పడతాయని అట్టాడి అప్పల్నాయుడు గారు తన రచనత ద్వారా నిరూపించారు. సదా చిరస్మరణీయులు.

ఆధార గ్రంధాలు :

1. తెలుగు సాహిత్య చరిత్ర - ప్రొ. వెలమల సిమ్మన్న.
2. కథానిక స్వరూప స్వభావాలు - పోరంకి దక్షిణామూర్తి.
3. తెలుగు సాహిత్య చరిత్ర - డా॥. ద్వా.నా. శాస్త్రి.
4. కథా వాఙ్మయం - పోరంకి దక్షిణామూర్తి.
5. ఆంధ్రుల సాంఘిక చరిత్ర - సూరవరం ప్రతాపరెడ్డి.
6. ప్రత్యామ్నాయం - అట్టాడి అప్పల్నాయుడు.
7. సందిగ్ధాకాశం - అట్టాడి అప్పట్నాయుడు.
8. పోడు - పోరు - అట్టాడి అప్పల్నాయుడు.

BHAVAVEENA
Vol. 18, Issue. 2, February 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

నామిని సుబ్రహ్మణ్యం నాయుడు కథలు – బాల్యచిత్రణ

– ఉషారాణి పిల్లి, తెలుగు శాఖాధ్యక్షులు, యస్.జి.వి.ఓరియంటల్ కళాశాల, తిమ్మసముద్రం.

చిత్తూరు జిల్లా గ్రామాల్లోని సహజ జీవితం పట్ల సంపూర్ణావగాహన నామినికి ఉంది కాబట్టే ఆ జీవితాన్ని కథావస్తువుగా తీసుకున్నాడు. ఈ కథలన్నీ సమకాలీన జీవితాలను ప్రతిబింబించిన కళాఖండాలు. నామిని కథ లన్నీ కూడా సరళ ఇతివృత్తంతోనే సాగుతాయి. ఎత్తుగడ మొదలుకొని ముగింపు వరకు సూటిగా సాగిపోతాయి. ఎక్కడా అనుకోని మలుపు, చిక్కులుగాని ఉండవు. పాఠకుణ్ణి కథలోకి తీసుకుపోయే పద్ధతే సరళంగా ఉంటుంది. కథ ఎత్తుగడ ఇతివృత్త కల్పనతో ప్రారంభ మౌతుంది. ఈ విధంగా కథ, కథనం ఒక్కసారే మొదలవు తుంది. అయితే కొన్ని కథల్లో సంభాషణతో ఎత్తుగడ మొదలౌతుంది. ''ఎర్రని ఎండలో మా అమ్మ కడుపు' కథ కథనంతోనే మొదలౌతుంది.

"మా పలుకొటం అయ్యోరుకు గెడ్డారం వుండేదిగాదు. ఆయన కుడిచేతి మణికట్టు మీద ఒక వాత వుండేది. మా పిల్లకాయల్లో శానామంది మణికట్లకు అటువంటి వాతలు ఉండాయి." (సుబ్రహ్మణ్యం నాయుడు నామిని : పచ్చనాకు సాక్షిగా : 1986: పుట- 1) ఈ విధమైన ఎత్తు గడ వలన పాఠకుడు హాయిగా, ఉల్లాసంగా కథను చద వడం మొదలు పెడతాడు. ఆ పాఠకుణ్ణి నెమ్మదిగా ముందుకు నడిపిస్తూ కథ హఠాత్తుగా గంభీరమైన వాస్తవిక సంఘటనలతో పాఠకుడి హృదయాన్ని కదిలిస్తుంది.

స్కూలు జీవితాన్ని ముందుగా వర్ణించి, తర్వాత స్కూలు నుంచి పాఠకుడిని నెమ్మదిగా తనతోపాటు 'కయ్యకాలువ' దగ్గరకు తీసుకురావడమే కథలోని మలుపు. ఇది హఠాత్తుగా, అనుకోకుండా ఏర్పడిన మలుపు కాదు. స్కూలు విడిచిపెట్టిన తర్వాత పిల్లలు ఇంటికి వెళ్ళడం సహజం. కానీ రచయిత తల్లి పాలంలో పని చేస్తుండడం వల్ల అక్కడికే పోతాడు.

ఇక్కడ నుంచి కథ వేగంగా నడిచి 'పరాకాష్ఠ'కు చేరు కుంటుంది. ''ఒకానొక విషమస్థితి అత్యంత గాఢమై నప్పుడు లేదా కొన్ని సమస్యల పరంపర తీవ్రత నందు కొన్నప్పుడు ఏర్పడే నిర్ధిష్టస్థితి పట్టు లేదా పరాకాష్ఠ (Climax)'' (దక్షిణామూర్తి పోరంకి : 1988 : పుట : 308) ఈ దశ నుంచి కథ వేగంగా ముగింపు వైపుగా సాగి పోతుంది. ఇక్కడ కథాగమన వేగంపెంచేందుకు అను కూలంగా సంభాషణలు ఉంటాయి.

'అమ్మా! అమ్మా! సిరంజీవుడు బలేటోడమ్మా, వోడి సంగతి నీకు తెలవదు. వోడు నన్ను పేరు పెట్టి పిలవనే పిలవడమ్మా - 'ఒరే గుడ్డోడా! ఒరే గుడ్డోడా! అనే అంటా డమ్మా - ఏమమ్మా నాకు గుడ్డా' అని సిరంజీవుడి గురించి చెప్తాను.

మనకు గుడ్డయితే పోనీలే వాడి మొకం సెందర బింబమంటనా...." (సుబ్రహ్మణ్యం నాయుడు నామిని : పచ్చనాకు సాక్షిగా : 1986: పుట : 4)

ఈ విధమైన సంభాషణలతో కథ ఆకర్షణీయ మౌతుంది. ఇలా ముందుకు సాగుతున్న కథలో 'సంగటి గంప' రావడం ఇంకొక మలుపు. ఒక్క వాక్యంతో అక్కడ కథను క్షణకాలం నిలిపి వెంటనే ముందుకు తీసుకు పోతాడు. "ఇంతలో సంగటి గంప వచ్చేది. చేసే పని చాలించి మా అమ్మ కాళ్ళు చేతులూ కడుక్కోని కుంకుం బొట్టులేని మొకంతో నీడకు వచ్చేది." (సుబ్రహ్మణ్యం నాయుడు నామిని : పచ్చనాకు సాక్షిగా : 1986 : పుట : 6) ఈ మలుపు నుంచి కథ ఒక్కసారిగా పరాకాష్ఠ దశను అందు కుంటుంది.

సంగటి గంప వచ్చిన తర్వాత ఆ సజ్జ సంగటి ముద్ద లన్నీ కొడుక్కే పెట్టేసి మిగిలిన ఒక్క ముద్ద సంగటిని చూస్తూ మానసిక వేదనను అనుభవిస్తుంది. ఈ మానసిక

సంఘర్షణే కథలో అత్యంత ప్రధానమైంది. ఈ సంఘ ర్షణను చిత్రించడమే నామిని కథలకు గల గమ్యం. కథా శరీరంలో సర్వాంగాలు సమస్త శక్తీ ఈ బిందువు మీదనే కేంద్రీకృత మైనాయి. తల్లి మానసిక సంఘర్షణను, సంఘటన సన్నివేశాల ప్రభావంతో సంభాషణా రూపంలో బాహ్యంగా పాత్రాగతంగా వ్యక్తపరుస్తాడు నామిని.

"ఒకరికి ముగ్గురు బిడ్డల్ని కనినేనేం వారుకున్నాను? ఈ పిలకాయల్ని నా కడుపులో ఎందుకు పుట్టించినావురా ముండా దేవుడా! నాకు పిలకాయలు కావాల దేవుడా - అని నేను నీ గుడికొచ్చి వరపడినా నంటారా కూలిపోయిన దేవుడా!" (సుబ్రహ్మణ్యం నాయుడు నామిని : పచ్చనాకు సాక్షిగా : 1986 : పుట : 7) అని అంటుంది.

కథ అంతా ఒక ఎత్తయితే కథలోని ఈ పరాకాష్ఠ దశ ఒకటి ఒక ఎత్తు. ఈ స్థితిలో పాఠకుడి అవధానత అంతా ఈ బిందువు మీదే కేంద్రీకృతమై వుంటుంది. అప్పటి వరకు ఎలాంటి భావ ప్రేరణలు లేకుండా సాగుతున్న పాఠకుడి మనస్సులో ఉత్సుకత పెరగటానికి ఈ దశ తోడ్పడుతుంది. నిద్రాణమైన ఆలోచనలు, శక్తియుక్తులు మూకుమ్మడిగా మేలుకొని రచనతో తాదాత్మ్యాన్ని పొందు తాడు పాఠకుడు. పాఠకునిలో ఈ విధమైన ప్రేరణను, ఆర్ద్రతాభావాన్ని కలిగించడమే కథ పరమార్థం.

పరాకాష్ఠ దశ కథాగతికి లక్ష్య బిందువు. అంతకు పైకిపోయే అవకాశం ఉండదు. ఒకవేళ ముందుకు సాగినా, పాఠకుడికి కథపట్ల ఆసక్తి తగ్గుతుంది. దాంతో కథా ప్రయోజనం దెబ్బతింటుంది. ఈ పరాకాష్ఠ దశను చేరుకున్న కథ నెమ్మదిగా ముగింపుకు వస్తుంది. పరాకాష్ఠ దశలో చూపించిన ఆ మానసిక ఉద్రేకం తగ్గిపోయి పాత్ర మామూలు స్థితికి వస్తుంది.

"తింటావా' అనడిగి ఒక కవళం పెట్టబోయింది. నేను నా నోటి కడ్డంగా చెయ్యి పెట్టేసి మా అమ్మ చేత కవణాన్ని మా అమ్మ నోటికే అందించినాను" (సుబ్రహ్మణ్యం నాయుడు నామిని : పచ్చనాకు సాక్షిగా : 1986 : పుట : 7) అని ముగిస్తాడు కథకుడు.

బాధతో, వేదనతో తన దారిద్ర్యానికి కారణమను కుంటూ దేవుడిని నిందించినప్పటి ఉద్రేకం సుబ్రమణి తల్లికి తగ్గిపోయి మిగిలిన ముద్దను కొడుక్కే అందించింది. కాని ఆమె పరిస్థితిని గమనించిన కొడుకు ఆమె నోటికే ఆ ముద్దను అందించాడు. 'పచ్చనాకు సాక్షిగా' కథలో సుబ్రమణి తల్లి - "పనేమి లేక మాఅమ్మ వేప చమురు దీపం దగ్గరికి వచ్చి నా పక్కన కూర్చునేది. నేను చదివే వేమన్న పద్యాలు ఆమెకు అర్థమై పోయినట్టూ 'మ్,మ్,మ్' అంటూ వూకొట్టేది. మా అమ్మ - వూకొట్టింపు నాకు సయించినట్టుగా వుండి నా నోరు జోరును కోంచెం పెంచేవాడ్ని.

- యిస్పదాబిరామ యినుర యేమా! - అని నేను వూపిరి కొద్దీ ధీర్ఘం తీసేవాడ్ని. నా బడాయి చూసి మా అమ్మ, "చదువంటే సరస్వతి. పెగ్గి లేకుండా చదువు నాయనా!' అనేది ఆ మాటతో నేను మామూలుకు వచ్చేవాడ్ని." (సుబ్రహ్మణ్యం నాయుడు నామిని : పచ్చనాకు సాక్షిగా : 1986 : పుట : 35) అని తెలిసీ తెలియని వయస్సులో పిల్లల మనోప్రవృత్తి, బాల్య చేష్టల్ని ఆత్మకథాత్మక కథానిర్మాణం ద్వారా మనముందుంచాడు నామిని.

పాత్ర స్వభావ చిత్రణే కాక స్వ్రూప చిత్రణ కూడా అక్కడక్కడ చేశాడు రచయిత. ఇదే కథలో తన పాత్రను చిత్రిస్తూ ఈ విధమైన రూప చిత్రణ చేశాడు.

"నాకు రోజు తలకు చమురుండేది గాదు నాకు దినుమ్మూ నిక్కర చీలికై పేలికై (పిర్రల కాడ అయితే మరీ యిదిగా) అగ్గికి కూడా యెరవకుండా వుండేది. ముక్కు యెప్పుడూ కారుతూ నీలిక్కి అంత రుచిని తెలపతా వుండేది. ఒంటి మీద నాలుగైదు పుండ్లు రసి కడుతూ వుండేవి. వీపుకు చిరిగిన చొక్కాయ అయినా వుండేదిగాదు." (సుబ్రహ్మణ్యం నాయుడు నామిని : పచ్చనాకు సాక్షిగా : 1986 : పుట : 170) ఈ వర్ణన చదివిన పాఠకుడికి ఆ పాత్ర రూపం కళ్ళెదుట కనపడు తుంది.

"ఇది ఏమిమాయా శ్రీక ృష్ణుని దయలేకపోయా!!' పూర్తిగా హాస్యపూరితమైన రచన. ఈ కథలో ముగింపు పాఠకులకు ఆశ్చర్యాన్ని కలిగిస్తూ కడుపుబ్బ నవ్విస్తుంది. లెక్కల మాస్టారికి మూడ్ బాగుండకపోవడంతో ఈ కథ ప్రారంభమౌతుంది. దాంతో ఆ రోజు పిల్లలకి లెక్కలు చెప్ప బుద్ధికాక, నాటకాల పిచ్చి ఉన్న ఆయన తనొక పాట పాడి పిల్లల చేత పాటలు పాడించడం మొదలు పెట్టాడు. పిల్లలు పాటలు పాడే సన్నివేశాన్ని రచయిత అత్యంత సహజంగా, హాస్యభరితంగా చిత్రించాడు.

"....'ధనమ్మాడవున్' అని అరిస్తే మిగతా పాడేవోళ్ళు గూడ పాడకుండా బయింపడతారని బయిపడి మేమంతా మా ఖాళీ కేరీర్ల మూతలూడాదీసి దమదమా వాయించేసి నాము. నేనవితే "వన్సుమోరు! వనుసుమోర్!' అని లేసిలేసి అరిసేసినాను. నన్ను కూచ్చున బెట్టేదానికి మా లెక్కల య్యోరు నలగర పిలకాయల్ని లేపాల్సొచ్చింది." (సుబ్ర హ్మణ్యం నాయుడు నామిని : సిన్నబ్బ కతలు : 1990 : పుట : 86) ఇలా పిల్లల్లో ఒకరిద్దరు పాడిన తర్వాత సుబ్రమణికి పాడే అవకాశం వచ్చింది. అప్పుడు సుబ్రమణి లేచి వీధి నాటకంలోని కీచకవధ ఘట్టంలోని పాటను పాడటం మొదలు పెట్టాడు.

"వొస్తే వొచ్చావుగాని వోరీ కీచకా
ఒక శేరు బొరుగులు తేరాదోరి కీచకా!"

(సుబ్రహ్మణ్యం నాయుడు నామిని : సిన్నబ్బ కతలు : 1990 : పుట : 87)

ఈ పాట సగం అవగానే, హఠాత్తుగా డి.ఇ.వో, హెడ్ మాస్టారుతో సహా అందరూ భయపడి నిశ్శబ్దంగా కూర్చుంటే వాళ్ళు కొన్ని ప్రశ్నలు పిల్లల్ని అడిగి చెప్పకపోయే సరికి మూడు కట్టల కానుగ బెత్తాలను క్లాసురూంలోకి పంపిస్తారు. పిల్లలందరి మూడ్ పాడయిపోతుంది.

ఇందులో పాటలు పాడే సన్నివేశంలో నుంచి రచన ఒక మలుపు తిరిగింది. సుబ్రమణి పాడే పాటలో "వొస్తేవొచ్చావు గాని వోరీ కీచకా' అన్న వాక్యంలోకి కీచకుడ్ని ధ్వన్యాత్మకంగా వస్తున్న డి.ఇ.వో.తో పోలుస్తున్నాడు. ఎవరో అనుకోకుండా పిల్లల పాలిటి కీచకుడు వంటివాడు రాబోతున్నాడనే సూచన కథకుడు ఈ పాటలో ధ్వనింప చేశాడు. డి.ఇ.వో., హెడ్ మాస్టారు రావడం కథలో అను కోని మలుపు ఆశ్చర్యకరమైంది కూడా.

'చిత్తనూరులో పెండ్లి బోజనాలు' అనే కథలో నామిని చెప్పులు సంపాదించడంలో ఎంతనేర్పును ప్రదర్శించింది చిత్రించారు.

పదోక్లాసు హాల్ టిక్కెట్లు వచ్చాక పిల్లలందరూ చిత్తనూరు అలివేలు మంగమ్మ గుడికి వెళ్ళి అమ్మవారిని దర్శించికోవడం అలవాటు. అదే విధంగా సుబ్రమణి కూడా వాళ్ళమ్మని 'బతిమిలాడి, బెదిరించి పది రూపా యలు' సంపాదిస్తాడు. ఆ పదిరూపాయలు తీసుకొని పిల్లలందరితో పాటు చిత్తనూరు పోతాడు. అమ్మవారిని వరాలు అడిగే విధానాన్ని నామిని హృద్యపూరితంగా పిల్లల మనఃప్రవృత్తిని తెలిపే విధంగా సన్నివేశ కల్పన చేసాడు.

'స్కాడు రానివ్వదు-ఎత్తకపొయ్న బిట్లు పరీచ్చల్లో వచ్చేటట్టు చూడు. మా జేబులల్లో గైడ్సు పెట్టుకొని పొయ్ నా మమ్మల డీబారు చెయ్యదు. అందరికీ ఫస్టు క్లాసులు ప్రసాదించు....'

(సుబ్రహ్మణ్యం నాయుడు నామిని : సిన్నబ్బ కతలు : 1990 : పుట- 118)

"ఇట్లా మొక్కుకునేందుకే పిల్లలు అంతా గుడికి పొయ్ అట్నుంచి' తిరుపతి పోయి సినిమా చూసి రావాలను కుంటారు. గుడికి పోయి వచ్చేటప్పుడు అక్కడ పెళ్ళి జరుగుతుంటే వాళ్ళ బంధువుల్లా నటించి కడుపు నిండా తిని బయటకు వచ్చి తిరుపతి బస్సెక్కుతారు పిల్ల లందరూ. బస్సెక్కిన తర్వాత సుబ్రమణి కాళ్ళకున్న చెప్పుల్ని చూసి 'బాగున్నాయిరా ఎక్కడివి' అని అతని స్నేహితుడు అడిగిన ప్రశ్నకు సుబ్రమణి సమాధానం...

"రేపు తిరప్తిలో పరీచ్చలు రాస్తాంగదా! తిరప్తిలో తాగ్రోడ్లు గదా, కాళ్ళు కాల్తాయిగదా! చెప్పులు కావాల

గదా! నా కాళ్ళకు సరిపడే జత చూసి పెండ్లోళ్ళవి తెచ్చుకున్నా బాగుండాయిగదా!'' (సుబ్రహ్మణ్యం నాయుడు నామిని : సిన్నబ్బ కతలు : 1990 : పుట- 120) అంటూ అసలు విషయాన్ని బయట పెడతాడు. పెళ్ళిళ్ళలో విరివిగా జరిగే ఈ వాస్తవ సంఘటనను ఆత్మకథాత్మక కథనం ద్వారా చిత్రింకరించాడు నామిని.

'మా గూనయ్యోరికి గుణపాఠం' అనే కథలో మన కథానాయకుడు చదుకుంటున్న స్కూల్లో మాస్టార్లు కారియర్లలో తెచ్చుకున్న అన్నం తిన్న తర్వాత పిల్లల చేత కారియర్లు కడిగించుకునేవాళ్ళు. అలాంటి పనిని పిల్లలు సంతోషంగా చేసేవాళ్ళు. సైన్సు మాస్టారు కారియరులో కొద్దిగా అన్నం, కూర, చారు మొదలైనవి, ఆయన ఏమి తింటే అవి కొద్దిగా వదిలిపెట్టేవాడు. కారియరు కడిగే పిల్లాడు మాస్టారు మిగిల్చిన అన్నం తినేసి ఆనందంగా కారియరు కడిగేవాడు. అయితే సుబ్రమణిని ఎప్పుడూ హిందీ మాస్టారే పిలిచి కారియర్ని కడగటానికి ఇచ్చేవాడు. ఆయన కారియరులో ఏమి మిగిలించకుండా తినేవాడు. ఆ విషయాన్ని కథకుడు మనకు ఈ విధంగా వివరిస్తాడు.

"మా ఇందీ అయ్యోరి పిచ్చిగాక పోతే మళ్ళా ఆ కేరిర్ను నేను కడగాల్నా? ఆ కేరీర్ను మా ఇందీ అయ్యోరే నాకి నాకి కడిగేసుంటే! ఆ కేరీర్లో ఒక అన్నం మెతుకు గాని, కూరమరక గాని వుంటే నా పేరు దీసి కడగా పెట్టండి"

(సుబ్రహ్మణ్యం నాయుడు నామిని : సిన్నబ్బ కతలు : 1990 : పుట : 5)

సుబ్రమణి ఎంతగా ప్రయత్నించినా సైన్సు మాస్టారి కారియరు దొరికేది కాదు. ఇలా ఒక సంవత్సరం గడిచింది. ఉక్రోషంతో రగిలిపోయిన సుబ్రమణి -

".....'ఇందీ అయ్యేరా పగసాధిస్తా' అని తొడతట్టి నాకు నేనే పతిగ్న చేసుకోనుండాను."

(సుబ్రహ్మణ్యం నాయుడు నామిని : సిన్నబ్బ కతలు : 1990 : పుట : 6)

సుబ్రమణి ఒకరోజు హిందీ మాస్టారు కారియరును తేవడానికి పోయి కారియర్ని తీసుకొస్తూ దారిలో మొత్తం తినేస్తాడు. ఖాళీ కారియర్ని మాస్టారుకు ఇస్తాడు. ఆ తర్వాత రోజు అసలు విషయం తెలుసుకున్న మాస్టారు -

"ఆ మరుసట్రోజు అయ్యోరమ్మ చెప్పింది వినేసొచ్చిన మా ఇందీ అయ్యోరు నేను సైన్సయ్యోరి క్లాసులో వుంటే పక్కకు పిలిచి నా సామిరంగా కానగ బెత్తాలతో కొట్టినాడు చూడండి" (సుబ్రహ్మణ్యం నాయుడు నామిని : సిన్నబ్బ కతలు : 1990 : పుట- 6) అంటూ పసితనపు చిలిపి పనులకు దెబ్బలు పడ్డ వైనాన్ని రమణీయంగా చిత్రించాడు నామిని. అంతేకాక ఈ కథ చివర్లో హిందీ మాస్టారు...

"తింటే తిన్నావు
పిడికెడు కూడువుండియ్యగూడదా?
.....
సగం ఆమ్లెట్టు మిగల్నియ్య కూడదా?
.....
కాసిని చారుండే గూడదా?
.....
చారడు పెరుగుండే గూదదా!"

(సుబ్రహ్మణ్యం నాయుడు నామిని : సిన్నబ్బ కతలు : 1990 :పుట : 6)

అంటూ మాస్టారు బతిమిలాడుకున్న వైనాన్ని హాస్యంగా చిత్రీకరించాడు రచయిత.

ఆధార గ్రంథాలు :

1. సుబ్రహ్మణ్యం నాయుడు నామిని : పచ్చనాకు సాక్షిగా : 1986
2. సుబ్రహ్మణ్యం నాయుడు నామిని : సిన్నబ్బ కతలు : 1990

BHAVAVEENA
Vol. 18, Issue. 2, February 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

అగ్నివసంతం – ఒక విశ్లేషణ

– జొల్కం రాములు, తెలుగు ఉపన్యాసకులు, ఆర్. జి.యు. కె.టి, బాసర.

కష్టజీవి శ్రామికుడు కష్టపడుతు స్వేదం చిందస్తూ ఆ స్వేదంలోనే తన జ్ఞానంను సేలయేరుగా, కవిత్వాలను ప్రవాహాలుగా మార్చి కావ్యాలను వెలువరిస్తున్న కవి డా॥. బొలి బాలకృష్ణ సాహిత్యం అంటే కవిత్వం అంటే తెలియదంటూనే కవిత ప్రపచంలోకి తనదైన భావాలను నింపుకొని ఎగురుతున్న కవి బాలకృష్ణ. తన మొదటి కవిత సంపుటిలోని శ్రేష్టులంటే ప్రశంసలు అందుకున్నాడు. కృష్ణవేణి కలంతో రచనల పరంపర కొనసాగిస్తున్నాడు. 2005వ సంవత్సరంలో తాను ఎం.ఏ (తెలుగు) ద్వితీయ సంవత్సరం చుదువకొంటునే ''అగ్నివసంతం'' కవిత సంపుటిని కర్షక్ ఆర్ట్ ప్రింటర్స్ ప్రచురణలో ప్రచురించి తన దైవ సమానులైన తల్లిదండ్రులు బొల్లిమల్లమ్మ, పోచయ్యలకు అంకితం ఇచ్చాడు.

అగ్నివసంతం కవితా సంపుటి యందు "41" కవితలు కలవు. కవిత ప్రపంచంలోనే ప్రవేశించిన కవి కేరటం బాలకృష్ణ. ఆయన కవితా సంపుటిలోని భావాలన్నియు కవి అంతరంగంలో ఉద్భవించినవి. సమాజంలోని కష్టాలను కన్నీళ్ళలను సౌందర్యాన్ని అసమానతల్ని చూసి ఆక్రోశించి జారిన కన్నీటి భాషలే ఈ కవితా సంపుటిలోని కొన్ని కవితల యందు ప్రాసలు మరి కొన్నింటి యందు దీపాల కాంతులున్నాయి. చెప్పి విషయం స్పష్టంగా సూటిగా నిజాయితీగా చెప్పడం బాలకృష్ణ కవిత లక్షణం అని 'కవి కిషోరం'' ముందు మాట రాసిన ''ఆచార్య డా॥ ఎల్లూరి శివారెడ్డి'' వివరించాడు. ఈ సువిశాల కావ్య ప్రపంచానికి కవియే సృష్టికర్త. ఈ అగ్ని వసంతంలో కష్టాలు. కడగండ్ల జీవితంలోని మధుర్యాలు ఉన్నాయి కవి చెప్పే విషయం ఎటువంటి మాయ మర్మం లేకుండా సూటిగా చెప్పాడని ఈ ఖండికలోని అక్షరాల జ్వాలలై వెలుతురును చిమ్మాయి అని ''ఆచార్య కసిరెడ్డి అక్షరాల జ్వాల అనురాగ హేల'' ముందు మాటలో బాలకృష్ణకు ఆశీర్వచనాలు అందించాడు.

బాలకృష్ణ ఎం.ఏలో నా విద్యార్థి కవిత్వం ఒక తీరని దాహం. దాహార్తియైన బాలకృష్ణ అనంతమైన సాహితీ సాగరంలోకి ప్రవేశించాడు. ఈ సాహితీ సాగరంతో సేదతీరి అద్భుతమైన కావ్యాలు రచించాలని ''ఆశిషమ్'' ముందు మాటగా ''డా. పి. సుమతీ నరేంద్ర'' బాలకృష్ణ కవిత పటియను కొనియాడారు. ''చైతన్య కిరణాలు'' ముందు మాట రాసిన డా॥ ఎం. బాగయ్య మెదడుకు మేతవేసే రచన ఇది. నేడు ప్రజాస్వామ్య వ్యవస్థ లేదని దోపిడిదారు వ్యవస్థ ఉందని ఇలాంటి వారిని ప్రశ్నించే కవితలు అగ్నివసంతలో వున్నాయని విశ్లేషించాడు. నా తల్లిదండ్రుల వల్లే నాకు ఈ సాహిత్యపటిమ అబ్బింది. నా ఉన్నతికి పాటుపడిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞత పూర్వక వందనాలు అని కవి తన ''మనసులో మాట'' ముందు మాటగా చెప్పాడు.

> డ్రిల్లింగ్ మిషన్‌ను గట్టిగా
> భూగర్భంలోకి చొప్పిస్తున్నారు
> ఖాళీ అయిన గోతుల్లోకి
> కూలీలను పూడ్చేస్తున్నారు''
>
> (అగ్నివసంతం పుట.1)

మేడేలు వస్తున్నాయి పోతున్నాయి. శ్రామికునికి మాత్రం సరైన ప్రతిఫలం లభించడం లేదు. తెల్లవారితే శ్రామికుడు నుత్తె పట్టుకొని ఎముకలు అరిగెలాగా కష్టపడుతు, అరిగిన ఎముకులతోనే అందమైన వంతెనలు నిర్మిస్తున్నాడు. తన రక్తమంత చెమట రూపంలోకి మార్చి తన వెన్నుపూసల వెంట కాలువ వలె ప్రవహింపజేస్తున్నాడు. పగలంత కష్టపడి పనిచేస్తే కోల్పోయిన తన శక్తి కోసం గ్లూకోజుకు బదులు సారాని ఎక్కిస్తున్నారు. ఆ మత్తులో

అన్ని మరిచిపోయి భవన నిర్మాణాల కోసం తవ్విన గోతులలోనే కూలీలను పూడ్చేస్తున్నారు. అంటు శ్రామిక జీవి గుండె గొంతుకను కవి వినిపించాడు.

తమ శక్తిని ధారవోసి
తమ చెమటను నీరుచేసి
అమృతాలు పండించే రైతన్నలకు
ఆత్మహత్యలే శరణ్యమా !

(అగ్నివసంత పుట.10)

ఆరుకాలం కష్టపడి తమ చెమటను నీరుగా మార్చి పంటలు పండిస్తే ఆ పంటలకు గిట్టుబాటు ధరలు లేక దళారుల చేతిలో మోసపోయి చేసిన అప్పులు తీర్చలేక కుటుంబ భారాన్ని పోషించలేక సమాజంలో తన గౌరవ మర్యాలు పోగొట్టుకోలేక తాను నమ్ముకున్న నేల తల్లిని వదిలి పెట్టలేక పురుగుల మందును పెరుగన్నంలాగా ఉరితాళ్ళను ఊయ్యలగా చేసుకొని ఆత్మార్పణం చేసుకుంటున్నారు అని రైతుల కన్నీటి బాధను వినిపించాడు.

లోకులు పలు కాకులు
ఎడుస్తూనే ఉంటారు
ఎద్దు పుండు కాకికి ముద్దు

(అగ్నివసంతం పుట. 29)

పక్కవాని బాధను పట్టించుకోకుండా తాను సంతోషంగా ఉంటేచాలని కాకుల మనసత్వం వారిది. లోకులు మైకుల లాంటివారు వినేవారు ఉంటే ఎవైన అబద్ధాలు చెప్తారు. ఒకడి ఎదుగుదలను ఎన్నడు మనస్ఫూర్తిగా కోరుకోరు. వెనక గోతులు తవ్వే మనస్తత్వం వారిది. లోకులు వారి మనసత్వంను గూర్చి పరిపరి విధాలుగా వివరిం చాడు.

మురికిలో మురికై
చిత్తు కాగితా లేరుకుంటూ
పాలిథిన్ కవర్లను వెతుకుంటూ
చెత్తకుండీలలోని కూడుకోసం
వీధి కుక్కలతో పోటీ పడుతూ

(అగ్నివసంతం పుట -43)

నేటి బాలలే రేపటి పౌరులు కాని తినడానికి తిండి లేక తలదాచుకోవడానికి చోటులేక నా అనే బంధాలు లేక మురికివాడలో బతుకుతూ చిత్తు కాగితాలు. పాలిథిన్ కవర్లు, ప్లాస్టిక్ డబ్బాలు ఏరుకుంటూ, చెత్తకుండీలోని తిండి కోసం కుక్కలతో పోటీ పడుతూ కష్టాలు కన్నీళ్ళు అను కొలిమిలో రాటుదేలుతూ బీడి,గుట్కాలతో దోస్తీ చేస్తూ బీరు బ్రాందీలకు బానిసలై మున్సిపాలిటి నీళ్ళ పైపులనే అమ్మలాలనగా ఏకాకిగా పెరిగి అనాధగానే కన్నుమూస్తున్నారని నేటి అనాధ బాలల దీనగాథను కవి వివరించాడు.

తన కలానికి పదును పెట్టి సాహితీ ప్రపంచంలో సాహితీ ప్రియులకు తనదైన భావాలను నింపుకొని అనేక కావ్యాలను అందించాలని ఇలాంటి అనేక కవిత సంపుటాలు కవి కలంనుండి జాలువారాలని మన స్ఫూర్థిగా ఆశిద్దాం.

ఉపయుక్త గ్రంథ సూచి :

1. అగ్ని వసంతం
2. విరహసమీరాలు

BHAVAVEENA
Vol. 18, Issue. 2, February 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

నేను – నా సాహితీ జీవితం

– ఫ్రొ. వెలమల సిమ్మన్న, తెలుగు విభాగం, విశ్రాంత ఆచార్యులు, స్కూల్ ఆఫ్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్, ఆంధ్ర విశ్వకళాపరిషత్, విశాఖపట్నం.

"జ్ఞాన మొక్కటి నిలిచి వెలుగును"
"యుగకర్త" గురజాడ అప్పారావు

తిమడాం గ్రామంలో నేను పుట్టాను. శ్రీకాకుళం జిల్లా, నరసన్న పేట తాలూక, జలుమూరు మండలం, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం. నేను పుట్టి పెరిగిన మా ఊరు తిమడాం అంటే నాకు చాలా ఇష్టం. ప్రతీ వ్యక్తి జీవితం, తాను పుట్టిపెరుగుతున్న వాతావరణంపై ప్రభావం వుంటుంది. ఆ పరిస్థితులే అతనికి ముందుకు తీసికెళతాయి. నా పరిస్థితి కూడా అదే.

నా తల్లి దండ్రులు శ్రీమతి వెలమల ఆరుద్రమ్మ, డాక్టర్ వెలమల కృష్ణమూర్తి గార్లు. వీరికి సుదర్శనరావు, సిమ్మన్న, మన్మథరావు, సులోచన, రంగారావు, లక్ష్మి, ఆరుగురు సంతానం. నేను రెండో వాడిని, 1955 మార్చి 1వ తేదిన నేను జన్మించాను. నా భార్య పేరు శ్రీమతి వెలమల పార్వతి. మాకు ప్రశాంత్, ప్రియాంక, ఇద్దరు పిల్లలు. ఇద్దరూ అమెరికాలో వున్నారు. అక్కడే ఎమ్.యస్ చదువుకున్నారు. అల్లుడు పేరు కర్రి అవినాష్. మనవడిపేరు కర్రి విక్రమ్.

తిమడాం గ్రామం "విద్యలకు నిలయం" కావాలనే దృఢ సంకల్పంతో, ఊరిపెద్ద వెలమల రామన్నగారు అప్పలస్వామి (కాపు పంతులు) అనే మాష్టారిని ప్రక్క ఊరి నుంచి పిల్లలకు పాఠాలు చెప్పించడానికి, తిమడాం గ్రామం రప్పించారు. మాష్టారికి, అన్ని సౌకర్యాలు రామన్న గారే చూసుకునేవారు. మకాం కూడా తిమడాంలోనే. రాత్రులు, పగలు, అనే తేడా లేకుండా గ్రామంలోని పిల్లలందరూ, కాపు పంతులు ఇంటిదగ్గర చదువుకునే వారు. పాఠాలు చెప్పడమే కాదు, అనేక పద్యాలు వల్లెవేయించి, ప్రతీరోజు అప్పగించుకొనేవారు. అప్ప చెప్పకపోతే కఠినంగా వ్యవహరించేవారు. మా మాష్టారు గారిచే నేను ఎన్నో సార్లు దెబ్బలు తిన్నాను. ఆ దెబ్బలవల్ల దారిలోకి వచ్చాను. కాపు పంతులు వల్ల తిమడాం గ్రామంలో ఎందరో బాగుపడ్డారు. అందులో నేను కూడా ఒకడను.

నా ప్రాథమిక విద్య మా ఊరిలోనే జరిగింది. ముగ్గురు ఉపాధ్యాయులు వుండేవారు. ముగ్గురూ తిమడాం గ్రామం వాళ్లే. వెలమల కామినాయుడు, పాడుగు రాజారావు, పాగోటి కామినాయుడు మాష్టార్లు. ఎంతో ఆసక్తికరంగా బాగా పాఠాలు బోధించారు.

ఉన్నతవిద్య కూడా తిమడాం గ్రామంలో చదువుకున్నాను. వెలమల సత్యనారాయణ, డబ్బీరు జగన్నాధం, దుర్గారావు, డబ్బీరు కృష్ణమూర్తి, రంగనాయకులు, మరడ జనార్ధనరావు, రాములు, పి.పురుషోత్తం, బి.అప్పల నాయుడు, ముద్దాడ నరసింహులు, టి.వి.రమణమూర్తి, వి.వి.చైనులు గార్లు చక్కగా పాఠాలు బోధించారు. ఉన్నత విద్యలో పాగోటిలచ్చున్నాయుడు, వెలమల పెద్దబాబు, చంద్రభూషణ రావు, ఇంద్రసేన రావు, నారాయణ రావు, పాడుగు సుభద్ర, పాడుగు లక్ష్మీబాయి, పాడుగు కృష్ణవేణి, వెలమల అన్నపూర్ణ, వెలమల చిట్టమ్మ, మట్టా మల్లేసు, అంపోలు అప్పారావు, పల్లి జగ్గారావు మొదలైన వారు అందరమూ కలిసి చదువుకున్నాం. వీళ్ళందరూ మా ఊరివారే.

ఏది మంచి, ఏది చెడో తెలుసుకొనే దశవచ్చేసరికి, నేను 9వ తరగతి చదువుచున్నప్పుడు మా అమ్మగారు చనిపోయారు. మేనత్త సీతమ్మగారు పెంచి, పోషించి పెద్ద చేశారు. అమ్మలేని లోటును తీర్చారు. ఆమెకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు. అదేవిధంగా చిన్నాన్న

గారి భార్య శ్రీమతి వెలమల తవిటమ్మ గారికి, చదువు విషయంలో నన్ను ఎంతగానో ప్రోత్సహించిన మేనత్త శ్రీమతి పాగోటి వరహాలమ్మ గారి వారి శ్రీవారు పాగోటి సూర్యనారాయణ గార్లకు, వారి పిల్లలు శ్రీమతి అమ్మ నమ్మ, శ్రీమతి పుణ్యావతి, శ్రీమతి ఊర్మిళ, శ్రీమతి శ్యామల గార్లకు కృతజ్ఞతలు.

ఇంటర్మీడియట్, నరసన్నపేట ప్రభుత్వ జూనియర్ కాలేజీలో చదువుకున్నాను. ఇప్పుడు అది డిగ్రీ కాలేజీగా మారింది. ప్రత్యేక అంశాలుగా హిష్టరి, తెలుగు, రాజనీతి శాస్త్రం చదివాను. ఇంటర్‌లో గంటి నరసింహశర్మ, కృష్ణంరాజు, వి.వి.రామారావు, జానకీ రామ్, సి.వి.రత్నం, శ్రీరాములు గార్లు ఎంతో ఆసక్తికరంగా పాఠాలు బోధించారు. ఇంటర్‌లో ధర్మాన దాసు, ధర్మాన లక్ష్మినారాయణ, నారాయణ రావు, ఇంద్రసేన రావు మొదలైన వారు కలిసి చదువుకున్నాం.

తెలుగు సాహిత్యంపై నా దృష్టి వెళ్లడానికి మా నాన్న గారు ప్రధాన కారణం. నాన్నగారు భారత, భాగవత, రామాయణ మొదలైన అనేక గ్రంథాలు బాగా చదువుకున్నారు. ఆ గ్రంథాలన్నీ ఆయనకు కొట్టిన పిండి. ఒక అంశాన్ని విశ్లేషణాత్మకంగా చెప్పేవారు కూడా. చుట్టుప్రక్కల వారు, మిత్రులు, బంధువులు హజరయ్యేవారు. మా ఇంటి ముందు వరండాలో ఎప్పుడూ సాహిత్య గోష్ఠితో కళకళ ఆడుతూ వుండేది. మా ఊరిలో రామాలయం వుంది. ప్రతీ శనివారం రాత్రి భజనలు జరిగేవి. మా నాన్నగారు తప్పనిసరిగా భజనకు వెళ్ళి, భజన పాటలు మధురంగా, రాగయుక్తంగా పాడేవారు. నేను కూడా నాన్నగారితో రామాలయానికి వెళ్ళేవాడిని. శ్రోతలు బాగానే వచ్చేవారు. మరో గొప్ప విషయం ఏమంటే మా నాన్నగారు గొప్ప హాస్య ప్రియులు, నటుడుకూడా. నాటకాలు కూడా వేశే వారు "రామాంజనేయ యుద్ధం" నాటకంలో ఆంజనేయుడి పాత్రను చాలాచక్కగా పోషించేవారు. ఊరిలో పండగలు జరిగేటప్పుడు రకరకాల వేషాలు కూడా వేసే వారు. పెద్దలచే ప్రశంసలు కూడా అందుకున్నారు. మా ఊరిలోని రామాలయాన్ని ఊరి మునసబు వెలమల లచ్చన్నాయుడు ప్రజల సహాయ సహకారాలతో చాలా కష్టపడి కట్టించారు. గ్రామంలోని వారందరూ బాగా చదువుకోవాలని మనసారా కోరుకునేవారు లచ్చన్నాయుడు గారు.

బి.ఏ. విజయనగరం మహారాజా కాలేజిలో చదువుకున్నాను. ఈ కాలేజీలో నేను చదవడానికి ప్రధాన కారకులైన పెద్దనాన్న వెలమల ఆదినారాయణ, చిన్నాన్న వెలమల సీతారాం గార్లకు కృతజ్ఞతలు, అంతేకాక మా ఊరిలో అప్పటికే విజయనగరంలో కొంత మంది చదువుతున్నారుకూడా. డిగ్రీలో కూడా ప్రతేక అంశాలుగా హిష్టరి, తెలుగు, రాజనీతిశాస్త్రం తీసుకున్నాను. నారాయణ స్వామి, సాయినాథ శాస్త్రి, రమణయ్య గార్లు గురువులు. ఈ ముగ్గురు నన్ను సాహిత్యంలో అభిలాషను పెంపొందించారు. ఎమ్.ఆర్.కాలేజీలో మంచి లైబ్రరీ వుండేది. అక్కడికి వెళ్ళి గ్రంథాలు, పత్రికలు చదివేవాడిని. నారాయణ స్వామిగారు తెలుగు విభాగాధిపతి. వీరు తమ విద్యార్థులందరినీ ఇంటికి తీసుకొని వెళ్ళి, ప్రత్యేకంగా పాఠ్యాంశాల్ని బోధించేవారు. ఈ ముగ్గురి మాష్టర్ల ప్రభావం నాపై వుంది. వీరు చదువేకాకుండా క్రమశిక్షణ, సంస్కారం కూడా మప్పారు. విజయనగరంలో నేను చదవుకోక పోతే, ఆంధ్రవిశ్వకళాపరిషత్‌లో నాకు ఎమ్.ఏ. తెలుగు సీటు వచ్చేది కాదు. అంతబాగా పాఠాలు చెప్పారు మా మాష్టార్లు. అందుకు వారికి కృతజ్ఞతలు.

డిగ్రీ చదువుచున్నప్పుడు ప్రతీరోజు క్లాసులకు వెళ్ళే వాడిని. ఎప్పుడూ క్లాసులు మానడం అంటూ లేదు. ముందు వరుసలో కుర్చొని శ్రద్ధగా పాఠాలు వినేవాడిని. డిగ్రీలోనే సాహిత్యాన్ని అధ్యయనం చేయడం ప్రారంభించాను. ఒకరకంగా చెప్పాలంటే నాకు జ్ఞానోదయం విజయనగరం లోనే జరిగింది. ఇక్కడ ఎందరో కవి, పండితులతో, సాహితీ వేత్తలతో, భాషాభిమానులతో మంచి పరిచయాలు ఏర్పడ్డాయి. నా జీవితంలో మరపురాని, అద్భుతమైన ఘట్టం, విజయనగరంలో నేను

చదువుకోవడం. ప్రతీరోజు ఆధునిక తెలుగుసాహిత్య యుగకర్త గురజాడ అప్పారావు గారి ఇంటిమీద నుంచి కాలేజీకి వెళ్ళేవాడిని. మరల అదే దారిలో వచ్చేవాడిని. గురజాడ గొప్పతనం గూర్చి, అయన రచనా వైశిష్టం గూర్చి, మా గురువులు ఎప్పుడూ చెప్పుతూ వుండేవారు.

డిగ్రీ మొదటి రెండు సంవత్సరాలు లంకవీధిలో వుండేవాడను, మూడో సంవత్సరం హరికథా పితా మహులు ఆదిభట్ల నారాయణ దాసుగారి కూతురు సావిత్రమ్మ గారి ఇంటిలో వుండేవాడిని. విజయనగరంలో బైరి లక్ష్మణమూర్తి, సానుబెల్లి కృష్ణారావు, బొడ్డు శ్రీరామమూర్తి, మొదలైన మంచి స్నేహితులతో పరిచయం ఏర్పడింది.

విజయనగరంలో నేను చదువు కోవడంవల్ల నాకు చాలా మేలు జరిగింది. ప్రతీ రోజు విజయనగరంలో ఎక్కడో ఒక దగ్గర సాహిత్య సభలు, సమావేశాలు, జరుగుతూ వుండేవి. నేను వెళుతూ వుండేవాడిని. అవి కూడా నా సాహితీ జీవితానికి గట్టి పునాదులేర్పడ్డాయి. విజయనగరంలో చదివే రోజుల్లో వివిధ సాహిత్య గ్రంథాలతోనూ, రచయితలతోనూ ప్రత్యక్ష పరిచయం నాలో సాహిత్యాభిరుచిని ఇంకా పెంచింది.

స్నాతకోత్తర విద్య ఎమ్.ఏ తెలుగు, ఆంధ్ర విశ్వ కళాపరిషత్, తెలుగు శాఖలో చదివాను. యస్వీ జోగారావు, కొర్లపాటి శ్రీరామమూర్తి, లకం సాని చక్రధరరావు, చిలుకూరి సుబ్రహ్మణ్యశాస్త్రి, వేదుల సుబ్రహ్మణ్య శాస్త్రి, కోలవెన్ను మలయవాసిని మున్నగు వారు గురువులు. నాలో సాహిత్యాభిలాష మరింత పెంపొందటానికి ఈ అధ్యాపకులు ముఖ్యులు. అధ్యాపకునిగా, పరిశోధ కునిగా, రచయితగా, నాకు మంచిపేరు రావడానికి ఆంధ్ర విశ్వకళాపరిషత్, తెలుగుశాఖలో చదివిన చదువే ప్రధాన కారణం. ఇక్కడ చదవడం నా అదృష్టంగా భావిస్తున్నాను. మా పెద్దనాన్న గారి కుమారుడు వెలమల ఇంద్రసేనరావు, నేను, ఇంటర్, డిగ్రీ, పి.జి, కలిసి చదువుకున్నాం. ఆ స్నేహం ఎన్నటికీ మరవరానిది. చదువుకున్న సమయంలో తరుచూ విశాఖపట్నంలో సాహితీ వేత్తల సభలకు వెళ్ళే వాడిని. నారచనా వ్యాసంగం ఆంధ్రవిశ్వకళాపరిత్‌లోనే మొదలైయింది. నేను ఆంధ్ర విశ్వకళాపరిషత్‌లో ప్రవేశిం చాక, పుస్తక పఠనాభిలాష క్రమక్రమంగా పెరిగింది. దానితో పాటు, రచనాభిలాష కూడా పెరిగింది. సాహిత్య రచనా వ్యాసంగం ఒక దీక్షగా కొనసాగించాను ఇప్పటికీ కూడా.

ఆంధ్ర విశ్వకళాపరిషత్‌లో ఆచార్య కొర్లపాటి శ్రీరామ మూర్తిగారి పర్యవేక్షణలో పిహెచ్.డి (1980-1985) పూర్తి చేశాను. పరిశోధన ఎలా చెయ్యాలి? ప్రామాణికత ఎలా పాటించాలి? లాంటివి గురువుగారి దగ్గర నేర్చుకున్నాను. కొర్లపాటి వారే నాకు దిశా నిర్దేశకులు. ఆంధ్ర విశ్వకళా పరిషత్ రీసెర్చి ఫెలోషిప్, యూనివర్సిటీ గ్రాట్స్ కమీషన్, ఢిల్లీ వారి ఫెలోసిప్‌లు నాకు వచ్చాయి. పరిశోధనలో కొర్లపాటి వారు పరాకాష్ఠకు చేరుకున్నారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో మొట్టమొదటి డి.లిట్ పొందిన గొప్ప పరిశోధ కులు వీరు. క్రమశిక్షణలో, సమయపాలనలో బోధనలో, పరిశోధనలో, ఆయనకు ఆయనే సాటి. వీరి దగ్గర పరిశోధన చేయడం నా జీవితంలో గొప్ప పెద్ద మలుపు.

నా పరిశోధన విషయంలో సహాయ సహకారాలు అందించిన పెద్దనాన్న గారి కుమారుడు డాక్టర్ వెలమల సుందరరావు, వారి శ్రీమతి వెలమల సుశీలమ్మ గార్లకు మరియు ఒరుదు రంగారావు గారికి ప్రత్యేక కృతజ్ఞతలు. నన్ను ఎంతగానో అభిమానించే ప్రొఫెసర్ చల్లా జోగులు, ముద్దాడ సత్యం గార్లకు కృతజ్ఞతలు.

నేను ఎం.ఏ చదవుచున్నప్పుడూ, పిహెచ్.డి చేస్తున్న ప్పుడూ, ఎక్కువ సమయం ఆంధ్రవిశ్వకళాపరిషత్ గ్రంథా లయంలోనే వుండేవాడిని, గ్రంథాలయంలో శ్రద్ధగా కూర్చుని గ్రంథాలు, పత్రికలు, చదవడం నాకు అలవాటు అయింది. గ్రంథాలయంలో చేసే పుస్తక పఠనం, నాలో ఎక్కువగా రచనాభిలాషను కలిగించింది. సాహితీ సాంస్కృ తిక సంస్థలతో సత్సంబంధాలు పెంచుకుంటూ, ముందుకు సాగాను. నిరంతరం చదువుచుండే వాడను. చదువు అంటే నాకు మహా ఇష్టం. ఒక్కప్రక్క పరిశోధన

చేస్తూ, మరో ప్రక్క రచనా వ్యాసంగంమూ చేస్తూ వుండేవాడిని. బాగా చదవడం వల్ల, పఠనాశక్తి పెరగడం వల్ల, ఏది మంచి, ఏది చెడు, అని విశ్లేషించుకోగలిగిన శక్తి సామార్థ్యాలు నాకు వచ్చాయి. అనేక గ్రంథాలు చదవడం వల్ల వచ్చిన విజ్ఞానం అంతా ఇంతాకాదు. అది నా జీవితాన్ని ఆనందమయం చేసిందని చెప్పక తప్పదు. గ్రంథాలయమే నాకు దేవాలయం. అక్షరమే నా దేవత. అందుకే అక్షరానికి నా నమస్కారం.

సీనియర్ పోస్టు గ్రాడ్యుయేట్ డిప్లమా ఇన్ సంస్కృతం (1981), డిప్లమా ఇన్ హిందీ (1983), డిప్లమా ఇన్ తమిళం (1984), డిప్లమా ఇన్ ఉర్దూ (1987), పోస్టు గ్రాడ్యుయేట్ డిప్లమా ఇన్ లింగ్విస్టిట్స్ (1988), పోస్టు గ్రాడ్యుయేట్ డిప్లమా ఇన్ ట్రాన్స్‌లేషన్ (1991), పోస్టు గ్రాడ్యుయేట్ డిప్లమా ఇన్ ఫంక్షన్ ఇంగ్లీషు (1993), అనే ఏడు డిప్లమాలను ఆంధ్రవిశ్వకళా పరిషత్‌లో చేశాను. ప్రతీ రోజు సాయంత్రం 5 గంటల నుంచి 8 గంటల వరకు క్లాసులు జరిగేవి. చాలా శ్రద్ధగా క్లాసులకు వెళ్ళి, చదువుకున్నాను.

చదువుకున్న ఆంధ్ర విశ్వకళాపరిషత్‌లోనే స్కూల్ ఆఫ్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్, తెలుగు విభాగంలో 8మే 1986లో ఉద్యోగంలో చేరాను. నా శ్రమకు, కృషికి ఫలితం లభించిందని చాలా ఆనందించాను.

ఎం.ఏ చదవివే రోజుల్లో నేను ఆచార్య కొర్లపాటి శ్రీరామమూర్తి గారి బోధనా విధానానికి మిక్కిలి ఆకర్షితుడినైనాను. గురువుగారిలా పాఠం చెప్పాలనీ, పరిశోధన చేయాలనీ, అనుకున్నాను. గురువుగారు లాగే, అదే రీతిలో, పాఠ్యాంశవిశ్లేషణ, వివరణ, ఇవ్వాలనే దీక్షతో పట్టుదలతో నిరంతర నిర్విరామం అధ్యయనం చేశాను. దానికోసం, 35 సంవత్సరాలు రోజుకు 16 గంటలు కష్ట పడ్డాను. అధ్యయనంలోనూ, పరిశోధనలోనూ, బోధనలోనూ, ఎక్కువ సమయం గడిపాను. నాకు పుస్తక పఠనం ఒక వ్యసనంగా మారింది. అది ఇప్పటికీ కొనసాగుతుంది. దానివల్ల నాకు ఎంతో మేలు జరిగింది. సాహిత్య దృక్పథం, కూడా విస్తృతమైంది. విశ్వవిద్యాలయంలోనే భాషమీద అభిమానం, సాహిత్యంపై అభిరుచి, ఏర్పడ్డాయి.

మా గురువు గారు కొర్లపాటి వారి మార్గంలో నడవడానికి ప్రయత్నించాను. గురువుగారి దారిలోనే, నేను నడుస్తూ కుంటూ, మును ముందుకు సాగాను, జీవితంలో "రోల్ మోడల్"గా గురువుగారిని తీసుకున్నాను. చివరకు విజయం సాధించాను. ఒక రోజు గురువుగారు ఆచార్య కొర్లపాటి శ్రీరామమూర్తి గారు ఒక పెద్ద సభలో "సిమ్మన్న నా వారసుడు" అని ప్రకటించారు. గురువుగారి దగ్గర పరిశోధన చేసిన శిష్యులందరూ, ఆ సభలో వున్నారు. నా జీవితంలో ఇంతకన్నా గొప్ప విషయం మరొకటి లేదు. వివిధ పత్రికల్లో నేను రాసిన వ్యాసాలు చూసి, గురువు గారు నన్ను ఎంతగానో ప్రోత్సహించారు. నేను రాసిన తెలుగు భాషాచరిత్ర, తెలుగు సాహిత్య విమర్శ సిద్ధాంతాలు, ఆధునిక భాషా శాస్త్రం, ప్రపంచ భాషలు, మొదలైన గ్రంథాలు చూసి, గురువుగారు నన్ను మనస్ఫూర్తిగా అభినందించారు. నేను పైకి ఎదిగి రావటానికి ప్రేరకులు, కారకులు మా గురువుగారే.

తెలుగు భాషా చరిత్రకు సంబంధించి కానీ, భాషా శాస్త్రానికి సంబంధించికానీ, వ్యాకరణానికి సంబంధించి కానీ, తెలుగు సాహిత్య చరిత్రకు సంబంధించికానీ, తెలుగు సాహిత్య విమర్శకు సంబంధించి కానీ, ప్రాచీన సాహిత్యానికి సంబంధించి కానీ, ఆధునిక సాహిత్యానికి సంబంధించి కానీ, ఎంత క్లిష్టమైన పాఠ్యాంశాన్ని అయినా, సరళంగా సులభంగా, సుబోధకంగా, విద్యార్థికి అర్థమయ్యే విధంగా, తరగతి గదిలో చక్కగా ప్రణాళికాబద్ధంగా బోధించడం నేర్చుకున్నాను. ప్రతీ అంశాన్ని పరిశోధనా దృష్టితో, నిశితంగా పరిశీలించడం అలవర్చుకున్నాను. నా క్లాసు వుందని తెలుసుకున్న విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో హాజరవుతారని చెప్పడం నాకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తుంది. బోధనలోనూ, పరిశోధనలోనూ, ప్రముఖులతో ప్రశంసలు అందుకున్నాను. యూనివర్సిటీ

నాకు అప్పగించిన పనిని పూర్తి బాధ్యతాయుతంగా చేశాను. అధికారుల అభినందనలుకూడా అందుకున్నాను. ఈ నాటి నాగుర్తింపుకు, నా గురువులే కారణమని చెప్పడానికి నాకు చాలా సంతోషంగా వుంది.

రచనలు :

భాష, సాహిత్యం, వ్యాకరణం, భాషాశాస్త్రం, విమర్శ, పరిశోధన, మొదలైన రంగాలకు సంబంధించి 87 గ్రంథాలను రాశాను, ముద్రిత రచనలు 82, అముద్రిత రచనలు 5. ఈ గ్రంథాలన్నీ (బాలవ్యాకరణం - శాస్త్రీయ వ్యాఖ్యానంతప్ప) "దళిత సాహిత్య పీఠం" ప్రచురించింది. ఈ పీఠం ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ కొండపల్లి సుదర్శన రాజు, కార్యదర్శి డాక్టర్ గుమ్మా సాంబశివరావు, అధ్యక్షులు ప్రొఫెసర్ వెలమల సిమ్మన్న. స్వంతబాధ్యత మీద గ్రంథాలను అచ్చువేయించాను. ప్రస్తుతం నా రచనలన్నీ విజయవాడ విశాలాంధ్ర, ఆంధ్ర ప్రదేశ్ వారు ప్రచురిస్తున్నారు. వారికి నా ప్రత్యేక కృతజ్ఞతలు.

ముద్రిత రచనలు :

మీరేం రాశారండీ అని ఎవరైనా అడిగితే, ఇదిగో ఇవేనండి నారచనలు చూడండి.

1. దర్శిని (1994), 2. అడివి బాపిరాజు కథలు, కవిత్వం-పరిశీలన (1995), 3. కళాతపస్వి బాపిరాజు (1996), 4. తెలుగు శబ్ద పరిణామం (1997), 5. తెలుగు భాషా చంద్రిక (1998), 6. జాషువా పిరదౌసి - ఒక పరిశీలన (1999), 7. బాల వ్యాకరణం (సంజ్ఞ, సంధి, సమాస పరిచ్ఛేదాలు - విశ్లేషణ) (2000), 8. రస తరంగిణి (2000), 9. తెలుగు సాహిత్య విమర్శ (2001), 10. తెలుగు భాషాకౌముది (2001), 11. తెలుగు భాషాతత్త్వం (2002), 12. సాహితీ కిరణాలు (2002), 13. బాపిరాజు భాషా వైదుష్యం (2002), 14. ప్రపంచ భాషలు (2003), 15. సంధి - తులనాత్మక పరిశీలన (2003), 16. సహృదయలహరి (2003), 17. తెలుగు భాషా దర్పణం (2004), 18. తెలుగు భాషా సంజీవని (2004), 19.తెలుగు భాషా చరిత్ర (2004), 20. భాషా శాస్త్ర వ్యాసాలు (2004), 21. విమర్శ - వివేచన (2004), 22. నాటకం - పరిశీలన (2005), 23. ఆధునిక సాహిత్య విమర్శ (2005), 24. తెలుగు సాహిత్య విమర్శ సిద్ధాంతాలు (2005), 25. ప్రముఖ భాషా శాస్త్రవేత్తలు (2006), 26. తెలుగు భాషా దీపిక (2006), 27. భాషా పరిశోధనా వ్యాసాలు (2007), 28. భాషా శాస్త్ర విజ్ఞానం (2007), 29. భాషా చారిత్రక వ్యాసాలు (2007), 30.భాషాను శీలనం (2008), 31. ఆధునిక భాషాశాస్త్రం (2008), 32. లోచనం (2009), 33. డాక్టర్ సి.ఆర్.రెడ్డి (2009), 34. విమర్శ భారతి (2009), 35. భాషాబోధిని (2009), 36.తెలుగు సాహిత్యంలో ప్రక్రియలు (2010), 37. విమర్శ - పరామర్శ (2010), 38.విమర్శనదర్శనం (2011), 39. తెలుగు సాహిత్య చరిత్ర (2011), 40. ప్రముఖ సాహిత్య విమర్శకులు (2011), 41. తెలుగు సంస్కృతిపై బౌద్ధమత ప్రభావం (2011), 42. సాహిత్యం - ప్రయోజనం (2011), 43. తెలుగు భాషా స్వరూపం (2011), 44. సాహితీ ప్రవంతి (2012), 45. విశ్వనాథ శబరి (2012), 46. సాహిత్య మంజరి (2012), 47.సాహితీ సౌరభం (2012), 48. తెలుగు భాషా శాస్త్రవేత్తలు (2012), 49. వ్యాకరణ ప్రకాశిక (2013), 50. ప్రముఖ పత్రికా సంపాదకులు (2013), 51. సాహిత్యసుధ (2013), 52. తెలుగు వెలుగు (2013), 53. అన్వేషణ (2014), 54. బోయి భీమన్న సాహితీ సమాలోచన (2014), 55. సాహిత్యం - సమాజం (2014), 56. అక్షరార్చన (2014), 57. సాహితీ పరిమళం (2014), 58. సాహిత్య సంపద (2014), 59. వాణీ విపంచి (2015), 60. సాహితీ రంజని (2015), 61. ఆంధ్ర నాయక శతకం - రచనా వైశిష్ట్యం (2015), 62. ఎన్.జి.ఓ. నాటకం - సామాజిక చైతన్యం (2015), 63. వ్యాకరణ సంజ్ఞాకోశం (2015), 64. కృష్ణపక్షం-కృష్ణశాస్త్రి భావ కవితాసౌందర్యం (2016), 65. ఆంధ్రప్రశస్తి - విశ్వనాథ కవితా వైభవం (2016), 66.అవలోకనం (2016),

67. అక్షరప్రభ (2016), 68. ముత్యాల సరాలు - మహాకవి మార్గం (2016), 69. గబ్బిలం - జాషువా దృక్పథం (2016), 70. మహాప్రస్థానం - శ్రీశ్రీకవితాదర్శం (2016), 71. అమృతం కురిసిన రాత్రి -తిలక్ కవితాత్మ (2016), 72. బాలవ్యాకరణం - శాస్త్రీయ వ్యాఖ్యానం (2016), 73. సాహితీ వీక్షణం (2017), 74. హృదయ దర్పణం (2017), 75. కాళ్ళకూరి నాటకాలు - పరిశీలన (2017), 76. సాహిత్య సౌందర్యం (2017), 77. లక్షణ దీపిక (2017), 78. యుగకర్త గురజాడ (2018), 79. వ్యాస జ్యోతి (2018), 80. సాహితీ మహతి (2019), 81. ప్రాచీన విశిష్ట భాషగా తెలుగు (2020), 82. మాతృభాషలు - పరిరక్షణ (2020).

అముద్రిత రచనలు :

1. నవయుగ వైతాళికుడు - వీరేశలింగం, 2. గిడుగు పిడుగు, 3. సంస్కర్త త్రయం, 4. గురజాడ కథలు - సంస్కరణ దృక్పథం, 5. శబ్దబ్రహ్మ - చిన్నయ సూరి.

మొత్తం గ్రంథాల్ని భాష, సాహిత్య, విమర్శ, వ్యాకరణం, ఛందస్సు, వ్యక్తుల జీవితాలకు, ఇతరాంశాలకు సంబంధించినవిగా వర్గీకరించవచ్చు. నా రచనా వ్యాసంగంలో అపూర్వమైన, అమోఘమైన, మలుపులు ఎన్నో వున్నాయి.

నేను రాసిన తెలుగు భాషా చరిత్ర, తెలుగు సాహిత్య చరిత్ర, తెలుగు సాహిత్య విమర్శ సిద్ధాంతాలు, ఆధునిక భాషాశాస్త్రం, బాలవ్యాకరణం - శాస్త్రీయ వ్యాఖ్యానం, యుగకర్త గురజాడ, మొదలైన గ్రంథాలు సివిల్ సర్వీస్, గ్రూప్-1,2, డి.ఎల్, జె.ఎల్, నెట్, స్లెట్ వివిధ పోటీ పరీక్షలకు వెళ్ళే వాళ్ళకే కాక, అన్ని విశ్వవిద్యాలయాల్లోని ఎం.ఏ తెలుగు విద్యార్థులకు ఈ గ్రంథాలు ఎంతగానో ఉపయోగపడతాయి. ముఖ్యంగా ఈ గ్రంథాలు అధ్యాపకులకు, ఆచార్యులకు, పరిశోధకులకు, భాషాభిమానులకు, సాహితీ ప్రియులకు, బాగా ఉపయోగపడతాయి. ఈ గ్రంథాల వల్ల నాకు బాగా గుర్తింపు వచ్చింది. అది నా అదృష్టంగా భావిస్తున్నాను.

నేను 460 పరిశోధన వ్యాసాలు రాశాను. నా మొదటి వ్యాసం "సాహిత్యంలో చిత్ర లేఖనం" ఆగస్టు 1981 "నవ భారతి"లో అచ్చు అయింది. అచ్చులో నా పేరుతో వచ్చిన వ్యాసాన్ని చూసుకొని, ఆకాశంలోని నక్షత్రాలని అందుకున్నంత ఆనందించాను. నేను పంపించిన రచనలన్నింటిని ప్రచురిస్తూ, నా రచనలకు అప్పటినుండి ఇప్పటి వరకు, అన్ని పత్రికలు నన్ను ప్రోత్సహించాయి. పత్రికల సంపాదకులకు కృతజ్ఞతలు.

నవ భారతి, భారతి, తెలుగు, వాఙ్మయి, తెలుగు విద్యార్థి, సమాలోచన, భావవీణ, మిసిమి, సాహితీ స్రవంతి, చేతన, ఆంధ్రప్రదేశ్, చినుకు, మూసీ, నడుస్తున్న చరిత్ర, తెలుగు వెలుగు, ప్రసన్న భారతి, విశాఖ సంస్కృతి, ఉపాధ్యాయ మిత్ర, ఈనాడు, ఆంధ్రజ్యోతి, సాక్షి, ఆంధ్రప్రభ, ఆంధ్రభూమి, ప్రజాశక్తి, విశాలాంధ్ర, లీడర్, మొదలైన ప్రముఖ మాస, త్రైమాస, వార, దిన, పత్రికల్లో ముద్రించబడ్డాయి. ఈ వ్యాసాల్ని 1. భాషావ్యాసాలు, 2. సాహిత్య వ్యాసాలు, 3. విమర్శ వ్యాసాలు, 4. వ్యాకరణానికి సంబంధించిన వ్యాసాలు, 5. జీవిత చరిత్ర వ్యాసాలు, 6. ఇతర వ్యాసాలు అని ఆరు రకాలుగా వర్గీకరించవచ్చు.

50కి పైగా రేడియో ప్రసంగాలు చేసి శ్రోతల్ని అలరించాను. నాదగ్గర 28 మందికి ఎం.ఫిల్, 16 మందికి పిహెచ్.డిలు వచ్చాయి. వివిధ పత్రికల్లో ప్రముఖులు నాగూర్చి, నా రచనల గూర్చి, 45 వరకు వ్యాసాలు, సమీక్షలు, రాశారు.

"ఆచార్య వెలమల సిమ్మన్న వ్యాసాలు-పరిశీలన" అనే అంశంపై ఎమ్.గోపాలనాయుడు నాగార్జున విశ్వవిద్యాలయంలో డాక్టర్ గుమ్మా సాంబశివ రావు గారి పర్యవేక్షణలో ఎమ్.ఫిల్ చేశారు. గోపాలనాయుడు సబ్బవరం ప్రభుత్వ డిగ్రీ కాలేజి సీనియర్ లెక్చరర్‌గా పనిచేస్తున్నారు.

నాగార్జున విశ్వవిద్యాలయంలో ఆచార్య ఎన్. కృష్ణారావుగారి సారథ్యంలో ఎమ్.గోలపాయుడు గారు

"ఆచార్య వెలమల సిమ్మన్న భాషా, సాహిత్యసేవ" అనే అంశంపై పిహెచ్.డి చేస్తున్నారు.

నా జీవితంలో చెప్పుకోదగ్గ వారు పూర్వ రాజ్యసభ సభ్యులు కింజరాపు ఎర్రంనాయుడు, ఆంధ్రవిశ్వకళా పరిషత్ పూర్వ ఉపకులపతులు ఆచార్య కోనేరు రామకృష్ణారావు, డాక్టర్ గొద్దు శ్రీరామచంద్రమూర్తి, పూర్వ ఏపిపియస్ చైర్మన్ గొల్లు సూర్యనారాయణ, పూర్వ రాజ్యసభ సభ్యులు, ప్రస్తుత అధికార భాషా సంఘ అధ్యక్షులు, హిందీ అకాడమీ అధ్యక్షులు, ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, పూర్వమంత్రి, డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధ ప్రసాద్, గుత్తి కొండసుబ్బారావు, డాక్టర్ జి.వి. పూర్ణచంద్, డి. సుందరనారాయణ, పైలా తాతారెడ్డి గార్లు మొదలైన వారు ఎందరో వున్నారు.

జీవితంలో నాకు మంచి సాహితీ మిత్రులు దొరకడం నా అదృష్టంగా భావిస్తున్నాను. డాక్టర్ ద్వానా శాస్త్రి, ఆచార్య కొండపల్లి సుదర్శనరాజు, డాక్టర్ గుమ్మా సాంబశివ రావు, డాక్టర్ డి. మీరాస్వామి, డాక్టర్ ఎన్. చంద్రశేఖర్, శ్రీ ఎన్. రామకృష్ణ మొదలైనవారు నేను రాసిన పరిశోధన పత్రాలను, గ్రంథాలను, ఇంచుమించు అన్నీ నా మిత్రులు చూశారు. మంచి సూచనలు, సలహాలు ఇచ్చారు. వారికి నా ప్రత్యేక కృతజ్ఞతలు.

నా జీవితంలో ప్రధాన విషయాలు ఎన్నో వున్నాయి. అందులో ముఖ్యమైనవి.

రెండు రాష్ట్రాల్లోనూ అన్ని విశ్వవిద్యాలయాల్లోనూ, అన్ని డిగ్రీ కాలేజీల్లోనూ పరీక్షల ప్రశ్న పత్రాల్లో నా గూర్చి రాయమని అడగడం.

ప్రతీరోజు రాత్రి 9 గంటల నుంచి 10 గంటలవరకు విద్యార్థులకు, పరిశోధకులకు, అధ్యాపకులకు, సివిల్స్, గ్రూప్-1,2, డి.ఎల్, జె.ఎల్, పోటీ పరీక్షలకు వెళ్ళే వాళ్ళకు సూచనలు, సలహాలు ఇస్తూ వుంటాను. ఇది నా బాధ్యతగా స్వీకరించాను.

నాకున్న పనులు మూడే మూడు. ఒకటి చదవడం, రెండు రాయడం, మూడు బోధించడం. ఇతరులు చెప్పిన మంచి విషయాలు వినడం కూడా నాకు ఇష్టం. నేను రాసిన వ్యాసాల్ని ఆచార్య యస్వీజోగారావుగారు చూసి, నన్ను అమితంగా ప్రోత్సహించడమే కాకుండా, అమాంతంగా కౌగలించుకున్నారు. నీవు రాసిన అన్ని వ్యాసాలు చూస్తున్నాను. బాగా రాస్తున్నావు. బాగా రాయు అని దీవించారు.

నేను రాసిన "తెలుగు భాషా చరిత్ర"ను ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ గారు హిందీలోకి అనువాదం చేయించారు. ఆంధ్ర విశ్వకళాపరిషత్ హిందీ విభాగంలోని ప్రొఫెసర్ వర్మగారు అనువాదకులు.

గుమ్మా సాంబశివరావు గారిని, నన్ను తానా సభలకు అమెరికా తీసుకెళ్ళారు యార్లగడ్డవారు. అంతేకాదు. మా ఇద్దరనూ సింగపూర్ కూడా తీసికెళ్ళారు. చాలా జాగ్రత్తగా మమ్మల్ని చూసుకున్నారు. మాటలతో చెప్పలేం. మాపై యార్లగడ్డ వారు చూపిన ప్రేమ, వాత్సల్యం, అభిమానం, అంతా ఇంత కాదు. మేము ఎప్పటికీ మరవలేం. ఆయన ఋణం తీర్చుకోలేం.

నేను రాసిన తెలుగు భాషాచరిత్ర, తెలుగు సాహిత్య చరిత్ర, తెలుగు సాహిత్య విమర్శ సిద్ధాంతాలు, ఆధునిక భాషా శాస్త్రం, మొదలైన ఎన్నో గ్రంథాలను నాకు డబ్బులు ఇచ్చి కొన్నారు. ఆ గ్రంథాలన్నీ భారతదేశంలోని పెద్ద పెద్ద వాళ్ళకు ఉచితంగా ఇచ్చారు. అంతే కాదు అమెరికా, కెనడా మొదలైన విదేశాలకు కూడా తీసికెళ్ళారు. ఈ విషయం కొందరి ప్రముఖుల ద్వారా నాకు తెలిసింది. ఎంతో ఆనందించాను.

కృష్ణాజిల్లా రచయితల సంఘం గౌరవ అధ్యక్షులు మండలి బుద్ధ ప్రసాద్, అధ్యక్షులు గుత్తి కొండ సుబ్బారావు, ప్రధానకార్యదార్శి డా॥ జి.వి.పూర్ణచంద్ మొదలగు వారు నాపై వారు చూపిన ప్రత్యేక అభిమానం ఎన్నటికీ మరువలేను.

నా జీవితంలో నాగార్జున విశ్వవిద్యాలయం, తెలుగు శాఖలో ఒక అద్భుతం జరిగింది. విశ్వవిద్యాలయంలో

డిగ్రీ కాలేజి అధ్యాపకులకు యు.జి.సి. రిఫెరెన్స్ క్లాసులు జరిగాయి. నేను క్లాసులు చెప్పడం కోసం విశాఖపట్నం నుంచి నాగార్జున విశ్వవిద్యాలయం వెళ్ళాను. "వ్యాకరణం : అధ్యయనం - బోధన - పరిశోధన" అనే అంశంపై పాఠం చెప్పాను. తరగతిగదిలో వ్యాకరణం బాగాతెలిసిన మహా పండితులు ఇద్దరు వున్నారు. ఆ ఇద్దరూ వున్నట్లు నాకు తెలియదు. నా క్లాసు పూర్తి అయింది. తర్వాత తెలిసింది ఒకరు డాక్టర్ అంబటిపూడి నాగభూషణ గారు, రెండోవారు డాక్టర్ మైలవరపు శ్రీనివాసరావుగారు.

అప్పటికే ఇద్దరూ సంస్కృత డిగ్రీ కాలేజీలో ప్రిన్సిపాల్‌గా పని చేస్తున్నారు. అంతేకాదు, ఇద్దరూ 30 సంవత్సరాలనుండి వ్యాకరణం పాఠం చెపుతున్నారు. ఇద్దరూ వ్యాకరణంపై పరిశోధన చేశారు. ఇద్దరూ వ్యాకరణాలపై వ్యాఖ్యానాలు రాశారు. నాగభూషణంగారు ప్రౌఢ వ్యాకరణంపై పిహెచ్.డి చేశారు. వ్యాకరణం గూర్చి ఎక్కువ గ్రంథాలు కూడా వీరు రాశారు. "బాలవ్యాకరణానికి అర్ధ దీపిక" వ్యాఖ్యానం కూడా రాశారు అంబటిపూడివారు. మైలవరపు శ్రీనివాసరావు గారు "బాల ప్రౌఢ వ్యాకరణ దీపిక" పేరుతో వ్యాఖ్యానం రాశారు. ఇలాంటి పెద్ద వాళ్ళు వున్న తరగతి గదిలో నేను వ్యాకరణం గూర్చి పాఠం చెప్పాను. నా క్లాసును, ఇద్దరు వ్యాకరణ పండితులు మెచ్చుకున్నారు. అంతేకాదు మీ పాఠం బాగుంది. చెప్పేవిధానం, విశ్లేషణ, వివరణ బాగుంది, మీరు వ్యాకరణంపై పిహెచ్.డి చేశారా? అని అడిగారు. వ్యాకరణాన్ని లోతుగా మీరు పరిశీలించారని మెచ్చుకున్నారు. ఇంతకన్నా నా జీవితంలో గొప్పతనం ఏమి వుంటుంది. చెప్పండి.

నా గ్రంథాలను చదివి, పత్రికా ముఖంగానూ, వ్యక్తిగతంగానూ, సహృదయ పాఠకులు, విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులు, ఆచార్యులు, రాసిన లేఖలు, ఫోన్ కాల్స్ నాకు ఎంతో తృప్తినిచ్చాయి. నన్ను ఆదరించి, అభిమానించిన భాషా, సాహితీ ప్రియులకు నా కృతజ్ఞతలు.

అవార్డులు, పురస్కారాలు, సన్మానాలు, బిరుదులు, ముఖ్యమైన అంశాలు :

1. "రఘుపతి వెంకట రత్నం నాయుడు బెస్ట్ థీసెస్ అవార్డు" - ఆంధ్ర విశ్వకళాపరిషత్, విశాఖపట్నం (1985), 2. "బెస్ట్ రీసెర్చర్ అవార్డు" - ఆంధ్ర విశ్వకళాపరిషత్, విశాఖపట్నం (1995), 3. "దళితస్త్రీ" ప్రాజక్టు - ఆంధ్ర విశ్వకళాపరిషత్, విశాఖపట్నం (2001 - 2002), 4. "డాక్టర్ పిల్లి శాంసన్ స్మారక సాహితీ పురస్కారం - "డాక్టర్ పిల్లి శాంసన్ స్మారక సాహితీ పీఠం" - గుంటూరు (2003), 5. "సాహితీ మిత్రులు సాహితీ పురస్కారం" - సాహితీ మిత్రులు సాహితీ సమస్థ - మచిలీపట్నం (2005), 6. "ఆంధ్ర ప్రదేశ్ సాహితీ సాంస్కృతిక సమాఖ్య పురస్కారం" - ఆంధ్రప్రదేశ్ సాహితీ సాంస్కృతిక సమాఖ్య, శ్రీకాకుళం (2005), 7. "ఆచార్య రొక్కం రాధాకృష్ణ సాహితీ పురస్కారం" - ఇండియన్ హైకూ క్లబ్ - అనకాపల్లి (2005), 8. "భాషా విశిష్ట పురస్కారం" - ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గౌరవనీయులు డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారి చేతులు మీదుగా, అంతర్జాతీయ భాషా దినోత్సవ సందర్భంగా - హైదరాబాద్ (2006), 9. "ఉగాది సాహితీ ప్రతిభా పురస్కారం" - ఆంధ్ర సారస్వతి నమితి, మచిలీవట్నం (2006), 10. "ధర్మ నిధి పురస్కారం" - శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్ (2007), 11. "ఆత్మీయ పురస్కారం" - తెలుగు భాషా బ్రహ్మోత్సవాలు, తిరుపతి (2007), 12. "బోర్డు ఆఫ్ స్టడీస్ ఇన్ తెలుగు" (పి.జి) - ఛైర్మన్, తెలుగుశాఖ, ఆంధ్ర విశ్వకళాపరిషత్, విశాఖపట్నం (2007-2010), 13. "ఉగాది సాహితీ పురస్కారం" - జ్యోత్స్నా కళాపీఠం, హైదరాబాద్ (2008), 14. "తెలుగు భాషా పురస్కారం" - తెలుగు తేజం, విశాఖపట్నం (2008), 15. "బహుముఖ ప్రజ్ఞాశాలి కట్ట మంచి రామలింగా రెడ్డి" - డైరెక్టర్, యు.జి.సి. జాతీయ సదస్సు, ఆంధ్ర విశ్వకళాపరిషత్, విశాఖపట్నం, డిసెంబర్ 10, 11, (2008), 16. "బెస్ట్ ఎకడమీషియన్ అవార్డు" -

ఆంధ్ర విశ్వకళాపరిషత్, విశాఖపట్నం (2009), 17. "పురిపండా అప్పల స్వామి అవార్డు" - అరసం (ఆంధ్ర ప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం), విశాఖపట్నం (2010), 18. "విశిష్ట సాహితీ పురస్కారం" - రసభారతి సాహితీ సంస్థ, విజయవాడ (2011), 19. "తెలుగు భాషా చరిత్ర" - హిందీ భాషలోకి అనువాదం, ఆంధ్రప్రదేశ్ హిందీ అకాడమీ, హైదరాబాద్ (2011), 20. "మోదు గురుమూర్తి స్మారక పురస్కారం" - సత్యమూర్తి చారి టబుల్ ట్రస్టు, విశాఖపట్నం (2012), 21. "విశిష్ట సేవా పురస్కారం" - భారత ప్రభుత్వం స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా శ్రీకాకుళం జిల్లా కలెక్టర్, ఆగస్టు 15 శ్రీకాకుళం (2012), 22. "గిడుగు రామమూర్తి పంతులు ప్రతిభా పురస్కారం" - డాక్టర్ పట్టాభి కళాపీఠం, మచిలీపట్నం (2012), 23. "భాషా బ్రహ్మ" పురస్కారం - సత్యమూర్తి చారిటబుల్ ట్రస్టు 12వ వార్షికోత్సవ సందర్భం, విశాఖ పట్నం (2012), 24. "శ్రీమతి కుర్రాకోటి, సూరమ్మ స్మారక సాహితీ పురస్కారం" - శ్రీమతి కుర్రాకోటి, సూరమ్మ స్మారక సాహితీ అవార్డు ఫౌండేషన్ కమిటి - ఒంగోలు (2013), 25. "బోర్డు ఆఫ్ స్టడీస్ ఇన్ తెలుగు" (పి.జి) - ఛైర్మన్, తెలుగు శాఖ, డాక్టర్ అంబేద్కర్ విశ్వవిద్యా లయం, శ్రీకాకుళం (2013), 26. "ఉగాది గౌరవ పురస్కారం" - విజయనామ ఉగాది సందర్భంగా ఉత్త రాంధ్ర వెలమ సంక్షేమ సంఘం, విశాఖపట్నం (2013), 27. "ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఉత్తమ అధ్యాపక అవార్డు" - ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం విద్యాశాఖా మంత్రి గౌరవ నీయులు శ్రీ కె. పార్థసారధి గారి చేతులు మీదుగా ప్రతి ష్ఠాత్మకమైన అవార్డు, 5 సెప్టెంబర్ - హైదరాబాద్ (2013), 28. "ఎకడమిక్ సెనేట్ సభ్యులు" - ఆంధ్ర విశ్వకళాపరిషత్, విశాఖపట్నం (2013), 29. "తెలుగు వాఙ్మయ ప్రగతి రత్నాలు పురస్కారం" - తెలుగు భాషా పరి రక్షణ సమితి, పుంగనూరు, చిత్తూరు (2014), 30. "భాషా విభూషణ" బిరుదు - శ్రీ ప్రభాసాంబ సాహితీ పీఠం, విశాఖపట్నం, జనవరి 11 (2014), 31. "సాహితీ బ్రహ్మ" అవార్డు - శ్రీ శ్రీ సాయి సరిగమ సేవా సంస్థ, విశాఖపట్నం (2014), 32. "విశిష్ట ఉగాది సాహితీ పురస్కారం" - ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి గౌరవ నీయులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి చేతులు మీదుగా శ్రీమన్మథ నామ సంవత్సర ఉగాది సందర్భంగా తుళ్ళూరు, అమరావతి (2015), 33. "తానా సభలకు హాజరు" - (తెలుగు అసోషియేషన్ నార్త్ అమెరికా) డెట్రాయిడ్, మిషిగన్ రాష్ట్రం, అమెరికా, జూలై - 2-4, (2015), 34. "సాహితీ తపస్వి పోలవరపు కోటేశ్వరరావు సాహితీ పురస్కారం" - సాహితీ తపస్వి పోలవరపు కోటేశ్వర రావు సాహితీ కళాపీఠం మరియు ఆంధ్ర ఆర్ట్స్ అకాడమీ, విజయవాడ, అమరావతి, 1 ఆగస్టు (2015), 35. "విజయభావన" "ఉగాది సాహితీపురస్కారం" ధుర్ముఖి ఉగాది సందర్భంగా, విజయనగరం, 8 ఏప్రిల్ (2016), 36. "సాహితీసవ్యసాచి" - బిరుదు, విజయ భావన, విజయనగరం, (2016), 37. "ఆంధ్రరత్న" బిరుదు, "అర్పిత" సాంస్కృతిక, సామాజిక సేవాసంస్థ, విశాఖపట్నం (2016), 38. "సింగపూర్‌లో జరిగిన 5వ ప్రపంచ తెలుగు సదస్సుకు హాజరు" (సింగపూర్ తెలుగు సమాజం, వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా, లోక్‌నాయక్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా, మలేషియా తెలుగు సంఘం సారథ్యంలో) సింగపూర్, నవంబర్ 5,6 (2016), 39. "పి.జి.బోర్డు ఆఫ్ స్టడీస్ ఇన్ తెలుగు" - ఉస్మానియా (హైదరాబాద్), ఆచార్య నాగార్జున (గుంటూరు), ఆది కవి నన్నయ (రాజమండ్రి), కృష్ణా (కృష్ణాజిల్లా), మొదలైన విశ్వవిద్యాలయాల్లో మెంబర్‌గా, 40. "యు.జి.బోర్డు ఆఫ్ స్టడీస్ ఇన్ తెలుగు" - ప్రభుత్వ, ప్రైవేటు డీగ్రీ కాలేజిల్లో డాక్టర్ వి.యస్.కృష్ణా కాలేజీ - విశాఖపట్నం, ఆంధ్ర లయోలా కాలేజి - విజయవాడ, జె.ఎమ్.జె.కాలేజి - తెనాలి, ఎమ్.ఆర్. కాలేజి - విజయనగరం, సెంట్ జోసెఫ్ కాలేజి ఫర్ ఉమెన్ - విశాఖపట్నం, వై.యస్.ఎన్ కాలేజి - నరసాపురం, సిద్ధార్థ కాలేజి - విజయవాడ, మొదలైన కాలేజీల్లో మెంబర్‌గా.

ఇలా ఎన్నో పురస్కారాలు, అవార్డులు, అందు కున్నాను. నూట అరవైకి పైగా వివిధ ప్రసిద్ధ సాహితీ సంస్థలు, మరియు ఇతర ప్రముఖ సంస్థలు, సాహితీ కృషిని గుర్తించి, ఘనంగా సన్మానించాయి.

బాగా చదువు కోవడం వల్ల సమాజంలో ఒక వ్యక్తికి గౌరవం, హోదా వుంటుందని నేను గ్రహించాను. ఆ ఆత్మ విశ్వాసం నన్ను ముందుకు నడిపించింది. బాగా చదువుకొని, పెద్దలచే మన్ననలను పొందాలని అను కున్నాను. అలాగే పిహెచ్.డి డిగ్రీ వరకు చదువుకున్నాను. అయితే అదే నా జీవితానికి గమ్యం అని నేను అను కోలేదు. అంత కంటే ముందుకు నడిశాను. ఎన్నో ఉ త్తమ పరిశోధన వ్యాసాలు రాశాను. విద్యార్థులకు ఉప యోగపడే మంచి గ్రంథాలను ముద్రించాను. వీటన్నిటి కంటే అశేష భాషా, సాహిత్యాభిమానులు నాపట్ల చూపుతున్న ప్రేమ, వాత్సల్యం, వెలకట్టలేనటువంటిది. వారి అదరణ ఎన్నటికి మరువలేను.

ఒకసారి జీవితం వెనక్కి తిరిగి చూసుకుంటే, నన్ను నేను అభినందించుకోదగ్గ అనేక అంశాలు వున్నాయి. నా జీవితంలో నేను అనుకున్న దానికన్నా ఎక్కువే సాదిం చాను. ఆశించినదానికన్నా ఎక్కువే గుర్తింపు పొందాను. పెద్దలచే ప్రశంసలు అందుకున్నాను. ఆ సంతృప్తి నాకు పూర్తిగా వుంది. ఒక వ్యక్తి జీవితం, ఆయన రచనలకన్నా ఉన్నతమైంది, మహోన్నతమైంది. విలువైనది, విశిష్ట మైనదని నా భావన.

నిరంతరం నాకు సహాయ సహకారాలు అందిస్తూ, నన్ను ప్రోత్సహిస్తూ, నారచలను అభినందిస్తున్న భాషాభి మానులకు, సాహిత్యాభివానులకు కృతజ్ఞతాంజలిలు ఘటిస్తున్నాను.

నిరంతరం భాషా సాహిత్య వ్యాసాంగంలోనే వున్నాను. నేను సైతం.. నా వంతు భాషా, సాహిత్య కృషి చేస్తున్నాను. ఇంతింతై.. నాసాహితీ విశ్వరూపం ఇలా విస్తరించి, ప్రము ఖులచే ప్రశంసలు అందుకుంటానని మొదటలో నేను అనుకోలేదు. నా సాహితీ జీవితం ధన్యమైనదిగా భావిస్తున్నాను. అందుకు సహకరించిన ప్రముఖులందరికీ నా కృతజ్ఞతలు.

నా సాహితీ యాత్రలో, నా కుటుంబం ఎంతగానో నాకు సహకరించింది. మిత్రుల సహకారం కూడా మరవ లేనిది. సాహితీ సమాజం కూడా నన్ను ఎంతగానో గుర్తించి, గౌరవించి, ఆధరించి, ఘనంగా సత్కరించింది. వీళ్ళందరూ, నాపై చూపిన ప్రేమను, అభిమానాన్ని, ఎన్నటికీ మరవలేను. ఒక్క వాక్యంలో చెప్పాలంటే నా జీవితం, సాహిత్య మయం అయింది. ఇదే నా సాహితీ జీవితం.

భాష నశించి పోతే, జాతి నశించిపోయినట్లే. చరిత్ర, సంస్కృతులు వగైరాలు అన్నీ కాలగర్భంలో కలిసి పోయినట్లే. ఇలాగే భాషను ప్రభుత్వాలు ఆశ్రద్ధచేస్తే కాల క్రమంలో తెలుగు భాష మరుగున పడిపోతుంది. కొంతకాలానికి మాట్లాడే భాషగా, మాత్రమే మిగులు తుంది. తర్వాత తర్వాత అది కూడా వుండదు. చివరకు గుండుసున్నా మిగులుతుంది. కాబట్టి భాషమీద, తెలుగు వారందరూ ప్రేమ, అభిమానం, గౌరవం తప్పనిసరిగా పెంచుకోవాలి. తెలుగు భాషా, సాహిత్యాల ఔన్నత్యాన్ని, గొప్ప తనాన్ని పరిరక్షించుకోవడానికి మన మంతా కలిసి కృషిచేద్దాం.

తెలుగు భాషకి వందనం అభివందనం

BHAVAVEENA
Vol. 18, Issue. 2, February 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253

భావ వీణ

UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

తెలుగులో సాంత్వన కావ్యాలు : సీమాజం

- డా॥. ఉమ్మిఠవన్ కుమార్ & వై. శివకుమార్, పరిశోధక విద్యార్థి, తెలుగు విభాగం, హైదరాబాద్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

శ్రీకృష్ణదేవరాయల యుగం, తెలుగు సాహిత్యానికి 'స్వర్ణయుగం'గా ప్రసిద్ధికెక్కింది. ఈ యుగంలో ప్రబంధ రచన ప్రక్రియ ఎంతో వృద్ధిచెందింది. ఈ ప్రబంధాలలో ప్రధాన రసం శృంగారం. ఈ కాలంలోనే స్వతంత్ర ప్రక్రియగా సాంత్వన కావ్యాలు వెలువడ్డాయి. ఈ కాలంలో వచ్చిన అనేక ప్రయోగాలలో సాంత్వన కావ్యాల రచనకు కీలకమైన స్థానం ఉంది.

శ్రీకృష్ణదేవరాయలు, అచ్యుతదేవరాయలు దక్షిణదేశ పరిపాలన కోసం, తెలుగు నాయక రాజులను మధుర, తంజావూరులలో తమ సామంతులుగా నియమించు కొన్నారు. నాయకరాజుల ఆదరణ కోసం తెలుగు సైనికులు, కవి పండితులు తెలుగు ప్రాంతం నుండి దక్షిణ దేశానికి తరలివెళ్ళారు. క్రీ.శ.1565 లో జరిగిన తళ్ళికోట యుద్ధంలో విజయనగర సామ్రాజ్యం మహ్మదీయుల వశమైంది. అందువల్ల తెలుగు ప్రాంతంలోని కవులకు, గాయకులకు, శిల్పులకు రాజాదరణ తగ్గిపోయింది. కాబట్టి, తెలుగు ప్రాంతంలోని కవులు, పండితులు, శిల్పులు మొదలైనవారు మధుర, తంజావూరుల్లోని రాజులను ఆశ్రయించారు.

సాహిత్య పోషణలో, రాజ నిర్వహణలో నాయక రాజులు విజయనగర రాజులను ఆదర్శంగా తీసుకొని, తెలుగు కవి పండితులను, తెలుగు భాషా సాహిత్యాలను పోషించారు. కాబట్టి, 17, 18 శతాబ్దాలలో తెలుగు సాహిత్యం తెలుగుదేశం సరిహద్దులను దాటి దక్షిణ దేశం, ముఖ్యంగా తంజావూరు, మధుర, చెంజి, పుదుక్కోట, మైసూరు మొదలైన కేంద్రాలలో విలసిల్లింది. తెలుగు సాహిత్య చరిత్రకారులు 'దక్షిణాంధ్ర యుగం' అని ప్రత్యేకించి, ఆంధ్ర వ్యాయ పరిణామంలో ఆ కాలపు ప్రాధాన్యతను గుర్తించారు. ఆ కాలం ప్రక్రియ వైవిధ్యం లోనూ, రచనా స్వరూపంలోనూ, భాష, శైలులలోనూ, సాహిత్య ప్రయోగాలలోనూ ఎంతో ప్రత్యేకతను ప్రదర్శించింది. ఇలా ఎన్నో విశిష్టలతో వెలువడిన ప్రక్రియల్లో సాంత్వన కావ్యాలను ప్రముఖంగా పేర్కొనాలి.

సాంత్వన కావ్యాల ఆవిర్భావం :

సాధారణంగా కవులు కావ్య రచనలు చేస్తున్నప్పుడు వారిపై పూర్వకవుల ప్రభావం ప్రత్యక్షంగాను, పరోక్షంగాను పడటం జరుగుతుంది. అంతమాత్రాన దోషారోపణ చేయవలసిన అవసరం లేదు. సాంత్వన కావ్యాలపై కూడా మనుచరిత్ర, వసుచరిత్ర, కళాపూర్ణోదయం, పారి జాతాపహరణం వంటి ప్రబంధాల ప్రభావం ఉంది. కథలోనే కాక, శైలిలో, పాత్రచిత్రణలో అడుగడుగునా ఈ ప్రభావాన్ని గమనించవచ్చు. పారిజాతాపహరణంలోని ప్రథమాశ్వాసం ప్రబంధంగా గ్రహించి రాస్తే, ప్రథమ సాంత్వన కావ్యకర్త నంది తిమ్మననే అయ్యేవాడు. కానీ, ఆ కీర్తి శ్రీకామేశ్వరకవికి దక్కింది. నంది తిమ్మన సంస్కృత హరివంశం గ్రహించి తెలుగులో పారిజాతాపహరణం రాశారు. అతనికి కలిగిన అర్ధనారీశ్వరతత్వ అనుభవం నుండే కాక, లోకంలోని మానవ జీవిత ఘట్టాల నుండి గ్రహించిన అంశాలు కూడా ఇందులో ఉన్నాయి. భార్య భర్తల జీవితంలో అలకలు సాధారణం. సాంత్వన కావ్యాలకు మూలమైన ఈ అలక సన్నివేశాన్ని మొదట దంపతి నిష్టమైనదిగా మాత్రమే తీసుకొని, నాటి సాంఘిక, పరిస్థితులకనుగుణంగా ఈ కావ్యాన్ని రాశారు. తిమ్మన పారిజాతపహరణ కావ్యం, తర్వాతి సాంత్వన కావ్యాలకు మూలం అయ్యింది. కాబట్టి సాంత్వన కావ్యాలన్నిటిపైన దీని ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. ఇప్పటివరకు తెలుగు సాహిత్య చరిత్రల ఆధారంగా సాంత్వనం పేరుతో వెలసిన కావ్యాలు మూడు కనిపిస్తున్నాయి. అవి: 1) లింగనముఖి

కామేశ్వర కవి రాసిన సత్యభామ సాంత్వనం 2) సముఖం వేంకట కృష్ణప్ప నాయకుడు రాసిన రాధికాసాంత్వనం (ఏకాశ్వాస కావ్యం). 3) ముద్దుపళని రాసిన రాధికా సాంత్వనం. దీనికే ఇళదేవియం అని మరో పేరు.

'సాంత్వనం' అనే మాటకు తెలుగు-తెలుగు నిఘంటువులో (మొదటి ముద్రణ 2001, పుట సంఖ్య 1050). ఈ కింది అర్థాలు కన్పిస్తున్నాయి. 'ప్రియముచేయుట, దాక్షిణ్యము, ప్రణయము, సమాధానపరచుట, ఓదార్చుట, ఊరడించుట, ఆదరించుట, బుజ్జగించుట, హృదయంగమం, సల్లాపము'. దాదాపుగా ఇవే అర్థాలను ఇతర తెలుగు నిఘంటువులలోను కనిపిస్తున్నాయి. నాయకుడు నాయికను రసరమ్యంగా ఓదార్చటం, ఊరడించడం, బుజ్జగించడం, ఈ కావ్యాలలోని ప్రధాన విషయం.

తెలుగులో సాంత్వన కావ్యాలు : సమాజం

మానవుని యొక్క సాంఘిక, ఆర్థిక, వైజ్ఞానిక, మత, రాజకీయ, కళా, సారస్వతాలనే కాకుండా, ప్రాంతీయ, ప్రపంచాన్ని గురించి తెలియజేసే దానిని 'సాంఘిక చరిత్ర' అంటారు. శాసనాలు, స్థానిక చరిత్రలు, శిల్పాలు, చిత్తరువులు, నాణేలు, సామెతలు, చాటువులు, పురాతన వస్తు సంపద, పాటలు, జానపద సాహిత్యం మొదలైనవి సాంఘిక చరిత్ర నిర్మాణానికి ఆధారాలు.

సత్యభామ సాంత్వనం, రాధికా సాంత్వనం కావ్యాలలోని కథలు పురాణలకు సంబంధించినవి. కవిత్వం వ్యక్తిత్వం నుండి, సమాజం నుండి పుడుతుంది. వ్యక్తి సమాజంలో భాగం అయినప్పుడు కథ, పాత్రల స్వభావం, వాటి చిత్రణ చాలా వరకు సమాజంలో ఉన్న విషయాలతోనే ముడి పెట్టి రాయడం జరుగుతుంది.

నాయక రాజులు చాలా వరకు శ్రీ వైష్ణవ మతాన్ని అవలంభించారు. శైవ వైష్ణవ మతాల మధ్య నిరంతరం మత సంఘర్షనలు జరుగుతుండేవి. ఈ కాలం నాటికే సమాజం అనేక వర్గాలుగా విభజించబడింది. బ్రాహ్మణులు ప్రథమ స్థానంలో ఉండేవారు. వీరికి సమాజంలో చాలా గౌరవముండేది. వీరు తర్వాతి స్థానంలో వైశ్యులుండేవారు. వీరు వర్తక వ్యాపారాలు చేస్తుండేవారు. వీరు తర్వాత స్థానంలో శూద్రులుండేవారు. ఈ వర్గంలోని ప్రజలు అనేక ఉప కులాలుగా విడిపోయి, కొన్ని కులాల ప్రజలు ఉన్నత వర్గంలో చేరితే, మరి కొన్ని కులాల ప్రజలు నిమ్న కులాలుగా, అస్పృశ్యుల వర్గాలకు చెందినవారిగా చెప్పబడ్డారు. సాంత్వన కావ్యాల నాటికే సమాజంలో కుల వ్యవస్థ చాలా గాఢంగా ముద్ర వేసుకున్నట్లు ఈ పద్యం వలన తెలుస్తుంది.

సీ. ధర బెస్త నేస్తంబు, తొలసాలె పద్దులు
వెలయాలి కూరిమి, విటుల నియమ
.....
తలవరి మోమోట, మలసుని రతి..

(రాధికా సాంత్వనం. 4: 79)

పై పద్యంలో బెస్తవారి స్నేహం, వడ్రంగి వారు మాట నిలకడ, కంసాలి సత్యం, కోమటి నిజం, గొల్లవారి రసికత, సంకర జాతి వారి ఘనత, పంచముడి శుభ్రత మొదలైన విషయాల వలన ఆ కాలంలోని కుల వ్యవస్థను అర్థం చేసుకోవచ్చు.

ఈ కాలంలో గృహాలను అన్ని ఋతువులకు అనుకూలంగా నిర్మించుకునేవారు. గృహాలకు ఇరువైపులా అరుగులు, కంబాలు, బొమ్మలుతో ఉండేవి. గోడలపై చిత్తరువులు, ప్రతి ఇంటికి ఒక పూల తోట ఉండేది. అందులో కొలను, దాని పక్కనే కృత్రిమంగా తయారు చేసిన కొండలు, పైకి ఎక్కడానికి మెట్లు, జలధార యంత్రాలుండేవి. ప్రతి ఇంట్లో చిలుకలు, హంసలు, నెమళ్లు, పావురాలు, మొదలైన పెంపుడు జంతువులుండేవి. ప్రత్యేకించి చిలుకలకు బంగారంతో ఏర్పాటు చేసిన పంజరాలుండేవని ఈ కింది పద్యం తెలియజేస్తుంది. "ఉ. అందలిమూలరాపనుల యందపుఉ జిత్తరు లోప్పు సెజ్జలన్" (సత్యభామ సాంత్వనం.1 : 36)

సామంత రాజులు, ఉన్నతోద్యోగులు, రాజుల గృహాలకు దగ్గర్లోనే గృహాలు నిర్మించుకునే వారు. రాజుల గృహాలు చాలా విశాలంగా ఉండేవి. వాకిళ్ళలో ఏనుగులను చాలా దగ్గరదగ్గరగా కట్టేసేవారు. చతురంగ బలగాలను కోటలలోనే ఏర్పాటు చేసుకునేవారు. శత్రువులకు అందకుండా ఎత్తైన కోటలను నిర్మించేవారు. లోపల అనేక కక్ష్యల వలయం కలిగి, ఒక్కొక్క కక్ష్యలో ఒక్కొక్క రకమైన ప్రత్యేక నిర్మాణాలుండేవి. లోపలి భాగంలో ప్రత్యేకించి సభ మండపముండేదనే విషయం ఈ పద్యం వలన తెలుస్తుంది. "మ. పురసౌధాగ్రములందు రాసుతులతో ఉ బూఉబోండ్లు కందర్పసం "(సత్యభామ సాంత్వనం.1 : 35)

నాయక రాజుల కాలంలో ఉన్న గుజ్జన గూళ్ళు, వెన్నెల కుప్పలు, గుజగుజరేకులు ఆటలను గురించి ముద్దుపళని తన కావ్యంలో పేర్కొంది. అంతేకాకుండా ఆడపిల్లలు తొందరగా వయస్సుకు రావాలని దేవతలకు మొక్కడం, చెంచువాళ్ళ నుండి మందులు తీసుకుని అమ్మాయిలకు తినిపించడం, శిరోజాలు బాగా పెరగడం కోసం రకరకాలైన నూనెలను తలకు పులమడం, నరదోషం తగలకుండా దిష్టి తీయడం, స్నానం చేసిన తర్వాత సాంబ్రాణి ధూపం వేయడం, అమ్మాయిలు పుష్పవతి అయినప్పుడు చుట్టూపక్కల వారికి వర్తమానం పంపడం, చుట్టూ వేపాకు మండలను పెట్టించడం, ముత్తైదువులతో పసుపు, నూనెలను రాయించి, కుంకుడు కాయలతో తలంటు స్నానం చేయించి ఒడి నింపడం, ఎవరిని తాక నివ్వకుండా అడ్డుపడటం, చెంగావి చీర, రవికెను తొడిగించి, ఆభరణాలతో అలంకరించడం, కొప్పులో పూలు పెట్టి, గంధాన్ని పూసి, అరుగుపైన కూర్చొబెట్టడం, అమ్మాయికి పాలు, పండ్లను ఇవ్వడం, మంత్రగాళ్ళను పిలిచి భూతప్రేతాత్మలు ఇంట్లోకి రాకుండా ఇంటి చుట్టు బుడిదను చల్లించడం వంటివి చేసినట్లు ఈ కావ్యం వలన తెలుస్తుంది. చుట్టు పక్కల వారికి నూనె, పసుపు పెట్టి పేరంటానికి పిలవడం, చిమ్మిలిని (బెల్లం, నువ్వులతో తయారు చేసిన మిశ్రమం) తయారు చేసి ఊర్లో ఉన్నవాళ్ళందరికి పంచి పెట్టడం. పిలిచి పంక్తి భోజనాలను చేయడం వంటివి ఆ కాలంలోనే ఉన్నట్టు తెలుస్తుంది.

ప్రజలు ఉదయాన్నే లేచి, పువ్వులతో, సుగంధ ద్రవ్యాలతో తయారు చేయబడిన మైపిండితో స్నానం చేసేవారు. కొందరు నిత్యం అభ్యంగన స్నానం చేసేవారు. స్నానానంతరం స్త్రీ, పురుషులు పలుచని వస్త్రాలు ధరించి, పూలదండలు ధరించేవారు. "తే. తిలకవతి యోర్తు కస్తూరి తిలక మునిచె"(రాధికా సాంత్వనం 1: 88)

ఈ కాలంలో గంధపుష్పాలు ప్రధానమైనవి. రాజ్యంలో సుగంధ ద్రవ్యాలకు, గంధ పుష్పాలు ప్రత్యేకించి, కస్తూరి, జవ్వాది, పునుగు, పచ్చ కర్పూరం, కుంకుమ పువ్వు, శ్రీ గంధం, పన్నీరు, అగరు మొదలైన సహజ సుగంధ ద్రవ్యాలతో విందు సమయాలలో మునిగితేలేవారు. చివరికి గంధపుష్పాలను, నీళ్ళలో కలిపి ఇంటి ముందు చల్లుకునేవారు. సుగంధ ద్రవ్యాలు తయారుచేయడంలో తెలుగుదేశం ఆ నాటికే ఎంతో ప్రసిద్ధి పొందింది.

సుగంధ ద్రవ్యాలే కాకుండా, పూలపై కూడా ప్రజలకు చాలా మక్కువ ఉండేది. పాదరి, జాజి, విరజాజి, మల్లె, మొల్ల, సంపంగి, మొగలి, చెంగవి మొదలైన పూల తోటలను పెంచేవారు. ఈ కాలంలో పూల దండలను చాలా విరివిగా ఉపయోగించేవారు. ఇంటి తోరణాలకు పూల దండలను వేలాడదీసేవారు. స్త్రీలు తలలో పూలను చాలా ఒత్తుగా పెట్టుకునేవారు. శృంగారంలో పాల్గొనే సమయంలో, పడక వేళలో పాన్పుపై చాలా వరకు పూలతో నింపేవారు. ఈ విశేషాలన్ని రాధికా సాంత్వనంలో విపులంగా వర్ణించబడ్డాయి."సీ. పన్నీరు మేరువుల్, బాగాల తట్టలు, కలపంపు గిన్నెలు, గందపొడులు" (రాధికా సాంత్వనం. 2: 138)

ఈ కాలంలోని స్త్రీ, పురుషుల వేషధారణలో పెద్ద తేడాలుండేవి కావు. పురుషులకు కూడా స్త్రీల లాగే జడలు వేసుకునేవారు. పురుషులు కూడా సిగలో పూలను ధరించేవారు. ఆభరణాలలో కూడా పెద్ద తేడాలుండేవి

కావు. హారాలు, భుజకీర్తులు, ఉంగరాలు, వడ్డానం, కాళ్ళకు, చేతులకు కడియాలు, చెవులకు కుండలాలు, శిరోమణి మొదలైనవి స్త్రీ పురుషులు ధరించేవారు. మగవారికి కిరీటం, ఆడవారికి ముక్కెర మొదలైనవి మాత్రం ప్రత్యేకం.

నాయక రాజులు స్త్రీలకు ప్రత్యేకమైన గౌరవమిచ్చి, వీరి ఆస్థానాలలో నియమించుకున్నారు. ఈ కాలంలో స్త్రీలపై ఆంక్షాలన్ని తొలగిపోయినప్పటికీ, అది కేవలం కొన్ని వర్గాల స్త్రీలకు మాత్రమే పరిమితమయింది. ఈ కాలంలోని వేశ్యవృత్తి చేసుకునే స్త్రీలకు ఆర్థిక, సామాజిక పరమైన స్వేచ్ఛ స్వాతంత్రాలు ఉండేవి. అందువల్లనే చాలా మంది విదుషీమణులు నాయక రాజుల కాలంలో వివిధ రంగాలలో వెలుగులోకి వచ్చారు. స్త్రీలకు సమాజంలో గౌరవ ప్రాధాన్యతల విషయంలో విజయ నగర రాజుల కాలంలో కంటే నాయక రాజుల కాలమే గొప్పది. వీరు వేశ్యా వృత్తిలో ఉన్నప్పటికి, రాజులతో పోటి పడి దాన ధర్మాలు చేసేవారు."సీ. ఏ రామ కట్టించి యిడె నగ్రహారంబు, పుడమి రామాంబాఖ్య పుర మనంగ" (రాధికా సాంత్వనం. 1: 25)

ఈ కాలంలోని వివాహ వ్యవస్థకు సమాజంలో చాలా గౌరవమైన స్థానముండేది. భార్యాభర్తలు తమ వైవాహిక జీవితాన్ని ఎంతో మాధుర్యంగా గడిపేవారని ఈ పద్యం వలన తెలుస్తుంది. "సీ. తొడ నుండి తడియుబ్బి దురుసుగా నునుగుబ్బ, పాలిండ్ల పాలోమి ప్రక్కి గుమ్మ" (సత్యభామ సాంత్వనం.2:43)

ఈ కాలంలో ఉన్న సాంఘిక దురాచారాలను గురించి కూడా ఈ సాంత్వన కావ్యాలలో తెలుసుకోవచ్చు. బాల్య వివాహాలు సర్వసాధారణం. పెళ్ళి విషయంలో స్త్రీల అభి ప్రాయాలతో సంబంధముండేది కాదు. తమకు నచ్చిన వారిని పెళ్ళి చేసుకునే అవకాశం స్త్రీలకుండేది కాదు. స్త్రీల హృదయాలను ఆకర్షించడమే పురుషుని ప్రధాన లక్షణంగా ఈ కాలంలోని పురుషులు భావించేవారు. ఈ కాలంలోని రసిక ప్రభువులకు స్నానం చేయించడం, అలంకరించడం, అడపం పట్టుట, పావుకోళ్ళు అందించడం, చివరికి కత్తి పట్టుకోవడానికి కూడా స్త్రీలనే తమ చుట్టు నియమించుకునేవారు. పురుషుడిని సుఖ పెట్టుటడానికి స్త్రీలు వివిధ రకాలైన కళలను ప్రదర్శించే వారు. " సీ. శశిరేఖ మునుమున్న చలువలు సవరించె, జేరువ హరిణి కస్తూరి నించెఱ" (సత్యభామ సాంత్వనం. 2: 45) " చ. పడఱతి యొకర్తు కెంపు రవపావలు వెట్ట, లతాంగి యోర్తు పా" (రాధికా సాంత్వనం. 2: 11)

ఈ కాలంలోని పురుషుల అహంకారాన్ని తెలియ జేయడానికి ఈ పద్యం ఒక ఉదాహరణ. "చ. వెరవక పోరు చూచుటలు వెన్నెల కుప్పలొ కాక గవ్వలో" (సత్య భామ సాంత్వనం. 3:70)

రాజ్యంలో ఉన్న వివిధ వృత్తుల లాగా వేశ్య వృత్తి కూడా ఒక రకమైన వృత్తే. వేశ్యలలో కూడా చాలా రకాలుంటాయి. భోగిపత్ని వ్యవస్థ, లంజరికము, సాధారణ వేశ్యలు, దేవదాసీలు, పడుపు వృత్తి మొదలైనవి ఉండేవి. వీళ్ళందరికీ కూడా దాదాపు ఒకే రకమైన ఆర్థిక, సామాజిక స్థిరత్వం ఉండేది. తమ సౌందర్యంతో అందరినీ ఆకర్షించే వారు. వేశ్య వృత్తిలో కుల మత భేదాలుండేవి కాదు. అన్ని కులాల వారు వీరి దగ్గరకి వచ్చేవాళ్ళు. ఉన్నత వర్గాలకు చెందిన స్త్రీలు సాంఘిక నిర్బంధాలను తట్టు కోలేక వ్యభిచారం చేసేవారు. కింద కులాలకు చెందిన స్త్రీలు పిల్లలను పెంచుకోలేక అమ్ముకునేవారు. ఇలా వేశ్యా వృత్తిలోకి వచ్చిన అమ్మాయిలకు చిన్నప్పటి నుండి సంగీత, సాహిత్య కళల్లో శిక్షణనిచ్చేవారు. కామశాస్త్రంలోని విషయాలను ప్రత్యేకించి నేర్పించేవారు. "సీ. ఆశు కవిత్వంబు నల్లినతేనే సరా, చిత్ర ప్రబంధముల్ సేయ వలదె" (రాధికా సాంత్వనం. 3:14)

బహుభార్యత్వం ఈ కాలంలో సర్వసాధారణం. మహా రాష్ట్ర పాలించిన తుక్కోజికి ఏడుగురు భార్యలున్నట్లు చరిత్ర చెబుతోంది. క్రీ. శ 1739 - 63 మధ్యకాలంలో తంజావూరును పాలించిన ప్రతాప సింహుడు పచ్చి

శృంగార పురుషుడు. ఇతడు తనని తాను కలియుగ గోపాలుడుగా భావించుకుని రాజ్యంలోని స్త్రీలను అనుభవించేవాడు. ప్రజలలోని కొందరు తమ కోరికలను తీర్చుకోవడానికి పురాణ, ఇతిహాసాలను అడ్డు పెట్టుకునేవారు. "సీ. తాగన్న కూతురై తగు నుడి పడతిని, బెనగిన నలువ కే ఘనత తరిగె" (రాధికా సాంత్వనం.3:143:146)

ముగింపు :

సాంత్వన కావ్యాలు 16, 17 శతాబ్దాల మధ్య కాలంలో ఉన్నటువంటి సాంఘిక, ఆర్థిక, సామాజిక, సారస్వత అంశాలను తెలుసుకోవడానికి ఎంతగానో ఉపయోగపడుతాయి. సమాజంలోని ప్రజల జీవన విధానాన్ని గురించి శివకవుల తర్వాత, మళ్ళీ నాయక రాజుల కాలంలో వెలువడిన రచనలలోనే ఎక్కువ వివరాలు తెలుస్తున్నాయి. దక్షిణాంధ్ర యుగంలోని సాంఘిక పరిస్థితుల పరిస్థితులను గురించి చేస్తున్న అధ్యయనంలోని కొన్ని ప్రధాన విషయాలను ఈ పత్రంలో చర్చించడం జరిగింది. ఇటువంటి అధ్యయనాలు ఇంక వివరణాత్మకంగా, విమర్శనాత్మకంగా జరపవలసిన అవసరాన్ని ఈ పత్రం ద్వారా సాహిత్య అధ్యయన శిలురకు, పరిశోధకులకు జ్ఞప్తికి తీసుకురావడం జరుగుతున్నది.

ఉపయుక్త గ్రంథసూచి :

1. ఆరుద్ర. 2004. సమగ్రాంధ్ర సాహిత్యం (2వ సంపుటం). హైదరాబాదు: తెలుగు అకాడమి ప్రచురణ.
2. ఆరుద్ర. 2015. ముద్దుపళని, రాధికా సాంత్వనం. హైదరాబాదు: ఎమెస్కో బుక్స్.
3. కుసుమాబాయి, కె. 2001. నాయక రాజుల చరిత్ర- కళా సంస్కృతి. హైదరాబాదు: కావ్యశ్రీ గ్రాఫిక్స్.
4. కృష్ణారావు, వై. 1986. తెలుగు సాహిత్య చరిత్ర. హైదరాబాదు: తెలుగు అకాడమి.
5. జయ రాములు, బి. 1992. సాంత్వన కావ్యాలు %--% శృంగార నాయికలు. హైదరాబాదు: హైదరాబాదు విశ్వవిద్యాలయానికి సమర్పించిన ఎం.ఫిల్. పరిశోధన వ్యాసం.
6. నాగయ్య, జి. 2009. తెలుగు సాహిత్య సమీక్ష. తిరుపతి: నవ్య పరిశోధక ప్రచురణ.
7. తెలుగు అకాడమి. 2005. తెలుగు-తెలుగు నిఘంటువు . హైదరాబాదు: తెలుగు అకాడమి ప్రచురణ.
8. ప్రతాపరెడ్డి, సురవరం. 2015. ఆంధ్రుల సాంఘిక చరిత్ర. విజయవాడ: పల్లవి పబ్లికేషన్స్
9. రామారావు, ఎస్వి. 2012. తెలుగు సాహిత్య చరిత్ర. హైదరాబాదు: పసిడి ప్రచురణలు.
10. వెంకటరావు, నిడదవోలు. 1978. దక్షిణ దేశీయాంధ్ర వ్యాయం. మద్రాసు: మద్రాసు విశ్వ విద్యాలయం.
11. వేంకటావధాని, దివాకర్ల. 2009. ఆంధ్ర వాజ్ఞయ చరిత్ర. హైదరాబాదు. ఆంధ్ర సాహిత్య పరిషత్తు.
12. వెంకటరమణయ్య, నేలటూరు.1980. దాక్షిణాత్యాంధ్ర సాహిత్యం. మదరాసు: వేదము వేంకటరాయశాస్త్రి అండ్ బ్రదర్స్.
13. శ్రీరామమూర్తి, కొర్లపాటి. 1996. తెలుగు సాహిత్య చరిత్ర. విశాఖ పట్టణం: రమణ శ్రీ ప్రచురణ.
14. సత్యనారాయణ, కంభంపాటి. 2008. ఆంధ్రుల సంస్కృతి- చరిత్ర2. హైదరాబాదు: హైదరాబాదుబుక్ ట్రస్ట్. (అనుపమ ప్రింటర్స్)

BHAVAVEENA
Vol. 18, Issue. 2, February 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

కొట్టి రామారావు – కంచికి చేరిన కథ పరిశీలన

- తమ్మన నాగవెంకట తిలకబాబు
ఆచార్య నాగార్జున యూనివర్శిటీ, గుంటూరు.

- డా॥. కె. బలరామ్
ఆచార్య నాగార్జున యూనివర్శిటీ, గుంటూరు.

సర్వతోముఖ ప్రజ్ఞ కలిగిన రామారావు గారు కవి, నవలా రచయితే కాక మంచి కథా రచయిత కూడా. మూడు పుస్తకాలుగా 45 కథలు లభిస్తున్నాయి. కంచికి చేరిన కథలు - 16, రెక్క తెగిన చైతన్యం - 17, జీవన మాధుర్యం - 12, అనే మూడు భాగాలుగా కథా సంపుటాలున్నాయి. నవలలో కొన్ని పాత్రలను దృష్టిలో పెట్టుకొని వాటికి నవలలో సాంఘిక న్యాయం జరగలేదని భావించారో లేకపోతే ఇలా జరిగితే చేజారిన జీవితం కూడా దిద్దుకోవచ్చని సూచించడానికో, నవలలో విషాదాంతాలైన పాత్రలకు జీవితంలో నిలకడ ఏర్పడటానికి అవకాశం కల్పించిన ముగింపుతో ఒకటి రెండు కథలు ఉండటం వలన కంచికి చేరిన కథ అని ఒక కథకు పేరుపెట్టారు. ఆ కథ ముఖ్యంగా ఉండటంవల్ల సంపుటానికి కూడా ఆ పేరు ఉంచారు. సంపుటిలోని కథలలో కూడా ఒక కథకు పరిష్కారం సూచించి కంచికి చేర్చారు. కనుక ఈ సంపుటి పేరు సార్థకమైంది.

కంచికి చేరిన కథ - ఇతివృత్తం :

ఇతివృత్తం - కంచికి చేరని కథ నవలకు ఇది అనుబంధ కథ అనుకోవచ్చు. ఆ నవలలో రజని వెంకట్రావు దగ్గర విడాకులు తీసుకున్నాక కొంతకాలానికి ఇంజనీర్ రాజశేఖర్‌ను రెండవ వివాహం చేసుకుంటుంది. అతడికి ఇదివరకే పెళ్ళై భార్య ఇద్దరు పిల్లలు ఉంటారు. అయినా, కేవలం రజని గుణగణాలు మెచ్చి "నీ బాహ్య సౌందర్యం కాక" అంత సౌందర్యాన్ని చూచి వివాహం చేసుకోవాలి అనుకున్నాను అంటాడు. రజని పెళ్ళితాలూకు వెనుకటి విషాదానుభవంతో పెళ్ళి లేకుండానే సహజీవనానికి అంగీకరిస్తుంది. పాతికేళ్ళు అతడి భార్య పిల్లలతోనే ఉండి ఉద్యోగంలో తాను సంపాదించినదంతా రాజశేఖర్ కుటుంబానికి నమ్మి ధారపోస్తుంది. రాజశేఖర్ మద్యం వ్యసనానికి అలవాటుపడి మరణించాక పిల్లలు భార్య రజనిని ఇంటినుంచే తరిమేస్తారు. వివాహానికి, తన డబ్బు ఖర్చు పెట్టిన దానికీ సాక్ష్యాలేవీ లేనందువల్ల రజనికి వేరే ఆధారం లేకపోయింది. పెన్షన్ ఉంది కనుక ఎలాగో జీవితం నెట్టుకొచ్చింది. కనుక అది కంచికి చేరని కథ. ఇక చేరిన కథ ఎలా ఉందో చూద్దాం. నవలలో మొదటి భాగం ఈ కథకు అవసరం లేదు. కేవలం రజనికి రాజశేఖర్‌తో పరిచయం అయిన దగ్గర నుంచీ మాత్రమే దానిలోని కథాభాగాన్ని రచయిత కొనసాగించారు. కథలో పాత్రల పేర్లు మారినా కథాఘట్టాలు మాత్రం నవలను పోలి ఉంటాయి. నవలను, కథను రెండూ చదివిన వారికి ఈ సంగతి వెంటనే అర్థమవుతుంది.

మోహన్‌రావు కార్పొరేషన్ ఆఫీస్‌లో ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడు. అనుపమ కూడా ఉద్యోగస్తురాలు. మోహన్‌రావుకు సాహిత్యం చదివే అలవాటు ఉండి పుస్తకాల కోసం తరచుగా లైబ్రరీకి వచ్చేవాడు. అనుపమ కూడా నవలా పఠనంలో ఆసక్తి ఉండటంవల్ల తరచుగా లైబ్రరీకి వచ్చేది. ఇలా కొంతకాలానికి అనుపమ ప్రవర్తన మోహన్‌రావును ఆకర్షించింది. ఒకరోజు అనుపమను ధైర్యం చేసి ట్యాంక్‌బండ్ దగ్గర మూట్లాడుకుందాం రమ్మన్నాడు. తన పరిచయం పూర్తిగా చెప్పి, అనుపమను పెళ్ళి చేసుకుంటున్నాడు. మోహన్‌రావు ఆచారం కలిగిన బ్రాహ్మణ కుటుంబంలో పుట్టినవాడు. ఒక్కడే సంతానం. అప్పటికే మోహన్‌రావుకు పెళ్ళై ఇద్దరు పిల్లలున్నారు. మోహన్‌రావు ప్రతిపాదన్‌కు మొదట అనుపమ ఆశ్చర్యపోయింది. కానీ, మోహనరావు బలవంతమీద హబ్సిగూడాలో అతని ఇంటికి వెళ్లింది. అతని భార్య త్రిపుర

సుందరి చాలా అందగత్తె. పిల్లలు ఇల్లు వాతావరణం చూచాక మోహన్‌రావు కోరిక ఆ సందర్భం అనిపించింది. అయినా మోహన్‌రావు ప్రవర్తన ఆమెకు ఏమాత్రం అనుమానం కలిగించలేదు. అనుపమ అన్నవరుస అయ్యే రామకృష్ణ సలహాతో మోహన్‌రావుతో కలిసి ఉండటానికి అంగీకరించింది. అలా పాతికేళ్ళు గడిచిపోయాయి. తాగుడుకు బానిస అయిన మోహన్‌రావు చివరి రోజుల్లో మంచి ఇల్లు కట్టాడు. అనుపమ డబ్బు కూడా ఆ నిర్మాణంలో ఖర్చు అయిపోయింది. మోహన్‌రావు పోయాక ఆస్తి పంపకాల్లో మోహన్‌రావు కొడుకులిద్దరూ దస్తావేజులు తీశారు. దానిలో అనుపమ పేరులేదు. పెన్షన్‌కు మొత్తం హక్కుదారు త్రిపుర సుందరి. ఇలా అనుపమకు మోహన్ రావు ఇంటితో ఏ సంబంధం వ్రాత సాక్ష్యంతో లేక పోయింది. మోహన్‌రావు కొడుకులు అనుపమను ఇంటి నుంచే పంపించెయ్యాలని ప్రయత్నించారు. ఆ సందర్భంలో త్రిపురసుందరి కలుగజేసుకుంది. అనుపమ ఎక్కడికీ వెళ్ళదని, ఇష్టం లేకపోతే మీరే వెళ్ళిపొమ్మని కొడుకులను హెచ్చరించింది. త్రిపురసుందరి అంత సౌందర్యానికి అనుపమ కృతజ్ఞురాలైంది.

పాత్రచిత్రణ :

అనుపమ :

కంచికి చేరని కథలోని రజని పాత్రతో ఈ పాత్రకు చాలా పోలికలున్నాయి. నవలలో రజనికి వెంకట్రావుతో వివాహం అవుతుంది. ఐతే ఆ వివాహానికి కూడా తగిన సాక్ష్యం ఉండదు. రజని అందగత్తె కాదు. పైగా స్త్రీవాద రచనల ప్రభావంతో స్వతంత్రాలోచనలు కలిగింది. పుట్టి అంతకుమించిన ఆహారపు అలవాట్లతో లావు అయి పోవడంవల్ల గర్భం వచ్చినా నిలువలేదు. ఆ తర్వాత వేరేవాళ్ళ మోజులో పడ్డ వెంకట్రావ్ విడాకులిస్తే రజని జీవితం రాజశేఖర్‌తో పరిచయం అయ్యేవరకూ మోడు బారిపోయింది. రాజశేఖర్‌తో సంబంధం ఏర్పడ్డాక కొంత కాలం బాగుంది. నవలలో రాజశేఖర్ రజని పరిచయం వరకూ ఉన్న కథ పేర్లు మారినా ఈ కథలో కూడా కనిపిస్తుంది.

అనుపమ కూడా రజనిలాగే పెళ్ళితో కష్టాలు కొనితెచ్చుకొని జీవితాన్ని మోడు చేసుకుంది. కథలోని కొన్ని వాక్యాలు చదివినప్పుడు ఆ పోలికలు తప్పక గుర్తుకువస్తాయి.స

త్రిపురసుందరి :

త్రిపుర సుందరి మోహన్‌రావు మొదటి భార్య. అనుపమ కంటే వయస్సులో చిన్నది కావటం వల్ల అనుపమను అక్క అని పిలిచి ఉంటుంది. ఈమె అందం రచయిత చాలా గొప్పగా వర్ణిస్తాడు. "హాల్‌లో ఒక మెరుపు మెరిసింది సాధారణంగా మెరుపు మెరిసి మాయమైపోతుంది కానీ, ఇది అలాంటివి కాదు. హాలంతా వెలుగులతో నింపేసింది" అంటారు. అమ్మాయిలను మెరుపు తీగతో పోల్చడం కవి సంప్రదాయమే మెరుపుకే అచిరత్యతి అని పేరు అంటే వెలుగు ఎక్కువ కాలం నిలవదని అర్థం. కానీ, త్రిపుర సుందరి వెలుగు స్థిరంగా నిలిచింది. కనుక మెరుపుకంటే విశేషమైనదని అర్థం. ఇలాంటి వర్ణనలను అలంకారికులు వ్యతిరేకాలంకార మంటారు. ఆమె అందాన్ని ఆహార్యాన్ని (అలంకారాన్ని) రచయిత చాలా విపులంగా వర్ణిస్తారు. అందంతోపాటు మర్యాదకూడా తెలిసిన వ్యక్తి త్రిపురసుందరి ఆ వ్యక్తిత్వాన్ని పాత్ర పరిచయంలోనే రచయిత గొప్పగా వర్ణిస్తారు. ఇక ఆమె భర్త దగ్గర ఏమీ దాచదు. చివరికి సవతిని తీసుకు రావడం కూడా ఆమెకు చెప్పే చేశాడు. ఇలాంటి వ్యక్తి భార్యగా ఉన్నప్పుడు ఇంకో అమ్మాయిని అందునా నాలాంటి వికార రూపం ఉన్నదాన్ని, చరిత్ర హీనురాల్ని తెచ్చుకోవడం అవసరమా అని అనుపమ స్వయంగా ఆలోచించిందంటే ఒక్క విషయమే త్రిపురసుందరి అర్హతలకు అద్దం పడుతుంది.

కంచికి చేరని కథలో రజని నాయిక అయితే, ఈ కథకు త్రిపురసుందరీ నాయిక కావచ్చు. అన్నింటికంటే గొప్ప వ్యకితత్వం అన్ని ఆధారాలూ పోగొట్టుకున్న అనుపమ విషయంలో త్రిపురసుందరి ప్రవర్తన ఆమె ఉన్నత వ్యక్తిత్వానికి నిదర్శనం. మోహన్‌రావు బ్రతికున్న

రోజుల్లో అతనికి భయపడడో అనుపమ తెచ్చే ఆదాయం కుటుంబానికి ఆసరాగా ఉండటం వల్లనో అతని కొడుకులు అనుపమను ఆదరించారు. మోహన్‌రావు పోయాక అనుపమ పెన్షన్ ఆమెకు సరిపోవచ్చు. కనుక మోహన్‌రావు కొడుకులు అనుపమను ఇంటినుంచీ పంపించెయ్యాలనుకున్నారు. అలాంటి పరిస్థితుల్లో సవతిని కొడుకులు పంపించేస్తుంటే ఆ బాధ వదిలి నందుకు ఏ తల్లి అయినా కొడుకుల పక్షంలోనే ఉంటుంది. నవలలో విజయకూడా అనుపమను ఒంటరిని చేసింది. కథలో త్రిపురసుందరీ చాలా ఉదారంగా ప్రవర్తించింది. ఉపకారం చేసినవాళ్ళకు ప్రత్యుపకారం చెయ్యాలనే ప్రాచీన భారతీయ ధర్మాన్ని ఆమె పాటించింది. ఆ ఉపకారం చిన్నదా పెద్దదా అన్నది ప్రశ్నకాదు. సరైన సాక్ష్యం ఉంటే అనుపమకు హక్కుగా ఉన్న ఆశ్రయాన్ని అతి నమ్మకంతో అనుపమను పోగొట్టుకుంది. కానీ, ప్రత్యుపకారం చేసి త్రిపురసుందరి కృతజ్ఞురాలైంది.

అలా త్రిపుర సుందరి సహకారంతో అనుపమ తిరిగి నిలదొక్కుకుంది. కనుక కథ కంచికి చేరింది. స్త్రీల సమస్యలను విపులంగా చర్చించిన కథ కనుక ఇది స్త్రీవాద కథ అయింది. కానీ, స్త్రీ రక్షణను గూర్చి పరిష్కారాలు చెప్పినా సామాజిక ఇతివృత్తం కూడా దీనిలో ప్రధానమే.

మోహన్‌రావు :

మోహన్‌రావుది ఒక విచిత్రమైన వ్యక్తిత్వం. సాధారణంగా కుటుంబం సుఖంగా ఉండాలంటే ఆరు సౌకర్యాలుండాలని మహాభారతంలో విదురుడంటాడు. అది అప్పటి మాటైనా ఎప్పటికీ ప్రయోజనకరమైనదే. మంచి సంపాదన, ఆరోగ్యం, ఇష్టపడే భార్య, ఆమె అందంగా ఉండటం, మాట వినే సంతానం, ప్రయోజన కరమైన చదువు ఈ ఆరు లౌకిక జీవితంలో సంతోషం నింపుతాయి. వీటిలో రెండు విషయాలు భార్యకు సంబంధించినవే.

మోహన్‌రావుకు పై ఆరు సంసార జీవితంలో పూర్తిగా సమకూరాయి. మంచి వంశమేకాక పల్లెటూరిలో సంపన్నులైన తల్లిదండ్రులు. ఇలా సుఖంగా బ్రతికితే జీవితం ఎంతో ప్రశాంతంగా గడిచేది.

రచయిత కర్మ సిద్ధాంతాన్ని నమ్మినట్టు చాలాచోట్ల కనిపిస్తుంది. మోహన్‌రావుకు సాహిత్యం నచ్చితే అలా పుస్తకాలు చదువుకుంటూ గడిపేయవచ్చు. కానీ, అనుపమ ఇతనిని ఎందుకు ఆకర్షించిందో చెప్పలేము. మోహన్‌రావు చెప్పిన కారణాలు అన్నీ యదార్థమని కూడా చెప్పడం కష్టమే.

ముగింపు :

లోకోభిన్నరుచిః అని అందవుకే అంటారేమో, పైగా అనుపమను చేరదీసినందుకు పశ్చాత్తాపం లేకపోవడం కూడా విచిత్ర వ్యక్తిత్వానికి నిదర్శనమే. నా భార్యకు అన్యాయం చెయ్యడంలేదు. అనే అతడి సిద్ధాంతమే విచిత్రమైనది. అనుపమకు పిల్లలు పుట్టకపోవడం వల్ల కొంత సమయమయింది కానీ, పిల్లలు పట్టి ఉంటే ఇతడి జీవితం దుర్భరమై ఉండేది. ఇన్ని ఉన్నవాడికి మద్యం ఎలా అలవాటైంది. రచయిత అన్నట్లు తాగుబోతులంతా పెద్దమనుషులే. ఇలాంటి సిద్ధాంతం చెప్పడం కూడా సరైన లక్షణమా? పెద్దమనిషి లక్షణాలున్నవారు తాగవచ్చు. తాగనివారు కూడా ఉండొచ్చు. రచయిత ఈ మాటను కథలో చమత్కారం కోసం అన్నారనుకోవాలి. అయితే, అతని తాగుడవల్ల కుటుంబం ఆర్థిక స్థితికాగానే, సామాజిక స్థితికిగానీ భంగం లేకపోవడం కొంతలో కొంత నయం.

ఆధార గ్రంథాలు :

1) కంచికి చేరిన కథలు - కొట్టి రామావు
2) కంచికి చేరని కథలు - కొట్టి రామారావు
3) కథానిక స్వరూప స్వభావాలు - పారంకి దక్షిణామూర్తి

BHAVAVEENA
Vol. 18, Issue. 2, February 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

కొండే పొలం

– డా॥. పొన్నంరెడ్డి కుమారి నీరజ, సహాయాచార్యులు, ప్రభుత్వ డిగ్రీ & పి.జి.కళాశాల, పుత్తూరు.

నీళ్ళు లేనిదే ప్రాణిలేదు. నాగరికతలన్నీ నీటి లభ్యత ప్రాంతాల్లోనే. క్రమేపీ మనిషి జీవన విధానంలో, ప్రకృతిలో మార్పు, బుతువుల మార్పు వెరసి నీటికోసం తంటాలు. వాన కోసం తపన.

వృత్తిమీద మమకారం ఇంకా కొంతమందికి. అందుకే కొన్ని వృత్తులు ఇంకా బతికి వున్నాయి. కొన్ని వృత్తులకు నీరే ఆధారం. అందులో వ్యవసాయం ప్రధానమైతే గొర్లను కాయడం ఒకటి.

తాము తింటూ పదిమందికి తిండి పెట్టాలనేది రైతు ఆలోచన. తాము బతుకుతూ పది జీవాలను బతికించాలనేది గొల్లల కోరిక. పరిస్థితుల్లో ఎన్ని మార్పులు వచ్చినా, ముసలితనం, మేతలేకపోవడం...ఇన్ని ఇబ్బందులున్నా గొర్రెలు లేకపోతే బతకలేనితనం.

ఇలాంటి ఇతివృత్తంతో సన్నపురెడ్డి వెంకటరామిరెడ్డిగారి కలం నుండి జాలువారిన ఎనిమిదవ నవల కొండపొలం.

2019 తానా వారి రెండులక్షల రూపాయల బహుమతి పొందిన నవల ఇది. కొండపొలం అంటే కొండలో ఉన్న పొలమనుకుంటే పొరబాటే. వర్షాభావ పరిస్థితుల్లో నల్లమల చుట్టుపక్కల ప్రాంతాల్లోని గొల్లలు తమ ప్రాణానికి ప్రాణమైన గొర్లను నల్లమల అడవులకు తోలుకెల్లి నెలలపాటు అడవుల్లో గడపడాన్నే కొండపొలం అంటారు. రెడ్డి, చాకలి, గొల్ల కులం ఏదైనా గొర్లు కాసే వాళ్ళందరూ గొల్లోల్లే. ఆధునిక మానవుడు ఆదిమ మానవుడిలా కొండల్లో క్రూరమృగాలతో, వెంటాడే రోగాలతో, ప్రకృతితో గడపడం చాలాకష్టం. అన్ని జీవాలను బతికించడానికి ఆ మాత్రం సాహసం చెయ్యక తప్పని స్థితి. కొంత మంది ఇంకా వృత్తినే దైవంగా భావిస్తూ కష్టాలు కొని తెచ్చుకుంటున్నారు. ప్రాణాలమీదికి కూడా. పొలం పిచ్చితో, వర్షాభావ పరిస్థితులు, కల్తీ మందులు, కల్తీ విత్తనాలు అప్పుల్లో కూరుకుపోయే రైతు. ఫ్యాక్టరీల రాకతో మగ్గంబతుకుల నేతన్నల వీధినపడ్డ జీవితాలు వెరసి ఆత్మ హత్యలు.

రచయిత ఆలోచన, ఆవేదన ఇందులో స్పష్టంగా కనిపిస్తుంది. వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన విషయాలు కవి ఇందులో చక్కగా వివరించారు. నేటి పిల్లలు మార్కుల చదువులు మాత్రమే చదువుతూ ఉద్యోగాలు సాధించలేక పోతున్నారు. అందుకు కారణం? రైతు, గొర్ల కాపరి పడే కష్టాలు పిల్లలకు తెలియాలని అప్పుడేవాళ్ళు అన్నీ నేర్చుకుంటారు. పిల్లలకు కష్టం తెలియకుండా చిన్నప్పట్నుంచి పెంచకూడదు. అది పెద్దల తప్పే.

అబ్దుల్ కలాం లాంటి వారు తల్లిదండ్రుల కష్టాల్ని గమనించారు. తామూ వేన్నీళ్ళకు చన్నీళ్ళలా ఆ కష్టాల్లో పాలు పంచుకున్నారు కాబట్టే వారికి కష్టం విలువ తెలిసింది. స్వంతంగా ఆ స్థాయికి ఎదగగలిగారు.

కరువు నేలల్లో ఒక్క కారు పైరు పండించడంకంటే ఐ ఏ ఎస్‌లు సాధించటం గొప్ప కాదు. ఒక్క ఆర్నెల్లు గొర్రెల్ని కాయటం కంటే గ్రూప్స్ నెగ్గడం గొప్పేమీ కాదు. చేసే వృత్తిలో అంకిత భావమే ఉద్యోగానికి కావాల్సినవన్నీ నేర్పిస్తుందన్న మాటలు అక్షర సత్యాలు. ఎవరో వచ్చి చెప్పే నాలుగు మాటలు కాదు ప్రత్యక్ష్యంగా చూసే వాటినుంచి, అనుభవాలనుండి నేర్చుకున్నవే బలమైనవి. అవే జీవితానికి ఉపయోగపడేవని నేటి యువత గుర్తించాలన్న విషయం స్పష్టంగా చెప్తాడు.

మనిషి తాను బతకడంకోసం అన్నింటినీ వాడుకుంటాడు. ఇంగా బాగా బతకడంకోసం అన్నింటినీ నాశనం చేస్తాడు. అన్నింటికంటే తానే బలవంతుడని అతని ఉద్దేశం. అందుకే అన్ని రకాలుగా తనకు సహాయ సహకారాలందిస్తున్న ప్రకృతిని అవసరానికి వాడుకుంటూ

అన్యాయంగా అంతం చేయడానికైనా సిద్ధపడతాడు. ప్రకృతిని నాశనం చేయకుండా ప్రకృతినుండి మనం దేన్నైనా పొందచ్చు. పొందాలనేది ఇతని సిద్ధాంతం.

మనిషలో ఆశ కాదు అత్యాశ పెరిగింది. తాను బతకడానికి కావల్సినంత కాదు తర్వాత తరాలుకూడా తన సంపాదనతోనే బతకాలన్న కాంక్షతో ఇష్టమొచ్చినట్లు ప్రకృతిని నాశనం చేస్తున్నాడు.

గొల్లకులంలో పుట్టిన రవిని తండ్రి బాగా చదివిస్తాడు. ఉద్యోగం చేయించాలని అతని కోరిక. పల్లెటూరి నుండి వచ్చిన రవి పట్నంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం సంపాదించలేక పోతాడు ఇంటర్వ్యూను ఎదుర్కోలేకపోతాడు కారణం భయం.

అనుకున్నది సాధించాలంటే మనిషిలో కసి, పట్టుదల, పరిశీలన దృక్పథం, తపన, ఆత్మవిశ్వాసం, ఆత్మస్థైర్యం, ఆరాటం కావాలి.

కొద్దిరోజులు కొండపాలం వెళ్ళొచ్చిన రవిలో ఇవన్నీ కన్పిస్తాయి. కారణం ప్రత్యక్షంగా తల్లిదండ్రులు, పల్లెల్లోని మనుషుల మనస్తత్వాలను, ప్రేమ, ఆప్యాయత, అనురాగం, తెగువ, ధైర్యం, నీతి, న్యాయం, ధర్మం అన్నీ దగ్గరగా పరిశీలిస్తాడు కాబట్టి. ఒంటబట్టించుకుంటాడు కాబట్టి.

ధర్మో రక్షతి రక్షితః. ధర్మాన్ని కాపాడ్డంకోసం తాను చేయాలనుకున్న వృత్తినే మార్చుకోవాలనుకుంటాడు. ప్రకృతి లేకపోతే మనం లేము. ప్రకృతితోనే మన జీవనం ముడిపడి వుంది మనం ఎంత ఎదిగినా. ఆశపోతైన మనిషి నోరులేని బాగా ఆదాయం సంపాదించి పెట్టే ఎర్ర చందనం చెట్లను నరికేయిస్తూ కోట్లకు పడగలెత్తాడు. ఇందుకు ఎందర్నో బలితీసుకుంటున్నాడు. అధికారులూ ఈ వ్యామోహంలో పడి చూసీచూడనట్లు ఉద్యోగాలు చేస్తూ వాళ్ళు విసిరే ముష్టికి ఆశ పడి అడవి సంపదను కాజేస్తున్నారు.అందుకే ఆ ప్రకృతిని కాపాడాలని సాఫ్ట్‌వేర్ ఉద్యోగం కాదని ప్రాణంలేని కంప్యూటర్లు కాదని ప్రాణమున్న చెట్లను, జంతువులను కాపాడాలని, అండగా నిలవాలని గ్రూప్స్‌క ప్రిపేరై అటవీ శాఖాధికారవుతాడు ప్రాణమున్న ప్రపంచం కావాలని.

ఈ నవల నేటి యువతకెంతో ఆదర్శంగా నిలిచేది. ఎందుకంటే తల్లిదండ్రులు చేసే వృత్తిని చీదరించుకుంటూ....మాకేం ఖర్మ ఆ పని చేయడానికంటూ... అందుకేనా నేనింత చదువుకున్నదంటూ.... తల్లిదండ్రులు కూడా నా బిడ్డీపని చేయకూడదనే చదివిస్తున్నానని చిన్నప్పట్నుంచీ చెప్పడం వల్ల ఆ వృత్తులు తక్కువైపోవడం వల్ల...వాళ్ళకు కష్టం విలువ తెలియకుండా పెంచడంవల్ల చిన్న కష్టాన్ని, బాధనూ భరించలేనితనం వచ్చేసింది నేటి పిల్లల్లో. ఇదంతా తల్లిదండ్రుల తప్పే. కష్టం నేర్పండి. పెద్దల బాధల్లో పాలుపంచుకునేట్లు చూడండి అప్పుడే వాళ్ళు పరీక్షలు తప్పరు. తప్పినా, ఉద్యోగం రాకపోయినా ఆత్మహత్య చేసుకోరు. మరోప్రయత్నం చేసి గెలుపు సాధిస్తారు.

అడవికి గొర్ల కాయడానికి వెళ్లినప్పుడు స్నానం లేకున్నా, చెమటకు బట్టలు కంపు కొడుతున్నా నొప్పులున్నా భరించాల్సిందే. తినాల్సిందే మరుసటిరోజు గొర్లను కాయాలి కదా! గొర్రెల్ని ప్రాణాల్తో క్షేమంగా ఇంటికి చేర్చడానికి వడిసెల, గొడ్డలి అన్నీ సిద్ధంగా పెట్టుకుని ఏమరుపాటు లేకుండా, ఎటువైపునుండి ఏ ప్రమాదమొస్తుందో జాగ్రత్తగా గమనిస్తే గాని తాను, తనను నమ్ముకున్న వంద గొర్లు ప్రాణాల్తో ఇల్లు చేరలేవు. పాములూ, పులులు, ఎలుగుబంట్లు ఎన్నో ప్రాణులు... వాటి తావుకు చుట్టాల్లా వచ్చాము కాబట్టి అవనరమైతే ఇన్ని గొర్లను మేపుకున్నందుకు, వాటి ప్రాణాలను కాపాడుకుంటున్నందుకు పుల్లరి(పన్ను) రూపంలో పులులకు ఒకట్రెండు గొర్లను ఇచ్చినా బాధపడకూడదనే న్యాయం వారిది.

మనిషికెట్లా సేవ చేస్తారో గొర్లకూ అలాగే సేవ చేయడమే గొర్ల కాపరితనమంటే. అంతేకాని అవి ఎటుపోతే అటుపోవడమో, అదిలించడమో, అజ

మాయిషీ చేయడమో కాదు. వాటి అవసరాలన్నీ గుర్తించాలి.

కట్టిన గొర్రెల్ని, ఈనిన గొర్రెల్ని, తల్లిలేని పిల్లల్ని ఎంత జాగ్రత్తగా చూసుకుంటారో అమ్మా నాన్నల్లా. అడవిలో ముళ్లు గచ్చుకున్నా, దెబ్బ తగిలినా, కంటికి ఇబ్బందైనా వైద్యం చేయడం ఆశ్చర్యంగా వుంటుంది.

గురప్ప రవికి చెప్పిన మాటలే అతనిలో అలజడి సృష్టించాయి. ప్రతి తల్లిదండ్రీ చేయాల్సిందిదే. మార్కులు రాలేదనో, పాస్ కాలేదనో, ఉద్యోగం రాలేదనో తిట్టడమో కొట్టడమో కాదు చేయాల్సింది. వారికి కావాల్సిన మానసిక ధైర్యాన్నివ్వడం. ఏమీ చదువుకోని గురప్ప తన కొడుకును ఆ ధైర్యం తెచ్చుకోమని చెప్పాడు. చదువులో చురుగ్గా వున్నా ఉద్యోగం రాకపోవడానికి కారణమదేనని గ్రహించాడు. గొర్ల మందను కొండకు తోలకొచ్చినాంక నువ్వు నువ్వుగాదు. నువ్వంతా గొర్ల మాసివి. నీ మెడ నీదిగాదు. గొర్రెలది... నీ ఒక్కడి మెడ గట్టిగుంటే యీ గొర్రెల మెడలన్నీ పులినోటికి చిక్కకుండా వుంటాయి. నువ్వొక్కనివి ధైర్యంగా వుంటే మందంతా నిశ్చింతగా మేత మేస్తది. కంటినిండా నిద్దరబోతది.....అని కొడుక్కు చెప్పే మాటల్నిబట్టి గొర్ల కాపరికి ఎంత ధైర్యం కావాలో అర్థమౌతుంది. నువ్వు గొర్ల కాయడంలేదు సిన్నోడా! నీ బయ్యాన్ని నువ్వు కానుకొంటావుండావు. ఎప్పుడూ నిన్నుగురించి నువ్వు ఆలోచెన సేస్తావుండావు తప్ప గొర్రెల గురించి ఆలోచన సెయ్యడంలే....అన్నిటికీ బయపడితే కుదరదు...ఇలాంటి మాటలే నేటి పిల్లలకు తల్లి దండ్రులనుంచి రావాల్సింది. ఈ మాటలే రవిలో పెద్ద మార్పుకు కారణమయ్యాయి.

హైదరాబాదులో చదువుకొనే పిల్లోని మాదిరిగా అడవిలో వుంటే కుదరదంటాడు. గొల్లోడులాగా వుండాలి. పెద్దపులి వచ్చినా బెదరకూడదు చేతిలో ఏముంటే దాంతో.... ఏమీ దొరక్కపోతే పిడికిలిబిగించైనా పెద్దపులిని పునికెమీద గుద్దాల. పోరాడకుండా మెడ అందిస్తే ఎట్లా?నీ ప్రాణం నీది కాదు...ఎర్రి జీవాలది గుర్తుబెట్టుకో అని ధైర్యం చెబుతాడు. అడవిలో అన్నిటికీ భయపడి నిద్రకూడాపోకుంటే కుదరదంటాడు. మనిషికి ధైర్యం కావాలంటాడు. ఆ మాటలే అతనిలో అలజడి సృష్టించాయి.

గొర్ల కాపరుల మనస్తత్వం చాలా గొప్పది. పెద్దపులి వచ్చినా అదిరించి, బెదిరించి గొర్రెను కాపాడుకోవడానికి ప్రయత్నం చేస్తారు. వీలు కాలేదంటే పోనీలే దానిదీ ఆకలే కదా....అది ఒక జీవాన్నే ఎత్తుకుని వెళ్ళగలుగుతుంది అంతేగానీ ఆ సంకలో ఈ సంకలో నాలుగు నాలుగు జీవాల్ని కరుచుకొని పోదని మాట్లాడగల గొప్ప మనసు వీరిది. మనిషి తినగలిగినంతే తింటూ, తినడానికి కావాల్సినంతే సంపాదించడానికి ప్రయత్నించడంలేదు. జంతువుకూ, మనిషికీ ఎంత తేడా. అది ఆకలి తీరితే, మళ్లీ ఆకలయ్యేంత వరకూ ఏ జీవం జోలికీ పోదు. కానీ మనిషి ఆకలి తీరేదెప్పుడు. బ్రతికుండగా ఆ పని జరగదు.

రచయిత ప్రస్తావించిన మరో విషయం రైతు స్థితి.వాన లేకపోతే వ్యవసాయం లేదు. కాలువలు లేవు. వాటికోసం ప్రభుత్వాలు ఆలోచించడంలేదు.

పదిమందికి తిండిబెట్టే రైతు పరిస్థితి ఎంత ఘోరంగా మారిపోయింది!. రైతుకు విలువ లేదు. రైతంటే అందరికీ చిన్నచూపే. సేద్యగానికి పిల్లనిచ్చే పరిస్థితి లేదు. అప్పులతో ఆత్మహత్య చేసుకుని పోతే తమ పిల్ల పరిస్థితి ఏమని తల్లిదండ్రుల భయం. ఒకప్పుడు పాడి పంట లున్నోనికే పిల్లనిచ్చేవారు. ఉద్యోగం చేస్తున్నా పాలం ఉందా లేదా అని విచారించేవారు. ఆ ఉద్యోగం పోతే వ్యవసాయమే కదా దిక్కని. తినడానికి ఇబ్బందుండదని. కానీ నేడు పరిస్థితి మారిపోయింది. సేద్యగానికి తప్ప పిల్లను ఇంకెవరికైనా ఇవ్వడానికి సిద్ధపడుతున్నారు. అంగడి పెట్టుకోనుండచ్చు, బేల్దారి కావచ్చు, టౌన్లో వీధుల్లో తోపుడు బండి మీద కూరగాయలు అమ్ముకునేవాడైనా, చివరకు కూలిజేసుకునేవాడైనా సరే ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారంటే రైతు ఎంత దిగజారిపోయాడు. వ్యవస్థ రైతును ఎంత దిగజార్చింది. కూలిజేసుకునే వాడికి

ఏరోజుకారోజు కూలీ చేతికొస్తుంది. కానీ రైతు ఆరుగాలం కష్టపడ్డా ఆ పంట చేతికొచ్చేంతవరకూ సందేహమే. కూలీ కంటే రైతు, రైతు కూలీ దిగజారిపోయారు. రైతంటే వెర్రిబాగులోడు. విత్తనాలవాడు, పురుగుమందులవాడు, చివరికి ఆ ప్రకృతి అందరూ మోసం చేసేవారే. రైతుకు బతుకే భారమై ప్రాణాలు పణంగా పెట్టే పరిస్థితి దాపురించింది. అప్పులు, అవమానాలు...వెరసి ఆత్మహత్యలే శరణ్యం.

పుల్లయ్యతో తిరుపేలు ని సేద్దెగానికి పిల్లనిచ్చి, వాడు మందుదాగి సచ్చే.....అప్పులు కూడబెట్టి పానాలు పోగొట్టుకొనే బతుకు నా కూతురికి వద్దుఅని.

ఇలా ఈ నవలలో నేటి విద్యావ్యవస్థను, పిల్లల మనస్తత్వాలను, రైతు పట్ల ఇతరుల ఆలోచనలను, గొల్లల జీవన విధానాన్ని, ప్రకృతి సంపదను దోచుకు పోయే దొంగలు, వారికి సహకరించే దొరలు, వీరిమధ్య నలిగిపోయే యానాదుల బతుకులు మనకు దర్శనమిస్తాయి.

బతుకా? చావా? అనే ప్రశ్న ఎదురైనప్పుడు చావుకు తెగించి బతకడమే! చావు జంపులుగా బతుకును వెతుక్కుంటూ పోవడమే. ప్రకృతిని కాపాడుకోకపోతే భవిష్యత్తులో చాలా కష్టాలను ఎదుర్కోవాల్సి ఉంటుంది.

సాహసోపేతంగా బతుకుతున్న గొర్ల కాపురులు, బతుకే పోరాటమైన రైతుల జీవితాల్ని స్ఫూర్తిగా తీసుకుని యువత ముందుకెళ్ళాలనేది రచయిత తాపత్రయం. ఉద్యోగం వచ్చిన తర్వాత నీతిగా నిజాయితీగా బ్రతకాలనేది వీరి కోరిక. ఇది నేటి సమాజానికెంతో అవసరం కూడా. నేటి సమాజం అవినీతి, లంచగొండితనమనే ఉచ్చుల్లో కూరుకుపోయింది. అధికారులు నీతిగా నిజాయితీగా వుంటే ప్రకృతి మాత హాయిగా సేదదీరుతుంది. ఇవాళ మైనింగ్ మాఫియా కొండల్ని పిండి చేసేస్తోంటే, ఎర్ర దొంగలు నిలువునా చెట్లను నరికేస్తోంటే ఎక్కడి కొండలు?

ఇలాంటి ఈ కుళ్ళు సమాజంలో మార్పు రావాలంటే ఇలాంటి సాహిత్యం అవసరం. ఆ కోరికను, ఆనందాన్ని రవీంద్ర యాదవ్ పాత్రద్వారా తాను పొందుతూ అందరికీ సద్దరొట్టెలా రుచి చూపిస్తారు.

వ్యక్తిత్వ వికాసానికి నేటి విద్యార్థులకెంతో ఉపకరించే నవల ఇది. వ్యక్తిత్వ వికాసం బోధిస్తే వచ్చేది కాదు. దర్శనం, సొంత అనుభవంలోంచి రావాలని నిరూపించి గొల్లల గోడును ప్రపంచానికి చాటిన నవల ఇది. పల్లె ప్రజల కష్టాలను, వారి మధ్యున్న ప్రేమాను రాగాలను, బంధాలను,సంస్కృతిని, సామాజిక సంబంధాల్ని చక్కగా వివరించిన నవల ఇది.

మారుతున్న సామాజిక ఆర్థిక పరిస్థితుల్లో ఒక్కొక్కరిదీ ఒక్కోరకమైన వ్యథ. అంకయ్య, రామయ్య, పాములేటి, తిరిపేలు,పుల్లయ్య, గురప్ప, రవీంద్ర,భాష్కర్, యానాదుల జీవితాలు ఇందులో ప్రత్యక్షీకరించారు.

కులాల్లో సంపద తెచ్చిన మార్పులు, ఆ మార్పులకు లొంగినవారు, లొంగనివారు, కాపులు రెడ్డైన తీరు, గొల్లలు యాదవులుగా మారిన విధానాన్ని తెల్పిందీ నవల.

కొండలు, వాగులూ, వంకలూ, కొండల్లోని చారిత్రక ఘట్టాలగూర్చి వివరించినదీ నవల. భయంతో వణుకు, బాధతో కళ్ళనిండా నీళ్ళు, గగుర్పాటుతో రోమాలు నిక్కబొడుచుకునే సందర్భాలు ఈ నవల్లో కోకొల్లలు.

గొల్లలకు బతుకు పోరాట యాత్ర చదువరులకు సాహసోపేత యాత్ర ఈ కొండపొలం.

BHAVAVEENA
Vol. 18, Issue. 2, February 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

"జానపదసామెతలు – ప్రపంచీకరణ నేపథ్యం అధ్యాయనావశ్యకత"

– డా॥. పెరుగుపల్లి బలరామ్, తెలుగు అధ్యాపకులు, గుంటూరు.

జానపదం అనేపదం అందరికీ సుపరిచితమే దీన్ని అనేకమంది నిర్వచించారు. మరల నేనాప్రయత్నం చెయ్యను, ఎవరైనాసరే సందర్భాన్ని పురస్కరించుకొని వ్యంగంగానో ఒకరిని విమర్శించడానికో లేదా దానిలో తను గొప్పదనాన్ని అభివ్యక్తపరచడానికో ఆశువుగాపలికేవే సామెతలు. వీటిమూలాలు ముమ్మాటికీజనపదాలే అందులోను ప్రత్యేకించి పల్లెల్లో నుంచి ప్రజాబాహుళ్య లోనికి వ్యాపించి సందర్భాను సారంగా నన్నివేశానికి చక్కగా నప్పటమే వీటి ప్రత్యేకత.

ఈ ప్రత్యేకత వలననే ఇవి నేటికీ ఆధునిక ప్రపంచంలో, ప్రపంచీకరణ నేపథ్యములోను కొన్ని మార్పులతో కొనసాగడమూ, లేదా తన స్థానాన్నే పూర్తిగా అక్రమించి కొత్తవి పుట్టడమూ కొన్ని అంతరించి పొవడమూ జరుగుతోంది కారణం ఏదైనాకా నిండి సామెతమాత్రం కొత్తరూపు సంతరించుకొంటుంది.

ఈ సందర్భముగా నేను నాకున్న పరిధిలో కొన్నింటిని ఉదాహరణగా మీముందుంచడానికి ప్రయత్నిస్తాను. ఇవి రోజూ మనకు వినిపించేవే కానీ వీటిలో ప్రపంచీకరణ ప్రభావం వలన ఎలాంటి మార్పులు సంతరించు కొన్నాయి వాటి ఉపయోగ నిరుపయోగాలు గురించి సవివరముగా మీముందు ఈ పత్ర సమర్పణ చేస్తాను.

1. కొత్తబిచ్చగాడుపొద్దెరుగడు
2. వచ్చినమ్మకివయ్యారాలు,రానమ్మకిరాగాలు
3. పోగపోగాపైపంచెకుడాబరువే
4. పొద్దునేవచ్చినవానపొద్దుగూకివచ్చినచుట్టంపోరు
5. గతిలేన్నమ్మకుగంజేపానకము
6. ఎద్దుపుండుకాకికినొప్పా
7. రాజులసొమ్మురాళ్ళపాలు
8. గోరుచుట్టుమీదరోకలిపోటు
9. తాతకిదగ్గులునేర్పుట
10. మూరెడు ఇంట్లో బారెడు కట్టే ఎట్టా కొడతావో కొట్టురా మొగుడా

కొత్త బిచ్చగాడు పొద్దెరుగడు :

ఇందులో వ్యంగం మీ అందరికి విదితమే కానీ ఇందులోని పదాలతో "బిచ్చగాడు" అనే పదం నేడు నిరుపయోగంగా మారింది? మనం రోజూ రోడ్డుమీద, గుడులముందు, ఈ బిచ్చగాళ్ళని చూస్తుంటాం, కానీ మనం వాళ్ళని బిచ్చగాళ్లగా సంబోధించం," అడుక్కునే వాళ్ళు" అనే అంటాం. బిచ్చగాడు అనే పద స్థానములో ప్రస్తుతం అడుక్కునేవాడు అనేపదం రూఢికెక్కింది. ఆకారణం చేత ఈ సామెత వాడుక ఖచ్చితంగా కనుమరుగై దీనిస్థానంలో కొత్త సామెత పుట్టుకు రావచ్చు, లేదా ఇదిపూర్తిగా కనుమరుగై పోవచ్చు.

వచ్చినమ్మకి వయ్యారాలు, రానమ్మకి రాగాలు :

ఈ సామెతలో ఎంత చమత్కారం దాగుందో చూడండి ఆడటం వచ్చే నర్తకి ఎంతో వగలు వొలక బోస్తూ వయ్యారంగా నరిస్తుంటే, ఆడటం రాణిమరొక స్త్రీరాగాలతో సరిపెట్టుకుందట, నిజం గా ఈరోజు ఈసామెత ఆధునిక యవకులకు ఎంతమందికి తెలుసు ఎందుకంటే ఆ రోజుల్లో నర్తించేవారు వాడవాడలా కచేరీలు చేసేవారు వారికీ సంఘాలు ఉండేవి. అంచేత ఆసామెత పుట్టుకొచ్చి పల్లెజనుల నోటనిజంగానే నర్తించింది. ఈవేళ ఆ పరిస్థితి లేదు ఆ వృత్తివారు లేరు అందుచేత ఆసామెత వాడే అవసరం రాదు.

పొగపోగాపై పంచెకు డాబరువే :

ఒకప్పుడు ప్రతివ్యక్తి భుజంపైన పైపంచె ఉండేది పంచెకట్టు పొడుగు లాల్చీతో చక్కని నిండుదనంతో

ఉండేవారు ఇవాళ పాశ్చాత్య సంస్కృతిలో ఇవి కను మరుగై ప్యాంటు, షర్టు, జీన్స్, సూట్, శార్వాణి, బ్లేజర్, సఫారీలు దర్పాలకు ప్రతీకగామారాయి. ఏ పైపంచె గౌరవానికి చిహ్నమో దానిని బరువుగా భావించటం అంటే వాడొట్టి సుంట అసలు విషయం ఏమంటే సోమరిగా సంచరిస్తూ ఉండేవ్యక్తి ప్రతీదాన్ని బరువుగా భావిస్తూ ఆఖరికి భుజాన ఉన్నపైపంచె (కండువా)ను కూడా బరువుగా భావిస్తాడు అంటే వాడొట్టి బాధ్యత హీనుడని అర్థం. అయితే ఈరోజు ఆకట్టు ఆచారాలు లేనందున ఆ సామెత తన ఉనికిని కోల్పోక తప్పదు

పొద్దునే వచ్చిన వాన పొద్దుకూకీ వచ్చిన చుట్టం పోరు:

ఇది పూర్తిగా అంతరించి పోతుందనటంలో సందేహము లేదు ఒకప్పుడు వాతావరణం గతులు తప్పక నడుస్తూ ఉండేది ఇప్పటిలా కర్బన కోరలు రేడియేషన్ప్రభావాలు లేవు, కాగా ప్రకృతిని పాడుచేస్తూ వాతావరణాన్ని కలుషితం చేసే యంత్రాలు ఫ్యాక్టరీ భూతాలు నాడు లేవు అంచేత వాతావరణం రాత్రంతా చల్లబడి మేఘాలుజన ప్రాంతాల వైపు ఆవరించి వర్షించేవి అందుకే వానప్రొద్దునే మొదలైందంటే కొన్నిరోజులు వరకు తీవ్రతను చూపిస్తుంది?

ఇప్పుడు ఈ కలుషిత వాతావరణం వలన సమతుల్యత దెబ్బతిని యల్నిలో, గ్రీన్నిలోలు ఏర్పడి వానలు పడాల్సినప్పుడు పడకపంట చేతికొచ్చేటప్పుడు పడిపంట పాడు చేయటం, విత్తునాటి నప్పుడు చుక్క వానపడక మట్టిలోనే విత్తు కుళ్ళిపోవటం జరుగుతుంది.

ఈ పైవిషయంలానే రెండోది కూడాను పొద్దుగూకి వచ్చినచుట్టం పోడు, ఎందుకంటే ఈరోజుల్లోలా అప్పట్లో వాహనాలు, లేవు అంచేత ఇంత అన్నం మూటకట్టుకొని కాలి నడకన ఊళ్ళో వాగులుదాటి సాయంత్రానికి చుట్టం ఇంటికి చేరతాడు ఇక ఆ ప్రయాణం బడలిక తీర్చుకునేందుకు తదుపరి కార్యక్రమాలైన స్థాన పానాదులతో నిద్రకు ఉపక్రమిస్తాడు. అయితే ఈ రోజు యంత్రాల సాయంతో వందల కిలోమీటర్లను సైతం గంటల వ్యవధిలో చేరి తిరిగి తనగూటికి చేరుకుంటున్నాడు అనలైన ప్రపంచీకరణకు ఇదే నిలువెత్తు నిదర్శనం

గతిలేన్నమ్మకు గంజే పానకము :

ఒకప్పుడు పిల్లనివ్వాలంటే వియ్యాలవారి స్థితిగతి ఏంటో చూసుకొని ఇచ్చేవారు వారిపిల్ల కాలు కందకుండా ఎంచుకొని ఇచ్చేవారు కుటుంబం ఆర్థికంగా మెరుగైనదిగా ఉండేలా చూసుకునే వారు అలాంటి అమ్మాయికి గంజితో పనిలేదు పంచపక్ష్య పరమాన్నాలు అందుబాటులో ఉంటాయి.

అయితే సరిగా గుడ్డ కట్టుకోడానికి కూడా నోచుకోని కుటుంబాలలో సంబంధాలు ఇచ్చి పుచ్చుకుంటున్నపుడు పెళ్ళిచేయటమే గొప్పగా భావించేటప్పుడు వారి స్థితిగతి ఎలా ఉంటేనేం, అలాంటి అమ్మాయికి రోజు ఎవరో ఇచ్చిన మాములు గంజే ఆధారం ఆ అమ్మకి అదే పంచ భక్ష్యపరమాన్నాలు ఇందులో పానకం ఎలా చేరిందంటే పండగలప్పుడు పానకాన్ని వాడుతారు పండుగలలో ఇది ఒక ఆచారం అందులోను పానకాన్ని అన్ని మూలికలు బెల్లం ఇలా అన్ని కావాలి విషయం పానకం దాక వచ్చిందంటే మిగతావన్నీ సమృద్ధిగా ఉన్నట్టే లెక్కా

ఎద్దుపుండు కాకికి నొప్పా :

దీని అర్థం పక్కవారి బాధ మనకు బాధగా తోచదు అంటే బాధపడేవాడి బాధ, బాధపెట్టి వాడికేలా తెలుస్తుంది ఖర్మకాలి ఎద్దుకి పుండు పడిందా ఇక అంతే కాకులు వచ్చి దాన్ని పొడిచి పొడిచి తింటూ గాయాన్ని పెద్దదిగా చేస్తాయి ఈ సందర్భంలో బాధ కలిగించే కాకులకి ఎద్దుపుండు బాధతో పనిలేదు వాటి ఆహారం అవి తింటున్నాయి ఈరోజు వ్యవసాయానికి ఎంతమంది ఎద్దులని వాడుతున్నారు పూర్వం వ్యవసాయం చేయాలంటే ఎద్దులే ఆధారం, వాటికీ సావిళ్ళు వాటికి పూజలు ఏరువాక సాగేటప్పుడు అట్టహాసాలు, వేసవికాలం వాటికి పందేలు, అబ్బబ్బ ఒకటేంటి అవి మన జీవితంతో విడదీయరాని బంధాన్ని ఏర్పరుచుకున్నాయి. ఇవ్వాళ అలాంటి ఎద్దులు కరువు కాటకాలతోను యంత్రాలపై

ఆధారపడటం వల్ల కభేళాల కితరులుతున్న దీన స్థితి. ఇంకోవైపు కాకి గురించి? ఒకప్పుడు ప్రతీచెట్టు మీద కాకి కనిపించేది ఉదయం సాయంకాలం అరుపులతో కాలాలను తెలియచేస్తూ తిరుగాడ తుండేవి. చుట్టాల రాకను పసిగట్టేవి గాను పితృ తర్పణాలు ఆరగించేవి గాను శనిదేవుని వాహనంగా ఇలా ఎన్నో ప్రఖ్యాతులు గడించి ఇవ్వాళ కాలుష్యానికి గురై కనుమరుగౌ తున్నాయి. కారణాలు అనేకం అభివృద్ధి పేరిట చెట్లు నరకటం కానివ్వండి, కరెంటు స్తంభాల వలన కానివ్వండి ఆవాసాలు లేక మరణ సెయ్యపై పయనిస్తున్నాయి.

గోరుచుట్టు మీద రోకలిపోటు :

ఈ సామెత వ్యక్తి ఒక సందర్భములో ఒకటికి మించి బాధలను అనుభవించే స్థితి తెలియచేస్తుంది. అసలే వాడికి గోరుచుట్టు వచ్చి బాధపడుతుంటే దానిపై రోకటి పోటు పడటం ఇంతకన్నా బాధ ఇంకొకటి ఉంటుందా ఇందులో గోరుచుట్టు వ్యాధి అక్కడక్కడా కనిపిస్తుందేమో, రోకళ్ళు రోళ్ళు కనుమరుగయ్యాయి పూర్వం ప్రతీ ఇంటిలోనూ రోళ్ళు రోకళ్ళు ఉండేవి ఈనాడు అందరూ మిషనరీలు మీద ఆధార పడటంతో వాటితో పనిలేక పోయింది ఆ వృత్తిపై ఆధారపడి జీవించే వారికి బ్రతుకు తెరువు కరువయింది ఇదంతా ప్రపంచీకరణ ప్రభావమే

రాజులసొమ్ము రాళ్లపాలు :

ఒకప్పుడంటే రాజులు రాజ్యాలు అంతా మహా వైభోగంగా ఉండేవి ఆరాచరికం అంతరించి వారు కూడా సామాన్యజనం మాదిరిగా బ్రతుకు వెళ్లదీసేటప్పుడు వారికంటూ ప్రత్యేకత ఏమున్నది ఆరోజుల్లో వాళ్ళ సంపాదించిన సొమ్ము ఎవరికీ తెలియకుండా భద్రంగా గుహలలో దాచుకొనే వారు ఏదైనా జరగరానిది జరిగి రాజ్యం పోయిన సంపదైన మిగులుతుందని అసలు రాజ్యాన్ని గెలిచిన వాడు వీరిని బలి తీసుకుంటే వీరు దాచిన సొమ్ము ఆ రాళ్ళకే పరిమితమై కనుమరుగై ఏది. ఈనాడు రాచ కుటుంబాలు చాలా తక్కువగా ఉన్నాయి అయినా వారిప్పుడు తమ సంపదను బ్యాంకులలో దాచుకొంటున్నారు వారేకాదు సగటు మానవుడు ప్రతివ్యక్తి తన ఆదాయాన్ని బ్యాంకలలోనే దాచుకొన్నప్పుడు ఇకపై సామెత కనుమరుగే కదా.

తాతకి దగ్గులు నేర్పుట :

వయస్సు మీదపడి ఒడలు వంగిరోగాల నిలయంగా దేహం మారిన తరువాత ఆ ముసలి వయస్సులో అన్ని రోగాలతో పాటు దగ్గు కూడా తనవంతు బాధ్యతను నిర్వహిస్తూ ఉంటుంది. దగ్గు, దగ్గలేక తల్లడిల్లే ఆ ముసలి వాడికి దగ్గటం ఒకరు నేర్పనవసరంలేదుఈ సామెతను అనుభవజ్ఞునికి కొత్తవాడుఎాాలు చెప్పబూని నప్పుడు వాడతారు అయితే ఈనాడు ఎంతమంది ఇళ్లల్లో వయస్సు మళ్ళిన తల్లితండ్రు లున్నారు అలా ఉన్నట్లయితే ఛీత్కారాలు అవమానాలు మనవళ్లను కూడా దగ్గరకు పంపని కోడళ్ళు దానిని సమర్థించే కొడుకులు ఇది ఘోరం కాక మరి ఏమిటి ఇలా బంధాలను అడ్డుగా భావించి వృద్ధాప్యములో తల్లి తండ్రులను వృద్ధా శ్రమాలలో చేర్పించి చేతులు దులుపుకుని చాలా పెద్ద తప్పే చేస్తున్నారు. ఇది చూసిన నీ పిల్లవాడు కూడా నిన్ను రేపు ఇలాంటి ఆశ్రమాలలోనే చేర్చివాడి బాధ్యత తీర్చుకుంటాడు ఈ పద్ధతికి దారి చూపింది నేనే కదా అని అప్పుడు బాధపడి లాభం లేదు.

మూరెడు ఇంట్లో బారెడు కట్టే ఎట్టాకొడతావో కొట్టురా మొగుడా :

ఇది ఒక హాస్యాస్పదమైన సామెత అక్కడుందే మూరెడు కొంప దాంట్లో బారెడు కట్టెనే బద్దలు కొట్టటానికి ప్రయత్నిం చేమ గడిని భార్యసవాలు చేస్తున్నట్లున్నది కదా అందులో అంతర్యం ఏమంటే అలివిగాని పనిని చేయ కూడదు చేస్తే చివరకి విఫల మవుతావని తెలియచేస్తుంది.

ఇక ఇళ్ళు కట్టే దగ్గరకు వద్దాం మూరెడు ఇళ్ళు లేవుకానీ ఎదో నలుగురు సర్దుకొనే ఇళ్ళు అందరికి ఉన్నాయి అయితే వచ్చిన చిక్కల్లా కట్టెతోనే పల్లెనుంచి పట్టణం వరకు అటునుంచి ప్రపంచ దేశాల వరకు అందరూ ఇవ్వాళ్ళ గ్యాస్ ఎలక్ట్రానిక్పరికరాలతో వంట

వండుతుంటే ఇంకా కట్టెలపొయ్యి కనిపిస్తుందా ఒకవేళ కనిపించినా అది నిత్యాధారితం కాదు వాటికి గ్యాస్ ఉన్నా పొదుపు కోసం ఒకప్రక్క దీనిని వాడుకుంటారు

ముగింపు :

చివరకు మిగిలేది లాగా ఉంది ఇప్పుడు నా పత్ర సమర్పణ స్థితి ప్రపంచీకరణ అనేపదం చిన్నదైతే కావచ్చును కానీ దాని బాహువులు చాలా విశాలం. అది విశ్వం మొత్తాన్ని ఆక్రమించి గొప్ప విప్లవాత్మకమైన మార్పును ప్రతీ రంగంలో ప్రస్ఫుటంగా కనపరుస్తూనే ఉంది ఇలాంటి సమయములో పాతకాలపు స్థితి గతులు వ్యవహారాలు పలుకుబడులు సంబంధ బాంధవ్యాలు వివరించే జానపదుల సామెతలు రంగు రూపు చిక్కదనం ఖచ్చింతగా సంతరించు కుంటాయి. ఈ ప్రపంచీకరణను అనుసరించి నాటి సామెతలను వాటి నిజనిజాలను అధ్యయనం చేయాల్సిన అవసరం ఉంది. ఈ నా పత్ర సమర్పణ పరిమితులకు లోబడి చేసిందే కానీ విస్తృత మైనది కాదు ఈ పైవిధముగా విస్తృత పరిశోధన జరిపి నట్లయితే గతకాలపు సామెతలు ఎంత వరకు నిలుస్తా యన్నది ప్రశ్నార్ధకం. అని సవినయముగా తెలియచేస్తూ సెలవు.

BHAVAVEENA
Vol. 18, Issue. 2, February 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

చర్లపల్లి కట్టమైసమ్మ పండుగ – వైశిష్టత

- ఏర్పుల నరసింహ, పరిశోధక విద్యార్థి, జానపద కళలశాఖ, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, నాంపల్లి, హైదరాబాదు.

గ్రామదేవత :

వ్యవసాయ ప్రధానమైన పల్లెలన్ని దుష్ట - శిష్ట శక్తుల చేత ఆవరించబడి వున్నాయని, దేవతలకు అనుగ్రహం కల్గితే గ్రామం ఆరోగ్యంతో , పాడిపంటలతో తులతూగు తుంది. అంటురోగాలు, పశురోగాలు, భూతప్రేతలు, పిశాచాల పీడ. ఆకస్మిక మరణాల నుండి రక్షిస్తు పొలి మెరలో సదా కాపు కాస్తుండే దేవతలనే "గ్రామ దేవతలు" అంటారు. మన దేశంలో నాగరికుల కన్నా జానపదులే ఎక్కువ. పల్లెల్లో నివసించే జానపదుల స్త్రీ దేవతల పైన భక్తి అధికం. కాబట్టి అనుగ్రహం కోసం బలుల్ని, నైవేద్యాన్ని ఆర్పించి ఆనందోత్సహాలలో పండుగ జరుపుకుంటారు. ఈ గ్రామదేవతల ఆవిర్భావం, వారిని పూజించకపోవడం వల్ల కలిగే అరిష్టాలు వేసుకోవడానిక ఆసక్తిగా ఉంటాయి. వైదిక మతస్తులు దైవారాధనకు, గ్రామదేవతల ఆరా ధనకు మధ్య హస్తమశకాలకున్నంత అంతరం ఉంటుంది. గ్రామ దేవతలను పూజించటానిక మాల, మాదిగ, బైండ్ల, కుమ్మరి, మంగలి, సాకలి మొదలైన నిమ్నజాతి వారిని నియమిస్తారు. గ్రామదేవతల పూజాకార్యక్రమాల్లో మద్యం, మాంసాల డప్పు చప్పుడ్లు వాయించడం వంటి వాటికే ప్రాముఖ్య స్థానం. గ్రామదేవతల పండుగలకు నిర్ణిత దినం లేదు.

చారిత్రక నేపథ్యం :

వ్యవసాయక ప్రధానమైన దేశంలో సఫలస్థితి గ్రామదేవతరాధనగా మారి ఉండడంలో ఆశ్చర్యం లేదు. దీన్నే 'హెన్రీ వైట్ హెడ్ గారు" తన మార్గదర్శక రచన "Village gods of south India" అనే పుస్తకంలో probably these. Village deities came into being at the period when the people began to settle down in Agricultture communities.ఇవన్ని ప్రాయికంగా శక్తి రూపాలని అతి ప్రాచీన కాలంలోనే శివ, విష్ణువులతో సమానంగా దైవత్రయితో శక్తి స్థానాన్ని పొందిందనీ, సింధు నార్తి నుండే శక్తి ఆరాధన భారత దేశంలో ఉందనడానికి త్రవ్వకాల్లో బయల్పడ్డ స్త్రీ మూర్తి విగ్రహాలే ఆధారమని డా॥ పుష్పేంద్రకుమార్" గారు Sakti Cult in Ancient India అనే గ్రంథంలో వివరిస్తాడు.

అదే విధముగా మా ఊరి గ్రామదేవత అయినటు వంటి కట్టమైసమ్మ, గ్రామం చర్లపల్లి మండలం, నల్లగొండ జిల్లా, తెలంగాణలో కూడా చాలా సంవత్సరాల నుండి మా తాత ముత్తాతలు కటమైసమ్మ పండుగని జరుపు కొంటున్నారు. ఈ యొక్క గుడి కాకతీయ రాజుల కాలంలో త్రవ్వ బడిన చెరువు కట్ట మీద వెలసినది. కావున ఈ మైసమ్మను మా ఊరి ప్రజలు కట్ట మైసమ్మ అని పిలుచు కొంటారు.

పండుగ జరిపే విధానం :

ఊరి చెరువు నిండి, చెరువు కింది భూములో పంటలు పండి కోతకి వచ్చే సమయంలో ఊరి ఆసాములు (భ్యూములు), రైతులు, మాదిగ కుల పెద్దలను పిలిచి పంట కోతకి వచ్చింది. కనుక కట్టమైసమ్మ పండుగ జరిపిద్దాం అని చెప్పి అందరు కలిసి పండుగ చేసే రోజును నిర్ణయిస్తారు. పండుగ నిర్ణయించిన రోజును ప్రజలకు తెలియజేయుటకు ఊరిలో డప్పు చాటింపు వేయిస్తారు. కట్టమైసమ్మ పండుగను శనివారం సాయంత్రం ప్రారంభించి, ఆదివారం తెల్లవారుఝామున ముగిస్తారు. అదేవిధంగా మాదిగల వాడలో డప్పు చప్పుడ్లతో కనీసం ఐదు ఇండ్లల్లో 'జోగు' అడుగుతారు ఇది. అనావాయితిగా వస్తున్న సంప్రదాయం.

పండుగకి కావాల్సిన డబ్బులను ఊరిలోని ఆసాములు, రైతులు, చందాలుగా వేసుకొంటారు. మిగత కులాల వారు తమకి తోచినంత డబ్బును, చందాలుగా

ఇస్తారు. ఇలా మొత్తంగా వచ్చిన డబ్బును మాదిగ కుల పెద్దకు ఇస్తారు. ఈ పండుగను మాదిగ కులస్థులు ముందుండి జరిపిస్తారు. ఇది అనాదిగా వస్తున్న సాంప్రదాయం. అదే విధంగా కుమ్మరి వారు - కుండలు, గురిగీలు, కంచుడ్లు ఇస్తారు. గౌండ్లవారు- కుండ కల్లుని ఇస్తారు. పద్మశాలి- తెల్లటిదోతులని ఇస్తారు. రైతులు- కోడిని ఇస్తారు. వసూలు అయిన చందానుంచి కొంత డబ్బుతో దున్నపోతు, గొర్రె పిల్లని మరియు పండుగకు కావాల్సిన వస్తువులను తెస్తారు.

పండుగ రోజు ఉదయం సాకలి వారు గుడి చుట్టు శభ్రం చేస్తారు. మాదిగ కులస్థులలో ఒక భాగమైన ఇసరం వారు కత్తి, గండ్ర గొడ్డలిని తీసుకొని వాటిని ఒక పెద్ద గుడ్డ చుట్టి కమ్మరి దగ్గరికి సర్దమని (పదును పెట్టమని) ఇస్తాడు. తరువాత సాయంత్రానికి ముందే తెచ్చి ఇంట్లో పెడతాడు. అదేరోజు దున్నపోతుని మాదిగ వాడిలో ఇసరం వారి ఇంటి దగ్గర కట్టేస్తారు. గొర్రెపిల్లను సాకలి వారి దగ్గర ఉంచుతారు.

పండుగని సాయంత్రం ప్రారంభించి దున్నపోతుని కడిగి పసుపు, కుంకుమ, పూలు, వేపమండలతో అలం కరించి బండారు వేసి డప్పుచప్పుల్లతో మాదిగ వాడ నుండి గుడికి బయలుదేరుతారు. దీనితో పాటు కత్తి, గండ్రగొడ్డలి, మరియు చాట, గంప తీసుకొని డప్పు చప్పుడ్ల ఊరేగింపుగా వస్తారు. దున్నపోతు బలిష్ఠంగా పొగరుతో ఉంటుంది. దీనిని అదుపుచేయడం మనుషు లకు చాలా కష్టం కాబట్టి దున్నపోతును ఎడ్లబండి వెన కాల కట్టి తీసుకొస్తారు. మాదిగల ఇంటి ముందుకి దున్నపోతు రాగానే నిండు నీళ్ళు బిందతో దున్నపోతు పైన మరియు కాళ్ళకి ఆరబోసి, పసుపు, కుంకుమ, పూలు, కొబ్బరికాయ కొట్టి మొక్కుతారు. ఈ దున్నపోతుని సాక్షాత్తు అమ్మవారి ప్రతిరూపంగా జానపదులు భావించి పూజలు చేస్తారు. ఇలా డప్పు చప్పుడ్లతో వెళ్ళుతుంటే కొంత మంది స్త్రీలు జుట్టు విరబోసుకొని, చేతుల్లో వేపరిల్లల్లు పట్టుకొని సిగాలు ఊగుతూ, చిందులు వేస్తారు. వీరి చిందులకు అనుగుణంగా డప్పులను వాయిస్తారు. ఇలా వెళ్తూ ఊరి బొడ్రాయి దగ్గర ఆగుతారు. బొడ్రాయి దగ్గరకి కుమ్మరివారు ఐదుకుండలు, నాలుగు గురిగీలు. ఐదు కంచుడ్లను ఒక బస్తలో కట్టుకొని వస్తాడు. సాకలి వారు గొర్రెపిల్లతో, మంగలి వారు దీవిటిలు (కాగడ)ను తీసుకొని బొడ్రాయి దగ్గరికి వస్తారు. ఇక్కడ అందరు గుంపుగా చేరాక బస్తలోని గురిగీలు, తీసి గంపలో పెట్టి పండగ సామానును తట్టలో పెట్టి బొడ్రాయి ముందు ఉంచి పసుపు, కుంకుమ, పెట్టి నిమ్మకాయ కొసి, కొబ్బరికాయ కొడుతాడు. అన్ని దేవుళ్ళని కొలిచి (మొక్కి) మూతికి గుడ్డ కట్టుకొని గంప ఎత్తుకొని వెళ్తూ మార్గ మధ్యలో ఏదైనా గుడి ఎదురైనా అక్కడ నిమ్మకాయ కోసి కొబ్బరి కాయను కొడుతారు. ఇలా డప్పుల చప్పుడ్లతో సిగాలతో చిందులు వేస్తూ గుడిని చేరుకుంటారు.

బైండ్లవారు :

మాదిగ కులస్థులకు పెండ్లీలు, తద్దినం, పండుగలు చేయు పూజారి, పూరోహిత్యం చేస్తాడు.

కట్ట మైసమ్మ గుడిని చేరుకోగానే నెత్తిన గంప, చాటలను గుడి పక్కన పెడుతారు. దున్నపోతు, గొర్రె పిల్లని వేరువేరుగా పక్కకు కట్టేస్తారు. డప్పు చప్పుడ్లలో గుడికి తోర్నపాకు కడతారు. బైండ్లవారు గుడి ముందు వడ్లతో పోలు రాసి, నాలుగు వైపుల నాలుగు గురిగీలు పెట్టి వాటి చుట్టూ మూడు వరసలు దారం చుట్టుతారు.

వేపరిల్లలు, కోడిని రెండింటిని పట్టుకొని పాట పాడుతూ పోలు చుట్టు తిరుగుతూ చుట్టు ప్రధాన కథకుడు కల్లు ఆరబోస్తుంటారు. వంతకులు జమిడిక వాయిస్తూ, వంత పాడుతారు. పాటలు పాడి కోడిని పోలు మధ్యలో పెట్టి వేపరిల్లలను కప్పి కోడిని మత్తుగొల్పు తాడు. దీనినే దేవతకి 'మైలలు' తీయడం అని అంటారు. తర్వాత సాకలి వారు గుడికి సున్నం వేస్తారు. బైండ్లవారు వడ్లపోలును ఎత్తుకొని పక్కకు పెట్టి కలిసి గజ్జలు కట్టి, మైసమ్మ కథను చెప్తాడు. వంతకులు వంతపాడతు, జమిడిక, తాళం వాయిస్తారు.

అల్లోనేరడల్లో... అల్లోనేరడల్ల
అల్లల్ల నేరడి.. అల్లనేరడి
అల్లోనేరడల్లా...

అంటు మైనమ్మ కథను పూర్తిగా చెబుతూ, ప్రజలు మెచ్చుకొనేలా కథను రక్తి కట్టించి, ఆసక్తికరంగా కథను చెప్తుతాడు. కథ పూర్తి అయ్యే సమయానికి తెల్లారుతుంది. అప్పుడు మాదిగ కుల పెద్ద, మరియు యువకులు కొంత మంది చెరువు కింది పంట పొలములోంచి ఐదు దొసిళ్ళు కొత్త వడ్లని దుస్సి ఒక తువలతో కట్టి గుడి దగ్గరికి వచ్చి మరొక తువలా కుందెనల చుట్టి మధ్యలో వడ్ల వున్న తువాలను పెట్టి ఐదుగురు మాదిగ వాళ్ళు ఐదు కర్రలతో దింపుడు గొట్టాలు చేస్తారు. ఇవి బియ్యంగా తయారువుతాయి. బైండ్లవాళ్ళు బియ్యంతో పాలు రాసి నాలుగు వైపుల గురిగిలు పెట్టి వాటి చుట్టు మూడు వరసలు దారం చుట్టుతాడు. దీనిని కొంత సేపు గుడి ముందు ఉంచిన తరువాత ఎత్తి పక్కన పెడతారు. తరువాత ఇదే స్థానంలో పటం వేస్తారు.

పటం :

ఒక ప్రత్యేకమైన చెక్కకు, కుంకుమ, పసుపు, సున్నంలతో పూసి గుడి ముందు నేల మీద అచ్చు వేసే దానిని 'పటం' అంటారు. ఈ పటాన్ని ఎక్కువగా పండుగ లకు వేస్తారు. కుమ్మరివారు తెచ్చిన ఐదు కుండలలో ఒక కుండలో దంపుడు గొట్టాటు చేసిన బియ్యంని వండి నైవేద్యంగా వండుతారు.

రెండవ కుండలో జొన్నలు ఉడికిస్తారు, మూడవ కుండలో కల్లును పోస్తారు. నైవేద్యం వండేటప్పుడు, దేవతలకి వడ్డించేటప్పుడు కుమ్మరి అతను మూతికి గుడ్డ కట్టుకొని వడ్డిస్తాడు. నాలుగు భాగాలకు చెందిన మాదిగలు మరియు చాకలి కులస్థుడు తెల్లదోతులు కట్టుకొని అందులో 101రూ॥ మంతరించిన నిమ్మ కాయను నడుము దగ్గర చెక్కుతారు. మరొక నిమ్మకాయ నొట్లో పెట్టుకొని సిద్ధముగా ఉంటారు. బైండాయిన కూడా ఇలానే రెడిఅయ్యి సిద్ధంగా ఉంటాడు. విరికి మంత్రించిన నిమ్మకాయలతో పాటు 'జంజము' కూడా వేస్తాడు. మాదిగ కులస్థులలో ఒకరు ఒక కుండను తీసుకొని చెరువులో దిగి నీటిని తీసుకొచ్చి గొర్రెపిల్లపై నీళ్ళు పోసి బండారు వేండప్ప చప్పుడ్లు చేస్తారు. గొర్రెపిల్లలు జెల్ల్/జల్లా ఇస్తుంది. ఆ వెంటనే కింద పడేసి పిల్లని, గొర్రెని చాకలి వ్యక్తి బలి ఇస్తాడు.

పిల్లను కోసి పక్కనపెట్టి, గొర్రె తలకాయను వేరు చేసి దాని నోట్లో కాలు విరిసి పెట్టి గుడి ముందు ఉంచి కుంకుమ, పసుపు చల్లుతాడు. ఆ వెంటనే బలమైన మాదిగ యువకులు కొంత మంది పగ్గాలతో దున్నపోతు నాలుగు కాళ్ళకు, కొమ్ములకు పగ్గాలు కట్టి నాలుగు వైపుల గుంజి తల గుడి ముందు ఉండేటట్లు ఉంచు తారు. అప్పుడు బీపంగి అతను కత్తి పట్టుకొని దున్నపోతు మెడని రక్తం వచ్చేటట్లు కోస్తాడు. దీనినే 'కత్తిమోపడం' అని అంటారు. తరువాత ఇరసం అతను పెట్టి గండ్ర గొడ్డలితో మూడు లేదా ఐదు వేట్లతో తలని నరుకుతాడు. తెగిపడిన తలని ఒక చాటలో కాలు విరిచి నోట్లో పెట్టి తలకాయ పై దున్నపోతు పర్ర/పలుచటి కొవ్వు పొరని కప్పి నుదిటిపై రూపాయి బిళ్ళని పెట్టి పసుపుని కుంకుమ చల్లి గుడి ముందు ఉంచుతారు. దీనినే తలపండు అంటారు..

కొంత సేపు ఉంచిన తర్వాత ఇసరం అతను ఆ కలపండు పేట్టిన చాట ను ఎత్తుకొని డప్పు చప్పుడ్లతో మూడు సార్లు గుడి చూట్టు తిరుగుతాడు. తురవాత సాట తీసి తలపండు గుడి ముందు ఉంచుతారు.

రక్తంలో ఉన్న చాటలో నైవేద్యం, ఉడికించిన జొన్నలు అదేవిధంగా గొర్రె కసరు, దున్నపోతు కసరుని మిశ్రమంగా కలుపుతారు దినినే 'బలిచాట' అంటారు. చాకలి వ్యక్తి ఇలా తలపై పెట్టుకొంటాడు.

కసరు గంప :

దున్నపోతు పొట్టలోని కసరును కొంత గంపలో ఎత్తుతారు. దీనినే కసరుగంప అంటారు. దీనిని'బొజ్జవారు' ఎత్తుకొంటాడు.

గటంకుండ :

ఒక కుండలో కల్లు మరియు నీళ్ళని నింపి కుండ వెనుక వైపు రంధ్రం చేస్తారు. ఈ రంధ్రం గుండా కల్లు కారుతుంది. ఈ కుండనే 'గటంకుండ' అంటారు. దీని ద్వారా కారే కల్లు భూదేవికి ఆరబోసినట్లు భూమాతకి దాహం తీర్చువాడు అని భావిస్తారు. వీటన్నింటిని కెల్లా పుణ్యకార్యంగా దీనిని చెప్పుకుంటారు. ఈ గటంకుండని 'ఏర్పులవారు' ఎత్తుకుంటాడు

ఈ కులస్థులతో పాటు బైండ్లాయన గొర్రె కాలయాన్ని, దొబ్బని నోటితో గాలి ఊది నోటకరచి మెడలో పేగులు వేసుకొని గొర్రె వేనక కాలు సప్పను కోసి కుడి చేతిలో పట్టుకొని, కుండ ఎత్తుకొని గుడి చుట్టూ డప్పు చప్పుడ్లతో మూడు సార్లు తిరిగి సాకలి అతను బలిసాటలోని బలిని చెరువులో చల్లుతారు. ఆ తర్వాత కట్ట కిందికి దిగి పొలిమెర దగ్గరికి వెలుతుంటారు. ఈ సమయంలో పండుగ రోజు తెల్లువారుఝాము నుండి పక్క ఊరి వారిని ఊరి పొలిమేర దాటి లోపలికి రానివ్వరు. ఈ విషయాన్ని ఒక రోజు ముందే చుట్టూ పక్కల ఊరి వాళ్ళకు చెప్పతారు. వారిని ఊరి పొలిమేర దాటి లోపలికి రానివ్వరు. అలా పొలిమేర దగ్గరికి (మొసలబాయి) వెళ్ళి అక్కడ వీరుని గండికి నిమ్మకాయ కోసి, కొబ్బరి కాయను బైండ్లాయన కొట్టి తిరిగి డప్పు చప్పుడ్లతో కట్ట మైసమ్మ గుడి చేరుకొని సాట, గంప, కుండలు అన్ని చెరువులో కడిగి గుడిలో పేడతారు. బైండ్లాయన కుండ చుట్టు ఉన్న అంచును తీసేసి దానిలో యాపరిల్లలు, చిల్లర పైసలు వేసి గల్లు గల్లుమని ధ్వనులు చేస్తూ కొపెంపర తలమిద పెట్టుకొని

అమ్మావారి కొప్పెర
మైసమ్మవారి కొప్పెర అని

అంటు పాట పాడుతు పండుగ చూడాడానికి వచ్చిన ప్రజల దగ్గర డబ్బులను యాచిస్తుంటాడు. వీరు డబ్బులను కొప్పెరలో వేస్తారు. ఇలా అందరు చదివింపుల డబ్బులు తీసుకొని, పొలు రాసిన వడ్లు, బియ్యం, మత్తుకొలిపిన కొడి, ధరించిన కాలెయం, పేగులు, తీసుకొని ఇంటి వేళ్తాడు.

ఆ తరువాత గుడి ముందు సరదాగా మాదిగ కులస్థులు పాటలు పాడుతారు.

తాల్లెల్ లై లెల్ లై లో
శివ తాల్లెల్లై లెల్ లై లో ॥ 2 ॥
ఓరోరి మాదిగ వయ్యారి మాదిగ
రాజుగారు నిన్ను రమ్మనేయ ॥ తాల్లెల్ లై ॥
రాజుగారు రమ్మన్నా విషయం
రాతిరే నాకు తెలిసిందయ్యా ॥ తాల్లెల్ లై ॥
రాజు గారి కాడికి పొదామనుకుంటే
కల్లు కుండ నన్ను ఆపిందయ్యా॥ తాల్లెల్లై ॥

ముగింపు :

ఒకప్పుడు చుట్టురా పల్లెల్లో ఉన్న జన సందోహం, వారి పండుగల సంబరాలు, జాతర వేడుకలు సమిష్టి జీవనం పూర్తిగా తగ్గిపొతుందని చెప్పవచ్చు. కొన్ని ప్రాంతాలలో వర్షాలులేక పంటలు సాగు లేక త్రాగునీరు కూడా లేక గ్రామాలను విడిచి పట్టణాలకు వెళ్ళి పొతున్నారు. సహజ వృత్తులను వదిలి ఇతర పనులకు వెళ్ళుతున్నారు. నిమ్నజాతివారు విద్యాధికులు కావడంతో పాటు రేడియోలు, టెలివిజన్లు, వార్తపత్రికలు, సినిమాలు మొదలైన వైజ్ఞానికి ప్రచార సాధానాల ప్రభావానికి బాగా లోనుకావడం వల్ల వారి విశ్వాసాల్లో అపరిమితంగా మార్పు వచ్చింది. జానపదులకు శాంతి సౌఖ్యాలను చేకూర్చేవారు ఎవరో కాదు, వారు నమ్మిన గ్రామదేవతలే. అలాంటి వారి చరిత్ర సంస్కృతి నాగరికతలో ఎంతో నిగూడర్థం దాగి ఉన్నది.

విషయదాతలు :

1. ఏర్పుల మారయ్య
2. ఏర్పుల సంజీవ - గటం కుండ (మోసేవాడు)
3. బొజ్జ మత్తయ్య - కసరు గంప(మోసేవాడు)
4. కందుకూరి రామచంద్రుడు - కథ చెప్పేవాడు
5. ఇసరం భిక్షమయ్య . తలపండు (మోసేవాడు)

ఉపయుక్త గ్రంథాలు :

1. తెలుగు వారి జానపద కళరూపాలు- మిక్కిలినేని రాధాకృష్ణ
2. గ్రామదేవతల జాతర - పొన్నా లీలావతమ్మ
3. జానపద సాహిత్యంలో గ్రామదేవతలు - డా॥ బుక్కా గంగిరెడ్డి

BHAVAVEENA
Vol. 18, Issue. 2, February 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

తెలుగులో బ్లాగులు – ప్రాముఖ్యత

– జి. స్వామి, పరిశోధక విద్యార్థి, ఉస్మానియా విశ్వవిద్యాలయం, ఓరియంటల్ విభాగం.

భారతదేశంలో సమాచార వ్యవస్థ గత రెండు మూడు దశాబ్దాలుగా చాలా వేగంగా విస్తరించిందని చెప్పవచ్చు. ఈ సమాచార వ్యవస్థలో మొబైలు ఫోన్లు, ఇంటర్నెట్ కూడా అంతర్భాగంగా ఉండి తమదైన శైలిలో ఈ అభివృద్ధిలో భాగం పంచుకున్నాయి. నేడు ఇంటర్నెట్ అందుబాటులో లేని ప్రాంతం దేశంలో లేదు అని చెప్పడం అతిశయోక్తి కాదు.

ఇంటర్ నెట్ మన ఇంట్లో వుంటే సమస్త విజ్ఞాన భాండాగారం మన ఇంట్లో ఉన్నట్టే ఒక అడుగు ప్రయాణంలో ఉండే ఈ విజ్ఞాన భాండాగారం (కంప్యూటర్ పెట్టె) లో మనం ప్రపంచంలో ఏ వింత కాంచాలన్నా కాంచవచ్చు. భూగోళం చివరన ఉన్న వ్యక్తికయినా సమాచారాన్ని ఇవ్వవచ్చు. అందుకోవచ్చు. ఫలితంగా దేశాల మధ్య రాష్ట్రాల మధ్య సరిహద్దులు చెల్లా చెదురయ్యాయి. దూరప్రాంతాలు దగ్గరయ్యాయి. ప్రపంచమే ఓ చిన్న గ్రామంలా మారి భూతలస్వర్గంగా భాసిస్తోంది.

ఇంటర్ నెట్ అనేది ప్రపంచ వ్యాప్తంగా కలుపబడిన ప్రసార అల్లిక వ్యవస్థ. ఈ వ్యవస్థ వివిధ రకాలైన కంప్యూటర్ల మధ్య కలుపబడిన కొన్ని లక్షల వ్యక్తులకు సేవలందిస్తుంది. ఈ ఇంటర్ నెట్ అనేది వివిధ రకాల కప్యూటర్ ఆపరేటింగ్ సిస్టమ్ ల మధ్య కూడా సమ స్వయం కుదిర్చి సమాచారాన్ని బట్వాడా చేస్తుంది.

విశ్వవ్యాప్తమైన ఈ ఇంటర్ నెట్ లో మీ ప్రోగ్రామ్ లోని సమాచారాన్ని ప్రపంచంలోని ఏ మారుమూల ప్రదేశానికైనా ఇంటర్ నెట్ కనెక్షన్ ఉన్న మరొక కంప్యూటర్ కు సమాచారాన్ని పంపిణి చేయవచ్చు. ఈ ఇంటర్ నెట్ కనెక్షన్ ద్వారా ఒక్కటేమిటి దేశాల సరిహద్దులు, ఆటలు, వార్తాపత్రికలు, క్లాస్ రూం పాఠాలు, జోకులు, పాటలు, సినిమా, వీడియో ఇలా చెప్పుకుంటూ పోతే అసలు ఇంటర్ నెట్ లేనివి ఏమిటా అని వెదకాలి. ఇంటర్ నెట్ గురించి సంక్షిప్తంగా చెప్పుకోవాలంటే ఇంటర్ నెట్ ను విశ్వంతో పోలిస్తే అందులో ఉన్న చిన్న చిన్న నక్షత్రల లాంటివి మన కంప్యూటర్ లు. అందుకే ఇంటర్ నెట్ ఈజ్ దా నెట్ వర్క్ ఆప్ దా నెట్ వర్స్ అంటారు.

ఇంటర్నెట్ చరిత్ర 1950 లో ఆరంభమైన నెట్ వర్కింగ్ లతో పాటే ఆరంభమైంది అని చెప్పవచ్చు. 1950 లో ఆరంభమైన ఈ కంప్యూటర్ల అనుసంధానం ఆ కంప్యూటర్ల మధ్య సమాచార వినిమయానికి అవకాశాన్ని కల్పించింది. 1990 నాటికి ఇలా అనుసంధానమైన కంప్యూటర్ల సంఖ్య విస్త్రృతంగా పెరిగిపోవడంతో సమాచార వినమయం కూడా చాలా పెద్ద ఎత్తున జరిగింది. దీనితో ఎలక్ట్రానిక్ మొయిల్, మెసేజింగ్, ఇంటర్నెట్ ఫోన్ వీడియో కాల్స్, ఫోరంలు, బ్లాగులు, సోషల్ నెట్ వర్కులు, ఆన్ లైన్ షాపింగ్ల వంటి సేవలతో ఇంటర్నెట్ విశ్వవ్యాప్తంగా సంస్కృతి, వ్యాపారాలపైన తనదైన ప్రభావాన్ని చూపే స్థాయికి ఎదిగింది.

ఇంటర్నెట్ ఆసియా ఖండంలోకి 1980లలో ప్రవేశించింది. 1990 నాటికి ఇంటర్నెట్ సౌకర్యం ఆసియా ఖండంలోని దాదాపు అన్ని దేశాలలో అందుబాటులోకి వచ్చింది. ఇంటర్నెట్ ను వినియోగించుకోవడం తొలుత కాస్త క్లిష్టం అనిపించినా, తర్వాతి కాలంలో కంప్యూటర్ రంగంలో వచ్చిన మార్పులు ఈ సేవలను వినియోగించుకోవడాన్ని సులభతరం చేశాయి.

బ్లాగ్ అంటే ఆన్ లైన్ డైరీ అని నిర్వచించుకోవచ్చు. Web - log అనే రెండు ఆంగ్ల పదాల కలయిక నుండి పుట్టిన పదమే బ్లాగ్. డిసెంబర్17,1997 న జాన్ బర్గర్ అనే ఆయన మొదటిసారిగా ఈ పదాన్ని ఉపయోగిం

చాడు. 1999 లో పీటర్ మెర్హోల్జ్ అనే వ్యక్తి Web logని సరదాగా విడగొట్టి We blog అని తన బ్లాగ్ లో పొందు పరిచారు, బ్లాగ్ అనేది Weblogకి పొట్టి పదంగాను, దాని క్రియగాను భావించారు, క్రమేణా Weకి blog అనే పేరు స్థిరపడింది. ఔవఎ అనే పదానికి నిఘంటు అర్థం సాలెగూడు అయినప్పటికీ ఆఅర్థం మరుగునపడి అంతర్జాలం అనే అర్థం ప్రాచుర్యం లోకి వచ్చింది. log అంటే రోజువారీ వ్యాపారపు లెక్కలు. అయితే ఈ అర్థం కూడా పోయి రోజువారి, తేదిలవారీగా దినచర్యల్ని అంతర్జాలంలోని బ్లాగులు ప్రచురించుకోవడం అనే అర్థమే నేడు కనబడుతుంది. ఆంగ్లంలోని blog అనే ఆంగ్ల పదాన్ని యధాతథంగా తెలుగులోనికి తెచ్చుకుని ఆ పదాన్నే మనమూ వాడుతున్నాం.

బ్లాగుల్లో వ్యాసాలు, సలహాలు, విమర్శలు, వైద్యం, సాంకేతికం, చరిత్ర, హాస్యం, ఛాయాచిత్రాలు, సమీక్షలు, సాహిత్యం ఇలా అన్ని అంశాలను చేర్చుకుంటూ ముందుకు పోవటం మనం గమనించవచ్చు. మనం ఒకసారి రాసిన విషయాన్ని ప్రచురిస్తే దాన్ని టపా అని పిలుస్తా. అంటే బ్లాగు రచయిత ఈ టపా ద్వారా పాఠకుల్ని పలకరిస్తాడు.

ఇంకా చెప్పాలంటే ఇది అంతర్జాల దినచర్య పుస్తకం అని చెప్పుకోవచ్చు. డైరీలో రాసుకునే విషయాలకి నియమ నిబంధనలు ఉండవు. అంటే మనసులో నుండి వచ్చే ప్రతిమాటని డైరీలో రాసుకుంటాము. డైరీ పూర్తిగ వ్యక్తిగతమైనది. అది అందరికి ప్రదర్శనగా ఉంచలేము. బ్లాగు కూడా డైరీ వంటిదే అయినా అది అంతర్జాలంలో ప్రచురించాక బ్లాగ్ పాఠకులందరికీ దాన్ని చూసే అవకాశం కలుగుతుంది.(అందువల్ల బ్లాగు రచయిత ఈ విషయాన్ని దృష్టిలో వుంచుకుని బ్లాగు టపాలను రాయడంలో జాగ్రత్త వహించాల్సి ఉంటుంది. పూర్తిగా వ్యక్తిగత విషయాలను అశ్లీల, సామాజిక, వ్యతిరేకాంశాలను బ్లాగుల్లో ప్రచురించ కుండా ఉంటే మంచిది.)

ఒక బ్లాగులో ఎన్నో రకాలైన అంశాలను టపాలుగ ప్రచురించవచ్చు. బ్లాగు టపాలను ప్రతిరోజు రాయాలన్న నియమ నిబంధనలేమీ ఉండవు. వ్యక్తిగత బ్లాగులు రాసేవాళ్లకి లేదా తమ బ్లాగుల్ని తాము ఎంచుకున్న పాఠకులకి మాత్రమే కన్పించేలా చేసుకునే సౌలభ్యం కూడా ఈ బ్లాగుల్లో ఉంటుంది.

బ్లాగులలో చర్చలు, వాదోపవాదాలు జరుగుతూ ఉంటాయి. అందువల్ల పాఠకుడు కూడా ఇంకొకరి బ్లాగుల్లో తమ అభిప్రాయాలను పంచుకునే అవకాశం కూడా ఉంటుంది. ఒకరకంగా చెప్పాలంటే బ్లాగు కూడా ఒక వెబ్ సైట్ వంటిదే. ఈ బ్లాగులన్నీ ఉచితంగా ఏర్పాటు చేసుకునే వీలుంది. బ్లాగు ఒక మీడియాలాగ పని చేస్తుంది. ఇప్పుడు మనకు అందుబాటులో ఉన్న టి.వి. రేడియో, న్యూస్ పేపర్ వంటి మాధ్యమాలు ప్రజలకి ఎంత వరకు అందుబాటులో ఉన్నాయో మనకు తెలి సిందే. వారు ఒక వార్తను ప్రకటించిన తర్వాత ఒక పౌరుడు తన అభిప్రాయాన్ని తెలియ జేయడానికి అవకాశం ఉండదు. వారికి మన అభిప్రాయాన్ని తెలియజేసినా వారు వెంటనే ప్రచురించే అవకాశం ఉండదు. ఒకవేళ మీడియా వారు పౌరుని అభిప్రాయాన్ని తిరిగి ప్రచురించేలోగ ఆ సమస్య, దేశ రాజకీయాలు వెంటవెంటనే మారిపోతూ ఉంటాయి. టి.వీ ల వంటి వాటిలో వారికి అందు బాటులో ఉన్న ప్రజలతో మాత్రమే చర్చలు నిర్వహించి అభిప్రాయ సేకరణలు చేస్తారు.

అయితే బ్లాగుల్లో మాత్రం ఒక టపా ప్రకటించిన వెంటనే దాన్ని అంతర్జాలం లోకి ప్రసారం చేసే అగ్రిగేటర్లు ఉన్నాయి. ఉదా : మాలిక, కూడలి, జల్లెడ, హారం. అత్యంత వేగవంతమైన ఈ వ్యవస్థ వల్ల బ్లాగు త్వరగా ప్రచురించటం చేత అందరికీ అందుబాటులోకి వస్తుంది. బ్లాగుని చదివిన పాఠకులు ఆ సమస్యలపై గాని లేదా దాని మీద అభిప్రాయం గాని వెంటనే తెలియజేసే అవకాశం బ్లాగులోకే ఉంటుంది. దానివల్ల ఆ అంశం మీద పాఠకులు ఎంతమందైనా స్పందించి తమ

విభిన్నమైన అభిప్రాయాలను చెప్పటం వల్ల ఆలోచనాత్మక మైన చర్చలు జరిగే అవకాశం ఉంటుంది. ఈ పరిణామా లను మనం పరిశీలిస్తే ఇతర మాధ్యమాల కన్నా బ్లాగు సందేశం త్వరగా ప్రజల్లోకి వెళుతుంది. ప్రజల అభి ప్రాయాలను కూడా అంత తొందరగా తెలుసు కోగలుగు తారు.

అయితే బ్లాగు పుట్టకముందు అంతర్జాలంలో చర్చావేదికలు ఉండేవి. ఆ చర్చా వేదికలన్నీ ఒక వెబ్ సైట్ లో నిర్వహించేవారు. ఒక చర్చనీయాంశాన్ని చెప్పిన తరువాత పాఠకుల అభిప్రాయాలన్నీ దానికింద వస్తుండేవి. 1983 -84 ప్రాంతంలో bren E red man అనే వ్యక్తి mod bar పేరుతో ఒక సంగ్రాహకగూడు ప్రారం భించాడు. ఇతని సైట్లలో టపా అయిన అభిప్రాయాల క్లుప్తీకరణలు ఆ సంగ్రహకగూటిలో ప్రదర్శితమయ్యేవి. ఇతర గూళ్లకి లంకెలు ఉండటం వల్ల మూడ్ బార్ ని మనం ప్రపంచంలోనే తొట్టతొలి బ్లాగుగ పరిగణించవచ్చు. కాని అది ఎనిమిది నెలలకు 8 మించి కొనసాగలేదు. బ్రయన్ గారి సంగ్రహక గూడు మొట్టమొదటి బ్లాగు అయినప్పటికి దాని సంగతి బ్లాగర్లు ఎవరికీ తెలియదు. మన ఆధునిక బ్లాగులు పరిమాణం చెందినది మాత్రం 1990లలో.

విస్తారంగా ప్రాచుర్యం పొందిన ఆన్ లైన్ డైరీల నుంచి జనం వాటిల్లో తమ వ్యక్తిగత జీవితాల గురించి రాసే వాళ్ళు. Journalists Journalers, Escribi tionists అని అలాంటి వారికి రకరకాల పేర్లుండేవి. బ్లాగు టపాల్ని అప్ డేట్స్ అనేవారు. కొన్ని సాలెగూళ్ళలో ఔట్ఫుట్ అశీష అనే బొత్తాము ఉండేది. ఇందులో సదరు సాలెగూటి నిర్వాహకుల అభిప్రాయాలు తేదీలతో సహా ప్రచురిత మయ్యేవి. వాటిల్లో ఇప్పటి బ్లాగుల్లా వ్యాఖ్యా సౌకర్యం ఉండేది కాదు. కాని సైటు కంతా కలిపి ప్రధానపుట లో అతిథి పంక్తులు అని ఒకటుండేది. అందులో సందర్శ కులు తమ అభిప్రాయాలు రాయొచ్చు. ఇవికాక కేవలం వార్తాహరగూలళు కొన్నుండేవి. వాటిల్లో Matt Druge స్థాపించిన Drudge Report, ఇంకా Institute for public Accuracy వారి సాలెగూటిలో ఆ రోజుల్లో టపా అయిన సంక్షిప్త వార్తకథనాలు ప్రముఖమైనవి. అలాగే ఎఱఎవ అనే ఆయన తన సాలెగూటిలో తరచుగా రాసిన వార్తా వ్యాఖ్యాలు కూడా బ్లాగుల నిర్వచనానికి లోబడేవే.

2004లో బ్లాగులు అంతర్జాలంలో ప్రముఖ పాత్రను వహించాయి. వార్తా సంస్థలు, రాజకీయ వార్తల కోసం ఇతర విషయాలను సర్వే చేయటం కోసం జనాభి ప్రాయాన్ని తెలుసుకోవటం కోసం బ్లాగుల్ని ఉపయోగించ సాగారు. బ్లాగుల్ని నిర్వహించుకోవడానికి, సృష్టించు కోవడానికి అనేక సంస్థలు బ్లాగర్లకి అవకాశాలు కల్పిం చాయి. "బ్లాగులకు సామాన్యంగా ఉండే రెండంశాలు బ్లాగ్చక్రాలు, వ్యాఖ్యాలు. బ్లాగ్ రోల్స్ అంటే ఒక బ్లాగ్ నుండి లింకులు ఇచ్చిన బ్లాగుల జాబితా తన బ్లాగుకు దగ్గర సంబంధం కలిగిఉన్న బ్లాగులకు లింక్ లు ఇవ్వడం ద్వారా బ్లాగరు తన బ్లాగ్ ఒక సందర్భాన్ని సృష్టిస్తారు. ఈ లింకుల ద్వారా ఒక బ్లాగు ఎన్నిసార్లు ఉదహరించబడిందో లెక్కవేస్తారు. బ్లాగర్లు వ్యాఖ్యలను చాలా కీలకమైనదిగా భావిస్తారు. దీనివల్ల బ్లాగుల సత్తాను తెలుసుకునే అవకాశం ఉంటుంది.

బ్లాగులు వర్గీకరణ :

వ్యక్తిగతం :

బ్లాగు అంటే ఆన్ లైన్ డైరీ లేదా జర్నల్ అని వ్యవ హారంలో ఉంది. సరళమైన భాషలో రచనానుభవం లేనివారు కూడా తమ దైనందిన జీవన సరళిని వారి కవిత్వాన్ని లేదా కథలను లేదా లోకాభిరామాయణాన్ని ముచ్చట్లను ఈ బ్లాగులో రాసుకుంటారు. దీనిలో వ్యాఖ్యల రూపంలో పాఠకులు కూడా తమ అనుభవా లను రాస్తుంటారు. కాలేజి విద్యార్థులు, ఉద్యోగులు వారికున్న మనస్పర్థలను, కోపాలను, తాపాలను ఇతరు లపై ప్రదర్శించటానికి ఈ బ్లాగులు బాగా ఉప యోగపడు తున్నాయి.

ఆలోచనాత్మకం :

పైన చెప్పుకున్న వ్యక్తిగత బ్లాగులు బ్లాగర్ల జీవితంలోని సంఘటనలకు సంబంధించి నవై ఉంటాయి. అయితే ఇందులో ఏదైనా ఒక సామాజిక అంశంపైన గాని, వార్తలలోని ప్రముఖ విషయం మీద గాని బ్లాగరు తన ఆలోచనలను విమర్శను రాస్తాడు. ఈ విషయాలపై పాఠకుడికి కూడా ఆలోచన పుట్టిస్తాడు. ఇందులో కేవలం రాజకీయ అంశాలే కానక్కరలేదు. ఆధ్యాత్మిక, సినిమా రంగం, సాహిత్య సంగీత పరమైన అంశాలేవైనా కావొచ్చు. బ్లాగులు ప్రత్యేకంగా ఉన్నట్లుగా మనకు గోచరిస్తాయి.

మిత్రబ్లాగు :

ఒకే అంశం మీద ఒకే అభిప్రాయం కలిగిన వారు ఒకే బ్లాగును నిర్వహిస్తారు. వీటిని మిత్రబ్లాగులు అంటారు. దీనిలో చిన్న చిన్న టపాలు రాస్తారు. ఒకరి కేంట ఎక్కువ మంది ఈ బ్లాగును రాయటం వల్ల తరచుగా టపాలు కన్పిస్తుంటాయి. ఈ బ్లాగు రచయిత తన బ్లాగును తన స్నేహితుల బ్లాగులతో అనుసంధానించ గలిగే వీలు కల్పిస్తారు.

విషయాత్మకం :

ఒక ప్రత్యేకమైన విషయంపైన రాసే బ్లాగులను విషయాత్మక బ్లాగులు అంటారు. ఉదా: గూగుల్ బ్లాగులను చెప్పుకోవచ్చు. గూగుల్ కు సంబంధించిన వార్తలు మాత్రమే ఇందులో ఉంటాయి. సాంకేతికపరమైన అంశాలను మాత్రమే రాసే బ్లాగులు కూడా విషయాత్మక బ్లాగులు అవుతాయి.

వార్తలు :

కొన్ని బ్లాగులు వార్తలను అందిస్తూ ఉంటాయి. వాటిలో రాజకీయమైన, దేశానికి సంబంధించిన, క్రీడలకు సంబంధించిన సంగీతానికి సంబంధించిన వార్తలను ఈ బ్లాగుల్లో మనమూ చూడవచ్చు.

సంయుక్తం :

ఒక విషయం గురించి ఒకే బ్లాగులో ఒకరికంటే ఎక్కువ మంది కాని లేదా ఎవరైనా రాసే బ్లాగులన సంయుక్త బ్లాగులు అని అంటారు.

రాజకీయ బ్లాగులు :

రాజకీయ బ్లాగులు బ్లాగుల్లో ఎక్కువగా కనిపిస్తాయి. రచయితకు ఆసక్తిగా ఉన్న ఏ అంశానైనా ఈ బ్లాగుల్లో రాస్తారు. వార్తల వెబ్ సైట్ లోని వార్తలకు లింకులిచ్చి వాటి మీద తమ అభిప్రాయాలను వార్తల పక్షపాతధోరణిని విమర్శిస్తూ రాస్తారు.

చట్టపరమైనవి :

న్యాయ, చట్టపరమైన విషయాలను చర్చించే బ్లాగులను చట్టపరమైన బ్లాగులు అంటారు.

డైరక్టరీ బ్లాగులు :

రకరకాల వెబ్ సైట్ల వివరాలను వర్గీకరించి క్రమ పద్ధతితో అమర్చిన బ్లాగులు, వార్తలకు సంబంధించిన బ్లాగులు కూడా ఈ బ్లాగుల కిందికి వస్తాయి.

ప్రసారమాధ్యమాల బ్లాగులు :

ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియాలలో వార్తల్ని ప్రసారం చేసేటప్పుడు ఏమైనా పొరపాటుగ చెప్పినా, చూపినా ప్రజల నుండి వ్యతిరేకత వ్యక్తమవుతుంది. అప్పుడు కొన్ని బ్లాగులు ఈ మీడియాకి అండగా ఉండే బ్లాగుల్లో సహకారమైన రచనల్ని అందిస్తుంటారు. లేదా వారు ఆ వార్తలను ఎందుకు అలా చూపించవలిసి వచ్చిందో వాటి వెనుక ఉన్న పరిస్థితులను వివరిస్తూ ఉంటారు. కొంతమంది బ్లాగర్లు ప్రసారమాధ్యమాలు చేసే తప్పులను ఎత్తి చూపిస్తూ టపాలు రాస్తుంటారు.

వ్యాపార సంస్థల బ్లాగులు :

వ్యాపార సంస్థలు తమ అధికారిక బ్లాగులు ప్రచురిస్తూ వారి వ్యాపారాభివృద్ధి కి బాటలు వేసుకుంటారు. అనేక విశ్వవిద్యాలయాలు, సంస్థలు తమ సమాచారాన్ని తెలియజేయుట కొరకు ఈ బ్లాగులను ఉపయోగిస్తున్నారు.

సలహా :

చాలా బ్లాగులు రకరకాల సమస్యలపై సలహాలు సూచనల్ని అందిస్తుంటారు.

మతపరమైనవి :

ఈ బ్లాగుల్లో మతపరమైన ఆధ్యాత్మిక సలహాలు, శ్లోకాలు మంత్రాలు, మత గ్రంథాలు, మతపరమైన విశ్లేషణలు చర్చిస్తూ ఉంటారు.

ఫార్మేట్లు :

ఇవి ప్రత్యేకమైన ఫార్మాట్లను కలిగి ఉంటాయి. అంటే బొమ్మల బ్లాగులు, వీడియో బ్లాగులు, కార్టున్ బ్లాగులు మొదలైనవి.

ఆడియో బ్లాగులు :

ఇవి 2000 సంవత్సరాల నుండి బాగా అభివృద్ధి చెందాయి. సినిమా పాటలు, సంగీతం లేదా వ్యక్తిగతంగా పడుకున్న పాటలు ఉంటాయి.

ఫోటోగ్రఫి :

డిజిటల్ కెమెరాలు, మొబైల్ కెమెరాల ద్వారా తీసిన ఫోటోలను ఈ బ్లాగుల్లో ప్రదర్శిస్తారు. వీటిల్లో రకరకాల అంశాలకు చెందిన అంశాలుంటాయి.

వీడియో :

జనవరి 2005 న మొదటి వీడియో బ్లాగు సృష్టించ బడింది. దీనితో వీడియో బ్లాగింగ్ బాగా వ్యాప్తిలోకి వచ్చింది.

పిల్లల బ్లాగులు :

చిన్న పిల్లలకోసం కథలు, పాటలు, హస్తకళలు, వైజ్ఞానిక విషయాలు మొదలైనవి ఉంటాయి.

సైన్స్ బ్లాగులు :

విశ్వ రహస్యాలు, భౌగోళిక, శాస్త్రీయ విజ్ఞానం ఈ బ్లాగుల్లో కనిపిస్తాయి.

వంటల బ్లాగులు :

తెలుగు వంటలతో పాటు ఇతర ప్రాంతాల వారి వంటలను కూడా పరిచయం చేసే బ్లాగులు.

హస్త కళలు :

పెయింటింగ్, కుట్లు, అల్లికలు, వంటి హస్త కళలకి సంబంధించినవన్నీ ఇందులో ఉంటాయి.

ప్రాంతీయవాదపు బ్లాగులు :

ప్రస్తుత దేశ, రాష్ట్ర, రాజకీయ పరిణామాలకు, ప్రాంతీయవాదుల మనోభావాలకు అద్దంపుడుతూ రాస్తున్న బ్లాగులివి.

సాహిత్య బ్లాగులు :

కథలు, కవితలు, సాహిత్య వ్యాసాలు, పద్యాల రచయితల జీవిత విశేషాలను పొందుపరిచే బ్లాగులివి.

తెలుగు పాటల సాహిత్యం :

తెలుగు సినిమా, జనపదం, ఆధాత్మిక పాటల సాహిత్యం ఇందులో ఉంటాయి.

BHAVAVEENA
Vol. 18, Issue. 2, February 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

కావ్యేతిహాసాలు – ఉపదేశం

- కె. వసంతరాజు, తెలుగు భాషోపధ్యాయులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, దిగ్వాల్, సంగారెడ్డి జిల్లా.

సాహిత్యము నిరంతరము ప్రవహించు స్రవంతి. అది విశ్వజనీన మైనది. మానవహృదయము ఏ శుభ ముహూర్తమున రసార్ద్రమయ్యెనో ఆ క్షణమున సాహితీలత చిగురించినది. ఆ సాహిత్యలత ''అనాది కాలము నుండియు, నవనవోన్మేషవికాసములో వెలుగొందుచు, నిత్య నూతనపరిమళభరితమైన కావ్యపుష్పముల నొసంగుచు సహృదయు లకు సర్వేంద్రియ సంతర్పణ మాచరించుచున్నది. బ్రహ్మపదార్థము ఎట్లు అనిర్వచ నీయమో అట్లే సాహిత్యముగూర్చి నిర్వచింపబూనుట అసాధ్యము. నిర్వహింపబూనినను, ససాకల్యముగ వివరింప నెవ్వరికిని తరము కాదు. ప్రాచీన కాలము నుండి సాహిత్యము కావ్యపర్యాయవాచక ముగ వాడబడు చున్నది. కావ్యలక్షణములనుగూర్చి తెలుపు శాస్త్రమునకు అలంకార శాస్త్రమనియు, సాహిత్య శాస్త్రమనియు సంస్కృతమున వ్యవహారము కలదు. ప్రాచీన సంస్కృ తాలంకారిక శేఖరులు సాహిత్యపదమును ఇట్లు నిర్వచించిరి. భామహాదులు ''శబ్దార్థసహితాకావ్యం'' సహితములగు శబ్దార్థములు. కావ్యము అని చెప్పిరి.

భారతీయ సాహిత్యంలో రామాయణ, భారతాలను కావ్యేతిహాసాలంటారు. ఇతిహాసమంటే ఈవిధంగా జరిగిందని వ్యుత్పత్యర్థం. రామాయణ, భారత కథలు మనదేశంలో నిజంగా జరిగాయని ఒక విశ్వాసం. అందుకు తగిన చారిత్రక సాక్ష్యాధారాలు కూడా చూపేవారు లేక పోలేదు. వేదోపనిషత్సాహిత్యం తరువాత భారతదేశంలో వెలసిన ఆదికావ్యం రామాయణం. రామాయణం తరువాత అంతటి ప్రాశస్త్యాన్ని పొందినది మహాభారతం. రామాయణం భారతదేశంలోని ఒక కుటుంబవ్యవస్థకు అద్దం పడితే మహాభారతం ఒక భారతీయ సమాజానికి, పాలనా వ్యవస్థకు రాజ్యాధిపత్యానికి దర్పణం.

నన్నయాది పూర్వాంధ మహాకవీశ్వరులందరును కావ్యోప దేశ మహత్వమును బహుధా ప్ర స్తుతించిరి. నన్నయభట్టు తెనుంగునన్ మహాభారత సంహితా రచన బంధురుడయ్యె జగద్ధితంబుగన్

ఆంధ్ర శబ్ద చింతామణిలో ''విశ్వశ్రేయః కావ్యమ్''. ఈ బమ్మెర పోత రాజొకడు భాగవతంబు జగద్ధితంబుగన్' అనువి ఉప దేశ ప్రాధాన్యమును సూచించుచున్నవి. కావ్యములు ప్రధానముగ రసానంద ప్రదములు గావలె ననియు, ఉపదేశము వ్యంగ్యముగా కాంతాసమ్మితముగా చేయవలెనని గమనింపవలెను. భారతీయులు ఉభయ లోకములకు సమ ప్రాధాన్య మొసంగిరి. ధర్మమార్గా వలంబమే మానవులకు శ్రీరామ రక్ష. దానిని ఉల్లంఘిం చుటకు ఎంత మాత్రము వీలు లేదు. ఏమాత్రము అవకాశము ఇచ్చినను ప్రజలు అధర్మపరులగుదురను భయముతో ''కావ్యాలాపాంశ్చ వర్జయేత్'' అను స్మృతి వాక్యము కలిగినది. అనగా కావ్యములు చదువ రాదు. దీనిలో పరమార్థము గుర్తించుట అత్యవసరము. భారతీ యులు సనాతన కాలము నుండియు. ఏ వ్యాపారము చేసినను చతుర్వర్ధ వ్యుత్పత్తి దృష్టిలో నుంచికొని చేయుట ఉత్తమ సంప్రదాయము.

సామాన్యముగ కావ్యములు శృంగార వర్ణనలతో నిండియుండి దానిని పఠించిన ప్రజలు, కాంతలకు దాసులై, మోక్షమునకు దూరస్థులగుదురను భయముతో ఈ విధి వాక్యము పుట్టియుండును. వేదశాస్త్ర పురాణములు అవశ్య పఠనీయములు. దుర్నీతి బోధ కములు, సంఘ మును తప్పుదారి పట్టించునవి, కామోద్రేకము రెచ్చగొట్టు కావ్యములు చదువరాదని ఈ వాక్యము నకు అర్థము చెప్పనగును. ఈ కోవకు చెందినవి తారాశశాంక విజయము, అహల్యా సంక్రందనము వంటి

కావ్యములు. ధర్మోపదేశ సమన్వితములు, భారతీయ విజ్ఞాన సర్వస్వములు. రసానంద నిష్యందములైన రామాయణ భారతాది కావ్యములు ప్రాతఃస్మరణీయ ములు అని భావము.

''కావ్యాలాంశ్చ వర్షయేత్'' ఈ విధి వాక్యమును మనసులో ఉంచుకొని విద్యానాథ మహాకవి ప్రతాప రుద్రీయమున చర్చించి సిద్ధాంతము చేసియున్నాడు. ''యత పునరుత్తమ పురుష చరితంనని బద్ధ్యతే తత్కావ్యం పరిత్యాజ్య మేవ, తద్విషయాచ స్మృతిః, కావ్యాలాపాంశ్చ వర్జయేత్ '' (తాప రుద్రీయము). అనగా ఉత్తమ పురుష చరితను చింపని కావ్యము పరిత్యజింపదగినదని, కేవల మానంద యాత్ర ప్రయోజనముగా రూపొందింపబడిన కావ్యా లాపము వంపదగినదని విద్యానాథుని అభిప్రాయము ఉత్తమ పురుష చరిత్రము ఎల్ల పుడును ధర్మబద్ధమే. ఉత్తమ పురుష చరిత్రచిత్రమే కావ్యమున పరోక్ష ధర్మసందేశము. అసలు ఉత్తమమానవుడు కాకుండా ఉత్తమకవి కానేరడు. గ్రీసు దేశములోని కవులు, కళాభిజ్ఞులు కళలసహాయమున గ్రీసు దేశములోని పౌరులను ఉత్తమపౌరులుగా తీర్చిదిద్దిన విషయము జగద్విదితము. ఆంగ్లేయుల సాహిత్యమును, విమర్శను పరిశీలించినచో కవిత్వ ప్రధాన ప్రయోజనము అనందమే అని చెప్పు వర్గ మొకటియు, ఆనందోప దేశములు రెండును. ఉండవలెనని చెప్పు వర్గము మరొకటియు కలవని తెలియుచున్నది.

కావ్య ప్రయోజనము, ఆనందము, ఉప దేశము ఉండవలెనని చెప్పు వర్గము పాశ్చాతులలోకూడ అధిక సంఖ్యాకులు కలరు. ప్రపంచ మహాకవిగా ప్రఖ్యాతి పొందిన షేక్స్ పియరు మహాకవి ''మిడ్ సమ్మర్ నైట్ డ్రీమ్'', ''Mid Summer Nights Dream'' అను నాటకములో నాయికా నాయకులు ''Theseus, Hippolyta'' కవియొక్క దివ్యభావనాశక్తి మహత్త్వమును బహుధా ప్రస్తుతింప జేసెను.

Sir Philip Sidneyμs Defence of Poesy అను గ్రంథములో వేదాంతులు, శాస్త్రజ్ఞులు, చరిత్రజ్ఞులకంటే కవి ప్రజల నందరిని ఆకర్షించు విధమున ఉపదేశము చేసి ప్రజలకు ఉత్తమమార్గ సంపన్నులు తీర్చిదిద్దునని తెలిపియున్నారు. రొమాంటిక్ కవీశ్వరులలో అగ్రేసరుడైన పె.ల్లీ మహాకవి, కవి యొక్క అత్యున్నతమైన స్థానమును తన గ్రంథమున బహుధా ప్రస్తుతించెను. కవులు ఎన్నుకొనబడని శాసనకర్తలు. ఉత్తమపురుషులైన కవీశ్వరులు కవితో తపస్సు చేసి రచించిన సద్భావరత్న గ్రథితమే కావ్యము. కవిత మానవుని హృదయమును విశాల మొనర్చి ప్రకృతి గతమైన ఆనంద సీమలకు గొనిపోయి, అతని మానసమున అప్రయత్నముగ ఉదాత్త చిత్త సంస్కారము సమకూర్చునని తెలిపియున్నాడు.

ఆంగ్లేయ విమర్శకులలో ఋషితుల్యుడగు మాత్యు ఆర్నాల్డు MatthewArnold కావ్యమునకు సందేశము నకుగల సంబంధమును సోపపతికముగా నిరూపించి యున్నాడు. మానవుని పై కావ్యము కలిగించు ప్రభావము ఇంతింత అనరానిది. మానవ జీవితములో అత్యంత ప్రధానమైనది ధర్మము. కావ్యము అవశ్యముగ ధర్మబోధ చేయవలెను. నీతిని ఉల్లంఘించినకవిత మానవుని జీవితమును ఉల్లంఘించినట్టిదే. నైతికభావమును ఉపేక్షించిన కవిత మానవజీవితమును ఉల్లంఘించి నట్లే.

కవితయనగా జీవిత తత్త్వ వ్యాఖ్యానమే. కవియొక్క విశిష్యము జీవితమునకు సంబంధించిన సర్వవిషయము లను తనశక్తి మంతమైన, సుందరమైన భావములతో మేళవించి జీవనము ఎట్లుసాగించ వలెనో చెప్పు దాని పైననే ఆధారపడియున్నది. ఈ మహామహుడు కావ్య మనకు ధర్మోపదేశము నకుకల సన్నిహితమైన సంబంధమును నొక్కి చెప్పియున్నాడు. ఎమర్సను కవితక్క వైశిష్ట్యము సహృదయులపై కలిగించు చిత్త సంస్కారమును పురస్కరించుకొనియే నిర్ణయింపబడునని తెలిపియున్నాడు. ఈ మహానుభావులెల్లరు కావ్యమునకు

నీతిబోధకుకల అవినాభావసంబంధమును తెలిపి యున్నారు. పాక్ ప్రతీచి విద్వాంసుల అభి ప్రాయములను పరిశీలించినచో ఈ క్రిందివిధముగా సిద్ధాంతము చేయవచ్చును. కావ్య రామణీయకమునకు భంగముకాని విధమున కావ్య ములోధర్మోపదేశము మేళవించవలెను. సూక్ష్మముగా పరిశీలించినచో అనందోప దేశములు రెండును ఒక నాణెముయొక్క రెండుభాగములని చెప్పవచ్చును. సంస్కృతాలంకారికులు ధ్వని ప్రధానమైన కావ్యమును ఉత్తమకావ్యమని నిర్దేశించియున్నారు. ధ్వనియనగా నేమి ? ధర్మమే ధ్వనింపవలెను.

కావ్యములు ప్రాచీన కాలమునుండియు విశ్వ శ్రేయమునకు సాధనములుగ నున్నవి. కావ్య ప్రయో జనములలో ఉప దేశము ఒకటి. దుర్నీ బోధకములగు కావ్యములు కవులు వ్రాయకూడదు. అవి ప్రజలు చదువకూడదు. కవికి సామాజిక బాధ్యతకలదు. కవులు ఉత్తమ ధర్మోపదేశాత్మకము లైన కావ్యములు రచించి, పరోక్షముగ సంఘ శ్రేయమునకు తోడ్పడవలెను. సత్కవులు కావ్యములందు నీతిధర్మము లను సరసముగా చిత్రించి ప్రజలను ధర్మప్రవణ హృదయులుగా చేయు టయే కర్తవ్యము.

వేదకాలమునుండియు కవికి ఉత్తమోత్తమ స్థాన మొసంగబడినది. కవిశబ్దము ఓంప్రథమముగా పరమాత్మనరముగ వాడబడినది. ఆ పదము క్రమక్రమ ముగ పరమాత్మ సాత్కారము పొందిన ఋషు లకు వాడబడినది. సాకద్దషలైన వైదిక ఋషులు, కవులు. వారు రచించిన కావ్యములు ఉపనిషత్తులు. ఆద్యులగు వైదిక కవులును, లౌకికులగు వాల్మీకి వ్యాసాదులును ఋషుల గుట చే దివ్యదృష్టితో లోకోత్తర వర్ణనాత్మకములైన రామా యణ భారత కావ్యములు రచించిరి. వేదములను దర్శిం చిన వారు నిర్మించినవారు ఋషులగుట చేతను లౌకిక కావ్యములు రచించిన వారు కూడ ఋషులగుట చేతను ఋషికానివాడు కావ్యము రచింపజలడు. దీనిని బట్టియే నానృషిః కురు తే కావ్యమ్' అను సుభాషితము కలిగినది.

వాల్మీకి మహర్షి , వ్యాసమహర్షి, భారతీయులను ధర్మవీరులుగ తీర్చి దిద్దు జగద్ధిత కాంతుతో, భారతీయ విజ్ఞానసర్వస్వములుగ రామాయణ భారతములను ప్రసాదించిరి. ఉదార చరిత్రులగు శ్రీరామ, ధర్మ జాది పాత్రలనుసృజించి, చిత్రించి మానవుల మనుగడలకు ఒజ్జబంతులుగా తీర్చిదిద్దిరి. ఈనాటికి శ్రీరాముడు, ధర్మజుడు, సీత, ద్రౌపది మొదలగువారే మానవాళికి మార్గదర్శకులు. భారతార్ణవమును మధించి ఎందరో మహానుభావులు, రత్నములను ఏరి ఆంధ్రభారతిని అలంకరించిరి.

భారతములో ధర్మరాజు, అర్జునుడు, కర్మాచరణము స్వధర్మముగా ననుష్టించిరి. వారికి ఫలా పేక్షదృష్టి లేదు. దుర్యోధనుడు తన కున్న ధనముతో తృప్తి పడక ధర్మజుని ఐశ్వర్య మంతయు అపహరించి లోప భూషితుడై మరణపర్యంతము దుష్కార్మాచరణము చేసి సోదరులతో, భార్యా పుత్ర లతో నామరూపములు లేకుండ నాశన మయ్యెను. ధర్మరాజు కర్మాచరణమునకు దుర్యోధనుని కర్మాచరణమునకు ఇంత భేదమున్నది. భగవద్గీత కర్మాచరణము చేయు విధమును చక్కగా నమన్వ యించినది. అది కర్మత్యాగము బోధింపలేదు. ఆద్యం తములందు కర్మావశ్యకమునే గీతాచార్యుడు ఉప దేశించియున్నాడు, మానవుడు మరణపర్యంతము సత్కర్మానుష్టానము చేయవలెనని నొక్కి చెప్పినది.

భారతం మానవ లౌకిక జీవన గమనాన్ని సుగమంచేసే ఒక వెలుగు బాట. ధర్మా ధర్మ విచక్షణ ఘట్టాలలో వేద వాదాలలో సమస్త జీవనాంశాలలో నిర్ణయించి చెప్పగల సామంతం భారతానికి ఉన్నది. అమహేతి కోనం తెలుగున అవతరించిన క్రమం చాలా విశిష్టమైనది. తెలుగువారి చరిత్రలో ఎప్పుడు ఏ అవసరం ఏర్పడిందో అప్పుడు పూర్వోక్త వాఙ్మయమహస్సు ఒక ఘట్టంలో ఋషియైన నన్నయగా (అంటే నారాయణునిగా) ఒక ఘట్టంలో శిల్పియైన తిక్కనగా (అంటే కవిబ్రహ్మగా) ఒక ఘట్టంలో సర్వమార్గేచ్ఛా విధాతృడైన ఎఱ్ఱనగా (అంటే

ప్రబంధ పరమేశ్వరునిగా అవతరించి జాతిని తరింప చేసింది. ఈ వరుస మారింది శ్రీవాణీ గిరిజాశ్చిరాయ దధతో. అన్న నన్నపార్యుని శ్లోకంలో ఆయన ఋషికాబట్టి వాచమరోథను ధావతి. అన్నట్లు కమం రూపొందించి బ్రహ్మావిష్ణుమహేశ్వరులుకాక విష్ణుబ్రహ్మమహేశ్వరులు అవతరించి తెలుగు జాతిని తమ సాహిత్య మహస్సుచేత పునీతం చేశారు. అవైదిక మతాల ప్రాబల్యం అతిశయించి ఆర్షధర్మదీపం కొట్టు మిట్టాడుతున్న వేళ చంద్రవంశ సంభూతుడైన రాజరాజనరేంద్రుని కోరిక మేరకు నన్నయ్య తన భారత రచనద్వారా ఆర్షతేజాన్ని నలు దెసలా ప్రసరింపజేశాడు. శైవ వైష్ణవాది భేదాలు చిల్లర చిల్లర ధర్మాధర్మవాదాలు పెట్రేగి సమాజం ఛిన్నాభిన్న మవుతున్న స్థితిలో తిక్కన ధర్మాద్వైత శంఖారావం వినిపించాడు. పరిపాలకుల అనైక్యతతో బాటు తురుష్కుల దండయాత్ర లలో దేశం నవసిపోతున్నవేళ ఎఱ్ఱన అర్షధర్మ ప్రవచనం చేశాడు.

కవిత్రయం వారు భారత రచనలద్వారా సమాజానికి ఎంతో సేవ చేశారు. ప్రాచీనకవులు భారతాది రచనల ద్వారా నాటి సమాజానికి అవసరమైన సందేశాన్ని అందించారు. వారు అనువదించిన గ్రంథాలు కామాన పరిస్థితులకు అతీతంగా ఒక్కొకసారి తమనాటి సమాజాన్ని చిత్రించారు.

ఏ కాలంలోనైన సమాజానికి అతీతంగాను, అవసరాలను గుర్తించకుండాను సాహిత్యం ప్రవర్తిల్లదు. కాదా అంటే దేశకాలమానపరిస్థితులు సమస్యలు ప్రమాణాలు మారుతుంటవి. అందుచేత తత్కాలోచిత సామాజిక దృక్పథాన్ని ప్రతిపాదించిన పూర్వకవులకి సామజిక స్పహలేదు అనడం సబబుకాదు. సమాజస్వరూపము. స్పహనిరంతరం పరిణామశీలములు, అందుచేత మరొక సారి గట్టిగా చెబుతున్నాను, పూర్వర్వాచీనకవిసత్తము లందరూ సమాజాన్ని దర్శించి, స్పృశించి, విమర్శించి, విశ్లేషించి తత్కాలావసర సందేశాన్ని ప్రసాదించారు.

శరణంబని వచ్చిన భీకరశత్రువునయిన ప్రీతి గావగవలయున్ కరుణా పరులతె అంగీది యిరవొగ సరిగావు దీనికే ధర్మంబుల్ అన్నమహాద్భుత మానవతా దృక్పథాన్ని అవలంబించిన రాజనీతి వేత్త ధర్మజుడు. దుర్యోధనుని ఓదార్చి పంపిన సందర్భం చావగొట్టి చెవులూ మూసిన వైనం.

ఎన్నడు నిట్టి సాహసము లింకనొ నర్పకు మయ్య దుర్జనుం
డన్నున సాహక్రియల యందు గడంగి నశించు గావునన్
గ్రన్నన తమ్ములం దొరలగైకొని యిమ్ముల బొమ్ము వీటికిన్
సన్నుత దీని కొండొక విషాదము బొందకుమీ మనంబున్॥

ఇలాంటి అఘాయిత్యాలు ఇంకెప్పుడూ చెయ్యను. దుర్మార్గుడు ఇలాంటి పనులు చేసి నశిస్తాడు. మేము రక్షించాము కనుక బ్రతికి బయట పడ్డావు. తమ్ముళ్లనీ సేనానాయకులనీ తీసుకుని (అందరూ పదిలంగా ఉన్నారేమో లెక్క చూచుకుని) తిరుగు ప్రయాణం కట్ట ఊరికే దుఃఖించకు, ఏడిస్తే ఏం లాభం. ఇలాంటి పనులు ఇకముందు చెయ్యకుండా ఉండు - అని చెప్పినట్టు. ఇలా ఎన్నో రసభావపూర్వక నాటికీయోచిత పాత్రోన్మీల నాత్మక సందర్భాలు ఎర్రయగారు ఒక్క ఘోషయాత్రలోనే కాదు అరణ్య పర్వమంతటా పరచి పెట్టారు. ప్రత్యేకం యీమట్టంలో శ్రీనాథుడు మెచ్చుకున్న సూక్తినైచిత్రి అటు నీతికీ రాజనీతికీ లోకరీతికీ పాత్రమనస్తత్వ రీతికీ అన్వయంభాసిస్తుంది.

మానవుని ప్రవర్తనను చక్కదిద్దుటకు చెప్పబడిన యొక యాప్త వాక్యమును సూక్తి లేక సుభాషితమని యందురు. సుభాషితము, సూక్తి యనునవి పర్యాయ పదములు సుభాషితములన్నిసంఘములలో నుండును. వీని యందు భక్తి, వేదాంతము తత్త్వము, సమాజ రాజకీయములు మున్నగు వానికి సంబంధించిన

శ్రేయోదాయకమైన ప్రబోధకము లుండును. ఒకే భావమును ప్రకటించు, సుభాషితము ఒక్కొక్కటి ఒక్కొక్క విధముగా వివరించును.

ఇవి సత్యమును ప్రకటించుచు విషయము శాసించు నట్లుండును. ఇవి రాజశాసనముల వలె నుండుటచే వీనిని ప్రభు సమ్మితము లనదగును. వీనియందు విషయము కడు నిర్దుష్టముగను, నిర్దిష్టముగను ఉండి అభిధా లక్షణాశ్రయమై యుండుటచే విషయమును పాఠకుల గుండెలకు హత్తుకొనునట్లు చెప్పవచ్చును. ఇది సూక్తుల ప్రధాన లక్షణమై యున్నది. ఈ సూక్తులు లోకములోని ధర్మములకు నిర్వచన రూపమునను, మరి కొన్ని వ్యాఖ్యాన రూపమున నుండును. కొన్ని సూక్తులలో సామెతలు, జాతీయములు కూడ ఉండును. కావ్యము లందు ప్రయుక్తమగు సూక్తులు ప్రకరణాంతరమున కూడ, స్వతంత్ర భావప్రకటన కలిగియుండును. సుభాషితములు తనంత తాను సందేశము లందీయ గల సామర్థ్యము కలిగి యుండును. పూర్వ గ్రంథము లను, లోకానుభవమును ఆదర్శముగా జేసికొని సూక్తులు సర్వజనహితకరముగా ప్రజల యొక్క ప్రవర్తనను చక్క దిద్దునట్లుగా రచించబడినవి. ఇవి జనుల సాంఘిక తాత్విక జీవనములందు మార్గదర్శకములై యొప్పారు చున్నవి. మరియు ప్రజలకు వివేకమును, విజ్ఞానమును కూర్చగల సమర్థత కలిగియున్నవి.

సూక్తులు, సుభాషితములు సమాజ శ్రేయస్సును కాంక్షించు సుగుణోప దేశములు మాత్రమే. వీని యొక్క నిర్వహణ కవియొక్క యభిరుచి పైనను, కావ్యము యొక్క స్వరూపము పైనను ఆధారపడియున్నది. ద్రౌపది సత్య భామతో పతివ్రతా ధర్మమును వివరించుచు హితవు నుపదేశించిన తీరును చూడుడు.

చం॥ చం తివిరి మురారి నీకు గడు తీపుగ జెప్పిన
పలు గల్గినం
గువలయ నేత్ర నీమనసు గూడిన వారికి నైన
నెప్పు జె
స్పవలదు దాననొండొక నెపంబు ఘటింతు
రెఱింగిరేని నీ
సవతులు కృష్ణబుద్ధి విరసంబగు నీదేన తత్
ప్రయుక్తిచేన్.

కృష్ణుడు చెప్పిన యే మాట యైన యితరులకు చెప్పవలదనియు, తోటి సవతులకు తెలిసిన కృష్ణుని బుద్ధి విరసంబగుననియు సత్యభామతో ద్రౌపది హితము పల్కినది. మనసు నెఱిగిన వారి కైనను, ఏమాట చెప్ప వలదని యిచ్చట సుభాషితము. దాని వలన ననర్థము వాటిల్లునని హెచ్చరించినది. ఎఱ్ఱన యీ ఘట్టమును సహజముగా చిత్రించినాడు.

ఇంకొక సుభాషితము ద్రౌపది కోటికాస్యునికి చెప్పినది గమనింపుడు. పాండవులరణ్య వాసము చేయుచున్నపుడు సైంధవుడు ద్రౌపదిని జూచి ఈ కమలాస్య నాకు హృదయేశ్వరి యైన, త్రిలోక రాజ్యము చేకుఱు నేలినట్లు వికసిల్లు నేయని దురాశజెంది వయస్కుడైన కోటికాస్యుని రాయబారము పంపగా వానితో ద్రౌపది

తే॥గీ॥ అన్న యిచ్చట నేనొంటి యున్న దాన
నీ విచటి కేగు దెంచుట నీతియగునె ?
సుతవతిని ధర్మవతి నన్ను నితరకాంత
గాదలచి పెక్కులు వల్కఉగాదు నీకు

వివాహిత యందును, పుత్రవతియగు స్త్రీ యెడల దుశ్చింతన చేయదగదని సూచించినది ద్రౌపది. ఇంతటి ప్రమాద స్థితిలో కూడ తన గౌరవము కాపాడుకొనుటకు ప్రయత్నించుచునే మరి యొక వంక తన గృహిణీ ధర్మమును మరువక నిర్వర్తించినది.ధర్మవ్యాధుడు కౌశికు నకు నెన్నో యుపదేశంబులు చేసినాడు. ప్రవచనములు పల్కినాడు. ఈ క్రింది పద్యము చూడుడు.

భూతహితంబుగా పలుకు బొంకును సత్య
ఫలంబునిచ్చు,
ద్భూత భయాప్పదంబగు ప్రభూతపు సత్యము
బొంకునట్లు ప్రా

ణాతురుడైనచో బరిణయంబున యందును బల్కుబొంకు స
త్యాతిశయంబ యండ్రు మహితాత్మక యిట్టివి ధర్మ సూక్ష్ములే

ప్రాణులకు హితముగా పల్కునట్టి బొంకు మాటైనను సత్యమగును ప్రాణులకు భయము కల్పించే మంచి మాటైనను నది యసత్యమగును. ప్రాణము నిల్పుట లోను, వివాహములలోను పలికిన యసత్యమును సత్యముగా ఫలించునని ధర్మవ్యాధుని ద్వారా కౌశికునకు చెప్పించినాడు ఎఱ్ఱన మహాకవి.

సూర్యుడు బ్రాహ్మణ వేషంబున వచ్చి కర్ణునికిట్లు హితంబు చెప్పెను. ఇంద్రుడు మాయా బ్రాహ్మణుని రూపమున వచ్చుననియు కవచమును కుండలములను నడుగుననియు చెప్పి, వాటి నీయ వలదని కర్ణునితో హితము పల్కెను. అప్పుడు కర్ణుడు చెప్పిన మాటలు చూడుడి.

ఆ॥వె॥ కీర్తి విడువజాల కీర్తితో మెలగంగ
చావు వచ్చెనేని చత్తుగాని
జగము లోన నెల్ల పడికంటె చావు మే
లవగ బరగు మాట యనఘ వినవె.

కర్ణుడు సూర్యునితో యింకా యెన్నో హితవాక్యంబులను చెప్పినాడు. కీర్తి పుణ్యగతినిచ్చుననియు, కీర్తి తల్లి వలె కాపాడుననియు, కీర్తి యాయుష్యమును, సంపదనిచ్చుననియు, వచించెను. దుష్కీర్తి యన్ని విధముల చేటని వివరించెను.

కీర్తియ యిచ్చు పుణ్యగతి గీర్తియ తల్లియుబోలె బ్రోచు, స
త్కీర్తియ యాయువున్ సిరియు గీర్తి విహీమడు చూశవంబు
మ్కీర్తికు నెల్ల చేటులుమ గిట్టి హరించు ననండె తొల్లి భ
కార్తి హరుండు నా బరగు నంబుజ సూతి జగద్ధితంబుగన్

ధర్మరాజు యక్షుని ప్రశ్నలకు సమాధానమిచ్చుచూ యెన్నో నీతి ప్రవచనము చెప్పినాడు. సూర్యుని నడుపున దెవరు?

ఆ దేవుని యస్తమయమున నేని? సూర్యుని కాధారమేమి?' యని అడుగగా, దానికి జవాబులు. సూర్యుని నడుపువాడు బ్రహ్మము. దేవతలు సూర్యుని కొలిచి తిరుగుదురు. ధర్మువుచే నస్తమించును. సూర్యుని కాధారము సత్యమే' - యని ధర్మరాజు సమాధాన మిచ్చెను. ఈ విధముగా యెన్నో ప్రశ్నలకు ధర్మరాజు యక్షునికి సమాధానములిచ్చి సంతృప్తిపరచెను. మనుజుడు దేనిని పరిత్యజించిన సర్వజన ప్రియుడును, నిశ్శోకుండును. నర్థవంతుడును, సుఖియును నగునని యడుగగా ధర్మజుండిట్లనియెను.

తే॥గీ॥ సర్వజన సమ్మతుండగు గర్వముడిని
క్రోధ మడచి శోకమునకు కొలువుగాడు
వినవె యర్థాఢ్యుడగు లోభ మొనర విడిచి
తృష్ణ వర్ణించి సౌఖ్యంబు తెరువు గాంచు.

గర్వము విడనాడి జనప్రియునిగను, క్రోధమును వీడి శోకరహితునిగాను, లోభమును పరిత్యజించి ధనాఢ్యునిగాను, తృష్ణను త్యజించి సౌఖ్యవంతునిగను మనుజుడు రూపుదిద్దుకొనునని యాధ్యాత్మిక పరమైన సమాధానములను ధర్మరాజు. నోట చెప్పించినాడు ఎఱ్ఱన కవీశ్వరుడు.

నీతిశాస్త్రమును సమగ్రముగా తెలిసికొనినవాడు ఎఱ్ఱన. విష్ణుమహిమ కృతఘ్నుడనుభవించు నరకము. యథా రాజా తథా ప్రజాః'' యను విషయముల నెన్నింటినో ప్రవచించిన గురూత్తముడు ఎఱ్ఱనకవి. సూక్తి సుభగత్వమును చక్కగా తెలియజేసినాడు ఎఱ్ఱన. తన కవిత్వముద్వారా ప్రజలకు నీతిమార్గముల నందించిన గణనీయుడు ఎఱ్ఱనధీనిధి. బాలురు సుభాషితములు తప్పక నేర్చుకోవలెనని ధ్వనింప జేసినవాడీకవి. నన్నయ తిక్కనలవలెనే బహుపురాణ ధర్మశాస్త్రములను క్షుణ్ణముగా నేర్చినవాడు యెఱ్ఱన. కనుకనే యాతని సుభాషితములు ప్రజలలో నిలచిపోయినవి, జనరంజకములైనవి.

BHAVAVEENA
Vol. 18, Issue. 2, February 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253

భావ వీణ

UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

నమస్తే తెలంగాణ పత్రిక వైవిధ్యం

- పి. సిద్ధయ్య, లెక్చరర్, శ్రీ చైతన్య జూనియర్ & డిగ్రీ కళాశాల, చేవెళ్ళ.

తెలుగులో ప్రచురితమౌతున్న దినపత్రికలు సీమాంధ్ర ప్రాంతీయుల యాజమాన్యాలలో ఉండడం వల్ల తెలంగాణా సంబంధించిన వాస్తవాలకు స్థానం లేకుండా పోయిందని, తెలంగాణా వార్తలు వాటిలో ప్రచురింపబడ్డా వాస్తవాలు వక్రీకరింపబడుతున్నాయని, ఆ కారణంగా తెలంగాణావాదాన్ని వినిపించే దినపత్రిక ఎంతో అవసరం అని భావించి ఆరంభింపబడిన దినపత్రిక నమస్తే తెలంగాణా. 6 జూన్ 2011న ఆరంభింపబడిన ఈ దినపత్రిక ప్రధాన కార్యాలయం, ప్రధాన ప్రచురణ హైదరాబాదు నుంచి జరుగుతున్నా, తెలంగాణాలోని 7 జిల్లాల నుంచీ ప్రచురింప బడుతోంది.

ఈ నమస్తే తెలంగాణా పత్రిక తెలంగాణా వాదాన్ని సమర్థించడం, తెలంగాణా సంస్కృతిని నేటి తరానికి పరిచయం చెయ్యడం అనే సదాశయాలతో అరంభమైంది. ఇప్పటి వరకు తెలుగులో వచ్చిన, వస్తున్న అన్ని దిన, వార, మాస పత్రికలు ప్రామాణిక భాషనే పాటిస్తున్నాయి. నమస్తే తెలంగాణా పత్రిక తెలంగాణా భాషా సంస్కృతులకు పెద్ద పీట వేస్తున్న కారణంగా ఇందులో ప్రామాణిక భాషా ప్రయోగంతో పాటే తెలంగాణాలో ప్రయోగంలో ఉన్న తెలుగు ప్రాంతీయ యాసను కూడా ప్రోత్సహిస్తున్నది. ఫలితంగా ఈ పత్రికలో ప్రమాణిక, యాస భాషల కలగలుపు కనిపిస్తుంది.

ఇది దీని వల్ల ఒకదాని ప్రభావం మరోదానిపై పడుతున్నది. ఈ అంశాన్ని అధ్యయనం చెయ్యడమే ఈ వ్యాస లక్ష్యం.

గత ముప్పై సంవత్సరాలుగా దినపత్రికల రూపు రేఖాదులలో ఎన్నో మార్పులు రాసాగాయి. ముఖ్యమైన వార్తా కథనంతో పాటు పాఠకుల్ని ఆకర్షించడానికి అనేక అంశాలతో కూడిన ఎన్నెన్నో శీర్షికలు, దినపత్రికైనా సరే, చదివే పాఠకుల్లోని వివిధ తరగతుల్ని దృష్టిలో ఉంచుకొని దాన్ని ఎన్నో విభాగాల కింద తీర్చడం ఆరంభమైంది. వార్తా కథనానికై వాడే భాషకూ, ఈ ప్రత్యేకాంశాలకు వాడే భాషకూ చాలా తేడా కనిపిస్తుంది. మొదటిది టెలిప్రింటర్ మీద చకచకా, తనది కాని భాషలో వస్తున్న వార్తను వెంటవెంటనే తనదైన పత్రికాభాషలోనికి అనువదించుకోగలిగిన చాతుర్యాన్ని కోరుతుంది, ఆలస్యాన్ని ఏమాత్రమూ సహించదు. అక్కడ తన భాషలో సరియైన పదం దొరకడం

లేదే అని పండితుల సంప్రదింపులకూ, నిఘంటువుల పరామర్శకూ పరిగెత్తే తీరిక దొరకదు. ఆ క్షణాన బుఱ్ఱకు తట్టిన పదమే ఒక అమూల్య రత్నం లాంటిది. అటువంటి పదాలను ఎన్నిటినో వార్తాహరుడు సృజించుకోవలసిన చాతుర్యం అవసరం.

ఉదాహరణకు ఎవరైనా ప్రముఖ వ్యక్తి చనిపోతే, ఫలాన ముఖ్యమంత్రి గారో, గవర్నరు గారో విచారం వ్యక్తం చేశారు అని వెనకటి రోజుల్లో వార్త ఉండేది. ముఖ్యమంత్రి గారు ''దిగ్భ్రమ చెందారు. దిగ్భ్రాంతిని పొందారు, దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. అనే వాక్యాలు ఇటీవల కనిపిస్తున్నాయి. ఆ రకంగా కేవలం చావుకు అనుసంధించి ముద్రవేయడం కనిపిస్తుంది. ఏ ఒక పత్రికకు సంబంధించిన విలేకరికో ఈ పదాన్ని ఈ అర్థంలో కట్టిపడేసే ఈనాడు అన్ని పత్రికలకూ ఆ వాడుక ఆమోదయోగ్యమైనట్లుగా కనిపిస్తుంది. ఇట్ల ఎన్నో పదాలు వింత వింత సన్నివేశాలలో విశిష్టార్థాలలో, పత్రికల ద్వారానే ఊపిరి పోసుకున్నాయి. అనగా పత్రికల భాష ఆధునికీకరణం చెందడం ముఖ్యంగా ఇటువంటి నవ్య కల్పనల ద్వారానే. ఈనాడు తెలుగు పత్రికల భాషలో అంత్యప్రాస, అనుప్రాసాదికాలు; అలంకారికత ప్రముఖంగానే కనిపిస్తున్నాయి. ఇటువంటి కవిత్వాంశం పత్రికాభాషకు ముఖ్యం కాదని ఎందరన్నా, పాత్రికేయులెవరూ దాన్ని

లక్ష్య పెడుతున్నట్లు లేదు. నిజానికి అటువంటి లక్షణం లేకపోతే పత్రికవైపు పాఠకులు కన్నెత్తి చూడని విధంగా తెలుగు పాఠకులను తయారుచేస్తున్నా రనిపిస్తుంది. ఆధునీకరణకు అంశమూ ప్రాణమైనదే. అట్లాగే అనువాదం పత్రికల్లోని వార్తా కథనానికి ప్రాణమైనందువలన, అనువాద విధానాలమీద పరిశోధకుడు విశ్లేషణాత్మకమైన వివరణను ఇవ్వడం ప్రశంసనీయం.

తెలంగాణ ప్రజానీకం కరదీపిక, 'నమస్తే తెలంగాణ' దినపత్రిక ప్రారంభోత్సవం సోమవారం జూన్6, 2011 రవీంద్రభారతిలో జరిగింది. ఉదయం పదకొండు గంటలకు తెలంగాణ అమరవీరుల కుటుంబాల చేతుల మీదుగా జరిగే ఈ కార్యక్రమానికి అతిరథ మహారథులు హజరుకానున్నారు. అమరుడు శ్రీకాంతాచారి మాతృమూర్తి శంకరమ్మ, అమరుడు ఇషాన్‌రెడ్డి తల్లిదండ్రులు, పట్లోల్ల సరస్వతి ఇంద్రసేనారెడ్డి, అమరుడు పోలీసు కిష్టయ్య భార్య పద్మవతి, వరంగల్ రైతు ఫణికర మల్లయ్య పత్రికను ప్రారంభించారు. తెలంగాణ ఉద్యమసారధి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు తెలంగాణ ఉద్యమ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్, ప్రముఖ విద్యావేత్త చుక్కా రామయ్య, తెలంగాణ జేఏసీ ఛైర్మన్ కోదండరామ్, ప్రజాకవి, గాయకుడు తెలంగాణ ఉద్యమ నాయకుడు గద్దర్, పౌరహక్కుల ఉద్యమకారుడు ప్రొ. హరిగోపాల్, తెలంగాణ ఉద్యోగ సంఘాల జేఏసీ ఛైర్మన్ స్వామిగౌడన, సీనియర్ జర్నలిస్టు, ఆంధ్రప్రభ మాజీ సంపాదకులు పొత్తూరి వెంకటేశ్వరరావు, హెచ్.ఎం.టివి సీఈవో, కవి. రచయిత నందిని సిద్ధారెడ్డి, ప్రముఖ విద్యావేత్త, తెలంగాణవాది మహబూబ్ ఆలింఖాన్ అతిథులుగా హజరవుతారు. వీరితో పాటు పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొని సందేశాలు ఇచ్చారు.

నమస్తే తెలంగాణ పత్రిక - వైవిధ్యం :

ఉద్యమం ప్రజల్లోకి వెళ్లింది :

విమలక్క - చెన్నారెడ్డి నుంచి ఇప్పటి వరకు అన్ని రాజకీయ పార్టీలు తెలంగాణ ఉద్యమాన్ని రాజకీయ లబ్ధికి వాడుకుంటున్నాయి. తమ స్వార్థానికి అనుకూలంగా విద్యార్థులను, మేధావులను, ఉద్యోగులను మలుచు కోవడంలో సఫలీకృతం అవుతున్నాయి. ఉద్యమం ప్రజల్లోకి వెళ్లింది. రాజకీయ పార్టీలు ఈ ఉద్యమాలను హైజాక్ చేయడానికి వ్యూహాలతో ముందుకు రాబోతున్నాయి. ఈ పార్టీలకు ఎన్నికలు వచ్చినప్పుడే ప్రజల అవసరం ఉంటుంది కనుక అప్పటి వరకు ప్రజలతో ఆడుకుంటాయి. తెలంగాణ కోసం రాలిపోయిన వందలాది మంది శవాలపై రాజకీయ పార్టీల నేతలు ఆస్తులు పెంచుకుంటున్నారే కానీ, సమస్య పరిష్కారానికి కృషి చేయడం లేదు. రాజకీయాలకు అతీతంగా విశాల ఐక్య ఉద్యమాలను నిర్వహించాలి. (న.తె 06-06-2011)

కాల్మొక్త.. బాంచన్ :

బాంచన్ కాల్మొక్త నా పెద్ద దిక్కు పోయిండు. నా కొడుకుని అన్నాలం జేసిండు. నాబిడ్డ ఎటుబోద్దో నా బతుకు ఇట్లయ్యి పోయింది.. అప్పు లోళ్లు సంపుక తింటుండ్రు.. మీ కాల్మొక్త బాంచన్ నన్ను ఎవలైనా ఆదుకోండ్రి. (న.తె 06-06-2011)

పలకరిస్తోంది నమస్తే తెలంగాణ :

నమస్తే తెలంగాణ ప్రారంభోత్సవ సంచికలతో తెలంగాణ వీఐపీలు ఫణికర మల్లయ్య. ఇషాన్ రెడ్డి తల్లి దండ్రులు పట్లోల్ల సరస్వతి, ఇంద్రసేనారెడ్డి, పోలీసు కిష్టయ్య కొడుకు, భార్య పద్మావతి, శ్రీకాంత చారి తల్లి శంకరమ్మ, తండ్రి వెంకటాచారి. చిత్రంలో తెలంగాణ ఉద్యమ రథసారథి కె. చంద్రశేఖరరావు తదితరులు.

ఈ రోజు తెలంగాణలో మరో మరపురాని రోజు. చరిత్ర సృష్టించే పత్రిక ప్రారంభమైన రోజిది. తెలంగాణ గడ్డమీది నుంచి చరిత్రను సృష్టించే, ఒక చరిత్రాత్మక పత్రిక ప్రారంభమయింది. అదే.."నమస్తే తెలంగాణ'. తెలంగాణ మట్టి బిడ్డల సాక్షిగా, అమరుల కుటుంబ సభ్యుల చేతుల మీదుగా ఈ పత్రిక ప్రజల చేతుల్లోకి వచ్చింది. సోమవారం హైదరాబాద్లో, తెలంగాణలోని మరో

ఆరు జిల్లా కేంద్రాల్లో ఘనంగా పత్రిక ఆవిష్కరణోత్సవాలు జరిగాయి. (న.తె 06-06-2011)

గుర్తులన్నీ గుర్తుకొస్తే గుండెలన్నీ కదిలిపాయె..

నమస్తే తెలంగాణ దినపత్రిక ప్రారంభ కార్యక్రమంలో అమరుల ప్రస్తావన వచ్చినప్పుడు కదిలిపోయిన కుటుంబ సభ్యులు. భావోద్వేగానికి గురైన తెలంగాణ ఉద్యమ సారథి కేసీఆర్.

- ప్రజలు పత్రికగా తీర్చిదిద్దండి తెలంగాణ ధర్మపోరాట మార్గదర్శకానికే పత్రిక
- రాష్ట్ర సాధన, పునర్నిర్మాణం లక్ష్యం 'నమస్తే తెలంగాణ' దినపత్రిక ఆవిష్కరణ సభలో కేసీఆర్ (న.తె 07-06-2011)

నమస్తే తెలంగాణకు శుభాకాంక్షలు..

- నమస్తే తెలంగాణ తెలుగు దినపత్రికను హైదరాబాద్తో పాటు మొత్తం ఏడు కేంద్రాల నుంచి ప్రారంభిస్తున్నందుకు అభినంద నలు, శుభాకాంక్షలు. - గవర్నర్ ఇఎస్ఎల్ నరసింహన్
- రాష్ట్రంలో నమస్తే తెలంగాణ' దిన పత్రిక వెలువడుతున్నందుకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ప్రజాస్వామ్యంలో పత్రికల పాత్ర అతి కీలకమైనది. పత్రికలు ప్రజాస్వామ్యానికి వెన్నెముకగా వ్యవహరిస్తాయి. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య ఒక వారధిలా వ్యవహరిస్తున్న పత్రికలు సామాజిక అభివృద్ధిపై ఎక్కువగా దృష్టి పెట్టినప్పుడే పాఠకుల మెప్పును పొందడానికి ఎక్కువ అవకాశం ఉంటుంది. ప్రభుత్వం మునుపెన్నడూ లేనివిధంగా రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి, అన్ని ప్రాంతాల, అన్ని వర్గాల అభివృద్ధికి పలు కార్యక్రమాలు, పథకాలు ప్రవేశ పెట్టి చిత్తశుద్ధితో అమలుచేస్తోంది. ఇటువంటి ప్రజాహిత కార్యక్రమాల సమాచారాన్ని ప్రజలకు చేరవేయడంలో మీ పత్రిక తన వంతు కృషి చేస్తుందని ఆశిస్తూ, మీ కృషి విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నాను. పత్రికారంగంలో ఉన్నత విలువలు, ఉదాత్త ప్రమాణాలు పాటిస్తూ ఈ దినపత్రిక విస్తృతస్థాయిలో అన్ని వర్గాల ఆదరాభిమానాలు చూరగొనగలదని ఆశిస్తున్నాను. -ముఖ్యమంత్రి కిరణ్కుమార్రెడ్డి
- నమస్తే తెలంగాణ తన చారిత్రక పాత్రను అవిశ్రాంతంగా కొనసాగించాలని నా ప్రగాఢ ఆకాంక్ష. నమస్తే తెలంగాణ యాజమాన్యానికి, సంపాదక వర్గానికి, పాత్రికేయ బృందానికి, శ్రామిక వర్గానికి ఈ శుభసందర్భంలో నా అభినందనలు.- డి.శ్రీనివాస్ (పీసీసీ అధ్యక్షుడు)
- తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపం నమస్తే తెలంగాణ. అణచివేతను, వివక్షను, సమర్థవంతంగా ప్రజల ముందుకు తీసుకరావడంలో నమస్తే తెలంగాణ కీలక భూమిక పోషించగలదని మా విశ్వాసం. - దేవీప్రసాద్ (తెలంగాణ ఎన్జీవో సంఘం ప్రధానకార్యదర్శి)
- తెలంగాణ ప్రజల ఇష్టాలను, బాధలను, త్యాగాలను వ్యక్తం చేయడానికి ఒక దినపత్రిక రావడం, మా అందరికీ సంతోషదాయకం. ప్రస్తుత పరిస్థితులలో పత్రికల పాత్ర చాలా ప్రధానమైనది. కాబట్టి ఈ క్లిష్ట సమయంలో 'నమస్తే తెలంగాణ' రావడం పీడిత ప్రజాకానికి ఆశాజ్యోతి. వచ్చే కాలాల్లో పత్రిక ప్రధానమైన పాత్ర వహించాలని మనసారా కోరుకుంటున్నా. -చుక్కారామయ్య (ప్రముఖ విద్యావేత్త)
- సీమాంధ్ర యాజమాన్య పత్రికలు ఉద్యమాన్ని మయచేసి చూపాయి. నమస్తే తెలంగాణ ఇలాంటి కుటిలరాతలను తలదన్ని నిజాలను నిగ్గు తేలుస్తుంది. సీమాంధ్ర పత్రికలకు దీటుగా వస్తున్న నమస్తే తెలంగాణ 54ఏళ్ల దుఖాన్ని, బాధను వెలికితీయాలని కోరుతున్నాం. తెలంగాణ భాష, యాస రాసి ఉద్యమానికి ఊపిరిగా నిలవాలని ఆశిస్తున్నాం. వలసవాద సామాజిక, ఆర్థిక, రాజకీయ,

సాంస్కృతిక ఆధిపత్యాన్ని నిలువరిస్తూ తెలంగాణ ఉద్యమాన్ని గర్భస్థం చేసుకుని బయటకు వస్తున్న ఆయుధం నమస్తే తెలంగాణకు స్వాగతం. -పిడమరి రవి, జగన్, బాలలక్ష్మి (ఓయూ జేఏసీ) (న.తె 07-06-2011)

ఉద్యమ కరదీపిక :

"సోమవారం రవీంద్రభారతిలో నమస్తే తెలంగాణ దిన పత్రిక తొలి సంచికను ఆవిష్కరిస్తున్న అమరుడు శ్రీకాంతాచారి తల్లిదండ్రులు, రైతు ఫణికర మల్లయ్య, అమర వీరుల బంధువులు, టీఆర్ఎస్ అధినేత కేసీఆర్, పత్రిక ఎడిటర్ అల్లం నారాయణ, ఎండీ దామోదర్ రావు, సీఈఓ కట్టా శేఖర్ రెడ్డి తదితరులు (న.తె 07-06-2011)

ఆత్మీయ సందేశాలు.. అభినందనలు :

తెలంగాణ ప్రజల వాణిని వినిపించే పవిత్ర లక్ష్యంతో 'నమస్తే తెలంగాణ' పత్రిక వెలువడుతున్నందుకు సంతోషం, సుప్రసిద్ధ రచయిత నిజాయితీపరులు అల్లం నారాయణగారి సంపాదకత్వంలో 'నమస్తే తెలం గాణ' ప్రజల అభిమాన పత్రికగా రాణిస్తుంది, విజయం సాధిస్తుంది. తెలంగాణ అచిర భవిష్యత్తులో ప్రత్యేక రాష్ట్రంగా అవతరిస్తుంది. తెలంగాణరాష్ట్రం అన్ని రంగాలలోనూ అభివృద్ధి చెందడానికి అపారమైన అవకాశాలున్నాయి. ప్రజల సర్వతోముఖాభివృద్ధి కృషిలో 'నమస్తే తెలంగాణ' ప్రధాన పాత్ర వహించాలని నా ఆకాంక్ష, సత్యనిష్టతో ప్రజా శ్రేయస్సే పరమ లక్ష్యంగా ప్రాంతం అభివృద్ధిని, దేశ ప్రమాణాలను దృష్టిలో పెట్టుకొని "నమస్తే తెలంగాణ కృషి చేయాలని, చేయగలదని ఆశిస్తున్నాను. నమస్తే తెలంగాణలో పని చేస్తున్న సిబ్బందికీ యావన్మందికీ, ప్రత్యేకించి సంపాదకులకు, ఇతర జర్నలిస్టు సోదరులకు అభినందనలు.

- పొత్తూరి వెంకటేశ్వరరావు, సీనియర్ జర్నలిస్టు.

శ్రీ అల్లం నారాయణ గారికి, నమస్కారం. మీ సంపాదకత్వంలో కొత్త దినపత్రిక 'నమస్తే తెలంగాణ' వెలువడుతున్నందుకు సంతోషం. దశాబ్దాలుగా పత్రికలలో కీలక బాధ్యతలు నిర్వహించిన మీ ఆధ్వర్యంలో పత్రిక ప్రజల ఆదరణాభిమానాలు పొందుతుంది అనడంలో నాకు ఎటువంటి సందేహమూ లేదు. వాస్తవాలను సేకరించి సరైన దృష్టికోణంలో నమర్పిస్తే వాటిని గ్రహించి సముచితమైన నిర్ణయాలు తీసుకునే వివేకం, సామర్థ్యం ప్రజలకు ఉన్నాయనే విశ్వాసం మీకూ, నాకూ ఉంది. ఈ విశ్వాలోసమే పత్రికను జయప్రదంగా నడిపిస్తుంది. విజయోస్తు !

- కె.రామచంద్రమూర్తి, చీఫ్ ఎడిటర్, హెచ్ఎంటీవీ

సీమాంధ్ర మీడియాపన్నీ వక్రీకరణలే :

సుదీర్ఘ తెలంగాణ ఉద్యమానికి ప్రత్యక్షసాక్షి ప్రొఫెసర్ జయశంకర్ ! సీమాంధ్రుల కుట్రలకు బలైన తొలితరం ఉదో కూడా ఆయనే. భూమి ఇక్కడి వనరులు. ఇక్కడి ఉద్యోగాలు, ఇక్కడ సంస్కృతి వలసవాదుల దోపిడీకి గురవుతుంటే, ఐదు దశాబాల క్రితమే తెలంగాణ సాధన కోసం కదనరంగంలోకి అడుగు వేసిన తొలి సినికుడు ! ఇప్పడు జయశంకర్ పేరు... తెలంగాణ ఉద్యమ బావుటా, ఆయన భావజాలంతో.. ఆయన చూసిన 'సిద్ధాంత' బాటలో తెలంగాణ చైతన్యవంతంగా పరుగులు పెడుతోంది. ఆయన తెలంగాణ సాధికారిక స్వరం, సమస్త తెలంగాణ ఉద్య మానికి పెద్ద దిక్కు...

'నమస్తే తెలంగాణ' ప్రారంభ సంచికకు ప్రత్యేకంగా ఇంటర్వ్యూ ఇచ్చారు, ఆ విశేషాలు...

- తెలంగాణ అస్తిత్వ ఆకాంక్ష అర్థం కాలేదు. ఇదంతా కుట్రపూరితం గానే జరిగింది నమస్తే తెలంగాణను జనం గుండెలకు హత్తుకుంటారు నమస్తే తెలంగాణతో ఇతర ప్రతికలూ పరిభా మార్చుకుంటాయి. తెలంగాణ రాజకీయ నాయకత్వంపై కూడా ఒత్తిడి పెరుగుతుంది. ఉద్యమానికి చోదకశక్తి కేసీఆరే. తెలంగాణ వాగ్గేయకారులది గొప్ప సేవ. శ్రీశ్రీకిచ్చిన గౌరవం దాశరథికి ఇవ్వలేదు రాజధానిలో అన్నింటికీ సీమాంధ్ర నేతల పేర్లేనా? నమస్తే తెలంగాణకు ప్రొఫెసర్ జయశంకర్ ప్రత్యేక ఇంటర్వూ (న.తె 07-06-2011)

నమస్తే తెలంగాణ దినపత్రికకు ప్రథమ వార్షికోత్సవ శుభాకాంక్షలు :

మన పత్రిక.. మన ఆత్మగౌరవం నినాదంతో వచ్చిన నాలుగున్నర కోట్ల తెలంగాణప్రజల ఆశాజ్యోతి.. అవినీతి అక్రమాలు, తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలను నిగ్గు తేలుస్తూ ఉద్యమానికి ఉన్నత స్థానానికి తీసుకెళ్లిన అక్షరకెరటం... తెలంగాణ తొలిదినపత్రిక నమస్తే తెలంగాణకు ప్రథమ వార్షికోత్సవ శుభాకాంక్షలు...

- శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గారు, శ్రీకోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి గారు (న.తె 06-06-2011)

ఏడాది ఆదరణకు నమస్తే :

ఒక సంకల్పానికి ఏడాది పూర్తి! నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని చాటే పతాకం రెపరెపలాడటం మొదలై అప్పుడే సంవత్సరం ! తెలంగాణ వాదం పత్రికల్లో కేవలం ఒక మార్కెట్ అంశంగా మారిపోయిన నేపథ్యంలో.. ఉద్యమంలోని సంచలన వార్తలకే సీమాంధ్ర పత్రికల్లో ప్రాధాన్యం ఉంటున్న సమయాన.. తెలంగాణలో జీవన విధ్వంసం అట్టడుగు పేజీల్లో కునారిల్లుతున్న తరుణాన.. యావత్ తెలంగాణ గొంతును వినిపించేందుకు ముందుకు వచ్చింది నమస్తే తెలంగాణ దిన పత్రిక ! ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని ఒక నిరంతర ప్రవంతిగా గుర్తిస్తూ గుర్తింపునిస్తూ తన

వంతు చేయూతను అందిస్తోంది. ఉద్యమానికి అక్షరాయుధాలను అందించే నాయకత్వ పాత్రను సగర్వంగా భుజానికెత్తుకుంది! ఈ ఏడాది కాలంలో మునుపెన్నడూ లేని తీరున.. ఉద్యమంలో మలుపులనే కాకుండా దశాబ్దాలుగా తెలంగాణ ప్రాంతం ఎదుర్కొంటున్న అన్యాయాలను మొదటి పేజీలకు తీసుకువచ్చింది! తెలంగాణ అద్భుతాలను ప్రపంచానికి చాటి చెప్పింది! తెలంగాణ ఆత్మగౌరవాన్ని సమున్నతంగా నిలబెట్టింది! తెలంగాణ గడ్డ వీరచరితను వీలైనప్పుడల్లా చాటుతూనే ఉంది! నడక మొదలు పెట్టిన నాలుగు రోజులకే.. హోంమంత్రి కార్యాలయం పైళ్ల దొంతరల్లో చిక్కుకుపోయిన శ్రీకృష్ణ కమిటీ బాగోతాన్ని బయటపెట్టింది! తెలంగాణ జల గోసను దోసిటపట్టింది! రాజధానిని చెరబట్టిన కబ్జాకోరుల గుట్టు రట్టు చేసింది! మెట్రో కుట్రలను నగ్నంగా నిలబెట్టింది! తెలంగాణ ఆకాంక్ష కోసం చనిపోయిన వీరుల కథలే కాదు.. వారి మరణాలు వారి వారి కుటుంబాల్లో రేపిన పెను మంటలనూ అక్షరీకరించింది! ఉద్యమానికి ప్రాణత్యాగాలు తగవని నిష్కారంగానే అయినా.. నిక్కంగా చెప్పింది! మన బొట్టును.. మన బోనాన్ని, మన షహరను "మన కళ్లతో చూస్తూ.. చూపిస్తూ.. నూటికి నూరుశాతం తెలంగాణ పుత్రికగా భాసిల్లుతూ.. ప్రజల హృదయాలను కొల్లగొట్టింది! ఇందుకు చేయూత నిచ్చినవారెందరో! ఇది మన పత్రికంటూ అక్కున చేర్చుకున్న పాఠకులు.. తొలి కాపీలను తమ ఊళ్లకు మేళతాళాల మధ్య ఆహ్వానించి సంబురం చేసుకున్న కార్మిక సోదరులు.. ఉద్యమానికి పత్రికను కరదీపికను చేసుకున్న ఉద్యోగులు.. ప్రత్యామ్నాయ గొంతుకు వెన్నుదన్నులిచ్చిన సరఫరాదారులు, ప్రకటనకర్తలు.. స్నేహితులు.. శ్రేయోభిలాషులు.. పత్రికాభిమానులు.. ఒక్కరా ఇద్దరా! కోకొల్లలు! తొలి వార్షికోత్సవం జరుపుకొంటున్న నమస్తే తెలంగాణ. వీరందరికీ శిరస్సు వంచి మనఃపూర్వక లక్షల అక్షరాభివందనలు తెలియజేస్తున్నది.

- సి ఎల్ రాజం, ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్, నమస్తే తెలంగాణ దినపత్రిక. (న.తె 06-06-2011)

తెలంగాణ ప్రాంతంలో వెలువడుతున్న పత్రికల్లో నమస్తే తెలంగాణ ఒక ప్రత్యేకతను సాధించింది. మాండలిక పదాలతో వెలువడుతున్న పత్రికల్లో నమస్తే తెలంగాణకు అగ్రస్థానం ముంది. ప్రస్తుత పరిస్థితులను బట్టిచూస్తే తెలంగాణ ప్రాంతంలో ఎక్కువ పాఠకులు మెచ్చిన పత్రికగా అగ్రస్థానం అందుకుంది.

BHAVAVEENA
Vol. 18, Issue. 2, February 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253

భావవీణ

UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

తెలుగు కథా వికాసంలో తెలంగాణ ప్రాంత కథకులు

– డా॥ పడాల జగన్నాథరావు, అసిస్టెంట్ ప్రొఫిసర్, తెలుగు విభాగం, గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, ఖైరతాబాద్, హైదరాబాద్.

అల్లం రాజయ్యతో పాటు తెలంగాణ నుంచి పోరాట కథనికను సుసంపన్నం చేసినవాళ్ళు సాహు, బి.యస్. రాములు, రఘోత్తమరెడ్డి, కాలువ మల్లయ్య, కె.రామ్మోహన్‌రాజు, ఉప్పల నరసింహం, సరిపల్లి కృష్ణారెడ్డి, తోట మహదేవ్, సి.హెచ్. మధు, సృజన్, చెరబండరాజు, నందిని సిద్ధారెడ్డి, పి.చంద్ లాంటి వాళ్ళెంతోమంది ఉన్నారు. విద్యాసాగర్, దేవరాజు మహరాజు, కాసుల ప్రతాప రెడ్డి లాంటి వాళ్ళు పట్టణ సంఘర్షణను చిత్రించారు. సాక్షి, జింబో కోర్టు కథానికల రచయితలుగా ప్రసిద్ధికెక్కారు. సింగిల్ కాన్సెప్ట్ కథానికలతో కె.వి.నరేందర్, వలస కథానికలతో జూకంటి జగన్నాతం ప్రసిద్ధులయ్యారు. తనకు ముందున్న రచయితల గ్రామీణ జీవితచిత్రణ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్తూ చక్కని కథానికలు రాస్తున్నాడు పెద్దింటి అశోక్‌కుమార్. దిగంబర సాహిత్యోద్యమ సారధులైన నిఖిలేశ్వర్, జ్వాలాముకి కవిత్వమే కాకుండా హైదరాబాద్ జీవితాల గూర్చి చక్కని కథానికలే రాశారు. ఇటీవలి కాలంలో తెలుగు సాహిత్యంలో తలెత్తిన మైనారిటీ వాద సాహిత్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్తూ చక్కని కథానికలు రాస్తున్నారు. స్కైబాబ, షాజహానా - స్త్రీవాద రచయిత్రిగానే కాకుండా తెలంగాణా మాండలికంలో కథానికలు రాస్తూ ముందుకు తీసుకెళ్తుంది.

గీతాంజలి, హృదయం నిండా తెలంగాణను నింపుకొని కథానికలు రాస్తున్నాడు శ్రీధర్ దేశ్‌పాండే. అడవి, ఊరులాంటి నవలలే కాకుండా ప్రకృతిపై చక్కని కథానికలు రాశాడు వసంతరావు దేశ్‌పాండే. సింగిడి కథానికలు రాసి డా॥బి.దామోదర్‌రావు, నిత్య గాయాలనది కథానికతతో బెజ్జారపు రవీందర్, వ్యాపార మిళితమై పోయిన బతుకులను చిత్రిస్తూ బెజ్జారపు వినోద్‌కుమార్, తెలంగాణా బతుకు వెతలను చిత్రిస్తూ బి.వి.యన్.స్వామి, బోధనం నర్సిరెడ్డి, పంజాల జగన్నాథం, డా॥పులిపాటి గురుస్వామి తమ సాహితీ ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నారు. అపారమైన ఆర్తితో దళిత కథానికలను సృష్టిస్తూ దార్ల రామచంద్ర, నల్లాల లక్ష్మీరాజం, అన్నవరం దేవేందర్ తమ సాహితీ ప్రస్తానాన్ని కొనసాగిస్తూనే ఉన్నారు. వీళ్ళే కాకుండా చెరబండరాజు, జాడి కథానికతో ప్రసిద్ధుడైన సందానంద శారద, చంద్ర, గంగుల నరసింహారెడ్డి, నలిమెల భాస్కర్, కలకోటి కిషన్‌రావు, కొక్కుల భాస్కర్, కొక్కుల పద్మావతి, అమరావతి, యెన్నెం ఉపేందర్, రేగులపాటి కిషన్‌రావు, ఎనుగంటివేణుగోపాల్, వనమాల చంద్రశేఖర్, అంబల్ల జనార్ధన్, గోగు శ్యామల, చొప్పదండి సుధాకర్, అఫ్సర్, గూడ అంజయ్య, భూపాల్, లోకేశ్వర్, జాజులగౌరి, జూపాక సుభద్ర లాంటివాళ్ళు అనేకమంది తెలంగాణ కథానికను ముందుకు తీసుకెళ్తున్నారు. తెలంగాణ కథానిక విశిష్టతను కాపాడుతున్నారు.

'అమ్మ'కు ముందు..-డా॥నలిమెల భాస్కర్: 'భగవంతుడంతటా ఉండకపోవడం వల్ల తల్లుల్ని సృష్టించాడు' జెవిష్ సామెత. నిజమే! తల్లి ప్రత్యక్ష దైవం. అందుకే మనమంతా మాతృదేవోభవ అంటున్నది. తల్లి ప్రాశస్త్యం అంతా యింతా కాదు. కుటుంబంలో, సమాజంలో, సాహిత్యంలో, జీవితంలో, ప్రపంచంలో ఎక్కడ చూసినా అమ్మ స్థానం నిరుపమానం. తమిళంలో 'తాయిల్ శిరందదు ఒకరు కోయిలుమ్ ఇల్లై' అని ఓ సామెత వుంది. దాని కర్థం 'తల్లిని మించిన కోవెల లేదు' అని. తెలుగు భాషలోనూ, ప్రపంచ భాషలన్నింటిలోను తల్లి గొప్పతనాన్ని వివరించే సామెతలు బోలెడున్నాయి. కారణం అమ్మకు ఆల్టర్నేటివ్ ఎవరూలేరు. మిత్రుడు కె.వి.నరేందర్ అమ్మను గురించీ, అమ్మతనం గురించీ, అమ్మగొప్పతనం గురించీ బాగా తెలిసినవారు కనుక ఇప్పుడు 'అమ్మ' పేరున ఓ కథా సంకలనం తీసుకొచ్చారు. ఒక ఉదాత్తమైన వస్తువును

గ్రహించి దాన్ని అనేక కోణాల్లో చూపడం అంత సులభం కాదు. ఇది ఉల్లేఖాలంకారం లాంటిది. అయితే కె.వి.నరేందర్ తనకేవీ అసాధ్యం కావలి నిరూపించారు. ఒకే యితివృత్తాన్ని కేంద్రంగా తీసుకొని అమ్మకు సంబంధించిన ఎన్నెన్నో వృత్తాలు గీసారిందులో.

మొదటి కథ 'అమ్మ'లో భార్య స్వార్థపరత్వం, తల్లి అమాయకత్వం చక్కగా ప్రస్ఫుటమయ్యాయి. రాజకీయాల్లోనూ (కొన్ని రంగాల్లో) స్త్రీలకు రిజర్వేషన్లు కల్పించారు. అయితే నిజానికి అధికారం భర్తలదే అయినప్పుడు మాతృత్వాన్ని నిలుపుకోవాడానిక్కూడా హక్కులేని స్త్రీమూర్తి పడే బాధకి అక్షర రూపం 'అవిశ్వాసం'. తల్లిని పంచుకుందాం అని కొడుకులు ఎంతగా ఆశించినా, తల్లి యిద్దరినీ సమానంగా చూసినట్లు పైకి అనిపించినప్పటికీ తన ఓటు చెల్లకుండా చేసి కనువిప్పు కల్గించిన కథ 'అమ్మని పంచుకుందాం'. ధ్వని ప్రధాన కథ యిది. తన తల్లి చెడ్డతల్లి అని జైలు కొచ్చిన కొడుకు కథా, మంచి తల్లి అని చెరసాల పాలైన మరొక కొడుకు కథా.. ఏక కాలంలో సమాంతరంగా రెండు కథల్ని నడిపారు కె.వి.నరేందర్ 'వెన్నెల'లో. 'డెవివరీ' మంచి కథ. నరేందర్ గారి హృదయం ఈ కథలో వుందనిపించింది. శై'శవ'గీతం చదవగానే మలయాళంలోని లలితాంబికా అంతర్జనం గారి 'సమిముద్ద' కథ గుర్తుకొచ్చింది. మంచి కథ. ఈ సంకలనంలో నన్ను బాగా కదలించిన కథ 'ప్రస్థానం'. నరేందర్ చిత్త సంస్కారానికి ఈ కథ తార్కాణం. గొప్ప కథ, నిస్సందేమంగా ఈ కథలన్నీ మంచి కథలు.

ఈ కథల్లోని భాషకి చదివించే శక్తి వుంది. కథని అద్భుతంగా మలచగల్గిన నేర్పు నరేందర్‌లో పుష్కలంగా వుంది. నరేందర్ కథలకు సార్వజనీనత వుంది. భవిష్యత్తులో నరేందర్ గొప్ప కథా రచయితగా ఎదగడానికి ఈ కథలు అపూర్వ పూర్వరంగాన్ని ఆపాదించి పెట్టాయి.

'అమ్మ' ఒక ప్రపంచం...- బి.ఎస్.రాములు: సమాజాన్ని, సమాజంలోని భాషని, భావ వ్యక్తీకరణనీ, ఆలోచించే తీరుని, నడకను, నడతను, కళలను, సంస్కృతిని, సాహిత్యాన్ని నేర్పేది అమ్మ. అందుకని అమ్మ ఒక బడి. అమ్మ ఒక ప్రపంచం. అమ్మ త్యాగాలకు ప్రతీక. అమ్మ చెప్పేదంతా సహజం అనుకునే సహజాత వాహిక అమ్మ. ప్రశ్నించకుండా విశ్వసించే గలిగేటట్టు చేయగలిగేది అమ్మ. విశ్వాసాలను, దృక్పథాలను అమ్మలా ప్రేమతో నేర్పి నంతగా తర్కంతో, ప్రశ్నించడంతో నేర్పడం సాధ్యం కాదు. అలాగే అమ్మప్రేమ ఒక సాధనం కాదు. అమ్మ ప్రేమ ఒక లక్ష్యం. పిల్లల్ని ప్రేమించటమంటే తనని తాను ప్రేమించుకోవటమే. అందుకే అమ్మ ప్రేమలో పిల్లల పట్ల భేదభావాలుండవు. అమ్మ అనగానే అందరూ గారాలు పోతారు. పసిపిల్లల్లా మారిపోవాలని కోరుకుంటారు. కాని అమ్మతనాన్ని కొందరు స్త్రీవాదులు వ్యతిరేకిస్తారు. అమ్మని త్యాగశీలిగా ప్రశంసించి చేయించుకునేదంతా వెట్టి చాకిరీయే తప్ప నిజమైన ప్రేమ కాదంటారు. ఇందులో నిజముంది. ఆప్యాయంగా పెంచిన అమ్మల్ని పాత ఇంట్లో వదిలేసి కొత్తింట్లో కాపురాలు పెట్టి నెలకింత పంపడమో, వృద్ధుల ఆశ్రమంలో వేసిరావటమో, ఇంట్లో వుంటే జీతంలేని పనిమనిషిగా చూడటమో తప్ప అమ్మ తిన్న కంచాలు కడిగే కొడుకులెందరు? వంటలో సహకరించే వాళ్లెంతమంది? అసలు వంటే నేర్చుకోనవసరం లేదనుకునే పుత్రరత్నాలు ఇంటిపనిని, తల్లిని, వంటపనిని గౌరవిస్తారనుకోవటం వెర్రిభ్రమ. తమ సుఖాలకోసం, అవసరాలకోసం అమ్మను ప్రేమను వాడుకోవటమే ఎక్కువ జరిగేది.

మగపిల్లల్ని ఒకతీరుగ, ఆడపిల్లల్ని ఒకతీరుగ పెంచి అసమానతల్ని పెంచిపోషిసుతన్నది అమ్మే. ఈ పల్లీలు ఇక్కడే తిను.. వాళ్లకు. వీళ్లకు పెట్టకు అని అమ్మే స్వార్థాన్ని నేర్పుతున్నది. అదే స్వార్థం అవసరాలు తీరాక అమ్మని పనికిరాని పాత వస్తువులా జమకడుతున్నది. అందరూ అమ్మకన్న పిల్లలే. అమ్మ భావమే ఒక ఆదర్శప్రపంచం. అమ్మతనంలోని పరిపూర్ణతని రామాయణ, భారతాలంత పెద్ద గ్రంధాలుగా రాసినా అమ్మని పరిపూర్ణంగా సృజించడం ఎవరి తరమూ కాదేమో... అమ్మకూ, భార్యకూ మధ్యగల తేడా చెప్పటంతో 'అమ్మ' కథల సంపుటి మొదలై.. ప్రస్తుతం అమ్మతనానికి సైన్సుకు మధ్య

జరుగుతున్న సంఘర్షణ (మదర్ 2000)తో కథల సంపుటి పూర్తవుతుంది. అమ్మ గురించి, అన్ని పార్శ్వాల్లో కాక పోయినా కొన్ని కోణాలైనా స్పర్శించే 'అమ్మ' కథా సంకలనం తెలుగులో ఇదే మొదటిది. ఈ రీత్యా తెలుగు కథా సాహిత్య చరిత్రలో ఈ సంకలనం ఒక నూతన చరిత్రకు నాంది. ఈ పుస్తకం ఏమాత్రం స్పందింపచేయగలిగినా కె.వి.నరేందర్ తెలుగు సాహిత్యంలో కొత్తరూపంతో, కొత్త స్వభావంతో సరికొత్త రచయితగా ఆవిష్కరింపబడతాడు.

అమ్మ కొడుకు ఒకరికి భర్త అయితే, ఒక గారాల కూతురు ఒక ఇంటికోడలై ఒకరికి భార్య అవుతుంది. ఈ స్వభావాల్లో పాత్రల్లో వచ్చే మార్పులే అమ్మ కథ. ఏ వదినల్ని, అన్నల్ని స్వార్థపరులని ఆడిపోసుకున్నాడో దాంట్లోకి తాను తనకు తెలియకుండానే దిగబడటం జీవితంలోని వైచిత్రి. నిజానికి ఈ స్థితి అమ్మకూడా ఎదుర్కొంది. అమ్మమ్మ, నానమ్మ కూడా ఎదుర్కొన్నదే. లేకపోయివుంటే అమ్మతోపాటు పెద్ద మ్మలూ, చిన్నమ్మలూ, పెదనాన్నలూ, చిన్నాన్నలు, చిన్నతాతలు, పెదతాతలు ఎందరో కల్సి ఒకే కుటుంబంగా ఉండి ఉండేది, ఉమ్మడి కుటుంబంలోని సోషలిజం విచ్చిన్నమై వ్యక్తి కుటుంబంగా మారడానికి కారణం స్వార్థమే. ఆ స్వార్థానికి 'పిల్లల చదువులు' అనే ముసుగు తగిలించు కోవటం ఒక కారణమైతే, చిన్నవాడి ఆశల్ని ఎవరూ ఆలోచించని కోణంలో ఆవిష్కరించటం ఈ కథ ప్రత్యేకత. సోవియట్ రష్యాలో, చైనాలో రాజకీయాలు స్త్రీలను వంటపని నుండి, ఇంటిచాకిరీ నుండి విముక్తం చేసాయి. మన రాజకీయాల్లో జనాభా అదుపుపేరిట మొదలైన ఒక చట్టం, పిల్లల్ని కనే హక్కుని ఎలా కాలరాచివేస్తోంది 'అవిశ్వాసం' కథ తెలుపుతుంది. స్త్రీలకిచ్చే రిజర్వేషన్లు భర్తలు, అన్నలు అనుభవించే సంధి దశకు సంబంధించిన సామాజిక చరిత్రను ఈ కథ విప్పి చెపుతుంది.

పిల్లల కోణంలో కథ రాయాలంటే కష్టం. గర్భస్థ శిశు వు పెళ్లింలకాని తల్లిని నిలదీసే కథ 'పొత్తికడుపులో నెత్తుటి పుష్పం'. ఇందులోని మెలోడ్రామా చెప్తే సాగనుపోతుంది. చదివి ఆశ్చర్యపోవల్సిందే. ఎంతకాదన్నా నరేందర్ కరీం నగర్ గడ్డపై పుట్టినవాడే కాబట్టి... అతను కూడా విప్లవ పరిణామాలని, జీవితాలని చిత్రీకరించక తప్పలేదనడానికి 'డెలివరీ' కథ స్పష్టం చేస్తుంది. ఈ "అమ్మ" కథలసంపుటి పరిధిలోకి రాని అలంటి కథల్ని గతంలో ఉదయంలో రాసాడు. మానవ సంబంధాల్ని రెగ్యులరైజ్ చేయటంకోసం మొదలైన రాజకీయాలు క్రమంగా అమ్మను కూడా రాజకీయ స్వార్థాలకనువుగా కుదించేదిగా స్వార్థం ఎలా బ్రలిపోయిందో 'అమ్మని పంచుకుందాం' కథ చిత్రిస్తుంది.

'వెన్నెల' కథలో ఏ ఆసరాలేని దిక్కులేని, తల్లి పిల్లల్ని తన పెట్టుబడిగా భావిస్తుంది. అందులో తప్పులేదు. అయితే తనస్వార్థం కోసం సుఖం కోసం కొడల్నే అమ్మేసే తల్లిని నరికి జైలుకెళ్లడమే అతడికి తెల్సింది. ప్రేంచంద్ ఇలాంటి సమస్యను ఏమీ పరిష్కరించకుండానే 'కఫన్' అనే కథ (ఒక ఊరికథ సినిమా)లో వదిలేసాడు. దొంగలు, తాగుబోతులైన తండ్రీకొడుకులు కోడలు ప్రసవవేదనతో విలవిలలాడి శిశువుతోపాటు చనిపోతే ఆ శవాన్ని చూపి డబ్బులడుక్కొని సారాకొట్లోకెళ్తారు. ఎంత హృదయ విదారక దృశ్యం? దీనికి ప్రేంచంద్ ఎక్కడా వివరణ ఇవ్వడు. నరేందర్ కూడా ఎక్కడా వివరణ ఇవ్వడు. సమాజంలోని శ్రమ, దోపిడీని కథ చదువుతున్నప్పుడు పాఠకుడే గుర్తుచేసుకోవాల్సి వుంటుంది. 'వెన్నెల' కథలో ముగ్గురు అమ్మల్ని చూపాడు. 'శైశవగీతం' తల్లి కడుపులో ఉండి సమాజాన్ని ఫోటోతీసిన చిత్రం. అద్భుతశిల్ప విన్యాసం ఇందులో వుండగా... గర్భగుడిని ఆడపిల్లలు పుట్టకుండా మార్చేస్తే ఆ తర్వాత సమాజం సాగేదెలా? జీవితంలో అమ్మ, ఆలి నిర్వహించే పాత్ర అనిర్వచనీయ మైంది. మగవాడు ఎంత పరాధీనుడు, అస్వతంత్రుడంటే ఈ ఇద్దరూ లేని ఇల్లు, జీవితం ఎంత అరాజకంగా గడుపుతాడో అందరికీ తెల్సు. తను ఆడదేనన్న విషయం మర్చిపోయి అత్తలు సైతం ఆడపిల్ల వద్దని కోడళ్లని శాసిస్తున్న నేపధ్యం గర్భగుడి కథలో అంతర్గతంగా కన్పిస్తుంది.

ఈ సంపుటిలో మరో మంచి కథ 'ప్రస్థానం'. మా అమ్మ నన్ను బడిలో చేర్చేనాటికి మా నాన్న పోయాడు.

అయినా అమ్మపేరు కాకుండా స్కూల్లో నాన్నపేరే ఎక్కించారు. తొమ్మిదినెలలు మోసి, కని పెంచిన తల్లిపేరు కాకుండా ముందు తండ్రిపేరు నమోదు చేయడంలో ఎంత హింసవుందో గమనించామా? ప్రస్థానం కథలో 'తమ వృత్తిలో తండ్రులుండరని' ఒక వేశ్య అంతరంగాన్ని మనసుని కుదిపేరీతిలో చిత్రించాడు నరేందర్. ఇవాళ స్త్రీవాదులొచ్చారు. తల్లిపేరు కూడా వుండాలని ఉద్యమం తీసారు. తండ్రిపేరుతో పాటు తల్లిపేరు రాయడానికి ఇబ్బందేమీ లేకపోయినా.. అసలు తండ్రే తెలీని వేశ్య వృత్తిలోని సంఘర్షణ మనసుకు కట్టినట్లు తీర్చిదిద్దారు. అమ్మలపట్ల కొడుకుల కుండే వాస్తవిక ప్రేమ ఎలాంటిదో 'నానమ్మ' కథలో చూడవచ్చు. అలాగే విదేశీ పండగలు ఈ దేశంలోకి ఎలా చొచ్చుకు వస్తున్నాయో తెలిపేకథ 'మదర్స్ డే'. ఈ కథలోనూ తల్లిప్రేమ ఎంతగా రాజీపడుతుందో విశదీకరించాడు.

మదర్ 2000 కథలోనే ఒక వైవిధ్యముంది. తను గతంలో ఉదయం డైలీ సీరియల్‌గా టెస్ట్‌ట్యూబ్ బేబీలపై రాసిన నవల 'బేబీ ఓ బేబీ'ని కుదించి చివరి కథగా చేర్చాడు. అమృతనంతో ఆడుకుంటున్న సైన్సుని కొస మెరుపుతో చురకంటించాడు. మన పురాణాల్లోను, ఇతిహాసాల్లోను వీర్యం తప్ప భర్త ప్రమేయంలేనివారి ద్వారా ఎందరో మగపురుషులు తల్లులకు పుట్టారు. అదేదో నోబెల్ బహుమతి గ్రహీతల సెమన్ బ్యాంక్ ఏర్పడబోతోందంటే అందరూ భయపడి చస్తున్నారు. అందులో వున్నది మగ అహంకారామే తప్ప, మానవజాతి సమస్యకాదని మన పురాణ పురుషుల పుట్టుకలు, పెరుగుదలలు స్పష్టం చేస్తున్నాయి. ఇలాంటి సమస్యను హక్కుల సమస్యగా మార్చినపుడు ఆధునిక సైన్సుతో పరిష్కరించడం ఎలా సాధ్యం? అందుకే విషాదం. మానవజాతి మొత్తంగా మానవాలికి బాధ్యత వహించగలిగే దృక్పథం ఏర్పడిన నాడు ఈ సమస్యలే ఉత్పన్నం కావు.

కె.వి.నరేందర్ కథలు మెరుపుతీగల్లా వుంటాయి. మబ్బు ఎక్కడిదో, మబ్బుల మధ్య మెరుపు ఎక్కడిదో, వర్షం ఎక్కడిదో, మెరుపు ఎందుకు మెరిసిందో తెలియదు. జీవితం మబ్బులు, మెరుపు తీగల్లా కథల్లో అలా మెరిసి ఇలా మాయమవుతుంటాయి. అయినప్పటికీ కథల్లో సామాజిక స్పృహని ఎలా వ్యక్తం చేయాలో, సమాజం విధిస్తున్న పరిమితులేమిటో విశ్లేషించుకునే సంఘర్షణలో నరేందర్ వున్నాడు. గెలుగుచుకోవాలనుకునే జీవితాలను, ఓడిపోయే జీవితాలుగా మార్చడమే విప్లవం చేస్తున్నపని. రచయితగా ఓడిపోయే జీవితాన్నిచ్చే ఈ నిర్భందాలు, పెత్తనాలు లేని రచయితగా ఎదగాలనుకున్నవాడు నరేందర్. ఎదిగాడు కూడా. సామాజిక విరుద్దాంశాల ఐక్యతలో భాగంగానే కె.వి.నరేందర్ తన క్రమాన్ని తాను తీసుకున్నాడనుకుంటాను. నాలాగ, మరికొందరిలాగా విషాదాంత నాయకులుగా మిగిలిపోవడానికి అసలే మాత్రం ఇష్టంలేని దృక్పథం నరేందర్‌ది. ఇందులోనే జీవితాన్ని గెలుచుకోవాలని నిశ్చయించుకున్న స్థితప్రజ్ఞుడు కె.వి.నరేందర్. గెలుచుకున్న జీవితానికి, గెలువగలిగిన జీవితానికి, గెలుచుకోవల్సిన జీవితానికి మధ్య నిరంతర వైరుధ్యం, సంఘర్షణ ఉంటుంది. టాగోర్, ప్రేంచంద్, శరత్‌బాబు, టాల్‌స్టాయ్, చెహోవ్, గోర్కీ, చలం, జాషువా, కొ.కు. రావిశాస్త్రి, సినారె, గూడ అంజయ్య, కాలువ మల్లయ్య ఎవరికి వీలైన తీరుల్లో వారు ఈ వైరుధ్యాన్ని పరిష్కరించుకున్నారు. కె.వి.నరేందర్ కూడా అంతే. ప్రతికలు, టీవీ, సినిమా, సాహిత్యరంగాల్లో తన సత్తా ఏమిటో, స్థానమేమిటో పరీక్షించుకోవాలన్న తపన నరేందర్‌లో అధికం. మానవీయ అంశాల్ని పట్టుకోవడంలో క్రమంగా పట్టు సాధిస్తున్నాడు.

ఉత్కంఠ కథా శిల్ప నిర్మాణంతో, వేగవంతమైన శిల్పంతో ఈ 'అమ్మ' కథలు పాఠకుల్ని ఉత్తేజపరుస్తాయి. ఈ కథల్లో చదివించే మంచి వస్తువూ ఉంది. సమీక్షకులు, సహృదయ పాఠకులు ఏ రచయితనైనా తనవాడిగా మార్చుకున్నప్పుడు ఆ ఆత్మవిశ్వాసంతో రచయిత వస్తు గాఢతను సాధిస్తాడు.

BHAVAVEENA
Vol. 18, Issue. 2, February 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253

భావ వీణ

UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

యశోదారెడ్డి ధర్మశాల కథలు – ఇదివృత్త వైవిధ్యం

– కాటర్ల నవీనారెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యానగర్, హైదరాబాద్.

తెలుగు సాహిత్యంలో తెలంగాణా కథలకు ఒక ప్రత్యేక గుర్తింపు ఉంది. ఇతర ప్రాంతాలో లేని కథల కంటే తెలంగాణ కథ భిన్నంగా విలక్షణంగా కనిపిస్తుంది. సమ కాలీన సామాజ పరిస్థితులను, పరిణామాలను మానవ జౌన్నత్యాన్ని చిత్రించడంలో తెలంగాణ కథ అద్భుత విజయాన్ని సాధించింది. తెలంగాణ ప్రాంతంలో పేద రికం నిరక్షరాస్యత, భూమి సమస్య వెట్టి చాకిరి అణచివేత మొదలైన ప్రాంతీయ సమస్యలు తెలంగాణ కథలలో ఉండే మౌలికమైన లక్షణాలు. మానవ జీవితాన్ని సామాజిక వాస్తవికతను పూర్తి నిబద్ధతతో తమ కథలతో వ్యక్తీ కరించడంలో యశోదారెడ్డిని ప్రత్యేకంగా పేర్కొనవచ్చు. తెలుగు కథా పరిపుష్టికి యశోదా రెడ్డి తన కథల ద్వారా ఎంతో దోహద మొనర్చారు. వీరి కథలు పాఠకుల్ని ఆలో చింపజేస్తాయి. ఆచరణకు పురి కొల్పుతాయి. ఏదో ఒక సందేశం ఇవ్వకుండా కథను ముగించారు.

సమకాలీన తెలంగాణ సమాజాన్ని ఆవిష్కరిస్తూ సమస్యలకు మూలాలను అన్వేషిస్తూ సామాజిక వాస్తవి కతకు దర్పణం పడుతూ కొన్ని కథలలో పరిష్కారాన్ని సూచిస్తూ వీరు కథలను రచించారు. ఏ ప్రాంత సాహిత్యానికైనా ఆ ప్రాంత సమకాలీన సమాజమే వస్తువును సృష్టిస్తుంది. యశోదారెడ్డి తీసుకునన ఇతి వృత్తాలన్నీ వీరు చూపిన సమాజంలోంచి వీరి అనుభవం లోంచి వచ్చిన సజీవదర్పణాలు. మొదటితరం ఆ తరువాతతరం ఆధునిక భావాలతో మాండలిక పద జాలంతో కథా రచనలు చేస్తూ సమాజాభివృద్ధికి తోడ్పడిన వారిలో యశోదారెడ్డిని మొదటి వరుసలో పేర్కొనవచ్చు. యశోదారెడ్డి కథలలో కుటుంబ సబంధాలు గ్రామీణ పట్టణ సంబంధాలు స్త్రీ సమస్యలు, దాంపత్య జీవన సమస్యలు, కులవ్యవస్థ, వెట్టి చాకిరీ వివాహ వ్యవస్థ, దేవదాసి వ్యవస్థ సంస్కృతి సంప్రదాయాలు నిరుద్యోగ సమస్య, జంతువులకు సంబందించినవి వంటి అనేక విషయాలను తన కథల్లో వివరించారు.

వీరి కథలలో మహాబూబ్ నగర్ ప్రాంత విభిన్న ఇతి వృత్తాలు కనిపిస్తాయి. వీరి జీవితంలో వైవిధ్యం వీరి కథలలో ప్రతిఫలించింది. మావూరు ముచ్చట్లు, ధర్మశాల, ఎచ్చమ్మ కథలు సంపుటాలలోని కథలు రచనకు ప్రాంతీయ చరిత్ర సంఘటనలు ఎంతగానో ఉపకరిం చాయి. ఇతివృత్తంలోని సంఘటనల మీద వ్యక్తిత్వం ప్రస్పుటమవుతుంది. రచయిత్రి కూడా సమాజంలో ఒక వ్యక్తి కనుక ఆ వ్యక్తి మనో దృక్పథాలపై సమాజం యొక్క ప్రభావం తప్పనిసరిగా ఉంటుంది. అయితే రచయిత్రి సమాజాన్ని సమగ్రంగా అర్థం చేసుకోవాలంటే కాలంతో పాటు నడవ గలిగి ఉండాలి అప్పుడే ఈ కథలు పాత్ర విలువల నుండి విముక్తమై కొత్తగా వికసించగలుగు తాయి. ఈ పద్ధతిలో చూసినప్పుడు యశోదారెడ్డి కాలంతో పాటు నడిచిన వారని కాల గర్భంలో కలసిపోయిన ఆలోచనలను గురించి తన స్వంత బుద్ధితో ఆలోచించి తనకు అర్థమైన జీవితాన్ని సంఘటనల్ని నిజాయితీగా యశోదారెడ్డి తన కథలను ఇతివృత్తంగా తీసుకొని రచనలు చేశారని ఈ పరిశోధన ద్వారా తెలియపరిచాను.

తాను ఎన్నుకున్న కథా జీవితాలనికి సంపూర్ణతను చేకూర్చడానికి యశోదారెడ్డి అనేక పాత్రల్ని సృష్టించారు. వాటితో కొన్ని ప్రధానమైన పాత్రలు. కొన్ని అప్రధానమైన పాత్రలు. కథా రచయిత్రి యశోదారెడ్డి దృష్టి అంతా ప్రధాన పాత్రలయందు గాని వాని శఈలవైశిష్ట్యాదులను వ్యక్తం చేయుట యందు గాని లట్నుమైయుంటుంది. పాత్రచిత్రణ సహజమును స్వభావసిద్ధమై ఉంటుంది. ఆ కారణముగానే పాత్ర తన స్వభావమునకు విరుద్ధముగా ప్రవర్తింపరాదు. పాత్రల్ని తమంతాము నిలబడగల వ్యక్తిత్వము గలవిగాను, కొన్ని భావాలకు

ప్రతీకలుగాను విభజించవచ్చు. ప్రతివ్యక్తి ఏదో ఒక భావానికీ ప్రతినిధి. భావాల్లోకాక అతడు ఆమె చేసే కార్యాల్లో అతని ప్రత్యేక వ్యక్తిత్వం వెల్లడియవుతుంది. పాత్రలకు, సంఘటనలకు ఉన్న సంబంధం కథా రచనకు అతి ముఖ్యమైనది.

పాత్రచిత్రణ కథకు ఆత్మవంటిది. కథ సజీవంగా మనముందు సాక్షాత్కరింపవలెనన్న పాత్రచిత్రణ విషయములో మిక్కిలి శ్రద్ధ వహించి ఉండవలెను. కథ వస్తువును భరించేవారు కథను నడిపించేవారు పాత్రలు. ఒక్కొక్కసారి పాత్రల్లో అంత: సంఘర్షణ ఉంటుంది. పరిస్థితుల ప్రభావం చేత అవి మార్పు చెందుతాయి. పాత్రల్లో వచ్చిన మార్పును చూచి పాఠకుడు మొదట ఆశ్చర్యపోయినా నెమ్మదిగా మార్పుకు కారణాలున్నాయని గుర్తిస్తాడు. ఆ కారణాలు మార్పుకు ఆధారమని కూడా నమ్ముతాడు. ఒక్కమాటలో చెప్పాలంటే సహజమైన పాత్రకు క్లిష్టత ఉంటుంది. క్లిష్టత లేని పాత్రలు రచయిత లేదా రచయిత్రి చేత సూక్ష్మీకరించబడి ఉంటాయి. యశోదారెడ్డి కథలలో ఒక పాత్రను మించి మరొక పాత్ర వాటి వాటి పరిధుల్లో ఉన్నతత్వాన్ని నిరూపించు కుంటాయి. వీరి కథలలో పాత్ర చిత్రణ పతాక స్థాయిని అందుకున్నది.

పాత్ర ఎంతదన్నది కాదు ఎంత విలువైనదన్నది ముఖ్యం. ఇతివృత్తం కథకు కావలసిన వాతావరణం సమకూరిన తరువాత దానికి అనుగుణంగా పాత్రచిత్రణ జరుగుతుంది. ఒక వ్యక్తిలో రెండు ప్రవృత్తులు ఉండ వచ్చు. ఏది మంచి ఏది చెడు అని విభజించి చెప్పడం కష్టం కావచ్చు. ఈ విధంగా సజీవ పాత్రచిత్రణ గావించడం వలన యశోదారెడ్డి కథలు పాఠకునికి ఎప్పటికీ గుర్తుండిపోయేలా రచించారు. ఈ అధ్యాయంలో వివరించిన యశోదారెడ్డి పాత్రలలన్నియు సామాజిక దృక్పథం కలిగినవే ఇందుకు నిదర్శనం మావూరి ముచ్చట్లు, ధర్మశాల ఎచ్చమ్మ కథలు కథలల్లో పాత్రలు వెలిబుచ్చే అభిప్రాయాలు యశోదారెడ్డి అభిప్రాయాలు కలిగి ఉన్నాయని స్పష్టంగా తెలుస్తుంది. ధర్మశాల కథలలో ఇతివృత్త వైవిధ్యాన్ని వివరించడమే ఈ వ్యాస లక్ష్యం.

దరా కథలోని 'శరత్' తన మేనమామ ఇంటికని వచ్చిన ఇంజనీరింగ్ విద్యార్థి. అతను అనుకోకుండా చూసిన సుభద్రను తొలిచూపులోనే ప్రేమించాడు. తనకే తెలియ కుండా తన మనసు ఆమెకు దాసోహమన్నది. ఆ బాధతో జ్వరంతో మంచం పట్టాడు. మళ్ళీ సుభద్ర రావడంతో ఆ ఆకర్షణ తారాస్థాయినందుకుంది. సుభద్రను విడిచి ఉండలేని స్థితికి వచ్చాడు. అతని కుక్క మార్వెల్ కూడా అంతే? దారా కోసం పరితపిస్తుంది. సుభద్ర కూడా తనకు తెలియకుండానే శరత్ కు మనసిస్తుంది. శరత్ ఇంటికి వెళ్ళిన సుభద్ర అతన్ని చూడగానే ఆకర్షితురాలవుతుంది. మార్వెల్ దారాలను శరత్, సుభద్రలు కలపాలనుకున్నారు. కాని ఆ దైవం వాళ్ళిద్దరికీ ముడివేసింది. అందుకు పెద్దవారి అనుమతి కూడా లభించింది. కథ సుఖాంతం అయింది దారాతో.

నిప్పుతో చలగాటం కథలో నవనాగరికపు మోజులో పడి జీవితాలను బుగ్గిపాలు చేసుకునే అమ్మాయిలందరికీ ఒక గుణపాఠం నేర్పుతుంది. చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే లాభంలేదు. అలాగే జీవితం చేజారిన తర్వాత తిరిగి రాదు. అందుకే దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దు కోవాలి అన్న సామెతలాగా ముందు జాగ్రత్తగా వ్యవహ రించి మసలుకోవాలి. తొందరపాటు నిర్ణయాలను తీసు కొని తప్పులు చేయరాదు. అనే నీతి ఈ కథవల్ల తెలు స్తుంది. ఈ కథలోని శ్రీనివాస రావు అమాయకుడు. పని ఒత్తిడివల్ల, ఇల్లు వెతికే హడావిడిలో ఉండడం వల్ల భార్యను సరిగా గమనించలేకపోయాడు.

అకాయ్ చేసిన పెళ్ళి కథలోని సుందరం అమాయకుడు. చెల్లెళ్ళపై ప్రేమానురాగాలు గలవాడు. చెల్లెళ్ళ పెళ్ళి చేయాడానికి వింత స్లోగన్ చూసి, తానూ వో స్లోగన్ తయారు చేశాడు. ఆ 'అక్కాయి' తండ్రి ఎవరో తెలిస్తే బాగుండునని మనసులో అనుకున్నాడు. చివరికి

నిజంగానే ఆ స్లోగన్ సృష్టించిన వాళ్ళింటి పిల్ల లక్ష్మినే వివాహమాడాడు. చెల్లెళ్ళ పెళ్ళిళ్ళ కోసం తాను అమ్ముడు పోవడానికి సిద్ధపడ్డ ఉత్తముడు, బాధ్యత తెలిసినవాడు సుందరం. ఈ కథలో సుందరం తన ఇంద్రియాలను, కోరికలను, చంపుకొని, బాధ్యతలకు కట్టుబడి ఉండే బాధ్యత తెలిసిన కొడుకు. చెల్లెళ్ళపై అమితమైన ప్రేమాభిమానాలుగల ప్రియమైన అన్న. తల్లికి కనుపాపగా మెదిలే బిడ్డ. తండ్రిని అర్థం చేసుకున్న బరువును మోసే కొడుకు సుందరం.

రంగడి ప్రయోజకత్వం కథలోని అనసూయమ్మ గుడ్డిగా కొడుకుగా ప్రేమించే తల్లి. కొడుకు బాగోగులు చూడకుండా అతని భవిష్యత్తు ఆలోచించకుండా గారాబం చేస్తూ సమయానికి తిండిపెట్టి పోషించిన వెర్రి మమకారం అనసూయమ్మది. అనసూయమ్మ గారాబం వల్లే కొడుకు సోమరిగా తయారైనాడని తెలిసిన భర్త ఆమెను ఏమీ అనడు. అనసూయమ్మకు తన కొడుకు బాగుపడాలని లోపల ఉన్నా పైకి మాత్రం ఏమీ అనక లోలోపల నా కొడుకు బుద్ధిమంతుడై బాగుపడితే బాగుండు. అని బాధపడే పిచ్చి తల్లి. లోకంలో కొడుకులను అతిగా ప్రేమించి గారబం చేసి చెడగొట్టే తల్లులకు ఈ రంగని ప్రయోజకత్వం అనే కథ ఒక గుణపాఠం. నలుగురిలో పరువు తీసిన కొడుకును చూసి సిగ్గుతో, అవమానంతో దేవుని ముందు వాలిపోయి బాధపడ్డ అమాయకురాలు అనసూయమ్మ.

ప్రమీల కథలో సీతాపతిరాజు ప్రమీలను పెళ్ళి చేసుకున్నాడు. పెద్దలు మొదటిరాత్రి చేస్తామంటే ఏం? మొదటిరాత్రి? మేం హాయిగా హనీమూన్ వెళ్ళుతాం. అంటూ శృంగార యాత్ర తలపెట్టాడు. సీతాపతిరాజు, అజంతా, ఎల్లోరా బయలుదేరాడు. అల్లుడు గారు వట్టబట్టడంతో పెద్దవాళ్లు ఏమీ అనలేదు. 'మోక్షానికంటూ పోతే మొసలెత్తుకపోయెనని' నవ్వుతూ తుళ్ళుతూ సిగ్గులొలుకుతూ వెళ్ళిన ప్రమీల మూడోనాటికే శవమై ఇల్లు చేరింది.

ఈ కథలోని సీతాపతిరాజు నపుంసకుడైన దుర్మార్గుడు. తన లోపాన్ని కప్పిపుచ్చుకొని అందర్నీ మోసం చేసిన వంచకుడు. పాపం ప్రమీలను దారుణంగా హింసించి చంపిన హంతకుడు.

ఆధారాలేమీ దొరకకుండా చేసిన మోసగాడు. అందర్ని మభ్యపెట్టి, మోసగించి, ఉత్తముడుగా చాలా గొప్పగా చలామణీ అయిన దొంగ. సీతాపతిరాజు గురించి పూర్తిగా తెలిసిన శ్రీనివాస్, రాఘవలు పథకం ప్రకారం అల్లిన ఊబిలో దిగి చిక్కుకున్న అమాయకుడు. సంఘంలోని చీడపురుగు సీతాపతి, ఆ చీడ పురుగులను ఏరిపారేసే రాఘవ, శ్రీనివాస లాంటి ఆదర్వ యువకులు సమాజానికి ఎంతైనా అవసరం. పెద్దవాళ్ళు అమాయకంగా తెలియక పైపై మెరుగులను చూసి, డబ్బును చూసి, తమ ఆడ పిల్లలను దుర్మార్గులను ఇచ్చి మోసపోవద్దనే నీతి ఈ కథ వల్ల తెలుస్తుంది.

గుళ్ళో గంటలు కథలో రఘు, సీతను చూడగానే మనసుపడ్డాడు. సీత, జానకి, రఘు ముగ్గురూ కలిసి ఆ ఊళ్ళోనే ఉన్నకోటను చూడడానికి వెళ్ళారు. కోటలోని విశేషాలన్నీ చూసి అవసరమైన సమాచారం అంతా సేకరించుకున్నాడు. అందరూ ఇంటికి వచ్చారు. రఘుతో తిరుగుతున్నంత సేపూ స్నేహితురాండ్లిద్దరూ రఘు తన స్నేహితురాలికి భర్త అయితే బాగుండునని అనుకున్నారు. కానీ తమకోసం మాత్రం ఊహించుకోలేదు. రఘు, పరంధామయ్య మొదట కొంచెం మనసులో బాధపడ్డా, అది దైవానుగ్రహం అనుకొని రామయ్య ఇంటికి వెళ్ళి, పెళ్ళి పెద్దగా వచ్చాననీ, రఘుకు సీతనివ్వమనీ అడిగాడు. రామయ్య ఆ మాటలు నిజమా అని నమ్మలేకపోయాడు. సీతను పిలిచి పరంధామయ్యకు పాదాభివందనం చేయించాడు. గుళ్ళో అప్పుడే ఎవరో గంటలు మ్రోగించారు. తథాస్తు దేవతలు ఉన్నారనుకొని సంతోష పడతారందరూ, అందరూ చక్కెర తని నోరు తిపి చేసుకుంటారు.

తియ్యేటి తీగలు కథలోని అరుణ చదువుకున్న

సంస్కారవంతురాలు, ఒక ఉద్యోగిని, రచయిత్రి, రేడియో ప్రసంగాలు కూడా ఇచ్చేది. అరుణ బస్సులు దొరకక, ఆటోలు ఆగక, రిక్షా ఎక్కి కూర్చొని, ఆ రిక్షావాడే వేరే త్రోవలో నుండి తీసుకపోతుంటే అతన్ని దబాయించిన ధైర్యం గల స్త్రీ. లేటవుతుందని ఆందోళన పడుతున్న అరుణకు ఆ రిక్షావాని మొండితనం కోపం తెప్పించింది. వాడు నసేమిరా ఆ వైపు వెళ్ళనని మొండికేసేసరికి చేసేది లేక నెమ్మదిగా కూర్చొని అతని విషయాలు అన్నీ అడిగి తెలుసుకున్నది. రహీం కథ విన్న అరుణ హృదయం కరిగింది. ఇలాంటి సుకుమార హృదయాలూ ఉంటారా? అని ఆలోచించిన సహృదయురాలైన రచయిత్రి అరుణ. ఆమె ఆ ఆలోచనలతో రహీం వృత్తాంతాన్నే ఒక కథానికగా మలచిన సమర్థురాలైన రచయిత్రి అరుణ. మనిషిని పైకి కనిపించే వేస, భాషలతో అంచనా వేయకూడదు, అతని హృదయంలో ఎంతో సౌకుమార్యం, ఎంత లోతైన భావాలున్నాయి. ఇలా ప్రతి ఒక్కరి హృదయాన్ని స్పృశించి చూస్తే నిజానిజాలు తెలుస్తాయని ఈ కథ ద్వారా రచయిత్రి తెలియజేస్తుంది.

ఈ కథలోని రహీం చాలా సుకుమారమైన మనసుగల పేదవాడు. చదువుకుంటూ, మరొకవైపు చేయగలిగిన పనులన్నీ చేస్తూ కుటుంబాన్ని నడిపించే బాధ్యత గలిగిన కొడుకు. అన్నకోసం, కుటుంబం కోసం తన సుఖాన్ని త్యాగం చేసి కష్టపడే కష్టజీవి. రహీం తను చేసుకోబోయే అమ్మాయి సల్మ దృష్టిలో రిక్షా తొక్కుతూ ఎదురు పడ్డందుకు, ఆమె కళ్ళలోని నీళ్ళు, మనసులోని బాధను చూసి తట్టుకోలేకపోయాడు. అందుకే ఎన్ని డబ్బులిచ్చినా అటువైపు మళ్ళీ రిక్షా తొక్కుకుంటూ పోనని చెప్పిన ఆత్మాభిమానం గలవాడు. రహీం కష్టజీవి ఎప్పటికైనా తనకు మంచి రోజులు వస్తాయని, మంచి హోదాలో ఉండి, తిరిగి తన సల్మకు దగ్గరవుతాననే నమ్మకం కలవాడు. ఒకవైపు చదువుతూ, మరొకవైపు పని చేసు కుంటూ చిన్న వయసులోనే కుటుంబం బరువు, బాధ్యతలను పంచుకున్న ఉత్తముడు. రహీం పైకి మొరటుగా కనిపించే సుకుమార హృదయుడు. ఈ కథవల్ల మనుషులను పైపైకి చూసి అంచనా వేయరాదు. ప్రతి హృదయంలోనూ సుకుమారమైన భావాలూ, ఆలోచనలూ ఉంటాయి. కాబట్టి మనిషి గుణగణాలను బట్టి, లోతుపాలను చూసి వారి వ్యక్తిత్వాన్ని అంచనా వేయాలనే నిజం తెలుస్తుంది.

దిబ్బరొట్టె కథలో నగర జీవితంలోని సౌఖ్యాలకంటే పల్లెటూళ్ళలోని ప్రేమ ఆప్యాయతలు గొప్పవని నిరూపించబడుతుంది. నిజాయితి, ప్రేమ, ఎదనిండిన మమతాను రాగాల ముందు యాంత్రిక జీవితంలో దొరికే సుఖాలు ఓడిపోయాయి. అచ్చమైన ఆవు నెయ్యితో స్వచ్ఛమైన మనసుతో చేసే, పూర్వకాలపు వంటలన్నింటిని(దిబ్బరొట్టె) రుచి చూసాక, ఇక్కడికి ఎందుకు వచ్చానా? అని అనుకున్న రామనాథంగారు ప్రతియేటా ఇక్కడికి వద్దాంలే అన్నాడు భార్యతో. ఈ నవీన యుగంలో దొరికే ఫాస్ట్ పుడ్స్ అన్నీ, గ్రామాలలో చేసే సంప్రదాయ పంటల మందు దిగదుడుపే అని తెలుస్తుంది ఈ కథలో.

పేరులో ఏముంది కథ పేరులో ఏముంది అని అనుకునే వారికి పేరులోనే అంతా ఉంది, పేరులేకుంటే ఏది లేదు అనేలా అన్ని రకాల పేర్లను, నిక్ నేమ్స్ ను, బిరుదులను, మారుపేర్లను ఇంటి పేర్లను, పూర్వ కవులు ప్రతిభను తెలియజేసే పేర్లను చక్కగా వివరించింది.

ఎదలోని పొరలు కథలో ప్రభాకరం భార్య జయ మంచిదే. సభ్యత సంస్కారం తెలిసిందే, కాని వాళ్లమ్మాయి స్వేటి మానసికంగా ఎదగని అభాగ్యురాలు. ఆమెను చూసి తన భర్త వైపు బంధువులు ఆదరించక చీదరించుకోవడం చూసి మండిపడింది. అమెరికా నుండి బోలెడు డబ్బు ఖర్చు పెట్టుకొని ఇంతదూరం వస్తే వాళ్ళు తన కూతురుపై కొంచెం కూడా ఆప్యాయత పంచక, అవ మానించడం సహించలేక చిర్రుబుర్రు లాడింది. ఆ తల్లిదండ్రులను, ఆ పాపను గమనిస్తున్న ఒక పెద్దావిడ అమెరికాలో ఉంటున్నారన్న గర్వం డబ్బున్నదన్న అహంకారంతో వీళ్ళిలా మాట్లాడుతున్నారు. ఆ అమ్మాయి

అలా సంస్కార హీనంగా ఉంది అనుకుంది. కానీ ఆ తర్వాత ఆ పిల్ల మానసిక స్థితి బాగా లేదని తెలిసి చాలా బాపడింది. ఆ తల్లి ఆవేదన అర్థం చేసుకుంది. ఆ అమ్మాయి దీనస్థితికి బాధపడింది. హృదయపూర్వకంగా వారితో స్నేహంగా మసలుకొంది.

తన ఊహ తప్పని తెలుసుకొని ఆ అమ్మాయిని మనసారా దీవించింది.

ఇంట ఉండి చూడు వెంట తిరిగి చూడు' అన్న సామెతగా మనుషులను మొదటిసారి చూడగానే అంచనా వేయకూడదు. పూర్తిగా వారితో కలిసి ఉండివారి మనస్తత్వం తెలిసిన తర్వాత అంచనా వేయాలి. అనేది ఇందులో నిశితంగా తెలియచేసే అంశం.

సందె బిచ్చెం తల్లీ :

యశోదారెడ్డి కథలు పూర్తిగా కొత్త కథ ఇది. ఈ కథలు తాగుడు వ్యసనం అది ఎంత వారినైనా దిగజారుస్తుంది. కుటుంబాన్ని అణగదొక్కుతుందని ఈ కథ ద్వారా తెలుస్తుంది. ఈ కథలు ఆనాడు ఉన్నన్న దురాచారాలు తాగుడు పేకాట మొదలైనవి కనబడతాయి. యజమాని అటువంటి వ్యసనాలకు భానిసైతే చితికి పోయిన కుటుంబాలకు ప్రతీక ఈకథ.

నిశ్చితార్థం :

ఈ కథలో పల్లోటూరు వాతావరణంలోని పద్ధతులు అలవాట్లు, పెళ్ళివారికి చేసే మర్యాదలు చూపే ప్రేమ భయభక్తులతో వెదిలే పద్ధతులు ఈ కథలో కనబడతాయి. పెద్దావిడ శేషమ్మ వాళ్లు మాట్లాడిన అన్నీ మాటలకూ పెడర్థాలు చెప్పి వివరిస్తుంది. చివరకు చదువుకున్న వాడైనా పెళ్ళి కొడుకు ప్రసాద్ రెండు కుటుంబాల మధ్య సంబంధం తెగిపోకుండా గుళ్ళో పెళ్ళి చేసుకొని వచ్చి దీనించమంటాడు. అతని మనస్సులోని మాట విన్ నతర్వాత అందరూ చల్లబడతారు.

పుర్రెకోబుద్ధి - జివ్వకోరుచి :

యశోదారెడ్డి తన అనుభవాలను తాను చూసిన, తనకు ఎదురైన వారి మనస్తత్వాలు అభిప్రాయలు ఈ కథలో వెలిబుచ్చింది. ఈ కథలో భార్య మంచిదైనా భర్త మాత్రం మంచివాడు కాదు. తన భర్త ఎంతో పేరున్నవాడు కాని ఎందుకూ అంటూ ఈసడించుకుంటుంది. అవును ఎవరి అభిరుచి వారిది. కొందరికి కొన్ని నచ్చుతాయి. కొన్ని నచ్చవు. ఇష్టాలను ఆశయాలను బట్టి వారి కోరికలు ఉంటాయి. అందుకే రచయిత్రి ఈ కథకు పుర్రెకోబుద్ధి - జివ్వకోరుచి అని పేరు పెట్టారు.

పెద్దమర్రి :

పాకాల యశోదారెడ్డి ఎచ్చమ్మ కథలలో మరోకథ పెద్దమర్రి. ఈ కథలో చెల్లెలు అక్కకు ఉత్తరం రాస్తుంది. అందులో మన ఊర్లో గౌరయ్య పొలంలో ఉన్న పెద్ద మర్రి ముచ్చట గురించి వివరిస్తుంది. కర్ణపు రంగయ్య మాదిరిగానే గౌరయ్య తన భూములలోని మర్రిచెట్టును నరికతే ఈ రోజు ఆ వూరికి, ఆచెట్టుకు అంత పేరు వచ్చేదికాదు. మంచి తనంతో అతడు ప్రవర్తించే అతనికి ఏం మంచి జరిగింది. అది పాఠకులకు తెలియజేయడమే ఈ కథలోని ఇతివృత్తం. ఇంకా ఈ కథలో మర్రిచెట్టు ప్రాముఖ్యత చెట్టుకింద వనభోజనాలు ఊతకల్లు తాగడం మొదలైన ఆచారాలు కనిపిస్తాయి.

కోడలమ్మ ఎతలు :

ఈ కథలోని కోడలు శారదమ్మ వాళ్ల అత్త పెట్టే చిత్రహింసలను ఎదుటి వారికి చెప్పకున్నట్టుగా ఉంటుంది. ఆ కాలంలో కోడలమ్మ అమాయకురాలు కనుక ఎన్ని మాటలన్నా సహిస్తుంది. భరిస్తుంది. పరమ గయ్యాలి గంగమ్మ అతి గడుసుదనం ఈ కథలో కనిపిస్తుంది. అత్త ఆగడాలకు కోడళ్ళ అమాయకత్వానికి ప్రతిరూపం ఈ కథ.

మిఠాయి రాములు :

ఈ కథలో మిఠాయి రాములు పట్నంలో స్థిరపడ్డాక భూ లక్ష్మిని పెండ్లి చేసుకుంటాడు. ఆమెకు పిల్లలు పుట్టకపోతే రాములు నుక్కమ్మను రెండో పెళ్ళి చేసుకుంటాడు. ఇద్దరు భార్యల ముద్దుల మొగుడుగా

పగలే వెన్నెల కురిపిస్తాడు. పిల్లలు లేరని ఇద్దరు భార్యలను చేసుకున్నాడు. ఆ తర్వాత ఐదుగురు పిల్లలకు తండ్రి అయ్యాడు. భార్యలు తమ స్వార్థం చూచుకున్నారే గారి భర్తను పట్టించుకోలేదు. తాగుడు అలవాటు చేసుకున్నాడు. చివరకు తిండికి కూడా కష్టమైంది. డబ్బు, వయస్సు ఉన్నవారు ముందు చూపుతో బ్రతకాలని నీతిని చెప్పుతుంది ఈ కథ.

కథకు చదివించే గుణం ప్రధానం. స్త్రీల అందం ప్రత్యేక అవయవాల వల్ల కాకుండా విడిగా ప్రత్యేకమై శోభాకారకమై భాసించినట్లే కథకు సొగసు అనేక కారణాల వల్ల సిద్ధిస్తుంది. అది కూర్పు నేర్పు కావచ్చు. సంవిధాన చాతుర్యం కావచ్చు. సంభాషణ చమత్కృతి కావచ్చు. భాషా విశేషం కావచ్చు. ఈ సంపుటిలో ఉన్న కథలల్లో వో ఐదు కథలు మాత్రం, ఆంధ్రప్రభ, స్వాతి, జాగృతి వంటి పత్రికలల్లో అచ్చైనవి. మిగిలిన ఇరవై కథలు, ఈ రెండేళ్లలో వ్రాసినవి. కొన్ని కథలు అప్పుడప్పుడు పత్రికలల్లో వచ్చిన వార్తలు ఆలంబనంగా కేంద్ర బిందువుగా స్వీకరిస్తూ కథగా మలచడం జరిగింది.ఈ కథలను గూర్చి మంచి చెడ్డలు వివరించడం ఈ కథలన్ని మీ ముందున్నవి బాగోగుల నిర్ణయానికి మీరే ప్రమాణం.

BHAVAVEENA
Vol. 18, Issue. 2, February 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

వేమన – మానవతా వాదం

– డా॥. పెండ్యాల లావణ్య
తెలుగు అధ్యాపకులు, డా॥. కొత్త రఘురామయ్య మెమోరియల్ డిగ్రీ కళాశాల, దుగ్గిరాల.

– డా॥. పి. శాంతి
పరిశోధక విద్యార్థిని, తెలుగు మరియు ప్రాచ్య భాషా విభాగం, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, గుంటూరు.

తెలుగు వారు అనునిత్యం పద్యాలు, లోకోక్తుల రూపాల్లో స్మరించుకునే ఆత్మబంధువు వేమన. అనితరసాధ్యమైన నిత్యాన్వేషణలతో, పరిశీలను దృక్పథంతో మానవ మనస్తత్వాలను జీవన సత్యాసత్యాలను సమకాలీన సమాజ పరిస్థితులను దర్శించిన మహాద్రష్ట వేమన.

వేమన అనలు పేరు 'వేమారెడ్డి'. నంవన్న కుటుంబంలో జన్మించాడు. పిన్నవయసులోనే దురలవాట్లకు లోనై, స్త్రీలోలుడైయ్యాడు. వేమారెడ్డి అన్న భార్య వేమారెడ్డిని కన్న కొడుకు కంటే ఎక్కువగా ప్రేమగా చూసుకునేది. వేమారెడ్డి కూడా వదినను అమ్మలా చూసుకునేవాడు. పెడదారి పట్టిన మరిదిని మంచిదారిలో పెట్టాలని శతవిధాల ప్రయత్నించింది. కొంతకాలానికి దురలవాట్ల వ్యామోహం నుండి బయటపడి విరాగై య్యాడు. దేశదిమ్మరిగా తిరుగుతూ ఆనాటి సమాజ పరిస్థితులు భ్రష్ట పట్టిన ఆచార వ్యవహారాల తీరు, నైతిక విలువల పతనం, ధార్మనికత, కుల వ్యవస్థ, వర్ణవర్గ విభేదాలను నిశితంగా పరిశీలించాడు.

నాటి మానవ సంబంధాలు వాటిని నడిపిస్తున్న శక్తులు ఆయన పదాల్లో దర్శనమిస్తాయి. వేమన పద్యాలు క్రీ.శ. 17వ శతాబ్దం నాటి సామాజిక, ఆర్థిక, సాంఘిక, తాత్విక పరిస్థితులను ప్రతిబింబిస్తాయి. ఆనాడు వేమన బోధించిన పద్యాల మర్మం ఏదో ఒక కోణంలో మన నిత్య జీవన గమనంలో తారసిల్లుతూనే ఉంటాయి. సాంఘిక వివక్షలు, ఆర్థిక అసమానతలు, రాజకీయ రుగ్మతలు, దొంగ బాబాలు, స్వార్థపూరిత శక్తులు, సామాజిక సంఘర్షణలు, మానసిక కల్మషాలు, విలువల పతనం, ఆడంబరాలు, కక్ష్యలు, కార్పణ్యాలు సమాజానికి ఎంత హాని చేస్తాయో నాలుగు వందల ఏళ్ళ క్రితమే గుర్తించి హెచ్చరించిన వైతాళికుడు మన వేమన.

వేమన పద్యాలు లోకనీతులు. సామాజిక చైతన్యం వేమన పద్యాల లక్షణం. వేమన స్పందించని అంశం లేదు. సమాజంలోని అన్ని సమస్యలను భిన్నకోణాల్లోంచి దర్శించి ఆ దర్శన వైశిష్ట్యాన్ని వేమన తన పద్యాల్లో ప్రదర్శించాడు. రాతిబాటల్లో జాతిరత్నాలు వెదజల్లిన మహాకవి వేమన. నీతుల నీరనిధులు పొంగించిన సామాజిక ప్రవక్త వేమన. వేమన తన పద్యాల ద్వారా పాఠకునికి సుదీర్ఘ రోగానికి చేదు మందులిచ్చే వైద్యుడిగా, తీరాన్ని గానం చేసే నావికుడిగా సాక్షాత్కరిస్తాడు.

'విశ్వదాభిరామ వినురవేమ' అనే మాట వినని తెలుగు వారు, వానకు తడవని వారు వేమన పద్యం రాని తెలుగు వారు లేరని లోకోక్తి. దిక్కులు మారుమోగేట్లు పద్యాలతో అరిచి గోల పెట్టిన సుకుమార హృయదం. హృదయాంతరాల్లో నుండి సూటిగా చీల్చుకుని పూచిన మాటల మందారాలు వేమనకే చెల్లుతాయి. మట్టిలో పుట్టి మహోన్నత శిఖరాల నందుకున్న మానవతామూర్తి. మనుషుల మధ్య తిరుగుతూనే మానవ జీవిత సత్యాలను నిత్యాన్వేషణ శీలంతో దర్శించి విమర్శించిన వివేకి వేమన. అన్వేషణలో అందివచ్చిన అనుభవాలను ఆటవెలదుల్లో అలవోకగా లోకానికి అందించిన మహానుభావుడు.

వేమన పద్యాలు వినంగా వినంగా మాధుర్య వంతాలు, స్వతంత్రాలు, సమయస్ఫూర్తి భరితాలు. ఆధునిక కవులు తమ గొంతును వేమనలో వెతుక్కుంటు న్నారు. వేమన పద్యాలను మనం ఇంత ఆర్భాటంగా

ముందుగా చదువుకోగలుగుతున్నామంటే దానికి కారణం ఆంధ్ర వాఙ్మయోద్ధారకుడు, మహనీయుడు సి.పి. బ్రౌన్ చేయెత్తి నమస్కరించాలి. సి.పి. బ్రౌన్ విదేశీయుడైనా వేమన పద్యాలకు మంత్రముగ్ధుడైయ్యాడు. తాళ పత్రాలను సేకరించి, వాటికి కాపీలు వ్రాయించి, వాటి తారతమ్యాలు పోల్చి చూచి, శుద్ధ శుద్ధ పాఠాలను నిర్ణయించడం ద్వారా ఆయన చేసిన కృషి అనితరసాధ్య సామాన్యమైనది. బ్రౌన్ సేకరించిన 38 తాళ పత్ర ప్రతులలోని పద్యాలన్నింటిని చక్కని చేతిరాత గల వారి చేత కాగితాల మీద కాపీ చేయించి భద్రపరిచాడు.

సృష్టిలో మానవత్వాన్ని (Humanity) మించిన మతం లేదు. మానవత్వం లేని మతం రాణించదు. సర్వమతాలు మానవత్వాన్ని కలిగి ఉండమని బోధిస్తాయి. మానవ ప్రేమయే మానవ ఆదర్శం. అన్ని విలువల్లోకి మానవత్వ విలువలు గొప్పవి. సర్వమతాల చిత్ర వర్ణాలతో ఏర్పడిన ఇంద్రధనుస్సు వేమన మతం. కవులు వేమనని మానవతా వాదిగా వర్ణించారు. నిజానికి వేమనది ధర్మదృష్టి. నిష్పక్ష పాత దృష్టి. వేమన మతాన్ని గాని, భక్తిని గాని ఖండించ లేదు. మనిషి మానవత్వం ద్వారానే దైవాన్ని చేరగలడని, మానవత్వాన్ని మించిన మతం లేదని వేమన ఎలుగెత్తి చాటాడు. వేమన ఖండించింది అమానుషత్వాన్ని, అధర్మాన్ని, ఉన్నతమైన ధర్మాన్ని వేమన ఒక్కడే చెప్పాడు. మన ప్రవర్తన మాట ఎదుటివారికి అశాంతిని కలిగించ కూడదని పేర్కొన్నాడు.

మనిషి మనిషిగా మనలేకపోతున్నాడని వేమన ఆవేదన చెందాడు. ఆవేదన నుండే వేమనకు తాత్త్విక చింతనకు దారితీసింది. ప్రజాశ్రేయస్సు కోసం మతాలు ఏం చెప్తున్నాయో అనే ఆశ, మనుష్యుల దుఃఖ విముక్తి కొరకు ఏదో ఒక పరిష్కారం సాధించాలనే భావ తీవ్రత వేమనను ఆలోచింపజేసింది. వేమన ఆలోచన నిరంతర అన్వేషిగా, నిత్యరుధికునిగా మార్చాయి.

"అంతరంగమందు నపరాధములు జేసి
మంచివాని వలెను మనుజుడుండు
యితరు లెరుగకుండె యీశ్వరుడెరుగడా?
విశ్వదాభిరామ! వినురవేమ!"

'రెండు నాలుకలు, రెండు జీవితాలు' ఇవి నాటి మత వ్యవస్థ. మనిషి ఏనాడో మరుగున పడ్డాడు. మనిషి గొప్ప జీవితాన్ని ఆకాంక్షించి దానిని తెలుసుకోవడానికి బయలు దేరాడో, ఆ ప్రయాణంలో మనిషి కృంగి నలిగిపోయాడు. గొప్ప జీవితమేమోగాని ప్రస్తుత జీవితమే పాతాళంలోకి కూరుకుపోయింది. అయితే వేమన మనిషిని రోఇంచడమే తన తక్షణ కర్తవ్యంగా భావించాడు. నిజాయితీపరుడైన వేమన ఈ ద్వంద్వ ప్రవృత్తికి చలించిపోయాడు. వేమన జన్మతః ఉద్రేకి కాబట్టి స్పందించాడు. మానవుని హీనస్థితికి కారణమైన వ్యవస్థల మీద తిరుగుబాటు చేశాడు. ఈ సమరంలో ఆయన ధరించిన ఆయుధం హేతువు. ద్వంద్వ వ్యవస్థల మీద అసంతృప్తి చెందిన జనులు చాలామందున్నారు. వారే వేమనకు శిష్యులుగా మారి సమరానికి ప్రాణం పోశారు. వేమన పద్యాల్లోని మానవత్వ లక్షణాలు మనం కొంచెం లోతుగా వెళితే తెలుస్తుంది.

మనిషి మానవత్వం ద్వారానే మోక్షాన్ని పొందగలడు. వేమన అమానవీ, అధర్మాలను ఖండించాడు. దీని వలన మనకు వేమనలో అంతర్గతంగా ఉన్న గుణపక్షపాతం తెలస్తుంది. పరోక్షంగానే కాక ప్రత్యక్షంగా సూటిగా మానవత్వపు విలువలను వేమన ఎలుగెత్తి చాటాడు. సమాజంలో భాగంగా ప్రతి మనిషి ఒకరికొకరు కలిసిమెలసి జీవించాలంటే ప్రతి వ్యక్తీ కొన్ని మంచి లక్షణాలను పాటించాలి. అటువంటి లక్షణాల్లో క్షమ, సహనం, ఓర్పు, ఔదార్యం ముఖ్యమైనవి. శత్రువును సైతం క్షమించే ఔదార్యం కలిగి ఉండాలని వేమన ఉద్బోధించాడు.

"చంపదగిన యట్టి శత్రువు తన చేత
చిక్కెనేని కీడు సేయరాదు
పొసగ మేలు చేసి పొమ్మనుటే చాలు
విశ్వదాభి రామ! వినురవేమ!"

క్షమాగుణం వల్ల వ్యక్తుల మధ్య, వర్గాల మధ్య

విరోధాలు సమసిపోతాయని వేమన హితవు పలికాడు. ప్రతి జీవిలోను అంతర్యామి ఆ పరమాత్ముడు కనుక "జీవి జంప శివుని జంపుదేయగు"నని పేర్కొన్నాడు. మనుషులకే కాదు, ఏ జీవులకు అపకారం తలపెట్ట కూడదనేది వేమన అభిమతం. ఇంతటి ఉన్నతమైన ధర్మాన్ని ఏ మతాలు బోధించాయి? మానవత్వమే వేమన మతం రూధ్యర్థంలో మానవత్వం ఒక మతం కాదు, ఒక దృక్పథం. దృక్పథం మతం కన్నా విశాలమైనది. మతం ఒక ప్రాంతానికి ఆయా ప్రజలకు సంబంధించిన జీవన విధానాలు విశ్వాసాల సమాహారం. మానవత్వం విశ్వ జనీనమైనది ఏ మతానికైనా, దృక్పథానికైనా సంఘమే జన్మస్థానం. సంఘంలోని రాజకీయ, సామాజిక, ఆర్థిక ప్రజా జీవన పద్ధతులు ఇవే మౌలికంగా మత విశ్వాసాలకు ప్రభావితం చేసే శక్తులు. మానవుడి మనుగడకు కొన్ని ప్రత్యక్ష కారణాలైతే కొన్ని మౌలిక హేతువులు మధ్య యుగం నాటి గ్రామ జీవనంలో మనిషిని నడిపించిన ప్రత్యక్ష శక్తి మతమే.

సంఘ సంస్కరణ :

వేమన భావాలు మతం కుదుట్లో పుట్టి సమాజంలోకి విస్తరించాయి. గంభీరమైన తాత్త్విక చర్చలకన్న సంఘ జీవనంపైన వాటి ప్రభావమే వేమనకు ముఖ్యం. వేదాంతాన్ని వేమన సంఘం నుండి వేరు చేసి చూడలేదు. సామాన్య మానవాళి తమ సౌకర్యం కోసం తాత్త్వికం, సాంఘికం, ఆర్థికం అనే విభజనలు చేసుకున్నాయి. వేమన అలా కాకుండా తన జీవితాన్ని సంపూర్ణంగా దర్శించాడే కాని వేరువేరుగా ప్రత్యేక దృక్కోణాల్లో చూడలేదు.

వేమన ప్రబోధాలు చైతన్య గోళాలై జ్వలించడానికి ఆయన వ్యక్తిత్వంలో మరో రెండు అంతఃశక్తులున్నాయి. దండలో దారం వలె వేమన ప్రతీ పద్యంలోను అంతర్లీనమై కొనసాగిన సద్గుణాల్లో ఒకటి చిత్తశుద్ధి. అయితే రెండవది సాహసం. వేమన చిత్తశుద్ధికి తార్కాణంగా ఆయన పద్యాలలో ఏ పద్యాన్నైనా చూపవచ్చు. ఆయన తత్త్వానికి అదే ఊపిరి.

"చిత్తశుద్ధి గలిగి చేసిన పుణ్యంబు
కొంచెమైన నదియు కొదువగాదు
విత్తనంబు మర్రి వృక్షంబునకు నెంత?
విశ్వదాభిరామ ! వినుర వేమ!"

నిజాయితీగల జీవితం నుండే సత్యం ఉద్భవిస్తుంది. సత్యమే మానవత. ఈ రెండింటి అద్వైతమే వేమన పద్యాల్లోని సారం.

"కల్లు ద్రావువాడు కల్లు ముచ్చునుగాడు
కల్లలాడు వాడె కల్లుముచ్చు
కల్లు ద్రావుకన్న కల్లులాడుట కీడు
విశ్వదాభిరామ! వినురవేమ!"

వేమన దృష్టిలో "కల్లలాడు కంటె కష్టంబు మరిలేదు", దురలవాట్లకు బానిసైన వ్యక్తి కంటే కల్లలాడువాడు నీచుడు.

సాహసం లేనివాడు సత్యం పలుకలేడు. వేమన పలుకుల్లో సాహసమే అతని వ్యక్తిత్వంలోని సౌందర్యం. అయితే వేమన సాహసానికి కారణం అతని నిస్వార్థం. వేమన కోరి విరాగైయ్యాడు. తన సంపదను త్యజించాడు. చివరికి గోచి గుడ్డను కూడా తీసేసిన విముక్తుడు వేమన. అటువంటి వాని సత్యవాక్కుల వలన తనకు పొయ్యేది ఏమీ లేదు. దోచుకోవడానికి సంపద లేదు. హాని చేయడానికి దేహం మాత్రమే ఉంది. తన శరీరం పట్ల వేమనకు మమకారం లేదు ఇంతడి మొండివాడ్ని సాహసలక్ష్మీ వరించక తప్పలేదు.

"ఉర్వివారికెల్లి నొక్కకంచము బెట్టి
పొత్తు గుడిపి కులము పొలయజేసి
తలను చెయ్యిబెట్టి తగనమ్మ జెప్పరా
విశ్వదాభిరామ! వినురవేమ!"

జీవితంలోని ముఖ్య సంఘటనల్ని, సమాజంలోని బలహీనతల్ని చిత్తశుద్ధితో, సాహసంతో వివరించాడు. నిజాయితీ, వివేకం, సత్యం వీటికంటే సామాజిక చైతన్యం జనిస్తుందనేది వేమన పద్యాల సారాంశం. వేమన

దృక్పథంలో సారభూతమైన విమర్శింపరాని ఒక లక్షణ ముంది. ఆధ్యాత్మికములైన విలువల కారణంగా భౌతికములైన విలువలు చెడిపోవడం వేమన సహించ లేకపోయాడు. ఇహపరాల మధ్య ఒకానొక తూకాన్ని వేమన కోరాడు. సంఘ సంస్కరణకు కావలసిన జీవ సామగ్రి ఆయనలో పుష్కలంగా ఉంది.

వర్ణ వ్యవస్థ :

వేమన నిమ్నజాతుల దైన్యానికి కారణాలైన వర్ణ, వర్గ వ్యవస్థలను తీవ్రంగా నిరసించాడు. సమాజంలో వర్ణ, వర్గ హెచ్చుతగ్గులు ఉన్నంత వరకు బాధలు, ఆందోళనలు సమసిపోవని మూడు శతాబ్దాల క్రితమే హెచ్చరించిన సామ్యవాది. అగ్రవర్ణాల దురహంకారాన్ని వేమన నిరసించాడు. మానవత్వ సాధనలో వేమనకు మొట్టమొదట అడ్డు తగిలింది వర్ణ వ్యవస్థ. పురాణ కాలం నుండి కూడా వర్ణ వ్యవస్థ వృత్తుల కారణంగా ఏర్పడి అనతికాలంలోనే విస్తృతంగా వ్యాప్తి చెందింది. మనుషుల మధ్య భేదాలను శాశ్వతం చేశాయి. 17వ శతాబ్దంలో దండయాత్రలు, మహమ్మదీయ మత ప్రభావం, వ్యాపార సంస్కృతి ప్రవేశించడం మొదలగు అనేక కారణాల వలన వర్ణవ్యవస్థ పునాదులలో ప్రకంపనాలు మొదలైయ్యాయి. కులవృత్తులను వదిలి, ఇతర వృత్తాలను చేపట్టారు. అధిక ధనార్జన చేయగల్గిన వృత్తులపైనే జనులు మొగ్గు చూపారు. కులానికి కర్మను నిర్ణయించే శక్తి సన్నగిల్లింది.

వేమన తర్కశాలి. ప్రాపంచిక సుఖాల కోసం కులాల గోడలను కూలద్రోసి మళ్ళీ ఆ శిథిలాలకే కాపలా కాసే ద్వంద్వాన్ని పరిహసించాడు.

"కులము లేనివాడు కలిమిచే వెలయును
కలిమి లేనివాని కులము దిగును
కులము కన్న మిగుల కలిమి ప్రధానంబు
విశ్వదాభిరామ! వినురవేమ!"

వేమన సమానత్వాన్ని ప్రబోధించాడు. ఉద్యమానికి సమకాలీన పరిస్థితుల వైనమే కాకుండా, వర్ణ వ్యవస్థలోని అమానుషత్వం వేమనకు బాధ కలిగించింది. మనుషుల మధ్య హెచ్చుతగ్గులను నిర్ణయించి మానవ గౌరవాన్ని కించపర్చింది కులాలే అని వేమన అభిప్రాయం. మనిషిని కులచట్రంలో బంధించి ఉంచడం వేమనకు నచ్చలేదు.

"కులలోన నొక్క గుణవంతుడుండెనా
కలము వెలయు వాని గుణము చేత
వెలయ వనములోన మలయజంబున్నట్లు
విశ్వదాభిరామ! వినుర వేమ!"

కులముకన్న గుణమే ప్రధానం అని వేమన నొక్కి వక్కాణించాడు. మానవ జాతి సమస్తం సంఘటితం కావాలని వేమన ఉద్బోధించాడు. కులాలన్నీ ఒకే కులంగా మారాలన్నాడు. అదే మానవకులం దానికి వేమన సూచించిన ఒక సంస్కరణ మార్గం నానాకుల సహపంక్తి భోజనం. సహపంక్తి భోజనాల వలన మనుషుల మధ్య ఉన్న భేదభావాలు తొలగిపోతాయని వేమన ఉద్బోధించాడు.

అస్పృశ్యత :

సమాజంలో కుల వ్యవస్థ ఒక శాపమైతే మరొక సాంఘిక శాపం అస్పృశ్యత. వేమన అస్పృశ్యతను తీవ్రంగా ఖండించాడు. చాతుర్వర్ణాలకు వెలిగా పుట్టిన అస్పృశ్యత, సాంఘిక అధర్మానికి చిహ్నమైంది. అస్పృశ్యుల జీవితాలు మానవ దయనీయ భీకర తార్కాణాలు. నాటి సంఘంలో ఆర్థిక వ్యత్యాసాలు, అస్పృశ్యులు అనుభవిస్తున్న దయనీయ దుస్థితి వేమన హృదయాన్ని రగిలించింది. అగ్రవర్ణాల పట్ల క్రోధాగ్నిని రగుల్కొల్పింది. తర్కాయుధాన్నెత్తి వాళ్ళ పక్షాన వాదించాడు.

"మాలవాని నంటి మరి నీళ్ళ మునిగేరు
మాల కర్మ చేత మాలడయ్యె
ఏల తెలియలేరో యీ నరపశువులు
విశ్వదాభిరామ! వినురవేమ!"

వృత్తి చేత వలనే మాలకాని జన్మచేత ఎవడూ 'మాల' కాడని వేమన వాదించాడు.

వేమన నీతిబోధ :

వేమనను 'నీతికవి'గా అనేకమంది కవులు గుర్తించారు. వేమన పద్యాలను నీతిశతకంగా అభివర్ణించారు. వేమనకు ఎదురైన ప్రతి విపత్కర పరిస్థితి ఆయనకు నీతిబోధను తెలియజేసింది. నీతి సంఘానికి సంబంధించింది. సంఘం లోని వివిధ జీవన రీతులు నీతి మార్గాలకు కట్టుబడి ఉంటాయి. సంఘం ఏర్పరచిన ఈ కట్టుబాట్లు వ్యక్తిలోని విశృంఖలత్వాన్ని అదుపులో పెడుతూ, మనిషి సంఘ బాధ్యతలను గుర్తుచేస్తాయి. పాత విలువలకు స్వస్తి పలికి నూతనంగా వచ్చిన పరిణామాలకు వేమన స్వాగతం పలికాడు. కాలానుగుణంగా వస్తున్న మార్పులను ప్రజలకు వివరించి చెప్పడంలో, గత విశ్వాసాల మీద సమరం ప్రకటించాడు. వేమన విరుచుకుపడడంలో మానవత్వమే ఆయన లక్ష్యం. ప్రగతి దాని లక్షణం. కుటుంబ వ్యవస్థలోని లోటుపాట్లు, మతం పేరిట జరుగుతున్న దోపిడీలు, విగ్రహారాధనను నిరసించడం, మానవతా వాదం ప్రతిబింబించేలా చేయడం, దొంగ సన్యాసులు ఒకటేమిటి కనిపించిన ప్రతి సామాజిక అస్థవ్యస్థత మీద వేమన కలం ఝుళిపించాడు. వేమన పద్యాలన్నీ 'ఆటవెలది' ఛందంలోనే రచించాడు. ఎంతో లోతైన భావాన్ని కూడా సరళమైన భాషలో చక్కటి ఉదాహరణలతో హృదయానికి హత్తుకునేలా చెప్పాడు. వేమన సహజంగా మొదటి రెండు పాదాల్లోను నీతిని ప్రతిపాదించి, మూడో పాదంలో దానికి తగిన సామ్యం చూపిస్తాడు. కొన్ని పద్యాలలో ముందే సామ్యం చెప్పి, తర్వాత నీతిని ప్రబోధించాడు.

ముగింపు :

వేమన జీవిత సత్యాలన్నింటిని వందలాది పద్యాల రూపంలో తెలుగు వారికి అందించి చరితార్థుడైయ్యాడు. వేమన ప్రజాకవిగానే స్థిరపడ్డాడే గాని ప్రభుమల ఆశ్రయం కోసం పాకులాడలేదు. అతని నైతిక చక్రానికి ఇరుసు ప్రేమ. వేమన పద్యాలలోని పాదాలు ప్రజల నిత్యజీవన గమనంలో సామెతలయ్యాయి. తెలుగు దేశపు ఎల్లలను అధిగమించిన విశాలకీర్తి గలవాడు వేమన.

ఆధార గ్రంథాలు :

1. ప్రజాకవి వేమన - డా॥. గోపి. ఎన్ పరిశోధనా గ్రంథం.
2. అంతర్జాలం ఆధారంగా విషయ సేకరణ.
3. తెలుగు సాహిత్య చరిత్ర - డా॥. ద్వా.నా. శాస్త్రి.

BHAVAVEENA
Vol. 18, Issue. 2, February 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

Perspectives on Dravidian Language Family

- Dr. M. K. Rajeev

Language, history and literature are closely interwoven with each other. In it, language has an important place in the society. The construction of language helped the human beings to be imaginative and creative in nature. Humans became aesthetical and reflect their emotional experience in their life with the support of language. The temporal experience of human beings can be understood through the medium of language only.

In the simplest way, we can say that the language is one of the modes of communication. The urge of the human beings to share his talents and his experience with others was the motive behind the development of languages. Communication became meaningful when one uses the words in a proper sequence. It is through the medium of sound that our ideas and thought reaches to the other. In other words, when the sounds bear specific meaning of an expression or emotion is known as language.

In Sanskrit the term "bhasathebhasa" (what is saying is language) is used to denote language. The word language is derived from the Latin word 'Lingua' Again, Lingua means tongue; what is coming with the support of tongue is called as language.

The Upanishads and Vedas explained the importance of language as "Word is the light of humans". Panini analyzed the relevance of language which is used in the Rig Vedic mantras and stated language as "bhasavaykatyavachi". The Greek thinkers believed that Logos is the "Divine Knowledge". Meanwhile Brihadaranyaka Upanishads stated that, "Vakvani Bhramedi" (Word is Brahma).

The symbol or sound which denotes specific meaning is called as "word" and the combination of various words is known as language. According to Indian scholars, when a word or sound has specific sign, nature, form and meaning can be called as "Linga". Some scholars argued that the term language derived from 'Linga' or 'Lingua'

Classification of language :

It is believed that there are around 2500 different languages in the world. David Delbi (Head, Language Observation Group, Britain) studied the use of language and said, "there are more than 10,000 languages have been speaking by the people all around the world[2]. Linguistics divided the language into various groups on the basis of its alphabets, grammar and sentence structure. There are around 20 tribal languages. Each language denotes a specific tribal community. The languages are broadly classified into various groups such as Indio-European, Semitic languages, Sino-Tibetan or South East Asiatic language group, Austroasiatic language, Malai Polynesian group, Afroasiatic languages, American Indian languages and Dravidian languages.

The South Asian area has become established, particularly since Emeneau's 1956 article I Language (India as a linguistic area), as a classic locus for convergence phenomena, that is, of the sharing of characteristics by genetically unrelated by geographically contiguous

Language. It is only fitting that this volume contain a section devoted to the subject.

Dravidian Languages :

There are around 25 languages in the Dravidian Language family. The Dravidian languages are famous for its vocabularies. Tamil, Malayalam, Telugu and Kannada are the main four languages in the Dravidian language group. The South Indian states are divided on the basis of the language which the people speak. People in the State of Tamil Nadu and Pondicherry speak Tamil, likewise, Telugu was the official language for Andhra Pradesh and Telangana. People of Kerala and Karnataka speak Malayalam and Kannada respectively. Population wise, Telugu speaking people are higher in India. As per the Ethnologue[4] reported that, Telugu is in the 15th position in the world of languages. Again, Telugu is one among the 22 official languages in India and it have the status of classical language. In the pre-colonization period itself, Telugu speaking people invented more than 10,000 words in their language. Many languages in the world are considered as ancient and have the classical status and Telugu is also one among them. The Ethnologue report provided unique status to Telugu.

The Dravidian Language family is, in terms of speakers the fourth or fifth largest in the word. The family comprises at least 24 modern languages spoken primarily in south Asia by as many as 250 million people. The majority of the Dravidian Languages are concentrated in southern and central India, spreading south from the Vindhya Mountains across the Deccan Plateau all the way to Cape Comorin. Elsewhere, they are spoken in Bangladesh, Nepal, Pakistan and Sri Lanka. Outside South Asia the Dravidian Languages, particularly Tamil are also spoken in Fiji, Indonesia, Malaysia Martinique, Mauritius, Myanmar, Singapore, South Africa and Trinidad.

It is in 1816, F.W. Ellis developed the notion of Dravidian languages. Around 25 cores people have been speaking in the Dravidian languages and one by fourth percentage of people in India come under this language family. Apart from the four major languages like Malayalam, Tamil Telugu and Kannada, the other languages which comes under this group are Kota, Kolami, Parji, Pengo, Ollari, Konda/ Kubi, Kondekor, Gadaba, Irula, and Toda. Progress was also made in describing nonliterary languages, notably Brahui, Kurukh, Malto, Kui, Kuvi, Gondi (various dialects), Kodagu, and Tulu.

In the ancient period, the people of South India spoke Proto Dravidian Language. In the course of time, different languages were developed from the Proto Dravidian like Tamil, Telugu etc. Tamil language was the first language developed from the root language and the Malayalam was the last language developed from the Dravidian languages.

Dravidian - Definition :

Robert Caldwell (1856, 3rd edn, reprint, 1956: 3-6) was the first to use Dravidian as a generic name of the major language family, next to Indo-Aryan (a branch of Indo European), spoken in the Indian subcontinent. The new name was an adaptation of a Sanskrit term, dravida – (adj-dravida) which was traditionally used to designate the Tamil Language and people, in some contexts, and in others vaguely the south Indian peoples.

The ancient Sanskrit texts used the terms like "Dravida", "Drivida" to refer Dravida language / country. "Dravidam" is the Tamil word which is derived from the Sanskrit. Lilathilakam, the Sanskrit language treatise on the grammar and poetics of the Manipravalam language stated that the so-called modern states in the South India as Dramila.

The Sanskrit literature like Mahabharatha, Bhagawatam, Natyasastra, and Tantravartikam use the terms like Dravita, Drivida to describe South India. Dravidian is the name of the language group. People who speak Dravida language are considered as the ancient inhabitants of Indian peninsula. These people had trade and business relationship with the foreigners who came to India through the sea route. So, the Dravidians preferred to settle in the coastal regions of Indian sub-continent. The frequent contacts with the foreigners led to the exchange of many foreign words to the Dravidian languages stated Kaviyur Murali[9]. To a certain extend this theory can be applicable to Kerala. Generally, the people living in Southern part of India speak the Dravidian languages and these people are commonly known as Dravidians.

Language - Divisions :

Human life passes through various stages like infant, adolescent, adulthood, and old age. Likewise, languages are also classified into various stages. But it is not possible to divide language as per the human life. Linguists classify languages based on their word-building properties and usage of different affixation processes. Indian linguistics used the term "Kasya" to denote the various divisions in language.

There are five Kasyas :

- PrakritaKasya (Isolative) infant
- VaikritaKasya (in flexional) adolescent
- SamsilsttaKasya (agglutinative) Youth
- Apagrathitha (analytic) old age
- Samhaditha (in corporative)

Dravida language belongs to Samsilstta (agglutinative) group. This group of languages shows some similarities in the meaning, structure and usage of words. Dravidian languages have their own identity and existence. Meanwhile, the alphabets differ from one language to another. During the formation of sentence, the words end with a consonant sound. This is a unique nature of Dravidian languages. Similarly, gender suffix and case has special place in the Dravidian languages.

Gender Suffix :

In all the languages, Noun is classified on the basis of gender. Gender suffix can be differed from language to language. Some languages give important to masculine and Neutral gender. They include feminine with neutral gender. If we change feminine suffix in the neutral gender, there is no need to add suffix in the neutral gender is the specialty of Dravidian languages.

Masculine suffix :

There are special space and rules for gender difference in Dravidian language. For example, the terms like "Thanta (father) and Thalla (mother) have no need to follow the rules of the gender classification. There are so many words in language like Ann, Aan, Oon show difference in the context of suffix. In some cases, masculine suffix can be related with verbs. In Telugu, samayaghalil, masculine suffix is related differently. Apart from suffix some root words

like "Andu" and "Undu" also joint in the gender suffix. In Dravidian language there is more than one masculine suffix. It is believed that, Dravidian languages have some common features. Some features became common to the different languages in the Dravidian language family group even after, they became independent languages like Tamil, Telugu, Malayalam etc., For example "Ann" is the common form which is used in Kannada as "Am, Ann, Anu and there is no big difference in these words. Calswan observed that masculine suffix is the base for Dravidian languages. The term "Ann" is included in the Malayalam "An", Tamil Oon and in Kannada "Anu" and Telugu as "Vandu" respectively.

Feminine Gender :

The languages like Telugu and Gonda gave a unique place to Feminine gender. Generally, singular terms are used for feminine and masculine gender respectively.

Similar words in the Dravidian languages

Noun - pulu

Uttra Dravidian	:	Kuruhu	:	pochgo
	:	Malthe	:	pochru
Madhya Dravidian	:	Telugu	:	poorvam
	:	Kolami	:	poore
	:	Naiki	:	poore
	:	pargi	:	pooth
	:	Gadba	:	puduth
	:	Gondi	:	pudi
	:	Konda	:	Pidi
	:	Kuyi	:	Pidu
	:	Koovi	:	Priyouli
Dakshina Dravidian	:	Tamil	:	Pulu
	:	Malayalam	:	Pulu
	:	Kotha	:	poo
	:	Thoda	:	Poof
	:	Kannada	:	Hulu
	:	Kodaku	:	Pulu
	:	Thulu	:	pori

There are some unique relationships among some languages and they are treated as sub languages. There are three main sub language groups. They are Uttara Dravidian languages,

Madhya Dravidian languages, Dakshina Dravidian languages. Uttra Dravidian language: Brahuhi, kuruku, Malto, Madhya Dravidian language: Telgu, Godi, Kodai, Manda, Pongo, Kuyi, Kovi, Kolami, Naiki, Pargi, Gadba Dakshina Dravidian languages: Tamil, Malayalam, Kotha, Thotha, Kursh, Kannada, Tulu

Conclusion :

This article tried to reflect the basic characteristic of Dravidian language. Now-a-days, the scholars have the opinion that there is no need to distinguish Aryan and Dravidian languages. There are so many language groups in India like Astro, Asiatic, Tibetan, Burmese etc. If we classify Indian languages as Aryan and Dravidian languages, the languages which come under other groups of language will be considered as foreign languages. Even though there are lot of differences and similarities in the languages, the unity of the language groups survey in this world as long as the humans considered the world as one family.

References:

1. Krishnamurti, Bhadriraju. The Dravidian Languages, United Kingdom, Cambridge University Press, 2003.
2. Steever, Sanford B. The Dravidian Languages. United Kingdom, Taylor & Francis, 2015.
3. Andronov, Mikhail Sergeevich, A Comparative Grammar of the Dravidian Languages. Germany, Harrassowitz, 2003.
4. Erumeli Parameswarn Pillai, Malayalsaahityam Kaalaghattangaliloode, Current Books, Kottayam, 1998
5. Ajithkumar N., Dr., DravidabhashakalumMalayalavum, Malayala Samskarapatana Kendram, Keralam, 2015.
6. Rajarajavarma, A. R., Keralapanineeyam, Sahitya PravathakaSahakaranaSangham, Kottayam, 2011.
7. Bh, Krishnamurti, (ed.) South Asian Languages, Structure, Convergence and Diglossia,, Motilal Banarsidass, Delhi, 1986
8. Sudaram Dhanuvachapuram, Keralapanineeyam: Vyakhyaanavum Vichinthanavum, Priyadarshini Publication Society, Thiruvananthapuram, 2013.
9. Burrow, Thomas. Collected Papers on Dravidian Linguistics. India, Annamalai University, 1968.
10. Swaminatha Aiyar, R. Dravidian theories. India, Motilal Banarsidass, 1987.
11. Sanford B Steever, (ed), Introduction to the Dravidian Languages, Second Edition, Routledge Language Family Series, 2park Square, Milton Park, Abingdon, Oxon, OX14 4RN and by Routledge 52 Vanderbilt Avenue, New York, NY10017

భావవీణ

BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

ISSN No. : 2456-4702
RNI No. APTEL/2003/12253
UGC Care List Group - 1
Journal under Arts and Humanities Category

February 2021

























































Edited, Printed, Published and owned by Kolla Srikrishna Rao, Rohini Towers, 2/11 Brodipet, GUNTUR - 522 002.
Andhra Pradesh. Cell : 7386529274, 7989781963. E-mail : parisodhanatelugu@gmail.com.
Printed at : GLS Enterprises, Kavitha Nagar, Guntur - 522 002. Ph. 94 94 660 509.